C

శ్రీరస్తు

శ్రీమద్రామాయణాంతర్గత

ఆరణ్యకాండము

శ్రీ వేలువాడ సుందరరామశాస్త్రులుగారి

ఆంధ్రతాత్పర్యసహితము

294.5922
కలమ

ప్రచురణ:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము.

All Rights Reserved.]

[Price Rs. 4-0-0

Rs. 5-00

CJ

1

శ్రీరస్తు

శ్రీమద్రామాయణాంతర్గత

అరణ్యకాండము

శ్రీచదలువాడ సుందరరామశాస్త్రులుగారి

ఆంధ్రతాత్పర్యసహితము

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11675

V.R NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D.P.R.I.
Acc. No.

చెన్నపురి:
వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్
వారిచే ప్రకటితము.
1954

All Rights Reserved.

15922
2-4-50
D.

Printed by
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
at the 'VAVILLA' PRESS
MADRAS.—1954.

AOUH04B109

ఆరణ్యకాండ ఫలశ్రుతి రారభ్యతే

ఉమాసంహితాయాం ఉమాంప్రతి శివోక్తిః

యో విరాధవధం నిత్యం శృణోతి శ్రావయేత వా,
తస్య సర్వాణి పాపాని లయం యాన్తి న సంశయః.
శరభంగాశ్రమగతిం రాఘవస్య మహాత్మనః,
శృణ్వా న్త్రిదశలోకం వై ప్రాప్నోత్యేవ న సంశయః.
అప్యహం జీవితం జహ్యాం త్వాం వా సీతే సలక్ష్మణామ్,
ఇత్యాదిశ్రవణా న్మర్త్యో రామా త్కాంక్షిత మాప్నుయాత్.
శ్రుత్వా శ్రీరామవిజయం పాపబంధా ద్విముచ్యతే,
భరతస్యాగ్రజపుత్రస్యేత్యత్రత్యనవమాక్షరమ్.
భక్త్యా శ్రుత్వా చ గాయత్ర్యాః పరాం సిద్ధిమవాప్నుయాత్,
సీతాపహార మారభ్య లంకాయాం స్థాపనావధి.
శ్రవణా చ్ఛస్త్రనిహితం జ్యేష్ఠాదేవీ విముంచతి,
సీతా న్వేషణ మాకర్ణ్య నైవ లక్ష్మీ ర్విముజ్యతే.
జటాయో స్సంస్కృతిం శ్రుత్వా నర స్స్వర్గమవాప్నుయాత్,
కబంధమోక్షణం శ్రుత్వా స్వర్లోకం యాతి మానవః.
శబరాయ స్స్వర్గతిం శ్రుత్వా సాధ్వీనాం లోకగో భవేత్,
గచ్ఛ శీఘ్ర మితో రామే త్యత్రత్యం దశమాక్షరమ్.
నిశమ్యదేవ్యా మనుజ స్సూర్యలోక మవాప్నుయాత్,
ఆరణ్యకాణ్డ మాహాత్మ్యం యే శృణ్వన్తి మహీతలే.
రాఘవస్య ప్రసాదేన విష్ణులోకం వ్రజంతి తే,
ఆరణ్య కాండపారాయణాదిసమయే శ్రీరామధ్యానక్రమః.
జటిలం చీరవసనం దణ్డకారణ్యవాసినమ్,
మునివేషధరం ధ్యాయే దారణ్యే కాణ్డ ఉత్తమే.

స్మార్తాదీనాం సర్వేషాం శ్రీరామాయణపారాయణాదౌ కర్తవ్యపూజావిధానమ్.

ఆచమ్య, ప్రాణానాయమ్య, మమోపాత్త...శుభేశో భనే ముహూర్తే అస్యాం శుభతిథౌ శ్రీసీతాలక్ష్మణభరతశత్రుఘ్నహనుమత్సమేత శ్రీరామచంద్ర దేవతా ప్రీత్యర్థం యావచ్ఛక్తిధ్యానావాహనాదిషోడశోపచారపూజాం కరిష్యే. ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం గణాధిపతిపూజాం కరిష్యే. తదంగత్వేన కలశపూజాం కరిష్యే. కలశపూజాం గణపతిపూజాంచ కృత్వా, వై దేహీసహితం సురద్రుమతలే హైమే మహామంటపే మధ్యేపుష్పకమాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్, అగ్రే వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యఃపరం వ్యాఖ్యాంతం భరతాదిభిఃపరివృతం రామం భజే శ్యామలమ్. తతశ్రీమతోఽశోపరిశ్రీరామధ్యానావాహనాదినై వేద్యాంతపూజావిధేయా. శ్రీరామచంద్రదేవతాభ్యో నమఃధ్యానావాహనాదిషోడశోపచారపూజాం చ కృత్వా.

శ్రీమద్రామాయణపారాయణారంభక్రమః.

సద్గురుసకాశాల్లబ్ధోపదేశోవక్ష్యమాణరీత్యాశ్రీరామాయణపారాయణం కుర్యాత్ - దేశకాలౌ సంకీర్త్యః—

అస్య శ్రీరామాయణమహామంత్రస్య వాల్మీకిర్భగవాన్ ఋషిఃఅనుష్టుప్ఛందఃశ్రీసీతాలక్ష్మణభరతశత్రుఘ్నహనుమత్సమేత శ్రీరామచంద్రో దేవతా - రాం బీజం - శ్రీం శక్తిఃమం కీలకం - మమ శ్రీసీతాలక్ష్మణభరతశత్రుఘ్నహనుమత్సమేత శ్రీరామచంద్రప్రసాదసిద్ధ్యర్థే పారాయణజపే వినియోగఃఅ

రాం అంగుష్ఠాభ్యాన్నమః - రీం తర్జనీభ్యాం స్వాహా - రూం మధ్యమాభ్యాం వషట్ - రైం అనామికాభ్యాం హుం - రౌం కనిష్ఠికాభ్యాం వౌషట్ - రః కరతలకరపృష్ఠాభ్యాంఫట్ - రాం హృదయాయ నమః - రీం శిరసే స్వాహా - రూం శిఖాయై వషట్ - రైం కవచాయ హుం - రౌం నేత్రత్రయాయవౌషట్ - రః అస్త్రాయ ఫట్. లోకత్రయేణ దిగ్బంధః. ధ్యానం —

కాలాంభోధరకాంతికాంత మనిశం వీరాసనాధ్యాసినం
ముద్రాం జ్ఞానమయీం దధాన మపరం హస్తాంబుజంజానుని,
సీతాంపార్శ్వగతాం సరోరుహకరాం విద్యున్నిభాం రాఘవం
పశ్యంతం మకుటాంగదాదివివిధాకల్పోజ్జ్వలాంగం భజే.

అథ మానసికపూజా.

లం పృథివ్యాత్మనే శ్రీరామచంద్రపరబ్రహ్మణే గంధం సమర్పయామి - హం ఆకాశాత్మనే శ్రీరామచంద్ర పరబ్రహ్మణే పుష్పం సమర్పయామి - యం వాయ్వాత్మనే శ్రీరామచంద్ర పరబ్రహ్మణే ధూపమాఘ్రాపయామి - రం అగ్న్యాత్మనే శ్రీ రామచంద్రపరబ్రహ్మణే దీపం దర్శయామి - వం అమృతాత్మనే శ్రీరామచంద్రపరబ్రహ్మణే అమృతోపహారం సమర్పయామి - సం సర్వాత్మనే శ్రీరామచంద్రపరబ్రహ్మణేసరోపచారపూజా స్సమర్పయామి - ఇతి మానసికపూజా.

మూలమంత్రః.—ధర్తాత్తా సత్యసంధశ్చ రామో దాశ రథి ర్యది, పౌరుషేచాప్రతిద్వంద్వశ్శ్రైనంజహిరావణిమ్.

ఇతి యథాశక్తి జపిత్వా. శ్రీరామాయణపారాయణం కుర్యాత్. అనంతరం పునః ధ్యానం మానసికపూజాం హృదయాదిన్యాసం చ కుర్యాత్ - లోకత్రయేణ దిగ్విమోకః.

గుహ్యాతిగుహ్యగోప్తా త్వం గృహాణాస్మత్కృతం జపం,
సిద్ధి ర్భవతు మే దేవ! త్వత్ప్రసాదా ద్రఘూద్వహ!.

శ్రీవైష్ణవానాం
శ్రీమద్రామాయణపఠనోపక్రమానుసంధేయక్రమః.

ప్రథమతః 'శ్రీశైలేశ, శ్రీమాన్వేంకటే'త్యాది స్వస్వ సంప్రదాయనిర్వాహకాచార్యానుసంధానం, తతః 'లక్ష్మీనాథే'త్యారభ్య 'ప్రణతోఽస్మినిత్య'మిత్యంతం, అనంతరం శ్రీశైల పూర్ణవిషయం, 'పితామహ'శ్లోకమారభ్య శ్రీభాష్యకార' ప్రభృతిస్వాచార్యపర్యంతవిషయా స్సాంప్రదాయికశ్లోకా అనుసంధేయాః. యద్వా శ్రీధరాదిస్వాచార్యపర్యంతాః ప్రతివ్యక్తి శ్లోకా అనుసంధేయాః. తతః.—

కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకికోకిలమ్.
వాల్మీకే ర్మునిసింహస్య కవితావనచారిణీ,
శృణ్వన్ రామకథానాదం కో న యాతి పరాం గతిమ్.
యది పిబత సతతం రామచరితామృతసాగరమ్,
అతృప్తస్తం మునిం వందే ప్రాచేతస మకల్మషమ్.
గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసమ్,
రామాయణమహామాలారత్నం వందేఽనిలాత్మజమ్.
అంజనానందనం వీరం జానకీశోకనాశనమ్,
కపీశ మక్షహంతారం వందే లంకాభయంకరమ్.
మనోజవం మారుతతుల్యవేగం జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్, వాతాత్మజం వానరయూథముఖ్యం శ్రీరామదూతం శిరసా నమామి.

ఉల్లంఘ్యసింధో స్సలిలం సలీలం యశ్శోకవహ్నిం జనకాత్మజా
యాః, ఆదాయ తేనైవ దదాహ లంకాం నమామి తం ప్రాంజలి
రాంజనేయమ్.

ఆంజనేయ మతిపాటలాననం కాంచనాద్రికమనీయవిగ్రహమ్,
పారిజాతతరుమూలవాసినం భావయామి పవమాననంచనమ్.
యత్రయత్ర రఘునాథకీర్తనం తత్రతత్రకృతమస్తకాంజలిమ్,
బాష్పవారిపరిపూర్ణలోచనం మారుతిం నమతరాక్షసాంతకమ్.
వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసా దాసీ త్సాక్షా ద్రామాయణాత్మనా.
తచపగతసమాససంధిదోషం సముధురోపనతార్థవాక్య
బద్ధమ్, రఘువరచరితం మునిప్రణీతం దశశిరసశ్చ వధం నిశామ
యధ్వమ్. శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం సీతాపతిం
రఘుకులాన్వయరత్నదీపమ్, ఆజానుబాహు మరవిందదళాయ
తాక్షం రామం నిశాచరవినాశకరం నమామి.
వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామంటపే
మధ్యేపుష్పకమాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్,
అగ్రే వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యః పరం
వ్యాఖ్యాంతం భరతాదిభిః పరివృతం రామంభజేశ్యామలమ్.
తతో యథాశక్తి శ్రీకోశోపరి భగవదారాధనం కర్తవ్యమ్.

పారాయణసమాపనక్రమః.

ఏవ మేత త్పురావృత్త మాఖ్యానం భద్ర మస్తు వః,
ప్రవ్యాహరత విస్రబ్ధం బలం విష్ణోః ప్రవర్ధతామ్.
లాభ స్తేషాం జయ స్తేషాం కుత స్తేషాం పరాభవః,
యేషా మిందీవరశ్యామో హృదయే సుప్రతిష్ఠితః.

కాలే వర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ,
దేశోఽయం క్షోభరహితో బ్రాహ్మణా స్సంతు నిర్భయాః.
కావేరి వర్ధతాం కాలేఽకాలే వర్షతు వాసవః,
శ్రీరంగనాథో జయతు శ్రీరంగశ్రీశ్చ వర్ధతామ్.
స్వస్తిప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయేన మార్గేణ మహీం
మహీశాః, గో బ్రాహ్మణేభ్య శ్శుభ మస్తు నిత్యం లోకాస్సమ
స్తా స్సుఖినో భవంతు.
మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాబ్ధయే,
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళమ్.
వేదవేదాంతవేద్యాయ మేఘశ్యామలమూర్తయే,
పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళమ్.
విశ్వామిత్రాంతరంగాయ మిథిలానగరీపతేః,
భాగ్యానాం పరిపాకాయ భవ్యరూపాయ మంగళమ్.
పితృభక్తాయ సతతం భ్రాతృభి స్సహ సీతయా,
నందితాఖిలలోకాయ రామభద్రాయ మంగళమ్.
త్యక్తసాకేతవాసాయ చిత్రకూటవిహారిణే,
సేవ్యాయ సర్వయమినాం ధీరోదారాయ మంగళమ్.
సౌమిత్రిణా చ జానక్యా చాపబాణాసిధారిణే,
సంసేవ్యాయ సదా భక్త్యా స్వామినే మమ మంగళమ్.
దండకారణ్యవాసాయ ఖండితామరశత్రవే,
గృధ్రరాజాయ భక్తాయ ముక్తిదాయాస్తు మంగళమ్.
సాదరం శబరీదత్తఫలమూలాభిలాషిణే,
సులభ్యపరిపూర్ణాయ సత్సోద్రిక్తాయ మంగళమ్.
హనుమత్సమవేతాయ హరీశాభీష్టదాయినే,
వాలిప్రమథనాయాస్తు మహాధీరాయ మంగళమ్.

శ్రీమతే రఘువీరాయ సేతూల్లంఘితసింధవే,
జితరాక్షసరాజాయ రణధీరాయ మంగళమ్.
ఆసాద్య నగరీం దివ్యా మభిషిక్తాయ సీతయా,
రాజాధిరాజరాజాయ రామభద్రాయ మంగళమ్.
మంగళాశాసనపరై ర్మదాచార్యపురోగమైః,
సర్వైశ్చ పూర్వై రాచార్యైస్సత్కృతాయాస్తు మంగళమ్
తతః పితామహాస్యేత్యారభ్య స్వాచార్యాంతాన్గ్రంథా అను
సంధేయాః.

శ్రీస్మార్తమధ్వాదీనాం శ్రీరామాయణ
పఠనోపక్రమానుసంధేయక్రమః.

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్,
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే.
వాగీశాద్యా స్సుమనస స్సర్వార్థానా ముపక్రమే,
యం నత్వా కృతకృత్యా స్స్యు స్తన్నమామి గజాననమ్.
తతః శ్రీమచ్ఛంకరాచార్యాది గురుపరంపరాఽనుసంధేయా.
దోర్భిర్యుక్తా చతుర్భిస్స్ఫటికమణిమయీమక్షమాలాందధానా
హస్తైర్నైకేన పద్మం సిత మపి చ శుకం పుస్తకం చాపరేణ,
భాసాకుందేందుశంఖస్ఫటికమణినిభా భాసమానాఽసమానా
సా మే వాగ్దేవతేయం నివసతు వదనే సర్వదా సుప్రసన్నా.
కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకికోకిలమ్,
వాల్మీకేర్మునిసింహస్య కవితావనచారిణః,
శృణ్వన్ రామకథానాదం కో నయాతి పరాం గతిమ్.
యః పిబన్ సతతం రామచరితామృతసాగరమ్,

అత్యుచ్ఛ్రితం మునిం వందే ప్రాచేతస మకల్మషమ్.
గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసమ్,
రామాయణమహామాలారత్నం వందేఽనిలాత్మజమ్.
అంజనానందనం వీరం జానకీశోకనాశనమ్,
కపీశ మక్షహంతారం వందే లంకాభయంకరమ్.
ఉల్లంఘ్య సింధో స్సలిలం సలీలం య శ్శోకవహ్నిం జనకాత్మ
జాయాఃి, ఆదాయ తే నైవ దదాహ లంకాం నమామి తం
ప్రాంజలి రాంజనేయమ్.
ఆంజనేయ మతిపాటలాననం కాంచనాద్రికమనీయవిగ్రహమ్,
పారిజాతతరుమూలవాసినం భావయామి పవమాననందనమ్.
యత్రయత్ర రఘునాథకీర్తనం తత్రతత్ర కృతమస్తకాంజలిమ్,
బాష్పవారిపరిపూర్ణలోచనం మారుతింనమత రాక్షసాంతకమ్.
మనోజవం మారుతతుల్యవేగం జితేంద్రియం బుద్ధిమతాం వరి
ష్ఠమ్, వాతాత్మజం వానరయూథముఖ్యం శ్రీరామదూతం
శిరసా నమామి.

యః కర్ణాంజలిసంపుటై రహరహ స్సమ్య క్పిబ త్యాదరా
ద్వాల్మీకే ర్వదనారవిందగళితం రామాయణాఖ్యం మధు,
జన్మవ్యాధిజరావిపత్తిమరణై రత్యన్తసోపద్రవం
సంసారం స విహాయ గచ్ఛతి పుమా న్విష్ణోః పదం శాశ్వతమ్.
తదుపగతసమాససంధి యోగం సమమధురోపనతార్థవాక్యబద్ధమ్,
రఘువరచరితం మునిప్రణీతం దశశిరసశ్చ వధం నిశామయధ్వమ్.
వాల్మీకిగిరిసంభూతా రామసాగరగామినీ,
పునాతి భువనం పుణ్యా రామాయణమహానదీ.
శ్లోకసారసమాకీర్ణం సర్గకల్లోలసంకులమ్,

కాండగ్రాహమహామీనం వందే రామాయణార్ణవమ్.
వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షా ద్రామాయణాత్మనా.
వై దేహీసహితం సురద్రుమతలే హైమే మహామంటపే
మధ్యేపుష్పక మాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్,
అగ్రే వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యఃపరం
వ్యాఖ్యాంతం భరతాదిభిఃపరివృతం రామంభజే శ్యామలమ్.
వామే భూమిసుతా పురశ్చ హనుమాన్పశ్చా త్సుమిత్రాసుత
శ్శత్రుఘ్నో భరతశ్చ పార్శ్వదళయో ర్వాయ్వాదికోణేషుచ,
సుగ్రీవశ్చ విభీషణశ్చ యువరాట్ తారాసుతో జాంబవా
న్మధ్యే నీలసరోజకోమలరుచిం రామం భజే శ్యామలమ్.
నమోఽస్తు రామాయ సలక్ష్మణాయ దేవ్యై చ తస్యై జనకా
త్మజాయై, నమోఽస్తు రుద్రేంద్రయమానిలేభ్యో నమోఽస్తు
చంద్రార్కమరుద్గణేభ్యఃఃః

చరితం రఘునాథస్య శతకోటిప్రవిస్తరమ్,
ఏకైక మక్షరం ప్రోక్తం మహాపాతకనాశనమ్.
శృణ్వ న్రామాయణం భక్త్యా యఃపాదం పదమేవ వా,
స యాతి బ్రహ్మణ స్థానం బ్రహ్మణా పూజ్యతే సదా.
రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే,
రఘునాథాయ నాథాయ సీతాయాఃపతయే నమః.
యన్మంగళం సహస్రాక్షే సర్వదేవనమస్కృతే,
వృత్రనాశే సమభవత్తత్తే భవతు మంగళమ్.
యన్మంగళం సుపర్ణస్య వినతాఽకల్పయత్త్వరా,
అమృతం ప్రార్థయానస్య తత్తే భవతు మంగళమ్.
మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాత్మనే,
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళమ్.
అమృతోత్పాదనే దైత్యాన్ఘ్నతో వజ్రధరస్య యత్,
అదితిర్మంగళం ప్రాదాత్తత్తే భవతు మంగళమ్.
త్రీన్విక్రమాక్ర మతో విష్ణో రమితతేజసః,
యదాసీన్మంగళం రామ! తత్తే భవతు మంగళమ్.
ఋతవస్సాగరా ద్వీపా వేదా లోకా దిశశ్చ తే,
మంగళాని మహాబాహో! దిశంతు తవ సర్వదా.
కాయేన వాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాఽఽత్మనావాప్ర
కృతేస్స్వభావాత్, కరోమి యద్యత్సకలం పరస్మైనారాయ
ణాయేతి సమర్పయామి.

శ్రీగాయత్రీరామాయణమ్

తపస్స్వాధ్యాయనిరతం తపస్వీ వాగ్విదాం వరమ్,
నారదం పరిపప్రచ్ఛ వాల్మీకిర్మునిపుంగవమ్. ౧

స హత్వా రాక్షసాన్ సర్వాన్ యజ్ఞఘ్నాన్ రఘునందనః,
ఋషిభిః పూజిత స్సమ్యగ్వృత్రహేంద్రో విజయా పురా. ౨
విశ్వామిత్ర స్స ధర్మాత్మా శ్రుత్వా జనకభాషితమ్,
వత్స రామ ధనుః పశ్య ఇతి రాఘవ మబ్రవీత్. 3
తుష్టావాస్య తదా వంశం ప్రవిశ్య స విశాంపతేః,
శయనీయం నరేంద్రస్య తదాసాద్య వ్యతిష్ఠత. ౪
వనవాసం హి సంఖ్యాయ వాసాంస్యాభరణాని చ,
భర్తార మనుగచ్ఛంత్యై స్వీతాయై శ్వశురో దదౌ. ౫
రాజా సత్యం చ ధర్మం చ రాజా కులవతాం కులమ్,
రాజా మాతా పితా చైవ రాజా హితకరో నృణామ్. ౬
నిరీక్ష్య స ముహూర్తం తు దదర్శ భరతో గురుమ్,
ఉటజే రామ మాసీనం జటావల్కలధారిణమ్. ౭
యది బుద్ధిగ కృతా ద్రష్టు మగస్త్యం తం మహామునిమ్,
అద్యైవ గమనే బుద్ధిం రోచయస్వ మహాయశాః. ౮
భరతస్యార్యపుత్రస్య శ్వశ్రూణాం మమ చ ప్రభో,
మృగరూప మిదం వ్యక్తం విస్మయం జనయిష్యతి. ౯
గచ్ఛ శీఘ్ర మితో రామ సుగ్రీవం తం మహాబలమ్,
వయస్యం తం కురు క్షిప్ర మితో గత్వాద్య రాఘవ. ౧౦
దేశకాలౌ ప్రతీక్షస్వ క్షమమాణః ప్రియాప్రియే,
సుఖదుఃఖసహాః కాలే సుగ్రీవవశగో భవ. ౧౧
వంద్యాస్తేతు తపస్సిద్ధా స్తపసా వీతకల్మషాః,
ప్రష్టవ్యాశ్చాపి సీతాయాః ప్రవృత్తిం వినయాన్వితైః. ౧౨
స నిర్జిత్య పురీం శ్రేష్ఠాం లంకాం తాం కామరూపిణిమ్,
విక్రమేణ మహాతేజా హనుమాన్ మారుతాత్మజః. ౧౩

ధన్యా దేవా స్సగంధర్వా స్సిద్ధా శ్చ పరమర్షయః,
మమ పశ్యంతి యే నాథం రామం రాజీవలోచనమ్. ౧౪
మంగళాభిముఖీ తస్య సా తదాసీన్మహాకపేః,
ఉపతస్థే విశాలాక్షీ ప్రయతా హావ్యవాహనమ్. ౧౫
హితం మహార్థం మృదుపూర్వసంహితం వ్యతీతకాలాయతి
సంప్రతిక్షమమ్, నిశమ్య తదావాక్య ముపస్థితజ్వరః ప్రసంగవా
నుత్తర మేత దబ్రవీత్.
ధర్తాత్తా రక్షసాం శ్రేష్ఠ స్సంప్రాప్తోఽయం విభీషణః,
లంకైశ్వర్యం ధ్రువం శ్రీమా నయం ప్రాప్నోత్యకంటకమ్,
యో వజ్రపాతాశనిసన్ని పాతాన్న చుక్షుభే నాపి చచాలరాజా,
స రామబాణాభిహతో భృశార్త శ్చచాల చాపంచముమోచవీరః
యస్య విక్రమ మాసాద్య రాక్షసా నిధనం గతాః,
తం మన్యే రాఘవం వీరం నారాయణ మనామయమ్. ౧౯
న తే దదృశిరే రామం దహంత మరివాహినీమ్,
మోహితాః పరమాస్త్రేణ గాంధర్వేణ మహాత్మనా, ౨౦
ప్రణమ్య దేవతాభ్యశ్చ బ్రాహ్మణేభ్యశ్చ మైథిలీ,
బద్ధాంజలిపుటా చేద మువా చాగ్నిసమీపతః. ౨౧
చలనా త్పర్వతేంద్రస్య గణా దేవాశ్చ కంపితాః,
చచాల పార్వతీ చాపి తదాశ్లిష్టా మహేశ్వరమ్. ౨౨
దారాః పుత్రాః పురం రాష్ట్రం భోగాచ్ఛాదనభాజనమ్,
సర్వమేవావిభక్తం నో భవిష్యతి హరీశ్వర. ౨౩
యా మేవ రాత్రిం శత్రుఘ్నః పర్ణశాలాం సమావిశత్,
తా మేవ రాత్రిం సీతాఽపి ప్రసూతా దారకద్వయమ్. ౨౪
ఇదం రామాయణం కృత్స్నం గాయత్రీబీజసంయుతమ్,
త్రిసంధ్యం యః పఠే న్నిత్యం సర్వపాపైః ప్రముచ్యతే. ౨౫

దేవతాప్రార్థనా

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్,
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే.
రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే,
రఘునాథాయ నాథాయ సీతాయాఃపతయే నమః.

వాల్మీకిప్రార్థనా

కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకికోకిలం.
వాల్మీకేర్మునిసింహస్య కవితావనచారిణః,
శృణ్వన్రామకథానాదం కోన యాతి పరాం గతిమ్.

ఆంజనేయప్రార్థనా

అంజనానందనం వీరం జానకీశోకనాశనమ్,
కపీశ మక్షహంతారం వందే లంకాభయంకరం.
గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసం,
రామాయణమహామాలారత్నం వందేఽనిలాత్మజమ్.
మనోజవం మారుతతుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్,
వాతాత్మజం వానరయూథముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి.

శ్రీరామాయణప్రశంసా

శ్రీమద్బ్రహ్మ తదేవ బీజ మమలం యస్యాఙ్కుర శ్చిన్మయః
కాణ్డై స్సప్తభి రన్వితోఽతివితతో ఋష్యాలవాలోదితః,

పత్రైస్తత్వసహస్రకైస్సువిలసచ్ఛాఖాశతైః పఞ్చభి
శ్ఛాత్మప్రాప్తిఫల ప్రదో విజయతే రామాయణ స్సత్తరుః.
యః కర్ణాంజలిసంపుటై రహరహ స్సమ్యక్పిబ త్యాదరా
ద్వాల్మీకే ర్వదనారవిందగళితం రామాయణాఖ్యం మధు,
జన్మవ్యాధిజరావిపత్తిమరణై ర్యన్తసోపద్రవం
సంసారం స విహాయ గచ్ఛతి పుమా న్విష్ణోః పదంశాశ్వతమ్.
వాల్మీకిగిరిసంభూతా రామాంభోనిధిసంగతా,
శ్రీమద్రామాయణీగంగా పునాతు భువనత్రయం. 3

ఉమాసంహితాయాం ధర్మరాజం ప్రతిబ్రహ్మోక్తిః.

శ్రీరామప్రాతిపదిక మవశేనాపి సంగృణన్,
ముక్తిం ప్రాప్నోతి మనుజః కింపున ర్భక్తిపూర్వకమ్. ర
రాశబ్దో చ్చారణా దేవ పాతకా దేహపఞ్జరాత్,
నిర్యా న్త్యాయా న్తి పాపాని మవర్ణాదర్శనాత్పునః. ౫
రాశబ్దో చ్చారణే జాతే వక్త్రా త్పాపం విగచ్ఛతి,
మకారశ్రవణే జాతే భస్మీభావం గమిష్యతి. ౬

తత్రైవ తృతీయాధ్యాయే ఉమాం ప్రతిశివోక్తిః.

రామేతి రామచంద్రేతి రామభద్రేతి వా మనుం,
యావజ్జీవం జపన్నర్త్యో జీవన్ముక్తో న సంశయః. ౭
రామాయణస్య మాహాత్మ్యం వక్తుం వర్షశతైరపి,
అశక్యం విస్తరా ద్వక్తుం సంక్షేపా ద్వచ్మి సాంప్రతమ్. ౮
రామాయణస్య వాక్యంవా పాదంవా పదమేవవా,
భుక్త్యన్తేతు ప్రయుంజానో బ్రహ్మభూయాయ కల్పతే. ౯
రామాయణకథామేవ యే శృణ్వంతి నరోత్తమాః,
విధూతపాపా స్తే యాన్తి బ్రహ్మలోక మనామయమ్. ౧౦

అరణ్యకాండము

శ్రీమద్రామాయణే - అరణ్యకాణ్డే

ప్రథమస్సర్గః

ప్రవిశ్యతు మహారణ్యం దణ్డకారణ్య మాత్మవాన్,
దదర్శ రామో దుర్ధర్ష స్తాపసాశ్రమమణ్డలమ్. ౧

కుశచీరపరిచ్ఛన్నం బ్రాహ్మ్యా లక్ష్మ్యా సమావృతమ్,
యథా ప్రదీప్తం దుర్ధర్షం గగనే సూర్యమణ్డలమ్. ౨

శరణ్యం సర్వభూతానాం సుసమ్మృష్టాజిరం తథా,
మృగైర్బహుభి రాకీర్ణం పక్షిసంఘైస్సమాకులమ్. ౩

పూజితం చ ప్రశస్తం చ నిత్య మప్సరసాం గణైః,

విశాలై రగ్నిశరణై స్సుగాఢ్యై రజినైర్ణ కుశైః. ౪
సమిద్భి స్తోయకలశైర్ణ ఫలమూలై శ్చ శోభితమ్,

ఆరణ్యైశ్చ మహావృక్షైర్ణ పుణ్యైస్స్వాదుఫలై ర్వృతమ్. ౫

బలిహోమార్చితం పుణ్యం బ్రహ్మఘోషనినాదితమ్,
పుష్పైర్ణ్యనేకై ర్ణ పరిచ్ఛిన్నం పద్మిన్యా చ సపద్మయా. ౬

శ్రీ రస్తు

అరణ్యకాండ తాత్పర్యము

ఒకటవ సర్గము.

మహాధైర్యశాలియు దుర్ధర్షుండునగు రాముఁడు భయంకరాకారంబయిన దండకారణ్యంబుఁ బ్రవేశించి యచ్చటనుండు బుష్యాశ్రమంబులం జూచెను.

హోమాద్యర్థమయి తీసికొనివచ్చిన దర్భలనేతను దడిపి యారవేయఁబడిన వల్కలంబులచేతను ఒప్పుచున్నదియుఁ దపోబలజన్యంబగు బ్రహ్మవర్చస్సుచే జ్వలించుచున్నదియు నాకాశంబున దుర్దర్శంబై వెలుంగు మధ్యాహ్నసూర్యమండలమువోలెఁ జూపట్టుచున్నదియు నగు నాశ్రమసమూహమును రాముఁడు చూచెను.

సమస్తప్రాణులకును వాసయోగ్యంబును జక్కఁగా నలుకఁబడిన భూములుగలదియుఁ బెక్కుమృగంబులతోను మధురస్వరంబులగు పక్షులతోనుం గూడినదియు నగు నాశ్రమసమూహమును రాముఁడు చూచెను. ౩

ఎల్లప్పుడును భక్త్యతిశయంబున నర్తనంబుసేయుచున్న యచ్చరలచేఁ బూజింపఁబడుచున్న యాశ్రమసమూహముం జూచెను.

విశాలంబులగు నగ్నిహోత్రగృహంబులచేతను యాగపాత్రలచేతను కృష్ణాజినములచేతను దర్భలచేతమ సమిత్తులచేతను జలకలశంబులచేతను ఫలమూలంబులచేతను ఒప్పుచున్న బుష్యాశ్రమములను రాముఁడు చూచెను. ౪

మంచిఫలంబులుగలవియుఁ బవిత్రంబులు నగు గొప్పయడవివృక్షంబులతోఁగూడిన యాశ్రమసమూహమును రాముఁడు చూచెను. ౫

భూతబల్యాదిబలులతోను వైశ్వదేవాదిహోమములతోనుఁ గూడినదియుం బుణ్యంబును వేదపారాయణధ్వనితోఁ గూడినదియు దేవతార్చనకుసుమాఁ

ఫలమూలాశనైర్దాన్తైస్తీక్ష్ణకృష్ణాజినామ్బరైః,
సూర్యవైశ్వానరాభైశ్చ పురాణైర్మునిభిర్వృతమ్. ౬

పుణ్యైశ్చ నియతాహారైర్శోభితం పరమర్షిభిః,

తద్బ్రహ్మభవనప్రఖ్యం బ్రహ్మఘోషనినాదితమ్. ౭
బ్రహ్మవిద్భిర్మహాభాగైర్బ్రహ్మణైరుపశోభితమ్,
స దదృష్ట్వా రాఘవశ్శ్రీమాం స్తాపసాశ్రమమణ్డలమ్. ౮
అభ్యగచ్ఛన్మహాతేజా విజ్యం కృత్వా మహద్ధనుః,
దివ్యజ్ఞానోపపన్నాస్తే రామం దృష్ట్వా మహర్షయః. ౯
అభ్యగచ్ఛం స్తథా ప్రీతా వైదేహీం చ యశస్వినీమ్,

తే తం సోమమివోదగ్రం దృష్ట్వా వై ధర్మచారిణః. ౧౧
లక్ష్మణం చైవ దృష్ట్వా తు వైదేహీం చ యశస్వినీమ్,
మఙ్గళాని ప్రయుఞ్జానాగ్ని ప్రత్యగృహ్ణన్ద్విజవ్రతాః. ౧౨
రూపసంహననం లక్ష్మీం సౌకుమార్యం సువేషతామ్,
దదృశుర్విస్మితాకారా రామస్య వనవాసినః. ౧౩
వైదేహీం లక్ష్మణం రామం నేత్రైరనిమిషైరివ,
ఆశ్చర్యభూతాశ్చ దదృశుస్సర్వే తే వనచారిణః. ౧౪
అత్రినం హి మహాభాగా స్సర్వభూతహితే రతమ్,
అతిథిం పర్ణశాలాయాం రాఘవం సంన్యవేశయన్. ౧౫

బులతో నొప్పుచున్నదియుఁ గమలశోభితంబగు కమలాకరముతోఁ గూడి
నదియుఁ నగు బుష్యాశ్రమసమూహమును రాముఁడు చూచెను. ౬

ఫలమూలంబు లాహారంబుగాఁ గొనువారలును జితేంద్రియులును
వల్కలంబులను కృష్ణాజినంబులను ధరించియుండువారలును సూర్యునకు సరి
వచ్చువారలును అగ్నిహోత్రసమానులఁనగు వృద్ధమునులతోఁగూడిన బుష్యా
శ్రమసమూహమును రాముఁడు చూచెను. ౭

పరిశుద్ధులును జితాహారులు నగు మున్ను చెప్పఁబడిన మునులకును
బూజనీయులయిన మహర్షులతోనుంగూడిన యాశ్రమసమూహమును రాముఁడు
చూచెను. ౮

మహాతేజుఁడును శ్రీమంతుఁడు నగు రాముఁడు బ్రహ్మలోకంబు
వంటిదియు వేదఘోషంబుచే నలంకరింపఁబడినదియుఁ బ్రహ్మవేత్తలగు నుత్తమ
బ్రాహ్మణులతో నొప్పుచున్నదియు నగు నయ్యాశ్రమమండలంబుఁ చూచి
ధనుస్సు విజ్యంబు గావించి యయ్యాశ్రమంబులకుం బోయెను. ౯

దివ్యజ్ఞానసహితు లగుటంజేసి రాముఁడు నారాయణావతారరూపుఁ
డగుటయు సీతాలక్ష్మణులమహత్త్వంబు నెఱింగినవారలగు నమ్మహర్షులు సీతా
రామలక్ష్మణులం జూచి పరమసంతోషంబున నెదురొక్కనిరి. ౧౦

ధార్మికులును దృఢవ్రతులు నగు నమ్మహర్షులు ఉదయించుచంద్రుం
బోలె నున్నరాముని సీతాలక్ష్మణులనుంజూచి వారలకు మంగళాశీర్వాదంబులం
గావించుచుఁ బ్రతిగ్రహించిరి. ౧౧

వనవాసులు రామునిరూపంబును శరీరంబును లక్ష్మిని సౌకుమార్యంబును
సౌందర్యంబునుం జూచి యాశ్చర్యంబు నొందిరి. ౧౨

వనవాసు లందఱు సీతాదేవిని రామలక్ష్మణులను జెప్పపాటు విడిచి
పరమాశ్చర్యంబునం జూచిరి. ౧౩

అయ్యాశ్రమమండలంబున మహాభాగులగు మనులు సమస్తప్రాణిహితా
సక్తుఁడగు రాముం డతిథిగావచ్చుటకు సంతసించి యాయనను బర్ణశాలకుఁ
దీసికొనిపోయిరి. ౧౪

తతో రామస్య సత్కృత్యవిధినా పావకోపమాః,
ఆజగ్ము స్తే మహాభాగా స్సలిలం ధర్మచారిణః. ౧౬
పుష్పం మూలం ఫలం వన్య మాశ్రమం చ మహాత్మనః,
నివేదయిత్వా ధర్మజ్ఞా స్తతస్తే ప్రాఞ్జలయోఽబ్రువన్. ౧౭

ధర్మపాలో జన స్యాస్య శరణ్య స్త్వం మహాయశః,
పూజనీయ శ్చ మాన్యశ్చ రాజా దణ్డధరో గురుః. ౧౮

ఇన్ద్ర స్యేహ చతుర్భాగః ప్రజా రక్షతి రాఘవ!,
రాజా తస్మా ద్వరా న్భోగా న్భుఙ్క్తే లోకనమస్కృతః. ౧౯

తే వయం భవతా రక్ష్యా భవద్విషయవాసినః,
నగరస్థో వనస్థో వా త్వం నో రాజా జనేశ్వరః. ౨౦
న్యస్తదణ్డా వయం రాజ! న్నిత్యక్రోధా జితేన్ద్రియాః,
రక్షితవ్యా స్త్వయా శశ్వ ద్దర్భభూతా స్తపోధనాః. ౨౧

ఏవ ముక్త్వా ఫలై ర్మూలై ర్పుష్పై ర్వన్యై శ్చ రాఘవమ్,
అన్నై శ్చ వివిధాహారై స్సలక్ష్మణ మపూజయన్. ౨౨

తథాఽన్యే తాపసా స్సిద్ధా రామం వైఖ్యానరోపమాః,
న్యాయవృత్తా యథాన్యాయం తర్పయా మాసు రీశ్వరమ్. ౨౩

ఇతి శ్రీమదరణ్యకాణ్డే ప్రథమస్సర్గః ౧.

అంత నగ్నిహోత్రతుల్యులును మహాభాగులును బరమధార్మికులు నగు నమ్మునులు రామునకు స్వాగతంబుఁజెప్పి పూజార్థమయి జలంబుఁ దెచ్చిరి. ౧౬

దివ్యజ్ఞానోపపన్నులగు నాబుషులు మహోత్సుఁడగు రామునకు వనంబు నందుఁ గలిగినపుష్పంబులను ఫలమూలంబులను నివేదించి తమయాశ్రమంబును ఆయన కొప్పగించి రాముని నారాయణావతారత నెఱింగినవార లగుటచే భక్తిపూర్వకంబుగా నితరరాజులకన్న నధికుఁడును భగవంతుఁడు ననుభావనచే జేమోదువు గీలించి యిట్లని విన్నవించిరి. ౧౭

మహాయశుఁడవగు రాముఁడా! నీవు ధర్మమును బాలించువాఁడవగుటచే మాకందఱికిను శరణ్యుఁడవు; పూజింపను గౌరవింపనుఁ దగినవాఁడవు ఏలయన రాజు దుష్టుల శిక్షించుఁగావున దండ్రివంటివాఁడు. ౧౮

రాముఁడా! రాజు దేవేంద్రుని నాలవభాగంబునను నితరదిక్పాలుర యంశంబులను నిర్మింపఁబడినవాఁడు. ప్రజలను రక్షించును కావున నతనికి సమస్తభోగంబుల ననుభవించుట యుక్తముగా నున్నది. ౧౯

మేమందఱము నీదేశంబున నుండువారలము కావున నీవె మాకు రక్షకుఁడవు. పట్టణంబున నున్ననుు వనంబున నున్ననుు నీవె మాకు రాజవు. ౨౦

రాజవగు రాముఁడా! మేము ఎవ్వ రెంత యపకారముగావించినను వారిని శిక్షించుటను విడిచి, కోపంబుఁ బరిత్యజించి జితేంద్రియులమయి తపంబుగావించుచుండువారలము; బిడ్డలవంటివారము; కావున నీవు మమ్మెల్ల ప్పుడును దప్పక రక్షింపుచుండవలెను. అని యమ్మునులు రామునితోఁ జెప్పి కొనిరి. ౨౧

అమ్మహర్షు లీప్రకారంబునం బ్రార్థించి వన్యంబులగు పుష్పములచేతను ఫలమూలంబులచేతను మఱియు వనంబునం గలుగు నానావిధంబులయిన యితరాహారంబులచేతను రామలక్ష్మణులం బూజించిరి. ౨౨

అట్లగ్నిహోత్రసమానులును శాస్త్రోక్తాచారసంపన్నులును దపస్సిద్ధులు నగు నితరమహర్షులును యథాన్యాయంబుగ రాముం బూజించిరి. ౨౩

ఇది యొకటవసర్గము.

ద్వితీయస్సర్గః

కృతాతిథ్యోఽథ రామస్తు సూర్యస్యోదయనం ప్రతి,
ఆమన్త్ర్య స మునీం స్తథా స్నాన మే వాన్వగాహత. ౧
నానామృగగణాకీర్ణం శార్దూలవృకసేవితమ్,
ధ్వస్తవృక్షలతాగుల్మం దదర్శ సలిలాశయమ్. ౨
నిష్కూజనానాశకునిర్ఝిల్లికాగణనాదితమ్,
లక్ష్మణానుగతో రామో వనమధ్యం దదర్శ హ. 3

సీతయా సహ కాకుత్స్థ స్తస్మి న్ఘోరమృగాయుతే,
దదర్శ గిరిశృఙ్గాభం పురుషాదం మహాస్వనమ్. ౨
గమ్భీరాక్షం మహావక్త్రం వికటం విషమోదరమ్,
బీభత్సం విషమం దీర్ఘం వికృతం ఘోరదర్శనమ్. ౫
వసానం చర్మ వైయాఘ్రం వసార్ద్రం రుధిరోక్షితమ్,
త్రాసనం సర్వభూతానాం వ్యాదితాస్య మి వాన్తకమ్. ౬
త్రీం స్త్రింహాం శ్చతురో వ్యాఘ్రా న్ద్వౌ వృకౌ వృషతా౯దశ,
సవిషాణం వసాదిగ్ధం గజస్య చ శిరో మహత్. ౭
అవసజ్యాఽయసే శూలే వినదన్తం మహాస్వనమ్,
స రామం లక్ష్మణం చైవ సీతాం దృష్ట్వా చ మైథిలీమ్. ౮
అభ్యధావత సంక్రుద్ధ ప్రజాగ కాల ఇ వాన్తకః,
స కృత్వా భైరవం నాదం చాలయ న్నివ మేదినీమ్. ౯
అభ్యేత్య నాదాయ వై దేహీ మపక్రమ్యతతోఽబ్రవీత్,
యువాం జటాచీరధరౌ సభార్యౌ క్షీణజీవితౌ. ౧౦
ప్రవిష్టౌ దణ్డకారణ్యం శరచాపాసిధారిణౌ,

రెండవ సర్గము.

అంత నట్లు రాముఁడు వారలవలన నాతిథ్యంబువడసి సూర్యోదయం
బున నమ్మునుల నందఱి వీడ్కొని యరణ్యంబునకుఁ బోయెను. ౧

రాముఁడు లక్ష్మణసహితుఁడై నానామృగంబులతోఁ గూడినదియుఁ
బెద్దపులులు మున్నగు క్రూరజంతువులు గలదియు నలఁగినవృక్షంబులును లత
లును గుల్మములునుగలదియుఁ జూడ నసహ్యంబులయిన కొలంకులతోఁగూడిన
దియు భయంబునం జేసి ధ్వనింపక నిశ్చలంబులయియుండు నానావిధపక్షులు
గలదియు అధికసూక్ష్మరూపంబు లగుటవలన నిర్భయంబుగ ధ్వనించుచున్న
యాలపురుగులతో నొప్పుచున్నదియు నగు నరణ్యమధ్యంబుం జూచెను. ౨-౩

రాముఁడు సీతాలక్ష్మణులతోఁ గూడఁబోవుచుఁ బర్వతశిఖరాకారుం
డును మహానాదుండును గంభీరనయనుండును పెద్దనోరుగలవాఁడును మహా
కాయుఁడును, విషమోదరుండును, జూపరులకు రోఁతగలిగించువాఁడును,
విషమదేహుండును, దీర్ఘగాత్రుండును, వికృతుండును, భయంకరాకారుండును,
రక్తమాంసంబుల నార్ద్రంబయిన వ్యాఘ్రచర్మంబు ధరించియున్నవాఁడును,
సమస్తభూతభయంకరుండును, నోరుదెఱచుకొనియున్న యమునంబగిదిఁ జూప
ట్టుచున్నవాఁడును, మూఁడుసింహంబులను నాలుగు పెద్దపులులును రెండుతోఁ
డేళ్లను బదిజింకలను వసాదిగ్ధంబగు గొప్పయేనుంగుతలయొక్కటియును ఆయన
శూలంబునఁ గ్రుచ్చిపట్టుకొని భయంకరంబుగా నఱచుచున్నవాఁడునగు
నొక్కరాక్షసుం జూచెను. ౪-౭

ఆరాక్షసుఁడు సీతారామలక్ష్మణులం జూచి క్రుద్ధుఁడై సంహారకాలం
బున యముండు ప్రజలపైకి వచ్చునట్లు వారలపైకి వచ్చెను. ౮

ఆరాక్షసుఁడు భూమి యంతయుఁ గదలునట్లు భయంకరనాదంబుఁ
గావించి సీతనెత్తి చంకలో నుంచుకొని యావలికిం బోయి రామలక్ష్మణులం
జూచి యిట్లని చెప్పెను. ౯

మీరలు జటాచీరంబులు ధరించి భార్యాసహితులయి ధనుర్బాణంబు
లను ఖడ్గంబును ధరించి యీదండకారణ్యంబునకు వచ్చినారు కావున మీ
యాయుష్షు దీఱిన ట్లున్నది. ౧౦

కథం తాపసయో ర్వాం చ వాసః ప్రమదయా సహ. ౧౧
అధర్మచారిణో పాపా ర్ధా యువాం మునిదూషకౌ,

అహం వన మిదం దుర్గం విరాధో నామ రాక్షసః. ౧౨
చరామి సాయుధో నిత్య మృషిమాంసాని భక్షయన్,
ఇయం నారీ వరారోహా మమ భార్యా భవిష్యతి. ౧౩
యువయోః పాపయో శ్చాహం పాస్యామి రుధిరం మృధే,

తస్యై వం బ్రువతో దుష్టం విరాధస్య దురాత్మనః. ౧౪
శ్రుత్వా సగర్వితంవాక్యం సమ్భ్రాన్తా జనకాత్మజా,
సీతా ప్రవేప తోద్వేగా త్ప్రవాతే కదలీ యథా. ౧౫
తాం దృష్ట్వా రాఘవ స్సీతాం విరాధాఙ్కగతాం శుభామ్,
అబ్రవీ ల్లక్ష్మణం వాక్యం ముఖేన పరిశుష్యతా. ౧౬
పశ్య సౌమ్య! నరేన్ద్రస్య జనకస్యాత్మసమ్భవామ్,
మమ భార్యాం శుభాచారాం విరాధాఙ్కే ప్రవేశితామ్. ౧౭
అత్యన్తసుఖసంవృద్ధాం రాజపుత్రీం మనస్వినీమ్,

యదభిప్రేత మస్మాసు ప్రియం వరవృతం చ యత్. ౧౮
కైకేయ్యాస్తు సుసంపన్నం క్షిప్ర మద్యైవ లక్ష్మణ!,
యా న తుష్యతి రాజ్యేన పుత్రార్థే దీర్ఘదర్శినీ. ౧౯
యయాఽహం సర్వభూతానాం హితః ప్రస్థాపితో వనమ్,
అద్యేదానీం సకామా సా యా మాతామమ మధ్యమా. ౨౦

మీరలు బుుషులుగదా! స్త్రీతో నెట్లున్నారు? ౧౧

ఇట్లు మునివేషంబు వేసికొని మరల మునిజనవిరుద్ధంబుగా ధనుర్బాణా
ద్యాయుధంబులు ధరించి యధర్మం బాచరించుచున్న మీర లెవ్వరు? ౧౨

విరాధుండను పేరుగల రాక్షసుండ నగునేను బుుషిమాంసంబులం దిను
టకై యాయుధంబు ధరించి యెల్లప్పుడును వనంబునం దిరుగుచుందును.

సుందరములయిన పిఱుందులుగల యీవనితయు నాకుభార్య గాఁగలదు.
యుద్ధంబునఁ బాపిష్ఠులరగు మీరక్తంబు దనివిదీరం ద్రావెదను. అని విరాధుండు
రామలక్ష్మణులతోఁ జెప్పెను. ౧౩

అతిదుష్టంబుగాఁ బలికినదురాత్ముండగు విరాధుని గర్వంపుమాటలను విని
జనకమహారాజు కూఁతురయిన సీతాదేవి తొట్రుపాటు నొంది మికిలియు
భయముపడి పెనుగాలిచే నరఁటిచెట్టువలెఁ జలించెను. ౧౪

రాముఁడు విరాధుని చంకం జికిలియున్న సీతాదేవిం జూచి పరమ
దుఃఖంబున నో రెండ లక్ష్మణుం జూచి యీమాటం జెప్పెను. ౧౫

సౌమ్యుఁడవగు లక్ష్మణుఁడా! జనకమహారాజుకూతుఁరును మంచి
యాచారంబుగలదియు మికిలి సుఖంబునం బెరిఁగినదియు రాజకొమార్తెయుఁ
బతివ్రతయయును నధికకీర్తిని వహించినదియఁనగు నాభార్య సీత విరాధుని
చంకం జికిలియున్నది చూడుము. ౧౬

లక్ష్మణుఁడా! మనవిషయమయి కైకేయి యేమి యభిప్రాయపడినదో
యీయిష్టమును బొందుటకై వరవ్యాజంబున నడిగెనో. అదియంతయు నిప్పుడే
శీఘ్రమున సిద్ధించినది. ౧౭

ఏబిడ "భరతునకు రాజ్యంబు వచ్చుటమాత్ర మే చాలదు రాముఁడు
సర్వలోకప్రియుఁడు గావున నతఁ డుండునేని జనులందఱు నతనికే యను
కూలురగుదురు" అని దూరదృష్టితో నాలోచించి భరతునకు రాజ్యంబువచ్చి
నంతం దృప్తిఁజెందక "రాముఁ డడవికిఁబోయినచో సీతయు నతనివెంబడించును
సీత సౌందర్యవతి గావున రాక్షసు లాబిడ నపహరింతురు. అంత సీతయం
దతిమోహానురాగంబులుగల రాముఁడు తోడనే ప్రాణంబులు విడుచును.

పరస్పర్శాత్తు వై దేహ్యా న దుఃఖతర మస్తి మే,
పితు ర్వియోగా త్సౌమిత్రే! స్వరాజ్యహరణా త్తథా. ౨౧

ఇతి బ్రువతి కాకుత్స్థే బాష్పశోకపరిప్లుతే,
అబ్రవీ ల్లక్ష్మణః క్రుద్ధో రుద్ధో నాగ ఇవ శ్వసన్. ౨౨

అనాథ ఇవభూతానాం నాథ స్త్వం వాసవోపమః,
మయా ప్రేష్యేణ కాకుత్స్థ! కిమర్థం పరితప్యసే. ౨౩

శరేణ నిహత స్యాద్య మయా క్రుద్ధేనరక్షసః,
విరాధస్య గతాసోర్హ్మా మహీ పాస్యతి శోణితమ్. ౨౪
రాజ్యకామే మమ క్రోధో భరతే యో బభూవ హ,
తం విరాధే ప్రమోక్ష్యామి వజ్రీ వజ్ర మి వాచలే. ౨౫

మమ భుజబలవేగవేగితః
పతతు శరోఽస్య మహోరసి,
వ్యపనయతు తనో శ్చ జీవితం
పతతు తత స్స మహీం విఘూర్ణితః. ౨౬

ఇతి శ్రీమదరణ్యకాణ్డే - ద్వితీయస్సర్గః.

తృతీయస్సర్గః

ఇత్యుక్త్వా లక్ష్మణ శ్శీఘ్రా న్రాక్షసం ప్రహసన్నివ,

లేక విరక్తుఁడై మఱల నయోధ్యకు రానొల్లకుండును" అని చక్కఁగా నాలో చించి సమస్తభూతహితుఁడనగు నన్ను నడవికిఁ బంపెనో, అట్టి నామధ్య మాంబయగు కైకేయికోర్కి యీదినంబున నీక్షణమునందు ఫలించినది.

లక్ష్మణుఁడా! నాకు సీతను బరపురుషుఁడు స్పృశించుటవలనం గలుగు నంతదుఃఖము పితృమరణంబునంగాని రాజ్యంబుపోవుటచేఁగాని గలుగలేదు. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౧

ఇట్లు రాముఁడు పరమదుఃఖంబునం గన్నీళ్లు విడుచుచుఁ జెప్ప లక్ష్మణుఁడు రామశోకంబుఁ జూచి పరమక్రుద్ధుఁడై మంత్రవేగబద్ధంబగు సర్పంబుపగిది వేఁడినిట్టూర్పులు పుచ్చుచు నిట్లని చెప్పెను. ౨౨

రాముఁడా! నీవు సమస్తలోకంబులకును బ్రభుండవయి దేవేంద్రునకు సరివచ్చువాఁడవయి ప్రేష్యుఁడ నగునేనును సన్నిధానంబుననుండఁగా నిట్టి నాథుపగిదిఁ బరితపించెదవేల? ౨౩

ఇప్పుడు క్రుద్ధుఁడనగు నేను బాణంబున నీవిరాధునిం జంపి యతని రక్తమును భూమి ద్రావునట్లు గావించెదను. ౨౪

రాజ్యంబుఁ గోరిన భరతునిపై నాకుఁ గలిగిన కోపమునంతయు దేవేంద్రుఁడు పర్వతముపై వజ్రాయుధమును బ్రయోగించునట్లు విరాధునిపై విడిచెదను. ౨౫

నేను నాభుజబలంబుకొలఁది నాకర్ణాంతముగఁ బూరించివిడిచిన మహాబాణము ఈవిరాధుని విశాలవక్షస్థలంబుఁజొచ్చి ప్రాణంబులదేహమున నుండి పాఱిందోల నీవిరాధుఁడు గిఱగిఱం దిరిగి నేలం బడుఁగాక. అని లక్ష్మణుఁడు రామునకుం జెప్పెను.

ఇది రెండవసర్గము.

మూఁడవ సర్గము.

శ్రీమంతుఁడగు లక్ష్మణుఁడు ఇట్లు రామునకుం జెప్పి విరాధుంజూచి నవ్వుచు నిట్లని చెప్పెను.

కో భవా న్వన మభ్యేత్య చరిష్యతి యథాసుఖమ్. ౧
అథోవాచ పున ర్వాక్యం విరాధః పూరయ న్వనమ్,

ఆత్మానం పృచ్ఛతే బ్రూతం కౌ యువాం క్వ గమిష్యథః. ౨

త మువాచ తతో రామో రాక్షసం జ్వలితాననమ్,
పృచ్ఛన్తం సుమహాతేజా ఇక్ష్వాకుకుల మాత్మనః. ౩
క్షత్రియౌ వృత్తసమ్పన్నౌ విద్ధి నౌ వనగోచరౌ,
త్వాం తు వేదితు మిచ్ఛావః కస్త్వం చరసి దణ్డకాన్. ౪

త మువాచ విరాధ స్తు రామం సత్యపరాక్రమమ్,

హన్త వక్ష్యామి తే రాజ! న్నిబోధ మమ రాఘవ!. ౫
పుత్రః కిల జయ స్యాహం మమ మాతా శతహ్రదా,
విరాధ ఇతి మా మాహుః పృథివ్యాం సర్వరాక్షసాః. ౬
తపసా చాపి మే ప్రాప్తా బ్రహ్మణో హి ప్రసాదజా,
శస్త్రేణా వధ్యతా లోకే ఽచ్ఛేద్యాభేద్యత్వ మేవ చ. ౭

ఉత్సృజ్య ప్రమదా మేనా మనవేక్షౌ యథాగతమ్,
త్వరమాణౌ పలాయేథాం న వాం జీవిత మాదదే. ౮

తం రామః ప్రత్యువా చేదం కోపసంరక్తలోచనః,
రాక్షసం వికృతాకారం విరాధం పాపచేతసమ్. ౯
క్షుద్র! ధిక్త్వాం తుహీనార్థం మృత్యు మన్వేషసే ధ్రువమ్,
రణే సంప్రాప్యసే తిష్ఠ న మే జీవ న్గమిష్యసి. ౧౦

ఈవనంబున సుఖంబుగాఁ దిరుగుచున్నావే; నీ వెవ్వఁడవు? ౧

అంత విరాధుఁడు వనంబునం దంతయుఁ బ్రతిధ్వని గలుగ మఱల నిట్లని చెప్పెను.

మీసంగతి నే నడుగుచున్నానే చెప్పుఁడు; మీర లెవ్వరు? ఎచ్చటికిఁ బోఁబోవుచున్నారు? అని విరాధుఁడు చెప్పెను. ౨

అంత మహాతేజుఁడగు రాముఁడు తన్నడుగుచున్న జ్వలితముఖుండగు విరాధుం జూచి తనయిక్ష్వాకువంశము మొదలగు సంగతిఁ జెప్పెను. 3

మేము క్షత్రియులము సదాచారసంపన్నులము. అడవినుండువారలము. ఇంక నీసంగతి దెలియఁగోరెదము. నీ వెవ్వఁడవు? ఈదండకారణ్యంబునం దిరుగుచున్నావు. అనిరాముఁడు విరాధునితోఁ జెప్పెను. ౪

అంత విరాధుఁడు సత్యపరాక్రముఁడగు రాముం జూచి యిట్లని చెప్పెను.

రాముఁడా! ఱం చెప్పెదను. నాసమాచారమును వినుము. ౫

నేను జయుఁనికొడుకును. నాతల్లిపేరు శతహ్రద. నన్ను భూమియందు రాక్షసు లందఱు విరాధుఁడని పిలుతురు. ౬

మఱియు నేను మహాతపంబు గావించి బ్రహ్మదేవు ననుగ్రహంబున నాయుధంబునఁ జంప నలవిగాకుండుటయు ఛేదింప నలవిగాకుండుటయు నభేద్యతయుఁ బొందినాను. ౭

మీరలు ఈస్త్రీని విడిచి దీనియపేక్షను వదలుకొని వచ్చినదారింబట్టి శీఘ్రంబునఁ బరుగెత్తిపొండు. మీ ప్రాణంబులతో నాకుఁ బనిలేదు. అని విరాధుఁడు రామలక్ష్మణులతోఁ జెప్పెను. ౮

రాముఁడు కోపంబునొంది కన్నుల నెఱ్ఱఁదనంబు గదుర వికృతాకారుండును బాపబుద్ధియుం నగు విరాధుం జూచి యీ మాటం జెప్పెను. ౯

అల్పుఁడా! అతినీచమయిన పరస్త్రీహరణముఁ దలపెట్టినావు. నీవు మరణముఁ గోరివచ్చినట్లున్నది. యుద్ధంబున నే నట్లె గావించెదను. నిలువు. నాముందటఁ బ్రాణంబులతోఁ బోఁజాలవు. అని రాముఁడు చెప్పెను. ౧౦

తత స్సజ్యం ధనుః కృత్వా రామ స్సునిశితా ఞ్ఛరాన్.
సుశీఘ్ర మభిసంధాయ రాక్షసం నిజఘాన హ. ౧౧
ధనుషా జ్యాగుణవతా స ప్త బాణా న్ముమోచ హ,
రుక్మపుంఖాన్మహావేగా త్సుపర్ణానిలతుల్యగాన్. ౧౨
తే శరీరం విరాధస్య భిత్వా బర్హ్మ ణవాససః,
నిపేతు శ్శోణితా దిగ్ధా ధరణ్యాం పావకోపమాః. ౧౩
స విద్ధో న్యస్యవై దేహాం శూల ముద్యమ్య రాక్షసః,
అభ్యద్రవ త్సుసంక్రుద్ధ స్తదా రామం సలక్ష్మణమ్. ౧౪
స వినద్య మహానాదం శూలం శక్రధ్వజోపమమ్,
ప్రగృ హ్యశోభత తదా వ్యాత్తానన ఇ వాన్తకః. ౧౫

అథ తౌ భ్రాతరౌ దీప్తం శరవర్షం ववర్షతుః,
విరాధే రాక్షసే తస్మి న్నాకాలా న్తకయమోపమే. ౧౬

సప్రహస్య మహారౌద్రం స్థిత్వాఽజిహ్మగత రాక్షసః,
జృమ్భమాణస్య తే బాణాః కాయా న్నిష్పేతు రాశుగాః.౧౭

స్వర్గాత్తు వరదానేన ప్రాణాం స్సంరోధ్య రాక్షసః,
విరాధ శ్శూల ముద్యమ్య రాఘవా వభ్యధావత. ౧౮
త మాపతంతం వజ్రసఙ్కాశం గగనే జ్వలనోపమమ్,
ద్వాభ్యాం శరాభ్యాం చిచ్ఛేద రామ శ్శస్త్రభృతాం వరః. ౧౯

తద్రామవిశిఖచ్ఛిన్నం శూలం తస్య కరా ద్భువి,
పపా తాశనినా ఛిన్నం మేరో రివ శిలాతలమ్. ౨౦

అంత రాముఁడు ధనుస్సు సజ్యంబుగావించి కఱకు బాణంబుల సంధించి విరాధునిపైఁ బ్రయోగించెను. ౧౧

రాముఁడు అట్లు ధనువు నెక్కుపెట్టి బంగారు పింజలందుఁ గలవియు గరుడానిలసమానవేగంబులు నగు సప్తబాణంబులం బ్రయోగించెను. ౧౨

నెమిలిఱెక్కలు గట్టిన నిప్పువంటి యా బాణంబులు విరాధుని దేహంబు భేదించి నెత్తురుతోఁ గూడ నేలం బడినవి. ౧౩

అవ్విరాధుఁడు ఆ యేడుబాణంబులచేతను నొచ్చి పరమకుపితుఁడై సీతాదేవిని నేలనుంచి శూలంబుచేఁ బూని రామలక్ష్మణులపైకిఁ బరుగెత్తెను.

అప్పు డావిరాధుఁడు మహాధ్వనిగలుగునట్లు సింహనాదంబుగావించి ఇంద్రధ్వజంబువలె నత్యున్నతంబయిన శూలంబు చేఁబూని నోరుదెఱిచుకొని యుండు యముండువలెఁ జూపరులకు భయంబు గలిగించుచుండెను. ౧౪

అంత నారామలక్ష్మణు లిర్వురును విరాధుఁడు సీతను విడిచివచ్చుటచే నిర్భయంబుగాఁ బ్రళయకాలంబున సమస్తభూతసంహారంబు గావించు యమునింబోలియున్న యవ్విరాధునిపై బాణవర్షంబు గురిపించిరి. ౧౫

మహాభయంకరుఁడగు నావిరాధుఁడు వీరలెంతమాత్రమని నవ్వి నిలుచుండి దేహమునంతయు విఱుచుకొనెను. అప్పుడు మహావేగంబులగు నా బాణంబులన్నియు నతనిదేహంబుననుండి వెలువడి నేలం బడినవి. ౧౬

అంత నవ్విరాధుఁడు వరమహిమవలన మహాబలంబు వహించి శూలంబు చేఁబూని రామలక్ష్మణులపైకిఁ బరుగెత్తెను. ౧౭

ఆయంధకారులలోఁ నుత్తముఁడగు రాముఁడు ఆకాశంబున నగ్ని హోత్రంబుపగిది వెలుంగుచున్నదియు వజ్రసమానంబునగు నాశూలంబును రెండు బాణంబుల ఖండించెను. ౧౮

రాముని బాణంబులచేత ఖండింపఁబడిన యా శూలము వజ్రాయుధముచేఁ నఱకఁబడిన మేరుశిలాతలంబువలె విరాధునిహస్తముననుండి నేలం బడెను. ౧౯

తౌ ఖడ్గౌ తీక్ష్ణ ముద్యమ్య కృష్ణసర్పోపమౌ శుభౌ,
తూర్ణ మాపతత స్తస్య తదా ప్రహరతాం బలాత్. ౧౧

స వధ్యమాన స్సుభృశం బాహుభ్యాం పరిరభ్యతౌ,
అప్రకమ్ప్యౌ నరవ్యాఘ్రౌ రౌద్రగ ప్రస్థాతు మైచ్ఛత. ౧౨

త స్యాభిప్రాయ మాజ్ఞాయ రామో లక్ష్మణ మబ్రవీత్,

వహత్వ్యయ మలం తావ త్పథాఽనేన తు రాక్షసః. ౧౩
యథా చేచ్ఛతి సౌమిత్రే! తథా వహతు రాక్షసః,
అయమేవ హి నగ పన్థా యేన యాతి నిశాచరః. ౧౪

స తు స్వబలవీర్యేణ సముత్క్షిప్య నిశాచరః,
బాలా వివ స్కన్ధగతౌ చకారాతిబలౌ తతః. ౧౫
తావారోప్య తత స్స్కన్ధం రాఘవౌ రజనీచరః,
విరాధో నినద న్ఘోరం జగా మాభిముఖో వనమ్. ౧౬
వనం మహామేఘనిభం ప్రవిష్టో
ద్రుమై ర్మహాద్భి ర్వివిధై రుపేతమ్,
నానావిధై ర్మృగపక్షిసంఘై ర్విచిత్ర
శివాయుతం వ్యాళమృగై ర్వికీర్ణమ్. ౧౭

ఇతి శ్రీమదరణ్యకాండే తృతీయ స్సర్గః. 3

చతుర్థ స్సర్గః

హ్రియమాణౌ తు తౌ దృష్ట్వా వైదేహీ రామలక్ష్మణౌ,
ఉచ్చైశ్చ స్స్వరేణ చుక్రోశ ప్రగృహ్య సుభుజా భుజౌ. ౧

విరాధుఁడు శీఘ్రంబునఁ బైకివచ్చుటం జూచి యారామలక్ష్మణులు కృష్ణసర్పములవంటివియు జయావహములు నగు ఖడ్గంబులం బూని మిక్కిలి యుం బ్రహరించిరి. ౨౧

భయంకరుండగు విరాధుఁడు అట్లెంతకొట్టినను వదలక పురుషశ్రేష్ఠులును గదలింప నలవిగానివారలును నగు వారామలక్ష్మణులపైఁబడి వారలం జేతులఁ గవుఁగిలించుకొని యెత్తుకొని పోఁగోరెను. ౨౨

రాముఁ డతనియభిప్రాయంబు నెఱింగి లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను.

ఈతఁడు ఈదారినే మనలం దీసికొని పోవుఁగాక. ౨౩

లక్ష్మణుఁడా! ఈతని కెట్లు కోర్కియున్నదో అట్లే తీసికొనిపోవుఁ గాక. ఈరాక్షసుఁడు పోవునదే మనము పోవలసినదారిగా నున్నది. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౪

అంత నవ్విరాధుఁడు తనభుజబలంబున మహాబలశాలురగు వారామ లక్ష్మణులను బిడ్డలంబోలె నెత్తి తనభుజములపైఁ నుంచుకొనెను. ౨౫

అట్లు విరాధుఁడు రామలక్ష్మణుల నిర్వురను భుజములపైఁ నెక్కించు కొని భయంకరంబుగా నఱచుచు నరణ్యాభిముఖుఁడై పోయెను. ౨౬

అంత నవ్విరాధుఁడు మహామేఘుంబువలె దట్టముగానుండునదియుం నానావిధంబులగు గొప్పవృక్షములతో నిండినదియుం నానావిధంబులగు పక్షు లతో నొప్పుచున్నదియుం నక్కలును బెద్దపులులు మున్నగు క్రూరమృగంబు లును మెండుగాఁ గలదియు నగు మహావనముం బ్రవేశించెను. ౨౭

ఇది మూఁడవసర్గము.

నాల్గవసర్గము.

సుందరములగు భుజంబులుగల సీతాదేవి అట్లు రాక్షసుఁడు రామ లక్ష్మణులం గొనిపోవుటంజూచినంతనే పరమదుఃఖితయయి చేతులుపట్టుకొని పేరెలుంగున నిట్లని విలపించెను. ౧

ఏష దాశరథీ రామ స్సత్యవాక్ శీలవాక్ శుచిః,
రక్షసా రౌద్రరూపేణ హ్రియతే సహలక్ష్మణః. 1

మాం వృకా భక్షయిష్యన్తి శార్దూలా ద్వీపిన స్తథా,
మాం హరోత్సృజ్య కాకుత్స్థో నమస్తే రాక్షసోత్తమ!. 3

తస్యా స్తద్వచనం శ్రుత్వా వైదేహ్యా రామలక్ష్మణౌ,
వేగం ప్రచక్రతు ర్ఘోరా వధే తస్య దురాత్మనః. 2
తస్య రౌద్రస్య సౌమిత్రి స్సవ్యబాహుం బభఞ్జ హ,
రామస్తు దక్షిణం బాహుం తరసా తస్య రక్షసః. 4

స భగ్నబాహు స్సంవిగ్నో నిపపాతాశు రాక్షసః,
ధరణ్యాం మేఘసఙ్కాశో వజ్రభిన్న ఇవాచలః. 5

ముష్టిభి ర్జానుభిర్ పద్భి స్సూదయన్తౌ తు రాక్షసమ్,
ఉదస్యమోదస్యమ్య చా ప్యేనం స్థణ్డిలే నిష్పిపేషతుః. 8

స విద్ధో బహుభిర్బాణై ర్గఖడ్గాభ్యాం చ పరిక్షతః,
నిష్పిష్టో బహుధా భూమౌ న మమార స రాక్షసః. 9

తం ప్రేక్ష్య రామ స్సుభృశ మవధ్య మచలోపమమ్,
భయే ష్వభయద శ్శ్రీమా నిదం వచన మబ్రవీత్. 7

తపసా పురుషవ్యాఘ్ర! రాక్షసోఽయం న శక్యతే,
శస్త్రేణ యుధి నిర్జేతుం రాక్షసం నిఖనావహై. 10

దశరథమహారాజకుమారుఁడును సత్యవాదియుఁ సదాచారసంపన్నుఁడును బరిశుద్ధుఁడు నగు రాముని అతనితమ్ముని లక్ష్మణుని భయంకరాకారుఁడగురాక్షసుఁడు కొనిపోవుచున్నాఁడు! ౨

నన్ను తోడేళ్లను బెద్దపులులును జిరుతపులులును భక్షించును.

రాక్షసోత్తముఁడా! నీకు నమస్కారముచేసెదను. రామలక్ష్మణులను విడిచి నన్నుఁ దీసికొనిపొమ్ము. అని సీతాదేవి విలపించెను. 3

పరాక్రమవంతులగు నారామలక్ష్మణులు సీతాదేవి రోదనంబు విని దురాత్ముఁడగు నవ్విరాధుని శీఘ్రంబుగా వధింపఁ దలఁచుకొనిరి. ౪

భయంకరాకారుఁడగు నావిరాధుని యెడమచేతిని లక్ష్మణుఁడు ఖండించెను. రాముఁడు దక్షిణబాహువును ఖండించెను. ౫

మేఘసమానుఁడగు నావిరాధుఁడు చేతులువిరిగి భయపడి శీఘ్రంబున వజ్రాయుధముచేత ఖండితంబగు పర్వతముంబోలె నేలంబడెను. ౬

అంత రామలక్ష్మణులు విరాధుని నేలంబడవైచి పిడికిళ్లను మ్రోంకాళ్లను గాళ్లను నానావిధంబులఁ గ్రుమ్ముచు నెముకలన్నియుఁ విఱిచి ముద్దగాఁ గావించిరి. ౭

ఆవిరాధుఁడు పెక్కుబాణంబుల బాధింపఁబడియుఁ ఖడ్గంబుల నఱుకంబడియుఁ నేలపైఁ బెక్కువిధంబులఁ ద్రొక్కఁబడియుఁ మృతిపొందఁడయ్యె. ౮

ఎట్టిభయంబులు వచ్చినను అభయం బొసంగునట్టి మహాపురుషుఁడు శ్రీమంతుఁడు నగు రాముఁడు పర్వతాకారుఁడగు నవ్విరాధుఁడు ఆయుధంబున నవధ్యుండగుటఁ జక్కఁగా నెఱింగి లక్ష్మణుని జూచి యిట్లని చెప్పెను.

పురుషశ్రేష్ఠుఁడవగు లక్ష్మణుఁడా! ఈరాక్షసుఁడు తపసుగావించి వరంబు వడసియున్నాఁడు కావున నీతని నాయుధంబునం జంప నలవిగాకున్నది. అందువలన నితని నేలం బాఁతిపెట్టుదము. అని రాముఁడు లక్ష్మణులతోఁ జెప్పెను. ౧౦

తచ్ఛ్రుత్వా రాఘవేణోక్తం రాక్షసః ప్రశ్రితం వచః,
ఇదం ప్రోవాచ కాకుత్స్థం విరాధగి పురుషర్షభమ్. ౧౧
హతోఒస్మి పురుషవ్యాఘ్ర! శక్రతుల్యబలేన వై,
మయా తు పూర్వం త్వం మోహా న్నజ్ఞాతగిపురుషర్షభః. ౧౨

కౌసల్యా సుప్రజా రామ! తాత! త్వం విదితో మయా,
వైదేహీ చ మహాభాగా లక్ష్మణ శ్చ మహాయశాః. ౧౩

అభిశాపా దహం ఘోరాం ప్రవిష్టో రాక్షసీం తనుమ్,
తుమ్బురు ర్నామ గన్ధర్వ శ్శప్తో వై శ్రవణేన హ. ౧౪
ప్రసాద్యమాన శ్చ మయా సోఒబ్రవీ న్మాం మహాయశాః,

యదా దాశరథీ రామస్త్వాం వధిష్యతి సంయుగే. ౧౫
తదా ప్రకృతి మాపన్నో భవాం స్త్స్వర్గం గమిష్యతి,

ఇతి వైశ్రవణో రాజా రమ్భాసక్తం పురాఒనఘ!. ౧౬
అనుపస్థీయమానో మాం సంక్రుద్ధో వ్యాజహార హ.

తవ ప్రసాదా న్ముక్తోఒహ మభిశాపా త్సుదారుణాత్. ౧౭
భువనం స్వం గమిష్యామి స్వస్తి వోఒస్తు పరన్తప!,

ఇతో వసతి ధర్మాత్మా శరభఙ్గ ప్రతాపవాన్. ౧౮
అధ్యర్ధయోజనే తాత! మహర్షి స్సూర్యసన్నిభః,

తం క్షిప్ర మభిగచ్ఛ త్వం స తే శ్రేయో విధాస్యతి. ౧౯

విరాధుఁడు రాముఁడు చెప్పినమాటనువిని పురుషోత్తముఁడగు రాముం
జూచి వినయంబున నీమాటం జెప్పెను. ౧౧

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! దేవేంద్రతుల్యపరాక్రముఁడవగు
నీవు నన్ను వధించితివి. నేను అజ్ఞానంబునంజేసి నీవు సాక్షాత్పురుషోత్తముఁ
డవని యెఱుంగనైతి. ౧౨

నాయనా! నీవు సాక్షాన్నారాయణుఁడవు. కౌసల్యాగర్భమున జన్మిం
చినావని నా కిప్పుడు తెలిసినది. మహాభాగయగు సీతాదేవిస్వరూపంబును
మహాకీర్తిశాలియగు లక్ష్మణుని స్వరూపంబును దెలియవచ్చినది. ౧౩

నేను తుంబురువను గంధర్వుఁడను. కుబేరునిశాపంబున నిట్లు భయం
కరంబగు రాక్షసదేహంబు నొందితిని. ౧౪

అంత మహాయశుఁడగు నాకుబేరుఁడు నేను వేఁడుకొనం గరుణించి
యిట్లని చెప్పెను.

దశరథపుత్రుఁడగు రాముఁడు నిన్ను యుద్ధంబున వధింపఁగలఁడు.
అప్పుడు నీవు శాపవిముక్తుఁడవయి స్వర్గంబునొందఁగలవు. అని కుబేరుఁడు
చెప్పెను. ౧౫

పాపరహితుఁడవగు రాముఁడా! నేను మున్ను రంభాసక్తుఁడనై
యొలువునకుఁ బోమింజేసి కుబేరుఁడు మిక్కిలియుఁ గోపించి నా కీప్రకార
మున శాపంబు నొసంగెను. ౧౬

శత్రువులఁ దపింపఁజేయునట్టి రాముఁడా! నీయనుగ్రహంబునంజేసి
నన్నీభయంకరశాపంబు వదలినది. ఇంక నాస్థానంబునకుం బోయెదను. మీకు
మంగళంబు గలుగుఁగాక. ౧౭

నాయనా! ఇచ్చటి కొకటియునరామడదూరంబున ధర్మాత్ముఁడును
మహాతపశ్శాలియు సూర్యసమానతేజుఁడు నగు శరభంగుఁడనుమహాముని నివ
సించుచున్నాఁడు. ౧౮

నీవు శీఘ్రంబున నాశరభంగునొద్దకుఁ బొమ్ము. ఆయన నీకు మేలు
గావించును. ౧౯

అవటే చాపి మాం రామ! ప్రక్షిప్య కుశలీ వ్రజ,
రక్షసాం గతసత్త్వానా మేష ధర్మ స్సనాతనః. ౨౦
అవటే యే నిధీయన్తే తేషాం లోకా స్సనాతనాః,

ఏవ ముక్త్వాతు కాకుత్స్థం విరాధ శ్శరపీడితః. ౨౧
బభూవ స్వర్గసమ్ప్రాప్తో న్య స్తదేహో మహాబలః,
త చ్ఛ్రుత్వా రాఘవో వాక్యం లక్ష్మణం వ్యాదిదేశ హ. ౨౨
కుబ్జరస్యేవ రౌద్రస్య రాక్షస స్యాస్య లక్ష్మణ!,
వనేఽస్మిం స్తుమహా చ్ఛ్వభ్రం ఖన్యతాం రౌద్రకర్మణః. ౨౩

ఇత్యుక్త్వా లక్ష్మణం రామ ప్రదరగ ఖన్యతా మితి,
తస్థౌ విరాధ మాక్రమ్య కణ్ఠే పాదేన వీర్యవాన్. ౨౪

తతగ ఖనిత్ర మాదాయ లక్ష్మణ శ్శ్వభ్ర ముత్తమమ్,
అఖన శ్శార్దూలవత స్తస్య విరాధస్య మహాత్మనః. ౨౫
తం ముక్తకణ్ఠం నిష్పిష్య శబ్దుకర్ణం మహాస్వనమ్,
విరాధం ప్రాక్షిప చ్ఛ్వభ్రే నదన్తం భైరవస్వనమ్. ౨౬
త మాహవే నిర్జిత మాశు విక్రమౌ
స్థిరా వుభౌ సంయతి రామలక్ష్మణౌ,
ముదాన్వితౌ చిక్షిపతు ర్భయావహం
నదన్త ముత్క్షిప్య బిలే తు రాక్షసమ్. ౨౭

అవధ్యతాం ప్రేక్ష్య మహాసురస్య తౌ
శితేన శస్త్రేణ తదా నరర్షభౌ,
సమర్థ్య చాత్యర్థవికారదా వుభౌ
బిలే విరాధస్య వధం ప్రచక్రతుః. ౨౮

రామఁడా! నన్నుఁ బల్లమున్ద్రవ్వి పూడ్చి యటుపిమ్మట సుఖంబునం బొమ్ము. భూమిం బూడ్చుట మృతులగు రాక్షసులకు ముఖ్యధర్మము. రాక్షసులకళేబరములను భూమిం బూడ్చిపెట్టినచో వారలకుఁ బుణ్యలోకంబులు గలుగును. అని విరాధుఁడు రామునితోఁ జెప్పెను. ౧౦

మహాబలుఁడగు విరాధుఁడు బాణపీడితుఁడై రాముంజూచి యాప్రకారమునం జెప్పి యంత దేహంబు విడిచి స్వర్గంబు నొందెను. ౧౧

రాముఁడు విరాధునిమాటను విని లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను.

లక్ష్మణుఁడా! వెద్దయేనుఁగునకుఁబోలె భయంకరకర్ముఁడగు నీరాక్షసునకుఁ బెద్దపల్ల మొకటి యీవనమునం ద్రవ్వుము. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౧౨

మహాపరాక్రమశాలియగు రాముఁడు ఇట్లు పల్లంబు ద్రవ్వుమని లక్ష్మణునకుం జెప్పి విరాధునిఁ గదలనీయక కంఠంబునం గాలిచే నదమిపెట్టి నిలుచుండి యుండెను. ౧౩

అంత లక్ష్మణుఁడు పాఱిచిప్పఁ దీసికొని మహాకాయుఁడగు విరాధుని పార్శ్వభాగంబునం బెద్దబిలంబు ద్రవ్వెను. ౧౪

అంత రాముఁడు కాలంద్రొక్కివిడిచిన కంఠముగలవాఁడును మేకుల వంటిచెవ్వులుగలవాఁడు నగు నావిరాధుని బిలంబునం బడవైచిరి. ౧౫

శీఘ్రపరాక్రములును యుద్ధంబున వెనుదీయనివారలునగు రామలక్ష్మణులును సంతోషంబున భయంకరుఁడగు విరాధుని యుద్ధంబున జయించి యతని బిలంబునం బడవైచిరి. ౧౬

కార్యంబులందు మిక్కిలియుఁ బండితులును బురుషశ్రేష్ఠులునగు నారామలక్ష్మణులు విరాధుఁడు ఆయుధంబున కవధ్యుఁడగుటను జూచి యతనిపూడ్చివేయుటయే యుక్తంబని యాలోచించి యట్లు బిలంబుద్రవ్వి యతనిం బూడ్చిపెట్టిరి. ౧౭

స్వయం విరాధేన హి మృత్యు రాత్మనగ
ప్రసహ్య రామేణ వధార్థ మాప్సితః,
నివేదితగ కాననచారిణా స్వయం
న మే వధ శ్శస్త్రకృతో భవే దితి. 27

తదేవ రామేణ నిశమ్య భాషితం
కృతా మతి స్తస్య బిలప్రవేశనే,
బిలం చ రామేణ బలేన రక్షసా
ప్రవేశ్యమానేన వనం వినాదితమ్. 28

ప్రహృష్టరూపా వివ రామలక్ష్మణౌ
విరాధ మూర్ధ్వాగ ప్రదశే నిహత్య తౌ,
ననన్దతు ర్వీతభయా మహావనే
శిలాభి రన్త ర్దధతు శ్చ రాక్షసమ్. 29

తత స్తు తౌ కాఞ్చనచిత్ర కార్ముకౌ
నిహత్య రక్షగ పరిగృహ్య మైథిలీమ్,
విజహ్రతు స్తౌ ముదితౌ మహావనే
దివి స్థితౌ చన్ద్రదివాకరా వివ. 30

ఇతి శ్రీమదరణ్యకాణ్డే చతుర్థ స్సర్గః.

పఞ్చమ స్సర్గః

హత్వా తు తం భీమబలం విరాధం రాక్షసం వనే,
తత స్సీతాం పరిష్వజ్య సమాశ్వాస్య చ వీర్యవాన్. 1

అబ్రవీ ల్లక్ష్మణం రామో భ్రాతరం దీప్తతేజసమ్,
కష్టం వన మిదం దుర్గం నచ స్మ వసగోచరాః. 2

అభిగచ్ఛామహే శీఘ్రం శరభఙ్గం తపోధనమ్,

వనవాసియగు రాముఁడు బలాత్కారమునం దన్నుఁ జంపఁ దలంపు గొని నానావిధంబుల నతనిం బ్రహరింపుచుండుటనుజూచి యావిరాధుఁడు తానే తనకు ఆయుధంబునం జావుగలుగదనియు రామునకుం జెప్పెను. ౨౯

రాముఁడు ఆవిరాధునిమాటను వినియే యతని బిలంబునం బూడ్వఁ దలంచెను. రాముఁడు బలాత్కారంబున నవ్విరాధుని బిలంబునం బూడ్చ్చ నప్పుడు ఆరాక్షసుఁ డడవి యంతయు మహాధ్వని గలుగునట్లు అఱచెను. ౩౦

రామలక్ష్మణులు అట్లు విరాధుని భూమిబిలంబున వైచి పులకితగాత్రులయి యమ్మహావనంబున నెంతమాత్రమును భయంబులేక యవ్విరాధుని కళేబరమును తొల్లిచేఁ గప్పిరి. ౩౧

అంత దివ్యధనుర్ధులగు నారామలక్ష్మణులు విరాధుం జంపి సీతాదేవిం జేకొని పరమసంతుష్టులయి యమ్మహావనంబున నాకాశంబునం జంద్రసూర్యులపగిది విహరించుచుండిరి.

ఇది నాల్గవసర్గము.

ఐదవసర్గము.

మహాపరాక్రమశాలియగురాముఁడు అరణ్యంబున భయంకరపరాక్రముఁడగు విరాధుంజంపి యంత సీతం గవుఁగిలించి మంచిమాటలం దేర్చి మహాతేజుఁడగు తమ్ముని లక్ష్మణునిఁ జూచి యిట్లని చెప్పెను. ౧

ఈయడవి మిక్కిలియం నపాయకరముగానున్నది. మనమును అడవిలోనుండి మెదిగినవారలముకాము. కావున నిందుండఁదగదు. శీఘ్రంబున శరభంగ మహాముని యొద్దకుఁ బోయెదము. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను.

ఆశ్రమం శరభఙ్గస్య రాఘవోఽభిజగామ హ. 3
తస్య దేవప్రభావస్య తపసా భావితాత్మనః,
సమీపే శరభఙ్గస్య దదర్శ మహా దద్భుతమ్. ర
విభ్రాజమానం వపుషా సూర్యవై శ్వానరోపమమ్,
అవరుహ్య రథోత్సఙ్గా దాకాశే విబుధానుగమ్. ౫
అసంస్పృశ న్తం వసుధాం దదర్శ విబుధేశ్వరమ్,

సుప్రభాభరణం దేవం విరజోఽమ్బరధారిణమ్. ౬
తదిష్టై రేవ బహుభిగ పూజ్యమానం మహాత్మభిః,

హరిభి ర్వాజిభి ర్యుక్త మన్తరిక్షగతం రథమ్. ౭
దదర్శాదూరత స్తస్య తరుణాదిత్యసన్నిభమ్,

పాణ్డురాభ్రఘనప్రఖ్యం చన్ద్రమణ్డలసన్నిభమ్. ౮
అపశ్య ద్విమలం ఛత్రం చిత్రమాల్యోపశోభితమ్,
చామరవ్యజనే చాగ్ర్యే రుక్మదణ్డే మహాధనే, ౯
గృహీతే వరనారీభ్యాం ధూయమానే చ మూర్ధని,
గన్ధర్వామరసిద్ధా శ్చ బహవగ పరమర్షయః. ౧౦
అన్తరిక్షగతం దేవం వాగ్భి రగ్ర్యాభి రీడిరే,
సహ సమ్భాషమాణే తు శరభఙ్గేణ వాసవే. ౧౧
దృష్ట్వా శతక్రతుం తత్ర రామో లక్ష్మణ మబ్రవీత్,
రామోఽథ రథ ముద్దిశ్య లక్ష్మణాయ ప్రదర్శయన్. ౧౨
అర్చిష్మన్తం శ్రియా జుష్ట మద్భుతం పశ్య లక్ష్మణ!,
ప్రతపన్త మివాఽదిత్య మన్తరిక్షగతం రథమ్. ౧3

అంత రాముఁడు దేవప్రభావుండును దపంబునఁబరమాత్మను ధ్యానించు వాఁడు నగు నాశరభంగమహాముని యాశ్రమంబునకుం బోయెను. 3

రాముఁడు శరభంగునిసమీపంబున సూర్యాగ్నిసదృశంబును మహాతేజంబు నగు నాశ్చర్యావహమయిన యొకగొప్పవస్తువుం జూచెను. ర

అంతసమీపంబునకు వచ్చుటంజేసి రథంబుడిగ్గి భూమిని స్పృశింపక దేవతాపరివృతుఁడై యాకాశంబున శరభంగునొద్దకుఁ బోవుచున్న దేవేంద్రుని రాముఁడు చూచెను. ళ

కాంతిమంతంబులగు నాభరణంబులు ధరించియున్నవాఁడును స్వచ్ఛములయిన వస్త్రంబులం గట్టుకొనియున్నవాఁడును తనయట్టివారలగు పెక్కండ్రు మహాత్ములచేఁ బూజింపఁబడుచున్నవాఁడు నగు దేవేంద్రుని రాముఁడు దూరంబుననుండి చూచెను. ఱ

రాముఁడు అయ్యాశ్రమంబునకు సమీపంబున నాకాశంబునఁ బచ్చని గుఱ్ఱంబులతోఁగూడినదియు మధ్యాహ్నసూర్యుఁడుంబోలె వెలుంగుచున్న దియు నగు నాయింద్రునియరదంబుఁ గనెను. ౭

రాముఁడు తెల్లనిమేఘంబులవలె కుండునదియుఁ జంద్రమండలసమానంబును బుష్పమాలికాలంకృతంబునగు దేవేంద్రుని శ్వేతచ్ఛత్రంబునుం జూచెను.

ఉత్తమంబులును గాంచనదండములును గొప్పవెలగలవియు నుత్తమస్త్రీలచే గ్రహించి వీవఁబడుచున్నవియు నగు వింజామరలం జూచెను. ౯

గంధర్వులును సిద్ధులును దేవతలును బరమర్షులును ఆకాశంబుననున్న దేవేంద్రుని వేదవాక్యంబులం బ్రస్తుతించిరి. ౧౦

అంత దేవేంద్రుఁడు శరభంగమహామునితో మాటలాడుచుండఁగా రాముఁడు దేవేంద్రుంజూచి లక్ష్మణునకు దేవేంద్రునిరథంబులఁ జూపుచు నిట్లని చెప్పెను. ౧౧-౧౫

లక్ష్మణుఁడా! ఆకాశంబున శ్రీమంతంబును గాంతిమంతంబును మధ్యాహ్నసూర్యసమానంబును ఆశ్చర్యకరంబును నగు రథంబును జూడుము.

యే హయాః పురుహూతస్య పురా శక్రస్య న శ్రుతాః,
అన్తరిక్షగతా దివ్యా స్త ఇమే హరయో ధ్రువమ్. ౧౫

ఇమే చ పురుషవ్యాఘ్ర్యా తిష్ఠ న్త్యభితో రథమ్,
శతం శతం కుణ్డలినో యువానగ ఖడ్గపాణయః. ౧౬
విస్తీర్ణవిపులోరస్కాగ పరిఘాఽయతబాహవః,
శోణాంశువసనా స్సర్వే వ్యాఘ్ర్యా ఇవ దురాసదాః. ౧౭
ఊరోదేశేషు సర్వేషాం హారా జ్వలనసన్నిభాః,

రూపం బిభ్రతి సౌమిత్రే! పఞ్చవింశతివార్షికమ్. ౧౮

ఏతద్ధి కిల దేవానాం వయో భవతి నిత్యదా,
యథేమే పురుషవ్యాఘ్ర్యా! దృశ్యన్తే ప్రియదర్శనాః. ౧౯
ఇహైవ సహ వై దేహ్యా ముహూర్తం తిష్ఠ లక్ష్మణ!,
యావ జ్జానామ్యహం వ్యక్తం క ఏష ద్యుతిమా న్రథే. ౨౪

త మేవ ముక్త్వా సౌమిత్రి మిహైవ స్థీయతా మితి,
అభిచక్రామ కాకుత్స్థ శ్శరభఙ్గాశ్రమం ప్రతి. ౨౦
తత స్సమభిగచ్ఛన్తం ప్రేక్ష్య రామం శచీపతిః,
శరభఙ్గ మనుప్రాప్య వివిక్త ఇద మబ్రవీత్. ౨౧
ఇహోపయా త్యసౌ రామో యావ న్నాం నాభిభాషతే,
నిష్ఠాం నయతు తావ త్తు తతోమాం ద్రష్టు మర్హతి. ౨౨

జితవన్తం కృతార్థం చ ద్రష్టాఽహ మచిరా దిమమ్,

మున్ను మనము యాగముచేయుచాండ్రచే సభక్తికంబుగాఁ బిలువం బడునట్టి దేవేంద్రగుఱ్ఱములను వినియున్నామేఁ: ఆపచ్చనిగుఱ్ఱములు ఇవిగో యాకాశంబున వచ్చియున్నవిఁ: చూడుము. ౧౪

కుండలాలంకృతులును యౌవనవంతులును ఖడ్గపాణులును అత్యంత విశాలవక్షులును, ఇనుపగుదియలవంటిబాహువులుగలవారలును, ఎఱ్ఱనివస్త్రములు ధరించినవారలును, బెద్దపులులుంబోలె దురాసదులునగు నీపురుషశ్రేష్ఠులు రథంబుచుట్టును ఒక్కొకదిక్కున నూర్గురు నూర్గురుగా నిలుచున్నారేఁ: వీర లందఱుదేవతలు. ౧౫-౧౬

వీరల కందఱికును బొమ్మలపై దివ్యతేజంబులగు హారంబులు గలవు. చూడుము.

లక్ష్మణుఁడా! వీర లందఱు ఇరువదియయిదుసంవత్సరముల వయసుకు మించకున్నారు. ౧౭

దేవతలకు ఎప్పటికిని ఈయిరువదియైదుసంవత్సరములవయస్సు మించదు. వీర లెంత సుందరాకారులో! చూడుము. ౧౮

లక్ష్మణుఁడా! నీ విచ్చటనె సీతతోఁగూడ గొంచెముసేపు ఉండుము. నేనుబోయి కాంతిమంతుఁడగు నీతఁ డెవ్వఁడో స్పష్టముగాఁ దెలిసికొనివచ్చెదను. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౧౯

రాముఁడు ఇట్లు లక్ష్మణున కిచ్చటనె యుండుమని చెప్పి తాను శరభంగమహాముని యాశ్రమముతట్టు పోయెను. ౨౦

అంత దేవేంద్రుడు రాముఁడు వచ్చుటను జూచి శరభంగమహాముని సమీపమునకుం బోయి యేకాంతంబున నాయనతో నిట్లని చెప్పెను. ౨౧

ఇదిగో రాముఁడు వచ్చుచున్నాఁడు. ఇతఁడు నాతో మాటలాడుటకు మున్నె కార్యంబు సాధింపవలయును. కార్యసాధనం బయినపిమ్మట నన్నుఁ జూడవచ్చును. ౨౨

ఈతఁడు రావణునివధించి దేవతాకార్యంబు సాధించినపిమ్మట శీఘ్రంబునఁ నీతనిం జూచెదను.

కర్తవ్యానేన కర్తవ్యం మహా దన్యై స్సుదుష్కరమ్. 13
నిష్పాదయితా్వా తత్కర్మ తతో మాం ద్రష్టు మర్హతి,

ఇతి వజ్రీ తమామన్త్ర్య మానయితా్వా చ తాపసమ్. 14
రథేన హరియుక్తేన యయౌ దివ మరిన్దమః,

ప్రయాతే తు సహస్రాక్షే రాఘవ స్సపరిచ్ఛదమ్. 15
అగ్నిహోత్రముపాసీనం శరభఙ్గ ముపాగమత్,

తస్య పాదౌచ సఙ్గృహ్య రామ స్సీతా చ లక్ష్మణః. 16
నిషేదు స్సమనుజ్ఞాతా లబ్ధవాసా నిమన్త్రితాః,

తత శ్శక్రోపయానం తు పర్యపృచ్ఛ త్స రాఘవః. 17

శరభంగ శ్చ తత్సర్వం రాఘవాయ న్యవేదయత్,
మా మేష వరదో రామ! బ్రహ్మలోకం నినీషతి. 18
జిత ముగ్రేణ తపసా దుష్ప్రాపమకృతాత్మభిః,

అహం జ్ఞాతా్వ నరవ్యాఘ్ర! వర్తమాన మదూరతః. 19
బ్రహ్మలోకం న గచ్ఛామి తా్వ మదృష్టా్వ ప్రియాతిథిమ్,

త్వయాఽహం పురుషవ్యాఘ్ర! థార్మికేణ మహాత్మనా. 20
సమాగమ్య గమిష్యామి త్రిదివం దేవసేవితమ్,

ఇతఁడు మఱియెవ్వరికిని అసాధ్యమగు గొప్పకార్యము నొకటిఁ జేయవలసియున్నదిగదా! దానిఁ గావించినపిమ్మట నన్నుఁ జూచుట మంచిది. అని యింద్రుఁడు శరభంగునితోఁ జెప్పెను. 32

ఇట్లు శత్రువుల నణఁగఁ ద్రొక్కఁ నట్టిదేవేంద్రుఁడు ఆశరభంగమహా ముసికిం జెప్పి యాయనం బూజించి వీడ్కొని రథం బారోహించి స్వర్గం బునకుఁ బోయెను. 33

అంత దేవేంద్రుఁడు పోయినంతనే రాముఁడు సీతాలక్ష్మణులతోఁగూడ నగ్నిప్రవేశార్థమయి యగ్నిహోత్రము నుపాసించుచున్న శరభంగమహా ముని యొద్దకుఁ బోయెను. 34

రాముఁడును సీతాలక్ష్మణులును ఆశరభంగమహామునిపాదంబులకు నమ స్కరించి యాయన యాసనం బొసంగి యాతిథ్యంబు గ్రహింపుఁడని నుడువం గూర్చుండిరి. 35

అంత రాముఁడు శరభంగమహాముని దేవేంద్రుఁడు వచ్చినసంగతిం గుఱించి యడిగెను. 36

శరభంగుం డాసంగతియంతయు రామునకుం జెప్పెను.

రాముఁడా! వరంబులొసంగునట్టి యీదేవేంద్రుఁడు నేఁగావించిన యుగ్రతపస్సుచేఁ బ్రాప్తమయినదియు నాత్మవేత్తలుగానివారలకుఁ బొంద నలవిగానిదియు నగు బ్రహ్మలోకంబునకు నన్నుఁ దీసికొనిపోఁ దలంచి యున్నాఁడు. 37

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! నీ విచ్చట దగ్గఱనే యున్నావని యెఱింగి ప్రియాతిథివగు నిన్నుఁజూడక పోఁగూడదని బ్రహ్మలోకంబునకుం బోకున్నాను. 38

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! ధార్మికుఁడవు మహాత్ముఁడవునగు నిన్నుఁజూచి యటుపిమ్మట చేవసేవితంబగు బ్రహ్మలోకంబునకుఁ బోయెద నని యుంటిని. 39

అపియా నరశార్దూల! మయా లోకా జితా శుభాః. 30
బ్రాహ్మ్యశ్చ నాకపృష్ఠ్యాశ్చ ప్రతిగృహ్ణీష్వ మామకాన్,

ఏవ ముక్తో నరవ్యాఘ్ర స్సర్వశాస్త్రవిశారదః. 31
ఋషిణా శరభఙ్గేణ రాఘవో వాక్య మబ్రవీత్,
అహ మేవాహరిష్యామి సర్వలోకా న్మహామునే!. 33
ఆవాసం త్వహ మిచ్ఛామి ప్రదిష్ట మిహ కాననే,

రాఘవే ణైవ ముక్తస్తు శక్రతుల్యబలేన వై. 32
శరభఙ్గో మహాప్రాజ్ఞ పునరేవా బ్రవీద్వచః,
ఇహ రామ! మహాతేజా స్సుతీక్ష్ణో నామ ధార్మికః. 34
వసత్యరణ్యే ధర్మాత్మా స తే శ్రేయో విధాస్యతి,

సుతీక్ష్ణ మభిగచ్ఛ త్వం శుచౌ దేశే తపస్వినమ్. 35
రమణీయే వనోద్దేశే స తే వాసం విధాస్యతి,
ఇమాం మన్దాకినీం రామ! ప్రతిస్రోతా మనువ్రజ. 36
నదీం పుష్పోడుపవహాం తత్ర తత్ర గమిష్యసి,

ఏష పన్థా నరవ్యాఘ్ర ముహూర్తం పశ్య తాత మామ్. 37
యావ జ్జహామి గాత్రాణి జీర్ణాం త్వచ మివోరగః,

తతోఒగ్నిం సుసమాధాయ హుత్వా చాజ్యేన మన్త్రవిత్. 38
శరభఙ్గో మహాతేజాగ్ని ప్రవివేశ హుతాశనమ్,

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! నేను అక్షయంబులగు బ్రహ్మలోక స్వర్గలోకంబులను సాధించియున్నాను; వానినన్నింటిని నీకు సమర్పించెదను; ప్రతిగ్రహింపుము. అని శరభంగమహాముని చెప్పి తాను గావించిన సమస్త కర్మంబులను ఈశ్వరునకు సమర్పించెను. 30

పురుషశ్రేష్ఠుఁడును సమస్తశాస్త్రంబులు దెలిసినవాఁడునగు రాముఁడు శరభంగమహాముని చెప్పినమాటను విని యాయనతో నిట్లని చెప్పెను. 31

శరభంగమహామునీ! సమస్తలోకంబులను నేనే సాధించుకొనఁ గోరియున్నాను. నా కీయడవియందు వాసంబుచేయుటకుఁ దగినస్థలంబును మాత్రము జూపుము. అని రాముఁడు శరభంగమహామునితోఁ జెప్పెను. 33

మహాపండితుఁడగు శరభంగమహాముని రామునిమాటను విని మఱల రామునిం జూచి యిట్లని పలికెను. 34

రాముఁడా! ఈయడవియం దిచ్చటికి సమీపంబుననే మహాప్రభావుఁడును ధార్మికుఁడును ధర్మాత్ముఁడునగు సుతీక్ష్ణుండునగు మహర్షియున్నాఁడు. ఆయన నీకు మేలుగావించును. 35

నీవు సుతీక్ష్ణమహర్షి యొద్దకుఁ బొమ్ము; ఆయన నీకు రమణీయంబులును బరిశుద్ధంబునగు ప్రదేశంబున వాసస్థానం బేర్పఱచును. 36

రాముఁడా! ఈయేటిగట్టుననే పశ్చిమాభిముఖంబుగా మార్గ మొకటి యున్నది. అది కొంతదూరము ఏటికిదూరంబుగను ఉండును. ఏటిలోఁబుష్పా కారంబులగు తెప్ప లగపడుచుండును; నీ వాదారింబట్టి పొమ్ము. 32

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! నీవు కొంచెముసే పిచ్చట నన్నుఁ జూచుచుండుము; సర్పము కుబుసమును విడుచునట్లు నే జీర్ణదేహమును విడిచెదను. 38

అంత మహాతేజుండును సమస్తమంత్రజ్ఞుండునగు శరభంగమహాముని యగ్నిం బ్రజ్వలింపఁజేసి యాజ్యంబు ప్రేల్చి యగ్నిహోత్రముం బవేశించెను. 39

తస్య రోమాణి కేశాంశ్చ దదాహాగ్నిర్మహాత్మనః. ౪౦
జీర్ణాం త్వచం తథాఽస్థీని యచ్చ మాంసం సశోణితమ్,
రామస్తు విస్మితో భ్రాత్రా భార్యయా చ సహాత్మవాన్. ౪౧

స చ పావకసఙ్కాశః కుమార స్సమపద్యత,
ఉత్థాయాగ్నిచయా ఽత్తస్మా చ్ఛరభఙ్గో వ్యరోచత. ౪౨

స లోకా నాహితాగ్నీ నా మృషీణాం చ మహాత్మనామ్,
దేవానాం చ వ్యతిక్రమ్య బ్రహ్మలోకంవ్యరోహత. ౪౩
స పుణ్యకర్మా భవనే ద్విజస్య భగ
పితామహాం సానుచరం దదర్శ హ,
పితామహ శ్చాపి సమీక్ష్య తం ద్విజం
వవన్ద సుస్వాగత మిత్యువాచ హ. ౪౪

ఇతి శ్రీమదరణ్యకాణ్డే పఞ్చమ స్సర్గః.

షష్ఠ స్సర్గః.

శరభఙ్గే దివం యాతే మునిసఙ్ఘా స్సమాగతాః,
అభ్యగచ్ఛన్త కాకుత్స్థం రామం జ్వలితతేజసమ్. ౧
వైఖానసా వాలఖిల్యా సమ్ప్రక్షాళా మరీచిపాః,
అశ్మకుట్టా శ్చ బహవఃపత్రాహారా శ్చ థార్మికాః. ౨
దన్తోలూఖలిన శ్చైవ తథై వోన్మజ్జకాఃపరే,
గాత్రశయ్యా అశయ్యా శ్చ తథై వాభ్రావకాశకాః. ౩
మునయ స్సలిలాహారా వాయుభక్షా స్తథా పరే,
ఆకాశనిలయా శ్చైవ తథా స్థణ్డిలశాయినః. ౪
వ్రతోపవాసినో దాన్తా స్తథాఽర్ద్రపటవాససః,

అంత నయ్యగ్నిహోత్రంబున మహాత్ముఁడగు నాశరభంగుని వెండ్రు
కలఁను శిథిలంబగు చర్మమును అస్థులును మాంసంబును దగ్ధమయ్యెను. ర౦
అట్లు శరభంగునిశరీరం బగ్నిహోత్రంబున దగ్ధంబగుటను జూచి
మహాత్ముండగు రాముఁడును సీతయు లక్ష్మణుఁడుమ బరమాశ్చర్యంబు నొందిరి.
అంత నాశరభంగుఁడు అగ్నిహోత్రుఁడుంబోలె వెలుంగునట్టి
ముప్పదియేండ్లకు లోనయిన వయస్సుతోఁగూడిన రూపముగలవాఁడయి మహా
తేజఁబున వెలుంగుచు నయ్యగ్నిహోత్రంబుననుండి వెలువడెను. ర౮
ఆశరభంగమహర్షి ఆహితాగ్నిలోకంబులను మహాత్ములగుబుషులుచేరు
లోకఁబులను దేవలోకఁబులను అతిక్రమించి బ్రహ్మలోకంబుఁ జేరెను. ర౩
పుణ్యకర్ముఁడును బ్రాహ్మణోత్తమఁుఁడు నగు నాశరభంగమహాముని యు
బ్రహ్మలోకంబున సపరివారుఁడగు బ్రహ్మదేవుం జూచెను; బ్రహ్మదేవుఁ
డును శరభంగునిం జూచి సంతోషించి స్వాగతంబుఁ జెప్పెను. ర౪

ఇది ఐదవసర్గము.

ఆఱవసర్గము.

శరభంగుఁడు మృతిఁబొందినవెనుక మునులందఱు నొక్కటియయి
తేజంబున వెలుంగుచుండు రాము నొద్దకు వచ్చిరి. ౧
బ్రహ్మనఖంబులవలనం బుట్టినవైఖానసులను మునులఁను బ్రహ్మరోమం
బుల జన్మించినట్టి వాలఖిల్యులను మునులును దేహంబు లోపలిభాగమునం
తయు నీటిచేఁ గడుగుకొనునట్టి బుషులఁను చంద్రసూర్యుల కిరణంబులం
ద్రాగియుండువారలను దేహమంతయు తాళ్లచేఁ గొట్టుకొనువారలును
బత్రాహారులును వడ్లు మొదలగుధాన్యంబుల దంచుటకు బదులుగా దంతముల
చేతనే నమిలి పొట్టునువిడిచి గింజలనుమాత్రము దినువారలును కంఠము
లోఁతు నీళ్లలో నుండి తపముసేయువారలును దేహమునందే ఓమ్మునిమాఁదఁ

సజపాశ్చ తపోనిత్యా స్తథా పఞ్చతపోఽన్వితాః. ౫
సర్వే బ్రాహ్మ్యా శ్రియా జుష్టా దృఢయోగా స్సమాహితాః,
శరభఙ్గాశ్ర మే రామ మభిజగ్ము శ్చ తాపసాః. ౬

అభిగమ్య చ ధర్మజ్ఞా రామం ధర్మభృతాం వరమ్,
ఊచుగి పరమధర్మజ్ఞ మృషిసఙ్ఘా స్సమాహితాః. ౭
త్వమిక్ష్వాకుకులస్యాస్య పృథివ్యాశ్చ మహారథ,
ప్రధాన శ్చాసి నాథశ్చ దేవానాం మఘువా నివ. ౮

విశ్రుత స్త్రిషు లోకేషు యశసా విక్రమేణ చ,
పితృభక్తి శ్చ సత్యం చ త్వయి ధర్మ శ్చ పుష్కలః, ౯

త్వా మాసాద్య మహాత్మానం ధర్మజ్ఞం ధర్మవత్సలమ్,
అర్థిత్వా న్నాథ వత్యామ స్తచ్చ నః క్షన్తు మర్హసి. ౧౦
అధర్మ స్తు మహాం స్తాత! భవే త్తస్య మహీపతేః,
యో హరే ద్బలిషడ్భాగం న చ రక్షతి పుత్రవత్ః ౧౧

యజ్ఞాన స్సాన్వ నివ ప్రాణా న్పాణ్డై రిష్టాం తున్వతా నివ,
నిత్యయుక్త స్సదా రక్షం స్తస్మా న్నివషయవాసినః. ౧౨
ప్రాప్నోతి శాశ్వతీం రామ! కీర్తిం స బహువార్షికీమ్,

గాని భుజముమోఁదఁగాని తలయుంచుకొని నిద్రించువారలును నిద్రింపకయె
యుండువారలును శీతకాలంబున బయలనుండి తపముసల్పువారలును, జలమా
తాహారులును వాయుమాత్రాహారులును అనాధారంబుగ నాకాశంబున నుండు
వారలును నేలం బరుండువారలును వ్రతార్థమయి నిత్యోపవాసములుండు
వారలును జితేంద్రియులును ఎల్లప్పుడును దడిబట్టలం గట్టుకొనియుండు
వారలును వివిధమంత్రజపంబులు సేయువారలును స్వాధ్యాయపరాయణులును
గ్రీష్మకాలంబునఁ బంచాగ్నిమధ్యంబుననుండి తపంబు గావించువారలును
ఇట్లు అందఱును బ్రహ్మతేజస్సంపన్నులును దృఢయోగాభ్యాసశీలురును
సమాధినిష్ఠులునగు నానావిధానుష్ఠానసంపన్నులయిన మునులందఱు శరంభంగుని
యాశ్రమంబునకు వచ్చి రాముని సందర్శించిరి. ౬

ధర్మజ్ఞులగు నామహర్షులు పరమధర్మవేత్తయు ధనుర్ధరవరుండునగు
రాముని జూచి యిట్లని చెప్పిరి. ౭

మహారథుఁడవగు రాముఁడా! దేవేంద్రుఁడు స్వర్గంబునకు దేవతల
కును బ్రభుండును ముఖ్యుండనై యుండునట్లు నీవు భూమండలంబునకును
ఇక్ష్వాంకులంబునకును నాథుండవు. ౮

నీవును బరోపకారకీర్తిచేతను జలపరాక్రమంబునను ముల్లోకంబుల
యందును బ్రసిద్ధుండవు మఱియు నీవు పితృభక్తియు సత్యంబును గలవాఁ
డవు. పరమధార్మికుండవు. ౯

నాథుఁడా! మహాత్ముఁడవు ధర్మజ్ఞుఁడవు ధర్మవత్సలుండవు నగు నీయొ
ద్దకు వచ్చి యాచనబుద్ధిచే నొకటిఁ జెప్పెదము; క్షమించవలయును. ౧౦

నాయనా! ఎవ్వఁడు అఱవభాగము పన్నుదీసికొని ప్రజలఁ గొడు
కులంబోలె రక్షింపకుఁడునో ఆరాజును మితిలేని యధర్మము గలుగును. ౧౧

రాముఁడా! ఎవ్వఁడు నానావిధయత్నంబుసేయుచు నెల్లప్పుడును
నవహితుఁడై స్వదేశవాసుల నందఱును దనప్రాణంబులంబోలెఁ బ్రాణంబుల
కన్ననధికులగు కొడుకులంబోలెఁ బరిపాలింపుచుండునో ఆరాజు శాశ్వతంబగు

బ్రహ్మణః స్థాన మాసాద్య తత్ర చాపి మహీయతే. ౧౩

య త్కరోతి పరం ధర్మం ముని ర్మూలఫలాశనః,
తత్ర రాజ్ఞ శ్చతుర్భాగః ప్రజా ధర్మేణ రక్షతః. ౧౪

సోఽయం బ్రాహ్మణభూయిష్ఠో వానప్రస్థగణో మహాన్,
త్వన్నాథోఽనాథవ ద్రామ రాక్షసై ర్వ్యధ్యతే భృశమ్. ౧౫

ఏహి పశ్య శరీరాణి మునీనాం భావితాత్మనామ్,
హతానాం రాక్షసై ర్ఘోరై ర్బహూనాం బహుధా వనే. ౧౬
పమ్పానదీనివాసానా మనుమన్దాకినీ మపి,
చిత్రకూటాలయానాం చ క్రియతే కదనం మహత్. ౧౭
ఏవం వయం న మృష్యామో విప్రకారం తపస్వినామ్,
క్రియమాణం వనే ఘోరం రక్షోభి ర్భీమకర్మభిః. ౧౮
తత స్త్వాం శరణార్థం చ శరణ్యం సముపస్థితాః,
పరిపాలయ నో రామ వధ్యమానా న్నిశాచరైః. ౧౯
పరా త్వత్తో గతి ర్వీర! పృథివ్యాం నోపపద్యతే,
పరిపాలయ న స్సర్వా న్రాక్షసేభ్యో నృపాత్మజ. ౨౦

ఏతచ్ఛ్రుత్వా తు కాకుత్స్థ స్తాపసానాం తపస్వినామ్,
ఇదం ప్రోవాచ ధర్మాత్మా సర్వానేవ తపస్వినః. ౨౧
నైవ మర్థ మాం వక్తు మాజ్ఞప్తోఽ హం తపస్వినామ్,
కేవలేనాత్మకార్యేణ ప్రవేష్టవ్యం మయా వనమ్. ౨౨

కీర్తిఁబొందును; అంతంబున బ్రహ్మలోకంబునొంది యచ్చటను పూజితుఁడై వెలుంగును. ౧౩

ప్రజలందఱు నాఱవభాగము నొసంగుటంజేసి వారల రక్షింపవలెను; ఋషులేమియు నిచ్చువారలుకారే వారి నేల రక్షింపవలయుం ననవలదు; ఋషులు ఫలమూలంబుల నాహారంబుగాఁ గొనుచుఁ గావించుమహాధర్మంబు లోఁగూడ ధర్మంబునఁ బ్రజల రక్షించుచుండు రాజునకు నాలవభాగంబు గలదు. ౧౪

రాముఁడా! తఱచుగా నందఱు బ్రాహ్మణులెయయిన యీవానప్రస్థులందఱు నీవు నాథుఁడ వుండియు అనాదులుంబోలె రాక్షసులచే వధింపఁబడుచున్నారు. ౧౫

ఇదిగోరమ్ము; వనంబున నానావిధంబుల భయంకరులగు రాక్షసులచేఁ జంపఁబడిన పరమాత్మవేత్తలగు మునులు దేహంబుల పడియున్నవి; చూడుము. మందాకినీనదీతీరంబునందేమి పంపానదీతీరంబునందేమి చిత్రకూట పర్వతంబునందేమి వాసముసేయు ఋషుల నందఱు వధించుచున్నారు. ౧౬

ఇట్లడవియందు భయంకరముగా ఋషులను వధించుటను మేము సహింపఁజాలము. ౧౭

రాముఁడా! అందువలన మేము రక్షణార్థమయి శరణ్యుఁడగు నిన్ను శరణుఁబొందినాము; రాక్షసులచే వధింపఁబడుచున్న మమ్ము రక్షింపుము. ౧౮

పరాక్రమశాలివి రాచకొమరుఁడ వగురాముఁడా! నీకన్న మాకు వేఱెగతి భూమండలంబున నెచ్చటను లేదు. మమ్ము ఈరాక్షసబాధ దొలఁగించి రక్షింపుము. అని ఋషులు రాముని తోఁ జెప్పుకొనిరి. ౧౯

ధర్మాత్ముఁడగు రాముఁడు మహాతపస్సంపన్నులగు నాఋషులు చెప్పిన మాటను విని యాఋషుల నందఱం జూచి యీమాటం జెప్పెను. ౨౦

మీరలు నావిషయమయి యిట్లు చెప్పవలదు; నన్ను మీర లాజ్ఞాపింప వలయునుగాని పరిపాలింపుమని చెప్పరాదు. నాకార్యముచేత నే నీయడవికి రావలసియుండినది; ఇప్పుడు తపస్విజనరక్షణము రెండవఫల మగుచున్నది.

విప్రకార మపాక్రష్టుం రాక్షస్యై ర్భవతా మిమమ్,
పితు స్తు నిర్దేశకరగ ప్రవిష్టోఽహ మిదం వనమ్. 13

భవతా మర్థసిద్ధ్యర్థ మాగతోఽహం యదృచ్ఛయా,
తస్య మేఽయం వనే వాసో భవిష్యతి మహాఫలః. 14
తపస్వినాం రణే శత్రూన్హన్తు మిచ్ఛామి రాక్షసాన్,
పశ్యన్తు వీర్య మృషయ స్సభ్రాతు ర్మే తపోధనాః. 15

దత్త్వాఽభయం చాపి తపోధనానాం
ధర్మే ధృతాత్మా సహ లక్ష్మణేన,
తపోధనైశ్చాపి సభాజ్యవృత్త
స్సుతీక్ష్ణమేవాభిజగామ వీరః. 16

ఇతి శ్రీమదరణ్యకాణ్డే షష్ఠస్సర్గః.

సప్తమ స్సర్గః

రామ స్తు సహితో భ్రాత్రా సీతయా చ పరన్తపః,
సుతీక్ష్ణస్యాశ్రమపదం జగామ సహ ద్విజైః. 1

స గత్వా దూర మధ్వానం నదీ స్తీర్త్వా బహూదకాః,
దదర్శ విపులం శైలం మహామేఘ మివోన్నతమ్. 2
తత స్తు దిక్ష్వాకువరౌ సన్తతం వివిధై ర్ద్రుమైః,
కాననం తౌ వివిశతు స్సీతయా సహ రాఘవౌ. 3

ప్రవిష్ట స్తు వనం ఘోరం బహుపుష్పఫలద్రుమమ్,

ఇప్పుడు నేను తండ్రియాజ్ఞను నెఱవేర్చుటకును మీ కిప్పుడు రాక్షసులచేఁ గలిగినకష్టమును నివారించుటకైయును ఈయడవికి వచ్చినవాఁడనైతిని. ౭౩

నేను యాదృచ్ఛికంబుగా మీకార్యసిద్ధియగుటకై నే నిచ్చటికివచ్చినాను; కావున నా కీవనంబున నుండుటవలన మహాఫలంబు గలుగును. ౭౪

నేను ఋషులకు శత్రువులుగానుండు రాక్షసుల నందఱను యుద్ధంబున వధింపఁగోరియున్నాను; తపోధనులగు ఋషులందఱు యుద్ధంబున నాపరాక్రమంబును నాతమ్మునిపరాక్రమంబునుం జూడఁగలరు. అని రాముఁడు ఋషులకుఁ జెప్పెను. ౭౫

వీరుఁడును ధర్మంబునందుఁ జలనములేనివాఁడును ఋషులకుఁగూడఁ బూజనీయంబగు నాచారంబుగలవాఁడు నగు రాముఁడు ఋషులకు అభయం బొసంగి లక్ష్మణుంగూడి సుతీక్ష్ణమహాముని యొద్దకుఁ బోయెను. ౭౬

ఇది యాఱవసర్గము.

ఏడవ సర్గము.

శత్రువులఁ దపింపఁ జేయునట్టిరాముఁడు సీతాలక్ష్మణసహితుఁడై యా వైఖానసాదిబ్రాహ్మణులు వెంబడింప సుతీక్ష్ణమహాముని యాశ్రమంబునకుఁ బోయెను. ౧

రాముఁడట్లు దూరముగాఁబోయి అధికజలముగల నదులను దాఁటి మహా మేఘమువలెనున్న యత్యున్నతంబగు నొక్కపర్వతముం గనెను. ౨

అంత నిక్ష్వాకువంశమునం బుట్టినవారలలో నుత్తములగు నారామ లక్ష్మణులు సీతాసంయుతులయి నానావృక్షసమూహసంకులంబగు నాపర్వత సమీపమందలి యరణ్యంబుఁ బ్రవేశించిరి. ౩

అట్లు రాముఁడు భయంకరంబును బుష్పపూర్ణంబులును ఫలవంతంబులు

దదర్శాశ్రమ మేకాన్తే చీరమాలాపరిష్కృతమ్. ౪

తత్ర తాపస మాసీనం మలపఙ్కజటాధరమ్,
రామ స్సుతీక్ష్ణం విధివ త్తపోవృద్ధ మభావత. ౫
రామోఽహ మస్మి భగవ! న్భవన్తం ద్రష్టు మాగతః,
త్వం మాభివద ధర్మజ్ఞ మహర్షే సత్యవిక్రమ. ౬

స నిరీక్ష్య తతో వీరం రామం ధర్మభృతాం వరమ్,
సమాశ్లిష్య చ బాహుభ్యా మిదం వచన మబ్రవీత్. ౭

స్వాగతం ఖలు తే వీర! రామ! ధర్మభృతాం వర,
ఆశ్రమోఽయం త్వయాఽక్రాన్త స్సనాథ ఇవ సామ్ప్రతమ్. ౮
ప్రతీక్షమాణ స్త్వా మేవ నారోహేఽహం మహాయశః,
దేవలోక మితో వీర! దేహం త్యక్త్వా మహీతలే. ౯

చిత్రకూట ముపాదాయ రాజ్యభ్రష్టోఽసి మే శ్రుతః,

ఇహోపయాతగ కాకుత్స్థ! దేవరాజ శ్శతక్రతుః. ౧౦
ఉపాగమ్య చ మాం దేవో మహాదేవ స్సురేశ్వరః,
సర్వా న్లోకా ఞ్జితా నాహ మమ పుణ్యేన కర్మణా. ౧౧
తేషు దేవర్షి జుష్టేషు జితేషు తపసా మయా,
మత్ప్రసాదా త్సభార్య స్త్వం విహరస్వ సలక్ష్మణః. ౧౨

త ముగ్రతపసా యుక్తం మహర్షిం సత్యవాదినమ్,
ప్రత్యువాచాత్మవా న్రామో బ్రహ్మాణ మివ కాశ్యపః. ౧౩

నగు వృక్షములతోఁ గూడినదియునగు నాయడవిం జొచ్చి యచ్చట నొక
వివిక్తభాగంబున నారచీరలసమూహాతోఁగూఁడినయాశ్రమముఁ జూచెను. ౪

అయాశ్రమమందు సుఖాసీనుండును ముఱికితోఁగూడిన జటలుగల
వాఁడును మహాతపశ్శాలియునగు సుతీక్ష్ణమహాముని ం జూచి యిట్లని చెప్పెను.

భగవంతుఁడవు ధర్మవేత్తవు నమోఘతపఃప్రభావుఁడవు నగు సుతీక్ష్ణ
మహామునీ! నేను రాముఁడనువాఁడ: నిన్నుఁ జూడవచ్చినాను: నీకు నమస్కా
రించెదను: ఆశీర్వదింపుము. అని రాముఁడు సుతీక్ష్ణునితోఁ జెప్పెను. ౬

అంత నాసుతీక్ష్ణమహాముని మహాపరాక్రమశాలియుఁ బరమధార్మి
కుండునగు నారామం జూచి దృఢంబుగాఁ జేతులఁ గవుఁగిలించుకొని
యీమాటం జెప్పెను. ౭

వీరుడవుఁ బరమధార్మికుఁడవునగు రాముఁడా! నీకు స్వాగతంబగుఁ
గాక: నీవు వచ్చుటంజేసి యీయాశ్రమంబు సనాథం బయినది. ౮

మహాయశుండవు వీరుఁడవు నగు రాముఁడా! నీవు వత్తువు నీదర్శనము
సేయవలెనని యెదురుచూచుచునే యింకను ఈదేహమును విడిచి స్వర్గమునకుఁ
బోవకయుంన్నాను. ౯

నీవు రాజ్యభ్రష్టుఁడవై వనంబునకు వచ్చినావని నేను జిత్రకూటం
బుననుండి వినుచున్నాను.

రాముఁడా! దేవరాజుఁడగు నింద్రుం డిచ్చటికి వచ్చిపోయిఁనాడు.
దేవదేవుఁడగు నాదేవేంద్రుఁడు నాయొద్దకువచ్చి నాతపస్సుచేత
సమస్తలోకంబులును జయింపఁబడినట్లు చెప్పినాఁడు. ౧౧

నీవు నాప్రసాదంబున తపస్సుచే నే నార్జించినదేవర్షి సేవితంబులగు
నాదివ్యలోకంబులయందు సీతను లక్ష్మణునింగూడి సుఖంబున విహరింపు
చుండుము. అని సుతీక్ష్ణుఁడు రాముని తోఁ జెప్పెను. ౧౨

మహాత్ముఁడగురాముఁడు కాశ్యపుఁడు బ్రహ్మదేవునితోఁ జెప్పినట్లు
మహాతపశ్శాలియు సత్యవాదియు నగునాసుతీక్ష్ణమహాముని ం జూచి యిట్లని
చెప్పెను. ౧౩

అహమేవాహరిష్యామి స్వయం లోకా న్మహామునే !,
ఆవాసం త్వహ మిచ్ఛామి ప్రదిష్ట మిహ కాననే. ౧౪
భవాం స్సర్వత్ర కుశల స్సర్వభూతహితే రతః,
ఆఖ్యాత శ్శరభఙ్గేణ గౌతమేన మహాత్మనా. ౧౫

ఏవ ముక్త స్తు రామేణ మహర్షి ర్లోకవిశ్రుతః,
అబ్రవీ న్మధురం వాక్యం హర్షేణ మహతాఽఽప్లుతః. ౧౬
అయ మే వాశ్రమో రామ! గుణవా న్రమ్యతా మిహ,
ఋషిసంఘానుచరిత స్సదా మూలఫలాన్వితః. ౧౭

ఇమ మాశ్రమ మాగమ్య మృగసంఘా మహోయశః !,
అటిత్వా ప్రతిగచ్ఛన్తి లోభయిత్వాఽకుతోభయాః. ౧౮
నాన్య ద్దోషం భవే దత్ర మృగేభ్యోఽన్యత్ర విద్ధి వై,
త చ్ఛ్రుత్వా వచనం తస్య మహర్షే ర్లక్ష్మణాగ్రజః. ౧౯
ఉవాచ వచనం ధీరో విక్రృష్య సశరం ధనుః,
తా నహం సుమహాభాగ ! మృగసఙ్ఘా న్సమాగతాన్. ౨౦
హన్యాం నిశితధారేణ శరేణాశనివర్చసా,
భవాం స్తు త్రాభిషజ్యేత కిం స్యా త్కృచ్ఛ్రతరం తతః. ౨౧

ఏతస్మిన్నాశ్రమే వాసం చిరం తు న సమర్థయే,
తమేవముక్త్వా వరదం రామ స్సన్ధ్యా ముపాగమత్. ౨౨

అన్వాస్య పశ్చిమాం సన్ధ్యాం తత్ర వాస మకల్పయత్,
సుతీక్ష్ణస్యాఽఽశ్రమే రమ్యే సీతయా లక్ష్మణేన చ. ౨౩

సుతీక్ష్ణమహాముని! నేనే నాకు లోకంబుల సంపాదించుకొనెదను: ఈయడవియందు మాకుఁదగిన నివాసస్థానమునుమాత్రము చెప్పఁగోరినాను. ౧౨

నీవు మహాత్ముఁడవనియు సర్వభూతహితకరుఁడవనియు మహాతుఁడును గౌతమవంశ్యుఁడునగు శరభంగమహాముని చెప్పినాఁడు. అని రాముఁడు సుతీక్ష్ణునితోఁ జెప్పెను. ౧౩

లోకప్రసిద్ధుఁడగునాసుతీక్ష్ణమహాముని రాముఁడు చెప్పినమాటనువిని పరమానందంబు నొంది మధురవచనంబున నిట్లని చెప్పెను. ౧౪

రాముఁడా! ఋషిసేవితంబును ఎల్లప్పుడును ఫలమూలసంపృద్ధంబై యుండు నదియు నగు నీయాశ్రమమే మంచిది. ఇచ్చటనే విహరింపుచుండుము. ౧౫

మహాయశుఁడవగు రాముఁడా! మృగంబులు నిర్భయముగా నీయాశ్రమమునకువచ్చి సంచరించి ఋషులను బాధపెట్టి పోవుచున్నవి. ౧౬

ఈయాశ్రమమునందు ఈమృగబాధయొకటె. మఱి వేఱేదోషమేదియుఁ లేదని యెఱుంగుము. అని సుతీక్ష్ణుఁడు రామునితోఁ జెప్పెను. ౧౭

ధీరుఁడగు నారాముఁడు ఆసుతీక్ష్ణమహాముని మాటను విని ధనువు నెక్కుపెట్టి యాకర్షించుచు నిట్లని చెప్పెను. ౧౮

మహాభాగుఁడవగు సుతీక్ష్ణుఁడా! నేను ఇచ్చట నున్నయెడ నామృగంబులు వచ్చినప్పుడు వానినన్నింటిని కఱకుబాణంబులం జంపుదును. ౧౯

అట్లు నీయాశ్రమంబున నుండుమృగంబులఁ జంపుటచే నీకుఁ గోపము వచ్చును. అంతకన్న నాకుఁ గష్టమేమియున్నది?. ౨౦

అట్లు కావున నీయాశ్రమంబున బహుకాలముండుటకు నా కిష్టము లేదు. అని రాముఁడు సుతీక్ష్ణమహాముని తోఁ జెప్పెను. ౨౧

రాముఁడు వరప్రదుఁడగు నాసుతీక్ష్ణమహాముని తో నీప్రకారమునం జెప్పి సంధ్యనుపాసించుటకై సరస్తీరంబునకుం బోయెను. ౨౨

రాముఁడు సాయంసంధ్యనుపాసించి రమణీయంబగు నాసుతీక్ష్ణ మహాముని యాశ్రంబున సీతాలక్ష్మణులతో నారాత్రివాసంబు గావించెను. ౨౩

తత శ్శుభం తాపసభోజ్య మన్నం
స్వయం సుతీక్ష్ణః పురుషర్ష భాభ్యామ్,
తాభ్యాం సుసత్కృత్య దదౌ మహాత్మా
సన్ధ్యానివృత్తౌ రజనీ మవేక్ష్య. ౨౪

ఇతి శ్రీమదరణ్యకాణ్డే సప్తమస్సర్గః.

అష్టమస్సర్గః

రామస్తు సహసౌమిత్రి స్సుతీక్ష్ణేనాభిపూజితః,
పరిణామ్య నిశాం తత్ర ప్రభాతే ప్రత్యబుధ్యత. ౧

ఉత్థాయ తు యథాకాలం రాఘవ స్సహ సీతయా,
ఉపాస్పృశ త్సుశీతేన జలే నోత్పలగన్ధినా. ౨
అథ తేఽగ్నిం సురాం శ్చైవ వైదేహీ రామలక్ష్మణౌ,
కాల్యం విధివ దభ్యర్చ్య తపస్వీశరణే వనే. ౩
ఉదయ న్తం దినకరం దృష్ట్వా విగతకల్మషాః,
సుతీక్ష్ణ మభిగమ్యేదం శ్లక్ష్ణం వచన మబ్రువన్. ౪
సుఖోషితా స్మ భగవం! స్త్వయా పూజ్యేన పూజితాః,
ఆపృచ్ఛామహి ప్రయాస్యామో మునయ స్త్వారయ న్తి నః. ౫
త్వరామహే వయం ద్రష్టుం కృత్స్న మాశ్రమమణ్డలమ్,
ఋషీణాం పుణ్యశీలానాం దణ్డకారణ్యవాసినామ్. ౬
అభ్యనుజ్ఞాతు మిచ్ఛామ స్సహైభి ర్మునిపుఙ్గవైః,
ధర్మనిత్యై స్తపోదాన్తై ర్విశిఖై రివ పావకైః. ౭

అవిషహ్యాతపో యావ త్సూర్యో నాతివిరాజతే,

అంత మహాత్ముడగు సుతీక్ష్ణమహాముని సంధ్యాకాలంబు గడచి రాత్రి యగుటంజూచి పురుషశ్రేష్ఠులగు రామలక్ష్మణులం బూజించి తాపసులు దినునట్టి యన్నంబును వారల కొసంగెను.

ఇది ఏడవసర్గము.

ఎనిమిదవ సర్గము

రాముఁడును లక్ష్మణుఁడును సుతీక్ష్ణమహాముని చేఁ బూజింపఁబడినవార లయి యయ్యాశ్రమంబున నారాత్రియంతయునుండి యుషఃకాలంబున నే మేలుకొనిరి.

రాముఁడు యుక్తకాలంబుననే మేలుకొని సీతతోఁగూడ గలువల సంబంధంబున సుగంధియయియుండు చల్లనినీట స్నానంబు గావించెను. 1

అంత ఋషినిలయంబగు వనంబున పాపరహితులగు సీతాదేవియుం రామలక్ష్మణులును ప్రాతఃకాలంబున యథావిధిగ నగ్నిహోత్రకార్యంబులు గావించి దేవతలం బూజించి సూర్యుఁడుదితుఁ డగుటనుజూచి సుతీక్ష్ణ మహా మునియొద్దకుఁ బోయి మధురవచనంబున నిట్లని చెప్పిరి. 3-ర

భగవంతుఁడ వగు సుతీక్ష్ణుఁడా! పూజ్యుఁడ వగు నీచే నానావిధ పూజలం బొంది మేము రాత్రియంతయుం సుఖంబుగ నుంటిమి. చెప్పిపోవుటకు వచ్చినాము. మావెంబడివచ్చిన మునులు మమ్ముఁ దొందరచేయుచున్నారు. 2

ఈదండకారణ్యంబున నుండునట్టిపుణ్యవంతులగు ఋషుల యాశ్ర మముల నన్నియుఁ జూడవలెనని మా కెచ్చుగాఁ ద్వర గలిగియున్నది. 4

మేమును బరమధార్మికులును మహాతపశ్శాలురును జితేంద్రియులును జ్వాలలులేని యగ్నిహోత్రములవంటివారలు నగు ఈమునివరులును నీయను మతిం గోరియున్నాము. 5

నీచకులంబునం బుట్టినవాఁడు తప్పుమార్గంబున రాజ్యలక్ష్మిని సంపా

అమార్గేణాఽగతాం లక్ష్మీం ప్రాప్యేవ వాన్వయవర్జితః. ౭
తావ దిచ్ఛామహే గన్తు

మిత్యుక్త్వా చరణౌ మునేః,
వవన్దే సహ సౌమిత్రి స్సీతయా సహ రాఘవః. ౮
తౌ సంస్పృశన్తౌ చరణా వుత్థాప్య మునిపుఙ్గవః,
గాఢ మాలిఙ్గ్య సస్నేహ మిదం వచన మబ్రవీత్. ౯

అరిష్టం గచ్ఛ పన్థానం రామ! సౌమిత్రిణా సహ,
సీతయా చానయా సార్ధం ఛాయయేవానువృత్తయా. ౧౦

పశ్యాఽశ్రమపదం రమ్యం దణ్డకారణ్యవాసినామ్,
ఏషాం తపస్వినాం వీర! తపసా భావితాత్మనామ్. ౧౧

సప్రాజ్యఫలమూలాని పుష్పితాని వనాని చ,
ప్రశస్తమృగయూథాని శాన్తపక్షిగణాని చ. ౧౩
ఫుల్లపఙ్కజషణ్డాని ప్రసన్నసలిలాని చ,
కారణ్డవవికీర్ణాని తటాకాని సరాంసి చ. ౧౪
ప్రదృశ్యన్తే దృష్టిరమ్యాణి గిరిప్రస్రవణాని చ,
రమణీయాన్యరణ్యాని మయూరాభిరుతాని చ. ౧౫
గమ్యతాం వత్స! సౌమిత్రే! భవా నపి చ గచ్ఛతు,
ఆగన్తవ్యం త్వయా తాత! పునరే వాశ్రమం మమ. ౧౬

ఏవ ముక్తస్తథే త్యుక్త్వా కాకుత్స్థ స్సహలక్ష్మణః,
ప్రదక్షిణం మునిం కృత్వా ప్రస్థాతు ముపచక్రమే. ౧౭

దించి విజృంభించునట్లు సూర్యుఁడు మఱియు నెండగాయ నారంభించుటకు
మున్నె పోవలయునని యున్నాము. అని సీతారామలక్ష్మణులు సుతీక్ష్ణమహా
ముని తోఁ జెప్పిరి. ౮

ఆసీతారామలక్ష్మణులు ఈప్రకారమునఁ జెప్పి యాసుతీక్ష్ణమహాముని
చరణంబులకు నమస్కరించిరి. ౯

మునిశ్రేష్ఠుఁడగు నాసుతీక్ష్ణమహాముని తనపాదంబులకు నమస్కరింపు
చున్న యారామలక్ష్మణులను లేవనెత్తి స్నేహాతిశయంబొప్ప దృఢముగఁ
గవుఁగిలించుకొని యిట్లని చెప్పెను. ౧౦

రాముఁడా! ఛాయయుంబోలెననువర్తించియుండునట్టి యాసీతను లక్ష్మ
ణునింగూడి నీవు పోవుచుండునప్పుడు నీమార్గము ఉపద్రవరహిత మయి
యుండుఁ గాక. ౧౧

పరాక్రమశాలివగు రాముఁడా! తపస్సుచేఁ బరమాత్మను ధ్యానింపు
చుండునట్టి యాదండకారణ్యమున నుండుమహర్షుల యాశ్రములం
జూడుము. ౧౨

ఫలమూలసమృద్ధంబులును మంచిమృగంబులు గలవియుఁ బరస్పర
వైరంబువిడిచి శాంతంబులయియుండు పక్షులతోఁగూడినవియు నగు పుష్పిత
వనంబులను వికసితంబులగు కమలంబులును నీరుకోడులునుగలిగి నిర్మలంబగు
జలముతోఁగూడిన తటాకంబులను సరస్సులను నేత్రానందకరంబులగు నెల
యేఱులను మధురంబుగాఁ గూయుచుండుమయూరంబులతోఁ గూడిన మనో
హరంబులగు నడవులను నీవు చూడఁగలవు. ౧౩-౧౪

లక్ష్మణుఁడా! నీవును బొమ్ము. రాముఁడా! నీవును బొమ్ము. అయితే
మీరు మఱల నాయాశ్రమంబున కొకమాఱు రావలయును. అని సుతీక్ష్ణ
మహాముని రామాదులకుఁ జెప్పెను. ౧౫

అట్లు రాముఁడు సుతీక్ష్ణునిమాటలువిని అట్లె యనిచెప్పి లక్ష్మణసహా
తుఁడై యమ్మునివరునకుఁ బ్రదక్షిణము గావించి పయనంబయ్యెను. ౧౬

తత శ్శుభతరే తూణీ ధనుషీ చాయతేక్షణా,
దదా సీతా తయో ర్భ్రాత్రోః ఖడ్గౌ చ విమలౌ తతః. ౧౭

ఆబధ్య చ శుభే తూణీ చాపౌ చాదాయ సుస్వనౌ,
నిష్క్రాన్తౌ వాశ్రమా ద్గన్తు ముభౌ తౌ రామలక్ష్మణౌ. ౧౮
శ్రీమన్తౌ రూపసమ్పన్నౌ దీప్యమానౌ స్వతేజసా,
ప్రస్థితౌ ధృతచాపౌ తౌ సీతయా సహ రాఘవౌ. ౧౯

ఇతి శ్రీమదరణ్యకాణ్డేఽష్టమస్సర్గః.

న వ మ స్స ర్గః

సుతీక్ష్ణేనాభ్యనుజ్ఞాతం ప్రస్థితం రఘునన్దనమ్,
హృద్యయా స్నిగ్ధయా వాచా భర్తార మిద మబ్రవీత్. ౧

అయం ధర్మ స్సుసూక్ష్మేణ విధినా ప్రాప్యతే మహాన్,
నివృత్తేన తు శక్యోఽయం వ్యసనా త్కామజా దిహ. ౨

త్రీణ్యేవ వ్యసనా న్యత్ర కామజాని భవ న్త్యుత,
మిథ్యావాక్యం పరమకం తస్మా ద్ధ్రుతరా వుభౌ. ౩
పరదారాభిగమనం వినా వైరం చ రౌద్రతా,
మిథ్యావాక్యం న తే భూతం న భవిష్యతి రాఘవ!. ౪

కుతోఽభిలాషణం స్త్రీణాం పరేషాం ధర్మనాశనమ్,
తవ నాస్తి మనుష్యేన్ద్ర! న చాభూ త్తే కదాచన. ౫
మనస్యపి తథా రామ! నైత ద్విద్యతే క్వచిత్,

అంత విశాలములగు కండ్లుగల సీతాదేవి యారామలక్ష్మణుల కిర్వుర కును మంచియస్త్రులపాదులను ధనుస్సులను నిర్మలంబగు పిడిగలకత్తులను ఇచ్చెను. ౧౧

అంత నారామలక్ష్మణులు తూణీరంబుల బంధించుకొని ధనుస్సులను గ్రహించి యాశ్రమంబుననుండి బయలువెడలిరి. ౧౨

శ్రీమంతులును మహాసౌందర్యశాలురునగు నారామలక్ష్మణులు నిజ దేహకాంతిచే వెలుంగుచు ధనుర్ధరులయి సీతతోఁగూడం బోయిరి. ౧౩

ఇది యెనిమిదవసర్గము.

తొమ్మిదవసర్గము

సీతాదేవి సుతీక్ష్ణమహాముని యనుమతింబొంది బయలువెడలిన పెనిమిటిని రాముం జూచి మధురంబును స్నేహయుక్తంబునగు వచనంబున నిట్లని చెప్పెను. ౧

ఈమునిధర్మము మిక్కిలియు గొప్పది; అతిసూక్ష్మార్థంబున సంపాదింపఁదగినది. కామజవ్యసనములను విడిచినవానికే దీని సంపాదింప శక్యమగునుగాని యితరుని కలవిగాదు. ౨

కామజవ్యసనములు మూఁడుగలవు.

అబద్ధముచెప్పుట గొప్పది; పరస్త్రీగమనమును వైరకారణములేకయె కోపం బవలంబించుటయుం నీకెండును దానికన్నను గొప్పవి. ౩

రాముఁడా! నీ విదివఱ కెన్నఁడును అబద్ధముఁ జెప్పినవాఁడవుకావు. ఇంకనుఁ జెప్పఁబోవునదియుం లేదు. ౪

అధర్మకారణంబగు పరస్త్రీలయందలి యభిలాష నీ కెక్కడిది?

మనుష్యేశ్వరుఁడవగు రాముఁడా! పరస్త్రీవాంఛమాత్రము నీకు లేదు; ఇదివఱ కెప్పుడును లేదు. మనస్సునందుఁగూడ నీ కట్టిసంకల్పమెప్పుడును గలుగదు. ౫

స్వదారనిరత స్త్వం చ నిత్య మేవ నృపాత్మజ! ౬
ధరిష్ఠ స్సత్యసన్ధశ్చ పితు ర్నిర్దేశకారకః,

సత్యసన్ధ! మహాభాగ! శ్రీమ! ల్లక్ష్మణపూర్వజ!. ౭
త్వయి సత్యం చ ధర్మ శ్చ త్వయి సర్వం ప్రతిష్ఠితమ్,

తచ్చ సర్వం మహాబాహో! శక్యం ధర్తుం జితేన్ద్రియైర్. ౮
తవ వశ్యేన్ద్రియత్వం చ జానామి శుభదర్శన!.

తృతీయం య దిదం రౌద్రం పరప్రాణాభిహింసనమ్. ౯
నిరై ర్వ్యరం క్రియతే మోహా త్తచ్చ తే సముపస్థితమ్,
ప్రతిజ్ఞాత స్త్వయా వీర! దణ్డకారణ్యవాసినామ్. ౧౦
ఋషీణాం రక్షణార్థాయ వధ స్సంయతి రక్షసామ్,

ఏతన్నిమిత్తం చ వనం దణ్డకా ఇతి విశ్రుతమ్. ౧౧
ప్రస్థిత స్త్వం సహ భ్రాత్రా ధృతబాణశరాసనః,
తత స్త్వాం ప్రస్థితం దృష్ట్వా మమ చిన్తాకులం మనః. ౧౨
త్వద్వ్యత్తం చిన్తయన్త్యా వై భవే న్నిశ్శ్రేయసం హి తత్,

నహి మే రోచతే వీర! గమనం దణ్డకా న్ప్రతి. ౧౩
కారణం తత్ర వక్ష్యామి వదన్త్యా శ్శ్రూయతాం మమ,
త్వం హి బాణధనుష్పాణిః భ్రాత్రా సహ వనం గతః. ౧౪
దృష్ట్వా వనచరాం స్సర్వా న్రక్షి తుకామా శ్శరవ్యయమ్,
క్షత్రియాణా మపి ధను ర్మహాశస్త్రాస్త్రనాని చ. ౧౫
సమీపతః స్థితం తేజో బల మున్మీయతే భృశమ్,

రాచకొమరుఁడవగు రాముఁడా! నీవు ఎల్లప్పుడును స్వభార్యయందే యాసక్తుఁడవు. పరమధార్మికుఁడవు; సత్యసంధుఁడవు; తండ్రియాజ్ఞకు జవ దాఁటవు. ౬

సత్యసంధుఁడవు మహాభాగుఁడవు శ్రీమంతుఁడవు లక్ష్మణుని యన్నవు నగు రాముఁడా! నీ యందు ధర్మంబును సత్యంబును అన్నిసద్గుణంబులును ప్రతిష్ఠితము లయి యున్నవి. ౭

మహాబాహుఁడవగు రాముఁడా! అట్టి పరమధార్మికత మొదలగు గుణంబులు జితేంద్రియులయం దుండును గాని మఱియెవ్వరియందును ఉండవు నీవు జితేంద్రియుండవని నాకుఁ జక్కఁగాఁ దెలియును. ౮

వైరము లేకయే ప్రాణిహింససేయుట యనుక్షుద్రవ్యసనము అజ్ఞానం బునఁ బామరులచేఁ జేయఁబడును. ఆది నీ కిప్పుడు తటస్థించియున్నది. ౯

పరాక్రమశాలివగు రాముఁడా! నీవు దండకారణ్యంబున నుండు ఋషుల రక్షించుటకై రాక్షసుల నందఱ యుద్ధంబున వధించెద నని ప్రతిజ్ఞ గావించినావు. ౧౦

నీవు ఇందుకొఱకే తమ్మునితోఁగూడ ధనుర్బాణంబులు ధరించి యీదండకారణ్యంబునకు వచ్చినావు. ౧౧

అంత నీ వట్లు బయలువెడలుటంజూచి నీ సత్యప్రతిజ్ఞతయు నీక్షేమం బునుం గుఱించి యాలోచింప నామనస్సునకు మిక్కిలియుఁ జింతయగు చున్నది. ౧౨

పరాక్రమశాలివగు రాముఁడా! దండకారణ్యమునకుఁ బోవుటయందు నాకిష్టములేదు అందుకుఁ గారణంబుఁ జెప్పెదను నామాటను వినుము. ౧౩

ధనుర్బాణంబులు దాల్చి తమ్మునితోఁగూడ వనంబునకు వచ్చిన నీవు వనంబుననుండు రాక్షసులంజూచినప్పుడు బాణంబులు విడుతువుగదా?. ౧౪

అగ్నిహోత్రునకు సమీపంబునఁ గట్టెలున్నయెడ తేజస్సువృద్ధిబొందు నట్లు క్షత్రియులకు సమీపంబున ధనుస్సున్నయెడఁ దేజస్సు వృద్ధిఁ బొందును. ౧౫

పురా కిల మహాబాహో! తపస్వీ సత్యవా క్కుచిః. ౧౬
కస్మిం శ్చి దభవ త్పుణ్యే వనే రతమృగద్విజే,

త స్యైవ తపసో విఘ్నం కర్తు మిన్ద్ర శ్శచీపతిః. ౧౭
ఖడ్గపాణి రథా గచ్ఛ దాశ్రమం భటరూపధృత్,
తస్మిం స్తదాశ్రమపదే నిశితగ ఖడ్గ ఉత్తమః, ౧౮
స న్యాసవిధినా దత్తః పుణ్యే తపసి తిష్ఠతః,

స తచ్ఛస్త్ర మనుప్రాప్య న్యాసరక్షణతత్పరః. ౧౯
వనే తం విచరత్యేవ రక్షన్ ప్రత్యయ మాత్మనః,

యత్ర గచ్ఛ త్యుపాదాతుం మూలాని చ ఫలాని చ. ౨౦
న వినా యాతి తం ఖడ్గం న్యాసరక్షణతత్పరః,

నిత్యం శస్త్రం పరివహ న్మృగేణ స తపోధనః. ౨౧
చకార రౌద్రిం స్వాం బుద్ధిం త్యక్త్వా తపసి నిశ్చయమ్,
తత స్స రౌద్రేఽభిరతః ప్రమత్తో ధర్మకర్మితః. ౨౨
తస్య శస్త్రస్య సంవాసా జ్జగామ నరకం మునిః,
ఏవ మేత త్పురావృత్తం శస్త్రసంయోగకారణమ్. ౨౩

అగ్నిసంయోగవ ద్ధేతు శ్శస్త్రసంయోగ ఉచ్యతే,
స్నేహా చ్చ బహుమానా చ్చ స్మారయే త్వాం న శిక్షయే. ౨౪

న కథంచన సా కార్యా గృహీతధనుషా త్వయా,
బుద్ధి ర్వైరం వినా హన్తుం రాక్షసా న్దణ్డకాశ్రితాన్. ౨౫

మహాబాహుఁడవగు రాముఁడా! మున్ను పుణ్యంబును, ఎల్లప్పుడు సంతుష్టంబులయియుండు మృగపక్షులతోఁ గూడినదియునగు నొకవనంబున సత్యవాదియుఁ బరిశుద్ధుఁడు నగు నొకమునివరుఁ డుండెను. ౧౬

అంత దేవేంద్రుఁడు ఆమునికే తపోవిఘ్నంబు సేయుటకై భటరూపంబుఁ దాల్చిఁ కత్తి చేతంబూని యమ్మని యాశ్రమమునకు వచ్చెను. ౧౭

అట్లు భటవేషధారియగు నింద్రుఁడు ఆయాశ్రమంబున మహాతపస్సు గావించుచున్న యా మహర్షికి దీని దాఁచియుంచి నే నడిగినప్పు డిమ్మని తీక్ష్ణంబగు నా ఖడ్గంబు నొసంగెను. ౧౮

ఆ మునివరుఁడు తనయొద్ద దాఁచనుంచిన దాని రక్షించుటయం దాసక్తుఁడై తననమ్మకమును గాపాడుకొనుటకై యా ఖడ్గము నేమఱకరక్షించుచునే యడవిం దిరుగుచుండెను. ౧౯

అమ్మునివరుండు తనయొద్ద దాఁచనుంచినదాని రక్షించుటకై ఫల మూలంబులను సంగ్రహించుటకై యెచ్చటికిఁ బోయినను ఆ ఖడ్గమును విడిచి పోవఁడు. ౨౦

ఆ ఋషి యిట్లు ఎల్లప్పుడును ఆయుధమును ధరించుటచేతఁ దన తపస్సును వదలి హింసారూపమయిన రౌద్రబుద్ధిం బొందెను. ౨౧

అంత నమ్మహర్షి ఆ యాయుధసంసర్గమువలనఁ బ్రాణిహింసారతుఁడై యొడలుదెలియక యధర్మం బాచరించుచుండి తుదకు నరకంబు నొందెను. ౨౨

ఇట్లు మున్ను ఆయుధసంపర్కంబున నమ్మునివరునకు అధర్మబుద్ధి గలిగి నాశము గలిగినది. ౨౩

ఆయుధసంసర్గము అగ్నిసంపర్కమువంటిదని పెద్దలు చెప్పెదరు.

నేను నీయందలి స్నేహంబునను నీవు నాయందుంచియుండు గౌరవంబునను నీకుఁ దెలిసినధర్మమునే జ్ఞాపకపఱచుచున్నాను గాన శిక్షించుటకుఁ గాదు. ౨౪

నీవు ధర్మజ్ఞుఁడవయి నిరపరాధులగు దండకారణ్యమునందుండు రాక్షసుల నెట్టియినను వధింపవలదు. ౨౫

అపరాధం వినా హస్తం లోకా న్వీర! న కామయే,

క్షత్రియాణాం తు వీరాణాం వనేషు నిరతాత్మనామ్. 28
ధనుషా కార్య మేతావ దార్తానా మభిరక్షణమ్,

క్వచ శస్త్రం క్వచ వనం క్వచ క్షాత్రం తపః క్వచ. 29
వ్యావిద్ధ మిద మస్మాభి ర్ధైర్యధర్మ స్తు పూజ్యతామ్,

త దార్య కలుషా బుద్ధి ర్జాయతే శస్త్రసేవనాత్. 30
పున ర్గత్వా త్వయోధ్యాయాం క్షత్రధర్మం చరిష్యసి,

అక్షయా తు భవే త్ప్రీతి శ్శ్వశ్రూశ్వశుర యో ర్మమ. 31
యది రాజ్యం పరిత్యజ్య భవే స్త్వం నిరతో మునిః,
ధర్మా దర్థః ప్రభవతి ధర్మా త్ప్రీభవతే సుఖమ్. 32
ధర్మేణ లభతే సర్వం ధర్మసార మిదం జగత్,
ఆత్మానం నియమై స్తైస్తైః కర్శయిత్వా ప్రయత్నతః. 33
ప్రాప్యతే నిపుణై ర్ధర్మో న సుఖా ల్లభ్యతే సుఖమ్,

నిత్యం శుచిమతి స్నాన్య! చర ధర్మం తపోవనే. 34
సర్వం హి విదితం తుభ్యం త్రైలోక్యమపి తత్త్వతః.
స్త్రీచాపలాదేత దుదాహృతం మే
ధర్మం చ వక్తుం తవ కస్సమర్థః,
విచార్య బుద్ధ్యా తు సమానుజేన
య ద్రోచతే త త్కురు మా చిరేణ. 35

ఇతి శ్రీమదరణ్యకాణ్డే నవమ స్సర్గః.

పరాక్రమశాలివగు రాముఁడా! అపరాధములేక వ్యర్థముగాఁ బ్రాణులఁ జంప నా కిష్టములేదు.

వీరులగు క్షత్రియులకు తమయెదుట రాక్షసునిచేఁ బీడింపఁబడుచున్న ఋషులను రక్షించుటయె ధనుస్సుతోఁ జేయవలసినపని; రాక్షసుల నందఱను హింసించుట గాదు. ౩౨

ఆయుధ మెచ్చట? ఆరణ్యవాస మెచ్చట? క్షత్రియధర్మ మెచ్చట? తపం బెచ్చట? ఇవన్నియుఁ బరస్పరవిరుద్ధములు కాఁబట్టి మనము ఈ యరణ్య ప్రదేశమునందుఁ జేయఁదగిన తపస్సనెడు ధర్మమునే చేయుదము. ౩౩

పూజ్యుఁడవగు రాముడా! అట్లగుటవలన శస్త్రధారణముచేఁ బాపబుద్ధి గలుగును గాన దానివదలి తపంబు గావింతము; మఱల నయోధ్యకుఁ బోయి యచ్చట క్షత్రియధర్మంబు నాచరింపవచ్చును. ౩౪

నీ వింక నెప్పటికిని రాజ్యమే యక్కఱలేదని మునివై యేయున్నచో నాకైకేయీ దశరథుల కక్షయంబగు సంతోషంబునుం గలుగును ౩౫

ధర్మమువలన ధనము గలుగును; ధర్మమువలన సుఖంబునుం గలుగును; అట్లు ధర్మంబువలననే సర్వంబునుం గలుగును; కావునఁ బ్రపంచమున కంతయు ధర్మమె ముఖ్యము. ౩౬

సమర్థులగువారలు నానావిధప్రయత్నములచేఁ జాంద్రాయణాది వ్రతంబుల దేహంబుఁ గృశింప జేసి ధర్మమును బొందెదరు. ఎన్నిటికిని సుఖంబున సుఖంబు దొరకొనదు. ౩౭

శాంతుఁడవగు రాముఁడా! అట్లు కావునఁ దపోవనంబుననుండి ధర్మంబు నాచరింపుము; ముల్లోకంబులయందును నీకుఁ దెలియని దేదియుఁ లేదు. ౩౮

నేను స్త్రీ చాపల్యంబున నీమాటం జెప్పినాను: నీకుఁగూడ ధర్మం బుపదేశింప నెవ్వఁడు సమర్థుఁడు? నీవు లక్ష్మణునితోఁగూడఁ జక్కఁగా నాలోచించి నీ కేదియిష్టమో దాని శీఘ్రముగాఁ గావింపుము. అని సీతాదేవి రామునకుం జెప్పెను. ౩౯

ఇది తొమ్మిదవసర్గము.

దశమస్సర్గః

వాక్య మేతత్తు వైదేహ్యా వ్యాహృతం భర్తృభక్తయా,
శ్రుత్వా ధర్మే స్థితో రామః ప్రత్యువాచాథ మైథిలీమ్. ౧
హిత ముక్తం త్వయా దేవి! స్నిగ్ధయా సదృశం వచః,
కులం వ్యపదిశన్త్యా చ ధర్మజ్ఞే! జనకాత్మజే!. ౨
కిం తు వక్ష్యామ్యహం దేవి! త్వయైవో క్త మిదం వచః,
శ్రుత్వా త్వం తత్ర కార్యతే చాపో నార్తశబ్దో భవేదితి. ౩
తే చార్తా దణ్డకారణ్యే మునయ స్సంశితవ్రతాః,
మాం సీతే! స్వయ మాగమ్య శరణ్యా శ్శరణం గతాః. ౪
వసన్తో ధర్మనిరతా వనే మూలఫలాశనాః,
న లభన్తే సుఖం భీతా రాక్షసైః క్రూరకర్మభిః. ౫

కాలేకాలే చ నిరతా నియమై ర్వివిధైర్వనే,
భక్ష్యన్తే రాక్షసై ర్భీమై ర్నరమాంసోపజీవిభిః. ౬

తే భక్ష్యమాణా మునయో దణ్డకారణ్యవాసినః,
అస్మా నభ్యవపద్యేతి మా మూచు ర్ద్విజసత్తమాః. ౭

మయా తు వచనం శ్రుత్వా తేషా మేవం ముఖా చ్చ్యుతమ్,
కృత్వా చరణశుశ్రూషాం వాక్య మేత దుదాహృతమ్. ౮
ప్రసీదన్తు భవన్తో మే హ్రీ రేషా హి మమాతులా,
య దీదృశై ర్వనం విప్రై రుపస్థేయై రుపస్థితః. ౯

కిం కరోమీతి చ మయా వ్యాహృతం ద్విజసన్నిధౌ,

పదియవ సర్గము

ధార్మికుఁడగు రాముఁడు పెనిమిటియం దధికభక్తిగల సీతాదేవి చెప్పిన మాటను విని యాబిడం జూచి యిట్లని చెప్పెను. ౧

ధర్మజ్ఞురాలవు జనకమహారాజుకూమార్తెవు నగుసీతా ! నీకు నాయందుం గలస్నేహమునకును నీకులంబునకును దగునట్లు హితంబగు మాటం జెప్పితివి. ౨

సీతాదేవీ! నే నేమిచెప్పవలయును?ఎవ్వరునుఆర్తులుకాఁగూడదని క్షత్రియులు ధనుస్సును ధరింతు రని నీవె చెప్పితివిగదా !. ౩

సీతా ! తీక్ష్ణములగు వ్రతములుసేయువారలును శరణ్యులు నగు నాదండకారణ్యమునందలి మునులు వారలైయేనాయొద్దకువచ్చి శరణుచొచ్చినారు. ౪

ధర్మపరాయణులై వనంబునఫలమూలంబుల నాహారంబుగాఁ గొనుచు నివాసముసేయుచుండు నామునులు క్రూరకర్ములగు రాక్షసులకు భయపడి సుఖంబు నొందఁజాల కున్నారు. ౫

మాంసాహారులగు భయంకరాకారులయిన రాక్షసులు అడవియందు నానావిధవ్రతములు గావించుకొనుచుఁ దపస్సుచేయుచుండుమునులను బట్టి భక్షించుచున్నారు. ౬

దండకారణ్యమున నుండు బ్రాహ్మణోత్తములయిన యామునులు అట్లు రాక్షసులచే భక్షింపఁబడుచు బాధపడఁజాలక నాయొద్దకు వచ్చి "మమ్మను గ్రహింపుము" అని చెప్పిరి. ౭

నేను వారలుచెప్పిన మాటనువిని వారలపాదంబులకు వందనంబుగావించి యీమాటం జెప్పినాను. ౮

మీరలు నాయపచారమును క్షమింపుఁడు. నేను మీయొద్దకువచ్చిసేవ సేయవలసియుండఁగా నట్టిమహనీయులరగు మీరలు నాయొద్దకువచ్చి ప్రార్థించుచున్నారనునది నాకు మిక్కిలియు సిగ్గుగా నున్నది. ౯

నే నేమిసేయవలయును? చెప్పుఁడు. అని యామునులయెదుట నేను జెప్పినాను.

సర్వై రేతై స్సమాగమ్య వా గియం సముదాహృతా. ౧౦
రాక్షసై ర్దణ్డకారణ్యే బహుభిః కామరూపిభిః,
అర్దితా స్మ దృఢం రామ! భవా న్నస్తత్ర రక్షతు. ౧౧
హోమకాలేషు సమ్ప్రాప్తాః పర్వకాలేషు చానఘ!,
భక్షయన్తి సుదుర్ధర్షా రాక్షసాః పిశితాశనాః. ౧౨

రాక్షసై ర్ఋషి తానాం చ తాపసానాం తపస్వినామ్,
గతిం మృగయమాణానాం భవా న్నః పరమా గతిః. ౧౩
కామం తపఃప్రభావేన శక్తా హన్తుం నిశాచరాన్,
చిరార్జితం తు నేచ్ఛామ స్తపః ఖణ్డయితుం వయమ్. ౧౪

బహువిఘ్నం తపో నిత్యం దుశ్చరం చైవ రాఘవ!,
తేన శాపం న ముఞ్చామో భక్ష్యమాణా శ్చ రాక్షసైః. ౧౫

తదర్ద్యమానా స్సర్వే భి ర్దణ్డకారణ్యవాసిభిః,
రక్ష నస్త్వం సహా భ్రాత్రా త్వన్నాథా హి వయం వనే. ౧౬

మయా చైత ద్వచ శ్శ్రుత్వా కార్తేన్యేన పరిపాలనమ్,
ఋషీణాం దణ్డకారణ్యే సంశ్రుతం జనకాత్మజే!. ౧౭

సంశ్రుత్య చ న శక్ష్యామి జీవమానః ప్రతిశ్రవమ్,
మునీనా మన్యథా కర్తుం సత్య మిష్టం హి మే సదా. ౧౮

అప్యహం జీవితం జహ్యాం త్వాం వా సీతే! సలక్ష్మణామ్,

అంత నామును లందఱును జేరి యీమాటం జెప్పిరి. ౧౦

రాముఁడా! దండకారణ్యంబునఁ గామరూపులగు రాక్షసులు పెక్కండ్రు వచ్చి మమ్ముఁ జాల బాధించుచున్నారు; నీవు మమ్ము రక్షింపుము. ౧౧

పాపరహితుఁడవగు రాముఁడా! దుర్ధర్షులును మాంసాశనులునగు నారాక్షసులు హోమసమయంబులయందును దర్శపౌర్ణమాస్యాదియాగసమయములయందును వచ్చి యాగంబులం జెఱచి మమ్ము బెదరించెదరు. ౧౨

రాక్షసులచే నానావిధములుగ బాధింపఁబడుచున్నవారలము శోచనీయులము దిక్కులేనివారలము నగు మాకు నీవె పరమగతివి. ౧౩

మేము తపోమహిమచే రాక్షసులఁజంపఁగలము. వాస్తవము. అయితే బహుకాలముగాఁ గష్టపడి సంపాదించినతపస్సు నశించునే యని యూరకున్నాము. ౧౪

రాముఁడా! తపస్సునేయుఁట మిక్కిలియుఁ గష్టము; దానికి వేయి విఘ్నములు; అందువలన నింతకష్టపడి చేసినతపస్సును ధారపోయంజాలక రాక్షసులు భక్షించినను వారల శపింపకున్నాము. ౧౫

అందువలన నీవు లక్ష్మణుఁడును అట్లు దండకారణ్యవాసులచేఁ బీడింపఁబడుచున్న మమ్ము రక్షింపుఁడు. ఈయడవియందు మాకు మీరేకదా నాథులరు. మీరుదక్క మఱియెవ్వరున్నారు? అని ఋషులందఱు నాతోఁ జెప్పినారు. ౧౬

జనక మహారాజుకొమార్తెవగు సీతాదేవీ! నేను ఆఋషులమాటను విని దండకారణ్యంబునందలి ఋషులను అన్నివిధంబులను రక్షించెదనని ప్రతిజ్ఞ గావించినాను. ౧౭

నేను ప్రతిజ్ఞచేసినవెనుక ప్రతికియుండువఱకును మునులకుఁగాఁ జేసిన యీప్రతిజ్ఞ దప్పఁజాలను; నాకు సత్యము సర్వకాలావస్థలయందును ప్రియమని నీకుఁ దెలియునుగదా? ౧౮

సీతాదేవీ! నేను నాప్రాణముఁగాని నిన్నుగాని లక్ష్మణునిగాని విడుతును

న తు ప్రతిజ్ఞాం సంశ్రుత్య బ్రాహ్మణేభ్యో విశేషతః. ౯౯

త దవశ్యం మయా కార్య మృషీణాం పరిపాలనమ్,
అనుక్తే నాపి వైదేహి! ప్రతిజ్ఞాయ తు కిం పునః. ౧౦

మమ స్నేహ చ్చ సౌహార్ద్దా దిద ముక్తం త్వయానఘే!,
పరితుష్టోఽస్మ్యహం సీతే! న హ్యనిష్టేఽనుశిష్యతే. ౧౧

సదృశం చానురూపం చ కులస్య తవ చాత్మనః,
సధర్మచారిణీ మే త్వం ప్రాణేభ్యోఽపి గరీయసీ. ౧౨
ఇత్యేవ ముక్త్వా వచనం మహాత్మా
సీతాం ప్రియాం మైథిలరాజపుత్రీమ్,
రామో ధనుష్మాం స్తమ లక్ష్మణేన
జగామ రమ్యాణి తపోవనాని. ౧౩

ఇతి శ్రీమదరణ్యకాణ్డే దశమస్సర్గః.

ఏకాదశస్సర్గః

అగ్రతః ప్రయయౌ రామ స్సీతా మధ్యే సుమధ్యమా,
పృష్ఠత స్తు ధనుష్పాణి ర్లక్ష్మణోఽనుజగామ హ. ౧
తౌ పశ్యమానౌ వివిధా శ్శైలప్రస్థా న్వనాని చ,
నదీ శ్చ వివిధా రమ్యా జగ్మతు స్సీతయా సహ. ౨
సారసాం శ్చక్రవాకాం శ్చ నదీపులినచారిణః,
సరాంసి చ సపద్మాని యుక్తాని జలజైః ఖగైః. ౩

ఎవ్వనికేనిప్రతిజ్ఞచేసి యాప్రతిజ్ఞను మాత్రము విడువను అందును విశేషించి బ్రాహ్మణులకుఁ గావించినప్రతిజ్ఞను ఎంతమాత్రము విడువను. ౧౯

సీతాదేవీ ! అందువలన ఋషులు నన్నడుగకపోయినను నే నవశ్యము వారలఁ బరిపాలింపవలసినది. అట్లుండఁగా వారలు నన్నుఁ బ్రార్థించి నేనును రక్షించెద నని ప్రతిజ్ఞచేసియు నుండఁగాఁ జెప్పవలసిన దేమియున్నది ?

పాపరహితవగు సీతాదేవీ ! నీవు నాయందలి స్నేహంబువలనను సౌహార్దంబువలనను ఈమాటం జెప్పినావు; నాకు మిక్కిలియు సంతోషంబు గలిగినది; అఁదఱుఁ బ్రియుఁడైనవాని కుపదేశింతురుగాని యప్రియున కుపదేశింపరుగదా !. ౨౧

నీమాట నీకులంబునకును నీమనంబునకును అనురూపముగానున్నది; నీవు నాకుప్రాణంబులకన్న నధికురాలవు. అని రాముఁడు సీతతోఁ జెప్పెను.

మహోత్తుండగు రాముఁడు జనకమహారాజుకొమార్తెయును బ్రియంరాలును నగు సీతాదేవి కీప్రకారమునం జెప్పి ధనుర్ధరుఁడై లక్ష్మణునితోఁగూడ రమణీయంబులగు తపోవనంబులకుఁ బోయెను. ౨౩

ఇది పదియవసర్గము.

పదునొకండవసర్గము

రాముఁడు ముందటంబోయెను; సీతాదేవి నడుమనడచెను. అటువెనుక లక్ష్మణుఁడు ధనుర్ధరుఁడై వెంబడించెను. ౧

ఆరామలక్ష్మణులు నానావిధపర్వతసానువులను వనంబులను నానావిధంబులును రమణీయంబులు నగు నదుల యిసుకదిబ్బలపైఁ దిరుగునట్టిహంస పక్షులను జక్రవాకంబులను నానావిధజలపక్షులతోఁగూడిన తామరకొలంకులను గుంపులుగుంపులుగాఁ గట్టియుండుజింకలను నుత్తమంబులగు నెనుపోతులను

యూథబద్ధాం శ్చ పృషతా న్మదోన్మత్తా న్వి షాణినః,
మహిషాం శ్చ వరాహాం శ్చ నాగాంశ్చ ద్రుమవైరిణః. ౬
తే గత్వా దూర మధ్వానం లంబమానే దివాకరే,
దదృశు స్సహితా గమ్యం తటాకం యోజనాయతమ్. ౫
పద్మపుష్కరసమ్బాధం గజయూథై రలఙ్కృతమ్.
సారసై ర్హంసకాదమ్బై స్సంకులం జలచారిభిః. ౬

ప్రసన్నసలిలే రమ్యే తస్మిం స్తరసి శుశ్రువే,
గీతవాదిత్రనిర్ఘోషో న తు కశ్చన దృశ్యతే. ౭
తతః కౌతూహలా ద్రామో లక్ష్మణ శ్చ మహాబలః,
మునిం ధర్మభృతం నామ ప్రష్టుం సముపచక్రమే. ౮
ఇద మత్యద్భుతం శ్రుత్వా సర్వేషాం నో మహామునే,
కౌతూహలం మహా జ్జాతం కిమిదం సాధు కథ్యతామ్. ౯

వక్తవ్యం యది చే ద్విప్ర! నాతిగుహ్య మపి ప్రభో!,

తే నైవ ముక్తో ధర్మాత్మా రాఘవేణ ముని స్తదా. ౧౦
ప్రభవం సరసః కృత్స్న మాఖ్యాతు ముపచక్రమే,
ఇదం పఞ్చాప్సరో నామ తటాకం సార్వకాలికమ్. ౧౧
నిర్మితం తపసా రామ! మునినా మాణ్డకర్ణినా,

స హి తేపే తప స్తీవ్రం మాణ్డకర్ణి ర్మహామునిః, ౧౨
దశవర్ష సహస్రాణి వాయుభక్షో జలాశ్రయః,
తతః ప్రవ్యథితా స్సర్వే దేవా స్సాగ్నిపురోగమాః. ౧౩

వరాహంబులను వృషభంబులన్నియు విఱుచునట్టి యేనుంగులనుఁ జూచుచు సీతతోఁగూడఁ బోయిరి. ౪

ఆసీతారామలక్ష్మణులు అట్లు బహుదూరముపోయి సూర్యుఁడస్తమిం పఁబోవుసమయంబున రమణీయంబును నాలుగుప్రక్కలను యోజనప్రమాణ వైశాల్యముగలదియు నెల్లిదామరలచేతను చెల్లదామరలచేతను నిండియుండు నదియు తీరప్రదేశంబుల గజయూథంబులతోఁ గూడినదియు మధురంబుగాఁ గూయుసారసపక్షులతోను రాజహంసలతోను గలహంసలతోను ఒప్పుచున్న దియు నగు నొకతటాకముం జూచిరి. ౫

నిర్మలజలముగల రమణీయమయిన యాకొలంకుననుండి గీతవాద్యధ్వని వినఁబడుచుండినది. అందొకఁడును గానంబడఁడయ్యెను. ౬

అంత రాముఁడును మహాబలుఁడగు లక్ష్మణుఁడును కౌతుకంబునంజేసి యాతటాకంబునుగుఱించి ధర్మభృత్తనుముని నడిగిరి. ౭

ధర్మభృత్తా! అత్యాశ్చర్యకరంబగు నీగీతవాద్యధ్వనిని విని మాకందఱకును దీనిసంగతిని విన వేడుకగలిగియున్నది. ఇదియేమి దీసిసంగతిం జక్కఁగాఁ జెప్పుము. ౮

ప్రభుఁడవగు ధర్మభృత్తా! ఇది చెప్పఁగూడనంత యతిరహస్యము గాకుండునేని చెప్పుము. అని రామలక్ష్మణులు ధర్మభృత్తు నడిగిరి.

ధర్మాత్ముఁడగు ధర్మభృత్తు రాముఁడు చెప్పినమాటను విని ఆసరస్సు పుట్టినవిధ మంతయుఁ జెప్ప నారంభించెను. ౯౦

రాముఁడా! ఈతటాకము పంచాప్సరస్సని పేరుగలది. ఇది యెల్ల ప్పుడును ఇట్లు గీతవాద్యధ్వనితో నొప్పుచుండును. ఇది మాండకర్ణియను మహా మునిచేఁ దపోబలంబున నిర్మితంబయ్యెను. ౯౧

ఆమాండకర్ణిమహాముని పదివేలసంవత్సరములు వాయువే యాహారం బుగా జలంబుననుండి తీవ్రంబగు తపంబు గావించెను.

అంత నగ్నిహోత్రుఁడు మున్నుగా సమస్తదేవతలును బరమదుఃఖితులయి

అబ్రువ న్వచనం సర్వే పరస్పరసమాగతాః,
అస్మాకం కస్యచిత్ స్థాన మేష ప్రార్థయతే మునిః. ౧౪

ఇతి సంవిగ్నమనస స్సర్వే తే త్రిదివౌకసః,

తత్ర కర్తుం తపోవిఘ్నం దేవై స్సహై ర్నియోజితాః. ౧౫
ప్రధానాప్సరసః పఞ్చ విద్యుచ్చలితవర్చసః,

అప్సరోభి స్తతస్తాభి ర్ముని ర్దృష్టపరావరః. ౧౬
నీతో మదనవశ్యత్వం సురాణాం కార్యసిద్ధయే,
తా శ్చైవాప్సరసః పఞ్చ మునేః పత్నీత్వ మాగతాః. ౧౭
తటాకే నిర్మితం తాసా మస్మి న్నన్తర్హితం గృహమ్,

తత్ర వాప్సరసః పఞ్చ నివసన్త్యో యథాసుఖమ్. ౧౮
రమయ న్తి తపోయోగా న్మునిం యౌవన మాస్థితమ్,

తాసాం సంక్రీడమానానా మేష వాదిత్రనిస్వనః. ౧౯
శ్రూయతే భూషణోన్మిశ్రో గీతశబ్దో మనోహరః,

ఆశ్చర్య మితి తచ్ఛ్రుత్వా వచనం భావితాత్మనః. ౨౦
రాఘవః ప్రతిజగ్రాహ సహ భ్రాత్రా మహాయశాః,
ఏవం కథయమానస్య దదర్శాశ్రమమణ్డలమ్. ౨౧
కుశచీరపరిక్షిప్తం బ్రాహ్మ్యా లక్ష్మ్యా సమావృతమ్,
ప్రవిశ్య సహ వైదేహ్యా లక్ష్మణేన చ రాఘవః. ౨౨
ఉవాస మునిభిస్సత్కై ర్వాః పూజ్యమానో మహాయశాః,

యొండొరులంగూడి యిట్లని చెప్పుకొనిరి. ౧౩

ఈమాండకర్ణిమహాముని మనలో నొకని స్థానమును బొందఁగోరు చున్నాఁడు. అని దేవతలు పరస్పరము చెప్పుకొనిరి. ౧౪

ఆదేవత లందఱు ఇట్లు ఒండొరులతోఁ జెప్పుకొని మిక్కిలియుం భయముఁ జెందిరి.

అప్పుడు దేవతలందఱును మెఱుపులుంబోలెఁ దళుకుతళుక్కుమను దేహకాంతిగల యుత్తమలయిన యయిదుగుర నప్సరస్త్రీల నమ్మాండకర్ణికిం దపోవిఘ్నంబు సేయ నియోగించిరి. ౧౫

అంత నాయప్సరసలు దేవకార్యసిద్ధ్యర్థమయి యమ్మాండకర్ణిని మన్మథాధీనుం గావించిరి. ౧౬

ఆయప్సరస లయిదుగురు ఆమ్మాండకర్ణిమహాముసికి భార్యలయిరి.

ఈతటాకములోన ఆయప్సరసలకు గృహంబు అంతర్హితంబుగా నిర్మింపఁబడినది.

అట్లు అయయిదుగు రప్సరసలును ఈతటాకాంతర్గృహంబుల సుఖంబుగా నివసించుచుఁ దపోబలంబున యౌవనరూపంబు దాల్చియున్న యమ్మాండకర్ణికి సంతోషంబు సేయుచున్నారు. ౧౭

అప్సరస్త్రీలు క్రీడింపుచుండుటవలన మనోహరంబును భూషణధ్వని మిశ్రంబునగు నీగీతవాద్యధ్వని వినఁబడుచున్నది. అని ధర్మభృత్తు రామలక్ష్మణులకుఁ జెప్పెను. ౧౮

మహాయశుఁడగు రాముఁడును లక్ష్మణుఁడును బరమాత్మవేత్తయగు నాధర్మభృత్తు చెప్పినమాటనువిని మిక్కిలియు నాశ్చర్యపడిరి. ౧౯

ఇట్లాధర్మభృత్తు చెప్పుచుండఁగానే రాముఁడు దర్భలతోను నారచీరలతోను ఒప్పుచున్నదియు బ్రాహ్మణసమృద్ధంబునగు నాశ్రమసమూహమును జూచెను. ౨౦

మహాయశుఁడగు రాముఁడు సీతాలక్ష్మణసహితుఁడై యయ్యాశ్రమంబులం బ్రవేశించి సమస్తమునులచేతను బూజితుఁడై సుఖంబున నుండెను. ౨౧

తథా తస్మిం స కాకుత్స్థ శ్శ్రీమ త్యాశ్రమమణ్డలే. 23
ఉషిత్వా తు సుఖం తత్ర పూజ్యమానో మహర్షిభిః,
జగామ చాశ్రమాం స్తేషాం పర్యాయేణ తపస్వినామ్. 24
యేషా ముపితవా న్పూర్వ్వం సకాశే స మహాస్త్రవిత్,
క్వచి త్పరిదశా న్మాసా నేకం సంవత్సరం క్వచిత్. 25
క్వచి చ్చ చతురో మాసా న్పఞ్చ ష ట్చాపరా న్క్వచిత్,
ఆపర ర్తాధికం మాసా ద ప్యర్ధ మధికం క్వచిత్. 26
త్రీ న్మాసా నష్ట మాసాం శ్చ రాఘవో న్యవస త్సుఖమ్,

తథా సంవసత స్తస్య మునీనా మాశ్రమేషు వై. 27
రమత శ్చానుకూల్యేన యయు స్సంవత్సరా దశ,

పరివృత్య చ ధర్మజ్ఞో రాఘవ స్సహ సీతయా. 28
సుతీక్ష్ణ స్యాశ్రమం శ్రీమా న్పున రే వాజగామ హ,
స త మాశ్రమ మాసాద్య మునిభిః ప్రతిపూజితః. 29
త త్రాపి న్యవస ద్రామః కంచి త్కాల మరిన్దమః,

తదాఽఽశ్రమస్థో వినయా త్తదాచి త్తం మహామునిమ్. 30
ఉపాసీన స్స కాకుత్స్థ స్సుతీక్ష్ణ మిద మబ్రవీత్,
అస్తి స్మరణ్యో భగవా నగస్త్యో మునిసత్తమః. 31
వస తీతి మయా నిత్యం కథాః కథయతాం శ్రుతమ్,
న తు జానామి తం దేశం వన స్యాస్య మహత్తయా. 32

మహాస్త్రవేత్తయగు రాముఁడు శ్రీమంతంబగు నయ్యాశ్రమమండలంబున మహర్షులచేఁ బూజింపఁబడుచు సుఖంబుననుండి రాక్షసబాధఁ బోఁగొట్టుటకై యొక్కొకమహర్షి యాశ్రమమునకు రెండేసిమాఱులుపోయి వాసంబు గావించెను. అ3,అ౪

రాముఁ డొకయాశ్రమంబునఁ బదుమూఁడుమాసంబులును ఒకయాశ్రమంబున నొకసంవత్సరంబును ఒకచోట నాలుగుమాసంబులును ఒకచోట నైదుమాసంబులును నొకయాశ్రమంబున నాఱుమాసంబులును ఒకయాశ్రమంబున నేడుమాసంబులును ఒకచోట నొకటియుఁ బాతికమాసంబును మఱియొకచోట ముప్పాతికమాసంబును నొకచోట మూఁడుమాసంబులఁను మఱియొక యాశ్రమంబున నెనిమిదిమాసంబులును సుఖంబుగా నివసింపు చుండెను. అ౫:అ౬

అట్లు ఆరాముఁడు ఆమునుల ప్రతియాశ్రమమునందును రెండేసిమార్లు వాసముసేయుచు సంతోషంబునం గ్రీడింపుచుండఁగాఁ బదిసంవత్సరము లయినవి. అ౭

ధర్మవేత్తయుఁ శ్రీమంతుఁడునగు రాముఁడు సీతతోఁగూడి నయ్యా శ్రమంబులన్నియుఁ దిరిగి మఱల సుతీక్ష్ణమహాముని యాశ్రమంబునకువచ్చెను. శత్రువుల నడంగఁ ద్రొక్కఁజాలినట్టి యారాముఁడు ఆసుతీక్ష్ణమహా ముని యాశ్రమఁబునకువచ్చి మునులచేఁ బూజితుఁడై యచ్చటను గొంత కాలము నివసించెను. అ౮

అంత రాముఁడు ఆయ్యాశ్రమంబుననుండి యొకానొకప్పుడు విన యంబున నాసుతీక్ష్ణమహాముని ం జూచి యిట్లని చెప్పెను. ౩౦

ఈయరణ్యమునందే భగవంతుఁడగు నగస్త్యుఁడున్నాఁడని వారు వారు చెప్పుకొనుటవలన విన్నాను. ౩౧

ఈవనంబు మిక్కిలియు గొప్పదిగావున నాప్రదేశ మేదో నాకుఁ దెలియదు. ౩౨

కుత్రాఽశ్రమపదం పుణ్యం మహర్షే స్తస్య ధీమతః,
ప్రసాదా త్తత్రభవత స్సానుజ స్సహ సీతయా. 33
అగ స్త్య మభిగచ్ఛేయ మభివాదయితుం మునిమ్,
మనోరథో మహా నేష హృది మే పరివ ర్తతే. 34
య ద్యహం తం మునివరం శుశ్రూషేయ మపి స్వయమ్,
ఇతి రామస్య స ముని శ్రుత్వా ధర్మాత్మనో వచః. 35
సుతీక్ష్ణః ప్రత్యువా చేదం ప్రితో దశరథాత్మజమ్,
అహ మప్యేత దేవ త్వాం వక్తుకామ స్సలక్ష్మణమ్. 36
అగ స్త్య మభిగ చ్ఛేతి సీతయా సహ రాఘవ!,
దిష్ట్యా త్వదానీ మర్థోఽస్మి ఇ స్వయ మేవ బ్రవీషి మామ్. 37
అహ మాఖ్యామి తే వత్స! య త్రాగస్త్యో మహామునిః,
యోజనా న్యాశ్రమా దస్మా త్తథా చత్వారి వై తతః. 38
దక్షిణేన మహా శ్రీమా నగ స్త్యభ్రాతు రాశ్రమః,

స్థలప్రాయే వనోద్దేశే పిప్పలీవనశోభితే. 39
బహుపుష్పఫలే రమ్యే నానాశకునినాదితే,

పద్మినో్య వివిధా స్తత్ర ప్రసన్నసలిలా శ్శివాః. 40
హంసకారండవాకీర్ణా శ్చక్రవాకోపశోభితాః,

తత్రైకాం రజనీం వ్యుష్య ప్రభాతే రామ! గమ్యతామ్. 41

దక్షిణాం దిశ మాస్థాయ వనషణ్డస్య పార్శ్వతః,
త త్రాగస్త్యాశ్రమపదం గత్వాయోజన మంతరా. 42

బుద్ధిమంతుఁడగు నాయగస్త్యమహర్షియాశ్రమ మెచ్చటనున్నది?. నీ వనుగ్రహించి యాయగస్త్యాశ్రమంబుండు ప్రదేశముం జెప్పితి వేని నేను సీతాలక్ష్మణులతోఁగూడ నాయగస్త్యమహాముునికి వందనంబు గావించుటకై యచ్చటికిఁ బోయెదను. 33

ఆయగస్త్యమహాముునికి శుశ్రూషచేయవలయునని నామనంబున పెద్ద తోరిక యున్నది అని రాముఁడు సుతీక్ష్ణమహాముునితోఁ జెప్పెను. 34

సుతీక్ష్ణమహాముని ధర్మాత్ముఁడగు రాముఁడు చెప్పినమాటను విని సంతుష్టుఁడై రాముం జూచి యిట్లని చెప్పెను. 35

రాముఁడా నేనును "సీతతోఁగూడ నగస్త్యమహాముునియొద్దకుఁ బొండనియే నీకును లక్ష్మణునకును జెప్పవలెనని తలంచి యుంటిని. 36

భాగ్యవశంబున నీవె యిప్పుడు నన్నడిగితివి; కాఁబట్టి అగస్త్య మహాముునియుండుప్రదేశమును నీకుం జెప్పెదను వినుము. 37

ఇచ్చటనుండి దక్షిణపుదిక్కువైపున నాలుగామడలదూరము పోయిన వెనుక నచ్చట అగస్త్యనితమ్ముఁడగు సుదర్శనమహాముని యాశ్రమంబున్నది. 38

ఆయాశ్రమము పెక్కుపుష్పములును ఫలములును గలదియు రమణీయంబును మధురంబుగాఁ గూయుంచుండు నానావిధపక్షులుగలదియుఁ బిప్పలీవనశోభితంబునగు స్థలప్రాయవనప్రదేశంబున నున్నది. 39

అచ్చట నిర్మలంబులగు జలంబులుగలవియు హంసలు నీరుకోళ్లు చక్రవాకంబులు మొదలగుపక్షులచే నొప్పుచున్నవియునగు నానావిధంబులయిన తామరకొలంకులు గలవు. 40

రాముఁడా! ఆసుదర్శనాశ్రమమునందు ఒకరాత్రి యుండి ప్రాతఃకాలంబునఁ బొమ్ము. 41

అచ్చటనుండి దక్షిణదిక్కుఁబట్టివనసమూహామునకుఁబ్రక్క నొకామడదూరము పోయిన నచ్చట నగస్త్యాశ్రమ మున్నది. 42

రమణీయే వనోద్దేశే బహుపాదపసంవృతే,
రంస్యతే తత్ర వైదేహీ లక్ష్మణ శ్చ సహా త్వయా. ౮౩

స హి రమ్యో వనోద్దేశో బహుపాదపసఙ్కులః,

యది బుద్ధిగ కృతా ద్రష్టు మగ స్త్యం తం మహామునిమ్. ౮౪
ఆద్యైవ గమనే బుద్ధిం రోచయస్వ మహాయశః!,

ఇతి రామో మునే శ్శ్రుత్వా సహ భ్రాత్రాఽభివాద్యచ. ౮౫
ప్రతస్థేఽగ స్త్య ముద్దిశ్య సానుజ స్సహా సీతయా,

పశ్య న్వనాని రమ్యాణి పర్వతాం శ్చాభ్రసన్నిభా, ౮౬
సరాంసి సరిత శ్చైవ పథి మార్గవశానుగాః,
సుతీక్ష్ణే నోపదిష్టేన గత్వా తేన పథా సుఖమ్. ౮౭
ఇదం పరమసంహృష్టో వాక్యం లక్ష్మణ మబ్రవీత్,
వీత దే వాశ్రమపదం నూనం తస్య మహాత్మనః. ౮౮
అగ స్త్యస్య మునే ర్భ్రాతు ర్దృశ్యతే పుణ్యకర్మణః,
యథాహి మే వన స్యాస్య జ్ఞాతాగ పథి సహ్యశ్రమః. ౮౯
సన్నతాగ ఫలభారేణ పుష్పభారేణ చ ద్రుమాః,
పిప్పలీనాం చ పక్వానాం వనా దస్మా దుపాగతః, ౯౦
గన్ధోఽయం పవనోత్క్షిప్తో స్సహసా కటుకోదయః,
తత్ర తత్ర చ దృశ్యన్తే సంక్షిప్తాగ కాష్ఠసంచయాః. ౯౧
లూనా శ్చ పథి దృశ్యన్తే దర్భా వైడూర్యవర్చసః,
వీతచ్ఛ వనమధ్యస్థం కృష్ణాభ్రశిఖరోపమమ్. ౯౨
పావక స్యాశ్రమస్థస్య ధూమాగ్రం సమ్ప్రదృశ్యతే,

ఆయగస్త్యాశ్రమంబున రమణీయంబును బెక్కువృక్షములతోఁగూడి నదియు నగువనంబునందు నీవును సీతయును లక్ష్మణుఁడును గ్రీడింపుచుండఁ గలరు. ౪౩

ఆవనప్రదేశము పెక్కువృక్షములతోఁ గూడి రమణీయములయి యుండును.

మహాయశుఁడవగు రాముఁడా ! ఆయగస్త్యమహాముని ఁ జూడఁ గోర్కియుండునేని ఇప్పుడే యచ్చటికి బయలుదేఱిపొమ్ము. అని సుతీక్ష్ణ మహాముని రాముని తోఁ జెప్పెను. ౪౪

రాముఁడు సుతీక్ష్ణమహాముని చెప్పినమాటను విని లక్ష్మణునితోఁగూడ నాయనకు నమస్కరించి యంత సీతాలక్ష్మణులంగూడి యగస్త్యాశ్రమంబును గూర్చిపోయెను. ౪౫

రాముఁడు మార్గంబున నుండునట్టి రమణీయంబులగు వనంబులను మేఘుంబులవంటిపర్వతంబులను కొలంకులను నదులనుఁ జూచుచు సుతీక్ష్ణమహా మునిచెప్పినమార్గంబునఁ జేసి సుఖంబుగాఁబోయి పరమసంతుష్టుఁ డై లక్ష్మణుం జూచి యీమాటం జెప్పెను. ౪౬,౪౭

మహాత్ముఁడును బుణ్యకర్ముఁడును అగస్త్యమహాముని తమ్ముఁడు నగు నాసుదర్శనమహాముని యాశ్రమం బిదే; ఇందుకు సందేహము లేదు. ౪౮

సుతీక్ష్ణమహాముని నాకు గుఱుతుచెప్పినట్లు మార్గంబున ఫలపుష్ప భారంబున నమ్రంబులయిన పిప్పలీవృక్షంబులు కనుపట్టుచున్నవి. ౪౯

మఱియు నీవనంబుననుండి చక్కఁగాబాఁడియుండు పిప్పలీఫలంబులు వగరు వాసనయు గాలికిఁ గొట్టుచున్నది. ౫౦

అచ్చటచ్చట ఋషులచేసంగ్రహింపఁబడిన కట్టెలు రాసులుగఁ బడియున్నవి; మార్గంబున ఋషులచేఁ గోయఁబడిన వైడూర్యమణులకాంతి వంటికాంతిగల దర్భమొక్కలు గనఁబడుచున్నవి. ౫౧

నల్లని మేఘుంబువంటిదగు నాగ్నిహోత్రధూమంబును ఈవన మధ్యంబుననుండి యగపడుచున్నది. ౫౨

విప్రేషు చ తీర్థేషు కృతస్నానా ద్విజాతయః. 41
పుష్పోపహారం కుర్వన్తి కుసుమై స్స్వయ మార్జితైః,
త త్సుతీక్ష్ణస్య వచనం యథా సౌమ్య! మయా శ్రుతమ్. 42
అగస్త్యస్య స్యాశ్రమో భ్రాతు ర్మ్మాన మేష భవిష్యతి,

నిగృహ్య తపసా మృత్యుం లోకానాం హితకామ్యయా. 43
యస్య భ్రాత్రా కృతేయం ది క్ఛగణాస్య పుణ్యకర్మణా,

ఇ ల్వైకదా కిల క్రూరో వాతాపి రపి చేల్వలః. 44
భ్రాతరా సహితా వాస్తాం బ్రాహ్మణఘ్నా మహాసురా,
థారయ న్బ్రాహ్మణం రూప మిల్వలః సంస్కృతం వదన్. 45
ఆమన్త్రయతి విప్రాన్స్మ శ్రాద్ధ ముద్దిశ్య నిర్ఘృణః,
భ్రాతరం సంస్కృతం కృత్వా తతస్తం మేషరూపిణమ్. 46
తాన్ద్విజా న్భోజయామాస శ్రాద్ధదృష్టేన కర్మణా,
తతో భుక్తవతాం తేషాం విప్రాణా మిల్వలోఽబ్రవీత్. 47
వాతాపే! నిష్క్రిమస్వేతి స్వరేణ మహతా వదన్,
తతో భ్రాతు ర్వచ శ్శ్రుత్వా వాతాపి ర్భేషవ న్నదన్. 48
భిత్త్వాభిత్త్వా శరీరాణి బ్రాహ్మణానాం వినిష్పతత్,
బ్రాహ్మణానాం సహస్రాణి తై రేవం కామరూపిభిః. 49
వినాశితాని సంహత్య నిత్యశస్తై పిశితాశనైః,
అగస్త్యేన తదా దేవైః ప్రార్థితేన మహర్షిణా. 50
అనుభూయ కిల శ్రాద్ధే భక్షిత స్స మహాసురః,
తత స్సమ్పన్న మిత్యుక్త్వా దత్త్వా హస్తోదకం తతః. 51

బ్రాహ్మణులు అయ్యోపుణ్యతీర్థములందు స్నానముగావించి తమచేతు లారఁ గోసికొన్న పూలచేఁ పుష్పబలిం గావింపుచున్నారు. ౪౩

శాంతుఁడవగు లక్ష్మణుఁడా! సుతీక్ష్ణమహాముని చెప్పిన మాటలప్రకారము ఇదియె యగస్త్యమహాముని తమ్ముఁడగు సుదర్శనమహాముని యాశ్రమము. నిశ్చయము. ౪౪

ఈసుదర్శనునియన్న పుణ్యాత్ముఁడగు నగస్త్యమహాముని లోకహితంబు పొంటె తపోబలంబున మరణంబును గూడ నిగ్రహించి యిల్వలవాతాపు లను రాక్షసుల వధించి యీదక్షిణదిక్కును బుషులకు వాసయోగ్యము గావించెను. ౪౫

ఇచ్చట మున్ను ఇల్వలవాతాపులను నన్నదమ్ము లిద్దఱు రాక్షసులు బ్రాహ్మణులం జంపుచుండిరి. ౪౬

నిర్దయుఁడగు నిల్వలుండు బ్రాహ్మణరూపము ధరించి సంస్కృతభాష మాటలాడుచు శ్రాద్ధమని పేరుచెప్పి బ్రాహ్మణులం బిలుచును. ౪౭

అంత నాయిల్వలుండు మేఁక రూపమునొందిన తనతమ్ముని వాతాపిని వండి శ్రాద్ధముసేయువిధంబుననే యాబ్రాహ్మణులకుఁ జక్కఁగాఁ దినిపించును. ౪౮

అంత నాబ్రాహ్మణు లందఱు భుజించినపిమ్మట నిల్వలుఁడు "వాతాపీ! నీ వింక రమ్ము" అని పేరెలుంగునం జెప్పెను. ౪౯

అంత వాతాపి యిల్వలుని మాటను విన్నంతనే మేఁకయుంబోలె నటి చుచు బ్రాహ్మణశరీరంబులఁ జీల్చుకొని వెడలివచ్చును. ౫౦

కామరూపులును మాంసాశనులు నగు నాయిల్వలవాతాపులు ఇట్టి వట్టుకుఁ బెక్కు వేలబ్రాహ్మణులం జంపియున్నారు. ౫౧

అంత నగస్త్యమహాముని దేవతాప్రార్థితుండై యిల్వలుని మంత్ర ణంబున కియ్యకొని క్రమప్రకారంబున వాతాపిని భక్షించెను. ౫౨

అంత శ్రాద్ధాంతంబున నాయిల్వలుఁడును ద్రుప్తియయ్యెదా! యని

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.

భ్రాతరం నిష్క్రిమస్వేతి చేల్వల స్సోఽభ్యభాషత,

స తం తథా భాషమాణం భ్రాతరం విప్రఘాతినమ్. ౬౮
అబ్రవీ త్పరిహాస స్థిమా నగస్త్యో మునిస త్తమః,
కుతో నిష్క్రిమితుం శక్తి ర్మయా జీర్ణస్య రక్షసః. ౬౯
భ్రాతు స్తే మేష రూపస్య గతస్య యమసాదనమ్,

అథ తస్య వచ శ్శ్రుత్వా భ్రాతు ర్నిధనసంశ్రయమ్. ౭౭
ప్రధర్షయితు మారేభే మునిం క్రోధా న్నిశాచరః,
సోఽభిద్రవ స్తునిశ్చేష్టం మునినా దీప్తతేజసా. ౭౮
చక్షుషాఽనలక ల్పేన నిర్దగ్ధో నిధనం గతః,
త స్యాయ మాశ్రమో భ్రాతు స్తటాకవనశోభితః, ౭౯
విప్రానుకమ్పయా యేన కర్తేదం దుష్కరం కృతమ్,

ఏవం కథయమానస్య తస్య సౌమిత్రిణా సహ. ౮౦
రామ స్యాస్తం గత సూర్య స్సన్ధ్యా కాలోఽభ్యవర్తత,
ఉపాస్య పశ్చిమాం సన్ధ్యాం సహ భ్రాత్రా యథావిధి. ౮౦
ప్రవివే శాఽశ్రమపదం త మృషిం సోఽభ్యవాదయత్,

సమ్య క్ప్రతిగృహీత శ్చ మునినా తేన రాఘవః. ౮౧
న్యవసత్తాం నిశా మేకాం ప్రాశ్యమూలఫలాని చ,

తస్యాం రాత్ర్యాం వ్యతీతాయాం విమలే సూర్యమణ్డలే. ౮౨
భ్రాతరం త మగస్త్యస్య హ్యమన్త్రయత రాఘవః,

యగస్త్య నడిగి యయినదని యమ్మహర్షి వచింపుడు నాయన కుత్తరాపో శనం బొసంగి తమ్ముఁడగు వాతాపిని నీ వింక రమ్మని యథాక్రమముగాఁ బిలిచెను. ౬౩

బుద్ధిమంతుఁ డగు నాయగస్త్యమహాముని యిట్లు తమ్మునిఁ జీరుచున్న బ్రాహ్మణఘాతియగు నాయిల్వలుఁజూచి నవ్వుచు నిట్లని చెప్పెను. ౬౪

మేఁకరూపమువరించిన నీతమ్ముఁడు వాతాపినాయుదరంబున జీర్ణించి యమునిగృహాంబుఁ జేరియున్నాఁడే ఇంక నతం డెట్లు వెడలివచ్చును ? అని యగస్త్యమహాముని యిల్వలునితోఁ జెప్పెను. ౬౫

అంత నాయిల్వలుండు ఆయగస్త్యుఁడు తమ్మునిచావుఁ జెప్పుటయువిని పరమకుపితుఁడై యగస్త్యునిపై కుఱికెను. ౬౬

ఆయిల్వలుఁడు మునివరుఁడగు నయ్యగస్త్యునిపైకిఁ బోయి మహా తేజుఁడగు నమ్మునిచే నేత్రానలంబున దగ్ధుఁడై మృతిఁ బొందెను. ౬౭

తటాకవనసంపన్నంబగు నీయాశ్రము ఏమహాత్ముఁడు బ్రాహ్మణులయందు దయచే నిట్టి దుష్కరకార్యంబు గావించెనో అట్టి యగస్త్యమహాముని తమ్ముఁడు సుదర్శనమునియాశ్రమము అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను.

అట్లు రాముఁడు లక్ష్మణునితో మాటలాడుచుండఁగానే సూర్యుఁడస్తమించెను. సంధ్యాసమయంబును వచ్చినది. ౬౯

రాముఁడు లక్ష్మణునితోఁగూడ సాయంసంధ్యావందనము యథావిధిగఁ గావించి యయ్యాశ్రంబుఁ బ్రవేశించి యాసుదర్శనమహర్షికి నమస్కరించెను. ౭౦

రాముఁడు సుదర్శనమహాముని చేఁ జక్కఁగాఁ బూజింపఁబడినవాఁడై యాయన యొసంగిన ఫలమూలంబుల భుజించి యారాత్రియంతయుం నచ్చట నుండెను. ౭౧

అంతఁ దెల్లవాఱినవెనుక సూర్యుఁడు స్వచ్ఛముగాఁ బ్రకాశింప రాముఁడు అగస్త్యమహాముని తమ్ముఁడగు సుదర్శనమహాముని తోఁ బోయివచ్చెద నని చెప్పెను. ౭౨

అభివాదయే త్వాం భగవన్! సుఖ మధ్యుషితో నిశామ్. 23
ఆమన్త్రయే త్వాం గచ్ఛామి గురుం తే ద్రష్టు మగ్రజమ్,

గమ్యతా మితి తే నోక్తో జగామ రఘునన్దనః. 24
యథోద్దిష్టేన మార్గేణ వనం తచ్చావలోకయన్,
నీవార న్వససాం స్తాలాం స్తినిశా న్వఞ్జులా న్ధవాన్. 25
చిరిబిల్వా న్మధూకాం శ్చ బిల్వా సపిచ తిన్దుకాన్,
పుష్పితా న్పుష్పితా గ్రాభి ర్లతాభి రను వేష్టితాన్. 26
దదర్శ రామ శ్శతశ స్తత్ర కాన్తారపాదపాన్,
హ స్తిహ స్తై ర్విమృదితా న్వానరై రుపశోభితాన్. 27
మత్తై శ్చకునిసంఘైశ్చ శతశ శ్చ ప్రణాదితాన్,
తతోఽబ్రవీ త్సమీపస్థం రామో రాజీవలోచనః. 28

పృష్ఠతోఽనుగతం వీరం లక్ష్మణం లక్ష్మివర్ధనమ్,
స్నిగ్ధపత్రా యథా వృక్షా యథా కాన్తా మృగద్విజాః. 29

ఆశ్రమో నాతిదూరస్థో మహర్షే ర్భావితాత్మనః,
అగస్త్య ఇతి విఖ్యాతో లోకే స్వే నైవ కర్మణా. 30
ఆశ్రమోదృశ్యతే తస్య పరిశ్రాన్తశ్రమాపహాః,
ప్రజ్యోధూమాకులవన శ్చీరమాలాపరిష్కృతః. 31
ప్రశాన్తమృగయూథ శ్చ నానాశకునినాదితః,
తస్యేద మాశ్రమపదం ప్రభావా దస్య రాక్షసైః. 32
దిగియం దక్షిణా భ్రాసాద్దృశ్యతే నోపభుజ్యతే,

భగవంతుఁడవగు సుదర్శనమహాముని! నీకు నమస్కారంబు గావించెదను; రాత్రియంతయు నిచ్చట సుఖంబుగ నుంటిని; నీయాచార్యుఁడును అన్నయు నగు నగస్త్యమహాముని జూడఁగోరెదను. పోయివచ్చెదను సెలవొసంగుము అని రాముఁడగస్త్యునితోఁ జెప్పెను. ౭౩

ఆసుదర్శనమహాముని పొమ్మని యనుజ్ఞయొసంగ నారాముఁడు ఆయడవిం జూచుచు సుతీక్ష్ణమహాముని చెప్పినమార్గంబునం బోయెను. ౭౪

రాముఁడడవియందు ఏనుఁగుతొండంబుల విఱువఁబడినవియు, గోఁతులతో నొప్పుచున్నవియు, మదించి మధురంబుగాఁ గూయుచుండు పక్షులతోఁ గూడినవియుఁ, బుష్పితంబులును బుష్పితాగ్రంబులగు లతలచే వేష్టితంబులు నగు నడవివృక్షంబులను మఱియు నీవారంబులను బనసవృక్షంబులను దాటి చెట్లను దినాసపుఁజెట్లను బొగడచెట్లను జంద్రవృక్షంబులను గానుగుచెట్లను ఇప్పచెట్లను బిల్వవృక్షంబులను దుమ్మికిచెట్లనుం జూచెను. ౭౫-౭౭

అంతఁ దామరపూలవంటి నేత్రంబులుగలరాముఁడు తనసమీపంబున నున్నవాఁడును దనవెంబడి వచ్చినవాఁడును బరాక్రమవంతుఁడును సంపద్వర్ధనుఁడు నగు లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. ౭౮

వృక్షంబు లన్నియు స్నిగ్ధంబులయిన యాకులుగలిగియుండుటయు మృగపక్షులు శాంతంబులయి యుండుటయుం జూడఁగా భావితాత్ముఁడగు నయ్యగస్త్యమహాముని యాశ్రమంబు సమీపించినదని తోఁచుచున్నది.

ఎవ్వఁడు వింధ్యపర్వతమును స్తంభించుటంజేసి యగస్త్యుండని లోకంబులం బ్రసిద్ధుఁడయ్యె నట్టి మహామునిదైన పరిశ్రాంతులశ్రమమును బోఁగొట్టు నదియు నధికమయిన పొగచే వ్యాప్తమగు వనముగలదియు నారచీరలచే నొప్పుచున్నదియు ప్రశాంతములగు మృగములుగలదియు నానావిధపక్షినాదితంబు నగు నాశ్రమంబు చూపట్టుచున్నది. ౭౯,౮౧

ఏమహాముని ప్రభావమువలన రాక్షసులు ఈదక్షిణపుదిక్కును భయంబునం జూతురుగాని యుపభోగింపరో అట్టి యగస్త్యమహాముని యాశ్రమంబిది. ౮౩

యదాప్రభృతి చాక్రాన్తా దిగియం పుణ్యకర్మణా. ౮౩
తదాప్రభృతి నిర్వైరాగ్ని ప్రశాన్తా రజనీచరాః,
నామ్నా చేయం భగవతో దక్షిణా దిక్ప్రదక్షిణా. ౮౪
ప్రథితా త్రిషు లోకేషు దుర్ధర్షా క్రూరకర్మభిః,
మార్గం నిరోద్ధుం నిరతో భాస్కరస్యాచలోత్తమః. ౮౫
నిదేశం పాలయన్యస్య విన్ధ్యశైలో న వర్ధతే,
అయం దీర్ఘాయుషస్తస్య లోకే విశ్రుతకర్మణః. ౮౬
అగస్త్యస్యాశ్రమ శ్రీమా న్వినీతజనసేవితః,
ఏష లోకార్చిత స్సాధు ర్హితే నిత్యరత స్సతామ్. ౮౭
అస్మానభిగతానేష శ్రేయసా యోజయిష్యతి,
ఆరాధయిష్యామ్యహ మగస్త్యం తం మహామునిమ్. ౮౮
శేషం చ వనవాసస్య సౌమ్య! వత్స్యామ్యహం ప్రభో!,
అత్ర దేవా స్సగన్ధర్వా స్సిద్ధాశ్చ పరమర్షయః. ౮౯
అగస్త్యం నియతాహారం సతతం పర్యుపాసతే,

నాత్ర జీవే న్మృషావాదీ క్రూరో వా యది వా శఠః. ౯౦
నృశంసకృ త్కామవృత్తో వా ముని రేష తథావిధః,
అత్ర దేవా శ్చ యక్షా శ్చ నాగా శ్చ పతగై స్సహ. ౯౧
వసన్తి నియతాహారా ధర్మ మారాధయిష్ణవః,
అత్ర సిద్ధా మహాత్మానో విమానై స్సూర్యసన్నిభైః. ౯౨
త్యక్తదేహా నవై ర్దేహై స్స్వర్గతాగ పరమర్షయః,

యక్షత్వ మమరత్వం చ రాజ్యాని వివిధాని చ. ౯౩

పుణ్యాకర్ముండగు నగస్త్యమహర్షి ఈదక్షిణదిక్కున నివసింప నారం భించినది మొదలు రాక్షసులు ఋషులపై వైరంబువిడిచి శాంతులయిరి. ౮౩

ఈదక్షిణదిక్కు భగవంతుండగు నగస్త్యనామంబున నగస్త్యదిక్కని పేరుఁబొంది రాక్షసులకు దుర్ధర్షమయి ముల్లోకంబులనుఁ బ్రసిద్ధిఁబొందినది.

శ్రీమంతంబును వినీతజనసేవితంబు నగు నీయాశ్రమము సూర్య మార్గంబు నిరోధింప నుద్యుక్తమయిన సర్వశ్రేష్ఠమగు వింధ్యపర్వతము ఎవ్వని యాజ్ఞచే వృద్ధిఁబొందక నిలిచెనో అట్టి సుప్రసిద్ధకర్ముఁడును జిరంజీవియునగు నగస్త్యమహాముని యాశ్రమము. ౮౫.౮౬

ఈయగస్త్యుఁడు సమస్తలోకపూజితుఁడు సత్పురుషుఁడు ఎల్లప్పుడును సత్పురుషులకు హితంబు గావించువాఁడు. మన మతనిం బొందినచో మనకు శ్రేయస్సు గావించును. ౮౭

శాంతుఁడవగు లక్ష్మణుఁడా! కావున నీయాశ్రమంబుననే యియ్యగస్త్య మహాముని నారాధింపుచు నిచ్చటనే వనవాసశేషకాలం బుండెదను.

ఈయాశ్రమంబున దేవతలును గంధర్వులును సిద్ధులును మహర్షులును ఆహారంబు నిగ్రహించి తపస్సు గావించుచున్నయగస్త్యమహాముని నెల్లప్పుడు నుపాసించుచున్నారు. ౮౯

అసత్యముఁ జెప్పువాఁడుగాని క్రూరుఁడుగాని వంచకుఁడుగాని ఘాతకుఁడుగాని శాస్త్రనియమంబువిడిచి యథేచ్ఛముగా నాచరించువాఁడు గాని ఈయాశ్రమంబున జీవింపఁడు. ఈయగస్త్యునిమహిమ యట్టిది. ౯౦

దేవతలును యక్షులును నాగములును పక్షులును యాహారము వర్జించి ధర్మము నారాధింపుచు నీయాశ్రమంబున వాసమునెయుచున్నారు. ౯౧

మహోత్తులగు మహర్షులు పెక్కండ్రు ఈయాశ్రమంబునఁ దపస్సు గావించి సిద్ధులయి మానుషదేహంబువిడిచి నూతనమయిన దివ్యదేహంబుదాల్చి సూర్యసమానంబులగు విమానంబుల నారోహించి స్వర్గంబు నొందిరి. ౯౨

ఈయాశ్రమమున నారాధించువారలకు దేవతలు ఋషిత్వమును జేసి

SRI RAMA MEMORIAL LIBRARY V.R.NARLA & P.R.I. ACC. No.

అత్ర దేవాగ ప్రయచ్ఛన్తి భూతై రారాధితా శ్శుభైః,
ఆగతాః స్మాఽశ్రమపదం సౌమిత్రే! ప్రవిశాగ్రతః. ౯౫
నివేదయేహ మాం ప్రాప్త మృషయే సీతయా సహా.

ఇతి శ్రీమదరణ్యకాండే ఏకాదశస్సర్గః.

ద్వాదశస్సర్గః

స ప్రవిశ్యాఽశ్రమపదం లక్ష్మణో రాఘవానుజః,
అగస్త్యశిష్య మాసాద్య వాక్య మేతదువాచ హ. ౧
రాజా దశరథో నామ జ్యేష్ఠ స్తస్య సుతో బలీ,
రామగ ప్రాప్తో మునిం ద్రష్టుం భార్యయా సహా సీతయా. ౨

లక్ష్మణో నామ తస్యాహం భ్రాతా త్వవరజో హితః,
అనుకూల శ్చ భక్త శ్చ యది తే శ్రోత్ర మాగతః. ౩
తే వయం వన మత్యుగ్రం ప్రవిష్టాగ పితృశాసనాత్,
ద్రష్టుమిచ్ఛామహే సర్వే భగవన్తం నివేద్యతామ్. ౪

తస్య తద్వచనం శ్రుత్వా లక్ష్మణస్య తపోధనః,
తథే త్యుక్త్వాఽగ్నిశరణం ప్రవివేశ నివేదితుమ్. ౫
స ప్రవిశ్య మునిశ్రేష్ఠం తపసా దుష్ప్రధర్షణమ్,
కృతాఞ్జలి రువాచేదం రామాగమనమఞ్జసా. ౬
యథోక్తం లక్ష్మణే నైవ శిష్యోఽగస్త్యస్య సమ్మతః,

పుత్రౌ దశరథస్యేమౌ రామో లక్ష్మణ ఏవచ. ౭
ప్రవిష్టావాఽశ్రమపదం సీతయా సహ భార్యయా,

త్వమును నానావిధరాజ్యాధిపత్యములను ఇచ్చెదరు. ౯౩

లక్ష్మణుఁడా! అగస్త్యాశ్రమమునకు వచ్చినాము. నీవు ముందుపోయి ఇచ్చటికి సీతతోఁగూడ నేను వచ్చియుండుటను అమ్మహాత్మునకిం దెలుపుము. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౯౪

ఇది పదునొకండవసర్గము.

పండ్రెండవసర్గము

రామునితమ్ముఁడగు లక్ష్మణుఁడు అగస్త్యాశ్రమంబుఁ బ్రవేశించి యగస్త్యనిశిష్యునియొద్దకుఁ బోయి యిట్లని చెప్పెను. ౧

దశరథుఁడను రాజొకఁడు గలఁడు; అతనిజ్యేష్ఠకుమారుఁడు బలవంతుఁడును నగురాముఁడు అగస్త్యమహాముని నింజూచుటకై భార్యయగు సీతతోఁగూడ వచ్చినాఁడు. ౨

నేను లక్ష్మణుఁడను పేరుగలవాఁడను. ఆరామునికిఁ దమ్ముడను ఇష్టుఁడను అనుకూలుఁడను భక్తుఁడను. నీవును వినియుందువు. ౩

మేము మువ్వురమును మాతండ్రియాజ్ఞావలన భయంకరంబగు నరణ్యమునకు వచ్చినాము; మేమందఱమును భగవంతుఁడగు నగస్త్యుఁ జూడఁగోరియున్నాము. ఆయనకుఁ దెల్పుము. అని లక్ష్మణుఁ డగస్త్యశిష్యునకుఁ జెప్పెను. ౪

అగస్త్యశిష్యుఁడు ఆలక్ష్మణునిమాటను విని అట్లే యనిచెప్పి అగస్త్యునకు విన్నవించుటకై యగ్నిహోత్రగృహములోనికిఁ బోయెను. ౫

ఆయగస్త్యప్రియశిష్యుఁడు అట్లు అగ్నిహోత్రగృహంబుఁజొచ్చి శిష్యుంబున మహాముని నింజూచి లక్ష్మణుఁడు చెప్పినపద్ధతిని రామాగమనంబును గుఱించి యిట్లని చెప్పెను. ౬

దశరథమహారాజకుమారులగు రామలక్ష్మణు లిర్వురు రామభార్యయగు సీతతోడంగూడి మనయాశ్రమంబునకు వచ్చియున్నారు. ౭

శత్రువుల నఱఁగదొక్కఁజాలిన యారామలక్ష్మణులు నిన్నుఁజూచి

ద్రష్టుం భవన్త మాయాతౌ శుశ్రూషార్థ మరిన్దమౌ. ౭
యదత్రాన న్తరం తత్త్వ మాజ్ఞాపయితు మర్హసి,
తత శ్శిష్యా దుపశ్రుత్య ప్రాప్తం రామం సలక్ష్మణమ్. ౮
వై దేహీం చ మహాభాగా మిదం వచన మబ్రవీత్,
దిష్ట్యా రామ శ్చిరస్యేదగ్ ద్రష్టుం మాం సముపాగతః. ౯
మనసా కాఙ్క్షితం హ్యస్య మయా ప్యాగమనం ప్రతి,

గమ్యతాం సత్కృతో రామ స్సభార్య స్సహలక్ష్మణః. ౧౦
ప్రవేశ్యతాం సమీపం మే కిం చాసౌ న ప్రవేశితః,

ఏవ ముక్తస్తు మునినా ధర్మజ్ఞేన మహాత్మనా. ౧౧
అభివాదాయ్యబ్రవీచ్ఛిష్య స్తథేతి నియతాఞ్జలిః,
తతో నిష్క్రమ్య సమ్భ్రాన్త శ్శిష్యో లక్ష్మణ మబ్రవీత్. ౧౨
క్వాసౌ రామో మునిం ద్రష్టుమేతు ప్రవిశతు స్వయమ్,

తతో గత్వాఽఽశ్రమద్వారం శిష్యేణ సహలక్ష్మణః. ౧౩
దర్శ యామాస కాకుత్స్థం సీతాం చ జనకాత్మజామ్,
తం శిష్యః ప్రశ్రితో వాక్య మగస్త్యవచనం బ్రువన్. ౧౪
ప్రావేశయ దయ్యథానాన్యయ్యం సత్కారార్హాం సుసత్కృతమ్,
ప్రవివేశ తతో రామస్సీతయా సహలక్ష్మణః. ౧౫
ప్రశాన్తహరిణాకీర్ణ మాశ్రమం హ్యవలోకయన్,
స తత్ర బ్రహ్మణః స్థాన మగ్నేః స్థానం తథైవ చ. ౧౬
విష్ణోః స్థానం మహేన్ద్రస్య స్థానం చైవ వివస్వతః,
సోమస్థానం భగస్థానం స్థానం కౌబేర మేవ చ. ౧౭
ధాతు ర్విధాతుః స్థానే చ వాయోః స్థానం తథైవ చ,

సేవింపవలెనని వచ్చినారు; ఇంక నీవిషయమునందుఁ జేయవలసినదాని నాన
తిమ్ము అని శిష్యుఁడగస్త్యునితోఁ జెప్పెను. ౮

అంత నయ్యగస్త్యమహర్షి రామలక్ష్మణులును మహాభాగయగు సీతా
దేవియు వచ్చుటను శిష్యునివలన విని శిష్యుం జూచి యిట్లని చెప్పెను. ౯

నాభాగ్యవశంబున బహుకాలంబునకు రాముఁడు ననుఁజూడ
నిచ్చటికి వచ్చెను; రాముఁడు వచ్చునని బహుకాలముగా మనంబున నెదురు
చూచుచుంటిని. ౧౦

నీవు పొమ్ము సీతయు లక్ష్మణుఁడును రాముఁడును వీరలు పూజార్హులు
వారల రానిమ్ము ఇంతకుమునుపే యేల నీవు రానీయక జాగు చేసినావు? అని
యగస్త్యుఁడు శిష్యునితోఁ జెప్పెను. ౧౧

మహాత్ముఁడును ధర్మజ్ఞుఁడునగు నయ్యగస్త్యమహాముని చెప్పినమాటను
విని శిష్యుఁడు నమస్కరించి చేతులు మొగుడ్చుకొని అట్లే యని చెప్పెను.
అంతశిష్యుఁడు వేగంబునంబోయి లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను.
రాముఁడెచ్చట నున్నాఁడు? అగస్త్యమహాముని౦జూచుటకు ఆయన
వచ్చుఁగాక; శీఘ్రముగా రానిమ్ము అని శిష్యుఁడు లక్ష్మణునితోఁ జెప్పెను.
అంత లక్ష్మణుఁడు శిష్యునితోఁగూడ నాశ్రమద్వారంబు నొద్దకుఁ
బోయి సీతారాముల నతనికిఁ జూపెను. ౧౨

శిష్యుఁడు వినయంబునఁ బూజార్హుఁడగు రాముని యథాన్యాయం
బుగా గౌరవం బేర్పడ నాశ్రమంబులోనికిం దీసికొనిపోయెను. ౧౩

అంత రాముఁడు సీతాలక్ష్మణసహితుండై శాంతంబునగు జింకలతోఁ
గూడిన యయ్యాశ్రమంబుఁ జూచుచుఁ బ్రవేశించెను. ౧౪

ఆయగస్త్యాశ్రమమునందు బ్రహ్మదేవునిస్థానంబును, అగ్నిస్థానంబును,
విష్ణుస్థానంబును, దేవేంద్రస్థానంబును, సూర్యస్థానంబును, జంద్రస్థానంబును,
భగస్థానంబును, కుబేరస్థానంబును, ధాతృస్థానంబును, విధాతృస్థానంబును,
వాయుస్థానంబును. శేషస్థానంబును, మహాత్ముఁడగు ననంతునిస్థానంబును,

నాగరాజస్య చ స్థాన మన్తస్య మహాత్మనః. ౧౯
స్థానం తథైవ గాయత్ర్యా వసూనాం స్థానమేవచ,
స్థానం చ పాశహస్తస్య వరుణస్య మహాత్మనః. ౨౦
కార్తికేయస్య చ స్థానం ధర్మస్థానం చ పశ్యతి,
తత శ్శిష్యైః పరివృతో మునిరప్యభినిష్పతత్. ౨౧
తం దదర్శాగ్రతో రామో మునీనాం దీప్తతేజసామ్,

అబ్రవీ ద్వచనం వీరో లక్ష్మణం లక్ష్మివర్ధనమ్. ౨౨

ఏష లక్ష్మణ! నిష్కాశ్రిమత్యగస్త్యో భగవా న్ఋషిః,
ఔదార్యే ణావగచ్ఛామి నిధానం తపసా మిమమ్. ౨౩

ఏవ ముక్త్వా మహాబాహు ర్జగ స్త్యం సూర్యవర్చసమ్,
జగ్రాహ పరమప్రీత స్తస్య పాదౌ పర న్తపః. ౨౪

అభివాద్య తు ధర్మాత్మా తస్థౌ రామః కృతాఞ్జలిః,
సీతయా సహ వైదేహ్యా తదా రామస్సలక్ష్మణః. ౨౫
ప్రతిజగ్రాహ కాకుత్స్థ మర్చయిత్వాఽఽసనోదకైః,
కుశలప్రశ్న ముక్త్వా చ హ్యాస్యతా మితి చాబ్రవీత్. ౨౬
అగ్నిం హుత్వా ప్రదాయార్ఘ్యమతిథీ న్పరితిపూజ్య చ,
వానప్రస్థేన ధర్మేణ స తేషాం భోజనం దదౌ. ౨౭

ప్రథమం చోపవిశ్యాథ ధర్మజ్ఞో మునిపుఙ్గవః,
ఉవాచ రామ మాసీనం ప్రాఞ్జలిం ధర్మకోవిదమ్. ౨౮

గాయత్రీస్థానంబును, వసుస్థానంబును, మహోత్సుఁడును బాశహస్తుఁడునగు వరుణునిస్థానంబును, గుమారస్వామిస్థానంబును ధర్మస్థానంబును జూచుచుఁ బోయెను. ౨౦

అంత నగస్త్యమహాముని యుఁ శిష్యులతోఁగూడ రాము నెదుర్కొని వచ్చెను. రాముఁడు మహాతేజస్సంపన్నులగు మునుల యగ్రభాగంబున వచ్చుచున్న యగస్త్యమహాముని ం జూచెను. ౨౧

పరాక్రమవంతుఁడగు రాముఁడు సంపద్వర్ధనుఁ డయిన లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. ౨౨

లక్ష్మణుఁడా! ఇదిగో భగవంతుఁడగు నగస్త్యుఁడు వచ్చుచున్నాఁడు. ఈతని తేజోవిశేషముచేత నితఁడు తపోనిధియగు నగస్త్యుఁడని గనుగొంటిని అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౩

ఇట్లు శత్రువులఁ దపింపఁజేయునట్టి మహాబాహుఁడగు రాముఁడు సూర్యునకుంబోలె జేజస్సుగల యగస్త్యుం గుఱించి నుడువుచు బరమ సంతుష్టుఁడై యమ్మహాముని ం బొంది యాయనపాదంబుల కభివందనంబు గావించెను. ౨౪

అప్పుడును ధర్మాత్ముఁడగు రాముఁడు సీతాలక్ష్మణులతోఁగూడ నయ్యగస్త్య మహాముని కి నమస్కరించి చేతులు మొగుడ్చుకొని నిలుచుండెను. ౨౫

ఆ యగస్త్యుఁడు రాము నతిథిగాఁ బ్రతిగ్రహించి ఆసనంబొసంగి యర్ఘ్యపాద్యంబులఁ బూజించి కుశలం బడిగి కూర్చుండు మని చెప్పెను.

ఆ యగస్త్యుఁడు వైశ్వదేవము గావించి యాయతిథుల నర్ఘ్యాదులఁ బూజించి వారలకు వానప్రస్థధర్మంబున ఫలమూలాద్యాహారముల నొసంగెను. ౨౬

అంత ధర్మజ్ఞుఁడగు నగస్త్యమహర్షి యందఱును గూర్చుండినపిమ్మట చేతులు మొగడ్చుకొని కూర్చుండియున్న ధర్మకోవిదుఁడగు రాముం జూచి యిట్లని చెప్పెను. ౨౭

అగ్నిం హుత్వా ప్రదాయార్ఘ్యం మతిథిం ప్రతిపూజయేత్,
అన్యథా ఖలు కాకుత్స్థ! తపస్వీ సముదాచర. 29
దుస్సాక్షీవ పరే లోకే స్వాని మాంసాని భక్షయేత్,

రాజా సర్వస్య లోకస్య ధర్మచారీ మహారథః. 30
పూజనీయశ్చ మాన్యశ్చ భవాన్ప్రాప్తగ ప్రియాతిథిః,

వీవ ముక్త్వా ఫలై ర్మూలైః పుష్పై రన్నైశ్చ రాఘవమ్. 31
పూజయిత్వా యథాకామం పున రేవ తతోఽబ్రవీత్,

ఇదం దివ్యం మహ చ్చాపం హేమరత్నవిభూషితమ్. 32
వైష్ణవం పురుషవ్యాఘ్ర! నిర్మితం విశ్వకర్మణా,
అమోఘ సూర్యసజ్కాశో బ్రహ్మదత్త శ్శరోత్తమః. 33

దత్తో మమ మహేన్ద్రేణ తూణీ చాక్షయసాయకౌ,
సుపూర్ణా నిశితై ర్బాణై ర్జ్వలద్భి రివపావకైః. 34
మహారజతకోశోఽయ మసి శ్చైమవిభూషితః,

అనేన ధనుషా రామ! హత్వా సంఖ్యే మహాసురాన్. 35
ఆజహార శ్రియం దీప్తాం పురా విష్ణు ర్దివౌకసామ్,
తద్ధను స్తూ చ తూణీరౌ శరం ఖడ్గం చ మానద!. 36
జయాయ ప్రతిగృహ్ణీష్వ వజ్రం వజ్రధరో యథా,

వైశ్వదేవముచేసి యర్ఘ్యమునొసంగి యతిథిని బూజింపవలయును.

రాముఁడా! ఋషియగువాఁడు అట్లు అతిథిపూజగావింపఁడేని తప్పు సాక్ష్యము చెప్పినవాఁడువలెఁ బరలోకంబునఁ దనమాంసంబు డానే భక్షించును. 29

సమస్తలోకంబునకును బ్రభుఁడవును ధార్మికుఁడవును మహారథుఁడవును బూజనీయుఁడవును మాన్యుఁడవు నగు ప్రియాతిథివైన నీవు వచ్చినప్పుడు విశేషించి పూజింపవలయుఁనని చెప్పనేల? అని యగస్త్యుఁడు రామునితోఁ జెప్పెను. 30

ఆ యగస్త్యుఁడు ఈ ప్రకారమునం జెప్పి ఫలమూలంబులను బుష్పంబులను ఇతరంబులగు వన్యద్రవ్యంబులను యథావిధిగ రాముం బూజించి మరల నిట్లని చెప్పెను. 31

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! రత్నకాంచనాలంకృతంబును దివ్యంబును బూజ్యంబునగు నీధనుస్సు విష్ణుదేవునిది. విశ్వకర్మచే నిర్మింపఁబడినది.

సూర్యసమానంబగు నీబాణోత్తమము అమోఘమయినది బ్రహ్మదేవునిచే నీయఁబడినది. 33

మండుచున్న యగ్నిహోత్రమువంటి బాణంబులనిండిన యీ యక్షయ బాణతూణీరంబులు రెండును నాకు దేవేంద్రుఁ డొసంగినవి. 34

బంగారుతోఁ జేయఁబడిన యెరగలదియు బంగారముతో నలంకరింపఁబడినదియు నగు నీఖడ్గమును నాకు దేవేంద్రుఁ డొసంగెను.

రాముఁడా! మున్ను విష్ణుదేవుఁడు ఈ ధనుస్సునఁజే యుద్ధంబున నసురుల వధించి దేవతలకు రాజ్యలక్ష్మిని గలుగఁ జేసెను. 36

ఆశ్రితమానమును గాపాడినట్టి రాముఁడా! ఆ ధనుస్సును ఆయమ్ముల పొదులను అదేఖడ్గమును బాణంబును దేవేంద్రుఁడు వజ్రాయుధంబుంబోలె శత్రువిజయార్థమయి ప్రతిగ్రహింపుము. అని యగస్త్యుఁడు రామునితోఁ జెప్పెను. 37

ఏవ ముక్త్వా మహాతేజా స్సమ్తం తద్వరాయుధమ్. 32
దత్వా రామాయ భగవా నగస్త్యః పున రబ్రవీత్.

ఇతి శ్రీమదరణ్యకాణ్డే ద్వాదశస్సర్గః.

త్రయోదశస్సర్గః

రామ! ప్రీతోఽస్మి భద్రం తే పరితుష్టోఽస్మి లక్ష్మణ!,
అభివాదయితుం యన్మాం ప్రాప్తౌ స్థస్సహ సీతయా. 1

అధ్వశ్రమేణ వాం ఖేదో బాధతే ప్రచుర శ్రమః,
వక్తు ముత్కణ్ఠతే చాపి మైథిలే జనకాఽత్మజా. 2

ఏషా హి సుకుమారీ చ దుఃఖైశ్చ న విమానితా,
ప్రాజ్యదోషం వనం ప్రాప్తా భర్తృస్నేహప్రచోదితా. 3

యద్ధ్యేషా రమతే రామ! ఇహ సీతా తథా కురు,
దుష్కరం కృతవత్యేషా వనే త్వా మనుగచ్ఛతీ. 4

ఏషా హి ప్రకృతిః స్త్రీణా మాస్పృష్టే రఘునన్దన!,
సమస్థ మనురజ్యన్తి విషమస్థం త్యజన్తి చ. 5

శతహ్రదానాం లోలత్వం శస్త్రాణాం తీక్ష్ణతాం తథా,
గరుడానిలయో శ్చైఘ్న్య మనుగచ్ఛన్తి యోషితః. 6

ఇయం తు భవతో భార్యా దోషై రేతై ర్వివర్జితా,

మహాతేజుఁడును భగవంతుఁడునగు నగస్త్యమహాముని ఇట్లు చెప్పి రామున కాయుత్తమాయుధంబుల నొసంగి మఱల నిట్లని పలికెను.

ఇది పండ్రెండవసర్గము.

పదుమూఁడవ సర్గము

రాముఁడా! లక్ష్మణుఁడా! మీరలు సీతతోఁగూడ నన్ను నమస్కరించుటకై యిచ్చటికి వచ్చినారలు కావున నేను మిక్కిలియు సంతోషించితిని. మీకు మంగళ మగుఁగాక. ౧

మీకు మార్గాయాసంబున మిక్కిలియుఁ జెమటపోసి యెచ్చుగా నలసట గలిగియున్నది. జనకపుత్రియగు సీతాదేవి మఱియు నలసి విశ్రాంతి నపేక్షించుచున్నది. ౨

సుకుమారమయిన దేహముగలదియుఁ నెప్పుడును దుఃఖము నెఱుంగ నిదియునగు నీసీత పెనిమిటివగు నీయందలి స్నేహంబున నానావిధదుఃఖాకరంబగు నడవికి వచ్చినది. ౩

రాముఁడా! అట్టి యీ సీతాదేవి యీ యాశ్రమంబున నెట్లు సంతోషంబు నొందునో అట్లు గావింపుము. ఈబిడ నీతో నడవికివచ్చుటచే దుష్కరంబగు కార్యంబు గావించినది. ౪

రాముఁడా! స్త్రీలు పెనిమిటి చక్కఁగా నుండునప్పుడు అతనిపై ననురక్తులయి యుందురు, దుర్దశం బొందునేని యతనిఁ బరిత్యజింతురు; ఇది సృష్టియయినది మొదలు స్త్రీలస్వభావముగా నున్నది. ౫

స్త్రీలు మెఱుపులకుంబోలెఁ జాంచల్యంబుఁ గలిగియుందురు; ఖడ్గాద్యాయుధంబుల తైక్ష్ణ్యముంబోని క్రౌర్యంబున బహుకాలముగాఁ గల్గియుండు స్నేహబంధమున్ దెంచుకొందురు; గరుడానిలవేగమువంటి వేగంబున విచారింపక సాహసించి కార్యంబులు సేయుదురు. ౬

నీ భార్యయగు నీ సీతాదేవి మాత్రము అట్టి దోషంబులేవియుం లేనిదై

శ్లాఘ్యా చ వ్యపదేశ్యా చ యథా దేవీ హ్యరున్ధతీ. ౭

అలఙ్కృతోఽయం దేశ శ్చ యత్ర సౌమిత్రిణా సహ,
వై దేహ్యా చానయా రామ! వత్స్యసి త్వ మరిన్దమ!. ౮

ఏవ ముక్త స్స మునినా రాఘవ స్సంయతాఞ్జలిః,
ఉవాచ ప్రశ్రితం వాక్య మృషిం దీప్త మివానలమ్. ౯
ధన్యోఽస్మ్యనుగృహీతోఽస్మి యస్య మే మునిపుఙ్గవః,
గుణై స్సభ్రాతృభార్యస్య వరదః పరితుష్యతి. ౧౦

కింతు వ్యాదిశ మే దేశం సోదకం బహుకాననమ్,
యత్రాఽశ్రమపదం కృత్వా వసేయం నిరత స్సుఖమ్. ౧౧

తతోఽబ్రవీ న్మునిశ్రేష్ఠ శ్శ్రుత్వా రామస్య తద్వచః,
ధ్యాత్వా ముహూర్తం ధర్మాత్మా ధీరో ధీరతరం వచః. ౧౨

ఇతో ద్వియోజనే తాత! బహుమూలఫలోదకః,
దేశో బహుమృగ శ్శ్రీమా న్పుష్పవట్యభివిశ్రుతః. ౧౩

తత్ర గత్వాఽఽశ్రమపదం కృత్వా సౌమిత్రిణా సహ,
రంస్యసే త్వం పితు ర్వాక్యం యథోక్త మనుపాలయన్. ౧౪
కాలోఽయం గతభూయిష్ఠో యః కాల స్తవ రాఘవ!,
సమయో యో నరేన్ద్రేణ కృతో దశరథేన తే. ౧౫

యరుంధతీదేవియుంబోలె శ్లాఘనీయయుఁ బతివ్రతాగ్రగణ్యయు నై
యున్నది. ౭

శత్రువుల నడఁగఁ ద్రొక్కఁజాలిన రాముఁడా! నీవు లక్ష్మణునితోను
ఇట్టి పతివ్రతాశిరోమణియగు సీతాదేవితోనుంగూడ నివాసముగావించుటం
జేసి యీ దేశము అలంకృతమగుచున్నది. అని యగస్త్యుఁడు రాముని తోఁ
జెప్పెను. ౮

రాముఁడు అగస్త్యమహాముని మాటను విని చేమోడ్పుగీలించి దీప్తాగ్ని
హోత్రుండువలెనున్న యమ్మహర్షిం జూచి వినయంబున నిట్లని చెప్పెను. ౯

నాతమ్ముని గుణంబులను నాభార్య గుణంబులను నాగుణంబులనుఁ జూచి
వరదుఁడవు మునిశ్రేష్ఠుడవు నగు నీవు మెచ్చుకొంటివి, కావున నేను
ధన్యుఁడను. ఈశ్వరానుగ్రహంబు గలవాఁడ నైతిని. ౧౦

ఇఁక నేమన్నను ఎచ్చట నాశ్రమంబు కావించుకొని యేకాగ్రంబుగ
సుఖంబున నుండఁగలనో అట్టి జలసమృద్ధంబును బహువనసమేతంబునగు
ప్రదేశమును నాకుఁ జెప్పుము. అని రాముఁడు అగస్త్యునితోఁ జెప్పెను. ౧౧

అంత ధర్మాత్ముఁడును బుద్ధిమంతుఁడును మునిశ్రేష్ఠుఁడునగు నగస్త్య
మహాముని రాముని మాటను విని జరగవలసిన విశేషంబులను గుఱించి కొంచెము
సేపు ధ్యానించి నిశ్చయించి యీ మాటం జెప్పెను. ౧౨

నాయనా! ఇచ్చటికి రెండుయోజనంబులదూరంబున నెచ్చుగా మూల
ఫలోదకంబులుకలదియు నధికంబుగా మృగంబులుగలదియు శ్రీమంతంబునగు
పంచవటియను ప్రదేశ మొకటి గలదు. ౧౩

నీవు సీతాలక్ష్మణులంగూడి యచ్చటికిఁబోయి యాశ్రమంబు గావించు
కొని తండ్రియాజ్ఞను బాలింపుచుఁ గ్రీడింపుచుండఁ గలవు. ౧౪

రాముఁడా! నీకు దశరథమహారాజు గావించిన యాజ్ఞపద్ధతిని నీవు
వనవాసము చేయవలసిన పదునాలుగుసంవత్సరములలోఁ జూలమట్టుకుఁ
గడచినది. ౧౫

తీర్ణప్రతిజ్ఞః కాకుత్స్థ! సుఖం రాజ్యే నివత్స్యసి,

ధన్యస్తే జనకో రామ! స రాజా రఘునన్దన!. ౧౬
యస్త్వయా జ్యేష్ఠపుత్త్రేణ యయాతి రివ తారితః,
విదితో హ్యేష వృత్తాన్తో మమ సర్వస్తవానఘ!. ౧౭
తపసశ్చ ప్రభావేన స్నేహాద్దశరథస్య చ,

హృదయస్థశ్చ తే ఛన్దో విజ్ఞాతస్తపసా మయా. ౧౮
ఇహ వాసం ప్రతిజ్ఞాయ మయా సహ తపోవనే,

అతశ్చ త్వాం మహం బ్రూమి గచ్ఛ పఞ్చవటీమితి. ౧౯
స హి రమ్యో వనోద్దేశో మైథిలీ తత్ర రంస్యతే,
స దేశశ్లాఘనీయశ్చ సాతిమారే చ రాఘవ!. ౨౦

గోదావర్యాస్సమీపే చ మైథిలీ తత్ర రంస్యతే,

ప్రాజ్యమూలఫలైశ్చైవ నానాద్విజగణాయుతః. ౨౧
వివిక్తశ్చ మహాబాహో! పుణ్యో రమ్యస్తథైవ చ,

భవానపి సదారశ్చ శక్తశ్చ పరిరక్షణే. ౨౨
అపి చాత్ర వసన్రామ! తాపసాన్పాలయిష్యసి,

ఏతదాలక్ష్యతే వీర! మధూకానాం మహద్వనమ్. ౨౩
ఉత్తరేణాస్య గన్తవ్యం న్యగ్రోధమభిగచ్ఛతా,

రాముఁడా! నీవు ప్రతిజ్ఞం దీర్చుకొని రాజ్యంబునకుఁబోయి సుఖముగా నుండఁగలవు.

నీతండ్రిదశరథమహారాజుజ్యేష్ఠపుత్రుఁడవగు నీచేత యయాతియుంబోలె సత్యప్రతిజ్ఞుఁడుగాఁ జేయఁబడియె. గావునఁ బుణ్యవంతుఁడయ్యె. ౧౬

పాపరహితుఁడవగు రాముఁడా! నాకు దశరథునిపైనుండు స్నేహంబునంజేసి తపోమహిమవలన నీవృత్తాంతము నంతయుఁ దెలిసికొనియే యున్నాను. ౧౭

నేను నిన్ను నాతోఁగూడ నీయాశ్రమంబునఁ యుండవలయునని చెప్పినానుగదా? అయినను దపఃప్రభావంబున నీవు వేఱే యొచ్చటనేని రమ్యప్రదేశంబున నివసింపఁ గోరియున్నావని నీమనస్సునందలి యభిప్రాయంబుఁ దెలిసికొంటిని. ౧౮

ఇందువలనఁనే నేను 'బంచవటికిఁ బొమ్మ'ని నీకుఁ జెప్పినాను. ౧౯

రాముఁడా! ఆవనప్రదేశము మిక్కిలియు రమణీయమయినది; సీత యచ్చట సంతోషంబున నుండఁగలదు; ఆప్రదేశము శ్లాఘనీయమెగాక యిచ్చటికి సమీపంబునను నున్నది. ౨౦

మఱియు నాప్రదేశము గోదావరీనదిసమీపంబున నున్నది కావున సీతాదేవి కచ్చట మిక్కిలియు సంతోషంబు గలుగుచుండును.

మహాబాహుఁడవగు రాముఁడా! ఆప్రదేశము ఎచ్చుగా ఫలమూలంబులుగలది. నానావిధమధురపక్షులతోఁగూడినది; జనసంఘములేనిది; పవిత్రము; సుందరమయినది. ౨౧

ఈపంచవటి మిక్కిలియు రమణీయప్రదేశము కావున భార్యాసహితుఁడవగు నీకుఁ దగియుండును. మఱియు నాపన్నులరక్షించుటయందు సమర్థుఁడవు కావున నిచ్చట నుందువేని తాపసులు రక్షింపవచ్చును. ౨౨

పరాక్రమవంతుఁడవగు రాముఁడా! ఇదిగో ఇప్పచెట్లగుం పగడుచున్నది; ఆమధుకవనంబున కుత్తరపుదిక్కునఁబోయిన నొక్కమఱ్ఱిచెట్టునొద్దకుఁ బోవుచున్నది. ౨౩

తతః స్థల ముపారుహ్య పర్వతస్యావిదూరతః. ౩౪
ఖ్యాతః పఞ్చవటీ త్యేవ నిత్యపుష్పితకాననః,

అగస్త్యే నైవ ముక్త స్తు రామ స్సామిత్రిణా సహ. ౩౫
సత్కృత్యాఽమన్త్ర్యామాస త మృషిం సత్యవాదినమ్.
తౌ తు తేనాభ్యనుజ్ఞాతౌ కృతపాదాభివన్దనౌ. ౩౬
తదాశ్రమా త్పఞ్చవటీం జగ్మతు స్సహ సీతయా,

గృహీతచాపౌ తు నరాధిపాత్మజౌ
విషక్తతూణౌ సమరే ష్వకాతరౌ,
యథోపదిష్టేన పథా మహర్షిణా
ప్రజగ్మతుర్గ పఞ్చవటీం సమాహితౌ. ౩౭

ఇతి శ్రీమదరణ్యకాణ్డే త్రయోదశ స్సర్గః.

చతుర్దశ స్సర్గః

అథ పఞ్చవటీం గచ్ఛ న్నన్తరా రఘునన్దనః,
ఆససాద మహాకాయం గృధ్రం భీమపరాక్రమమ్. ౧
తం దృష్ట్వా తౌ మహాభాగౌ వటస్థం రామలక్ష్మణౌ,
మేనాతే రాక్షసం పక్షిం బ్రువాణౌ కో భవా నితి. ౨
స తౌ మధురయా వాచా సౌమ్యయా ప్రీణయ న్నివ,
ఉవాచ వత్స! మాం విద్ధి పయస్యం పితు రాత్మనః. ౩

స తం పితృసఖం బుద్ధ్వా పూజయామాస రాఘవః,

అంత నాదారిలోనే పోయిన నొకమిట్ట ప్రదేశము కనుపట్టును. దాని నారోపింపఁగా నగపడునట్టి పర్వతముసమీపంబునఁ బంచవటియున్నది. అది యెల్లప్పుడును బుష్పితములయిన వనంబులతో నొప్పుచుండును. అని యగస్త్యుఁడు రామునితోఁ జెప్పెను. ౨౪

రాముఁడగస్త్యునిమాటను విని లక్ష్మణునితోఁగూడ సత్యవాదియగు నమ్మహర్షిం బూజించి పోయివచ్చెద మని చెప్పెను. ౨౫

ఆరామలక్ష్మణులు అగస్త్యుని పాదంబులకు నమస్కరించి యాయన యనుమతింబొంది సీతాసమేతులయి యగస్త్యాశ్రమంబుననుండి పంచవటికిం బోయిరి. ౨౬

యుద్ధములందు భయములేనట్టి యారామలక్ష్మణులు ధనుర్బాణతూణీ రంబులు దాల్చి సమాహితమనస్కులయి యగస్త్యమహాముని చెప్పినమార్గం బునఁ బంచవటికిం బోయిరి. ౨౭

ఇది పదుమూఁడవసర్గము.

పదునాలవసర్గము

అంత నట్లు రాముఁడు పంచవటికిం బోవుచు దారినడుమ భయంకర పరాక్రమంబును మహాకాయంబు నగు నొకగృధ్రముం జూచెను. ౧

మహాభాగులగు నారామలక్ష్మణులు ఆగృధ్రముం జూచి యతనిరాక్ష సునిగాఁ దలఁచి "నీ వెవ్వఁడ?" వని యడిగిరి. ౨

ఆగృధ్రమును మధురంబును సౌమ్యంబునగు వాక్యంబున నారామలక్ష్మ ణులకు సంతోషంబు గలిగించుచు "రాముఁడా ! నేను నీతండ్రిదశరథమహా రాజునకు స్నేహితుఁడను." అని చెప్పెను. ౩

రాముఁడు ఆగృధ్రమును దనతండ్రిస్నేహితుఁగా నెఱింగి పూజించెను.

స తస్య కుల మవ్యగ్ర మథ పప్రచ్ఛ నామ చ. ౬
రామస్య వచనం శ్రుత్వా సర్వభూతసముద్భవమ్,
ఆచచక్షే ద్విజ స్తస్మై కుల మాత్మాన మేవ చ. ౭
పూర్వకాలే మహాబాహో! యే ప్రజాపతయోఽభవన్,
తా న్మే నిగదత స్సర్వా నాదిత శ్శృణు రాఘవ!. ౮
కర్దమ: ప్రథమ స్తేషాం విక్రీత స్తదనన్తర:,
శేష శ్చ సంశ్రయ శ్చైవ బహుపుత్ర శ్చ వీర్యవాన్. ౯
పాణు ర్మరీచి రత్రి శ్చ క్రతు శ్చైవ మహాబల:,
పుల స్త్య శ్చాఙ్గిరా శ్చైవ ప్రచేతాగ పులహ స్తథా. ౧౦
దక్షో వివస్వా నపరోఽరిష్ట నేమి శ్చ రాఘవ!,
కాశ్యప శ్చ మహాతేజా స్తేషా మాసీ చ్చ పశ్చిమ:. ౧౧
ప్రజాపతే స్తు దక్షస్య బభూవు రితి విశ్రుతమ్,
షష్టి ర్దుహితరో రామ! యశస్వినో మహాయశ:!. ౧౨
కాశ్యపగ ప్రతిజగ్రాహ తాసా మష్టౌ సుమధ్యమా:,
అదితిం చ దితిం చైవ దను మప్యథ కాలికామ్. ౧౩
తామ్రాం క్రోధవశాం చైవ మనుం చా ప్యనలా మపి,
తాస్తు కన్యా స్తత: ప్రీత: కాశ్యపగ పున రబ్రవీత్. ౧౪

పుత్రాం స్త్రిలోకభర్తౄ న్వై జనయిష్యథ మత్సమాన్,

అదితి స్తన్యా రామ! దితి శ్చ మనుజర్షభ!. ౧౫
కాలికాచ మహాబాహో! శేషా స్త్వామనసోఽభవన్,
అదిత్యాం జజ్ఞిరే దేవా స్త్రి యస్త్రింశ దరిన్దమ!. ౧౬
ఆదిత్యా వసవో రుద్రా హ్యశ్వినౌ చ పరన్తప!,

అంత రాముఁడు ఆగృధ్రముయొక్క కులంబును బేరును అడిగెను. ర
ఆగృధ్రము రామునిమాటను విని ఆరామునికి జగత్సృష్టివిధానంబుఁ
జెప్పుచు దనకులంబును బేరునుం జెప్పెను. ౫

మహాబాహుఁడవగు రాముఁడా! మున్నెవ్వరెవ్వరు ప్రజాపతులుగా
నుండిరో వారల నందఱి మొదటనుండి చెప్పెదను. ౬

రాముఁడా! ఆప్రజాపతులలో మొదటివాఁడు కర్దముఁడు: అంత
విక్రీతుఁడును, శేషుఁడును, పెక్కుకొడుకులుగలవాఁడును మహావీర్యశాలియు
నగు సంశ్రయుండును; స్థాణుఁడును, మారీచియు,నత్రియు, మహాబలుఁడగు
క్రతువును, బులస్త్యుఁడును, నంగిరసుఁడును, ప్రచేతనుఁడును, బులహుఁడును
దక్షుఁడును, వివస్వంతుఁడును, క్రమంబునఁ బ్రజాపతులైరి. అంత నరిష్టనేమి
యనునామాంతరముగల మహాతేజుఁడగు కాశ్యపుఁడు ప్రజాపతియయ్యె. ౭-౯

మహాయశుఁడవగు రాముఁడా! దక్షప్రజాపతికిఁ గీర్తిమంతులగు
నఱువదిమంది కూఁతులు గల్గిరని యందఱికిను దెలిసినదేకదా!. ౧౦

కాశ్యపుఁడు వారలలో సుందరాంగులగు నదితిని దితిని దనువును
గాళికను దామ్రను క్రోధవశను మనువును అనలను ఈయెనిమిదిమందిని వివా
హంబయ్యెను. ౧౧

అంతఁ గాశ్యపుఁడు సంతోషంబున నాకన్యకలం జూచి యిట్లని
చెప్పెను. ౧౨

ముల్లోకంబులం బాలింపంగలిగినవారలును నాకుసమానులునగు కొడు
కులంగనుండు. అని కశ్యపుఁడు ఆకన్యలకుం జెప్పెను.

పురుషశ్రేష్ఠుఁడవు మహాబాహుఁడవు నగురాముఁడా! అందుకు నదితి
యుం దితియుఁ గాళికయు సమ్మతించిరి. మిగిలినవారలుమాత్రము సమ్మతింపరైరి.

శత్రుసంహారకారకుఁడవగు రాముఁడా! అదితియందుఁ బన్నిద్దఱాది
త్యులును ఎనమండ్రువసువులును బదునొక్కరు రుద్రులును ఇద్ద అశ్వినీదేవ
తలును ఇట్లు ముప్పదిముగ్గురు దేవతలు జన్మించిరి. ౧౩

దితి స్త్వజనయ త్పుత్త్రా ద్వైకాన్యం స్తాత! యశస్వినః. ౧౫
తేషా మియం వసుమతీ పురాఽఽసీ త్పవనార్ణవా,

దను స్త్వజనయ త్పుత్త్ర మశ్వగ్రీవ మరిన్దమ!. ౧౬

నరకం కాలకం చైవ కాళికాపి వ్యజాయత,
క్రౌఞ్చీం భాసీం తథా శ్యేనీం ధృతరా ష్ట్రీం తథా శుకీమ్. ౧౭
తామ్రాపి సుషువే కన్యాగ ష్టౌ చైతా లోకవి శ్రుతాః,
ఊలూకాఞ్ఛ జనయతౌ క్రౌఞ్చీ భాసీ భాసా న్వ్యజాయత. ౧౮
శ్యేనీ శ్యేనాం శ్చ గృధ్రాం శ్చ వ్యజాయత సుతేజసః,
ధృతరా ష్ట్రీ తు హంసాం శ్చ కలహంసాంశ్చ సర్వశః. ౧౯
చక్రవాకాం శ్చ భద్రంతే విజజ్ఞే సాపి భామినీ,
శుకీ నతాం విజజ్ఞే తు నతాయా వినతా సుతా. ౨౦
దశ క్రోధవశా రామ! విజజ్ఞే హ్యాత్మసమ్భవాః,
మృగీం చ మృగమన్దాం చ హరీం భద్రమదా మపి. ౨౧
మాతఙ్గీ మపి శార్దూలీం శ్వేతాం చ సురభిం తథా,
సర్వలక్షణసమ్పన్నాం సురసాం కద్రుకా మపి. ౨౨
అపత్యం తు మృగా స్సర్వే మృగ్యా నరవరో త్తమ!,

ఋక్షాశ్చ మృగమన్దాయా స్సృమరా శ్చమరా స్తథా. ౨౩

హర్యా శ్చ హరయోఽపత్యం వానరా శ్చ తరస్వినః,
తత స్త్వైరావతీం నామ జజ్ఞే భద్రమదా సుతామ్. ౨౪
తస్యా స్త్వైరావతగ పుత్త్రో లోకనాథో మహాగజః,

నాయనా ! దితి కీర్తిమంతులగు దైత్యులం గనెను; మున్ను సమస్తారణ్యంబులతోను సముద్రంబులతోనుం గూడిన యీభూమియంతయు నా దైత్యులదిగా నుండెను. ౯౫

శత్రువుల నడంగఁ ద్రొక్కఁజాలినరాముఁడా! దనువు హయగ్రీవుఁడను కొడుకుం గనెను. ౯౬

కాళికకు నరకుండును గాలకుండును బుట్టిరి.

తామ్రయఁ గ్రౌంచిని భాసిని శ్యేనిని ధృతరాష్ట్రిని శుకిని లోకప్రసిద్ధులగు నీయైదుగురం గన్యలం గనెను. ౯౭

క్రౌంచి యులూకంబులం గనెను. భాసిభాసపక్షులం బుట్టించెను. ౯౮

శ్యేనికి మహావీర్యంబులగు డేగలును గృధ్రంబులును బుట్టినవి. ధృతరాష్ట్రికి హంసలును గలహంసములును బుట్టినవి. ౯౯

ఆధృతరాష్ట్రికె చక్రవాకపక్షులుగూడ జన్మించినవి.

శుకికి నత జన్మించెను. నతకు వినత పుట్టెను. ౧౦

రాముఁడా! క్రోధవశ మృగిని మృగమందను హరిని భద్రమదను మాతంగిని శార్దూలిని శ్వేతను సురభిని సమస్తలక్షణసంపన్నయగు సురసను గద్రువను ఇట్లు పదుగురఁ గొమార్తెలఁ గనెను. ౧౧,౧౨

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! మృగికి సమస్తములయిన జింకలు జన్మించినవి.

మృగమందకు నెలుగుఁబంటులును సృమరమృగములును జమరమృగంబులును జన్మించినవి. ౧౩

హరికి సింహంబులును వేగవంతులగు వానరులునుం గలిగిరి.

అంతను భద్రమదకు ఐరావతియను కూఁతురు పుట్టెను. ౧౪

అయిరావతికి దేవేంద్రునివాహనంబగుటచే లోకనాథంబగు నైరావతంబను మహాగజంబు గలిగెను.

మాతఙ్గాశ్చ స్మృతా మాతఙ్గా అపత్యం మనుజర్షభ!. ౨౫
గోలాఙ్గూలాం శ్చఋక్షాంశ్చ వ్యాఘ్రీం శ్చాజనయ త్సుతాన్, ౨౬
దిగ్గజాం శ్చ కాకుత్స్థ! శ్వేతా వ్యజనయ త్సుతాన్. ౨౬
తతో దుహితరౌ రామ! సురభి ర్ద్వే వ్యజాయత,
రోహిణీం నామ భద్రం తే గన్ధర్వీం చ యశస్వినీమ్. ౨౭
రోహి ణ్యజనయ ద్గావై గన్ధర్వ్యో వాజిన స్సుతాన్,
సురసా జనయ న్నాగా న్రామ! కద్రూ స్తు పన్నగాన్. ౨౮

మునుర్మనుష్యాన్ జనయ ద్రామ! పుత్రాన్ యశస్వినః,
బ్రాహ్మణా న్క్షత్రియా న్వైశ్యాన్ శూద్రాం శ్చ మనుజర్షభ!.
సర్వా న్పుణ్యఫలా న్వృక్షా నలాఽపి వ్యజాయత, ౨౯
వినతా చ శుకీ పౌత్రీ కద్రూ శ్చ సురసా స్వసా. ౩౦

కద్రూ ర్నాగం సహస్రాస్యం విజజ్ఞే ధరణీధరమ్,

ద్వౌ పుత్రౌ వినతాయాస్తు గరుడోఽరుణ ఏవ చ. ౩౧
తస్యా జ్ఞాతోఽహ మరుణా త్సమ్భాతి స్తు మమాగ్రజః,
జటాయురితి మాం విద్ధి శ్యేనీపుత్ర మరిన్దమ!. ౩౨

సోఽహం వాససహాయస్తే భవిష్యామి యదీచ్ఛసి,

ఇదం హి దుర్గం కాన్తారం మృగరాక్షససేవితమ్. ౩౩

సీతాం చ తాత! రక్షిష్యన్ త్వయి యాతే సలక్ష్మణే.

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! మాతంగికి ఏనుఁగులు గలిగినవి.
శార్దూలికి గోలాంగూలంబులును వ్యాఘ్రంబులును గలిగినవి.
రాముఁడా! శ్వేతకు దిగ్గజంబులు జన్మించినవి. ౨౬
రాముఁడా! అంత సురభి రోహిణియు గంధర్వియు ననుపేళ్లుగల
యిద్దఱఁ గూఁతులం గనెను. నీకు మంగళమగుఁ గాక. ౨౭
రోహిణికి గోవులు పుట్టినవి. గంధర్వికి గుఱ్ఱములు జన్మించినవి.
రాముఁడా! సురసకుఁ బెక్కుతలలుగల దివ్యసర్పంబులు జన్మించినవి.
కద్రువునకు సాధారణసర్పంబులు గలిగినవి. ౨౮
పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! మనువు బ్రాహ్మణక్షత్రియవైశ్య
శూద్రాదులను నాలుగువర్ణములుగల మనుష్యులం గనెను. ౨౯
అనలయును పవిత్రములగు ఫలములుగల వృక్షంబులం గనెను.

అందు శుకిమనుమరాలగు వినత సురసచెల్లెలగు కద్రువ వీరలవంశముం
జెప్పెదను. ౩౦
అందుఁ గద్రువ వేయితలలుగలవాఁడును భూమిని మోయుఁచున్న
వాఁడునగు నాదిశేషునిం గనెను.
వినతకు గరుడుం డనియుం నరుణుఁడనియు నిద్దఱుకొడుకులు గలిగిరి.
శత్రువుల నడంగఁ ద్రొక్కునట్టి రాముఁడా! నే నాయరుణునకు
శ్యేనియందుఁ బుట్టినవాఁడను; సంపాతియనువాఁడు నాయగ్రజుఁడు
నాపేరు జటాయువని యెఱుంగుము. ౩౧
నీకిష్టముండునేని నేను నీకు వనవాసంబున సహాయుఁడ నై యుండె
దను.

ఈయడవి మిక్కిలియు భయంకరమును క్రూరమృగంబులుగలదియు
రాక్షససేవితంబును గావున నాసాహాయ్యంబున నీకుఁ బ్రయోజనముగలదు.
నాయనా! నీవును లక్ష్మణుఁడును ఎచ్చటికేని పోయినప్పుడు నేను

జటాయుషం తం ప్రతిపూజ్య రాఘవో
ముదా పరిష్వజ్య చ సన్నతోఽభవత్,
పితు ర్సఖా శుశ్రావ సఖిత్వ మాత్మవాన్
జటాయుషా సంకథితం పునఃపునః. ౨౮

స తత్ర సీతాం పరిధాయ మైథిలీం
సహైవ తేనాతిబలేన పక్షిణా,
జగామ తాం పఞ్చవటీం సలక్ష్మణో
రిపూన్దిధక్షు ర్ఇవ జ్వలన్ని వానలః. ౨౯

ఇతి శ్రీమదరణ్యకాణ్డే చతుర్దశస్సర్గః.

పఞ్చదశ స్సర్గః.

తతః పఞ్చవటీం గత్వా నానావ్యాళమృగాయుతామ్,
ఉవాచ భ్రాతరం రామ స్సౌమిత్రిం దీప్తతేజసమ్. ౧

ఆగతాః స్మ యథోద్దిష్ట మముం దేశం మహర్షిణా,
అయం పఞ్చవటీదేశ స్సౌమ్య! పుష్పితపాదపః. ౨

సర్వతశ్చార్యతాం దృష్టిః కాననే నిపుణో హ్యసి,
ఆశ్రమః కతరస్మిన్నో దేశే భవతి సమ్మతః. ౩

రమతే యత్ర వై దేహీ త్వ మహం చైవ లక్ష్మణ!,
తాదృశో మృగ్యతాం దేశ స్సన్నికృష్టజలాశయః. ౪

వనరామణ్యకం యత్ర స్థలరామణ్యకం తథా,

సీతాదేవిని రక్షింపుచుండెదను. అని జటాయువు రామునితోఁ జెప్పెను.

మహోత్సుఁడగు రాముఁడు జటాయువుం బూజించి సంతోషంబునం గవుఁగిలించుకొని యతఁడు పలుమాఱు తనకును దశరథునకునుం గల్గిన సఖ్యంబుఁ జెప్పునప్పుడెల్ల నత్యాదరంబున వినుచు నమస్కరింపుచుండెను.

అంత రాముఁడు మహాబలుండగు జటాయువుతోఁగూడ సీతాలక్ష్మణ సమేతుఁడై శలభంబుల నగ్నిహోత్రుఁడువలె శత్రువుల దహింపఁగోరుచుఁ బంచవటిం బొందెను. ౩౫

ఇది పదునాలవసర్గము.

పదునైదవ సర్గము

అంత రాముఁడు నానావిధములయిన దుష్టసర్పములతోను మృగముల తోనుంగూడిన పంచవటిం జేరి మహాతేజుఁడగు తమ్ముని లక్ష్మణుంజూచి యిట్లని చెప్పెను. ౧

శాంతుఁడవగు లక్ష్మణుఁడా! అగస్త్యమహాముని చెప్పినపద్ధతిని మన మిప్రదేశముం జేరినాము. ఇదిగో చక్కఁగాఁ బూచిన యడవులుకల ఈప్రదేశమే పంచవటి. ౨

ఈయడవినంతం జూడుము. అడవియం దాశ్రమయోగ్యస్థలంబు గనుంగొనుటయందు నీవు మిక్కిలియు సమర్థుఁడవుగదా! ఏప్రదేశంబున మన కందఱికును సమ్మతంబగునట్లు ఆశ్రమంబు గుదురును?. ౩

లక్ష్మణుఁడా! ఎచ్చట సీతకును నీకును నాకును సంతోషంబుగనుండునో ఎచ్చట సుందరవనంబులును మంచియిసుకతోఁగూడిన స్థలంబు నుండునో ఎచ్చట సమిధలును బూలును దర్భలును సమీపంబున సమృద్ధంబుగా

సన్నికృష్టం చ యత్ర స్యాత్సమిత్పుష్పకుశోదకమ్. ౫

ఏవముక్తస్తు రామేణ లక్ష్మణ స్సంయతాఞ్జలిః,
సీతాసమక్షం కాకుత్స్థ మిదం వచన మబ్రవీత్. ౬
పరవానస్మి కాకుత్స్థ! త్వయి వర్షశతం స్థితే,
స్వయం తు రుచిరే దేశే క్రియతామితి మాం వద. ౭

సుప్రీతస్తేన వాక్యేన లక్ష్మణస్య మహాత్మనః,
విమృశ న్రోచయామాస దేశం సర్వగుణాన్వితమ్. ౮
స తం రుచిర మాక్రమ్య దేశ మాశ్రమకర్మణి,
హస్తౌ గృహీత్వా హస్తేన రామ స్సౌమిత్రి మబ్రవీత్. ౯

అయం దేశస్సమశ్శ్రీమా న్సుపుష్పితై స్తరుభి ర్వృతః,
ఇహాశ్రమపదం సౌమ్య! యథావ త్కర్తు మర్హసి. ౧౦

ఇయ మాదిత్యసఙ్కాశైః పద్మై స్సురభిగన్ధిభిః,
అదూరే దృశ్యతే రమ్యా పద్మినీ పద్మశోభితా. ౧౧

యథాఽఽఖ్యాత మగస్త్యేన మునినా భావితాత్మనా,
ఇయం గోదావరీ రమ్యా పుష్పితై స్తరుభి ర్వృతా. ౧౨
హంసకారణ్డవాకీర్ణా చక్రవాకోపశోభితా,
నాతిదూరే నచాసన్నే మృగయూథపీడితాః. ౧౩
మయూరనాదితా రమ్యాః ప్రాంశవో బహుకన్దరాః,

నుండునో అట్టి సమీపంబునం గొలనుగల ప్రదేశముఁ జూడుము అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౪,౫

లక్ష్మణుఁడు రాముని మాటను విని చేతులు మొగుడ్చుకొని సీతాదేవి సమక్షంబున రాముంజూచి, యిట్లని, చెప్పెను. ౬

రాముఁడా! నీ వివ్వనంబున నూఱుసంవత్సరంబులున్నను, నేను నీవు చెప్పినపనిఁ జేయుచుండు వాఁడనేగాని స్వతంత్రుండఁగాను. కావున, నీవె చూచి మనోహరంబగు ప్రదేశంబున నాశ్రమంబురచియింపుమని యానతిమ్ము. అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. ౭

రాముఁడు మహాత్ముఁడగు లక్ష్మణునిమాటకు సంతసించి చక్కఁగా విమర్శించి సమస్తగుణసమన్వితంబగు ప్రదేశము నొకటి చూచెను. ౮

ఆరామముఁడు ఆశ్రమంబునిమిత్తమయి, యమ్మనోహర ప్రదేశము నాక్రమింపఁదలఁచి తనహస్తంబున లక్ష్మణునిహస్తంబులుపట్టుకొని యిట్లని చెప్పెను.

శాంతుఁడవగు లక్ష్మణుఁడా! ఈప్రదేశము మిట్టపల్లములు లేనిదిగాను శ్రీమంతంబుగాను బుష్పితంబులగు వృక్షములుగలదిగాను నున్నది. ఇచ్చట యథాశాస్త్రముగా నాశ్రమంబు నిర్మింపుము. ౯౦

సూర్యసమానంబులును మంచిగంధముగలవియునగు కమలంబులతో నొప్పుచున్నదియు రమణీయంబునగు తామరకొలను ఇదిగో సమీపంబున నున్నది. ౯౧

భావితాత్ముఁడగు నగస్త్యమహాముని చెప్పినట్లు రమణీయంబును పుష్పిత వృక్షములతోఁ గూడినదియు హంసకారండవ చక్రవాకంబులతోఁ గూడి నదియు నగు నీగోదావరి యెంతయు సమీపంబున నున్నది. ౯౩

శాంతుఁడవగు లక్ష్మణుఁడా! మృగసమూహంబుల నిండినవియు మధురంబుగాఁ గూయుచుండు నెమిళ్లతోఁగూడినవియు రమణీయంబులును నత్యున్నతంబులును బెక్కుగుహలు గలదియుఁ జక్కఁగావికసించిపుష్పములు

దృశ్యన్తే గిరయస్సౌమ్య! ఫుల్ల స్తరుభి రావృతాః. ౧౪

సౌవర్ణై రాజతై స్తామ్ర ర్దేశేదేశే చ ధాతుభిః,
గవాక్షితా ఇవాఽభాన్తి గజాగి పరమభక్తిభిః. ౧౫

సాలై స్తాలై స్తమాలై శ్చ ఖర్జూర్యై గ పనసామ్రకైః,
నీవారై స్తినిశై శ్చైవ పున్నాగై శ్చోపశోభితాః. ౧౬

చూతై రశోకై స్తిలకై శ్చమ్పకైగ కేతకై రపి,
పుష్పగుల్మలతోపేతై ర్నిత్యై స్తరుభి రావృతాః. ౧౭

చన్దనై ఃస్పన్దనై ర్నింపై గ పర్ణాసై ర్లికుచై రపి,
ధవాశ్వకర్ణ ఖదిరై శ్చమీకింశుకపాటలైః. ౧౮

ఇదం పుణ్య మిదం మేధ్య మిదం బహుమృగద్విజమ్,
ఇహ వత్స్యామ సౌమిత్రే! సార్ధ మేతేన పక్షిణా. ౧౯

ఏవ ముక్తస్తు రామేణ లక్ష్మణగ పరవీరహా,
అచిరేణాఽశ్రమం భ్రాతు శ్చకార సుమహాబలః. ౨౦

పర్ణ శాలాం సువిపులాం తత్ర సంఖాతమృత్తికామ్,
సుస్తమ్భాం మస్కరై ర్దిగ్ధై గ కృతవంశాం సుశోభనామ్. ౨౧

శమీశాఖాభి రాస్తీర్య దృఢపాశావపాశితామ్,
కుశకాశశరైః పర్ణై స్సుపరిచ్ఛాదితాం తథా. ౨౨

గల వృక్షములతోఁ గూడినవియు నగుపర్వతంబులు ఈపంచవటికి సమీపంబునను దూరంబుననుంగాక చెలంగుచున్నవి, చూడుము. ౧౩,౧౪

ఇచ్చట నయ్యుప్రదేశంబులనుండు సువర్ణవర్ణంబులును రజతవర్ణంబులును దామ్రవర్ణంబులు నగు గైరికధాతువులకాంతులు మేనఁ బ్రసరించుటంజేసి యేనుంగులు గవాక్షాకారములగు చిత్తరువులు వ్రాయఁబడినవివలెఁ బ్రకాశించుచున్నవి. ౧౫

మద్దిచెట్లును దాటిచెట్లును దమాలవృక్షంబులును ఖర్జూరవృక్షములును బనసచెట్లును నానావిధములగు మామిడిచెట్లును జలకదంబవృక్షములును నేమివృక్షములును బున్నాగవృక్షములఁను అశోకవృక్షములును బొట్టుగుచెట్లును సంపెఁగచెట్లును మొగిలిపొదలును మల్లెజాజి మున్నగుపుష్పలతలతోఁగూడిన నానావిధవృక్షంబులును జందనవృక్షంబులును స్పందనవృక్షంబులును గదంబవృక్షంబులును బర్ణాసవృక్షంబులును నిమ్మచెట్లును ఉమ్మెత్తచెట్లును ఇనుమద్దిచెట్లును జంద్రచెట్లును జమ్మిచెట్లును మోఁదుగుచెట్లు గలిగొట్టుచెట్లునుం గలిగియీపర్వతంబు లెంతయు నొప్పుచున్నవి. ౧౬-౧౮

లక్ష్మణుఁడా! ఈప్రదేశము పుణ్యమును బావనమునుగానున్నది. ఇచ్చట నానావిధములగు మనోహరములయిన మృగంబులును పక్షులునుంగలవు. ఇచ్చట ఈజటాయువుతోఁగూడ నివసించియుందము. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౧౯

శత్రువీరులవధించువాఁడును మహాబలుండునగు లక్ష్మణుఁడు రాముని మాటను విని శీఘ్రమున రామునకు నాశ్రమంబు నిర్మించెను. ౨౦

శీఘ్రముగాఁ గార్యముఁ జేయు స్వభావముగల లక్ష్మణుఁడు ఆయాశ్రమంబున మట్టిద్రవ్వి గోడలుపెట్టి దీర్ఘంబులును దృఢములునగు వెదుళ్లను స్తంభంబులుగాఁబూన్చి వానిపై జమ్మికొమ్మల నడ్డముగా నుంచి దృఢములగు త్రాళ్లబంధించి పైని దర్భ పెల్లు మొదలగు పత్రములచేఁ జక్కఁగాఁ గప్పి వేసి నేలను చదరముగాఁజేసి సకలలక్షణయుక్తంబుగా రామునకు సుందరంబును రమణీయంబునగు పర్ణశాలను నిర్మించెను. ౨౧-౨౩

సమీకృతతలాం రమ్యాం చకార లఘువిక్రమః,
నివాసం రాఘవ స్యార్థే ప్రేక్షణీయ మనుత్తమమ్. ౨౩
స గత్వా లక్ష్మణ శ్శ్రీమా న్నదీం గోదావరీం తదా,
స్నాత్వా పద్మాని చాదాయ సఫలః పున రాగతః. ౨౪
తతః పుష్పబలిం కృత్వా శాన్తిం చ స యథావిధి,
దర్శయామాస రామాయ తదాశ్రమపదం కృతమ్. ౨౫
స తం దృష్ట్వా కృతం సౌమ్య మాశ్రమం సీతయా సహ,
రాఘవః పర్ణశాలాయాం హర్ష మాహారయ త్పరమ్. ౨౬
సుసంహృష్టః పరిష్వజ్య బాహుభ్యాం లక్ష్మణం తదా,
అతిస్నిగ్ధం చ గాఢం చ వచనం చేద మబ్రవీత్. ౨౭
ప్రీతోఽస్మి తే మహ త్కర్మ త్వయా కృత మిదం ప్రభో!,
ప్రదేయో యన్మి త్తం తే పరిష్వఙ్గో మయా కృతః. ౨౮

భావజ్ఞేన కృతజ్ఞేన ధర్మజ్ఞేన చ లక్ష్మణ!.
త్వయా పుత్రేణ ధర్మాత్మా న సంవృత్తః పితా మమ. ౨౯

ఏవం లక్ష్మణ ముక్త్వా తు రాఘవో లక్ష్మివర్ధనః,
తస్మిన్దేశే బహుఫలే న్యవసత్సుసుఖం వశీ. ౩౦
కంచి త్కాలం స ధర్మాత్మా సీతయా లక్ష్మణేన చ,
ఆన్వాస్యమానో న్యవస త్స్వర్గలోకే యథాఽమరః. ౩౧

ఇతి శ్రీమదరణ్యకాండే పఞ్చదశస్సర్గః.

అప్పుడు శ్రీమంతుఁడగులక్ష్మణుఁడు శీఘ్రంబున గోదావరీనదికింబోయి స్నానంబుగావించి కమలంబులను ఫలంబులనుం దీసికొని మఱలవచ్చెను.

అంత నాలక్ష్మణుఁడు వాస్తుపూజను శాంతినిం గావించి తానునిర్మించిన యాశ్రమంబును శ్రీరామునకుఁ జూపెను. ౨౫

అంత రాముఁడు సీతతోఁగూడ నయ్యాశ్రమంబుఁజూచి పర్ణశాలం బ్రవేశించి పరమసంతోషంబు నొందెను. ౨౬

రాముఁడట్లు పరమసంతుష్టుఁడై యతిస్నేహంబున బాహువుల నాలక్ష్మ ణుని గాఢంబుగాఁ గవుఁగిలించుకొని యీమాటం జెప్పెను. ౨౭

సమర్థుఁడవగు లక్ష్మణుఁడా! నీవు మిక్కిలియు గొప్పకార్యము గావించి నావు; కావున నీపై నాకుఁ జాలసంతోషముగలిగినది. అందుకు నీకీయవలసిన పారితోషికమునకుఁగా నిన్నుఁ గవుఁగిలించుకొంటిని. ౨౮

లక్ష్మణుఁడా! నీ విట్లు నాహృదయంబుఁదెలిసి నాకుఁ బ్రియంబులగు వానినెల్ల నేను జెప్పకుండినను నేర్పుతోఁ జేయుచు ధర్మముఁదప్పక నాకు శుశ్రూషసేయుచుఁ దండ్రికిమాఱుగా, నన్ను నానావిధంబులం బాలింపుచు నుండుటచేత ధర్మాత్ముఁడగు నాతండ్రి నాకు జీవించియున్నట్లే యున్నది. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౯

జితేంద్రియుఁడును సంపద్వ్యర్థనుఁడు నగురాముఁడు అట్లు లక్ష్మణునకుఁ జెప్పి నానావిధబహుఫలసమన్వితంబగు నప్పంచవటియందు సుఖంబుగా నివసించెను. ౩౦

ధర్మాత్ముఁడగు నారాముఁడు సీతాలక్ష్మణులు సేవింప నయ్యాశ్రమం బున దేవలోకంబున దేవేంద్రుండుంబోలె సుఖంబున నుండెను. ౩౧

ఇది పదునైదవసర్గము.

షోడశస్సర్గః

వసత స్తస్య తు సుఖం రాఘవస్య మహాత్మనః,
శరదవ్యాపాయే హేమన్తబుతు రిష్టగ ప్రవర్తతే. ౧

స కదాచి త్ప్రభాతాయాం శర్వర్యాం రఘునన్దనః,
ప్రయయా వభిషేకార్థం రమ్యాం గోదావరీం నదీమ్. ౨

ప్రహ్వాగ కలశహ స్తస్తం సీతయా సహ వీర్యవాఞ్,
పృష్ఠతోఽనువ్రజ న్భ్రాతా సౌమిత్రి రిద మబ్రవీత్. 3

అయం స కాల స్సమ్ప్రాప్తగ ప్రియో యస్తే ప్రియంవద!,
అలఙ్కృతఇవాఽభాతి యేన సంవత్సర శ్శుభః. ౪

నీహారపరుషో లోకః పృథివీ సస్యశాలినీ,
జలా న్యనుపభోగ్యాని సుభగో హవ్యవాహనః. ౫

నవాగ్రయణపూజాభి రభ్యర్చ్య పితృదేవతాః,
కృతాగ్రయణకాగ కాలే సన్తో విగతకల్మషాః. ౬

ప్రాజ్యకామా జనపదా స్సమ్పన్నతరగోరసాః,
విచరన్తి మహీపాలా యాత్రాస్థా విజిగీషవః. ౭

సేవమానే దృఢం సూర్యే దిశ మన్తకసేవితామ్,
విహీనతిలకేవ స్త్రీ నోత్తరా దిక్ప్రకాశతే. ౮

ప్రకృత్యా హిమకోశాఢ్యో దూరసూర్యశ్చ సామ్ప్రతమ్,
యథార్థనామా సువ్యక్తం హిమవా న్హిమవా న్గిరిః. ౯

పదునాఱవసర్గము

మహోత్సుఁడగు నారాముఁడట్లు లయ్యాశ్రమంబున సుఖంబుగా వాసము చేయుచుండఁగానే శరదృతువు కడచి కామినీకాములకుఁ బ్రియంబగు హేమంతర్తువు వచ్చినది. ౧

ఒకనాఁడు తూర్పు తెల్లవాఱునప్పుడు రాముఁడు స్నానార్థమయి రమణీయంబగు గోదావరీనదికిం బోయెను. ౨

మహాపరాక్రమశాలియగు తమ్ముఁడు లక్ష్మణుఁడు నమ్రుఁడై కలశంబు దీసికొని సీతతోఁగూడరాముని వెంబడింబోవుచు వాయనతో నిట్లని చెప్పెను. ౩

ప్రియంవదుఁడగు రాముఁడా! ఏది నీకు మిక్కిలియుఁ బ్రియమో దేనిచే సంవత్సరమున కంతయు నలంకారము గలుగునో అట్టి హేమంత ఋతువు వచ్చినది. ౪

ఇప్పుడు జనులదేహము మంచుచే బిఱుసుఁగా నున్నది. భూమియంతయుఁ సస్యములతో నొప్పుచున్నది. జలంబులు దాఁక నలవిగాకున్నవి. నిప్పు మిక్కిలియు మనోహర మగుచున్నది. ౫

సత్పురుషులు నవధాన్యములు భుజించుటకు మున్ను చేయవలసిన యాగ్రయణయజ్ఞములచేఁ బితృదేవతలం బూజించి యట్లు యుక్తకాలంబున నాగ్రయణయజ్ఞంబు నిర్వర్తించి విగతకల్మషులై యొప్పెదరు. ౬

ఇప్పుడు గ్రామములందు సమస్తపదార్థంబులును సమృద్ధంబులై యావుపా లెచ్చుగానుండును. శత్రువుల జయింపఁగోరురాజులు యుద్ధములం దిరుగుదురు. ౭

సూర్యుఁడు దక్షిణపుదిక్కున నుండుటవలన నుత్తరపుదిక్కు ముఖంబునఁ దిలకంబులేని స్త్రీవలె నెంతమాత్రము ప్రకాశింపకున్నది. ౮

స్వభావంబుననే ఘనీభూతమగు మంచుచే నిండియుండునదియగు హిమవత్పర్వతము ఇప్పుడు దక్షిణాయనమునందు సూర్యుఁడు దూరగతుఁడగుటచే మఱియు మంచు హెచ్చగుటంజేసి "హిమవంతము" (అధికముగా మంచుగలది) అను యథార్థంబగు పేరుతోఁ గూడినదయ్యె. ౯

అత్యన్తసుఖసంచారా మథ్యాహ్నే స్పర్శతే స్సుఖాః,
దివసా స్సుభగాదిత్యా శ్ఛాయాసలిలదుర్భగాః. ౧౦

మృదుసూర్యా స్సనీహారాః పటుశీతా స్సమారుతాః,
శూన్యారణ్యా హిమధ్వస్తా దివసా భాన్తి సామ్ప్రతమ్. ౧౧

నివృత్తాకాశశయనాః పుష్ట్యనీతా హిమారుణాః,
శీతా వృద్ధతరాయామా స్త్రియామా యాన్తి సామ్ప్రతమ్.

రవిసఙ్క్షిన్తసౌభాగ్య స్తుషారారుణమణ్డలః,
నిశ్వాసాన్ధఇవాదర్శ శ్చన్ద్రమా న ప్రకాశతే. ౧౩

జ్యోత్స్నా తుషారమలినా పౌర్ణమాస్యాం న రాజతే,
సీతేవ చాతపశ్యామా లక్ష్యతే న తు శోభతే. ౧౪

ప్రకృత్యా శీతలస్పర్శో హిమవిద్ధ శ్చ సామ్ప్రతమ్,
ప్రవాతి పశ్చిమో వాయుః కాలే ద్విగుణశీతలః. ౧౫

బాష్పచ్ఛన్నాన్యరణ్యాని యవగోధూమవన్తి చ,
శోభన్తే భృశదితే సూర్యే నదద్భిః క్రౌఞ్చసారసైః. ౧౬

ఖర్జూరపుష్పాకృతిభిశ్శిరోభిః పూర్ణతణ్డులైః,
శోభన్తే కించి దానమ్రా శ్శాలయః కనకప్రభాః. ౧౭

ఇప్పుడు మధ్యాహ్నమునందు ఎండలోఁ దిరుగుట మిక్కిలియుం సుఖకరముగానున్నది. సూర్యుఁడు వేఁడిమి గలిగించుటంజేసి మనోహరుఁడై యున్నాఁడు. నీడయు జలమును ఎంతమాత్ర మక్కఱకు రాకున్నవి. ౧౦

ఇప్పుడు సూర్యుఁడు ఎచ్చువేఁడిలేక మెత్తఁగా నున్నాఁడు. మం చధికముగాఁ గురియుచున్నది. చలి ప్రబలముగా నున్నది. గాలి యెచ్చుగా నున్నది; అడవులయందుండువార లడవుల విడిచియున్నారు; మంచుచే నేదియుఁ జూడ నలవిగాకున్నది. ౧౧

ఇప్పుడు రాత్రులందు బయలఁ బరుండరు; పుష్యమాసము వచ్చినది. మంచుచే రాత్రికాలంబున ధూసరవర్ణముగానున్నది. చలియగుచున్నది. రాత్రులు అతిదీర్ఘంబులుగా నున్నవి. ౧౨

చంద్రునియందలి మనోహరతయు దర్శనీయతయు నిప్పుడు సూర్యునకుఁ గలిగియున్నది. మఱియుఁ జంద్రుఁడు మంచుచే నెల్లనిమండలముగల వాఁడగుటచే నిట్టూర్పులవలనఁ బ్రకాశము వీడినయద్దమువలెఁ బ్రకాశింప కున్నాఁడు. ౧౩

పున్నమనాఁడుగూడ వెన్నెల తుషారమలిన మగుటంజేసి కాంతిత్గ్గి యొండతాఁకుడునకు నల్లనయిన దేహముగల సీతాదేవియుంబోలెనున్నది. ఎంత మాత్రము ప్రకాశింపదు. ౧౪

స్వభావంబుననే చల్లనిదియు నిప్పుడు హేమంతఋతువునందు మంచుదగులుటచేతఁ బ్రాతఃకాలంబున ద్విగుణశీతలంబు నగు పడమటివాయువు వీచుచున్నది. ౧౫

సూర్యుఁడుదయించునప్పుడు అడవులు అవిరితోఁగూడినవే యవ గోధుమసంయుతంబులయి మధురంబుగాఁగూయం బ్రాంచసారసపక్షులతో నెంతయుం నొప్పుచున్నది. ౧౬

చక్కఁగాఁ బండియుండుటచే బంగారువన్నెగల వరివెరుకు ఖర్జూర పుష్పములువలె నుండుతండులపూర్ణంబులగు హైమనవధాన్యంబునకుఁ గొంచెము వంగినవై యెంతయుం నొప్పుచున్నవి. ౧౭

ANNA MEMORIAL V.R. LIBRARY Acc. No.

మయూఖై రుపసర్పద్భి ర్హిమనీహారసంవృతైః,
దూర మభ్యుదిత సూర్య శ్శశాఙ్క ఇవ లక్ష్యతే. ౧౬

అగ్రాహ్యవీర్యః పూర్వాహ్ణో మధ్యాహ్నే స్పర్శతః సుఖః,
సంవృత్తః కించి దాపాణ్డు రాతప శ్శోభతే ఘృతే. ౧౭

అవశ్యాయనిపాతేన కించి త్ప్రక్లిన్నశాద్వలా,
వనానాం శోభతే భూమి ర్నివిష్టతరుణాతపా. ౧౮

స్పృశం స్తు విమలం శీత ముదకం ద్విరద స్సుఖమ్,
ఆత్మశ్శతృషితో వన్యః ప్రతిసంహరతే కరమ్. ౧౯

పీతే హి సముపాసీనా విహగా జలచారిణః,
నావగాహన్తి సలిల మప్రగల్భా ఇవాహవమ్. ౨౦

అవశ్యాయతమోనద్ధా నీహారతమసావృతాః,
ప్రసుప్తా ఇవ లక్ష్యన్తే విపుష్పా వనరాజయః. ౨౧

బాష్పసంఛన్నసలిలా రుతవిజ్ఞేయసారసాః,
హిమార్ద్రశీకాలుకై స్తీరై స్సరితో భాన్తి సామ్ప్రతమ్. ౨౨

తుషారపతనా చ్చైవ మృదుత్వా ద్భాస్కరస్య చ,
శైత్యా దగాగ్రస్థ మపి ప్రాయేణ రసవ జ్జలమ్. ౨౩

జరాజర్జరితైః పత్రై శ్శీర్ణ కేసరకర్ణికైః,
నాళశేషై ర్విమధ్యస్థై ర్న భాన్తి కమలాకరాః. ౨౪

కిరణంబులు మంచుతోఁగూడియుండుటవలనను దూరంబున నుదయించుటవలనను సూర్యుఁడు చంద్రుఁడువలెఁ జల్లఁగా నున్నాఁడు. ౧౮

ఎండ పూర్వాహ్ణంబున వెన్నెలవలె వీర్యములేనిదిగాను మధ్యాహ్నంబున సుఖస్పర్శంబుగాను గొంచెము రక్తవర్ణముగాను గొంచెము తెల్లఁగాను బ్రకాశించుచున్నది. ౧౯

అడవినేల మంచు గురియుటచేఁ దడిసిన పచ్చికగలిగి లేఁతయెండతోనెంతయుఁ బ్రకాశించుచున్నది. ౨౦

అడవియేనుంగు మిక్కిలియు దప్పిగొన్నదై స్వచ్ఛమును అతిశీతంబునగుజలమునుదాఁకి తాఁకినంతనె చల్లఁదనము తాళఁజాలక తొండము నీడ్చుకొనుచున్నది. ౨౧

శూరులు గానివారలు యుద్ధముసమీపంబునకుఁ బోయియు భయపడి యూరకుండునట్లు ఈ జలచరపక్షులు జలసమీపంబున నుండియుఁ జలి భయంబున నీటం బ్రవేశింపకున్నవి. ౨౨

వనవృక్షములు చీఁకటివలె దట్టముగానుండు మంచినీళ్లతోఁ గూడియుండుటచే నిశ్చలములయి పైఁ గురియుచుండు హిమంబగు నంధకారముతోఁ గూడినవై పుష్పరహితంబులయి యుండుటచేఁ గండ్లు మూసికొని నిద్రించుచున్నట్లు చూపట్టుచున్నవి. ౨౩

ఇప్పుడు నదులలో నీళ్లు ఆవిరిచేఁ గప్పఁబడి యున్నవి; మంచుచే గప్పఁబడి యుండుటచేఁ గూఁతనుబట్టి సారసపక్షులు దెలియఁదగియున్నవి; తీరంబులందలి యిసుక మంచుచేఁ దడిసియున్నది. ౨౪

మంచుపడుటవలనను సూర్యుండు చక్కఁగా నెండ గాయకుండుటవలనను అతిశీతముగా నుండుటవలనను మంచి లోఁతుగానుండు సరస్సులయందలి రుచ్యమయిన జలముగూడఁ దఱుచుగాఁ ద్రాగ నలవిగాకున్నది. ౨౫

కమలంబులన్నియు వూచి బహుకాల మగుటచే వివర్ణములయి రాలిన కేసరములుగల కర్ణికలతో నాళమాత్రము శేషంబులయి మంచుచేఁ జెడియుండుటంజేసి తామరకొలంకులు ప్రకాశింపకున్నవి. ౨౬

అస్మిం స్తు పురుషవ్యాఘ్రుః కాలే దుఃఖసమన్వితః,
తప శ్చరతి ధర్మాత్మా త్వద్భక్త్యా భరతః పురే. 28

త్యక్త్వా రాజ్యంచ మానంచ భోగాం శ్చ వివిధా న్బహూన్,
తపస్వీ నియతాహార శ్శేతే శీతే మహీతలే. 29

సోఒపి వేలా మిమాం నూన మభిషేకార్థ ముద్యతః,
వృతః ప్రకృతిభి ర్నిత్యం ప్రయాతి సరయూం నదీమ్. 30
అత్యన్తసుఖసంవృద్ధ స్సుకుమార స్సుఖోచితః,
కథం స్వపరరాత్రేషు సరయూ మవగాహతే. 30

పద్మపత్రేక్షణో వీరః శ్యామో నిరుదరో మహాన్,
ధర్మజ్ఞ స్సత్యవాదీ చ హ్రీనిషేధో జితేన్ద్రియః. 31
ప్రియాభిభాషీ మధురో దీర్ఘ బాహు రరిన్దమః,
సంత్యజ్య వివిధా న్భోగా న్రామం సర్వాత్మనా శ్రితః. 31

జిత స్స్వర్గస్తవ భ్రాత్రా భరతేన మహాత్మనా,
వనస్థ మపి తాపస్యే య స్త్వా మనువిధీయతే. 33

న పిత్రా మనువర్తన్తే మాతృకం ద్విపదా ఇతి,
ఖ్యాతో లోకప్రవాదోఒయం భరతేనాన్యథా కృతః. 34

భర్తా దశరథో యస్యా స్సాధు శ్చ భరత స్సుతః,

ఈకాలమునందును ధర్మాత్ముండును పురుషశ్రేష్ఠుఁడు నగుభరతుండు దుఃఖితుండై నీ యందలి భక్తిచేత నయోధ్యాపురంబునఁ దపస్సు గావించు చున్నాఁడు. 28

ఆ భరతుఁడు రాజ్యంబును మానంబును నానావిధానేకభోగంబులను విడిచి మునివేషంబు ధరియించి ఫలమూలంబుల నాహారంబుగాఁ గొనుచుఁ జల్లని నేలపై బరుండుచున్నాఁడు. 29

ఆ భరతుఁడును ఈ సమయంబున స్నానము సేయుటకొఱకు లేచి ప్రకృతులచే సేవింపఁబడుచు సరయూనదికిం బోవును. 30

మిక్కిలియుం సుఖముగాఁ బెరిగినవాఁడును సుకుమారశరీరుండును సుఖోచితుండు నగు భరతుండు ఎట్లు అపరరాత్రుల లేచి సరయూనదియందు మునుంగును. 30

తామరపూఱేకులుం బోలె విశాలసుందరంబులగుకన్నులు గలవాఁడును వీరుండును శ్యామలవర్ణుండును సన్నని నడుముగలవాఁడును బూజ్యుండును ధర్మవేత్తయు సత్యవాదియు లజ్జచేతనె యకృత్యంబుఁ జేయకుండువాఁడును జితేంద్రియుండును బ్రియంవదుండును మనోహరవిగ్రహుఁడును ఆజానుబాహుఁడును శత్రువుల నణఁగఁ ద్రొక్కఁ జాలినవాఁడును ఇట్లు సమస్త సుఖభోగార్హుఁడగు భరతుఁడు సమస్తభోగంబులను విడిచి యన్ని విధంబుల నిన్నే పొందియున్నాఁడు. 31, 32

మహాత్ముఁడగు నీతమ్ముఁడు భరతుఁడు నీ వడవిలో మునివేషంబు ధరించి యున్నను దానును నీయట్లు మునివేషము ధరించి నిన్ననుసరించుచుండుటం జేసి స్వర్గమును జయించినవాఁ డయ్యె. 33

భరతుఁడు తల్లిస్వభావము ననుసరింపక తండ్రిస్వభావంబునే యనుస రించుటంజేసి "మనుష్యులు తల్లిస్వభావము ననుసరింతురుగాని తండ్రిస్వభావము ననుసరింపరు" అను నీలోక్తిభరతుని విషయమై యబద్ధమయ్యె. 34

ఎవ్వఁడెభర్త సత్పురుషాగ్రగణ్యుఁడగు దశరథుఁడో ఎవ్వఁడెకొడుకు

కథం ను సాఽమ్బా కైకేయీ తాదృశీ క్రూరశీలినీ. 31

ఇత్యేవం లక్ష్మణే వాక్యం స్నేహా ద్బ్రువతి ధార్మికే,
పరివాదం జనన్యా స్తు మనసా న్రాఘవోఽబ్రవీత్. 32

నతేఽమ్బా మధ్యమా తాత! గర్హితవ్యా కథంచన,
తామేవేక్ష్వాకునాథస్య భరతస్య కథాం కురు. 33

నిశ్చితాఽపి హి మే బుద్ధి ర్వనవాసే దృఢవ్రతా,
భరతస్నేహసంతప్తా బాలిశీ క్రియతే పునః. 34

సంస్మరామ్యస్య వాక్యాని ప్రియాణి మధురాణి చ,
హృదయాన్యమృతకల్పాని మనః ప్రహ్లాదనాని చ. 35

కదా న్వహం సమేష్యామి భరతేన మహాత్మనా,
శత్రుఘ్నేన చ వీరేణ త్వయా చ రఘునన్దన! 36

ఇత్యేవం విలపం స్తత్ర ప్రాప్య గోదావరీం నదీమ్,
చక్రేఽభిషేకం కాకుత్స్థస్సానుజ స్సహ సీతయా. 37

తర్పయిత్వాఽథ సలిలై స్తే పిత్యాన్దైవతాని చ,
స్తువన్తి స్మోదితం సూర్యం దేవతా శ్చ సమాహితాః. 38

కృతాభిషేక స్సురరాజ రామ
స్సీతాద్వితీయ స్సహ లక్ష్మణేన,
కృతాభిషేకో గిరిరాజపుత్ర్యా
రుద్రస్య నన్దీ భగవానివేశః. 39

ఇతి శ్రీమదరణ్యకాణ్డే షోడశస్సర్గః.

సత్పురుషవీర్యుండగు భరతుఁడో; అట్టి కైకేయికి ఇట్టి క్రూరస్వభావం బెట్లు గలిగెను? అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. 34

అని యిట్లు ధార్మికుఁడగు లక్ష్మణుఁడు స్నేహంబునం జెప్పుచుండఁగా రాముఁడు అట్లు తల్లియగు కైకేయిని నిందించుటను సహింపఁజాలక యిట్లని చెప్పెను. 35

నాయనా! నీ వెంతమాత్రము తల్లియగు కైకేయిని నిందింపరాదు; ఇదివఱకు నీవు చెప్పుచుంటివే ఆయిక్ష్వాకునాథుఁడగు భరతునిసమాచారమునే చెప్పుము. 36

దృఢవ్రతుఁడనగు నేను వనవాసంబు సేయవలెనని నిశ్చయించినవాఁడ నైనను భరతునియందలి స్నేహంబున నతనిం దలఁచుకొనునప్పుడెల్ల నా బుద్ధి మిక్కిలియుఁ జంచల మగుచున్నది. 37

ప్రియంబులును మధురంబులును అమృతంబువంటివియునగు భరతుని మాటలను ఱప్పుడును నప్పుడప్పుడు తలఁచుకొనుచున్నాను; అవి తలఁచుకొన్నను మనంబునకు సంతోషకరంబులు గానున్నది. 38

లక్ష్మణుఁడా! నేను మహోత్సుఁడగు భరతునితోఁ బరాక్రమవంతుఁడగు శత్రుఘ్నుని నిన్నును మిమ్మందఱనుంగూడి యెప్పుడు సుఖంబు ననుభవింపఁగలను. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. 40

రాముఁ డట్లు విలపించుచు గోదావరీనదిం జేరి సీతాలక్ష్మణులతోఁగూడ నచ్చట స్నానముగావించెను. 41

అంత నా సీతారామలక్ష్మణులు పితృదేవతలకును దేవతలకును జల తర్పణంబు గావించి యుదితుఁడగు సూర్యుని, దేవతలనుఁ బ్రస్తుతించిరి. 42

రాముఁడు కృతస్నానుఁడై సీతాలక్ష్మణసహితుఁడై స్నానముచేసిన వాఁడును నందికేశసహితుఁడును భగవంతుఁడును జగన్నాథుఁడునగు శివుఁడుం బోలెఁ బ్రకాశించెను. 43

ఇది పదునాఱవసర్గము.

సప్తదశస్సర్గః

కృతాభిషేకో రామస్తు సీతా సౌమిత్రి రేవచ,
తస్తా ద్గోదావరీతీరా త్తతో జగ్ముస్స్వ మాశ్రమమ్. ౧

ఆశ్రమం త ముపాగమ్య రాఘవస్సహలక్ష్మణః,
కృత్వా పౌర్వాహ్ణికం కర్మ పర్ణశాలా ముపాగమత్. ౨

ఉవాస సుఖిత స్తత్ర పూజ్యమానో మహర్షి భిః,
లక్ష్మణేన సహ భ్రాత్రా చకార వివిధాః కథాః. ౩

స రామః పర్ణశాలాయా మాసీన స్సహ సీతయా,
విరరాజ మహాబాహు శ్చిత్రయా చన్ద్రమా ఇవ. ౪

తథాఽఽసీనస్య రామస్య కథాసంస క్తచేతసః,
తం దేశం రాక్షసీ కాచి దాజగామ యదృచ్ఛయా. ౫

సా తు శూర్పణఖా నామ దశగ్రీవస్య రక్షసః,
భగినీ రామ మాసాద్య దదర్శ త్రిదశోపమమ్. ౬

సింహోరస్కం మహాబాహుం పద్మపత్రనిభేక్షణమ్,
ఆజానుబాహుం దీప్తాస్య మతీవ ప్రియదర్శనమ్. ౭

గజవిక్రాన్తగమనం జటామణ్డలధారిణమ్,
సుకుమారం మహాసత్త్వం పార్థివవ్యఞ్జనాన్వితమ్. ౮

రామ మిన్దీవరశ్యామం కందర్పసదృశప్రభమ్,
బభూవేన్ద్రోపమం దృష్ట్వా రాక్షసీ కామమోహితా. ౯

సుముఖం దుర్ముఖీ రామం వృత్తమధ్యం మహోదరీ,

పదునేడవసర్గము

అట్లు స్నానంబుగావించిన పిమ్మట రాముఁడును సీతాలక్ష్మణులును గోదావరీతీరంబుననుండి తమ యాశ్రమంబునకుఁ బోయిరి. ౧

రాముఁడు లక్ష్మణునితోఁగూడ బ్రహ్మయజ్ఞము మొదలగు పూర్వాహ్ణము నందుఁ జేయవలసినకర్మముల నిర్వర్తించి పర్ణశాలం బ్రవేశించెను. ౨

అచ్చట రాముఁడు మహర్షులచేఁ బూజింపఁబడుచు లక్ష్మణునితో నానావిధంబులగు నాయామాటలం జెప్పుచు సుఖంబున నుండెను. ౩

సీతాసమేతుఁడై యప్పర్ణశాలయందుఁ గూర్చుండియున్న మహా బాహుఁడగు నారాముఁడు చిత్రానక్షత్రయుక్తుఁడగు చంద్రుఁడుంబోలెఁ దేజరిల్లు చుండెను. ౪

అట్లు రాముఁడు మనస్సున కింపుగా మాటలు చెప్పుకొనుచుఁ బర్ణశాల యందుఁ గూర్చుండియుండఁగా నొకానొకరాక్షసస్త్రీ యాదృచ్ఛికముగా నాప్రదేశంబునకు వచ్చినది. ౫

రావణుని చెల్లెలును శూర్పణఖ యనుపేరుగలదియు నగు నారాక్షసి యచ్చటికి వచ్చి దేవసమానుఁడగు రాముం జూచెను. ౬

సింహంబునకుంబోలె విశాలంబగువక్షస్థ్సలముగలవాఁడును మహా బాహుఁడును దామరసపత్రంబులుంబోలె విశాలసుందరంబులగు కన్నులుగల వాఁడును నాజానుబాహుఁడును దివ్యతేజంబున వెలుంగుచుండు ముఖంబు గలవాఁడును జూపరులకు మిక్కిలియు సంతోషంబు గలిగించువాఁడును మత్త గజంబునకుంబోలె గంభీరగమనంబుగలవాఁడును జటామండలంబుతో నొప్పు వాఁడును సుకుమారశరీరుఁడును మహాబలుఁడును రాజచిహ్నాయుక్తుఁడును నల్లకలువలుంబోలె శ్యామలవర్ణుఁడును నూతనమన్మథునిమాడ్కి సుందరా కారుఁడై తేజరిల్లుచున్నవాఁడును దేవేంద్రసమానుఁడు నగు రాముంజూచి యా శూర్పణఖ మోహించినది. ౭-౯

దుర్ముఖియు మహోదరియు వికటనేత్రయు నెట్టినివెంద్రుకలు గల

విశాలాక్షం విరూపాక్షీ సుకేశం తామ్రమూర్ధజా. ౧౦
ప్రీతిరూపం విరూపా సా సుస్వరం భైరవస్వరా,
తరుణం దారుణా వృద్ధా దక్షిణం వామభాషిణీ. ౧౧
న్యాయవృత్తం సుదుర్వృత్తా ప్రియ మప్రియదర్శనా,
శరీరజసమావిష్టా రాక్షసీ వాక్య మబ్రవీత్. ౧౨

జటీ తాపసరూపేణ సభార్య శ్శరచాపధృత్,
ఆగత స్త్వ మిమం దేశం కథం రాక్షససేవితమ్. ౧౩
కి మాగమనకృత్యం తే తత్త్వ మాఖ్యాతు మర్హసి,
వీన ముక్తస్తురాక్షస్యా శూర్పణఖ్యా పరన్తపః. ౧౪
ఋజుబుద్ధితయా సర్వ మాఖ్యాతు ముపచక్రమే,

అనృతం న హి రామస్య కదాచి దపి సమ్మతమ్. ౧౫
విశేషేణాశ్రమస్థస్య సమీపే స్త్రీజనస్య చ,

ఆసీ ద్దశరథో నామ రాజా త్రిదశవిక్రమః. ౧౬
తస్యాహ మగ్రజః పుత్రో రామో నామ జనై శ్శ్రుతః,

భ్రాతాఽయం లక్ష్మణో నామ యవీయా న్మా మనువ్రతః. ౧౭
ఇయం భార్యా చ వై దేహీ మమ సీతేతి విశ్రుతా,
నియోగా త్తు నరేన్ద్రస్య పితు ర్మాతు శ్చ యన్త్రితః. ౧౮
ధర్మార్థం ధర్మకామ్యా చ వనం వస్తు మిహాఽగతః,

దియు విరూపయు భయంకరమయిన కంఠధ్వనిగలదియు భయంకరాకారయుం
వృద్ధయు గ్రామ్యోక్తులాడునదియయినగు నాశూర్పణఖ సుందరముఖుఁడును
సన్ననడుముగలవాఁడును వెడల్పుకన్నులుగలవాఁడును నల్లనిసుందరములయిన
వెండ్రుకలుగలవాఁడును జూపరులకుఁ బ్రియంబగురూపముగలవాఁడును
శ్రావ్యమయిన కంఠధ్వనిగలవాఁడును యౌవనవంతుఁడును జతురంబుగా మాట
లాడువాఁడును శాస్త్రసమ్మతముగా నాచరించువాఁడును జూపరులకుఁ బ్రియుఁ
డును నగు రామునిం జూచి మన్మథపరవశయయి యిట్లని చెప్పెను. ౧౦-౧౫

నీవు తాపసరూపంబు జటలు ధరించి ధనుర్బాణంబులుదాల్చి భార్యతోఁ
గూడ రాక్షససేవితంబగు నీ ప్రదేశంబున కెట్లు వచ్చినావు? ౧౩

నీ విచ్చటి కేలవచ్చితివి? ఇదంతయు నాకు యథార్థముగాఁ జెప్పుము.

శత్రువుల దపింపఁ జేయునట్టిరాముఁడు శూర్పణఖ చెప్పినమాట
లన్నియువిని కపటములేనివాఁడగుటచేఁ దన వృత్తాంతమునంతయు యథార్థ
ముగాఁ జెప్ప నారంభించెను. ౧౪

రామున కసత్యము ఎప్పటికిని నిష్టముగాదు; అందు విశేషించి తాపస
ధర్మంబవలంబించి యాశ్రమంబున నుండునప్పుడును స్త్రీల సమక్షమునందును
ఎంతమాత్ర మసత్యమాడఁడు. ౧౫

దేవతలకుంబోలె బరాక్రమంబుగల దశరథుఁడను నొకరాజుండెను.

నే నాదశరథమహారాజు పెద్దకుమారుఁడను. నన్ను రాముఁడని జనులు
పిలుతురు.

ఇతఁడు నా తమ్ముఁడు. ఇతని పేరు లక్ష్మణుఁడండ్రు. ఎప్పటికి నన్ననుస
రించి యుండును. ౧౭

ఈబిడ జనకమహారాజు కొమార్తె. నాభార్య. సీత యని యీబిడ పేరు.

నేను నాతండ్రి దశరథమహారాజును నాత్తల్లి కైకేయియు నాజ్ఞాపిం
చుటంజేసి పిత్రాజ్ఞాపరిపాలనరూపధర్మంబు నాచరించుటకై యీవనంబునకు
వచ్చినాను. ౧౮

త్వాం తు వేదితు మిచ్ఛామి కథ్యతాం కాసి కస్య వా. ౧౯

న హి తావ న్మనోజ్ఞాజ్ఞీ రాక్షసీ ప్రతిభాసి మే,
ఇహ వా కిన్ని మిత్తం త్వ మాగతా బ్రూహి త త్త్వతః. ౨౦

సాఽబ్రవీ ద్వచనం శ్రుత్వా రాక్షసీ మదనార్దితా,
శ్రూయతాం రామ! వక్ష్యామి తత్త్వార్థం వచనం మమ. ౨౧

అహం శూర్పణఖా నామ రాక్షసీ కామరూపిణీ,
అరణ్యం విచరామీదమేకా సర్వభయజ్ఞరా. ౨౨
రావణో నామ మే భ్రాతా బలీయా న్రాక్షసేశ్వరః,
వీరో విశ్రవసః పుత్త్రో యది తే శ్రోత్ర మాగతః. ౨౩

ప్రవృద్ధనిద్రశ్చ సదా కుమ్భకర్ణో మహాబలః,

విభీషణ స్తు ధర్మాత్మా నతు రాక్షసచేష్టితః. ౨౪

ప్రఖ్యాతవీర్యౌ చ రణే భ్రాతరౌ ఖరదూషణౌ,

తా నహం సమతిక్రాన్తా రామ! త్వా పూర్వదర్శనాత్. ౨౫
సముపేతాఽస్మి భావేన భర్తారం పురుషో త్తమమ్,
అహం ప్రభావసమ్పన్నా స్వచ్ఛన్దబలగామినీ. ౨౬
చిరాయ భవ మే భర్తా సీతయా కిం కరిష్యసి,

విక్రతా చ విరూపా చ న చేయం సదృశీ తవ. ౨౭

నిన్నుఁ దెలియఁగోరియున్నాను; నీవెవ్వతెవు? ఎవ్వరికుమా ర్తెవు? చెప్పుము. ౧౯

ఇంత సుందరమయిన రూపముగల నీవురాక్షసివని నాకుఁదోఁచలేదు. నీ విచ్చటి కేల వచ్చినావు? ఈసంగతియంతయు నాకు యథార్థముగాఁ జెప్పుము, అని రాముండు శూర్పణఖతోఁ జెప్పెను. ౨౦

ఆశూర్పణఖ రామునిమాటను విని మన్మథపరవశయయి యిట్లనిచెప్పెను. రామఁడా! యథార్థముగా నాసంగతినంతయు జెప్పెదను; నా మాటను వినుము. ౨౧

నేను శూర్పణఖ యనురాక్షసిని కామరూపిణిని సమస్తప్రాణులును నా పేరన్న భయపడుదురు. ఒక్కతెనె యీ యడవియందుఁ దిరుగుచుందును.

బలవంతుండును బరాక్రమవంతుండును విశ్రవసుని కుమారుండును రాక్షసేశ్వరుండు నగురావణుండు నాకు సహోదరుఁడు; ఆతని నీవును వినియుందువు. ౨౩

మహాబలశాలియు నెల్లప్పుడును మిక్కిలియు నిద్రపోవుచుండువాఁడు నగుకుంభకర్ణుండును నా సహోదరుఁడు.

ధర్మాత్ముండగు విభీషణుండును నా సహోదరుఁడు అయితే అతండు రాక్షసచేష్టలు గలవాఁడు గాఁడు. ౨౪

యుద్ధంబున వినుతికెక్కిన మహాపరాక్రమశాలు లగుఖరదూషణులును నాసహోదరులు.

రామఁడా! నేను నిన్నుఁ జూచినంతనె వారల నందఱిం బరిత్యజించి పురుషోత్తముండవగు నిన్నుఁ భర్తగాఁ బొందవలెనని యున్నాను. ౨౫

నేను మహాప్రభావంబు గలదానను నాయిచ్చకొలఁది బలంబు నొందఁ గలదానను. నాకు బహుకాలము భర్తవుగా నుండుము; ఈసీతతో నీకేమి కార్యము. ౨౬

ఈసీత వికృతగాను గురూపిగాను నున్నది; ఈబిడ నీకుఁ దగినదికాదు.

అహ మే వానురూపాతే భార్యా రూపేణ పశ్య మామ్,
ఇమాం విరూపా మసతీం కరాళాం నిర్ణతోదరీమ్. 28
అనేన తే సహ భ్రాత్రా భక్షయిష్యామి మానుషీమ్,
తతస్తవ పర్వతశృఙ్గాణి వనాని వివిధాని చ. 29
పశ్యం త్సహ మయా కాన్తే! దణ్డకా న్సుచరిష్యసి,

ఇత్యేవ ముక్తస్తు కాకుత్స్థస్తు ప్రహస్య మదిరేక్షణామ్. 30
ఇదం వచనమా రేభే వక్తుం వాక్యవిశారదః.

ఇతి శ్రీమదరణ్యకాండే సప్తదశస్సర్గః.

అష్టాదశస్సర్గః

తత శ్శూర్పణఖాం రామః కామపాశావపాశితామ్,
స్వచ్ఛయా శ్లక్ష్ణయా వాచా స్మితపూర్వ మథాబ్రవీత్. 1

కృతదారోఽస్మి భవతి! భార్యేయం దయితా మమ,
త్వద్విధానాం తు నారీణాం సుదుఃఖా ససపత్నతా. 2

అనుజస్త్వేష మే భ్రాతా శీలవా న్ప్రియదర్శనః,
శ్రీమా నకృతదార శ్చ లక్ష్మణో నామ వీర్యవాన్. 3

అపూర్వి భార్యయా చార్థీ తరుణః ప్రియదర్శనః,
అనురూప శ్చ తే భర్తా రూపస్యాస్య భవిష్యతి. 4

వీనం భజ విశాలాక్షి! భర్తారం భ్రాతరం మమ,
అసపత్నా వరారోహే! మేరు మర్కప్రభా యథా. 5

నేనే నీకుఁ దగినదానను నన్ను భార్యగాఁ జూడుము.

వికృతరూపమును దుష్టాచారయును భయంకరాకారమును వ్రేలుకాడు కడుపుగలదియు నగునీమనుష్యస్త్రీని నీతమ్మునితోఁగూడ భక్షించెదను. అలా మనోహరుఁడా! అంత నీవు నన్నుఁగూడి పర్వతశిఖరంబులను నానా విధములగు వనంబులనుం జూచుచు దండకారణ్యంబున విహరింపఁగలవు. అని శూర్పణఖ రామునితోఁ జెప్పెను. అ

మాటలుచెప్పుటయందు నేర్పరి యగురాముండు శూర్పణఖ చెప్పిన మాటను విని యాబిడం జూచి యిట్లని చెప్పెను. ౩౦

ఇది పదునేడవసర్గము.

పదునెనిమిదవసర్గము

అంత రాముండు కామపాశవశంగత యగుశూర్పణఖంజూచి స్పష్టార్థమును మధురము నగువాక్యంబునఁ జిఱునగవు మొగంబునందోఁప నిట్లని చెప్పెను. ౧

అమ్మా నేను వివాహముచేసికొనియున్నాను; ఈబిడ నాభార్య ఈబిడయందు నాకు మిక్కిలి మక్కువయుఁ గలిగియుండును. మఱియు నీయట్టియుత్తమస్త్రీలకు చవతితోనుండుట కష్టము. ౨

ఇతఁడు నాతమ్ముఁడు; ఇతని పేరు లక్ష్మణుఁడందురు. సదాచారవంతుఁడు. మంచిరూపరి శ్రీమంతుఁడు. ఇతఁడుభార్యను వెంటదీసికొని రాలేదు. మఱియు నితఁడు మిక్కిలియుఁ బరాక్రమశాలి. ౩

ఇతఁడు ఇదివఱకు భార్యసుఖం బెఱుంగనివాఁడు. కాఁబట్టి యితనికి భార్య కావలసియున్నది మఱియు నితండు యౌవనవంతుఁడును సుందరాకారుఁడునుగాన నీరూపంబున కనురూపంబుగా భర్తకాఁగలఁడు. ౪

సుందరములయిన పిఱుఁదులు గలదానవు వెడల్పులయిన కన్నులు గలదానవు నగుశూర్పణఖా ! మేరుపర్వతమును సూర్యకాంతిపొందునట్లు నీవు

ఇతి రామేణ సాప్రోక్తా రాక్షసీ కామమోహితా,
విసృజ్య రామం సహసా తతో లక్ష్మణ మబ్రవీత్. ౬
అస్య రూపస్య తే యుక్తా భార్యాఽహం వరవర్ణినీ,
మయా సహ సుఖం సర్వాన్దణ్డకాన్విచరిష్యసి. ౭

ఏవ ముక్తస్తు సౌమిత్రీ రాక్షస్యా వాక్యకోవిదః,
తత శ్శూర్పనఖీం స్మిత్వా లక్ష్మణో యుక్త మబ్రవీత్. ౮

కథం దాసస్య మే దాసీ భార్యా భవితుమిచ్ఛసి,
సోఽహమార్యేణ పరవా న్భ్రాత్రా కమలవర్ణిని!. ౯

సమృద్ధార్థాస్యసిద్ధార్థా ముదితాకమలవర్ణినీ,
ఆర్యస్య త్వం విశాలాక్షీ! భార్యా భవ యవీయసీ. ౧౦
ఏనాం విరూపా మసతీం కరాళాం నిర్ణతోదరీమ్,
భార్యాం వృద్ధాం పరిత్యజ్యత్వా మే వైష భజిష్యతి. ౧౧

కోహి రూప మిదం శ్రేష్ఠం సంత్యజ్య వరవర్ణిని!,
మానుషీషు వరారోహే! కుర్యా ద్భావం విచక్షణః. ౧౨

ఇతి సా లక్ష్మణే నోక్తా కరాళా నిర్ణతోదరీ,

నాతమ్ముని బెనిమిటిగాఁ బొందుము. నీకుఁ జవతులులేక సుఖంబుగా నుండును. అని రాముఁడు శూర్పణఖతోఁ జెప్పెను. ౫

కామమోహితయగు నాశూర్పణఖ రాముఁడు చెప్పినది విని యంత శీఘ్రంబున రాముని విడిచి లక్ష్మణునిఁజూచి యిట్లని పలికెను. ౬

ఉష్ణకాలమున సుఖశీతలమును శీతకాలమున సుఖోష్ణమునగు సంగము గలిగి భర్తయం దనురాగముగల యుత్తమవనిత నగునేను నీసౌందర్యమునకుఁ దగినభార్యను. నీవు నన్నుంగూడి సౌఖ్యంబున నీదండకారణ్యమున నంతటను విహరింపుచుండుము. అని శూర్పణఖ లక్ష్మణునితోఁ జెప్పెను. ౭

మాటలుచెప్పుటయందుఁ పండితుఁడగు లక్ష్మణుఁడు శూర్పణఖ చెప్పిన మాటనువిని , చేటలవంటిగోళ్లతో నున్నయారాక్షసిం జూచి చిఱునగవు మొగంబునం దోఁప నిట్లని యుక్తంబుగాఁ బలికెను. ౮

తామరపువ్వువంటి రంగుగలదానవగు శూర్పణఖా! నీవు దాసుఁడనగు నాకు భార్యవై దాసివగుట కేలగోరెదవు? నాకు జ్యేష్ఠభ్రాతయగు నీరాముఁడు నాథుఁడు నే నతనికి దాసుఁడను. ౯

వెడల్పులయిన కన్నులుగల శూర్పణఖా! సిద్ధార్థురాలవును సుందరాంగి వగు నీవు సంతోషంబున సర్వార్థసిద్ధిగల రామునకు రెండవభార్య వగుము.

ఈరాముఁడు వికృతరూపముగలదియు దుర్భాగురాలును భయంకరా కారయును ప్రేలుకాడుచుండు కడుపుగలదియు ముసలిదియునగు నీభార్యను విడిచి నిన్నే భార్యగాఁ బొందును. ౧౧

ఉష్ణకాలమున సుఖశీతలమును శీతకాలమున సుఖోష్ణమునగునంగము గలిగిభర్తయం దనురాగముగల యుత్తమవనితవు సుందరములయిన పిఱుఁదులు గలదానవు నగుశూర్పణఖా! పండితుఁడగు వాఁ డెవ్వఁడు ఇట్టి సుందరా కారంబువిడిచి మనుష్యస్త్రీలయందు మనసునుంచును? అని లక్ష్మణుఁడు శూర్ప ణఖతోఁ జెప్పెను. ౧౨

భయంకరాకారయు ప్రేలుకాడుచుండు కడుపుగలదియునగు నా

మన్యతే తదహం సత్థ్యం పరిహాసావిచక్షణా. ౧౩

సా రామం పర్ణశాలాయా ముపవిష్టం పరన్తపమ్,
సీతయా సహ దుర్ధర్ష మబ్రవీ త్కామమోహితా. ౧౪

ఏనాం విరూపా మసతీం కరాళాం నిర్ణతోదరీమ్,
వృద్ధాం భార్యామవష్టభ్య మాం న త్వం బహు మన్యసే. ౧౫
అద్యైనామాం భక్షయిష్యామి పశ్యత స్తవ మానుషీమ్,
త్వయా సహ చరిష్యామి నిస్సపత్నా యథాసుఖమ్. ౧౬

ఇత్యుక్త్వా మృగశాబాక్షీ మలాతసదృశేక్షణా,
అభ్యధావ త్తుసంక్రుద్ధా మహోల్కా రోహిణీ మివ. ౧౭

తాం మృత్యుపాశ ప్రతిమా మాపత న్తీం మహాబలః,
నిగృహ్య రామగ కుపిత స్తతో లక్ష్మణ మబ్రవీత్.

క్రూరైరనార్యై ర్నృశంసైర్! పరిహాసగ కథంచన,
నకార్యగ పశ్యే ర్వైదేహీం కథంచి త్కోప్యా జీవతీమ్. ౧౯

ఇమాం విరూపా మసతీ మతిమత్తాం మహోదరీమ్,
రాక్షసీం పురుషవ్యాఘ్ర! విరూపయితు మర్హసి. ౨౦

ఇత్యుక్తో లక్ష్మణ స్తస్యాగ క్రుద్ధో రామస్య పార్శ్వతః,
ఉద్ధృత్య ఖడ్గం చిచ్ఛేద కర్ణనాసం మహాబలః. ౨౧
నికృత్త కర్ణనాసా తు విస్వరం సా వినద్యచ,

శూర్పణఖ లక్ష్మణునిమానుటవిని పరిహాసం బెట్టిదో యెఱుంగనిది కావున నా మాటనంతయుఁ యథార్థముగాఁ దలఁచినది. ౧౩

మన్మథపరవశమగు నా శూర్పణఖ పర్ణశాలయందు సీతతోఁగూడ దుర్ధర్షుఁడై కూర్చుండియున్న శత్రుమర్దనుఁడగు రాముంజూచి యిట్లని పలి కెను. ౧౪

నీవు వికృతరూపముగలిగి భయంకరాకారయయి వ్రేలుకాడుకడుపు గూడిన యీమునిభార్యను దగ్గిఱఁబెట్టుకొని నన్ను లక్ష్యముసేయకున్నావు. ఇప్పుడు నీవు చూచుచుండఁగానే ఈమనుష్యస్త్రీని భక్షించెదను. అంతఁజవతిఱింపులేక నీతోఁగూడ సుఖంబుగ విహరించెదను అని శూర్పణఖ రామునితోఁ జెప్పెను. ౧౫

ఆశూర్పణఖ యిట్లుచెప్పి కన్నులుకొఱివులుంబోలె భయంకరంబులయి గ్రాలఁ బరమకుపితయయి క్రూరగ్రహములు రోహిణిం దఱుమునట్లు సీతాదేవిం దఱిమెను. ౧౬

మహాబలశాలియగు రాముఁడు మృత్యుపాశంబువలె నతిభయంకర యయి వచ్చుచున్న యాశూర్పణఖంజూచి కుపితుండై యదల్చి లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. ౧౭

సౌమ్యుఁడవగు లక్ష్మణుఁడా! దుష్టులను క్రూరులు నగువారలతో నెంతమాత్రము పరిహాసమాడరాదు. ఇప్పుడు సీత బ్రతికియుండునట్లు చూచు కొనుము. ౧౮

పురుషశ్రేష్ఠుఁడవగు లక్ష్మణుఁడా! వికృతాకారయయును దుష్టరాలును మిక్కిలియు మదించియున్నదియు మహోదరియునగు నీశూర్పణఖను అంగ విహీనఁగాఁ జేయుము. అని రాముఁడు లక్ష్మణునునితోఁ జెప్పెను. ౧౯

మహాబలుఁడగు లక్ష్మణుఁడు రామునిమాటనువిని క్రుద్ధుఁడై రాముని పార్శ్వంబున నున్నఖడ్గంబుడీసి యా శూర్పణఖ ముక్కుఁజెవులను ఛేదించెను.

భయంకరాకారయగు శూర్పణఖ తనముక్కుఁజెవులను ఛేదించి

యథాగతం ప్రదుద్రావ ఘోరా శూర్పణఖా వనమ్. ౩౮

సా విరూపా మహాఘోరా రాక్షసీ శోణితోక్షితా,
వనాద వివిధా న్నాదా న్వ్యథా ప్రావృషి తోయదః. ౩౯

సా విక్షరన్తీ రుధిరం బహుధా ఘోరదర్శనా,
ప్రగృహ్య బాహూ గర్జన్తీ ప్రవివేశ మహావనమ్. ౪౦

తత స్తు సా రాక్షససంఘసంవృతం
ఖరం జనస్థానగతం విరూపితా,
ఉపేత్య తం భ్రాతర ముగ్రదర్శనం
పపాత భూమౌ గగనా ద్వ్యథాఽశనిః. ౪౧

తత స్సభార్యం భయమోహమూర్ఛితా
సలక్ష్మణం రాఘువ మాగతం వనమ్,
విరూపణం చాత్మని శోణితోక్షితా
శశంస సర్వం భగినీం ఖరస్యసా. ౪౨

ఇతి శ్రీమదరణ్యకాండే - అష్టాదశస్సర్గః.

ఏకోనవింశస్సర్గః

తాం తథా పతితాం దృష్ట్వా విరూపాం శోణితోక్షితామ్,
భగినీం క్రోధసన్తప్తో ఖరః పప్రచ్ఛ రాక్షసః. ౧

ఉత్తిష్ఠ కిమ్ శేషే త్వం భయం నాస్మిన్ జహి సంభ్రమమ్,
వ్యక్తం మాఖ్యాహి కేన త్వ మేవంరూపా విరూపితా. ౨

కిం కృష్ణసర్ప మాసీన మాశీవిష మనాగసమ్,
తుద న్త్యభిసమాపన్న మజ్ఞుళ్యగ్రేణ లీలయా. ౩

నంతట వికృతస్వరముగా నఱచి వచ్చినదారిఁబట్టి యడవికిఁ బరుగెత్తి పోయెను. ౨౨

అతిభయంకరాకారయగు నాశూర్పణఖ అట్లు విరూపగాఁ జేయఁబడి నెత్తురు వెల్లువలుగాఁగాఱి వర్షాకాలంబున మేఘముంబోలె నానావిధంబుగా నఱచెను. ౨౩

చూపరులకు భయంబుగలిగించునట్టి యాశూర్పణఖ నెత్తురుగాఱుఁ జేతులంబట్టుకొని నానావిధంబుల రోదనంబుసేయుచు మహారణ్యంబుఁ జొచ్చెను. ౨౪

అంత నట్లు విరూపితయయిన శూర్పణఖ జనస్థానంబున బెక్కు రాక్షసులంగూడియున్న భయంకరాకారుఁడగు తనసోదరుంజేరి దుఃఖావేశంబున నాకాశంబునుండి పిడుగుపడునట్లు నేలంబడెను. ౨౫

అంత నాశూర్పణఖ భయమోహంబులు పెనంగొన నెత్తురు వెల్లువలు గాఁగాఱి రాముఁడు సీతాలక్ష్మణులతోఁగూడవనంబునకు వచ్చుటయుఁ దన్ను విరూపం జేయుటయు మొదలుగా సమాచారమంతయుం ఖరునకుఁ జెప్పెను.

ఇది పదునెనిమిదవసర్గము.

పందొమ్మిదవసర్గము

అంత ఖరుఁడు అట్లు విరూపితయయి నెత్తురుచేఁదడుపఁబడినదై నేలంబడియున్న తనతోఁబుట్టు శూర్పణఖంజూచి పరమకుపితుఁడై యిట్లని యడిగెను. ౧

లెమ్ము; సంగతినంతయుఁ జెప్పుము. మోహసంభ్రమంబుల విడువుము. ఎవ్వఁడు ని న్నిట్లు విరూపగాఁ జేసెను? స్పష్టముగాఁ జెప్పుము. ౨

ఎవ్వఁడు తనజోలికిరాక తనంతటనూరక కూర్చుండియున్న కష్టసర్పమును విలాసార్థము వ్రేలిచేఁ గొట్టుచున్నాఁడు? ౩

కః కాలపాశ మాసజ్య కణ్ఠే మోహా న్న బుధ్యతే,
య స్త్వా మద్య సమాసాద్య పీతవా న్నిష ముత్తమమ్. ౮

బలవిక్రమసంపన్నా కామగా కామరూపిణీ,
ఇమా మవస్థాం సీతా త్వం కేనా న్తకసమాగతా. ౯

దేవగన్ధర్వభూతానా మృషీణాం చ మహాత్మనామ్,
ఖోఽయ మేవం విరూపాం త్వాం మహావీర్య శ్చకారహ. ౧౦

న హి పశ్యామ్యహం లోకే యః కుర్యా న్మమ విప్రియమ్,
అమరేషు సహస్రాక్షం మహేన్ద్రం పాకశాసనమ్ ౧

అద్యాహం మార్గణైః ప్రాణా నాదాస్యే జీవితా న్తకైః,
సలిలే క్షీర మాసక్తం నిష్పిబ న్నివ సారసః. ౨

నిహతస్యమయా సంఖ్యే శరసంకృత్తమర్మణః,
సఫేనం రుధిరం రక్తంమేదినీ కస్య పాస్యతి. ౩

కస్య పత్రరథాః కాయా న్తాంస ముత్కృత్య సంగతాః,
ప్రహృష్టా భక్షయిష్యన్తి నిహతస్య మయా రణే. ౧౦

తం న దేవా న గన్ధర్వా న పిశాచా నరాక్షసాః,
మయాఽపకృష్టం కృపణం శక్తా స్త్రాతు మిహాఽహవే. ౧౧

ఉపలభ్యశనై స్సంజ్ఞాం తం మే శంసితు మర్హసి,
యేన త్వం దుర్వినీతేన వనే విక్రమ్య నిర్జితా. ౧౨

ఇతి భ్రాతు ర్వచ శ్శ్రుత్వా క్రుద్ధస్య చ విశేషతః,
తత శ్శూర్పణఖావాక్యం సబాష్ప మిద మబ్రవీత్ . ౧౩
తరుణౌ రూపసంపన్నౌ సుకుమారౌ మహాబలౌ,

ఎవ్వఁడు మోహంబునఁ గంఠమునందు మృత్యుపాశంబుఁ దగిలించుకొని తెలిసికొనకున్నాఁడు? ఎవ్వఁడు నిన్నుఁ దాఁకి మహావేగంబగు విషంబు ద్రావినాఁడు? ౪

బలపరాక్రమంబులతోఁ గూడినదానవును గామగమనముగలదానవును గామరూపిణివి మృత్యుసమానవునగు నీకు ఎవ్వఁడిట్టి దురవస్థ గావించినాఁడు. ౫

దేవతలలోఁగాని గంధర్వులలోఁగాని భూతంబులలోఁగాని మహత్తులగు ఋషులలోఁగాని యెవ్వఁడు మహాపరాక్రమశాలి ని న్నిట్లువిరూపగావించెను? ౬

లోకంబున సహస్రాక్షుఁడును బాకాసురుంజంపినవాఁడునగు దేవేంద్రుఁడునుంగూడ నాకపకారంబు సేయజాలఁడు. ౭

హంసపక్షి నీటంగలసినపాలను ద్రావునట్లు నేనిప్పుడు ప్రాణాంతకరంబులగుబాణంబుల నెవ్వనిప్రాణంబులం గొనవలయు? ౮

ఎవ్వఁడు యుద్ధంబున నాచేత నిహతుఁడగుడు పక్షులు సంతోషంబున గుంపులుగూడి యతనిదేహంబుననుండి మాంసమును భక్షింపఁగలవు? ౯

ఎవ్వఁడు యుద్ధంబున నాబాణంబుల ఛిన్నమర్మ్మండై హతుండగుడు నురుఁగుతోఁగూడి యెట్టినైయుండు నతనిరక్తంబును భూమి ద్రావఁగలదు?

నే నిప్పు డతనియుద్ధంబున కీడ్వఁగా దేవతలుగాని పిశాచములుగాని రాక్షసులుగాని యతని రక్షింపఁజాలరు. ౧౧

ఏదుష్టుఁడు పరాక్రమగర్వంబున నిన్నిట్లుగావించినవాఁడో నీవు తిన్నఁగా దెలివిఁదెచ్చుకొని యతని నాకుం జెప్పుము అని ఖరుడుశూర్పణఖతో జెప్పెను. ౧౨

శూర్పణఖ పరమకుపితుఁడగు ఖరుఁడు చెప్పినమాటనువిని యంతఁ గన్నులం గన్నీళ్లుగాఁ నిట్లని చెప్పెను. ౧౩

యౌవనసంపన్నులును సౌందర్యవంతులును సుకుమారశరీరులును మహా

పుండ్రరీకవిశాలాక్షౌ చీరకృష్ణాజినాంబరౌ. ౧౪
ఫలమూలాశనౌ దాన్తౌతాపసౌ ధర్మచారిణౌ,
పుత్రౌ దశరథ స్యాస్తాం భ్రాతరౌ రామలక్ష్మణౌ. ౧౫

గన్ధర్వరాజప్రతిమౌ పార్థివవ్యఞ్జనాన్వితౌ,
దేవౌ వా మానుషౌ వా తౌ న తర్కయితు ముత్సహే. ౧౬

తరుణీ రూపసంపన్నా సర్వాభరణభూషితా,
దృష్టా తత్ర మయా నారీ తయోర్మధ్యే సుమధ్యమా. ౧౭

తాభ్యా ముభాభ్యాం సంభూయ ప్రమదా మధికృత్యతామ్,
ఇయం మహస్థాం నీతాఽహం యథాఽనాథాఽసతీతథా. ౧౮

తస్యా శ్చానృజువృత్తాయా స్తయో శ్చ హృతయో రహమ్,
సఫేనంపాతు మిచ్ఛామి రుధిరం రణమూర్ధని. ౧౯
ఏష మే ప్రథమఃకామఃకృతస్తాత! త్వయా భవేత్,
తస్యా స్తయో శ్చ రుధిరం పిబేయ మహ మాహవే. ౨౦

ఇతి తస్యాం బ్రువాణాయాం చతుర్థశ మహాబలాఃక,
వ్యాదిదేశ ఖరఃక్రుద్ధో రాక్షసాన న్తకోపమాఃక. ౨౧
మానుషా శ్శస్త్రసంపన్నౌ చీరకృష్ణాజినాంబరౌ,
ప్రవిష్టౌ దణ్డకారణ్యం ఘోరం ప్రమదయా సహ. ౨౨

తౌ హత్వా తాం చ దుర్వృత్తామపావర్తితు మర్హథ,
ఇయం చ రుధిరం తేషాం భగినీ మమ పాస్యతి. ౨౩
మనోరథోఽయ మిష్టోఽస్యా భగిన్యా మమ రాక్షసాఃక,

బలశాలులును బుండరీకంబుల వంటి వెడఁదకన్నులుగలవారలును నారచీరలును గృష్ణాజినంబును గట్టుకొన్నవారలును ఫలమూలంబుల నాహారంబుగాఁ గొనువారలును జితేంద్రియులును దాపసులును ధార్మికులునగు దశరథమహా రాజకుమారులు రామలక్ష్మణు లనువార లన్నదమ్ము లిద్దఱు వనంబుననుండిరి.

ఆరామలక్ష్మణులు గంధర్వరాజసమానులుగాను రాజచిహ్నంబులతోఁ గూడినవారలుగాను నున్నారుఁ వారలు దేవతలో మనుష్యులో నాకుఁ దెలియ కున్నది. ౧౬

యౌవనవంతురాలును సుందరాంగియు సమస్తభూషణంబులను దాల్చి యున్నదియు సుందరమయిన నడుముగలదియునగు నొక్కవనిత వారియిద్దఱి నడుమ నుండఁగంటిని. ౧౭

ఆస్త్రీనిమిత్తముగా వార లిద్దఱునుజేరి నన్ను అనాథనుంబోలె నిట్టి యవస్థను బొందించినారు. ౧౮

యుద్ధాగ్రంబున హతులయిన యారామలక్ష్మణులయొక్కయు నావనిత యొక్కయుఁ నెత్తురును నురుఁగుతోఁగూడఁ ద్రావంగోరెదను. ౧౯

నాయనా! నేను యుద్ధంబున నాముప్పురినెత్తురుఁ ద్రావవలయును; ఇది నామొదటికోర్కి, దీనిని నీవు గావింపవలయును. అని శూర్పణఖ ఖరునితోఁ జెప్పెను. ౨౦

ఇట్లాశూర్పణఖ చెప్పుచుండఁగా ఖరుఁడు కోపించి మహాబలశాలుల నంతకతుల్యులఁ బదునల్వురరాక్షసులం జూచి యిట్లని యాజ్ఞాపించెను. ౨౧

ఇద్దఱుమనుష్యులు నారచీరలను గృష్ణాజినంబునుగట్టుకొని యాయుధ ధారులయి ఒకస్త్రీని వెంటఁదీసికొని భయంకరమగు దండకారణ్యంబునకు వచ్చిరి. ౨౨

వారల నిద్దఱను దురాచారయగు నావనితను వధించిరండు; నాభగిని యగునీశూర్పణఖ వారల నెత్తురుంద్రావును, ౨౩

రాక్షసులారా! మీరలు మీపరాక్రమంబున నాసీతారామలక్ష్మణులం

శీఘ్రం సంపాదయిష్యామో తావ చ ప్రమథ్య స్వేన తేజసా. ౨౮

ఇతి ప్రతి సమాదిష్టా రాక్షసాస్తే చతుర్దశ,
తత్ర జగ్ముస్తయా సార్ధం ఘనా వాతేరితా యథా. ౨౯

తత స్తు తే తం సముదగ్ర తేజసం
తథాఽపి తీక్ష్ణప్రదరా నిశాచరాః,
న శేకు రేనం సహసా ప్రమర్దితుం
వనే ద్విపా దీప్త మివాగ్ని ముత్థితమ్. ౩౦

ఇతి శ్రీమదరణ్యకాణ్డే ఏకోనవింశస్సర్గః.

వింశ స్సర్గః

తత శ్శూర్పణఖా ఘోరా రాఘవాశ్రమ మాగతా,
రక్షసా మాచచక్షే తౌ భ్రాతరౌ సహ సీతయా. ౧
తే రామం పర్ణశాలాయా ముపవిష్టం మహాబలమ్,
దదృశు స్సీతయా సార్ధం వైదేహ్యా లక్ష్మణేన చ. ౨
తా న్దృష్ట్వా రాఘవ శ్శ్రీమా నాగతాం స్తాం చ రాక్షసీమ్,
అబ్రవీ ద్భ్రాతరం రామో లక్ష్మణం దీప్తతేజసమ్. ౩
ముహూర్తం భవ సౌమిత్రే! సీతాయాః ప్రత్యనన్తరః,
ఇమా నస్యా వధిష్యామి పదవీ మాగతా నిహ. ౪

వాక్య మేత త్తత శ్శ్రుత్వా రామస్య విదితాత్మనః,
తథేతి లక్ష్మణో వాక్యం రామస్య ప్రత్యపూజయత్. ౫
రాఘవోఽపి మహా చ్చాపం చామీకరవిభూషితమ్,
చకార సజ్యం ధర్మాత్మా తాని రక్షాంసి చాబ్రవీత్. ౬

జంపి నాతోడఁబుట్టినదాని కోరికను సిద్ధించునట్లు గావింపుఁడు. అని ఖరుఁడా పదునలువురి రాక్షసుల కాజ్ఞాపించెను. ౨౪

అంత నాపదునలువురురాక్షసులు ఖరునియాజ్ఞను శిరసావహించి వాయువేగచోదితంబులగు మేఘుంబులుకైవడి నతి వేగంబున నాశూర్పణఖతోఁ గూడ రామునియాశ్రమంబునకుఁ బోయిరి. ౨౫

అంత నారాక్షసుల కఱకుబొణంబులుచేతం గలవారలయ్యు మహా తేజుఁడును దమ్ముజూచి యెదుర్కొన్నవాఁడు నగు రాముంజూచి నడవియేనుఁగులు మండుచున్నకార్చిచ్చుంజూచి భయపడునట్లు వెఱఁగంది ప్రహరింపఁజాలక యూరకుండిరి. ౨౬

ఇది పందొమ్మిదవసర్గము.

ఇరువదియవ సర్గము

అంత భయంకరాకారయగు శూర్పణఖ రాముని యాశ్రమంబునకు వచ్చి సీతారామలక్ష్మణులను రాక్షసులకుం జూపెను. ౧

రాక్షసులు పర్ణశాలయందు జనకమహారాజపుత్రియగు సీతతోను లక్ష్మణునితోనుంగూడఁ గూర్చుండియున్న మహాబలుఁడగురాముఁ జూచిరి. ౨

శ్రీమంతుఁడగురాముఁడు ఆపదునలువురురాక్షసులును శూర్పణఖయుం వచ్చుటంజూచి మహాతేజుఁడగు తమ్ముఁడు లక్ష్మణునితో నిట్లని చెప్పెను. ౩

లక్ష్మణుఁడా! నీవు కొంచెమునేపు సీతయొద్దనుండుము; నే నిప్పుడు ఈశూర్పణఖకుఁ గావచ్చిన రాక్షసుల వధించిపుచ్చెదను. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౪

అంత లక్ష్మణుఁడు పరమాత్మవేత్తయగు రామునిమాటను విని అట్లే యని రామునియాజ్ఞచొప్పునం బ్రవర్తించెను. ౫

ధర్మాత్ముఁడగు రాముఁడును గాంచనభూషితంబగు మహాధనువు నెక్కుపెట్టి యారాక్షసులఁజూచి యిట్లని చెప్పెను. ౬

పుత్రౌ దశరథ స్యావాం భ్రాతరౌ రామలక్ష్మణౌ,
ప్రవిష్టౌ సీతయా సార్ధం దుశ్చరం దణ్డకావనమ్. ౩

ఫలమూలాశనౌ దాన్తౌ తాపసౌ ధర్మచారిణౌ,
వసన్తౌ దణ్డకారణ్యే కిమర్థ ముపహింసథ. ౪

యుష్మా న్నాపాత్తకా న్హన్తుం విప్రకారాన్మహాహవే,
ఋషీణాం తు నియోగేన ప్రాప్తోఽహం సశరాయుధః. ౫

తిష్ఠతైవాత్ర సంతుష్టా నోపావర్తితు మర్హథ,
యది ప్రాణైరి హార్థో వా నివర్తధ్వం నిశాచరాః!. ౧౦

తస్య తద్వచనం శ్రుత్వా రాక్షసాస్తే చతుర్దశ,
ఊచు ర్వాచం సుసంక్రుద్ధా బ్రహ్మఘ్నా శూలపాణయః. ౧౧
క్రోధ ముత్పాద్యనో భర్తుః ఖరస్య సుమహాత్మనః,
త్వమేవ హాస్యసే ప్రాణా న దాశ్యస్తాభి ర్వాతో యుధి. ౧౨

కా హి తే శక్తి రేకస్య బహూనాం రణమూర్ధని,
అస్తాక మగ్రతః స్థాతుం కిం పున రోద్ధుమాహవే. ౧౩
వీహి బాహుప్రయుక్తై ర్నః పరిఘై శ్శూలపట్టిసైః,
ప్రాణాం స్త్యక్ష్యసి వీర్యం చ ధను శ్చ కరపీడితమ్. ౧౪

ఇత్యేవ ముక్త్వా సంక్రుద్ధా రాక్షసాస్తే చతుర్దశ,
చిక్షిపుస్తాని శూలాని రాఘవం ప్రతి దుర్జయమ్. ౧౫
తాని శూలాని కాకుత్స్థ స్సమస్తాని చతుర్దశ,
తావద్భి రేవ చిచ్ఛేద శరైః కాఞ్చనభూషణైః. ౧౬

మేము దశరథమహారాజు కొడుకులము. అన్నదమ్ములము; మా పేరు రామలక్ష్మణులు; ఈబిడ పేరు సీత; ఈబిడతోఁగూడదుర్గమంబగు నీదండకారణ్యంబునకు వచ్చినాము. ౭

మేము ఫలమూలంబులం దినుచు జితేంద్రియులమయి తపం బాచరించుచు ధర్మాచరణంబు గావించుచు దండకారణ్యంబున నున్నాము; మమ్మేల హింసించెదరు? ౮

నేను బుషినియోగంబున సాధుహింసకులరును బాపాత్ములరునగు మిమ్ము యుద్ధంబున వధించుటకైయే ధనుర్బాణంబులు ధరించి యిచ్చటికి వచ్చినాను. ౯

దుష్టాత్ములరగు రాక్షసులారా! ఇచ్చటనే నిలువుఁడు; మిమ్ము వధించెదను. పైకిరావలదు. మీకుఁ బ్రాణాపేక్షకలదేని పాఱిపొండు. అని రాముఁడారాక్షసులతోఁ జెప్పెను. ౧౦

బ్రాహ్మణఘాతకులగు నాపదునలువురురాక్షసులు రామునిమాటను విని చేతుల శూలంబులు గ్రాలఁ బరమకుపితులయి యిట్లని పలికిరి. ౧౧

మహాపరాక్రమశాలియగు మాదొర ఖరునికిఁ గోపముగలుగునట్లు గావించినావు కావ్రన నీవె యిప్పుడు యుద్ధంబున మాచే వధింపఁబడినవాఁడవై ప్రాణంబులు విడువంగలవు. ౧౨

నీవొక్కఁడవు యుద్ధంబునఁ బెక్కండ్రమగు మాయెదుట నిలుచుటకేని సమర్థుఁడవుకావు. ఇంకఁ బోరంజాల వని చెప్పనేల? ౧౩

యుద్ధంబునకుఁ రమ్ము. మేము ప్రయోగించు పరిఘశూలపట్టసంబుల హీనపరాక్రముఁడవై ధనుస్సు జాఱవిడిచి ప్రాణంబులు విడువంగలవు. అని యారాక్షసులు రామునితోఁ జెప్పిరి. ౧౪

ఆపదునలువురు రాక్షసులు ఇట్లు చెప్పి కోపం బినుమడింప దుర్జయుఁడగు రామునిమీఁదికిఁ దమచేతిశూలంబుల వేసిరి ౧౫

రాముఁడు ఆపదునాలుగుశూలంబులను గాంచనాలంకృతంబులగు పదునాలుగుబాణంబులచేత నడుమనే ఖండించెను. ౧౬

తతస్తు పశ్చా న్మహాతేజా నారాచా న్సూర్యసన్నిభా న్,
జగ్రాహ పరమక్రుద్ధ శ్చతుర్దశ శిలాశితా న్. ౧౬

గృహీత్వా ధను రాయమ్య లక్ష్యా నుద్దిశ్య రాక్షసా న్,
ముమోచ రాఘవో బాణా న్వజ్రా నివ శతక్రతుః. ౧౭

రుక్మపుఙ్ఖాశ్చ విశిఖా దీప్తా హేమవిభూషితా ఃా,
తే భిత్త్వా రక్షసాం వేగా ద్వక్షాంసి రుధిరాప్లుతా ఃా. ౧౮
వినిష్పేతు స్తదా భూమా న్యమజ్జ న్తాశనిస్వనా ఃా,

తే భిన్నహృదయా భూమా చ్ఛిన్నమూలా ఇవ ద్రుమాః. ౧౯
నిపేతు శ్శోణితార్ద్రాఙ్గా విక్రుతా విగతాసవః,

తా న్ దృష్ట్వా పతితా న్భూమా రాక్షసీ క్రోధమూర్ఛితా. ౨౦
పరిత్రస్తా పున స్తత్ర వ్యసృజ ద్వై భగవస్వనా న్,
సా నదన్తీ మహానాదం జవాచ్ఛూర్పణఖా పునః. ౨౧
ఉపగమ్య ఖరం సా తు కించి త్సంశుష్కశోణితా,
పపాత పున రేవార్తా సనిర్ఘాతేవ సల్లకీ. ౨౨
భ్రాతు స్సమీపే శోకార్తా ససర్జ నినదం ముహుఃా,
సస్వరం ముముచే బాష్పం విషణ్ణ వదనా తదా. ౨౩
నిపాతితా న్ దృశ్య రణే తు రాక్షసా
న్ప్రధావితా శూర్పణఖా పున స్తతః,
వధం చ తేషాం నిఖిలేన రక్షసాం
శశంస సర్వం భగినీ ఖరస్య సా. ౨౪

ఇతి శ్రీమదరణ్యకాండే వింశస్సర్గః.

అంత మహాతేజుఁడగు రాముఁడు పరమకుపితుఁడై సూర్యసమానంబులును జక్కఁగా సానఁబెట్టఁబడి తీక్ష్ణములయి యున్నవియు నగు పదునాలుగు బాణంబులను గ్రహించెను. ౧౬

రాముఁడు అట్లు బాణంబులు గ్రహించి విల్లు వంచి రాక్షసుల నుద్దేశించి దేవేంద్రుఁడు వజ్రంబులం బ్రయోగించునట్లు ఆబాణంబులను వారలపైఁ బ్రయోగించెను. ౧౭

బంగారముతోఁ బూయఁబడిన పింజలుగలవియుఁ గాంతిమంతంబులును గాంచనాలంకృతంబులు నగు నాబాణంబులు వేగంబున నారాక్షసుల వక్షంబులభేదించి నెత్తురుతోఁగూడ నావలికివెడలి పిడుగులుంబోలె భూమిని భేదించుకొని పోయినవి. ౧౮

ఆరాక్షసులు బాణంబులచే బొమ్ములు పగుల నెత్తుటం దోఁగుచు వికృతాకారు లయి ప్రాణంబులు విడిచి ఛిన్నమూలంబు లగు వృక్షంబులుంబోలె నేలం బడిరి. ౧౯

పరమకుపితయగు నాశూర్పణఖ యట్లు మృతులై నేలం బడిన రాక్షసులంజూచి భయమునొంది మఱల నచ్చట భయంకరంబుగా నఱచెను. ౨౦

ఆశూర్పణఖ అట్లు మాటిమాటికి భయంకరంబుగా నఱచుచు వేగంబున ఖరునియొద్దకుఁ బోయి మఱలఁ బరమదుఃఖిత యయి నెత్తురు గొంచెమెండియుండుటంజేసి నిర్వ్యాససహితంబగు నందుగుచెట్టుకైవడి నేలం బడెను.

అట్లు శూర్పణఖ ఖరునిసమీపంబుఁజేరి పలుమాఱు నానావిధంబుల నఱచి దుఃఖితయయి రోదనంబుసేయుచుఁ గన్నీళ్లుఁ విడిచెను. ౨౨

ఖరుని తోడఁబుట్టినదగు శూర్పణఖ యాపదునలుగురు రాక్షసులు యుద్ధంబున హతులగుటం జూచినంతనే యచ్చో నిలువక పదుగత్తి ఖరునియొద్దకుఁబోయి యారాక్షసులందఱు హతులగుటయు మొదలుగా సమాచారమంతయు నతనితోఁ జెప్పెను. ౨౩

ఇది ఇరువదియవసర్గము.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc. No.

ఏకవింశస్సర్గః

స పునర్గ పతితాం దృష్ట్వా క్రోధా చ్ఛూర్పణఖాం ఖరః,
ఉవాచ వ్యక్తయా వాచా తామనర్థా ర్థ మాగతామ్. ౧
మయా త్వదానీం శూరా స్తే రాక్షసా రుధిరాశనాః,
త్వత్ప్రియార్థం వినిర్దిష్టా గ కిమర్థం రుదన్యతే పునః. ౨
భక్తా శ్చై వానురక్తా శ్చ హితా శ్చ మమ నిత్యశః,
ఘ్నన్తోఽపి న నిహన్తవ్యా న న కుర్యుర్వచో మమ. ౩

కి మేత చ్ఛ్రోతు మిచ్ఛామి కారణం యత్కృతే పునః,
హా నాథేతి విరవ్యన్తీ సర్పవల్లుఠసి క్షితౌ. ౪

అనాథవ ద్విలపసి నాథే తు మయి సంస్థితే,
ఉత్తి ష్ఠోత్తిష్ఠ మాభై షీ ర్వ్యక్లబ్యం త్యజ్యతా మిహ. ౫

ఇత్యేవ ముక్తా దుర్ధర్షా ఖరేణ పరిసా న్త్వితా,
విమృజ్య నయనే సాస్రే ఖరం భ్రాతర మబ్రవీత్. ౬

అ స్మిదానీ మహం ప్రాప్తా హృతశ్రవణనాసికా,
శోణితౌఘపరిక్లిన్నా త్వయా చ పరిసా న్త్వితా. ౭
ప్రేషితా శ్చ త్వయా వీర! రాక్షసా స్తే చతుర్దశ,
నిహన్తుం రాఘవం క్రోధా న్మత్ప్రియార్థం సలక్ష్మణమ్. ౮
తే తు రామేణ సామర్షా శ్శూలపట్టసపాణయః,
సమరే నిహతా స్సర్వే సాయకై ర్మర్మ భేదిభిః. ౯

ఇరువదియొకటవసర్గము

ఆఖరుఁడు అట్లు నేలం బడిన శూర్పనఖం జూచి కుపితుఁడై రాక్షస వినాశార్థమువచ్చిన యాశూర్పణఖతో స్పష్టవాక్యంబున నిట్లనిచె ప్పెను. ౧

నేను ఇప్పుడే నీకొఅకు శూరులును రుధిరాహారులు నగు నారాక్షసులం బంపినానే మఱల నేల రోదనము చేసెదవు? ౨

ఆరాక్షసులు ఎల్లప్పుడును నాకు భక్తులయి నాయం దనురాగము గలిగి నాకు మేలుసేయుచుండువారలు. ఎట్టివారినైన శత్రువుల వధింపఁ జాలినవారు. ఎవరికి జయింప నలవిగానివారలు. వారలు నాయాజ్ఞమీఱరు. ౩

అట్లుండఁగా మఱల నిప్పుడువచ్చి "అయ్యో నాథుఁడా!" యని రోదనంబుసేయుచు సర్పముంబోలె నేలం బొరలుచున్నా వే. ఇందులకుఁ గారణ మేమి? చెప్పుము, వినఁగోరెదను. ౪

నేను నాథుఁడ నుండఁగానే నీ వనాథవలె రోదనము సేయుచున్నా వేల? లెమ్ములెమ్ము. భయపడవలదు. దుఃఖము విడువుము. అని ఖరుఁడు శూర్పణఖతోఁ బెప్పెను. ౫

అట్లు ఖరుఁడు నానావిధవచనంబుల ననూనయింప దుర్ధర్షయగు నాశూర్పణఖ కన్నీళ్లం దుడుచుకొని యన్నయగు ఖరుం జూచి యిట్లని చెప్పెను. ౬

ఇప్పుడు నేను ముక్కు చెవులం బోఁగొట్టుకొని నెత్తుటందోఁగుచు నిచ్చటికి రాఁగానే నీవు న న్నూఱడించితివి. ౭

పరాక్రమవంతుఁడవగు ఖరుఁడా! నీవు నాకొఅకుఁ గోపించి రామ లక్ష్మణుల వధించుటకు నాపదునాలుగుర రాక్షసులను బంపినావు. ౮

ఆరాక్షసులందఱు శూలంబులఁ బట్టసంబులంగొని కోపంబున రాముని పైఁ గడర యుద్ధంబున నారాముఁడు మర్మభేదకములగు బాణముల వారల నందఱ వధించెను. ౯

తా న్దృష్ట్వా పతితా న్భూమౌ క్షణే నైవ మహాబలాన్,
రామస్య చ మహత్కర్మ మహాం స్త్రాసోఽభవ న్మమ. ౧౦

అహ మస్తి సముద్విగ్నా విషణ్ణా చ నిశాచర!,
శరణం త్వాం పునఃప్రాప్తా సర్వతో భయదర్శినీ. ౧౧

విషాదనక్రాధృష్యాషితే పరిత్రాసోర్మిమాలిని,
కిం మాం న త్రాయసే మగ్నాం విపులే శోకసాగరే. ౧౨

ఏతే చ నిహతా భూమౌ రామేణ నిశితై శ్శరైః,
యేఽపి మే పదవీం ప్రాప్తా రాక్షసాః పిశితాశనాః. ౧౩
మయి తే యద్యనుక్రోశో యది రక్షస్సు తేషు చ,
రామేణ యది తేశక్తి స్తేజో వాఽస్తి నిశాచర!. ౧౪

దణ్డకారణ్యనిలయం జహి రాక్షసకణ్టకమ్,
యది రామం మమామిత్రం న త్వ మద్య వధిష్యసి. ౧౫
త వైవ చాగ్రతః పాణాం స్త్యక్ష్యామి నిరపత్రపా,
బుద్ధ్యాఽహ మనుపశ్యామి న త్వం రామస్య సంయుగే. ౧౬
స్థాతుం ప్రతిముఖే శక్త స్సబల శ్చ మహాత్మనః,
శూరమానీ న శూర స్త్వం మిథ్యారోపితవిక్రమః. ౧౭
మానుషౌ యౌ న శక్నోషి హన్తుం తౌ రామలక్ష్మణౌ,

రామేణ యది తే శక్తి స్తేజో వాఽస్తి నిశాచర!. ౧౮

క్షణమాత్రముననే యట్టి మహాబలశాలులగు రాక్షసులు నేలం గూలుటయు రాముని యమేయపరాక్రమంబునుంజూడ నాకు మిక్కిలియుఁ భయంబు గలిగినది. ౧౦

ఖరుఁడా! నేను భయంబు నొంది దుఃఖార్తనైయున్నాను. ఎందుఁ జూచినను నాకు భయ మగుచున్నది. కావున మఱల నిన్నే శరణుపొందినాను. ౧౧

దిగులును మొసలితోఁ గూడినదియు భయమను తరంగసమూహముతోఁ గూడినదియుఁ నగు విశాలంబగు దుఃఖసముద్రంబున మునింగి పరితపించుచున్న నన్ను రక్షింపవా యేమి? ౧౨

నావెంబడివచ్చిన మాంసాహారులగు నారాక్షసులనుంగూడ రాముఁడు తీక్ష్ణబాణంబుల వధించి పుచ్చెను. ౧౩

ఖరుఁడా! నీకు నాయందును ఆరాక్షసులయందును బ్రీతిగలిగియుండు నేని నీవు రామునకు సమానముగా బలపరాక్రమంబులుగలవాఁడవేని దండకారణ్యంబున రాక్షసకంటకుఁడగు నారాముని వధింపుము. ౧౪

నీ విప్పుడు నాశత్రువును రాముని వధింపవేని నే నిట్లు ముక్కుఁ జెవులుపోఁగొట్టుకొని సిగ్గులేనిదానవై నీయెదుటనే ప్రాణంబులు విడిచెదను.

నీవు సైన్యంబులతోఁ గూడినవాఁడవయ్యు యుద్ధంబున నపరిమేయ పరాక్రమశాలియగు రాముని యెదుట నిలువఁ జాలవని నాబుద్ధికిఁ దోఁచుచున్నది. ౧౫

మనుష్యులగు నారామలక్ష్మణుల వధింపఁజాలకున్నావు కావున నీ వెంత మాత్రము ఖరుఁడవుకావు అయినను బొంకులమాటలచే నేను ఖరుఁడఁ నని చెప్పుకొని మహాపరాక్రమశాలియగు ఖరుఁడువలె నభినయించుచున్నావు. ౧౬

వంశమును జెఱుపఁబుట్టినట్టి ఖరుఁడా! నీవు రామునంతటి బలపరా

దణ్డకారణ్యనిలయం జహి తం కులపాంసన!,

నిస్సత్త్వా స్వాల్పవీర్యస్య వాస త్తే దృశ స్త్రీహా. ౧౯
అపయాహి జనస్థానా త్త్వరిత స్సహబాన్ధవః,

రామతేజోఽభిభూతో హి త్వం క్షిప్రం వినశిష్యసి. ౨౦

స హి తేజస్సమాయుక్తో రామో దశరథాత్మజః,
భ్రాతా చాస్య మహావీర్యో యేన చాస్తి విరూపితా. ౨౧

ఏవం విలప్య బహుశో రాక్షసీ వితతోదరీ,
కరాభ్యా ముదరం హత్వా రురోద భృశదుఃఖితా. ౨౨

ఇతి శ్రీమదరణ్యకాణ్డే ఏకవింశస్సర్గః.

ద్వావింశస్సర్గః.

ఏవ మాధర్షిత శ్శూర శ్శూర్పణఖ్యా ఖర స్తదా,
ఉవాచ రక్షసాం మధ్యే ఖరః ఖరతరం వచః. ౧
తవావమానప్రభవః క్రోధోఽయ మతులో మమ,
న శక్యతే ధారయితుం లవణామ్భ ఇవోత్థితమ్. ౨

న రామం గణయే వీర్యా న్మానుషం క్షీణజీవితమ్,
ఆత్మదుశ్చరితైః ప్రాణా న్హాతో యోఽద్య విమోక్ష్యతి. ౩
బాష్ప స్సంహ్రియతా మేష సంభ్రమశ్చ విముచ్యతామ్,
అహం రామం సహ భ్రాత్రా నయామి యమసాదనమ్. ౪

క్రమంబులు గలవాఁడవేని దండకారణ్యంబున నివసింపుచున్న రాముని వధింపుము. ౯౮

దుర్బలుఁడవు స్వల్పపరాక్రముఁడవు నగు నీవు భయంకరంబగు నీజనస్థానంబున నుండఁదగవు; కాఁబట్టి బంధుసహితంబుగా వేగంబున నిచ్చటనుండి పొమ్ము. ౯౯

లేనియెడ నీవు రాముని తేజంబునఁ బరాజితుఁడవై నాశంబు నొందుదువు. ౧౦౦

దశరథమహారాజుకుమారుఁడగు నారాముఁడు మహాతేజుఁడు. నన్ను విరూపముగాఁ జేసినయతనితమ్ముఁడు లక్ష్మణుఁడును మహాపరాక్రమశాలి అని శూర్పణఖ ఖరునితోఁ జెప్పెను. ౧౦౧

పెద్దకడుపుగల యాశూర్పణఖ యిట్లు నానావిధంబుల విలపించి యాతదుఃఖంబు మఱియు వృద్ధినొందఁ జేతులతో నుదరంబు మోఁదికొనుచు రోదనంబు గావించెను. ౧౦౨

ఇది ఇరువదియొకటవసర్గము.

ఇరువది రెండవసర్గము

శూరుఁడగుఖరుఁడు ఇట్లు శూర్పణఖ రాక్షసులనడుమఁ దన్నువమానింప దారుణాకారుఁడై భయంకరం బగువాక్యంబున నిట్లని పలికెను. ౧

నీకుఁ గలిగినయవమానముచే నా కిప్పుడు మితిలేనికోపము గలిగినది; ప్రళయకాలమునందుఁ బొంగినసముద్రజలమువలె దాని నిప్పుడు నిలుప నలవిగాదు. ౨

మనుష్యుఁడును నహ్లాయంవునగురాముని పరాక్రమంబు నేనెంతమాత్రము సరకుసేయను. అతఁడు తాను గావించినదుష్టకార్యంబులకు ఫలముగానిప్పుడు ప్రాణంబు విడువఁబోవుచున్నాఁడు. ౩

కన్నీరు తుడుచుకొనుము. భయంబు విడువుము. నేను రాముని నతని తమ్ముని లక్ష్మణుని యమపురికిం బంపెదను. ౪

పరశ్వథహత స్యాద్య మన్దప్రాణస్య సంయుగే,
రావణస్య రుధిరం రక్త మిష్ణం పాస్యసి రాక్షసి!. ౫

సా ప్రహృష్టా వచ శ్శ్రుత్వా ఖరస్య వదనా చ్చ్యుతమ్,
ప్రశశంస పున ర్హర్ష్యా ద్భ్రాతరం రక్షసాం వరమ్. ౬
తయా పరుషితగ పూర్వం పున రేవ ప్రశంసితః,
అబ్రవీ ద్దూషణం నామ ఖర స్సేనాపతిం తదా. ౭
చతుర్ద్దశ సహస్రాణి మమ చిత్తానువర్తినామ్,
రక్షసాం భీమవేగానాం సమరే ష్వనివర్తినామ్. ౮
నీలజీమూతవర్ణానాం ఘోరాణాం క్రూరకర్మణామ్,
లోకహింసావిహారాణాం బలినా ముగ్ర తేజసామ్. ౯
తేషాం శార్ద్దూలదర్పాణాం మహాస్యానాం మహౌజసామ్,
సర్వోద్యోగ ముదీర్ణానాం రక్షసాం సౌమ్య! కారయ. ౧౦

ఉపస్థాపయ మే శీఘ్రం రథం సౌమ్య! ధనూంషి చ,
శరాం శ్చిత్రాం శ్చ ఖడ్గాం శ్చ శక్తీశ్చ వివిధాశ్శితాః. ౧౧
అగ్రే నిర్యాతు మిచ్ఛామి పౌలస్త్యానాం మహాత్మనామ్,
వధార్థం దుర్వినీతస్య రామస్య రణకోవిదః. ౧౨

ఇతి తస్య బ్రువాణస్య సూర్యవర్ణం మహారథమ్,
సదశై ్వ శ్శబలై ర్యుక్త మాచచక్షేఽథ దూషణః. ౧౩

తం మేరుశిఖరాకారం తప్తకాఞ్చనభూషణమ్,
హేమచక్ర మసంబాధం వైడూర్యమయకూబరమ్. ౧౪
మత్తై ర్యుక్త పుష్పోర్ద్ధిమై శ్శైలై శ్చన్ద్రిసూరై ర్యశ్చకాఞ్చనైః,

శూర్పణఖా! నేను యుద్ధంబున నల్పాయువగు రాముని గుణారంబున వధించెదను. అంత నీవు రాముని వేఁడినెత్తురుం ద్రావఁగలవు. అని ఖరుఁడు శూర్పణఖతోఁ జెప్పెను. ౫

ఆశూర్పణఖ ఖరుఁడు చెప్పినమాటనువినిసంతోషించి అవ్యవస్థితచిత్త యగుటవలన రాక్షసశ్రేష్ఠుఁడగు ఖరుని మఱలఁ బ్రశంసించెను. ౬

అట్లు శూర్పణఖ మొదట దూషించి వెనుక మఱలఁ బొగడినపిమ్మట ఖరుఁడు సేనానాయకుఁడగు దూషణుం జూచి యిట్లని చెప్పెను. ౭

నామనస్సుప్రకారము నడచువారలును భయంకరవేగులును యుద్ధంబుల వెనుదీయనివారలును మేఘవర్ణులును భయంకరాకారులును క్రూరకర్ములును లోకహింసకులును బలవంతులును మహాతేజులు నగు రాక్షసులు పదునాలుగు వేలమంది యున్నారు. ౮,౯

సౌమ్యుఁడవగు దూషణుఁడా! పెద్దపులులకుంబోలె దర్పముగలవార లును వికృతముఖులును మహాబలశాలురును గర్వితులునగు నా రాక్షసులకు యుద్ధమునకుఁ గావలసినప్రయత్నములన్నియుఁ గావింపుము. ౧౦

సౌమ్యుఁడవగు దూషణుఁడా! మఱియు నారథంబును ధనుస్సులను నానావిధంబులగు బాణంబులను ఖడ్గంబులను శక్తులను శిక్షింబునం దెమ్ము.

యుద్ధంబునం బండితుఁడ నగునేను దుష్టుఁడగు రాముని వధించుటకు మహత్తులగు పౌలస్త్యులలో నందఱికన్న ముందుపోవవలయు ననియున్నాను. అని ఖరుఁడు దూషణునితోఁ జెప్పెను. ౧౨

అట్లు ఖరుఁడు చెప్పుచుండఁగానే దూషణుఁడు సూర్యవర్ణంబును నానావర్ణంబు లగు నుత్తమాశ్వంబుగలదియు నగు మహారథం బాయుక్తం బయ్యెనని చెప్పెను. ౧౩

అంత ఖరుఁడు కోపంబున మేరుశిఖరాకారంబును గాంచనాలంకృ తంబును బంగారుచక్రంబులుగలదియు విశాలంబును వైడూర్యమణితోఁ జేయఁబడిన నొగ గలదియు బంగారపుతోఁ జేయఁబడినవియు మంగళకరం

వజ్రవైడూర్యపక్షిసంఘైశ్చ తారాభి రభిసంవృతమ్. ౧౫
ధ్వజనిస్త్రింశసంపన్నం కిఙ్కిణీకవిరాజితమ్,
సదశ్వయుక్తం సోఽ మర్షా దారురోహ ఖరో రథమ్. ౧౬

నిశామ్య తు రథస్థం తం రాక్షసా భీమవిక్రమాః,
తస్థు స్సంపరివా ర్యైనం భూషణం చ మహాబలమ్. ౧౭
ఖర స్తు తాన్మహాసత్వా న్ఘోరవర్మాయుధధ్వజాన్,
నిర్యాతే త్యబ్రవీ ద్దృష్ట్వా రథస్థ స్సర్వరాక్షసాన్. ౧౮

తత స్తద్రాక్షసం సైన్యం ఘోరవర్మాయుధధ్వజమ్,
నిర్జగామ జనస్థానా న్మహానాదం మహాజవమ్. ౧౯

ముద్గరైః పట్టసై ర్భీమై స్సుతీక్ష్ణై శ్చ పరశ్వధైః,
ఖడ్గై శ్చక్రైశ్చ హస్తైర్వా ధిజమానైశ్చ తోమరైః. ౨౦
శక్తిభిః పరిఘై ర్ఘోరై రతిమాత్రై శ్చ కార్ముకైః,
గదాసిముసలై ర్వ్యాప్తా ర్దృహీతైర్భీమదర్శనైః. ౨౧
రాక్షసానాం సుఘోరాణాం సహస్రాణి చతుర్దశ,
నిర్యాతాని జనస్థానా త్తరచిత్తానువర్తినామ్. ౨౨
తాం స్తథాభిద్రవతో దృష్ట్వా రాక్షసా న్భీమవిక్రమాన్,
ఖరస్యాపి రథః కించి జ్జగామ తదనన్తరమ్. ౨౩
తత స్తాఞ్ఛబలా నశ్వాం స్తప్తకాఞ్చనభూషితాన్,
ఖరస్య మతి మాజ్ఞాయ సారథి స్సమచోదయత్. ౨౪
స చోదితో రథ శ్శీఘ్రం ఖరస్య రిపుఘాతినః,
శబ్దేనాపూరయామాస దిశ శ్చ ప్రదిశ స్తదా. ౨౫

బులునగు మత్స్యంబులతోను పుష్పంబులతోను వృక్షంబులతోను బర్వతంబులతోను జంద్రసూర్యబింబములతోను బక్షులతోను నక్షత్రంబులతోనుఁ గూడినదియు ధ్వజఖడ్గసంయుతంబును జిఱుగంటలతోఁ నొప్పుచున్నదియు నుత్తమాశ్వసమేతంబు నగు మహారథంబు నారోహించెను. ౧౪-౧౬

భయంకరమగు పరాక్రమముగలరాక్షసులు ఖరుఁడు రథంబు నారోహించినంతనే యతనిని మహాబలుఁడగు దూషణునిఁ బరివేష్టించి నిలిచిరి. ౧౭

ఖరుఁడును రథంబుననుండి మహాధనుర్ధరులును భయంకరకవచాయుధధారులును ధ్వజంబులు పట్టుకొనియున్నవారలు నగు నారాక్షసుల నందఱం జూచి బయలుదేఱుఁడని యాజ్ఞాపించెను. ౧౮

అంత గొప్పగొప్పకవచంబులను ఆయుధంబులను ధరించియున్న రాక్షసులతోఁ గూడినదియుఁ బతాకాసమన్వితంబునగు నారాక్షససైన్యము మహాధ్వని గదుర మహావేగంబున జనస్థానంబుననుండి వెడలినది. ౧౯

భయంకరాకారంబులగు ముద్గరంబులు పట్టిసంబులు శూలంబులు గొడ్డళ్లు ఖడ్గంబులు చక్రంబులు తోమరంబులు శక్తులు పరిఘంబులు ధనువులు గదలు ముసలంబులు వజ్రంబులు మొదలగు నాయుధంబుల ధరించిన వారలును పరమభయంకరాకారులును ఖరునాజ్ఞ చొప్పున నడచువారలునగు రాక్షసులు పదునాలుగువేలమంది జనస్థానంబుననుండి రాముని పైకి యుద్ధంబు సేయఁ బోయిరి. ౨౦-౨౨

భయంకరపరాక్రములగు నారాక్షసులు బయలుదేఱిపోవుటంజూచి దాని గొంచెముసేపుక ఖరునిరథంబు వెడలినది. ౨౩

అంత సారథి ఖరునియభిప్రాయం బెఱింగి కాంచనాలంకృతంబులును చిత్రవర్ణంబులు నగు నశ్వంబుల శీఘ్రంబుగాఁ దోలెను. ౨౪

అప్పుడు సారథి శత్రువుల వధించునట్టి ఖరునిరథంబును వేగంబునం దోలఁగానే యారథధ్వనికి దిక్కులును విదిక్కులును నిండినవి. ౨౫

ప్రవృద్ధ మస్యా స్తు ఖరః ఖరస్వనో
రిపో ర్వధార్థం త్వరితో యథాఽన్తకః,
అచూచుద త్సారథి మున్నద న్ఘనం
మహాబలో మేఘ ఇ వాశ్మవర్ష వాన్. అ

ఇతి శ్రీమదరణ్యకాండే ద్వావింశస్సర్గః.

త్ర యో వి ం శ స్స ర్గః

తస్మి న్ప్ర యాతే బలే ఘోర మశివం శోణితోదకమ్.
అభ్యవర్ష న్మహా మేఘ స్తుములో గర్దభారుణః. ౧

నిపేతు స్తురగా స్తస్య రథయుక్తా మహాజవాః,
సమే పుష్పచితే దేశే రాజమార్గే యదృచ్ఛయా. ౨

శ్యామం రుధిరపర్యన్తం బభూవ పరివేషణమ్,
అలాతచక్ర ప్రతిమం పరిగృహ్య దివాకరమ్. ౩
తతో ధ్వజ ముపాగమ్య హేమదణ్డం సముచ్ఛ్రితమ్,
సమాక్రమ్య మహాకాయ స్తస్థౌ గృధ్ర స్సుదారుణః. ౪
జనస్థానసమీపే తు సమాగమ్య ఖరస్వనాః,
విస్వరా స్సువిధాం శ్చక్రు ర్గాంసాదా మృగపక్షిణః. ౫
వ్యాజహ్రు శ్చ ప్రదీప్తాయాం దిశి వై భైరవస్వనమ్,
అశివం యాతుధానానాం శివా ఘోరా మహాస్వనాః. ౬

ప్రభిన్నగిరిసంకాశా స్తోయశోణితధారిణః,
ఆకాశం త దనాకాశం చక్రు ర్బిమా వలాహకాః. ౭

మహాబలుఁడగు ఖరుఁడు అంతకంతకుఁ గోపం బగ్గలంబుగా శత్రువ ధార్థమయి యముండుఁబోలెఁ జూపట్టుచు ఘాళ్లివానగురియు మహామేఘుంబు కరణి భయంకరనాదంబున గర్జించుచు సారథినిరథంబును వేగమునం దోల నాజ్ఞాపించెను. ౬౬

ఇది యిరువదిరెండవసర్గము.

ఇరువదిమూఁడవసర్గము

రాక్షససేన జనస్థానంబుననుండి వెడలఁగానే గర్దభంబువలె ధూసర వర్ణంబగు మహామేఘము ఆసైన్యముపై నమంగళకరంబగు రక్తజలంబుఁ గురిసెను. ౧

అతని రథంబునకుఁ బూన్చియున్న మహావేగంబులగు గుఱ్ఱంబులు సమభూమియుఁ బూలు చల్లియున్నదియునగు రాజమార్గంబున వైవగతిచేఁ బడినవి. ౨

సూర్యునిచుట్టును నల్లనిదియు నంచునందుమాత్రము రక్తవర్ణంబును జక్రాకారంబగు కొఱివివలె నున్నదియు నగు పరివేషంబు కలిగినది. ౩

అంత మహాకాయంబును భయంకరంబు నగు నొకగద్ద బంగారు దండంబు గలదియుఁ నత్యున్నతంబు నగు ధ్వజంబు నాక్రమించి నిలిచెను. ౪

మాంసభక్షకంబులగు మృగపక్షులు జనస్థానసమీపంబునంజేరి నానా విధంబులుగ వికృతంబుగా నఱచినవి. ౫

నక్కలు సూర్యుఁడు వెలుంగుదిక్కునంజేరి భయంకరంబులయి పేరెలుంగున రాక్షసుల కమంగళసూచకం బగునట్లు అఱచినవి. ౬

పగిలినపర్వతంబులతో సమానములును భయంకరములునగు మేఘములు నెత్తురువంటిజలమును వర్షించుచు నాకాశమంతయుఁ నిరవకాశము గావించినవి. ౭

బభూవ తిమిరం ఘోర ముద్ధతం రోమహర్షణమ్,
దిశో వా విదిశో వాపి నచ వ్యక్తం చకాశిరే. ౬
ప్రతిజార్ధ్రిసవర్ణాభా సన్ధ్యా కాలం వినా బభౌ,

ఖరస్యాభిముఖా నేదు స్తదా ఘోరమృగాః ఖగాః. ౮
కఙ్కగోమాయుగృధ్రాశ్చ చుక్రుశు ర్భయశంసినః,

నిత్యాశుభకరా యుద్ధే శివా ఘోరనిదర్శనాః. ౧౦
నేదు ర్బలస్యాభిముఖం జ్వాలోద్గారిభి రాననైః,

కబన్ధః పరిఘూభాసో దృశ్యతే భాస్కరాన్తికే. ౧౧

జగ్రాహ సూర్యం స్వర్భాను రపర్వణి మహాగ్రహః,

ప్రవాతి మారుత శ్శీఘ్రం నిష్ప్రభోఽభూ ద్దివాకరః. ౧౨

ఉల్కాశ్చాపి సనిర్ఘాతా నిపేతు ర్ఘోరదర్శనాః,

ప్రచచాల మహీ సర్వా సశైలవనకాననా,

భయంకరంబును అధికంబును రోమహర్షణంబునగు చీఁకటి క్రమ్మినది. దిక్కులుగాని విదిక్కులుగాని యెంతమాత్రము ప్రకాశింపకుండినవి. ౯

సంధ్యాకాలము రాకమున్నే నెత్తురువంటి వర్ణముగల సంధ్య యడరినది.

అప్పుడు భయంకరములగు క్రూరమృగంబులును బక్షులును రాపులుఁ గులును నక్కలును గద్దలును భరుని కెదురు మోఁగమయి భయంబు గలుగుట సూచింపుచు నఱచినవి. ౮

యుద్ధంబునఁ దప్పక యమంగళంబుగలిగించునట్టి సాన్నిధ్యంబుగలవియుం భయంకరమయిన యాపదను గలిగించునవియఁనగు నక్కలు సైన్యమున కభిముఖముగా వక్త్రంబుల నగ్నిజ్వాలలు గదుర నఱచినవి. ౧౦

సూర్యుని సమీపంబున నినుపగుదియవంటి నల్లనిమనిషి మొండెము ఒకటి చూపట్టినది. ౧౧

రాహువు పూర్ణిమగాని యమావాస్యగాని కానికాలమునందు సూర్యుని గ్రసించెను.

వాయువు మహావేగంబునఁ బ్రతికూలంబుగా వీచెను. సూర్యుఁడు కాంతివిహీనుఁ డయ్యెను. ౧౪

పట్టపగటనే నక్షత్రంబులు మిడుఁగుఱుఁ బురువులుఁబోలె నుదయించినవి.

ఆ సమయమునందుఁ దామరకొలంకులు మత్స్యములును జలపక్షులును జలంబుల నడంగి యొండినకమలంబులతోఁ గాంతిహీనంబులయి యుండినవి; వృక్షంబులఁ బుష్పఫలంబులు లేకుండినవి. ౧౩

ఆరాక్షససేనయందు గాలిలేకయే మేఘంబువలె భూసరవర్ణమగు దుమ్ము రేఁగినది. గోరువంకలు వీచి కూచి యని పరుషంబుగాఁ గూయుచుండినవి. ౧౪

చూపరులకు భయంకరంబుగా మహాకాంతితోఁ బిడుగులు పడినవి. పర్వతంబులతోను వనంబులతోనుం గూడ భూమియంతయుఁ జలనంబు నొందినది. ౧౫

ఖరస్య చ రథస్థస్య నర్దమానస్య ధీమతః. ౧౬
ప్రకమ్పిత భుజ స్సవ్య స్సవ్య శ్చ స్కావసజ్జత,
సాస్రా సంపదన్తే దృష్టిః పశ్యమానస్య సర్వతః. ౧౭
లలాటే చ రుజా జాతా నచ మోహో న్యవర్తత,

తాం తస్యమాహ్య మహోత్పాతా నుత్థితా న్రోమహర్షణాన్.
అబ్రవీ ద్రాక్షసాం తస్యా స్సమీహసం తస్య ఖర స్తదా,
మహోత్పాతా నిమాం తస్యా నుత్థితా న్ఘోరదర్శనాన్. ౧౯
న చిన్తయామ్యహం వీర్యా ద్బలవా న్దుర్బలా నివ,

తా రా అపి శరై స్తీక్ష్ణై పాతయామి నభఃస్థలాత్. ౨౦
మృత్యుం మరణధర్మేణ సంక్రుద్ధో యోజయామ్యహమ్,
రాఘవం తం బలోత్సిక్తం భ్రాతరం చాస్య లక్ష్మణమ్. ౨౧
అహత్వా సాయకై స్తీక్ష్ణై ర్నైపావర్తిత ముత్సహే,
సకామా భగినీ మేఽస్తు పీత్వా తు రుధిరం తయోః. ౨౨
యస్నిమిత్త స్తు రామస్య లక్ష్మణస్య విపర్యయః,

న క్వచి త్ప్రాప్తపూర్వో మే సంయుగేషు పరాజయః. ౨౩
యుష్మాక మేత త్ప్రీత్యర్థం నానృతం కథయా మ్యహమ్,
దేవరాజ మపి క్రుద్ధో మత్తై రావతయాయినమ్. ౨౪
వజ్రహస్తం రణే హన్యాం కిం పున స్తై కుమానుషై,

సా తస్య గర్జితం శ్రుత్వా రాక్షసస్య మహాచమూః. ౨౫
ప్రహర్ష మతులం లేభే మృత్యుపాశావపాశితా,

రథంబుపైఁ గూర్చుండి గర్జించుచున్న బుద్ధిమంతుఁడగు ఖరుని యెడమభుజం బదరినది. అతనికంఠధ్వనియు డగ్గుత్తికతోఁ దడఁబడసాగినది. ౧౬

ఖరుఁడును నాలుగుప్రక్కలఁ జూచినప్పుడు నిక్కినిమిత్తముగా కన్నులలో నీళ్లుగాఁజినది. అతనికి నెత్తియం దొకవిధమయిన వికారముగలిగినది. అట్లయినను అతఁడు యుద్ధంబుసేయవలెనను తన యజ్ఞానమును వదలఁడయ్యె. ౧౭

అప్పుడు ఖరుఁడు భయంకరములగు నాయుత్పాతంబు లుదయించుటం గని పకపకనవ్వుచు రాక్షసుల నందఱం జూచి యిట్లని చెప్పెను. ౧౮

ఇప్పు డుదయించునట్టి భయంకరంబులగు నీ మహోత్పాతంబులను నేను బరాక్రమబలంబున బలవంతుఁడు బలహీనులంబోలె నెంతమాత్రము సరకుసేయను. ౧౯

నేను గోపించినయెడఁ దీక్ష్ణబాణంబులనక్షత్రములనుం గూడ నాకాశం బుననుండిపడఁద్రోయుదును. మృత్యువునకుం గూడ మరణంబు గలిగింతును. ౨౦

నేను గఱకుబాణంబుల బలగర్వితుఁడగు రాముని అతనితమ్ముని లక్ష్మణుని వధింపక మఱలివచ్చుటలేదు. ౨౧

నా చెల్లెలు శూర్పణఖయు నారామలక్ష్మణుల రుధిరంబు ద్రావి తన కోరిక నీడేర్చుకొనుఁగాక. ఆబిడకొఱకే గదా యిప్పు డా రామలక్ష్మణులకు నాశంబు వాటిల్లునది. ౨౨

ఇదివఱకు నాకెప్పుడును ఎందును యుద్ధంబునఁ బరాజయంబు గలిగినది లేదు. ఇది మీకును జక్కఁగాఁ దెలిసినదేగదా! నే నబద్ధముఁ జెప్పలేదు. ౨౩

నేను గోపింతునేని యుద్ధంబున మదించిన యైరావతమువైఁ గూర్చుండిన వజ్రహస్తుఁడగు దేవేంద్రునేని వధించిపుత్తును. ఇంక నా కుత్సితంపు మనుష్యులగు రామలక్ష్మణుల విషయమయి చెప్పనేల? అని ఖరుఁడు రాక్షసులతోఁ జెప్పెను. ౨౪

ఆ సేనలోని రాక్షసులందఱు ఖరునిమాటను విని మృత్యుపాశవశంగతులు కావునఁ బరమసంతోషంబు నొందిరి. ౨౫

సమీాయుశ్చ మహాత్మానో యుద్ధదర్శనకాఙ్క్షిణః. 26
ఋషయో దేవగన్ధర్వాః సిద్ధాశ్చ సహ చారణైః,
సమేత్య చోచుస్సహితా స్తేఽన్యోన్యం పుణ్యకర్మణః. 27

స్వస్తి గోబ్రాహ్మణేభ్యోఽస్తు లోకానాం యేఽభిసఙ్గతాః,

జయతాం రాఘవస్సంఖ్యే పౌలస్త్యాన్ రజనీచరాన్. 28
చక్రవాస్తో యథా యుద్ధే సర్వాన్సురపుఙ్గవాన్,

ఏతచ్చాన్యచ్చ బహవో బ్రువాణాః పరమర్షయః. 29
జాతకౌతూహలా స్తత్ర విమానస్థా శ్చ దేవతాః,
దదృశు ర్వాహినీం తేషాం రాక్షసానాం గతాయుషామ్. 30
రథేన తు ఖరో వేగా దుగ్రసైన్యో వినిస్సృతః,
తం దృష్ట్వా రాక్షసం భూయో రాక్షసా శ్చ వినిస్సృతాః. 31
శ్యేనగామీ పృథుగ్రీవో యజ్ఞశత్రు ర్విహఙ్గమః,
దుర్జయః కరవీరాక్షః పరుషః కాలకార్ముకః. 32
మేఘమాలీ మహామాలీ సర్వాస్యో రుధిరాశనః,
ద్వాదశైతే మహావీర్యాః ప్రతస్థు రభితః ఖరమ్. 33
మహాకపాలః స్థూలాక్షః ప్రమాథీ త్రిశిరా స్తథా,
చత్వార ఏతే సేనాన్యో దూషణం పృష్ఠతో యయుః. 34
సా భీమవేగా సమరాభికామా
మహాబలా రాక్షసవీరసేనా,
తౌ రాజపుత్త్రౌ సహసాభ్యుపేతా
మాలా గ్రహాణామివ చన్ద్రసూర్యౌ. 35

ఇతి శ్రీమదరణ్యకాణ్డే త్రయోవింశస్సర్గః.

మహోత్సులగు ఋషులును దేవతలును గంధర్వులును సిద్ధులును చారణులును యుద్ధంబుఁ జూడఁగోరి యచ్చటికి వచ్చిరి. ౨౬

పుణ్యకర్ములగు నా దేవర్షి గంధర్వచారణులు అచ్చటికి వచ్చి యొక్కటిగాఁ జేరి యొండొరులతో నిట్లని చెప్పుకొనిరి.

గోబ్రాహ్మణులకును ఎవ్వరు లోకహితంబుఁ గోరువారలో అట్టి మహోత్సులకును మంగళంబు గలుగుఁగాక. ౨౭

చక్రపాణియగు విష్ణుఁడు యుద్ధంబున నసురులనందఱను జయించి నట్లు రాముఁడు యుద్ధంబునఁ బులస్త్యవంశంబునం బుట్టిన రాక్షసుల నందఱను జయించుఁగాక. అని దేవర్షి గంధర్వాదులు చెప్పుకొనిరి. ౨౮

యుద్ధంబుఁ జూచు వేడుకతోఁగూఁడిన యమ్మహర్షులును దేవతలును విమానారూఢులయి గోబ్రాహ్మణులకు మంగళంబు గలుగుఁగాక యని మొదలగు మాటలఁ జెప్పుకొనుచు గతాయుష్కులగు నా రాక్షసుల నేనం జూచిరి.

భయంకరంబగు సైన్యముగల ఖరుఁడు రథము నెక్కి వేగంబున వెడలెను. ౩౨

అతఁడు వెడలుటం జూచి రాక్షసు లందఱు వెడలిరి. ౩౩

శ్యేనగామియుఁ బృథుగ్రీవుఁడును యజ్ఞశత్రుఁడును విహంగముఁడును దుర్జయుఁడును గరవీరాక్షుఁడును బరుషుఁడును గాలకార్ముకుఁడును మేఘమాలియు మహామాలియు సర్పముఖుఁడును రుధిరాశనుండు ననుమహోపరాక్రములగు నీపండ్రెండుగురు రాక్షసులు ఖరునింబరివేష్టించి వెడలిరి. ౩౪, ౩౫

మహాకపాలియు స్థూలాక్షుఁడును ప్రమాథియుఁ ద్రిశిరుండును నీనలువురు సేనానాయకులు దూషణునిం బరివేష్టించి తరలిరి. ౩౬

భయంకరవేగులును మహాబలశాలులునగు నారాక్షసవీరులందఱు యుద్ధోత్సాహమొప్ప నంగారకాదిగ్రహములు చంద్రసూర్యులం బొందునట్లు ఆ రామలక్ష్మణులయొద్దకుఁ బోయిరి. ౩౭

ఇది ఇరువదిమూఁడవ సర్గము.

చతుర్వింశస్సర్గః

ఆశ్రమం ప్రతియాతే తు ఖరే ఖరపరాక్రమే,
తా నే వోత్పాతికా న్రామ స్సహ భ్రాత్రా దదర్శ హ. ౧

తా నుత్పాతా న్సహాఘోరా నుత్థితా న్రోమహర్షణాన్,
ప్రజానా మహితాన్ దృష్ట్వా వాక్యం లక్ష్మణ మబ్రవీత్. ౨

ఇమా న్పశ్య మహాబాహో! సర్వభూతాపహారిణాః,
సముత్థితా న్సహోత్పాతాన్ సంహర్తుం సర్వరాక్షసాన్. ౩

అమీ రుధిరధారా స్తు విసృజన్తః ఖరస్వనాః,
వ్యోమ్ని మేఘా వివర్తన్తే పరుషా గర్దభారుణాః. ౪

సధూమాశ్చ శరా స్సర్వే మమ యుద్ధాభినన్దినః,
రుక్మపృష్ఠాని చాపాని వివేష్టన్తే చ లక్ష్మణ!. ౫

యాదృశా ఇహ కూజన్తి పక్షిణో వనచారిణాః,
అగ్రతో నో భయం ప్రాప్తం సంశయో జీవితస్య చ. ౬

సంప్రహార స్తు సుమహా న్భవిష్యతి న సంశయః,
అయ మాఖ్యాతి మే బాహు స్స్ఫురమాణో ముహుర్ముహుః.
సన్నికర్షే తు న జ్యాయ! జయం శత్రోః పరాజయమ్,

సప్రభం చ ప్రసన్నం చ తవ వక్త్రం హి లక్ష్యతే. ౮
ఉదగ్రాణాం హి యుద్ధాగ్రం యేషాం భవతి లక్ష్మణ!,
నిష్ప్రభం వదనం తేషాం భవత్యాయుఃపరిక్షయః. ౯

ఇఱువదినాలవసర్గము

భయంకరంబగు పరాక్రమంబుగల ఖరుఁడు రాముని యాక్రమంబునకుఁ బయనం బగుచుండ రాముఁడు లక్ష్మణునితోఁ గూడ మున్నుదాహరింపఁబడిన యుత్పాతంబులనే గాంచెను. ౧

రాముఁడు మహాభయంకరంబులును రోమహర్షణంబులును జనులకుఁ గీడుగావించునవియు నగునట్టి యుత్పాతంబులు పొడసూపుటం గని లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. ౨

మహాబాహుఁడ వగు లక్ష్మణుఁడా! సమస్తరాక్షసులను సంహరించుటకై సర్వభూతభయంకరంబులగు నీ మహోత్పాతంబులు పొడసూపినవి. చూడుము.

పరుషములు గార్ధభవర్ణములు నగు నీ మేఘుంబులు రక్తధారలు వర్షింపుచు మహాధ్వనిగలుగునట్లు గర్జించుచు నాకాశంబునఁ దిరుగుచున్నవి. ౩

లక్ష్మణుఁడా! నాబాణము లన్నియు పొగరాజుచు యుద్ధంబుఁ గోరుచున్నవి. కాంచనాలంకృతంబులగు నాధనుస్సులు యుద్ధోత్సాహంబున నాతురంబు లయి పొరలుచున్నవి. ౪

ఇప్పుడు కూయంచుండునట్టి వనచరపక్షులం చూడఁగా ముందు మనకు భయంబును బ్రాణసంశయంబును గలుగునని తోఁచుచున్నది. ౫

మహాయుద్ధంబు మాత్రము జరుగును. ఇందుకు సందేహములేదు. నా దక్షిణభుజము మాటికి మాటికి స్ఫురించుచుండుటవలనఁ దెలియవచ్చినది.

శూరుఁడవగు లక్ష్మణుఁడా! ఇఁక శీఘ్రంబునఁ మనకు జయంబును గలుగును.

నీముఖంబును గాంతిమంతంబును బ్రసన్నంబునుగాఁ జూపట్టుచున్నది.

లక్ష్మణుఁడా! యుద్ధము వచ్చినప్పుడు ఎవ్వరిముఖము కాంతిహీన మగునో వారలకుం బ్రాణహాని కలుగును. ౬

రక్షసాం నర్దతాం ఘోర శ్ర్రూయతే చ మహాధ్వనిః,
ఆహతానాం చ భేరీణాం రాక్షసైః క్రూరకర్మభిః. ౧౦
అనాగతవిధానం తు కర్తవ్యం శుభ మిచ్ఛతా,
ఆపదం శఙ్కమానేన పురుషేణ విపశ్చితా. ౧౧

తస్మాద్గృహీత్వా వైదేహీం శరపాణి ర్ధనుర్ధరః,
గుహా మాశ్రయ శైలస్య దుర్గాం పాదపసంకులామ్. ౧౨
ప్రతికూలితు మిచ్ఛామి న హి వాక్య మిదం త్వయా,
శాపితో మమ పాదాభ్యాం గమ్యతాం వత్స! మా చిరమ్. ౧౩
త్వం హి శూర శ్చ బలవా న్హన్యా హ్యేతా న్న సంశయః,
స్వయం తు హన్తు మిచ్ఛామి సర్వా నేవ నిశాచరాన్. ౧౪

ఏవ ముక్త స్తు రామేణ లక్ష్మణ స్సహ సీతయా,
శరా నాదాయ చాపం చ గుహాం దుర్గాం సమాశ్రయత్. ౧౫
తస్మి న్ప్రవిష్టే తు గుహాం లక్ష్మణే సహ సీతయా,
హన్త! నిర్ఋత మిత్యుక్త్వా రామః కవచ మావిశత్. ౧౬

స తేనాగ్నినికాశేన కవచేన విభూషితః,
బభూవ రామ స్తిమిరే విధూమోఽగ్నిరివోత్థితః. ౧౭

స చాప ముద్యమ్య మహా చ్ఛరా నాదాయ వీర్యవాన్,
బభూవావస్థిత స్తత్ర జ్యాస్వనైః పూరయ న్దిశః. ౧౮
తతో దేవా స్సగన్ధర్వాః సిద్ధాశ్చ సహ చారణైః,
సమేయు శ్చ మహాత్మానో యుద్ధదర్శనకాఙ్క్షిణః. ౧౯
ఋషయ శ్చ మహాత్మానో లోకే బ్రహ్మర్షిసత్తమాః,

ఇదిగో రాక్షసులసింహనాదంబులును భేరీధ్వనులును మహాభయంకరముగా మనవీనులకు వినవచ్చుచున్నవి. ౧౦

ఆపదవచ్చునేమో యని భయపడువాఁడును మంగళంబు గోరువాఁడును బండితుఁడునగు పురుషుఁడు ఆపదవచ్చుటకుమున్నె దానికిఁ బ్రతీకారంబు సేయవలసినది. ౧౧

అందువలన నీవు ధనుర్బాణంబులుధరించి సీతందీసికొని దుర్గమంబును వృక్షములచే నాచ్ఛాదితంబునగు గుహాంబ్రవేశించి కాచియుండుము. ౧౨

లక్ష్మణుఁడా! నా మాట కడ్డముచెప్పవలదు; జాగుసేయవలదు. శీఘ్రముగాఁ బొమ్ము. ౧౩

నీవును శూరుఁడవు బలవంతుఁడవు. ఈరాక్షసుల నందఱను వధింపఁ జాలుదువు ఇందుకు సందియములేదు. అయితే నేనే యీరాక్షసుల నందఱ వధింపఁ దలఁచి యున్నాను. ౧౪

లక్ష్మణుఁడు రామునిమాటను విని ధనుర్బాణంబులను దాల్చి సీతాదేవిం దీసికొని దుష్ప్రవేశంబగు గుహ నాశ్రయించెను. ౧౫

లక్ష్మణుఁడు సీతాదేవిం దీసికొని గుహాంబ్రవేశించినపిదప రాముఁడు "ఆ! మంచియుపాయంబు దోఁచినది." అనిచెప్పి మేనం గవచంబు ధరించెను. ౧౬

అగ్నిహోత్రమువలె వెలుంగుచున్నట్టి యాకవచము దొడుగుకొన్న పిదప రాముఁడు చీఁకటియందుఁ బొగలేక మండుచున్న యగ్నిపగిది వెలుఁగుచుండెను. ౧౭

మహాపరాక్రమశాలియగు నారాముఁడు అట్లు మహాధనుస్సును బాణంబులను దీసికొని జ్యాఘోషంబుల దిక్కులు పిక్కటిల్లఁ జేయించుచుండెను. ౧౮

అంత మహోత్సులగు దేవతలును గంధర్వులును సిద్ధులును జారణులును యుద్ధంబుఁ జూచుటకై వచ్చిరి. ౧౯

పుణ్యకర్ములును మహోత్సులును బ్రహ్మర్షిప్రవరులును నగుఋషులును

సమేత్య చోచు స్సహితా అన్యోన్యం పుణ్యకర్మణః. ౧౦
స్వస్తి గోబ్రాహ్మణేభ్యోఽస్తు లోకానాం యేఽభిసంగతాః,

జయతాం రాఘవో యుద్ధే పౌలస్త్యా న్రజనీచరాన్. ౧౧
చక్రహస్తో యథా యుద్ధే సర్వా నసురపుఙ్గవాన్,

ఏవ ముక్త్వా పునః ప్రోచు రాలోక్య చ పరస్పరమ్. ౧౨

చతుర్దశ సహస్రాణి రక్షసాం భీమకర్మణామ్,
ఏకశ్చ రామో ధర్మాత్మా కథం యుద్ధం భవిష్యతి. ౧౩

ఇతి రాజర్షయ స్సిద్ధా స్సగణా శ్చ ద్విజర్షభాః,
జాతకౌతూహలా స్తస్థు ర్విమానస్థా శ్చ దేవతాః. ౧౪
ఆవిష్టం తేజసా రామం సంగ్రామశిరసి స్థితమ్,
దృష్ట్వా సర్వాణి భూతాని భయాదివ్యథిరే తదా. ౧౫
రూప మప్రతిమం తస్య రామస్యాక్లిష్టకర్మణః,
బభూవ రూపం క్రుద్ధస్య రుద్రస్యేవ పినాకినః. ౧౬
ఇతి సంభాష్యమాణే తు దేవగంధర్వచారణైః,
తతో గమ్భీరనిర్హ్రాదం ఘోరవర్మాయుధధ్వజమ్. ౧౭
అనీకం యాతుధానానాం సమన్తా త్పరితస్థివత్,
సింహనాదం విసృజతా మనోన్య మభిగర్జతామ్. ౧౮
చాపాని విష్ఫారయతాం జృమ్భతాం చాప్యభీక్ష్ణశః,
విప్రఘుష్టస్వనానాం చ దున్దుభీం శ్చాపి నిఘ్నతామ్. ౧౯
తేషాం సుతుములశ్శబ్దో పూరయామాస తద్వనమ్,

అచ్చోటికి విచ్చేసి యందఱుం జేరి యొండొరులతో నిట్లని చెప్పుకొనిరి. ౨౦

గోబ్రాహ్మణులకును లోకహితార్థులగువారలకును మంగళంబు గలుగుఁగాక.

చక్రపాణియగు విష్ణుదేవుఁడు సమస్తాసురులును జయించినట్లు రాముఁడు పౌలస్త్యులగు రాక్షసుల నందఱను యుద్ధంబున జయించుఁగాక. అని యాదేవాదులు పరస్పరము చెప్పుకొనిరి. ౨౧

ఈప్రకారమునం జెప్పి యాదేవతలు మున్నగువారలు మఱల నొండొరులం జూచి యిట్లని చెప్పుకొనిరి. ౨౨

భయంకరకర్మలగు రాక్షసులు పదునాలుగువేలున్నవారు; ధర్మాత్ముఁడగు రాముఁడొక్కఁడే. యుద్ధంబెట్లు జరగును? అని దేవతలు మున్నగువారలు చెప్పుకొనిరి. ౨౩

ఇట్లు రాజర్షులును సిద్ధులును బ్రహ్మర్షులును దేవతలును యుద్ధంబుఁ జూచువేడుకతో విమానారూఢులయి యాకాశంబున నుండిరి. ౨౪

అప్పుడు అద్భుతంబగు తేజస్సుతోఁగూడి యుద్ధాగ్రంబుననున్న రాముంజూచి సమస్తభూతంబులును భయమోహితంబులయినవి. ౨౫

అప్పుడు క్రుద్ధుఁడయిన యక్లిష్టకర్మఁడగు నారాముని యాకారంబు క్రుద్ధుఁడగురుద్రుని యాకారంబుపగిది నెంతయుఁ భయంకరంబై యొప్పినది.

ఇట్లు దేవగంధర్వచారణులు చెప్పుకొనుచుండఁగానే అంత గంభీర ధ్వనియు భయంకరంబులగు కవచంబులు నాయుధంబులును ధ్వజంబులును గలదియు నగు నారాక్షససైన్యము ఎల్లెడలం జూపట్టినది. ౨౬

సింహనాదంబులు సేయువారలును ఒండొరులం జూచి నేను జయించెద నేను జయించెదనని యుచ్చైశ్చరాదంబున నుద్ఘోషించువారలును జ్యానాదంబులు గావించువారలును మదంబున నావలింతలు విడుచువారలును మహాధ్వనులు గలుగునట్లఱచువారలును భేరులు వాయించువారలు నగు నారాక్షసుల తుములధ్వని యాపనంబంతయు నిండి చెలంగినది. ౨౭, ౨౮

తేన శబ్దేన విత్రస్తా శ్శ్వాపదా వనచారిణః. 30
దుద్రువు ర్నిశ్శబ్దం పృష్ఠతో న వ్యలోకయన్,
త త్తస్యానీకం మహాఘోరం రామం సముపసర్పత. 31
ధృతనానాప్రహరణం గమ్భీరం సాగరోపమమ్,

రామోఽపి చారయన్ చక్షు స్సర్వతో రణపణ్డితః. 32
దదర్శ ఖరసైన్యం త దుద్ధ్యాభిముఖ ముత్థితమ్,
వితత్య చ ధను ర్భీమం తూణా ఞ్శ్చోద్ధృత్య సాయకాన్. 33
క్రోధ మాహారయ త్తీవ్రం వధార్థం సర్వరక్షసామ్,

దుష్ప్రేక్ష్యస్సోఽభవ త్క్రుద్ధో యుగాన్తాగ్ని రివ జ్వలన్. 34
తం దృష్ట్వా తేజసావిష్టం ప్రాద్రవ న్వనదేవతాః,

తస్య క్రుద్ధస్య రూపం తు రామస్య దదృశే తదా. 35
దణ్డస్యేవ క్రతుం హన్తు ముద్యతస్య పినాకినః,

ఆవిష్టం తేజసా రామం సంగ్రామశిరసి స్థితమ్. 36
దృష్ట్వా సర్వాణి భూతాని భయార్తాని ప్రదుద్రువుః,
తతార్క్షకై రాభరణై ర్ధ్వజై శ్చ
తై ర్వ్యర్భి శ్చాగ్నిసమానవర్ణైః,
బభూవ సైన్యం పిశితాశనానాం
సూర్యోదయే నీలమివాభ్రబృన్దమ్. 37

ఇతి శ్రీమదరణ్యకాణ్డే - చతుర్వింశస్సర్గః.

అడవియందుండునట్టి క్రూరజంతువులు ఆధ్వనికి భయమునొంది తిరిగి చూడక నిశ్శబ్దముగా నున్నస్థలమునకుఁ బాఱిపోయినవి. 30

నానావిధాయుధంబులతోఁ గూడినదియు నితరులకు దుష్ప్రవేశంబును సముద్రతుల్యంబును మహాభయంకరంబు నగు నారాక్షససేన రాముని చెంతకుఁ బోయినది. 31

యుద్ధమునందుఁ బండితుఁడగు రాముఁడును నలుప్రక్కలం జూచి యుద్ధంబునకు సన్నద్ధంబు గావచ్చిన ఖరసైన్యముం గనెను. 32

రాముఁడు భయంకరాకారంబగు ధనుస్సును గొంచెమువంచి యమ్ముల వెదినుండి బాణంబులు దీసి సమస్తరాక్షసులను వధించుటకై తీవ్రంబగు కోపం బవలంబించెను. 33

అట్లు రాముఁడు క్రుద్ధుఁడై ప్రళయకాలానలంబుపగిదిఁ జేఁజూడ నలవిగాక తేజరిల్లుచుండెను. అట్లు తేజంబున దుర్నిరీక్ష్యుండై వెలుంగుచున్న రాముం జూచి వనదేవతలు భయంబునం బాఱిపోయిరి. 34

అప్పుడు రాక్షసవధార్థమయి క్రుద్ధుఁడగు రాముని యాకారంబు దక్ష ప్రజాపతియజ్ఞంబుహరింప నుద్యుక్తుఁడై యతిక్రుద్ధుఁడైన రుద్రునియాకారంబుకైవడి యతిభయంకరంబయి చూపట్టినది. 35

అట్లు యుద్ధాగ్రంబున నిలుచుండి దుర్నిరీక్ష్యతేజుఁడైయున్న రాముం జూచి సమస్తభూతంబులును భయపీడితంబులయి పరుగెత్తినవి. 36

అట్లు కాంచనాలంకృతంబులగు ధనుస్సులను భూషణంబులను ధ్వజంబులను అగ్నిసమానవర్ణంబులగు కవచంబులను ధరించియుండుటంజేసి నీలవర్ణులగు నారాక్షసులసైన్యము సూర్యోదయంబున సూర్యకిరణంబులతోఁ గలసిన నీలమేఘసమూహంబుకరణిఁ బ్రకాశించినది. 37

ఇది యిరువదినాలవసర్గము.

పఞ్చవింశస్సర్గః

అవష్టబ్ధనుం రామం క్రుద్ధం చ రిపుఘాతినమ్,
దదర్శాశ్రమ మాగమ్య ఖర స్సహ పురస్సరైః. ౧

తం దృష్ట్వా సశరం చాప ముద్యమ్య ఖరనిస్వనమ్,
రామస్యాభిముఖం సూతం చోదయాశ్వా మి త్యచోదయత్. ౨

స ఖరస్యాజ్ఞయా సూత స్తురఙ్గాం త్సుచోదయత్,
యత్ర రామో మహాబాహు రేకో ధూన్వ న్స్థితో ధనుః. 3

తం తు నిష్పతితం దృష్ట్వా సర్వే తే రజనీచరాః,
నర్దమానా మహానాదం సచివాగ పర్యవారయన్. ౪

స తేషాం యాతుధానానాం మధ్యే రథగతః ఖరః,
బభూవ మధ్యే తారాణాం లోహితాఙ్గ ఇవోదితః. ౫

తత శ్శఙ్కసహస్రేణ రామ మప్రతిమౌజసమ్,
అర్దయిత్వా మహానాదం ననాద సమరే ఖరః. ౬

తత స్తం భీమధన్వానం క్రుద్ధా స్సర్వే నిశాచరాః,
రామం నానావిధై శ్శస్త్రై రభ్యవర్ష న్త దుర్జయమ్. ౭

ముద్గరైః పట్టసై శ్శూలైః ప్రాసైః ఖడ్గైః పరశ్వధైః,
రాక్షసా స్సమరే రామం నిజఘ్నూ రోపతత్పరాః. ౮

తే వలాహకసంకాశా మహానాదా మహౌజసః,
అభ్యధావ న్త కాకుత్స్థం రథై ర్వాజిభి రేవచ. ౯

గజైః పర్వతకూటాభై రామం యుద్ధే జిఘాంసవః,

తే రామే శరవర్షాణి వ్యసృజ న్రక్షసాం గణాః. ౧౦

ఇరువదిరెండవసర్గము

ఖరుఁడు సైనికులతోఁగూడ రామాశ్రమంబునకు వచ్చి ధనుర్ధరుఁడై క్రుద్ధుఁడైయున్న శత్రుఘాతకుఁడగు రాముం జూచెను. ౧

ఆఖరుఁడు రాముం జూచి మహాధ్వనియగు ధనుస్సును బాణంబును బట్టుకొని రాముని కభిముఖంబుగాఁ దోలుము అని సారథి నాజ్ఞాపించెను. ౨

ఆసారథి ఖరు నానతిచొప్పున మహాబాహుఁడగు రాముఁ డొకఁడే ధనుర్ధరుఁడై యుండు స్థలంబునకుఁ గుఱ్ఱంబులం దోలెను. ౩

అట్లు ఖరుఁడు రాముని పైకిఁ బోవుటం జూచినంతనే శ్యేనగామి మున్నగు నతనిమంత్రులందఱు మహాధ్వనిగదుర సింహనాదంబులు సేయుచు నతనిం బరివేష్టించి పోయిరి. ౪

నక్షత్రంబులనడుమ నుదితుఁడగు నంగారకుఁడు ప్రకాశించునట్లు రాక్షసులనడుమ రథగతుఁడగు ఖరుఁడు తేజరిల్లెను. ౫

అంత యుద్ధంబున ఖరుఁడు అసమానపరాక్రమశాలియగు రాముని వేయిబాణంబులనొప్పించి మహాధ్వని గదుర సింహనాదంబు గావించెను. ౬

అంత నారాక్షసులందఱుఁ గుపితులయి భయంకరధనుర్ధరుఁడును జయింపనలవిగానివాఁడు నగు రాముని పై నానావిధాయుధంబులం గురిపించిరి.

రాక్షసులు కుపితులయి యుద్ధంబున ముద్గరంబులుఁ బట్టసంబులు శూలంబులుఁ బ్రాసంబులు ఖడ్గంబులు గొడ్డళ్ళు మున్నగు నాయుధంబులచేత రాముం బ్రహరించిరి. ౮

మేఘాకారులును మహానాదులును మహాపరాక్రమశాలులునగు నారాక్షసులు యుద్ధంబున రాముని వధింపఁగోరి కొందఱు రథంబులచేతను గొందఱు గుఱ్ఱంబులచేతను గొందఱు పర్వతశిఖరాకారంబులగు నేనుఁగులచేతను రాముని దఱిమిరి. ౯

ఆరాక్షసులు మేఘంబులు పర్వతంబుపై వర్షించునట్లు రాముని పైఁ బది

శైలేన్ద్రా ఇవ ధారాభి ర్వర్షమాణా వలాహకాః,
సతైః పరివృతో ఘోరై రాఘవో రక్షసాం గణైః. ౧౧

తాని ముక్తాని శస్త్రాణి యాతుధానై స్స రాఘవః,
ప్రతిజగ్రాహ విశిఖై ర్నదీ ర్యోఘానివ సాగరః. ౧౨

సతైః ప్రహరణై ర్ఘోరై ర్భిన్నగాత్రో న వివ్యథే,
రామః ప్రదీప్తై ర్బహుభి ర్వజ్రై రివ మహాచలః. ౧౩

స విద్ధః క్షతజాదిగ్ధ స్సర్వగాత్రేషు రాఘవః,
బభూవ రామ స్సన్ధ్యాభ్రై ర్ది వాకర ఇవావృతః. ౧౪

విషేదు ర్దేవగన్ధర్వా స్సిద్ధాశ్చ పరమర్షయః,
వీక్ష్య సహస్రై ర్బహుభి స్తదా దృష్ట్వా సమావృతమ్. ౧౫

తతో రామ స్సుసంక్రుద్ధో మణ్డలీకృతకార్ముకః,
ససర్జ విశిఖా న్బాణా ఞ్చతశోఽథ సహస్రశః. ౧౬

దురావారా న్దుర్విషహా న్కాలదణ్డోపమా న్రణే,
ముమోచ లీలయా రామః కఙ్కపత్రా నజిహ్మగాన్. ౧౭

తే శరా శ్శత్రుసై న్యేషు ముక్తా రామేణ లీలయా,
ఆదదూ రక్షసాం ప్రాణా న్బాణాః కాలకృతా ఇవ. ౧౮

భిత్త్వా రాక్షసదేహాం స్తాం స్తే శరా రుధిరాప్లుతాః,
అన్తరిక్షగతా రేజు ర్దీప్తాగ్నిసమతేజసః. ౧౯

మార్లు బాణవర్షంబులు గురిపించిరి. ౧౦

రాముఁడు అప్పుడు యుద్ధంబున నారాక్షసగణంబులచేఁ బరివేష్టితుఁడయి యుండెను. ౧౧

సముద్రంబునందు నదీప్రవాహములు లయమునొందునట్లు ఆరాక్షసుల చేఁ బ్రయోగింపఁబడిన యాయుధంబులన్నియు రామబాణప్రహతంబులయి లయము నొందినవి. ౧౨

ఆరాముఁడు భయంకరంబులగు నారాక్షసుల యాయుధంబులచే భిన్నగాత్రుఁడయ్యె నెన్నిపిడుగులు పడినను మహాపర్వతంబు చలనంబు నొందనట్లు ఎంతమాత్రము జలనంబు నొందఁడయ్యె. ౧౩

ఆరాముఁడు అట్లు సమస్తావయవములందును బాధింపఁబడి నెత్తుటం దడుపఁబడినవాఁడై సాయంకాలమునందలి మేఘంబులచే నావృతుండగు సూర్యునిపగిదింబ్రకాశించుచుండెను. ౧౪

అప్పుడు దేవతలును గంధర్వులును సిద్ధులును బరమర్షులును రాముండొక్కఁడు పెక్కువేలరాక్షసులచేఁ జిక్కియుండుటనుజూచి మిక్కిలియు దుఃఖంబునొందిరి. ౧౫

అంత రాముఁడు పరమకుపితుఁడై మండలీకృతకోదండుఁడై నూఱులు నూఱులుగాను వేనవేలుగాను అర్ధచంద్రాకారబాణంబులం బ్రయోగించెను. ౧౬

అప్పుడు యుద్ధంబున రాముఁడునివారింపఁగూడనివియు దుస్సహంబులును యమదండములవంటివియు లక్ష్యంబు దప్పనివియునగు పెక్కుబాణంబులను అనాయాసంబుగాఁ బ్రయోగించెను. ౧౭

రాముఁడు రాక్షససైన్యంబులపైవిలాసంబునం బ్రయోగించినబాణంబులు కాలపాశంబులుంబోలె యుద్ధంబున రాక్షసులప్రాణంబులను గ్రహించినవి. ౧౮

ఆబాణంబులు రాక్షసదేహంబులను భేదింప నెత్తురుతో నాకాశంబు నొంది మండుచున్నయగ్నులకైవడిం బ్రకాశించినవి. ౧౯

అసంఖ్యేయా స్తు రామస్య సాయకా శ్చాపమణ్డలాత్,
వినిష్పేతు రతీవోగ్రా రక్షఃప్రాణాపహారిణః. ౨౦

తైర్ధనూంషి ధ్వజాగ్రాణి వర్మాణి చ శిరాంసి చ,
బాహవాం శ్చహస్తాభరణా నూరూ న్కరికరోపమాన్. ౨౧

చిచ్ఛేద రామ స్సమరే శతశోఽథ సహస్రశః,
హయా న్కాఞ్చనసన్నాహా న్రథయుక్తాం శ్చసారథీక్. ౨౨

గజాంశ్చ సగజారోహాం శ్తురగాం శ్చాదిన స్తథా,
పదాతీం శ్చసమరే హత్వా హ్యనయ ద్యమసాదనమ్. ౨౩

తతో నాళీకనారాచై స్తీక్ష్ణాగ్రై శ్చ వికర్ణిభిః,
భీమ మార్తస్వరం చక్రు ర్భిద్యమానా నిశాచరాః. ౨౪

తతైన్యం నిశితై ర్బాణై రర్దితం మర్మభేదిభిః,
రామేణ న సుఖం లేభే శుష్కం వనమివాగ్నినా. ౨౫

కేచి ద్భీమబలా శ్శూరా శ్శూలా న్ఖడ్గా న్పరశ్వధాఞ్,
రామ స్యాభిముఖం గత్వా చిక్షిపుః పరమాయుధాన్. ౨౬

తాని బాణైర్మహాబాహు శ్శస్త్రాణ్యావార్య రాఘవః,
జఘాన సమరే ప్రాణాం శ్చిచ్ఛేద చ శిరోధరాన్. ౨౭

తే ఛిన్నశిరసః పేతు శ్ఛిన్నవర్మశరాసనాః,
సుపర్ణవాతవిక్షిప్తా జగత్యాం పాదపా యథా. ౨౮

అవశిష్టాశ్చ యే తత్ర విషణ్ణా శ్చ నిశాచరాః,
ఖర మే వాభ్యధావన్త శరణార్థం శరార్దితాః. ౨౯

అప్పుడు మండలాకారమునొందిన రామునిధనుస్సునుండి మహాభయంక రంబులగు లెక్కలేని బాణంబులువెడలి రాక్షసుల ప్రాణంబుల నపహరించినవి.

రాముఁడు యుద్ధంబున రాక్షసులధనుస్సులనుధ్వజంబులను గవచంబు లను శిరస్సులను గడియంబులతోఁగూడినబాహువులను వీనుఁగుతొండంబుల వంటితొడలను వేనవేలుగాఁ దీక్ష్ణబాణంబుల ఛేదించెను. 20

అప్పుడు యుద్ధంబున రాముఁడు కాంచనాలంకృతంబులును సారథి సహితంబులు నగు రథంబులకుఁ గట్టినగుఱ్ఱంబులును మావటీలతోడఁగూడ నేనుఁగులను సాదులతోఁగూడ గుఱ్ఱాబులను గాలిబంటులను వధించి యమ పురికిం బంపెను. 23

అంత రాక్షసు లట్లు తీక్ష్ణములగు నానావిధబాణములచే భేదింపఁ బడుచు నోర్వఁజాలక దుఃఖాబున భయంకరంబుగా నఱచిరి. 24

అట్లు రామునిచే మర్మభేదకంబులగు బాణాబుల నొప్పింపఁబడిన యారాక్షససేన కార్చిచ్చుచే దహింపఁబడు నరణ్యముంబోలె మిక్కిలియు వ్యథనొందినది. 25

భయంకరబలశాలులును శూరులునగు కొందఱు రాక్షసులు రామున కభిముఖంబుగాఁ బోయి యుత్తమంబులగు శూలంబులు ఖడ్గాబులుఁ బరశ్వ ధంబులు మున్నగు నాయుధంబులను రామునిపై వేసిరి. 26

మహాబాహుఁడగురాముఁడు బాణంబులచే నారాక్షసులు ప్రయోగించిన యాయుధంబుల నివారించి వారలకంఠములను ఛేదించెను. 27

ఆరాక్షసులు తలలు ఛేదింపఁబడి కవచంబులును ధనుస్సును ఖండితం బులుగాఁగా గరుత్మంతునిపక్షవాయువుచే వృక్షంబులు భూమింబడునట్లు నేలంగూలిరి. 28

ఆరాక్షసులలోఁ జంపఁబడఁగా మిగిలిన రాక్షసులును రామబాణ విద్ధులయి భయంపడి కావుకావుమని ఖరుని శరణు చొచ్చిరి. 29

తాం తస్సర్వా న్పున రాదాయ సమాశ్వాస్య చ దూషణః,
అభ్యధావత కాకుత్స్థం క్రుద్ధో రుద్ర మివా న్తకః. 30
నివృత్తా స్తు పున స్సర్వే దూషణాఽశ్రయనిర్భయాః,
రామమేవాభ్యధావ న్త సాలతాలశిలాయుధాః. 31

శూలముద్గరహస్తా శ్చ చాపహస్తా మహాబలాః,
సృజ న్త శ్శరవర్షాణి శస్త్రవర్షాణి సంయుగే. 32
క్రమవల్గాణి ముఞ్చ న్త శ్శిలావన్తాణి రాక్షసాః,
తదబభూవాద్భుతం యుద్ధం తుములం రోమహర్షణమ్. 33
రామస్య చ మహాఘోరం పున స్తేషాం చ రక్షసామ్,
తే సమన్తా దతిక్రుద్ధా రాఘవం పునరభ్యయుః. 34
తై శ్చ సర్వా దిశో దృష్ట్వా ప్రదిశ్చ సమావృతాః,
రాక్షసై రుద్యతప్రాసై శ్శరవర్షాభివర్షిభిః. 35
స కృత్వా భైరవం నాద మస్త్రం పరమభాస్వరమ్,
సంయోజయత గాన్ధర్వం రాక్షసేషు మహాబలః. 36
తత శ్శరసహస్రాణి నిర్మ్యయు శ్చాపమణ్డలాత్,
సర్వా దశ దిశో బాణైరావార్య న్త సమాగతైః. 37
నాదదానం శరాఞ్ఛూరా న్న ముఞ్చ న్తం శిలీముఖాఞ్,
వికర్షమాణం పశ్యన్తి రాక్షసా స్తే శరార్దితాః. 38
శరాన్ధకార మాకాశ మావృణో త్స దివాకరమ్,
బభూవావస్థితో రామః ప్రవమ న్నివ తాఞ్ఛరాన్. 39

యుగపత్పతమానైశ్చ యుగపచ్చ హతై ర్భృశమ్,
యుగపత్పతితై శ్చైవ వికీర్ణా వసుధాఽభవత్. 40

దూషణుఁడు ఆరాక్షసుల నందఱఁ బిలిచి యూశ్వాసించి క్రుద్ధుఁడై రుద్రునిపైకి మృత్యువు పోవునట్లు రామునిపై కడచెను. 30

ఆరాక్షసు లందఱును మఱలివచ్చి దూషణుని మున్నిడికొని సాల వృక్షంబులను దాలవృక్షంబులను శిలలను నాయుధంబులుగాఁ గొని రామునిపై కడరిరి. 31

శూలముద్గరంబులును ధనుస్సులును దాల్చియున్నవారలును మహాబల శాలులునగు నారాక్షసులు యుద్ధంబున రామునిపైబాణంబులను నానావిధా యుధంబులును వృక్షంబులను బాళ్లను గురిపించుచుఁ బోరుచుండిరి. 32

అప్పుడు మఱల రామునకు ఆరాక్షసులకును రోమహర్ష ణంబును ఆశ్చర్య కరంబును మహాభయంకరంబునగు తుములయుద్ధము జరిగినది. 33

ఆరాక్షసులు మఱలఁ బరమకుపితులయి రామునిపైఁ కడరిరి. 34

మహాబలుఁడగు రాముఁడురాక్షసులు ప్రాసంబులుధరించి బాణవర్ష ంబులు గురియించు సమస్తదిక్కుల నావరించి యుండుటంజూచి భయంకరం బుగా సింహనాదంబుసేయుచుఁ బరమభాస్వరంబగు గాంధర్వాస్త్రంబును రాక్షసులపైఁ బ్రయోగించెను. 35,36

అంత రాముని ధనుస్సుననుండి వేనవేలుగ బాణంబులు వెడలినవి. రామప్రయుక్తంబులగు బాణంబులు దశదిశలును నిండి చెలంగినవి. 37

బాణపీడితులగు నారాక్షసులు రాముఁడు బాణంబులు దీయుటను గాని బాణంబులు విడుచుటనుగాని ధనుస్సు నాకర్షించుటనుగాని గానంజాల రైరి. బాణంబులచేఁ బీడితులుమాత్ర మగుచుండిరి. 38

ఆకాశంబంతయు సూర్యునితోఁగూడ బాణమయంబగు నంధకారం బులచే నావృతమయినది. రాముఁడు ఆబాణంబులను నోటివెంబడిఁ గ్రక్కు నట్లు చూపట్టుచుండెను. 39

గుంపులుగుంపులుగాఁ బడుచున్నవారలుగుంపులుగుంపులుగా వధింపఁ బడినేలఁ గూలువారలును గుంపుగుంపుగా వివశులయి నేలంబడియున్న

నిహతాః పతితాః భూమా శ్ఛిన్నా భిన్నా విదారితాః,
తత్ర తత్ర స్మ దృశ్యన్తే రాక్షసా స్తే సహస్రశః. ౨౧

సోష్ణీషై రుత్తమాఙ్గై శ్చ సాఙ్గదై ర్బాహుభి స్తథా,
ఊరుభి ర్జానుభి శ్ఛిన్నై ర్నానారూపై ర్విభూషణైః. ౨౨

హయై శ్చ ద్విపముఖై శ్చ రథై ర్భిన్నై ర్ధనేకశః,
చామరై ర్వ్యజనై శ్ఛత్ర ర్ధ్వజై ర్నానావిధై రపి. ౨౩

రామస్య బాణాభిహతై ర్విచిత్రై శ్చూర్ణలపట్టసైః,
ఖడ్గైః ఖణ్డీకృతైః ప్రాసై ర్విశీర్ణై శ్చ పరశ్వధైః. ౨౪

చూర్ణితాభి శ్శిలాభి శ్చ శరై శ్చిత్రై ర్ధనేకశః,
విచ్ఛిన్నై స్సమరే భూమి ర్విశీర్ణాభూ దభయఙ్కరా. ౨౫

ఇతి శ్రీమదరణ్యకాణ్డే పఞ్చవింశస్సర్గః.

షడ్వింశస్సర్గః

దూషణ స్తు స్వకం సైన్యం హన్యమానం నిరీక్ష్య సః,
సందిదేశ మహాబాహు ర్భీమవేగా న్నిరాసదాన్. ౧

రాక్షసా న్పఞ్చసాహస్రాం స్తస్మిన్ రే ప్యనివర్తినః,
తే శూలైః పట్టసైః ఖడ్గై శ్శిలాపరశుపాణయః. ౨

శరవర్షై రవిచ్ఛిన్నం వవృషు స్తం సమన్తతః,
స ద్రుమాణాం శిలానాం చ వర్షం ప్రాణహరం మహత్. ౩

ప్రతిజగ్రాహ ధర్మాత్మా రాఘవ స్తీక్ష్ణసాయకైః,

వారలునగు నారాక్షసులచే నయుద్ధభూమియంతయు వ్యాపింపఁబడి యుండినది. ౪౦

ఆయుద్ధభూమియందు రాక్షసులు కొందఱు నిహతులును గొందఱు పతితులును గొందఱు రూపనాశంబు నొందినవారలును గొందఱు భిన్నులును గొందఱు విదారితులునునై వేనవేలుగాఁ బడియుండిరి. ౪౯

రామబాణంబులచే నఱుకఁబడిన తలగుడ్డలతోఁగూడిన శిరస్సులచేతను బాహుపురులచే నలంకృతంబులగుబాహువులచేతను నానావిధాలంకార సహితములగు తొడలచేతను మ్రోఁకాళ్లచేతను గుట్టములచేతను వీనుఁగుల చేతను రథములచేతను నానావిధములగుచామరములచేతను విసనకట్టలచేతను ఛత్రంబులచేతను ధ్వజంబులచేతను నానావిధంబులగు శూలంబులచేతను అడ్డకత్తులచేతను దున్కలుగాఁజేయఁబడిన ఖడ్గంబులచేతను బ్రాసంబులచేతను గొడ్డళ్లచేతను జూర్ణితంబులగు శిలలచేతను ఛిన్నంబులగుబాణంబులచేతను ఆయుద్ధభూమియంతయు వ్యాపింపఁబడి భయంకరంబయి యుండినది. ౫౦-౫౫

ఇది యిరువదియైదవసర్గము.

ఇరువదియాఱవసర్గము.

మహాబాహుఁడగు దూషణుఁడు తనసైన్యమంతయు నిట్లు రామునిచే హతంబగుటం జూచి భయంకరవేగులును ఎట్టియుద్ధంబునఁ నేనియు వెను దీయని వారలునగు నైదువేల రాక్షసుల రామునిపైకిఁ బోవ నాజ్ఞాపించెను. ౧

ఆరాక్షసులు నలుప్రక్కలనుండి శూలంబులును బట్టసంబులును ఖడ్గంబులును ఱాళ్లను వృక్షంబులును బాణంబులును రాముని పైఁ నవిచ్ఛిన్నంబుగాఁ గురిపించిరి. ౨

ధర్మాత్ముఁడగు రాముఁడు ప్రాణహరంబును భయంకరంబునునగు నా శిలావృక్షమహావర్షమును గఱకుబాణంబుల నివారించెను. ౩

ప్రతిగృహ్యా చ తద్వ్యర్థం నిమీలిత ఇవర్షభః. ౪
రామః క్రోధం పరం భేజే వధార్థం సర్వరక్షసామ్,

తతః క్రోధసమావిష్టః ప్రదీప్త ఇవ తేజసా. ౫
శరై రవాకిర త్తైన్యం సర్వత స్సహదూషణమ్,
తత స్సేనాపతిః క్రుద్ధో దూషణ శ్శత్రుదూషణః. ౬
శరై రశనికల్పై స్తం రాఘవం సమవాకిరత్,
తతో రామ స్సుసంక్రుద్ధః క్షురేణాస్య మహద్ధనుః. ౭
చిచ్ఛేద సమరే వీర శ్చతుర్భి శ్చతురో హయాన్,

హత్వా చాశ్వాన్ శరై స్తీక్ష్ణై రర్ధచన్ద్రేణ సారథేః. ౮
శిరో జహార తద్రక్ష స్త్రిభి ర్విధ్వాధ వక్షసి,

స చ్ఛిన్నధన్వా విరథో హతాశ్వో హతసారథిః. ౯
జగ్రాహ గిరిశృఙ్గాభం పరిఘం రోమహర్షణమ్,
వేష్టితం కాఞ్చనైః పట్టై ర్దేవసైన్యప్రమర్దనమ్. ౧౦
ఆయసై శ్శఙ్కుభి స్తీక్ష్ణైః కీర్ణం పరవసోక్షితమ్,
వజ్రాశనిసమస్పర్శం పరగోపురదారణమ్. ౧౧

తం మహోదగసంకాశం ప్రగృహ్య పరిఘం రణే,
దూషణోఽభ్యద్రవ ద్రామం క్రూరకర్తా నిశాచరః. ౧౨
తస్యాభిపతమానస్య దూషణస్య స రాఘవః,
ద్వాభ్యాం శరాభ్యాం చిచ్ఛేద సహస్తాభరణౌ భుజౌ. ౧౩

రాముఁడు ఆఁబోతుకన్నుమూసికొని యెంతవానయైనను సరకుసేయకుండునట్లు నానావిధాయుధవర్షమును సరకుసేయక తీసికొని ఆరాక్షసులనందఱను వధించుటకై మహోపంబు నవలంబించెను. ౪

అంత రాముఁడు పరమక్రుద్ధుఁడై తేజంబున వెలుఁగుచు దూషణసహితంబుగా నారాక్షససేన నంతయు బాణంబులచేఁ నిండునట్లు గావించెను. ౫

అంత శత్రుదూషణుఁడుకోపించి వజ్రంబులంబోని కఱకుబాణంబులు రాముని నొప్పించెను. ౬

అంత వీరుఁడగు రాముఁడును యుద్ధంబున నొక్కయర్ధచంద్రాకార బాణంబున నాదూషణుని ధనుస్సును ఖండించి నాలుగుబాణంబులచే నతని గుఱ్ఱంబులం గూలనేసెను. ౭

ఆరాముఁడు అట్లు కఱకుబాణంబులచే గుఱ్ఱంబులచే వధించి యొక యర్ధచంద్రాకారబాణంబున సారథిశిరంబు ద్రుంచి యంతంబోక యాదూషణుని ఱొమ్మున మూఁడమ్ముల నొప్పించెను. ౮

దూషణుఁడు అట్లు తనధనుస్సు ఖండింపఁబడుటయు గుఱ్ఱంబులును సారథియును వధింపఁబడుటయుఁ జూచి పర్వతశిఖరసమానంబును జూపరులకు భయంబుగలిగించునదియు బంగారుకట్టులతోఁ గూడినదియుఁ బలుమాఱు దేవసైన్యంబుల మర్దించినదియుఁ దీక్ష్ణంబులగు నినుపమేకులతోఁ గూడినదియు శత్రువుల మేదస్సుచేఁ దడుపఁబడినదియు వజ్రములను రత్నంబులువలె నతికఠినంబును వజ్రాయుధంబుకైవడిఁ బ్రాణహరంబును శత్రువుల పురద్వారంబుల భేదించునదియయినగు మహాపరిఘంబు గ్రహించెను. ౯-౧౧

క్రూరకర్ముఁడగు దూషణుఁడు మహాపోరగమునంబోని యాపరిఘంబు చేకొని యుద్ధంబున రాముని పైకిఁ బోయెను. ౧౨

ఆరాముఁడు అట్లు దూషణుఁడు పరిఘంబుచే నిఱికొని తనపైకి వచ్చుటుంజూచి రెండుబాణంబులచేఁ గంకణాలంకృతంబులగు బాహువులం ద్రుంచెను. ౧౩

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA & D. P. R. I.
Acc. No.

భ్రష్ట స్తస్య మహాకాయః పపాత రణమూర్ధని,
పరిఘ శ్ఛిన్నహా స్తస్య శక్రధ్వజ ఇ వాగ్రతః. ౧౪

స కరాభ్యాం వికీర్ణాభ్యాం పపాత భువి దూషణః,
విషాణాభ్యాం విశీర్ణాభ్యాం మన స్వీవ మహాగజః. ౧౫

తం దృష్ట్వా పతితం భూమా దూషణం నిహతం రణే,
సాధు సాధ్వితి కాకుత్స్థం సర్వభూతా న్యపూజయన్. ౧౬

వీతస్ని న్నన్తరే క్రుద్ధా స్త్రయ స్సేనాగ్ర యాయినః,
సంహా తాభ్యభ్యద్రవ న్రామం మృత్యుపాశావపాశితాః. ౧౭

మహాకపాలః స్థూలాక్షః ప్రమాథీ చ మహాబలః,
మహాకపాలో విపులం శూల ముద్యమ్య రాక్షసః. ౧౮

స్థూలాక్షః పట్టసం గృహ్య ప్రమాథీచ పరశ్వథమ్,
దృష్ట్వై వాపతత స్తూర్ణం రాఘవ స్సాయకై శ్శితైః. ౧౯
తీక్ష్ణాగ్రైః ప్రతిజగ్రాహ సంప్రాప్తా నతిథీ నివ,

మహాకపాలస్య శిర శ్చిచ్ఛేద పరమేషుభిః. ౨౦
అసంఖ్యేయై స్తు బాణౌఘైః ప్రమమాథ ప్రమాథినమ్,
స పపాత హతో భూమా విట పీవ మహాద్రుమః. ౨౧
సూలాక్షస్యాక్షిణీ తీక్ష్ణైః పూరయామాస సాయకైః,
దూషణ స్యానుగా నపృచ్ఛ సాహ స్రా న్ముకపితః క్షణాత్. ౨౨
బాణౌఘైః పఞ్చసాహస్రై రనయ ద్యమసాదనమ్,
దూషణం నిహతం దృష్ట్వా తస్య చైవ పదానుగాన్. ౨౩
వ్యాదిదేశ ఖరః క్రుద్ధ స్సేనాధ్యక్షా న్మహాబలాన్,

అట్లు దూషణుని బాహువులు రెండును ఖండింపఁబడుటయు భయంక రాకారంబగు నతనిపరిఘంబు చేతనుండి జాఱి యుత్సవాంతంబున నింద్ర ధ్వజంబు పడునట్లు నేలం బడెను. ౧౪

ఆదూషణుఁడట్లు చేతులుఁబెగి దంతంబులుఁబెగిన మహాగజంబుపగిది నేలం గూలెను. ౧౫

అట్లు దూషణుఁడు యుద్ధంబున నిహతుఁడై నేలం బడుటనుజూచి సమస్తభూతంబులును రామునిసాధువాదంబులం బ్రశంసించినవి. ౧౬

ఇంతలో మహాకపాలుఁడును స్థూలాక్షుఁడును మహాబలుఁడగు ప్రమాథియుఁనను నీమువ్వురు రాక్షసులు మృత్యుపాశ బద్ధులగుటంజేసి పరమ కుపితులయి రామునిపై కడరిరి. ౧౭

విశాలంబగు శూలంబు ధరించి మహాకపాలుఁడును బట్టసంబుదాల్చి స్థూలాక్షుఁడును బరశ్వధంబుఁ జేకొని ప్రమాథియుఁ రామునిపై కడరిరి. ౧౮

రాముఁడు ఆరాక్షసులు మువ్వురును వచ్చుటం జూచి యతిథులు వచ్చినచో వారల కర్ఘ్యాదు లొసఁగునట్లు శీఘ్రంబున నారాక్షసులకుఁ దీక్ష్ణంబులగు బాణంబులం బ్రయోగించెను. ౧౯

ఆరాముఁడు కఱకుబాణంబులచే మహాకపాలనిశిరంబు ఖండించెను.

ఆరాముఁడు లెక్కలేనిబాణంబులచేఁ బ్రమాథిని వధించె నంత నతఁడు వెక్కు కొమ్మలతోఁగూడిన మహావృక్షంబుపగిది నేలం గూలెను. ౨౧

ఆరాముఁడు స్థూలాక్షుని కన్నులునిండఁ గఱకుబాణంబుల నేసెను.

ఆరాముఁడు కుపితుఁడై దూషణుని వెంబడించివచ్చిన యయిదువేల మందిరాక్షసులను ఆయిదువేల బాణములచే క్షణంబున యమపురికిం బంపెను.

ఖరుఁడుఁ దూషణుఁడును అతనివెంబడిఁబోయిన నయిదువేలమంది రాక్షసులును నిహతు లగుటం జూచి కుపితుఁడై మహాబలశాలులగు సేనాధ్యక్షుల కాజ్ఞాపించెను. ౨౩

అయం వినిహత స్సంఖ్యే దూషణ స్సపదానుగః. ౨౪

మహాత్మా సేనయా సార్ధం యుద్ధ్వా రామం కుమానుషమ్,
శస్త్రై ర్నానావిధాకారై ర్హనధ్వం సర్వరాక్షసాః!. ౨౫

ఏవ ముక్త్వా ఖరః క్రుద్ధో రామమే వాభిదుద్రువే,
శ్యేనగామీ పృథుగ్రీవో యజ్ఞశత్రు ర్విహఙ్గమః. ౨౬
దుర్జయః కరవీరాక్షః పరుషః కాలకార్ముకః,
మేఘమాలీ మహామాలీ సర్వాస్యో రుధిరాశనః. ౨౭
ద్వాదశై తే మహావీర్యా బలాధ్యక్షా స్సనైనికాః,
రామమేవాభ్యవర్తన్త విసృజన్త శ్శరో త్తమాన్. ౨౮
తతః పావకసంకాశై ర్హేమవజ్రవిభూషితైః,
జఘాన శేషం తేజస్వీ తస్య సైన్యస్య సాయకైః. ౨౯

తే రుక్తపుఙ్ఖా విశిఖా స్సధూమా ఇవ పావకాః,
నిజఘ్ను స్తాని రక్షాంసి వజ్రా ఇవ మహాద్రుమాన్. ౩౦

రక్షసాం తు శతం రామ శ్శతే నైకేన కర్ణినా,
సహస్రం చ సహస్రేణ జఘాన రణమూర్ధని. ౩౧
తైర్భిన్నవర్మాభరణా శ్ఛిన్నభిన్నశరాసనాః,
నిపేతు శ్శోణితాదిగ్ధా ధరణ్యాం రజనీచరాః. ౩౨
తైర్హతకేశై స్సమరే పతితై శ్శోణితోక్షితైః,
ఆస్తీర్ణా వసుధా కృత్స్నా మహావేదిః కుశైరివ. ౩౩

క్షణేన తు మహాఘోరం వనం నిహతరాక్షసమ్,

ఈదూషణుఁడును అతనివెంబడిఁబోయిన యయిదువేలరాక్షసులును రామునిచే హతు లయిరి. ౨౪

సమస్తరాక్షసులారా! మీరలు ఇమ్మహాసేనం గూడి నానావిధాయు ధంబుల యుద్ధముగావించి కుత్సితమనుష్యుఁడగు రాముని వధింపుఁడు. అని ఖరుఁడు సేనాధ్యక్షుల కాజ్ఞాపించెను. ౨౫

ఖరుఁ డీప్రకారమునంజెప్పి కుపితుఁడై రామునిమీఁదికిఁ బోయెను.

శ్యేనగామియుఁ బృథుగ్రీవుఁడును యజ్ఞశత్రుఁడును విహంగముఁడును దుర్జయుఁడును గరవీరాక్షుఁడును బరుషుఁడును గాలకార్ముకుఁడును మేఘ మాలియు మహామాలియు సర్పాస్యుఁడును రుధిరాశనుఁడును మహావీర్యులగు నీసేనాధ్యక్షులు పండ్రెండుగురును సేనాసహితులయి నానావిధోత్తమ బాణంబులం బ్రయోగించుచు రాముని మీఁది కడరిరి. ౨౬-౨౮

అంతఁ మహాపరాక్రమశాలియగు రాముఁడు బంగారముచేతను వజ్ర ములచేతను అలంకృతంబులయి యగ్నిహోత్రములువలెఁ దేజరిల్లుచున్న బాణంబులచే నామిగిలినసైన్యమునుగూడ వధించెను. ౨౯

భోగరాజుచున్న యగ్నిహోత్రములువలె నున్న కాంచనపుంఖములగు నాబాణంబులు వజ్రాయుధంబులు మహావృక్షంబుల నటుకునట్లు ఆరాక్షసుల నందఱి ఖండించినవి. ౩౦

రాముఁడు యుద్ధాగ్రంబున నూఱురాక్షసుల నూఱుబాణంబులచేతను వేయిమందిరాక్షసుల వేయిబాణంబులను వధించెను. ౩౧

రాక్షసులు ఆబాణంబులచే భిన్నకవచులయి నఱుకఁబడిన ధనుస్సులు గలవారలయి నెత్తుటం దోఁగుచు భూమిం బడిరి. ౩౨

అట్లు విరిసినతలవెండ్రుకలతో నెత్తుటం దోఁగుచుఁ బడియున్న రాక్షసులచేఁ గప్పఁబడిన యాయుద్ధభూమి దర్భలచేఁ గప్పఁబడిన యాగ వేదికవలె నొప్పుచుండినది. ౩౩

క్షణమాత్రంబున మహాభయంకరంబగు నవ్వనంబు రాక్షసులందఱు

బభూవ నిరయప్రఖ్యం మాంసశోణితకర్దమమ్. 32
చతుర్దశ సహస్రాణి రక్షసాం భీమకర్మణామ్,
హతాన్యేకేన రామేణ మానుషేణ పదాతినా. 33
తస్య సైన్యస్య సర్వస్య ఖరశ్చేషో మహారథః,
రాక్షస స్త్రిశిరా శ్చైవ రామ శ్చ రిపుసూదనః. 34

శేషా హతా మహాసత్త్వా రాక్షసా రణమూర్ధని,
ఘోరా దుర్విషహా స్సర్వే లక్ష్మణ స్యాగ్ర జేన తే. 35
తత స్తు తద్భీమబలం మహాహవే
సమీక్ష్య రామేణ హతం బలీయసా,
రథేన రామం మహతా ఖర స్తదా
సమాససా దేన్ద్ర ఇవోద్యతాశనిః. 36

ఇతి శ్రీమదరణ్యకాండే షడ్వింశ స్సర్గః.

సప్తవింశస్సర్గః

ఖరం తు రామాభిముఖ ప్రయాన్తం వాహినీపతిః,
రాక్షస స్త్రిశిరా నామ సన్నిపత్యేద మబ్రవీత్. 1
మాం నియోజయ విక్రాన్త! సన్నివర్తస్వ సాహసాత్,
పశ్య రామం మహాబాహుం సంయుగే వినిపాతితమ్. 2

ప్రతిజానామి తే సత్య మాయుధం చాహ మాలభే,
యథా రామం వధిష్యామి వధార్హం సర్వరక్షసామ్. 3
అహం వాస్య రణే మృత్యు రేష వా సమరే మమ,
వినివృత్య రణోత్సాహ స్సుహృద్భి స్త్వం ప్రీక్షకో భవ. 4

నిహతులగుటచే మాంసరక్తంబుల యడుసుతోఁగూడి నరకంబువలె నుండినది.

మనుష్యుఁడును బదాతియునగు రాముఁ డొకఁడు భయంకరపరాక్రము లగు పదునాలుగువేలరాక్షసులను వధించెను. 3౫

ఆసైన్యమున కంతయుఁ దన్నును సారథిని గుఱ్ఱంబులను గాపాడు కొనుచుఁ బదునొకండువేలమంది విలుకాండ్రతోఁ బోరఁజాలినఖరుఁడును త్రిశిరుఁడును శత్రువధంబు సేయఁనట్టిరాముఁడును వీరుమువ్వురు మిగిలిరి. 3౬

మహాబలశాలులును భయంకరాకారులును దుర్జయులునగు తక్కిన రాక్షసుల నందఱను లక్ష్మణాగ్రజుఁడగు రాముఁడు యుద్ధంబున వధించిపుచ్చెను.

అంత నప్పుడు బలవంతుఁడగు రాముఁడు యుద్ధంబున భయంకరంబగు నాసైన్యమునంతయు వధించుటం జూచి ఖరుఁడు కోపంబున మహా రథారూఢుఁడై వజ్రాయుధంబు ధరించిన యింద్రునిపగిది భయంకరాకారుఁడై రామునిపైకిఁ గవిసెను. 3౮

ఇది యిరువదియారవసర్గము.

ఇరువదియేడవసర్గము

సేనానాయకుఁడగు త్రిశిరుఁడు రామున కభిముఖంబుగా నడచిన ఖరుంజూచి యతనికడ్డముగాఁబోయి యీమాటం జెప్పెను. ౧

పరాక్రమశాలివగు ఖరుఁడా! నన్నాజ్ఞాపింపుము. ఈసాహసంబు వదలుము. ఇదిగో మహాబాహుఁడగు రాముని యుద్ధంబున వధించెదను. జూడుము. ౨

నేను సమస్తరాక్షసులకును వధ్యుండగు రాముని వధించెదను. అట్లు ఆయుధంబు దాఁకి సత్యముగాఁ బ్రతినగావించెదను. 3

నేనైనను ఈరాముని యుద్ధంబున వధించెదను. లేక రాముఁడేని నన్ను యుద్ధంబున వధించుఁ గాక. నీ విప్పుడు యుద్ధోత్సాహంబువదలి కొంచెము సేపు సాక్షివిగా నుండుము. ౪

ప్రహృష్టో వా హతే రామే జనస్థానం ప్రయాస్యసి,
మయి వా నిహతే రామం సంయుగాయోపయాస్యసి. ౫

ఖర స్త్రిశిరసా తేన మృత్యులోభా త్ప్రిసాదితః,
గచ్ఛ యుధ్యే త్యనుజ్ఞాతో రాఘవాభిముఖో యయౌ. ౬

త్రిశిరాశ్చ రథే నైవ వాజియుక్తేన భాస్వతా,
అభ్యద్రవ ద్రణే రామం త్రిశృఙ్గ ఇవ పర్వతః. ౭

శరధారాసమూహం తం మహామేఘ ఇవోత్సృజన్,
వ్యసృజ త్సదృశం నాదం జలార్ద్రిస్థ తు దున్దుభేః. ౮

ఆగచ్ఛన్తం త్రిశిరసం రాక్షసం ప్రేక్ష్య రాఘవః,
ధనుషా ప్రతిజగ్రాహ విధూన్వ న్సాయకాన్ శితాన్. ౯
స సంప్రహారస్తుములో రామత్రిశిరసో ర్బభౌ,
బభూవాతీవ బలినో స్సింహకుఞ్జరయోరివ. ౧౦
తత స్త్రిశిరసా బాణై ర్లలాటే తాడిత స్త్రిభిః,
అమర్షీ కుపితో రామస్సంరబ్ధ మిద మబ్రవీత్. ౧౧
అహో విక్రమశూరస్య రాక్షస స్యేదృశం బలమ్,
పుష్పై రివ శరై ర్యస్య లలాటేఽస్మి న్పరిక్షతః. ౧౨

మమాపి ప్రతిగృహ్ణీష్వ శరాంశ్చాపగుణా చ్చ్యుతాన్,

ఏవ ముక్త్వా తు సంరబ్ధ శ్శరా నాశీవిషోపమాన్. ౧౩
త్రిశిరో వక్షసి క్రుద్ధో నిజఘాన చతుర్దశ,

రాముఁడు హతుఁడగునేని నీవు సంతుష్టుఁడవై జనస్థానంబునకైనను బోఁగలవు. లేక నేను హతుఁడ నగుదునేని రాముని తోనేరి యుద్ధంబు గావింపుము. అని త్రిశిరుఁడు ఖరునితోఁ జెప్పెను. ౫

అత్రిశిరుఁ డీప్రకారంబున ఖరుని వేఁడుకొనియెను.

అంత ఖరుఁడు "పోయి యుద్ధంబుగావింపుము" అని యనుమతింప నాత్రిశిరుఁడు రామున కభిముఖంబుగాఁ బోయెను. ౬

త్రిశిరుఁడు మంచిగుఱ్ఱంబులు గట్టినదియు దేదీప్యమానంబునగు రథంబు నారోహించి మూఁడుతలలుగలవాఁడు కావున మూఁడుశిఖరములతోఁ గూడిన పర్వతంబుకరణి యుద్ధంబున రాముని పై కడరెను. ౭

ఆత్రిశిరుఁడు మహామేఘము జలధారలను విడుచునట్లు బాణంబులు గురిపించుచు నీటుం దడిసిన భేరినాదంబునకుఁ దుల్యంబుగా సింహనాదంబు గావించెను. ౮

రాముఁడు త్రిశిరుఁడు వచ్చుటం జూచి తీక్ష్ణంబులగు బాణంబులను వింటం గూర్చి ప్రయోగించుచు నాతనిం బ్రతిగ్రహించెను. ౯

అంత మహాబలశాలులగు నారామత్రిశిరులకు సింహంబునకు మదపు టేనుఁగునకుం బోలె గొప్ప తుములయుద్ధంబు గలిగెను. ౧౦

అంతఁ గ్రుద్ధుఁడైన రాముఁడు త్రిశిరునిచే నొసట మూఁడు బాణంబులు దాడితుఁడై మఱియుఁ గోపము నొంది యిట్లని చెప్పెను. ౧౧

ఆశ్చర్యము! మహాపరాక్రమశాలియు శూరుఁడునగు రాక్షసుని బలము చాల గొప్పదిగా నున్నది! ఈ బాణంబులు నానొసటందగిలి పుష్పంబులవలె నున్నవి!. ౧౨

ఇంక నా ధనుస్సునను౦డి వెడలెడు బాణంబులనుం బ్రతిగ్రహించి చూడుము. అని రాముఁడు త్రిశిరునితోఁ జెప్పెను.

ఆ రాముఁడు ఈప్రకారంబునం జెప్పి కుపితుండై వేగంబునఁ గ్రూర సర్పసమానంబులగు పదునాలుగు బాణంబులఁ ద్రిశిరుని యొమ్మున పై గాడ నేసెను.

చతుర్భి స్తురగా నస్య శరై స్సన్నతపర్వభిః. ౧౪
న్యపాతయత తేజస్వీ చతుర స్తస్య వాజినః,
అష్టభి స్సాయకై స్సూతం రథోపస్థా న్న్యపాతయత్. ౧౫
రామ శ్చిచ్ఛేద బాణేన ధ్వజం చాస్య సముచ్ఛ్రితమ్,
తతో హతరథా త్తస్మా దుత్పత న్తం నిశాచరమ్. ౧౬
బిభేద రామ స్తం బాణై ర్హృదయే సోఽభవ జ్జడః,

సాయకై శ్చాప్రమేయాత్మా సామర్ష స్తస్య రక్షసః. ౧౭
శిరాం స్యపాతయ ద్రామో వేగవద్భి స్త్రిభి శ్శితై,
స భూమా రుధిరోద్గారీ రామబాణాభిపీడితః. ౧౮
న్యపత త్పతితై ర్గ పూర్వం స్వశిరోభి ర్నిశాచరః,
హతశేషా స్తతో భగ్నా రాక్షసాగ ఖరసంశ్రయాః. ౧౯
ద్రవన్తి స్మ న తిష్ఠన్తి వ్యాఘ్రత్రస్తా మృగా ఇవ,
తా న్ఖరో ద్రవతో దృష్ట్వా నివర్త్య రుషిత స్స్వయమ్. ౨౦
రామమేవాభిదుద్రావ రాహు శ్చన్ద్రిమసం యథా,

ఇతి శ్రీమదరణ్యకాండే సప్తవింశస్సర్గః.

అష్టావింశస్సర్గః

నిహతం దూషణం దృష్ట్వా రణే త్రిశిరసా సహ,
ఖర స్యాప్యభవత్త్రాసో దృష్ట్వా రామస్య విక్రమమ్. ౧
స దృష్ట్వా రాక్షసం సైన్య మవిషహ్యం మహాబలః,
హత మేకేన రామేణ త్రిశిరోదూషణా వపి. ౨
తద్బలం హతభూయిష్ఠం విమనాః ప్రేక్ష్య రాక్షసః,
ఆససాద ఖరో రామం నమ్రుచి ర్వాసవం యథా. ౩

అంత మహాపరాక్రమశాలియగు రాముఁడు నాలుగుబాణంబులచేత నా త్రిశిరునిగుఱ్ఱంబుల నాలుగింటిని గూలనేసెను. ౧౪

రాముఁ డొనిమిడిబాణంబుల సారథిం గూలనేసెను. ఒక్కబాణంబున రథంబుపైనుండు ధ్వజంబును దెగవ్రేసెను. ౧౫

అంత రాముఁడు త్రిశిరుఁడు హతాశ్వంబగు నా రథంబునసుండి యుద్దమించుటం జూచి యాతని వక్షస్థలంబునఁ బెక్కుబాణంబులు గాడ నేయ నా రాక్షసుఁడు మూర్ఛిల్లెను. ౧౬

అప్రమేయబలుఁడగు రాముఁడు కోపమునొంది వేగవంతంబులగు మూఁడుకఱకుబాణంబుల నాత్రిశిరుని మూఁడుతలలను ఖండించెను. ౧౭

ఆ త్రిశిరుఁడు అట్లు రామబాణంబులచే ఖండితశిరస్కుఁడై నెత్తురు స్రక్కుచుఁ దలలతోఁగూడ నేలం గూలెను. ౧౮

అంత ఖరసైనికులలో హతశేషులగు రాక్షసులు భీతులయి పెద్దపులికి భయపడిన జింకలవగిది నిలువక పరుగెత్తిరి. ౧౯

ఖరుఁడు అట్లు పరుగెత్తుచున్న రాక్షసులఁ జూచి కుపితుఁడై వారల మఱలించి రాహువు చంద్రునిపైకిఁ బోవునట్లు రాముని పైకిఁ బోయెను. ౨౦

ఇది యిరువదియేడవసర్గము.

ఇరువదియొనిమిదవసర్గము

అట్లు రాముఁడు యుద్ధంబున దూషణునిఁ ద్రిశిరునింగూడ వధించినది చూచి ఖరుఁడును రాముని పరాక్రమంబునకు భయమునొందెను. ౧

మహాబలశాలియగు ఖరుఁడు ఒక్కరాముని చే దుర్జయంబగు రాక్షస సైన్యంబంతయుఁ ద్రిశిరుఁడును దూషణుఁడును వధింపఁబడుటను జూచి సైన్యమంతయు నశించుటం గని దుఃఖితుఁడై నముచి యింద్రునిపైకిఁ బోయినట్లు రాముని మీఁది కడరెను. ౩

విక్రుష్య బలవ చ్చాపం నారాచా న్ర్కక్తభోజనాన్,
ఖర శ్చిక్షేప రామాయ క్రుద్ధా నాశీవిషా నివ. ౬
జ్యాం విధూన్వాం స్తుబహుశ శ్చిక్షేయాస్త్రాణి దర్శయన్,
చకార సమరే మార్గా ఞ్చరై రథగతః ఖరః. ౭

స సర్వా శ్చ దిశో బాణైః ప్రదిశ శ్చ మహారథః,
పూరయామాస తం దృష్ట్వా రామోఽపి సుమహా ద్ధనుః. ౮

ససాయకై ర్ధర్విషాహై స్సుస్ఫులిఙ్గై రి వాగ్నిభిః,
నభశ్చకా రావివరం పర్జన్య ఇవ వృష్టిభిః. ౯

త ద్బభూవ శితై ర్బాణైః ఖరరామవిసర్జితైః,
పర్యాకాశ మనాకాశం సర్వత శ్శరసంకులమ్. ౧౦

శరజాలావృత స్సూర్యో న తదా స్మ ప్రకాశతే,
అన్యోన్యవధసంరమ్భా దుభయో స్సంప్రయుధ్యతోః. ౧౧

తతో నాలీకనారాచై స్తీక్ష్ణాగ్రై శ్చ వికర్ణిభిః,
ఆజఘాన ఖరో రామం తోత్రై రివ మహాద్విపమ్. ౧౨
తం రథస్థం ధనుష్పాణిం రాక్షసం పర్యవస్థితమ్,
దదృశు స్సర్వభూతాని పాశహ స్త మి వాన్తకమ్. ౧౩

హన్తారం సర్వసై న్యస్య పౌరుషే పర్యవస్థితమ్,
పరిశ్రాన్తం మహోస త్త్వం మేనే రామం ఖర స్తదా. ౧౪

ఖరుఁడు తనబలంబుకొలంది ధనుస్సు నాకర్షించి క్రుద్ధంబులగు కృష్ణ సర్పంబులవంటి రక్తభోజనంబులగు బాణంబుల రాముని పైఁ బ్రయోగించెను. ర

రథగతుఁడగు ఖరుఁడు యుద్ధంబున ధనుర్విద్యాపాండిత్యం బేర్పడ నానావిధంబుల బాణంబులు నారిం గూర్చుచు నస్త్రప్రయోగసామర్థ్యంబు దేటపడ నానామార్గంబుల బాణంబులు ప్రయోగించెను. ౫

మహారథుఁడగు రాముఁడును ఖరుఁడు తనమీఁదికి వచ్చుటం జూచి మహాధనుస్సున బాణంబులుగూర్చి సమస్తములయిన దిక్కులును విదిక్కులును నిండునట్లు బాణంబులు ప్రయోగించెను. ౬

ఆ రాముఁడు దుస్సహంబులును స్ఫులింగసహితంబులగు నగ్నులుంబోలె నున్నవియు నగు బాణంబులను మేఘుంబు వర్షంబు గురియునట్లు గురిపించి యాకాశంబునంతయుం సందులేనట్లు గావించెను. ౭

అట్లు ఖరుఁడును రాముఁడును ఒండొరులపైఁ బ్రయోగించుకొనిన బాణంబులచే నాచుట్టునున్న యాకాశంబంతయు బాణమయంబై నిరవకాశం బయినది. ౮

అప్పుడు ఒండొరుల వధింపు దలంపున నా రాముఁడును ఖరుఁడును యుద్ధంబుసేయుడు సూర్యుఁడు వారలబాణంబుల నావృతుఁడై ప్రకాశింప కుండెను. ౯

అంత బరిగోలలచే మహాగజంబును బొడుచునట్లు ఖరుఁడు తీక్ష్ణంబులగు నానావిధబాణంబులచే రాముని బ్రహరించెను. ౧౦

అట్లు రథగతుఁడును ధనుర్ధరుఁడును యుద్ధసన్నద్ధుఁడునై పాశహస్తుఁడగు యమునికైవడి భయంకరాకారుఁడై యున్న ఖరుఁ జూచి సమస్త భూతంబులును భయము నొందినవి. ౧౧

ఖరుఁడు రాముఁడు మహాబలుఁడును మహాపౌరుషుఁడునైనను అంతట మహాసైన్యమును వధించి యున్నాఁడు కావున నలసటనొందియుండునని తలంచెదను. ౧౨

తం సింహ మివ విక్రాన్తం సింహవిక్రాన్తగామినమ్,
దృష్ట్వా నోద్విజతే రామ స్సింహాః క్షుద్రమృగం యథా. ౧౩

తతస్సూర్యనికాశేన రథేన మహతా ఖరః,
ఆససాద రణే రామం పతఙ్గ ఇవ పావకమ్. ౧౪
తతోఽస్య సశరం చాపం ముష్టిదేశే మహోత్తనః,
ఖర శ్చిచ్ఛేద రామస్య దర్శయ న్పాణిలాఘవమ్. ౧౫
స పున స్త్వపరాం తప్త శరా నాదాయ వర్మణి,
నిజఘాన ఖరః క్రుద్ధ శ్శక్రాశనిసమప్రభాన్. ౧౬
తత స్తత్పరిహతం బాణైః ఖరముక్తై స్సుపర్వభిః,
పపాత కవచం భూమా రామస్యాదిత్యవర్చసః. ౧౭
తత శ్శరసహస్రేణ రామ మప్రతిమౌజసమ్,
అర్దయిత్వా మహానాదం ననాద సమరే ఖరః. ౧౮
సశరై రర్పితః క్రుద్ధ స్సర్వగాత్రేషు రాఘవః,
రరాజ సమరే రామో విధూమోఽగ్ని రివ జ్వలన్. ౧౯

తతో గమ్భీరనిర్హ్రాదం రామ శ్శత్రునిబర్హణః,
చకారాన్తాయ సరిపో స్సజ్య మన్య న్మహా ధనుః. ౨౦
సుమహ ద్వైష్ణవం యత్త దతిసృష్టం మహర్షిణా,
వరం తద్ధను రుద్యమ్య ఖరం సమభిధావత. ౨౧
తతఃకనకపుఙ్ఖైస్తు శరై స్సన్నతపర్వభిః,
బిభేద రామ స్సంక్రుద్ధః ఖరస్య సమరే ధ్వజమ్. ౨౨
స దర్శనీయో బహుధా వికీర్ణః కాఞ్చనధ్వజః,
జగామ ధరణీం సూర్యో దేవతానామివాజ్ఞయా. ౨౩

రాముఁడు అట్లు సింహమువలె నతిపరాక్రమశాలియయి యతివేగంబున వచ్చుచున్న యాఖరుం జూచి సింహము క్షుద్రమృగంబులం జూచి భయపడనట్లు ఎంత్రమాత్రము చలింపఁడయ్యెఁ. ౧౩

అంత మిడుత యగ్నిహోత్రమువీఁదికిఁ బోవునట్లు ఖరుఁడు యుద్ధంబున సూర్యప్రభంబగు మహారథంబుతో రామునివీఁది కడరెను. ౧౪

అంత ఖరుఁడు తనహస్తలాఘవం బేర్పడ నొక్కబాణమ్మున మహత్తుఁడగు రామునిధనుస్సును ముష్టిప్రదేశంబున ఖండించెను. ౧౫

ఆఖరుఁడు క్రుద్ధుఁడై మఱల దేవేంద్రుని వజ్రాయుధముంబోని యేడు బాణంబులఁదీసి రాముని కవచంబుపయి నేసెను. ౧౬

అంత ఖరుఁడు విడిచిన యా సప్తబాణంబులచేఁ గొట్టఁబడి రాముని కవచంబు నేలంబడెను. ఆట్లు కప్పువిడుచుటచే రాముఁడు సూర్యునికైవడిఁ దేజరిలెను. ౧౭

అంత ఖరుఁడు యుద్ధంబున మహాపరాక్రమశాలియగు రాముని వేయి బాణంబులం బ్రహరించి మహాధ్వనిగలుగునట్లు సింహనాదంబు గావించెను.

ఆ రాముఁడు యుద్ధంబున నట్లు దేహంబునం దంతటను బాణములచే బాధితుఁడై పరమకుపితుఁడై పొగలేక మండుచుండు నగ్నిహోత్రమువైవడిఁ బ్రకాశించెను. ౧౯

అంత శత్రువుల వధించునట్టి రాముఁడు శత్రువధార్థమయి గంభీరమయిన ధ్వనిగలదగు మఱియొక మహాధనుస్సును సజ్యంబు గావించెను. ౨౦

అగస్త్యమహాముని చే నియ్యఁబడిన వైష్ణవంబగు నమ్మహాధనువు దీసికొని రాముఁడు యుద్ధంబున ఖరునిపై కడచెను. ౨౧

అంత రాముఁడు కుపితుఁడై బంగారుపింజలుగలవియు ఋజుపర్వంబులు నగు బాణంబులచే ఖరునిధ్వజంబును ఖండించెను. ౨౨

దేవతలయాజ్ఞ చే సూర్యుఁడు భూమికివచ్చెనో యన సుందరంబగు నాకాంచనధ్వజంబు పెక్కుప్రయ్యలయి నేలఁబడినది. ౨౩

తం చతుర్భిః ఖరః క్రుద్ధో రామం గాత్రేషు మార్గణైః,
వివ్యాధ యుధి మర్మజ్ఞో మాతఙ్గ మివ తోమరైః. ౨౪

స రామో బహుభి ర్బాణైః ఖరకార్ముకనిస్సృతైః,
విద్ధో రుధిరసిక్తాఙ్గో బభూవ రుషితో భృశమ్. ౨౫

స ధనుర్ధన్వినాం శ్రేష్ఠః ప్రగృహ్య పరమాహవే,
ముమోచ పరమేష్వాస ష్షట్ఛరా నభిలక్షితాన్. ౨౬

శిరస్యేకేన బాణేన ద్వాభ్యాం బాహ్వో రథార్దయత్.
త్రిభి శ్చన్ద్రార్ధవక్త్రై శ్చ వక్షస్యభిజఘాన హ. ౨౭

తతః పఞ్చాన్మహాతేజా నారాచా న్భాస్కరోపమాన్,
జిఘాంసూ రాక్షసంక్రుద్ధ స్త్రయోదశ సమాదదే. ౨౮

తతోఽస్య యుగ మేకేన చతుర్భిశ్చతురో హయాన్,
షష్ఠేన తు శిర స్సఖ్యు ఖరస్య రథసారథేః. ౨౯

త్రిభి స్త్రివేణుం బలవా న్ద్వాభ్యా మక్షం మహాబలః,
ద్వాదశేన తు బాణేన ఖరస్య సశరం ధనుః. ౩౦

ఛిత్త్వా వజ్రనికాశేన రాఘవః ప్రహసన్నివ,
త్రయోదశేనేన్ద్రసమో బిభేద సమరే ఖరమ్. ౩౧

ప్రభగ్నధన్వా విరథో హతాశ్వో హతసారథిః,
గదాపాణి రవప్లుత్య తస్థౌ భూమౌ ఖర స్తదా. ౩౨

తత్కర్మ రామస్య మహారథస్య
సమేత్య దేవా శ్చ మహర్షయ శ్చ,

జీవస్థానంబులు చక్కఁగాఁ దెలిసినట్టిఖరుఁడు యుద్ధంబునఁ గుపి
తుఁడై చిల్లకోలల నేనుంగును బొడుచునట్లు రామునిజీవస్థానంబుల నాలుగు
బాణంబులచే నొప్పించెను. ౨౪

ఆరామునిఁడు అట్లు ఖరుఁడు ప్రయోగించిన పెక్కుబాణంబులచే
విద్ధుఁడై నెత్తుటందోఁగుచు మిక్కిలియు రోషంబు నొందెను. ౨౫

ధనుర్ధరులలోఁ నుత్తముఁడును మహాధనుర్ధరుఁడునగు నారాముఁడు
అట్లు యుద్ధంబున మఱియొకవిల్లుఁ జేకొని యుత్తమబాణంబుల నాఱింటిని
విడిచెను. ౨౬

అంత రాముఁడు శిరంబున నొకబాణముచేతను బాహులందు రెండ
మ్ములచేతను వక్షస్థలంబున మూఁడర్ధచంద్రబాణంబులచేతను ఖరుని
నొప్పించెను. ౨౭

అటుపిమ్మట మహాతేజుఁడగు రాముఁడు క్రుద్ధుఁడయి ఖరుని వధించు
టకై సూర్యసమానతేజంబులగు పదుమూఁడుబాణంబులఁ దీసెను. ౨౮

అంత దేవేంద్రసమానుఁడునుమహాబలపరాక్రమశాలియుఁనగు రాముండు
అనాయాసంబుగా నాపదుమూఁడుబాణంబులలో నొకబాణంబున రథము
కాఁడిని ఖండించి నాలుగింటిచే గుఱ్ఱంబులం గూలనేసి యాఱవబాణంబున
నతని సారథిశిరంబుఁ దెగవ్రేసి మూఁడింట యురఃకంధరముభేదించి రెంట
నక్షంబు దునియనేసి యంత వజ్రాయుధముంబోని పండ్రెండవబాణంబున
ఖరునిచేతనుండు బాణసహితంబగు ధనుస్సును ఖండించి పదుమూఁడవబాణం
బున ఖరుని నొప్పించెను. ౩౦

అప్పుడు ఖరుఁడు అట్లు భగ్నశరాసనుఁడు విరథుఁడును హతాశ్వుం
డును హతసారథియుం నై గద చేతంగొని రథంబుననుండి లంఘించి నేలపై
నిలిచెను. ౩౧

అప్పు డచ్చటికివచ్చి యాకాశంబున విమానగతులయియుద్ధంబంతయుఁ
జూచుచున్న దేవతలును మహర్షులును మహారథుఁడగు రాముఁడు ఖరుని

అపూజయ న్నాశ్రిజ్జలయః ప్రహృష్టా
స్తదా విమానాగ్రగతా స్సమేతాః. 33

ఇతి శ్రీమదరణ్యకాణ్డేఽష్టావింశస్సర్గః.

ఏకోనత్రింశస్సర్గః.

ఖరం తు విరథం రామో గదాపాణి మవస్థితమ్,
మృదుపూర్వం మహాతేజాః పరుషం వాక్య మబ్రవీత్. ౧

గజాశ్వరథసంబాధే బలే మహతి తిష్ఠతా,
కృతం సుదారుణం కర్మ సర్వలోకజుగుప్సితమ్. ౨

ఉద్వేజనీయో భూతానాం నృశంసః పాపకర్మకృత్,
త్రయాణా మపి లోకానా మీశ్వరోఽపి న తిష్ఠతి. ౩

కర్మ లోకవిరుద్ధం తు కుర్వాణం త్వణదాచర!,
తీక్ష్ణం సర్వజనో హన్తి సర్పం దుష్ట మి వాగతమ్. ౪

లోభా త్వాపాని కుర్వాణః కామా ద్వా యో న బుధ్యతే,
భ్రష్టః పశ్యతి తస్యాన్తం బ్రాహ్మణి కరకా ఇవ. ౫

వసతో దణ్డకారణ్యే తాపసా నర్థచారిణాః,
కిన్ను హత్వా మహాభాగా న్బలం ప్రాప్స్యసి రాక్షస!. ౬

న చిరం పాపకర్మాణః క్రూరా లోకజుగుప్సితాః,
ఐశ్వర్యం ప్రాప్య తిష్ఠన్తి శీర్ణమూలా ఇవ ద్రుమాః. ౭

విరథుం గావించుటనుజూచి పరమసంతుష్టులయి చేతులు మొగుడ్చుకొని యందఱు నొక్కటిగాఁ జేరి రామునిఁ బూజించిరి. 33

ఇది యిరువదియెనిమిదవసర్గము.

ఇరువదితొమ్మిదవసర్గము

మహాతేజుఁడగు రాముఁడు అట్లు విరథుఁడై గదాపాణియయి నిలిచి యున్న ఖరుం జూచి మెత్తనిమాటలచేఁ బరుషమయినయర్థము గలుగునట్లు ఈప్రకారంబునం జెప్పెను. 1

నీవు ఏనుంగులచేతను గుఱ్ఱంబులచేతను రథములచేతను నిండిన మహా సైన్యముతోఁగూడి సమస్తలోకంబులకును బాధకరంబును మహాభయంకరంబు నగు కార్యంబుఁ గావించితివి. 2

ప్రాణులకు దుఃఖంబుసేయుచు ఘాతుకుఁడై పాపంబులు సేయుచుండు నేని యతఁడు ముల్లోకంబులకును నాథుఁడైనను క్షేమంబు నొందఁజాలఁడు. 3

ఖరుఁడా! దుష్టసర్పమువచ్చినయెడ నందఱును దాని వధించునట్లు లోకవిరుద్ధంబగుకర్మ ముసేయువాఁడును భయంకరుఁడు నగువాని సమస్తజనులును వధింపఁబూనుదురు. 4

లోభంబునంగాని కామంబునంగాని యొడలు దెలియక పాపంబులు గావించునట్టివాఁడు భ్రష్టుఁడై వడిగల్లుఱాయిదిన్న నలికండ్లపామువలె దాని ఫలమును శీఘ్రంబునం బొందును. (వడిగల్లుఱాయి నలికండ్లపామునకు విష మనుట ప్రసిద్ధము.) 5

ఖరుఁడా! ధర్మచారులును మహాభాగులునగు దండకారణ్యంబున వసించుబుషులను వధించితివే. నీకు దానివలన నేమిఫలంబు గలిగినది? 6

పాపకర్ములును క్రూరులును లోకనిందితులు నగువారలు బహుకాల మైశ్వర్యంబు నొందియుండఁజాలరు. వేఁటు దెగినవృక్షములువలె శీఘ్రమున నాశంబు నొందుదురు. 7

అవశ్యం లభతే జన్తుః ఫలం పాపస్య కర్మణః,
ఘోరం పర్యాగతే కాలే ద్రుమాః పుష్ప మి వార్తవమ్. ౮

నచిరాత్ప్రాప్యతే లోకే పాపానాం కర్మణాం ఫలమ్,
సవిషాణా మి వాన్నానాం భుక్తానాం క్షణదాచర!. ౯

పాప మాచరతాం ఘోరం లోక స్యాప్రియ మిచ్ఛతామ్,
అహ మాసాదితో రాజ్ఞా ప్రాణా న్హన్తుం నిశాచర!. ౧౦

అద్య హి త్వాం మయా ముక్తా శ్శరాః కాఞ్చనభూషణాః,
విదార్య నిపతిష్యన్తి వల్మీక మివ పన్నగాః. ౧౧

యే త్వయా దణ్డకారణ్యే భక్షితా ధర్మచారిణః,
తా నద్య నిహత స్సఙ్ఖ్యే సనై ర్యోఽనుగమిష్యసి. ౧౨

అద్య త్వాం నిహతం బాణైః పశ్యన్తు పరమర్షయః,
నిరయస్థం విమానస్థా యే త్వయా హింసితాః పురా. ౧౩

ప్రహర త్వం యథాకామం కురు యత్నం కులాధమ!,
అద్య తే పాతయిష్యామి శిర స్తాలఫలం యథా. ౧౪

ఏవ ముక్త స్తు రామేణ క్రుద్ధ స్సంరక్తలోచనః,
ప్రత్యువాచ ఖరో రామం ప్రహస న్నిర్ధమూర్ఛితః. ౧౫

ప్రాకృతా న్రాక్షసా హత్వా యుద్ధే దశరథాత్మజ!,

ఋతుకాలము వచ్చినప్పుడు వృక్షములు అయ్యోఋతువుల ననుసరించి పుష్పంబులం బొందునట్లు పురుషుఁడు అనుభవకాలము వచ్చినప్పుడు తాను గావించిన పాపకర్మముల ఫలము నవశ్యము ననుభవించును. ల

ఖరుఁడా! విషమిశ్రితమయిన యన్నము భుజించినచో దానిఫలము శిక్షింబుననే యనుభవమునకు వచ్చునట్లు అత్యుత్కటంబులగు పాపంబులు గావించినవారలకు దానిఫలము అతిశిక్షింబునకు యనుభవమునకు వచ్చును. ౯

రాక్షసుఁడా! భయంకరంబు లగుపాపములు గావించువారలును లోకమునకుఁ గీడుగావించువారలునగు దుష్టాత్ములను వధించుటకై రాజయిన దశరథునియాజ్ఞచే నేను వచ్చియున్నాను. ౧౦

సర్పములు వల్మీకమును జొచ్చి యావలికి వెడలునట్లు ఇప్పుడు నేను ప్రయోగించుకాంచనభూషణంబు లగు బాణంబులు నీశరీరమును భేదించి యావలికిఁ బోఁగలవు. ౧౧

నీ విదివఱకు దండకారణ్యంబున ధర్మచారులగు మునుల నెవ్వ రెవ్వరి భక్షించియున్నావో ఇప్పుడు నీవు యుద్ధంబున నాచే నిహతుఁడవై సైన్య సహితంబుగా వారలయొద్దకుఁ బోఁగలవు. ౧౨

మున్ను నీచే హింసితులగు మహర్షు లిప్పుడు విమానగతులయి యాకాశంబుననుండి నాబాణంబుల నిహతుఁడవై నేలంగూలి దురవస్థనొందియున్న నిన్నుఁ జూతురుగాక. ౧౩

కులాధముఁడవగు ఖరుఁడా! ఇప్పుడు నీవు యథేచ్ఛముగాఁ నన్నుఁ బ్రహరింపుము. నీచే నైనంతమట్టుకుఁ జూడుము. ఇప్పుడె తాటిపండునుబోలె నీశిరస్సును నేలం బడవేసెదను. అని రాముఁడు ఖరునితోఁ బల్కెను. ౧౪

ఖరుఁడు రాముని మాటలను విని క్రుద్ధుఁడై కన్నుల నెఱ్ఱఁదనంబు గదురఁ పకపకనవ్వుచుఁ గోపావేశంబున నొడలుదెలియక ఆరాముని జూచి యిట్లని చెప్పెను. ౧౫

దశరథపుత్రుఁడవగు రాముఁడా! నీవు యుద్ధంబున నల్వులగు రాక్ష

ఆత్మనా కథ మాత్మాన మప్రశస్యం ప్రశంససి. ౧౬

విక్రాన్తా బలవన్తో వా యే భవన్తి నరర్షభాః,
కథయన్తి న తే కించి త్తేజసా స్వేన గర్వితాః ౧౭

ప్రాకృతా స్త్వకృతాత్మానో లోకే క్షత్రియపాంసనాః,
నిరర్థకం వికత్థన్తే యథా రామ! వికత్థసే. ౧౮

కులం వ్యపదిశ న్వీర సనురే ణోఽభిధాస్యతి,
మృత్యుకాలే హి సంప్రాప్తే స్వయ మప్రస్తవే స్తవమ్. ౧౯

సన్ధ్యైవ లఘుత్వం తే కత్థనేన విదర్శితమ్,
సువర్ణప్రతిరూపేణ తప్తే నేవ కుళాగ్నినా. ౨౦

న తు మా మిహ తిష్ఠన్తం పశ్యసి త్వం గదాధరమ్,
ధరాధర మివాకమ్ప్యం పర్వతం ధాతుభి శ్చితమ్. ౨౧

పర్యాప్తోఽహం గదాపాణి ర్హన్తుం ప్రాణా న్రణే తవ,
త్రయాణా మపి లోకానాం పాశహస్త ఇవా న్తకః. ౨౨

కామం బహ్వపి వక్తవ్యం త్వయి వక్ష్యామి న త్వహమ్,
అస్తం గచ్ఛే ద్ధి సవితా యుద్ధవిఘ్న స్తతో భవేత్. ౨౩

చతుర్దశ సహస్రాణి రాక్షసానాం హతాని తే,
త్వద్వినాశా త్క్రోధమేష్యామి తేషా మశ్రుప్రమార్జనమ్. ౨౪

ఇత్యుక్త్వా పరమక్రుద్ధ స్తాం గదాం పరమాజ్జదః,
ఖర శ్చిక్షేప రామాయ ప్రదీప్తా మశనిం యథా. ౨౫

సులంగొందఱఁ జంపి యింతలో మహాశూరుఁడవైనట్లు నిన్ను నీవే పొగడు కొనుచున్నావేమి? ౧౬

ఎవ్వరు పరాక్రమశాలులును బలవంతులు సైయుందురో అట్టిపురుష శ్రేష్ఠులు తమప్రతాపంబునకు గర్వించి తమ్ముఁ దామె యెంతమాత్రముఁ బొగడుకొనరు. ౧౭

రాముఁడా! ఇప్పుడు నీవు పొగడుకొనునట్లు అల్పులును బిఱికివాండ్రు నగు క్షత్రియాధములు నిష్ప్రయోజనముగాఁ దమ్ముఁ దామె పొగడు కొందురు. ౧౮

యుద్ధంబున మరణకాలంబు వచ్చియుండునప్పుడు ఆసమయమునందు వీరుఁ డెవ్వఁడు తనకులంబుఁ బొగడుకొని యాత్మస్తుతిఁ జేసికొనును? ౧౯

నీ వాత్మస్తుతిచేసికొనుటచేత నీయందలి యల్పత్వము స్పష్టముగాఁ దెలియవచ్చినది. మంచిబంగారురంగుతో మండుచుండు కుశాగ్ని యితరపదార్థ ముల దహింపఁజాలక యాఱిపోవునట్లు ఆత్మస్తుతిచేసికొని విఱ్ఱివీఁగువాఁడు ఇతరుల నెంతమాత్రము వధింపఁజాలక తానె వధింపఁబడును. ౨౦

ధాతువులతోఁగూడి పర్వతంబుకరణి నిశ్చలుఁడనై గదాధరుఁడనై నీయెదుట నిలిచియున్న ననుఁ జూచుచున్నావుగదా! ౨౧

ముల్లోకంబులకును బాశహస్తుఁడగు నంతకుఁ డొక్కఁడు చాలినట్లు నీప్రాణంబుల యుద్ధంబున హరింప నే నొక్కఁడఁ జాలుదును. ౨౨

మఱియు ని ట్లాత్మస్తుతిచేసికొనునట్టి నీవిషయమయి యింకను జాలఁ జెప్పవలసియున్నది. అయినను నిప్పుడు చెప్పను. అట్టుచెప్పినచో నాలస్యమయి సూర్యుఁడస్తమించి యుద్ధంబునకు విఘ్నంబు వచ్చును. ౨౩

నీవు పదునాలుగువేలరాక్షసుల వధించినావు. నేను ఇప్పుడు నిన్ను వధించి వారలయందఱి కన్నీళ్లు తుడిచెదను అని ఖరుఁడు రామునితోఁ జెప్పెను. ౨౪

మంచిబాహుపురులుగల ఖరుఁ డీప్రకారమునం జెప్పి పరమకుపితుఁడై వజ్రాయుధముంబోలెఁ బ్రకాశించుచున్నయాగదను రాముని పైవైచెను. ౨౫

ఖరబాహుప్రముక్తా సా ప్రదీప్తా మహతీ గదా,
భస్మవృక్షాం శ్చ గుల్మాం శ్చ కృత్వాఽగా త్తత్సమీపతః. ౨౬

తా మాపత న్తీం జ్వలితాం మృత్యుపాశోపమాం గదామ్,
అన్తరిక్షగతాం రామ శ్చిచ్ఛేద బహుధా శరైః. ౨౭

సావికీర్ణా శరై ర్భగ్నా పపాత ధరణీతలే,
గదా మన్త్రౌషధబలై ర్వ్యాళీవ వినిపాతితా. ౨౮

ఇతి శ్రీమదరణ్యకాణ్డే ఏకోనత్రింశస్సర్గః.

త్రింశస్సర్గః.

భిత్త్వా తు తాం గదాం బాణై ర్రాఘవో ధర్మవత్సలః,
స్మయమానః ఖరం వాక్యం సంరబ్ధ మిద మబ్రవీత్. ౧
ఏత త్తే బలసర్వస్వం దర్శితం రాక్షసాధమ!,
శక్తిహీనతరో మత్తో వృథా త్వ మవగర్జసి. ౨

ఏషా బాణవినిర్భిన్నా గదా భూమితలం గతా,
అభిధానప్రగల్భస్య తవ ప్రత్యర్థిఘాతినీ. ౩

య త్త్వ యోక్తం వినష్టానా మహ మశ్రుప్రమార్జనమ్,
రాక్షసానాం కరోమీతి మిథ్యా తదపి తే వచః. ౪

నీచస్య క్షుద్రశీలస్య మిథ్యావృత్తస్య రక్షసః,
ప్రాణా నపహరిష్యామి గరుత్మా నమృతం యథా. ౫

అట్లు అగ్నిహోత్రదత్త శరనిచేఁ బ్రయోగింపఁబడినదై మహాతేజంబున వెలుఁగుచు మార్గంబుననున్న వృక్షగుల్మంబుల భస్మముగావింపుచు నా రామని సమీపంబునకుం బోయెను. ౨౬

రాముఁడు అట్లు మృత్యుపాశంబువలె నగ్నిహోత్రదత్తశరజ్వలించుచు వచ్చుటం జూచి దాని నాకాశంబుననే బాణంబులచేఁ బెక్కుప్రయ్యలుగా ఖండించెను. ౨౭

అట్లు అగ్నిదత్త బాణములచే ఖండింపఁబడి తునకలు తునకలయి మంత్రౌషధంబులచే నిర్జితమయిన సర్పమువైవడి నేలంబడెను. ౨౮

ఇది యిరువదితొమ్మిదవసర్గము.

ముప్పదియవసర్గము.

పరమధార్మికుఁడగు రాముఁడు బాణంబులచే నాగదను ఖండించి పరిహాసముగావింపుచు ఖరుం జూచి సంరంభమున నిట్లని చెప్పెను. ౧

రాక్షసాధముఁడవగు ఖరుఁడా! నీబలమంతయుఁ జూపినావు. ఇంక నేమిసేయఁగలవు? నీవు బలంబున నాకన్నను హీనుఁడవయ్యు వ్యర్థముగాఁ బ్రేలెదవు. ౨

ఇంతదూరము ప్రేలితివే; నీవు మాటలు చెప్పుటయందుమాత్రము మహాసమర్థుఁడవు. ఇదిగో నీ వంతదూరము జయముగల్గించునని నమ్మియుండిన యీగద యిప్పుడు బాణంబులచే ఖండింపఁబడి నేలం బడినది. ౩

"నేను నిన్నువధించి యిప్పుడు యుద్ధంబున నీచే హతులయిన రాక్షసులకన్నీళ్లు తుడిచెదను" అని యిప్పుడు చెప్పితివే; ఆమాట యబద్ధమయినది గదా!. ౪

గరుత్మంతుఁడమృతమును హరించినట్లు నేను నీచుఁడవు దుష్టస్వభావుఁడవు నసదాచారసంపన్నుఁడవు రాక్షసుఁడవునగు నీప్రాణంబులను హరించెదను. ౫

అద్య తే చ్ఛిన్నకణ్ఠస్య ఫేనబుద్బుదభూషితమ్,
విదారితస్య మద్బాణై ర్మహీ పాస్యతి శోణితమ్. ౬
పాంసురూషితసర్వాఙ్గ స్సృక్తస్య స్తభుజద్వయః,
స్వప్స్యసే గాం సమాలిఙ్గ్య దుర్లభాం ప్రమదా మివ. ౭

ప్రవృద్ధనిద్రే శయితే త్వయి రాక్షసపాంసనే,
భవిష్యన్త్యశరణ్యానాం శరణ్యా దణ్డకా ఇమే. ౮
జనస్థానే హతస్థానే తవ రాక్షస! మచ్ఛరైః,
నిర్భయా విచరిష్యన్తి సర్వతో మునయో వనే. ౯

అద్య విప్రసరిష్యన్తి రాక్షస్యో హతబాన్ధవాః,
బాష్పార్ద్రవదనా దీనా భయా దన్యభయావహాః. ౧౦
అద్య శోకరసజ్ఞా స్తా భవిష్యన్తి నిరర్థకాః,
అనురూపకులాగ పతోన్మత్త యాసాం త్వం పతి రీదృశః. ౧౧
నృశంస! నీచ! కుద్రాత్మ! న్నిత్యం బ్రాహ్మణకణ్టక!,
యత్కృతే శఙ్కితై రగ్నౌ మునిభిగ పాత్యతే హవిః. ౧౨
త మేవ మభిసంరబ్ధం బ్రువాణం రాఘవం రణే,
ఖరో నిర్భర్త్సయామాస రోషా త్తరతరస్వనః. ౧౩
దృఢం ఖల్వావలిప్తోఽసి భయే ష్వపి చ నిర్భయః,
వాచ్యావాచ్యం తతో హి త్వం మృత్యువశోన్న బుధ్యసే.

ఇప్పుడు నాబాణంబుల విదారితుఁడవై కంఠము దెగిపడిన నీనురుఁగు బుగ్గలతోఁగూడిన క్రొత్తనెత్తురును భూమి త్రాగఁగలదు. ౬

నీ దుమ్మునం బొరలుచుఁ జేతులు సాఁచి పరుండినవాఁడవై దుర్లభ యగు వనితంబోలె భూమిని గాఢంబుగాఁ గవుఁగిలించుకొని దీర్ఘనిద్రం బొందఁగలవ్వు. ౭

రాక్షసాధముఁడవగు నీవట్లు దీర్ఘనిద్రఁబొంది శయనించిన పిమ్మట మహాతపశ్శాలులగు మునులు ఈదండకారణ్యంబున సుఖముగా నివసింతురు. ఓ ఖరుఁడా ! నాబాణములచేత నీజనస్థానంబునందలి రాక్షసు లందఱు హతులయినపిదప మును లీవనంబునం దంతటను నిర్భయముగా విహరింపఁ గలరు. ౮

ఇదివఱకు బుషులకు భయంబు గలిగించుచుండిన రాక్షసస్త్రీలు ఇప్పుడు తమబంధువులందఱు హతులగుటంజేసి కన్నీళ్లుగాఱఁ బరమదుఃఖితలయి భయంబునం బరుగెత్తఁగలరు. ౯౦

నీకు సరియయినకులంబునం బుట్టి యిట్టిదుర్మార్గుఁడవగు నిన్నుఁ బెండ్లాడిన రాక్షసవనితలు ఇప్పుడు దుఃఖరసంబెట్టిదో యెఱుంగఁగలరు. ౯౧

ఘాతుకుఁడవు నీచుఁడవు దురాత్ముండవు నెల్లప్పుడును బ్రాహ్మణులకుఁ గీడు గావించుచుండువాఁడవు నగుఖరుఁడా! నీనిమిత్తమయి మునులు హవిస్సు నగ్నిహోత్రమును ప్రేల్చునపుడెల్ల భయంబు నొందుదురు. ఆట్టి పరమ దుర్మార్గుఁడవగు నిన్నుఁ బెండ్లాడినస్త్రీలు ఇప్పుడు దుఃఖంబెట్టిదో తెలిసికొనఁ గలరు. అని రాముఁడు ఖరునితోఁ బల్కెను. ౯౨

అట్లు కుపితుఁడై చెప్పుచున్న రాముంజూచి ఖరుఁడు పరమక్రుద్ధుఁడై మహాధ్వని గదుర నారాముని నీప్రకారంబున బెదరించెను. ౯౩

నీవు మిక్కిలి గర్వితుఁడవు అందువలననే భయపడవలసిన కాలంబు లందునుగూడ నిర్భయుఁడవై మృత్యువశ్యుఁడ వగుటంజేసి "ఇది చెప్ప వచ్చు నిది చెప్పరాదు" అనిగూడఁ దెలియక నోటికివచ్చినట్లు ప్రేలు చున్నావు. ౯౪

కాలపాశపరిక్షిప్తా భవన్తి పురుషా హి యే,
కార్యాకార్యం న జానన్తి తే నిరస్తషడిన్ద్రియాఃం. ౧౫

ఏవ ముక్త్వా తతో రామం సంరుధ్య భ్రుకుటీం తతః,
స దదర్శ మహాసాల మవిదూరే నిశాచరః. ౧౬

రణే ప్రహరణ స్యార్థే సర్వతో హ్యవలోకయన్,
స త ముత్పాటయామాస సందశ్య దశనచ్ఛదమ్. ౧౭

తం సముత్క్షిప్య బాహుభ్యాం వినద్య చ మహాబలః,
రామ ముద్దిశ్య చిక్షేప హత స్త్వ మితి చాబ్రవీత్. ౧౮

త మాపత న్తం బాణౌఘై శ్ఛిత్వా రామస్తి ప్రతాపవాన్,
రోష మాహారయ త్తీవ్రం నిహన్తుం సమరే ఖరమ్. ౧౯

జాతస్వేద స్తతో రామో రోషా ద్రక్తా న్తలోచనః,
నిర్బిభేద సహస్రేణ బాణానాం సమరే ఖరమ్. ౨౦
తస్య బాణా న్తరా ద్రక్తం బహు సుస్రావ ఫేనిలమ్,
గిరేః ప్రస్రవణ స్యేవ తోయధారాపరిస్రవః. ౨౧

విహ్వల స్సకృతో బాణైః ఖరో రామేణ సంయుగే,
మత్తో రుధిరగన్ధేన తమే వాభ్యద్రవ ద్రుతమ్. ౨౨
త మాపత న్తం సంరబ్ధం కృతాస్త్రో రుధిరాప్లుతమ్,
అపాసర్ప త్ప్రతిపదం కించి త్త్వరితవిక్రమః. ౨౩

ఎవ్వరు మృత్యుపాశబద్ధు లగుదురో అట్టి పురుషులు ఇంద్రియాధీనతం దప్పి యుక్తాయుక్తంబు నెఱుంగఁజాలరు. అని ఖరుఁడు రామునితోఁ జెప్పెను. ౧౫

ఆఖరుఁడు రామునితో నీప్రకారంబునం జెప్పి యంత మొగంబున బొమముడిపాటు గదుర యుద్ధంబున నాయుధంబు నిమిత్తమయి నాలుగు ప్రక్కలం జూచుచు సమీపంబున నొక్క మహావృక్షముం గనెను. ౧౬

ఆఖరుఁడు రోషంబునఁ బెదవింగొఱుకుచు నా మహావృక్షముం బెఱికెను. ౧౭

మహాబలశాలి యగుఖరుఁడు చేతులతో నావృక్షంబునెత్తి సింహ నాదంబు గావించి రామునిపై నేసి "దీనితో నీవు హతుఁడవైతివి" అని చెప్పెను. ౧౮

మహాపరాక్రమశాలియగు రాముఁడు అట్లు తనపైకి వచ్చుచున్న యమ్మహావృక్షమును బాణములం దునియలుగావించి యుద్ధంబున ఖరుని వధించుటకై తీవ్రంబగు కోపంబు వహించెను. ౧౯

అంత రాముఁడు కోపంబునంజేసి దేహమంతయుఁ జెమటగాఁ గనుం గొనల నెఱ్ఱఁదనంబు గదుర ఖరుని వేయిబాణంబుల నొప్పించెను. ౨౦

ఆ ఖరునిదేహంబున రామునిబాణంబులం జేయఁబడిన గాయములనుండి ప్రస్రవణపర్వతముననుండి జలధారాప్రవాహములు స్రవించునట్లు నురుఁగుతోఁ గూడిన నెత్తు రెచ్చుగా స్రవించినది. ౨౧

మత్తుఁడగు నాఖరుఁడు యుద్ధంబున రామునిబాణంబులచే నవయవంబుల స్వాధీనత దప్పునట్లు గావింపఁబడి నెత్తురువాసనతో నారామునిపై కడరెను.

సమస్తాస్త్రవేత్తయు శీఘ్రవిక్రముఁడు నగు రాముఁడు అట్లు ఖరుఁడు మహావేగంబున నెత్తుటఁ దోఁగుచు వచ్చుటంజూచి బాణంబు విడువ నవకాశంబు గల్గుటకును ఖరునిమేని రుధిరదుర్గంధంబు సహింపఁజాలక పోవుటవలనను గొంచెము వెనుకకుఁ బోయెను. ౨౩

తతః పావకసంకాశం వధాయ సమరే శరమ్,
ఖరస్య రామో జగ్రాహ బ్రహ్మదణ్డ మి వాపరమ్. 27

స తం దత్తం మఘవతా సురరాజేన ధీమతా,
సందధే చాపి ధర్మాత్మా ముమోచ చ ఖరం ప్రతి. 28

స విముక్తో మహాబాణో నిర్ఘాతసమనిస్వనః,
రామేణ ధను రాయమ్య ఖర స్యోరసి చాపతత్. 29
స పపాత ఖరో భూమా దహ్యమాన శ్శరాగ్నినా,
రుద్రేణేవ వినిర్దగ్ధ శ్శ్వేతారణ్యే యథాఽన్తకః. 30
స వృత్ర ఇవ వజ్రేణ ఘేనేన నముచి ర్యథా,
బలో వేన్ద్రాశనిహతో నిపపాత హతః ఖరః. 31

తతో రాజర్షయ స్సర్వే సఙ్గతాః పరమర్షయః,
సభాజ్య ముదితా రామ మిదం వచన మబ్రువన్. 32
ఏతదర్థం మహాతేజా మహేన్ద్రః పాకశాసనః,
శరభఙ్గాశ్రమం పుణ్య మాజగామ పురన్దరః. 33

ఆనీత స్త్వ మిమం దేశ ముపాయేన మహర్షిభిః,
ఏషాం వధార్థం క్రూరాణాం రక్షసాం పాపకర్మణామ్. 34
తదిదం నః కృతం కార్యం త్వయా దశరథాత్మజ!,
సుఖం ధర్మం చరిష్యన్తి దణ్డకేషు మహర్షయః. 35

ఏతస్మి న్నన్తరే దేవా శ్చారణై స్సహ సఙ్గతాః,

అంత రాముఁడు ఖరవధార్థమయి యగ్నిహోత్రంబు పగిది వెలుఁగుచున్నదియు రెండవబ్రహ్మదండం బనందగియున్నదియు నగుబాణంబు గ్రహించెను. 27

ధర్మాత్ముఁడగు రాముఁడు మున్ను బుద్ధిమంతుఁడగు దేవేంద్రుఁడు అగస్త్యమహర్షి ద్వారంబున నొసంగిన యమ్మహాశరంబును సంధించి ఖరునిపై విడిచెను. 28

అట్లు అమ్మహాబాణము రామునిచే నాకర్ణాంతము ధనువు నాకర్షించి విడువఁబడి పిడుగుపడునట్లు మహాధ్వనిగదుర ఖరుని వక్షస్థలంబుఁ జొచ్చెను.

అంత నాఖరుఁడు రామబాణాగ్నిచే నిర్దగ్ధుఁడై శ్వేతారణ్యక్షేత్రము నందు రుద్రనేత్రాగ్నిదగ్ధుఁడైన యంధకాసురునిపగిది నేలం గూలెను. 29

వజ్రాయుధంబుచే నిహతుఁడైన వృత్రాసురుకైవడి నురుగుచే హతుఁడయిన నముచిభంగి,వజ్రాయుధహతుఁ డయిన బలాసురునిచాడ్పున నాఖరుఁడు రామబాణహతుఁడై నేలంగూలెను. 30

అంత రాజర్షులును బ్రహ్మర్షులు వచ్చిపరమసంతోషంబునొంది రాముం బూజించి యిట్లని చెప్పిరి. 31

మహాతేజుఁడును వృత్రాతాసురపాకాసురుల వధించినవాఁడునగు దేవేంద్రుఁడు ఈ ఖరాదివధముకొఱకే పవిత్రంబగు శరభంగాశ్రమంబునకు వచ్చెను. 32

ఘాతుకులును బాపాత్ములునగు నీ రాక్షసులవధార్థమై మహర్షులుపాయంబున నిన్నిస్థలంబుఁ జేరునట్లు గావించిరి. 33

దశరథమహారాజపుత్రుఁడవగు రాముఁడా! నీవు మాకు మిక్కిలియు సుఖకరమగు నీకార్యంబు గావించినావు. ఇఁకమీఁద మహర్షులు దండకారణ్యంబున సుఖంబుగా ధర్మంబు నాచరింతురు. అని మహర్షులు రామునితోఁ జెప్పిరి. 34

ఈ మధ్యమున దేవతలును జారణులును బరమసంతుష్టులయి మిక్కిలియు

దున్దుభీంశ్చాభినిఘ్నన్తః పుష్పవర్షం సమన్తతః. 33
రామ సోపరి సంహృష్టా ఏవృషు ర్వ్యస్మితా స్తదా,
అర్ధాధికముహూర్తేన రామేణ నిశితై శ్శరైః. 34
చతుర్దశ సహస్రాణి రక్షసాం భీమకర్మణామ్,
ఖరదూషణముఖ్యానాం నిహతాని మహాహవే. 35
అహో! బత! మహ త్కర్మ రామస్య విదితాత్మనః,
అహో! వీర్య మహో! దాక్ష్యం విష్ణో రివ హి దృశ్యతే. 36

ఇత్యేవ ముక్త్వా తే సర్వే యయు ర్దేవా యథాగతమ్,

వీతస్మి న్నన్తరే వీరో లక్ష్మణ స్సహ సీతయా. 32
గిరిదుర్గా ద్వినిష్క్రమ్య సువివే శాశ్రమం సుఖీ.

తతో రామ స్తు విజయీ పూజ్యమానో మహర్షిభిః. 37
ప్రవివే శాశ్రమం వీరో లక్ష్మణే నాభిపూజితః,

తం దృష్ట్వా శత్రుహన్తారం మహర్షీణాం సుఖావహమ్. 38
బభూవ హృష్టా వై దేహీ భర్తారం పరిషస్వజే,

ముదా పరమయా యుక్తా దృష్ట్వా రక్షోగణా న్హతాన్. 39
రామం చై వావ్యథం దృష్ట్వా తుతోష జనకాత్మజా.

తత స్తు తం రాక్షససంఘమర్దనం
సభాజ్యమానం ముదితై ర్మహర్షిభిః,

లియు నాశ్చర్యంబునొంది భేరులు వాయింపుచు రామునిపైఁ బూలవాన గురిపించిరి. 33

రాముఁడు మహాయుద్ధంబునందు ఒకటియు నఱుముహూర్తంబు లోపల భయంకరపరాక్రములగు ఖరదూషణులు మొదలయిన పదునాలుగు వేలరాక్షసుల వధించెను. 34-34½

ఆతఁజ్ఞానముగల రాముఁడు ఎంతటి గొప్పకార్యము గావించినాఁడు! ఆశ్చర్యము! ఈతని పరాక్రమము నీతని సామర్థ్యమును విష్ణుదేవునిపరాక్రమసామర్థ్యమ్ంబోలె నచింత్యంబు లయియున్నవి! ఆశ్చర్యము! అని దేవాదులు చెప్పిరి. 35

దేవతలు మున్నగువార లందఱు నీప్రకారమునం జెప్పి తమతమ నెలవులకుం బోయిరి.

ఇంతలో వీరుఁడగు లక్ష్మణుఁడు రాముఁడు జయించుటంజేసి పరమ సంతుష్టుండై సీతతోఁగూడఁ బర్వతగుహానుండి వెడలి యాశ్రమంబుఁ బ్రవేశించెను. 32

ఆంత జయమునొందినవాఁడును వీరుఁడునగు రాముఁడు మహర్షులచేఁ బూజింపఁబడుచు లక్ష్మణునిచే నెదుర్కొని పూజింపఁబడినవాఁడై తన యాశ్రమంబుఁ జొచ్చెను. 36

సీతాదేవియట్లు సమస్తశత్రువుల వధించినవాఁడును మహర్షులకుసుఖంబు గలిగించినవాఁడు నగు నారాముం జూచి సంతోషంబునొంది పెనిమిటిని గాఢంబుగాఁ గవుఁగిలించుకొనెను. 37

జనకమహారాజుకూఁతురైన సీతాదేవిరాక్షసులు హతులగుటకుఁ బరమ సంతోషంబునొంది రాముఁడును యుద్ధంబున నేమియు బాధనొందకుండుటం జూచి మఱియు నానందించెను. 40

అంత నప్పుడు చంద్రబింబముంబోలు ముఖంబుగల యాసీతాదేవి యట్లు సమస్తరాక్షసుల సంహరించినవాని సంతుష్టులగుమహర్షులచేఁ బూజింపఁ

పునః పరిష్వజ్య శశిప్రభాననా
బభూవ హృష్టా జనకాత్మజా తదా. ౪౧

ఇతి శ్రీమదరణ్యకాణ్డే త్రింశస్సర్గః.

ఏకత్రింశస్సర్గః

త్వరమాణ స్తతో గత్వా జనస్థానా దకమ్పనః,
ప్రవిశ్య లఙ్కాం వేగేన రావణం వాక్య మబ్రవీత్. ౧
జనస్థానస్థితా రాజ! న్రాక్షసా బహవో హతాః,
ఖర శ్చ నిహత స్సఙ్ఖ్యే కథంచి దహ మాగతః. ౨

ఏవ ముక్తో దశగ్రీవ క్రుద్ధ స్సంరక్తలోచనః,
అకమ్పన మువాచేదం నిర్దహ న్నివ చక్షుషా. ౩

కేన రమ్యం జనస్థానం హతం మమ పరాసునా,
ఖో హి సర్వేషు లోకేషు గతిం చాధిగమిష్యతి. ౪
నహి మే విప్రియం కృత్వా శక్యం మఘవతా సుఖమ్,
ప్రాప్తుం వైశ్రవణేనాపి న యమేన న విష్ణునా. ౫
కాలస్య చా ప్యహం కాలో దహేయ మపి పావకమ్,
మృత్యుం మరణధర్మేణ సంయోజయితు ముత్సహే. ౬
దహేయ మపి సంక్రుద్ధ స్తేజసాఽఽదిత్యపావకౌ,
వాతస్య తరసా వేగం నిహన్తు మహ ముత్సహే. ౭

తథా క్రుద్ధం దశగ్రీవం కృతాఞ్జలి రకమ్పనః,
భయా త్సందిగ్ధయా వాచా రావణం యాచతేఽభయమ్. ౮

బడుచున్నవానిని శ్రీరాముని మఱిమఱి గాఢంబుగాఁ గవుఁగిలించుకొని పరమ సంతోషంబు నొందెను. ౪౯

ఇది ముప్పదియవ సర్గము.

ముప్పదియొకటవసర్గము

అంత రావణునిచారుఁడగు నకంపనుఁడు జనస్థానంబుననుండి యతి వేగంబున లంకకుం బోయి రావణుని జూచి యిట్లని చెప్పెను. ౧

రాక్షసరాజుఁడవగు రావణుఁడా! జనస్థానంబున నున్న రాక్షసు లందఱు యుద్ధంబున హతులయిరి. ఖరుఁడును వధింపఁబడియె. నేనుమాత్రము ప్రయాసంబునఁ దప్పించుకొనివచ్చినాను. అని యకంపనుఁడు రావణునితోఁ జెప్పెను. ౨

రావణుఁడు అకంపనుని మాటను విని కుపితుఁడై కన్నుల నెఱ్ఱఁదనం బొప్ప దహించువాఁడువోలెఁ జుఱచుఱం జూచుచు నకంపనునితో నిట్లని చెప్పెను. ౩

మృత్యువశ్యుఁ డెవ్వఁడు జనస్థానంబునందలి రాక్షసుల వధించెను? ఇంక నతనికి సమస్తలోకంబులయందును గతి యెక్కడిది? ౪

దేవేంద్రుఁడుగాని కుబేరుఁడుగాని యముఁడుగాని విష్ణుఁడుగాని నా కప్రియంబు గావించిరేని యెంతమాత్రము సుఖంబు నొందఁజాలరు. ౫

నేను యమునకును యముఁడను. అగ్నినింగూడ దహింతును. మృత్యువునకును గూడ మరణంబు గలిగింతును. ౬

నేను గ్రుద్ధుఁడనగుదునేని సూర్యపావకుల నిద్దఱనుంగూడ దహింతును. వేగంబున వాయువేగంబును హరింతును. అని రావణుఁడు అకంపనునితోఁ జెప్పెను. ౭

అంత నకంపనుఁడు రావణుఁ డట్లు కుపితుఁడగుటనుజూచి చేతులు మొగిడ్చి భయంబున మాటలుతొట్రుపడ నభయం బొసంగుమని రావణుని యాచించెను. ౮

దశగ్రీవోఽ భయం తస్మై ప్రదదౌ రక్షసాం వరః,
స విస్రబ్ధోఽబ్రవీ ద్వాక్య మసందిగ్ధ మకమ్పనః. ౯
పుత్రో దశరథ స్యాస్తి సింహసంహననో యువా,
రామో నామ వృషస్కన్ధో వృత్తాయతమహాభుజః. ౧౦

వీరః పృథుయశా శ్శ్రీమానతుల్యబలవిక్రమః,
హతం తేన జనస్థానం ఖర శ్చ సహదూషణః. ౧౧

అకమ్పనవచ శ్శ్రుత్వా రావణో రాక్షసాధిపః,
నాగేన్ద్రఇవ నిశ్శ్వస్య వచనం చేద మబ్రవీత్. ౧౨
ససురేన్ద్రేణ సంయుక్తో రామ స్సర్వామరై స్సహా,
ఉపయాతో జనస్థానం బూహి కచ్చి దకమ్పన!. ౧౩

రావణస్య పున ర్వాక్యం నిశమ్య త దకమ్పనః,
ఆచచక్షే బలం తస్య విక్రమం చ మహాత్మనః. ౧౪
రామో నామ మహాతేజా శ్శ్రేష్ఠ స్సర్వధనుష్మతామ్,
దివ్యాస్త్రగుణసంపన్నః పురన్దరసమో యుధి. ౧౫
తస్యానురూపో బలవా న్సక్తాఙ్గో దున్దుభిస్వనః,
కనీయాఞ్ లక్ష్మణో నామ భ్రాతా శశినిభాననః. ౧౬

స తేన సహ సంయుక్తః పావకే నానిలో యథా,
శ్రీమా న్రాజవర స్తేన జనస్థానం నిపాతితమ్. ౧౭

రాక్షసశ్రేష్ఠుఁడగు రావణుఁ డాయకంపనున కభయం బొసంగెను.
ఆయకంపనుఁడు అంత భయంబువిడిచి ధైర్యంబున నిట్లని చెప్పెను.
లోకోత్తరమగు రూపముగలవాఁడును యౌవనవంతుఁడును ఆఁబోఁతు మూఁపువంటిమూఁపులుగలవాఁడును గుండ్రములయి నిడువులయి బలవంతంబు లయిన భుజంబులుగలవాఁడును వీరుండును మహోయశుఁడును శ్రీమంతుఁడును సరిలేనిబలపరాక్రమంబులుగలవాఁడును దశరథమహారాజపుత్రుఁడు నగు రాముఁడను నొక్కమహాపురుషుఁ డున్నాఁడు. ౧౦

అయ్యో! ఆరాముఁడే ఖరుఁడు దూషణుఁడు మొదలుగాఁగల జన స్థానంబునందలి రాక్షసుల నందఱను వధించెను. అని యకంపనుఁడు రావణు నితోఁ జెప్పెను. ౧౧

రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు అకంపనుఁడు చెప్పినమాటను విని సర్వరాజువలె వేఁడినిట్టూర్పులు పుచ్చుచు నిట్లని చెప్పెను. ౧౨

అకంపనుఁడా! ఆరాముఁడు దేవతల యందఱితోనుంగూడి జనస్థానంబు నకు వచ్చినాఁడా యేమి? నా కావివరంబుఁ జెప్పుము. అని అకంపనునితో రావణుఁడు చెప్పెను. ౧౩

అకంపనుఁడు మఱల రావణుఁడుచెప్పినమాటను విని మహాత్ముఁడగు నారాముని బలపరాక్రమంబులం జెప్ప నారంభించెను. ౧౪

రాముఁడు మహాతేజుఁడు సమస్తధనుర్ధరులలోను శ్రేష్ఠుఁడు. దివ్యా స్త్రంబులు దెలిసినవాఁడు. యుద్ధంబున దేవేంద్రునకు సాటివచ్చును. ౧౫

ఆరామునకు బలవంతుఁడును ఎఱ్ఱనిరేఖలతో నొప్పుచున్న కన్నులుగల వాఁడును భేరీధ్వనివలె గంభీరంబగు కంఠధ్వనిగలవాఁడును జంద్రబింబము వంటి ముఖముగలవాఁడునగు లక్ష్మణుఁడను తమ్ముఁ డొక్కఁడు గలఁడు. ౧౬

శ్రీమంతుఁడును రాజశ్రేష్ఠుఁడునగు నారాముఁడు వాయువగ్ని హోత్రునితోఁ గూడునట్లు ఆలక్ష్మణునితోఁ గూడియున్నాఁడు. ఆరాముఁడే జనస్థానంబునందలి రాక్షసుల నందఱ వధించెను. ౧౭

నైవ దేవా మహాత్మానో నాత్ర కార్యా విచారణా,

శరా రామేణ తూత్సృష్టా రుక్మపుఙ్ఖాః పతత్రిణః. ౧౪
సర్వాః పఞ్చాననా భూత్వా భక్షయన్తి స్మ రాక్షసాన్,
యేన యేన చ గచ్ఛన్తి రాక్షసా భయకర్శితాః. ౧౫
తేన తేన స్మ పశ్యన్తి రామ మే వాగ్రతః స్థితమ్,

ఇత్థం వినాశితం తేన జనస్థానం తవానఘ!. ౧౦

అకమ్పనవచ శ్శ్రుత్వా రావణో వాక్య మబ్రవీత్,
జనస్థానం గమిష్యామి హన్తుం రామం సలక్ష్మణమ్. ౧౧

అథైవ ముక్తే వచనే ప్రోవాచేద మకమ్పనః,
శృణు రాజ! న్యథావృత్తం రామస్య బలపౌరుషమ్. ౧౨

అసాధ్యః కుపితో రామో విక్రమేణ మహాయశాః,
ఆపగాయా స్సుపూర్ణాయా వేగం పరిహరే చ్ఛరైః. ౧౩
సతారగ్రహనక్షత్రం నభ శ్చా ప్యవసాదయేత్,

అసౌ రామస్తు మజ్జన్తీం శ్రీమా నభ్యుద్ధరే న్మహీమ్. ౧౪

భిత్త్వా వేలాం సముద్రస్య లోకా నాప్లావయే ద్విభుః,
వేగం వాపి సముద్రస్య వాయుం వా విధమే చ్ఛరైః. ౧౫

సంహృత్య వా పున ర్లోకా న్విక్రమేణ మహాయశాః,
శక్త స్స పురుషవ్యాఘ్ర స్సృష్టుం పునరపి ప్రజాః. ౧౬

మహోత్సులగు దేవత లెవ్వరును అచ్చటికివచ్చి రామునకు సాహాయ్యము సేయలేరు. ఈవిషయంబునందు సంశయింపవలసినది లేదు.

రామునిచేఁ బ్రయోగింపఁబడిన కాంచనపుంఖములగుబాణములు అయిదుతలలపాములయి రాక్షసులను భక్షించినవి. ౧౮

రాక్షసులు భయపీడితులయి యాత్మసంరక్షణార్థమయి యేయాయుధముం గొని యుద్ధంబుగావింపఁబూనుదురో రాముఁడును ఆయాయుధంబునే పట్టుకొని వారి కట్టెదుటఁ గాన్పించుచుండెను. ౧౯

పాపరహితుఁడవగు రావణుఁడా! రాముఁడీప్రకారంబుననీజనస్థానంబు నంతయు నాశంబు నొందించెను. అనియకంపనుఁడు రావణునితోఁ జెప్పెను.

రావణుఁడు అకంపనుఁడు చెప్పినమాటను విని యిట్లని చెప్పెను.

నేను జనస్థానంబునకుఁబోయి రాముని లక్ష్మణుని వధించిపుచ్చెదను. అని రావణుఁ డకంపనునితోఁ జెప్పెను. ౨౧

అట్లు రావణుఁడు చెప్పినదిచూచి యకంపనుఁ డిట్లని చెప్పెను.

రాక్షసరాజుఁడవగు రావణుఁడా! రామునిబలపరాక్రమంబుల యథార్థముగాఁ జెప్పెదను వినుము. ౨౨

మహోయశుఁడగు రాముని సాధింప నేరికి నలవిగాదు; అతఁడు కోపించునేని నిండినయేటిప్రవాహవేగమునుగూడ బాణంబులచే నిలుపును. ౨౩

ఆరాముఁడు నక్షత్రగ్రహంబులతోఁగూడ నాకాశంబునంతయు నశింపఁజేయం జాలును.

శ్రీమంతుఁడగు నీరాముఁడు మునిఁగిపోవుచున్న భూమినింగూడ లేవనెత్తును. ౨౪

స్వతంత్రుఁడగు రాముఁడు సముద్రము చెలియలికట్టను భేదించి లోకముల నన్నిటి సముద్రజలంబుల ముంచును. బాణంబుల సముద్రవేగంబుఁ గాని వాయువేగంబుఁ గాని నిలుపును. ౨౫

మహోయశుఁడగురాముఁడు పరాక్రమంబున లోకంబుల నన్నింటిని సంహరించి మఱల మొదటనుండి ప్రజల సృజించుటనుంగూడ సమర్థుఁడు,

న హి రామో దశగ్రీవ! శక్యో జేతుం త్వయా యుధి,
రక్షసాం వాపి లోకేన స్వర్గః పాపజనైరివ. 28
న తం వధ్యమహం మన్యే సర్వైర్దేవాసురైరపి,
అయం తస్య వధోపాయస్తం మమైకమనాశ్శృణు. 29

భార్యా తస్యోత్తమా లోకే సీతా నామ సుమధ్యమా,
శ్యామా సమవిభక్తాఙ్గీ స్త్రీరత్నం రత్నభూషితా. 2౯

నైవ దేవీ న గన్ధర్వీ నాప్సరా నాపి దానవీ,
తుల్యా సీమన్తినీ తస్యా మానుషీషు కుతో భవేత్. 30
తస్యాపహర భార్యాం త్వం ప్రమథ్య తు మహావనే,
స తయా రహితః కామీ రామో హాస్యతి జీవితమ్. 31

ఆరోచయత తద్వాక్యం రావణో రాక్షసాధిపః,
చిన్తయిత్వా మహాబాహు రకమ్పన మువాచ హ. 32
బాఢం కాల్యం గమిష్యామి హ్యేక స్సారథినా సహ,
ఆనయిష్యామి వైదేహీ మిమాం హృష్టో మహాపురీమ్. 33
అద్యైవ ముక్త్వా ప్రయయౌ ఖరయుక్తేన రావణః,
రథేనాదిత్యవర్ణేన దిశస్సర్వాః ప్రకాశయన్. 3౪

స రథో రాక్షసేన్ద్రస్య నక్షత్రపథగో మహాన్,
సంచార్యమాణ శ్శుశుభే జలదే చన్ద్రమా ఇవ. 3౫

రావణుఁడా! స్వర్గము పాపజనులకు సాధ్యముకానట్లు నీకుఁగాని మన రాక్షసులయందఱికుఁగాని యుద్ధంబున రాముని జయింప నలవిగాదు. 29

దేవాసుర లందఱు నొక్కటియయినను రాముని వధింపఁజాలరని నేను దలంచెదను.

రాముని వధించునుపాయం బొకటియున్నది; దానిం జెప్పెదను వినుము. 30

ఆ రామునకు లోకంబున సమస్తస్త్రీలలోఁ నుత్తమురాలును సుందరమయిన నడుముగలదియు యౌవనమధ్యస్థయును సమముగాఁగుదిరియుండు నవయవములుగలదియు రత్నాలంకారంబులతో నొప్పుచున్నదియం నగు సీత యనెడు భార్య గలదు. 31

ఆ సీతకు సరియయినవనిత దేవతలలోఁ గాని యప్సరసలలోఁ గాని దానవులలోఁగాని లేదు. ఇంక మనుష్యులలో లేదని చెప్పనేల? 32

నీ వామహారణ్యంబునకుఁ బోయి బలాత్కారంబున నారాముని భార్యను దీసికొనిరమ్ము.

ఆ రాముఁడు కాముకుఁడుగావున సీతను విడిచియుండఁజాలక ప్రాణంబులు విడుచును. అని అకంపనుఁడు రావణునితోఁ జెప్పెను. 33

రాక్షసరాజుఁడగు రావణుఁడు అకంపనుఁడు చెప్పినమాట చక్కఁగానే యున్నదని తలఁచి యోచించి యకంపనునిం జూచి యిట్లని చెప్పెను. 34

మంచిది, నే నొక్కఁడనే సారథితోఁగూడఁ బ్రొద్దున లేచిపోయి సంతోషంబున సీత నిచ్చటికిఁ దీసికొని వచ్చెదను. 35

రావణుఁ డీప్రకారంబునంజెప్పి యంతఁ బ్రాతఃకాలంబున గాడిదలు పూన్చినసూర్యప్రభంబగు రథంబు నారోహించి దిక్కులు వెలుఁగంజేయుచు వెడలెను. 36

ఆకాశంబునందుఁబోవుచున్న యారాక్షసరాజుఁడగు రావణుని మహారథము మేఘమండలంబునం దిరుగు చంద్రునిభంగిఁ బ్రకాశింపుచుండెను. 37

స మారీచాశ్రమం ప్రాప్య తాటకేయ ముపాగమత్,
మారీచేనార్చితో రాజా భక్ష్యభోజ్యై రమానుషైః. 3౬

తం స్వయం పూజయిత్వా తు ఆసనేనోదకేన చ,
అర్థోపహితయా వాచా మారీచో వాక్య మబ్రవీత్. 3౭
కచ్చి త్సుకుశలం రాజ! న్లోకానాం రాక్షసేశ్వర!,
ఆశజ్కేనాథ! జానే త్వం యతస్తూర్ణ మి హాగతః. 3౮

ఏవముక్తో మహాతేజా మారీచేన స రావణిః,
తతగ పశ్చా దిదం వాక్య మబ్రవీ ద్వాక్యకోవిదః. 3౯
ఆరక్షో మే హత స్తాత! రామేణాక్లిష్టకర్మణా,
జనస్థాన మవధ్యం తత్సర్వం యుధి నిపాతితమ్. ౪౦

తస్య మే కురు సాచివ్యం తస్య భార్యాపహారణే,

రాక్షసేన్ద్రివచ శ్శ్రుత్వా మారీచో వాక్య మబ్రవీత్. ౪౧

ఆఖ్యాతా కేన సీతా సా మిత్రరూపేణ శత్రుణా,
త్వయా రాక్షసశార్దూల! కో న నన్దతి నిన్దితః. ౪౨

సీతామిహానయ స్వేతి కో బ్రవీతి బ్రవీహి మే,

ఆ రావణుఁడు మారీచాశ్రమంబుఁ జేరి యచ్చటఁ దేరుడిగ్గి తాటకా పుత్రుఁడగు మారీచునొద్దకుఁ బోయెను.

మారీచుఁడు మనుష్యదుర్లభంబులగు భక్ష్యభోజ్యంబులచే రాక్షసరాజుఁడగు రావణునిఁ బూజించెను. 3౬

మారీచుఁడు ఆసనోదకంబుల నారావణునిఁ బూజించి మహార్థం బగు వచనంబున రావణుని జూచి యిట్లని చెప్పెను. 3౭

రాక్షసరాజుఁడ వగు రావణుఁడా! రాక్షసులందఱు క్షేమమాయేమి? నీ వింతశీఘ్రముగా నచ్చుటవలన నాకు సంశయమగుచున్నది. అని మారీచుఁడు రావణునితోఁ జెప్పెను. 3౮

మహాతేజుఁడు మాటలుచెప్పుటయందుఁ బండితుఁడు నగు రావణుఁడు మారీచుఁడు చెప్పినమాటను విని యంతఁ దా నిట్లని చెప్పెను. 3౯

మారీచుఁడా! నాతలారివాఁడైనఖరుని రాముఁడు వధించినాఁడు? మఱియు ఎట్టివారికి వధింప నలవిగాని వారలగు జనస్థానమునందలి రాక్షసులందఱు యుద్ధంబున రామునిచే హతులయిరి. ౪౦

ఆ రామునిభార్య నపహరించు విషయమునందు బంధువులం బోగొట్టుకొనియున్న నాకు నీవు సాహాయ్యంబు గావింపుము. అని రావణుఁడు మారీచునితోఁ జెప్పెను.

మారీచుఁడు రాక్షసరాజుఁడగు రావణుఁడు చెప్పినమాటను విని యిట్లని చెప్పెను. ౪౧

రాక్షసశ్రేష్ఠుఁడ వగు రావణుఁడా! స్నేహితుఁడువలె నటించుచు నీపై విరోధంబుగొని నిన్ను నాశంబు నొందింపఁ దలఁచినవాఁ డెవ్వఁడు నీకు సీత పేరుచెప్పెను? ఎవ్వఁడు నీచే నైశ్వర్యమదంబునఁ దిరస్కృతుఁడై నీపై నసూయగొనియున్నాఁడు! ౪౨

సీత నిచ్చటికిఁ దెమ్మని యెవ్వఁడు నీకుఁ జెప్పెను? నా కతనిం జెప్పుము.

రక్షోలోకస్య సర్వస్య కశ్మలఙ్గం ఛేత్తు మిచ్ఛతి. ౪౩
ప్రోత్సాహయతి కశ్చ త్వాం సచ శత్రు రసంశయః.

ఆశీవిషముఖా ద్దంష్ట్రా ముద్ధర్తుం చేచ్ఛతి త్వయా. ౪౪

కర్మణా తేన కేనాసి శాపథం ప్రతిపాదితః,
సుఖసుప్తస్య తే రాజ! న్ప్రహృతం కేన మూర్ధని. ౪౫

విశుద్ధవంశాభిజనాగ్రహస్త
స్తేజోమద స్సంస్థితదోర్విషాణః,
ఉదీక్షితుం రావణ! నేహ యుక్త
స్ససంయుగే రాఘవగన్ధహస్తీ. ౪౬

అసౌ రణాన్తస్థితిసన్ధివాలో
విదగ్ధరక్షోమృగహా నృసింహః,
సుప్తస్త్వయా బోధయితుం న యుక్త
శ్శరాజ్జపూర్ణో నిశితాసిదంష్ట్రః. ౪౭

చాపావహారే భుజవేగపఙ్కే
శరోర్మిమాలే సుమహాహవౌఘే,
న రామపాతాళముఖేఽతిఘోరే
ప్రస్కన్దితుం రాక్షసరాజ! యుక్తమ్. ౪౮

ప్రసీద లఙ్కేశ్వర! రాక్షసేన్ద్ర!
లఙ్కాం ప్రసన్నో భవ సాధు గచ్ఛ;
త్వం స్వేషు దారేషు రమస్వ నిత్యం
రామ స్సభార్యో రమతాం వనేషు. ౪౯

ఎవ్వడు రాక్షసలోకమునకంతయుఁ బ్రధానభూతుఁడవైన నిన్ను నాశంబు నొందింపఁగోరినాఁడు? ఎవ్వఁడు నిన్నీవిషయంబునఁ బ్రోత్సాహపఱచుచున్నాఁడో అతఁడు నీకు శత్రువు సందేహములేదు. ౪౩

ఎవ్వఁడు నిన్నుఁ గ్రూరసర్పమునోటనుండి కోఱం బెఱుకు మనుచున్నాఁడు? ౪౪

ఎవ్వఁ డేయంపాయంబున నీకిట్టి దుర్బుద్ధి గలుగునట్లు గావించినాఁడు.

రాక్షసరాజుఁడవగు రావణుఁడా! నిష్కారణముగా నెవ్వఁడు నీకు మహానర్థము గలిగింపఁదలంచినాఁడు? ౪౫

రావణుఁడా! పరిశుద్ధమయిన వంశమునందుఁ బుట్టుటయే తొండముగాఁ గలదియుఁ బ్రతాపమే మదముగాఁగలదియు బాహువులె కొమ్ములుగాఁ గలదియునగు దేని గంధను మూర్కొని యితరగజంబులు పరుగెత్తునో అట్టి రాముఁడను మదపుటేనుఁగును యుద్ధంబునఁ దేఱిచూడఁజాలవ నలవిగాదు.

యుద్ధాగ్రంబున నుండుటయే కోపంబున నడుముదాఁకి యుండు వాలంబుగాఁగలదియుం శూరులగు రాక్షసులను మృగంబులం జంపునదియుం బాణంబులే నఖాద్యవయవములుగాఁ గలదియుఁ గఱకుఖడ్గంబులె కోఱలుగాఁ గలదియునగు నిదురించియున్న రాముఁ డనుసింహమును నీవు మేలుకొలుపఁ దగదు. ౪౬

రాక్షసరాజుఁడవగు రావణుఁడా! ధనుస్సను మొసలిగలదియుం బాహావేగం బనునడుసుగలదియుం బాణంబు లనుతరంగసమూహముగలదియుం యుద్ధంబు మహాజలప్రవాహముగలదియుం మహాభయంకరంబు నగురాముఁడను మహాబిలంబునోటం బడుట యొంతమాత్రము యుక్తముగాదు. ౪౭

లంకానాథుఁడవు రాక్షసరాజుఁడవునగు రావణుఁడా! అట్లు కావున నీవు కోపంబు విడువుము; ప్రసన్నుఁడవయి లంకకుఁ బొమ్ము; అచ్చట నీభార్యలం గూడి నానావిధభోగంబుల ననుభవింపుము; రాముఁడు తన భార్యం గూడి యడవులం క్రీడింపుచుండుఁగాక అని మారీచుఁడు రావణునితోఁ జెప్పెను. ౪౮

ఏవ ముక్తో దశ గ్రీవో మారీచేన స రావణః,
న్యవర్తత పురీం లఙ్కాం వివేశ చ గృహోత్తమమ్. ౫౫

ఇతి శ్రీమదరణ్యకాణ్డ ఏకత్రింశస్సర్గః.

ద్వాత్రింశస్సర్గః

తత శ్శూర్పణఖా దృష్ట్వా సహస్రాణి చతుర్దశ,
హతా న్యేకేన రామేణ రక్షసాం భీమకర్మణామ్. ౧

దూషణం చ ఖరం చైవ హతం త్రిశిరసా సహ,
దృష్ట్వా పున ర్మహానాదం ననాద జలదో యథా. ౨

సా దృష్ట్వా కర్మ రామస్య కృత మన్యై స్సుదుష్కరమ్,
జగామ పరమోద్విగ్నా లఙ్కాం రావణపాలితామ్. ౩

సా దదర్శ విమానాగ్రే రావణం దీప్తతేజసమ్,
ఉపోపవిష్టం సచివై ర్మరుద్భి రివ వాసవమ్. ౪

ఆసీనం సూర్యసఙ్కాశే కాఞ్చనే పరమాసనే,
రుక్మ వేదిగతం ప్రాజ్యం జ్వలన్త మివ పావకమ్. ౫

దేవగన్ధర్వభూతానా మృషీణాం చ మహాత్మనామ్,
అజేయం సమరే శూరం వ్యాత్తానన మి వాన్తకమ్. ౬

దేవాసురవిమర్దేషు వజ్రాశనికృతవ్రణమ్,
ఐరావతవిషాణాగ్రై రుద్ధృష్టకిణవక్షసమ్. ౭

ఆ రావణుఁడు మారీచుఁడు చెప్పినమాటను విని మఱలి లంకకు బోయి సరోత్తమంబగు తనగృహముం బ్రవేశించెను. ౫౦

ఇది ముప్పదియొకటవసర్గము.

ముప్పదిరెండవసర్గము

అంత శూర్పణఖ రాముఁడొక్కఁడే భయంకరపరాక్రములగు పదునాలుగువేలరాక్షసులను దూషణనిఖరుని త్రిశిరుని వధించుటఁ జూచి మఱల మహాధ్వనిగలుగునట్లు మేఘంబువలె గర్జించెను. ౧-౫

ఆ శూర్పణఖ మఱియెవ్వరికిని జేయనలవిగానట్టి రాముని కార్యమును జూచి మిక్కిలియు భయంబువొంది రావణపాలితంబగు లంకకుఁ బోయెను. ౩

ఆ శూర్పణఖ దేవతలతోఁగూడఁ గూర్చుండిన దేవేంద్రుఁడుంబోలెఁ బుష్పకవిమానాగ్రంబున మంత్రులతోఁగూడఁ గూర్చుండియున్నవాఁడును మహాతేజుఁడునగు రావణునిం జూచెను. ౪

సూర్యసమానతేజుఁడును గాంచనాసనంబునం గూర్చుండి బంగారు వేదికయందు హెచ్చుగా నేయివ్రేల్చుటచే జ్వలించుచున్న యగ్నిహోత్రుఁడుం బోలెఁ దేజరిల్లుచున్నవాఁడు నగు రావణుని శూర్పణఖ చూచెను. ౫

దేవతలకుఁగాని గంధర్వులకుఁగాని భూతంబులకుఁగాని మహోత్సులగు ఋషులకుఁగాని యుద్ధంబున జయింపనలవిగానివాఁడును శూరుఁడును నోఱు దెఱచుకొనియుండు యముఁడువలె భయంకరాకారుఁడునగు రావణుని శూర్పణఖ చూచెను. ౬

దేవాసురయుద్ధంబులందు వజ్రాయుధప్రహారంబులచేఁ గలిగినగాయములతో గూడినవాఁడును ఐరావతము కొమ్ములతోఁ గీఱుటచేఁ గలిగిన కాయలతో నొప్పువక్షస్థలంబుగలవాఁడునగు రావణుని శూర్పణఖ చూచెను. ౭

వింశద్భుజం దశగ్రీవం దర్శనీయపరిచ్ఛదమ్,
విశాలవక్షసం వీరం రాజలక్షణశోభితమ్. ౯

స్నిగ్ధవైడూర్యసఙ్కాశం తప్తకాఞ్చనకుణ్డలమ్,
సుభుజం శుక్లదశనం మహాస్యం పర్వతోపమమ్. ౧౦

విష్ణుచక్రనిపాతైశ్చ శతశో దేవసంయుగే,
అనేకశస్త్రప్రహారైశ్చ మహాయుద్ధేషు తాడితమ్. ౧౧

ఆహతాబ్జల సమ్తైశ్చ దేవప్రహరణైస్తథా,
అక్షోభ్యాణాం సముద్రాణాం క్షోభణం క్షిప్రకారిణమ్. ౧౨

క్షేప్తారం పర్వతేన్ద్రాణాం సురాణాం చ ప్రమర్దనమ్,
ఉచ్చేత్తారం చ ధర్మాణాం పరదారాభిమర్శనమ్. ౧౩

సర్వదివ్యాస్త్రవిత్తారం యజ్ఞవిఘ్నకరం సదా,
పురీం భోగవతీం ప్రాప్య పరాజిత్య చ వాసుకిమ్. ౧౩
తక్షకస్య ప్రియాం భార్యాం పరాజిత్య జహార యః,

కైలాసపర్వతం గత్వా విజిత్య నరవాహనమ్. ౧౪

ఇరువదిచేతులును బదితలలును గలవాఁడును సుందరములయిన ఛత్ర చామరాదులతో నొప్పుచున్నవాఁడును విశాలంబగు బొమ్మగలవాఁడును రాజచిహ్నశోభితుఁడునగు రావణుని శూర్పణఖ చూచెను. ౬

ఆభరణస్థగితంబులగు సుందరంబులయిన వైడూర్యమణులచేఁ బ్రకా శించుచున్నవాఁడును దప్తకాంచనమయంబులగు కుండలంబులు దాల్చిన వాఁడును దీర్ఘముగా గుండ్రముగానుండు భుజములుకలవాఁడును దెల్లనిదంత ములుగలవాఁడును బెద్దనోరువాఁడును బర్వతాకారుఁడునగు రావణుని శూర్ప ణఖ చూచెను. ౯

దేవతలతో యుద్ధంబుసేయునప్పుడు పెక్కుమాఱులు విష్ణుదేవుని చక్రముచేతను ఇతరములయిన మహాయుద్ధములందు నానావిధములయిన దివ్యాయుధములచేతను గొట్టఁబడియు వానినన్నిఁటిని సరకుసేయని మహాబలుఁ డగు రావణుని శూర్పణఖ చూచెను. ౧౦

అట్లు దేవతల సమస్తాయుధంబులచేతను బెక్కుమాఱులు ప్రహరింపఁ బడిన దేహముగలవాఁడును అక్షోభ్యములగు సముద్రములకును క్షోభంబు గలిగించువాఁడును ఏకార్యమునేని యతివేగంబునం జేయువాఁడునగు రావణుని శూర్పణఖ చూచెను. ౧౧

మహాపర్వతంబుల నెగురవేయువాఁడును దేవతల మర్దించువాఁడును ధర్మముల నశింపఁజేయువాఁడును బరస్త్రీగామియు నగు రావణుని శూర్పణఖ చూచెను. ౧౨

సమస్త దివ్యాస్త్రంబులనుం బ్రయోగింపఁదెలిసినవాఁడును ఎల్లప్పుడును యాగంబులకు విఘ్నంబుసేయువాఁడు నగురావణుని శూర్పణఖ చూచెను.

ఎవ్వఁడు భోగవతియను సర్పరాజనగరమునకుఁ బోయి వాసుకిని జయించి బలాత్కారంబునఁదక్షకుని ప్రియభార్యలనపహరించెనో అట్టిరావణుని శూర్పణఖ చూచెను. ౧౩

ఎవ్వఁడు కైలాసపర్వతంబునకుఁ బోయి కుబేరుని జయించి కామ

విమానం పుష్పకం తస్య కామగం వై జహార యః,
వనం చైత్రరథం దివ్యం నలినీం నన్దనం వనమ్. ౧౫
వినాశయతి యః క్రోధా ద్దేవోద్యానాని వీర్యవాన్,

చన్ద్రసూర్యౌ చ మహాభాగా వుత్తిష్ఠన్తౌ పరన్తపౌ. ౧౬
నివారయతి బాహుభ్యాం య శ్శైలశిఖరోపమః,

దశవర్ష సహస్రాణి తప స్తప్త్వా మహావనే. ౧౭
పురా స్వయంభువే ధీర శ్శిరాం స్యుపజహార యః,

దేవదానవ గన్ధర్వ పిశాచ పతగోరగైః. ౧౮
అభయం యస్య సంగ్రామే మృత్యుతో మానుషా దృతే,

మన్త్రై రభిష్టుతం పుణ్య మధ్వరేషు ద్విజాతిభిః. ౧౯
హవిర్ధానేషు య స్సోమ ముపహన్తి మహాబలః,

ఆహ్వయజ్ఞహరం క్రూరం బ్రహ్మఘ్నం దుష్టచారిణమ్. ౨౦
కర్కశం నిరనుక్రోశం ప్రజానా మహితే రతమ్,

రావణం సర్వభూతానాం సర్వలోకభయావహమ్. ౨౧
రాక్షసీ భ్రాతరం శూరం సా దదర్శ మహాబలమ్,

తం దివ్యవస్త్రాభరణం దివ్యమాల్యోపశోభితమ్. ౨౨

గమనంబగు నతనిపుష్పకవిమానంబు నపహరించెనో అట్టి మహాబలు రావణుని శూర్పణఖ చూచెను. ౧౪

ఎవ్వఁడు కుబేరునిచైత్రరథవనంబును అతనిపుష్కరిణిని ఇంద్రునినంద వనంబును మఱియుఁ నితరదేవతల యుద్యానవనంబులను గోపంబున నాశంబు నొందించెనో అట్టిమహాపరాక్రమశాలినిరావణుని శూర్పణఖ చూచెను. ౧౫

పర్వతశిఖరాకారుఁడగు నెవ్వఁడు మహాభాగులఁను శత్రువులఁ దపింపఁ జేయువారలు నగుచంద్రసూర్యు లుదయించునప్పుడు వారలఁ జేతులచే నడ్డగించునో ఆట్టిరావణుని శూర్పణఖ చూచెను. ౧౬

ఏధైర్యశాలి మున్ను మహావనంబునఁ బదివేలయేఁండ్లత్యుగ్రంబుగాఁ దపంబు గావించి తనదలలను ఖండించి వానిచే బ్రహ్మదేవునిఁ బూజించెనో అట్టిరావణుని శూర్పణఖ చూచెను. ౧౭

ఎవ్వనికి మనుష్యుఁడొక్కఁడుదక్క దక్కినదేవదానవగంధర్వ పిశాచ పతగోరగాదులవలన యుద్ధంబున మరణభయము లేదో ఆరావణుని శూర్పణఖ చూచెను. ౧౮

ఏమహాబలశాలి యాగములందు బ్రాహ్మణులచే మంత్రంబుల నభిష్టుతంబును బవిత్రంబునగు యాగశాలలయందలి సోమమును నశింపఁజేయునో ఆ రావణుని శూర్పణఖ జూచెను. ౧౯

యాగములంతయుఁ ముగిసి దక్షిణ నిచ్చుకాలంబున వానిం జెఱచువాఁడును గ్రూరుఁడును బ్రహ్మహత్యలు గావించినవాఁడును దుర్మార్గుఁడును నిర్దాక్షిణ్యుఁడును దయలేనివాఁడును బ్రజలకుఁ గీడుసేయువాఁడునగు రావణుని శూర్పణఖ చూచెను. ౨౦

సమస్తభూతంబుల నేడ్పించువాఁడును సమస్తలోకంబులకును భయంబు గలిగించువాఁడును శూరుఁడును మహాబలశాలియునగు తనసోదరుఁడైన రావణుని శూర్పణఖ చూచెను. ౨౧

దివ్యవస్త్రాభరణంబులు దాల్చినవాఁడును దివ్యపుష్పమాలికలతో నొప్పు

ఆసనే సూపవిష్టం చ కాలకాల మి వోద్యతమ్,
రాక్షసేన్ద్ర ం మహాభాగం పౌలస్త్యకులనన్దనమ్. 13
రావణం శత్రుహన్తారం మన్త్రిభిః పరివారితమ్,
అభిగమ్యాబ్రవీ ద్వాక్యం రాక్షసీ భయవిహ్వలా. 14

త మబ్రవీ ద్దీప్తవిశాలలోచనం
ప్రదర్శయిత్వా భయమోహమూర్ఛితా,
సుదారుణం వాక్య మభీతచారిణీ
మహాత్మనా శూర్పణఖా విరూపితా. 15

ఇతి శ్రీమదరణ్యకాణ్డే ద్వాత్రింశస్సర్గః

త్ర య స్త్రి ం శ స్స ర్గః

తత శ్శూర్పణఖా దీనా రావణం లోకరావణమ్,
అమాత్యమధ్యే సంక్రుద్ధా పరుషం వాక్య మబ్రవీత్. 1

ప్రమత్తః కామభోగేషు సైన్యైరవృతో నిరఙ్కుశః,
సముత్పన్నం భయం ఘోరం బోద్ధవ్యం నావబుధ్యసే. 2

సక్తం గ్రామ్యేషు భోగేషు కామవృత్తం మహీపతిమ్,
లుబ్ధం న బహుమన్యన్తే శ్శాన్తాగ్ని మివ ప్రజాః. 3

స్వయం కార్యాణి యఃన కాలే నానుతిష్ఠతి పార్థివః,
సతు వై సహ రాజ్యేన తైశ్చ కార్యై ర్వినశ్యతి. 4

చున్నవాఁడును సింహాసనంబునం జక్కఁగాఁ గూర్చుండియఁున్నవాఁడును లోకసంహారోద్యుక్తుఁడగు మృత్యుమృత్యువుంబోలె భయంకరాకారుఁడై యున్నవాఁడును మహాభాగుఁడును పౌలస్త్యవంశమునకు సంతోషముగలిగించు వాఁడును శత్రువుల వధించువాఁడును మంత్రులచేఁ బరివేష్టింపఁబడియున్న వాఁడు నగు రాక్షసరాజుఁడయిన రావణునియొద్దకుఁ బోయి శూర్పణఖ భయవిహ్వలయయి యిట్లని చెప్పెను. 43-అర

మహోత్సుఁడగు లక్ష్మణునిచే విరూపితయయిన నిర్భయముగా సర్వలోక ములఁ దిరుగుచుండునట్టి శూర్పణఖ విశాలంబులయిు వెలుఁగుచుండునట్టి కన్నులుగల యా రావణుం జూచి మహాభయంకరముగా నీమాటం జెప్పెను.

ఇది ముప్పదిరెండవసర్గము.

ముప్పదిమూఁడవసర్గము

అంతఁవిరూపితయగుటం జేసి దుఃఖితయగు శూర్పణఖ మంత్రిమధ్యంబున లోకంబుల నేడ్పించునట్టి రావణుంజూచి పరమకుపితయయి పరుషవాక్యంబున నిట్లని చెప్పెను. ౧

నీవు మదించి యెదురులేక యథేచ్ఛంబుగా మన్మథభోగంబులం బడియున్నావు. ఇప్పుడు మహాభయంబు నీకు వచ్చినది. ముఖ్యంబుగా నీచేతనే చారులవలనఁ దెలిసికొనవలసినదయ్యు మదోన్మత్తుఁడవగుటచేఁ దెలిసి కొనకున్నావు. ౨

ప్రజలు ఎల్లప్పుడును గ్రామ్యభోగంబులందె తలిగియుండువాఁడును స్వేచ్ఛగా నాచరించువాఁడును లుబ్ధుఁడు నగురాజును శ్మశానాగ్నినివలెఁ జూతురు. ఎంతమాత్రము గౌరవింపరు. ౩

ఏరాజు యుక్తకాలంబునఁ దనకార్యంబులఁ దానే చేసికొనఁడో అతని కార్యంబులు చెడుటయేగాక అతఁడు రాజ్యంబుఁ బోఁగొట్టుకొని తానును నశించును. ౪

అయు క్తచారం దుర్ధర్ష మస్వాధీనం నరాధిపమ్,
వర్జయ న్తి నరా దూరా న్నదీపఙ్క మివ ద్విపాః. ౫

యే న రక్ష న్తి విషయ మస్వాధీనా నరాధిపాః,
తే న వృద్ధా శ్ర ప్రకాశ న్తే గిరయ స్సాగరే యథా. ౬

ఆత్మవద్భి ర్విగృహ్య త్వం దేవగన్ధర్వదానవైః,
అయు క్తచార శ్చపలగ కథం రాజా భవిష్యసి. ౭

త్వ న్తు బాలస్వభావ శ్చ బుద్ధిహీన శ్చ రాక్షస!,
జ్ఞాతవ్య స్తు న జానీషే కథం రాజా భవిష్యసి. ౮

యేషాం చార శ్చ కోశ శ్చ నయ శ్చ జయతాం వర!,
అస్వాధీనా నరేన్ద్రాణాం ప్రకృతై స్తే జనై స్సమాః. ౯

యస్తా వచ్ఛ న్తి దూరస్థాం త్సర్వా న్సర్వా న్న రాధిపాః,
చారేణ తస్తా దుచ్యన్తే రాజానో దీర్ఘ చక్షుషః. ౧౦
అయు క్తచారం మన్యే త్వాం ప్రకృతై స్సచివై ర్వృతమ్,
స్వజన స్తు జనస్థానం హతం యో నావబుధ్యసే. ౧౧

చతుర్దశ సహస్రాణి రక్షసాం క్రూరకర్మణామ్,
హతా న్యేకేన రామేణ ఖర శ్చ సహదూషణః. ౧౨
ఋషీణా మభయం దత్తం కృత మ్మే మా శ్చ దణ్డకాః,
ధర్షితం చ జనస్థానం రామే ణాక్లిష్టకర్మణా. ౧౩

ఏనుఁగులు వీటియడుసులోనికిఁబోయిన నందుఁ దగులుకొందుమని దాని దూరంబునవదలునట్లు జనులు చారులులేనివాఁడును ఆయ్యోకాలంబుల దర్శనం బొసఁగనివాఁడును స్త్రీపరతంత్రుఁడునగు రాజును ఆతనితోఁ జేరినఁ దామును జెడుదురని దూరంబునఁ బరిత్యజింతురు. ౫

సముద్రంబునందు మునిఁగిన పర్వతములు ప్రకాశింపనట్లు స్త్రీపర తంత్రులయి దేశమును జక్కఁగా రక్షింపని రాజులు వృద్ధినొంది ప్రకాశింపరు.

నీవు బలవంతులగు దేవగంధర్వదానవులతో విరోధముచేసికొని యిట్లు చారుల నేర్పఱిచుకొనక విషయలోలుఁడవై యున్నయెడ నెట్లు దొరతనము దక్కించుకొనఁగలవు? ౬

రావణుఁడా! నీవు బాలునివంటివాఁడవు బుద్ధిహీనుఁడవు. దేని ముఖ్యముగాఁ దెలిసికొనవలెనో దానింగూడఁ దెలిసికొనకున్నావు. నీ వెట్లుదొర తనము సేయఁగలవు? ౭

జయించువారలలో శ్రేష్ఠుఁడవగు రావణుఁడా! ఏ రాజులు చారులను బొక్కసమును నీతిని ఏర్పఱిచుకొనకుందురో వారలు సాధారణ మూఢజనుల వంటివారలే. ౮

రాజులు చారులవలన బహుదూరంబున జరగినసమాచారంబుల నన్నిం టినిం దెలిసి కొందురు. కావున వారలకు దీర్ఘ నేత్రులను పేరువచ్చినది. ౯౦

నీవు జనస్థానంబున బంధుజనులందఱు హతులయిన సంగతినింగూడ దెలిసికొనకున్నావు. కావున నీవు చారులనేయమించుకొనలేదనియు నీమంత్రు లందఱు మూఢులనియుం దలంచెదను. ౯౧

రాముఁడొక్కఁడు భయంకరపరాక్రములగు పదునాల్గువేలరాక్షసులను ఖరుని దూషణునింగూడ వధించెను. ౯౨

అక్లిష్టకర్ముఁడగురాముఁడు ఋషులకభయం బొసంగి జనస్థానంబునందలి రాక్షసుల నందఱ వధించి దండకారణ్యంబున నేవిధమయిన బాధయుం లేకుండునట్లు గావించెను. ౯౩

త్వ న్తు లుబ్ధః ప్రమ త్త శ్చ పరాధీన శ్చ రావణ!,
విషయే స్వే సముత్పన్నం భయం యో నావబుధ్యసే. ౧౪

తీక్ష్ణ మల్పప్రదాతారం ప్రమ త్తం గర్వితం శఠమ్,
వ్యసనే సర్వభూతాని నాభిధావ న్తి పార్థివమ్. ౧౫

అతిమానిన మగ్రాహ్య మాత్మసమ్భావితం నరమ్,
క్రోధినం వ్యసనే హ న్తి స్వజనోఒపి మహీపతిమ్. ౧౬

నానుతిష్ఠతి కార్యాణి భయేషు న బిభేతి చ,
క్షిప్రం రాజ్యా చ్చ్యుతో దీన స్తృణై స్తులో్య భవిష్యతి. ౧౭

శుష్కైఃకాష్ఠై ర్భవే త్కార్యం లోష్టై రపి చ పాంసుభిః,
న తు స్థానా త్పరిభ్రష్టైః కార్యం స్యా ద్వసుధాధిపైఃం. ౧౮
ఉపభు క్తం యథా వాస స్నిజో వా మృదితా యథా,
ఏవం రాజ్యా త్పరిభ్రష్ట స్సమర్థోఒపి నిరర్థకఃం. ౧౯

అప్రమ త్త శ్చ యో రాజా సర్వజ్ఞో విజితేన్ద్రియఃం,
కృతజ్ఞో ధర్మశీల శ్చ స రాజా తిష్ఠతే చిరమ్. ౨౦

నయనాభ్యాం ప్రసుప్తోఒపి జాగ ర్తి నయచక్షుషా,
వ్యక్తక్రోధప్రసాద శ్చ స రాజా పూజ్యతే జనైఃం ౨౧

రావణుఁడా ! నీవు నీదేశంబునందు మహాభయంబు గలిగియుండుటను దెలిసికొనఁజాలకున్నావే; కావున నీవు కృపణుఁడవు. జాగ్రత్తలేనివాఁడవు. స్త్రీలోలుఁడవు. ౧౪

క్రూరుఁడును ఎంతకార్యముచేసినను గొంచెముగానిచ్చువాఁడును బ్రమత్తుఁడును గర్వితుఁడును బైకి మంచివాఁడుగానుండి రహస్యముగా నప్రియము గావించువాఁడు నగురాజునకు ఆపదవచ్చినప్పుడు జను లెవ్వరును అతని రక్షింపరారు. ౧౫

మిక్కిలియు నహంకారముగలవాఁడును సత్పురుషులకగ్రాహ్యుఁడును దన్నుఁదానె పొగడుకొనువాఁడును అకాలంబునందు మిక్కిలియుఁ గోపపడువాఁడు నగురాజునకు ఆపదవచ్చినప్పుడు స్వజనులును అతని వధింతురు.

ఏరాజు కార్యంబుల నయ్యోకాలంబులందు సరిగాఁజేయక భయములు వచ్చునప్పుడు జాగ్రత్త నొందకుండునో; అతఁడు క్షిప్రంబున రాజ్యభ్రష్టుఁడై గర్వంబుడిగి తృణంబువంటివాఁ డగును. ౧౭

ఎండుకొయ్యలచేతను మట్టిగడ్డలచేతను దుమ్ముచేతను గార్యముండును గాని రాజ్యభ్రష్టులగురాజులచే నెంతమాత్రము ప్రయోజనములేదు. ౧౮

కట్టుకొని విడువఁబడినవస్త్రము ఎట్లు ఇతరుల కుపయోగింపదో ధరించి విడిచినపుష్పమాలికలు ఎట్లు ఇతరుల కుపయోగింపవో అట్లు రాజ్యభ్రష్టుఁడగుఁ రాజు ఎంతగట్టివాఁడైనను ఎంతమాత్రముఁ బ్రయోజనకారికాఁడు. ౧౯

ఏరాజు ఏమఱుపాటులేక సర్వజ్ఞుఁడును జితేంద్రియుఁడును గృతజ్ఞుఁడును ధార్మికుఁడునై యుండునో అతఁడు బహుకాలము సుఖముగా రాజ్యమును బాలించుచుండును. ౨౦

ఎవ్వఁడు చర్మనేత్రములచే నిదురవోవుచుండినను నీతివిషయమయి యెంతమాత్రము నేమఱకుండునో మఱియు నెవ్వని నిగ్రహానుగ్రహములు వ్యర్థములు గాకుండునో ఆ రాజును జనులు పూజింతురు. ౨౧

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.

త్వ న్తు రావణ! దుర్బుద్ధి ర్మృణై రేవై ర్విసర్జితః,
యస్య తేఽ విదిత శ్చారై రరక్షసాం సుమహా న్వ్యధః. ౨౨

[illegible]
పరావమన్తా విషయేషు సజ్జతో
న దేశకాలప్రవిభాగత త్త్వవిత్,
అయు క్తబుద్ధి ర్గుణదోషనిశ్చయే
విపన్న రాజ్యో నచిరా ద్విపత్స్య సే. ౨౩
ఇతి స్వదోషా న్పరికీ ర్తితాం స్తయా
సమీక్ష్య బుద్ధా ఽగుణదాచరేశ్వరః,
ధనేన దర్పేణ బలేన చాన్వితో
విచి న్తయామాస చిరం స రావణః. ౨౪

ఇతి శ్రీమదరణ్యకాండే త్రయస్త్రింశస్సర్గః.

చ తు స్త్రి ం శ స్స ర్గః

తత శ్శూర్పణఖాం క్రుద్ధాం బ్రువ న్తీం పరుషం వచః,
అమాత్యమధ్యే సంక్రుద్ధః పరిపప్రచ్ఛ రావణః. ౧

కశ్చ రామః కథంవీర్యః కింరూపః కింపరాక్రమః,
కిమర్థం దణ్డకారణ్యం ప్రవిష్ట స్సుదురాసదమ్. ౨

ఆయుధం కిఞ్చ రామస్య నిహతా యేన రాక్షసాః,
ఖర శ్చ నిహత స్సంఖ్యే దూషణ స్త్రిశిరా స్తథా. 3

ఇత్యుక్తా రాక్షసేన్ద్రేణ రాక్షసీ క్రోధమూర్ఛితా,
తతో రామం యథాత త్త్వ మాఖ్యాతు ముపచక్రమే. ౪

రావణుఁడా! నీవు జనస్థానంబున రాక్షసులందఱును వధింపఁబడిన సంగతిని జారులచే నిదివఱకుఁ దెలిసికొనకున్నావు. కావున దుర్బుద్ధివగు నీయం దిప్పుడు చెప్పిన రాజార్హగుణంబు లెంతమాత్రములేవు. అ

నీవు పరుల నవమానించువాఁడవు. విషయోపభోగంబులఁ దగిలినవాఁడవు. ఏదేశంబున నేకాలంబున నేదిచేయవలసినదో దానిం దెలియనివాఁడవు. గుణదోషంబుల నిశ్చయింపఁజాలనివాఁడవు. కావున నీవు శీఘ్రంబున భ్రష్ట రాజ్యుండవై నశియింపంగలవు. అని శూర్పణఖ రావణునితోఁ జెప్పెను. ఆ

ధనంబును గర్వంబును బలంబునుంగలరాక్షసేశ్వరుఁడగు రావణుఁడు ఇట్లు శూర్పణఖ చెప్పిన తనదోషంబు లన్నియు స్వబుద్ధిచేఁ జూచుకొని బహుకాల మాలోచించెను. ఇ

ఇది ముప్పదిమూఁడవసర్గము.

ముప్పదినాల్గవసర్గము

అంత రావణుఁడు ఖరాదివధంబువినుటచేఁ గ్రుద్ధుఁడై కుపితయయిపరుషంబుగా మాటలాడుచున్న శూర్పణఖం జూచి మంత్రిమధ్యంబున, నిట్లని యడిగెను. ఁ

రాముఁ డెవ్వఁడు? అతనివీర్య మెట్టిది? అతనిపరాక్రమ మెట్టిది? అతఁ డేరూపముగలవాఁడు? అతఁడు ఎట్టివారికిని జొరరాని దండకారణ్యంబున కేల వచ్చినాఁడు? అ

దేనిచేత రాముఁడు యుద్ధంబున ఖరుఁడు దూషణుఁడు త్రిశిరుఁడు మొదలుగాఁ బదునాలుగువేలరాక్షసులంజంపెనో ఆ యుపాయంబం బెద్ది? అని రావణుఁడు శూర్పణఖ నడిగెను. ఆ

పరమకుపితయయిన శూర్పణఖ రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు చెప్పిన మాటనువిని యంత రాముని స్వరూపంబును యథార్థంబుగాఁ జెప్పనారంభించెను. ఋ

దీర్ఘబాహు ర్విశాలాక్ష శ్చీరకృష్ణాజినాంబరః,
కన్దర్పసమరూప శ్చ రామో దశరథాత్మజః. ౫

శక్రచాపనిభం చాపం వికృష్య కనకాఙ్గదమ్,
దీప్తా శీవిషతి నారాచాం స్తర్వా నివ మహావిషాన్. ౬

నాదదానం శరా న్ఘోరా న్న ముఞ్చ న్తం శిలీముఖాన్,
న కార్ముకం వికర్ష న్తం రామం పశ్యామి సంయుగే. ౭

హన్యమాన స్తు తత్రైనం పశ్యామి శరవృష్టిభిః,
ఇన్ద్రోణేవో త్తమం సస్య మాహత న్త్వాశ్మవృష్టిభిః. ౮

రక్షసాం భీమరూపాణాం సహస్రాణి చతుర్దశ,
నిహతాని శరై స్తీక్ష్ణై స్తే నైకేన పదాతినా. ౯

అర్ధాధికముహూ ర్తేన ఖర శ్చ సహదూషణః,
ఋషీణా మభయం దత్తం కృతక్షేమా శ్చ దణ్డకాః. ౧౦
ఏకా కథంచి న్ముక్తాఽహం పరిభూయ మహాత్మనా,
స్త్రీవధం శఙ్కమానేన రామేణ విదితాత్మనా. ౧౧

భ్రాతా చాస్య మహాతేజా గుణత స్తుల్యవిక్రమః,
అనురక్త శ్చ భక్త శ్చ లక్ష్మణో నామ వీర్యవాన్. ౧౨

అమర్షీ దుర్జయో జేతా విక్రాన్తో బుద్ధిమా న్బలీ,
రామస్య దక్షిణో బాహు ర్నిత్యం ప్రాణో బహిశ్చరః. ౧౩

దశరథపుత్రుఁడగు రాముఁడు ఆజానుబాహుఁడు; విశాలములయిన కన్నులుగలవాఁడు; నారచీరలును కృష్ణాజినంబును గట్టుకొనియున్నవాఁడు; మన్మథుంబోలు రూపముగలవాఁడు. ౫

ఆ రాముఁడు బంగారుపట్టబంధముగల యింద్రధనుస్సువంటి ధనుస్సు నాకర్షించి మహావిషంబులగు సర్పంబులవంటి తీక్ష్ణబాణంబుల విడుచును. ౬

నేను యుద్ధంబున రాముఁడు భయంకరంబులగు బాణంబుల గ్రహించుటనుగాని బాణంబుల విడుచుటనుగాని ధనుస్సు నాకర్షించుటనుగాని చూచినది లేదు. ౭

ఇంద్రుఁడు గురిపించు రాళ్లవానలచే మంచిపయిరు చెడునట్లు బాణవర్షంబుచే నాసైన్యమంతయు వధింపఁబడుచుండుటను మాత్రము చూచుచుంటిని. ౮

పదాతియగు నారాముఁ డొక్కఁడు ఒకటియు నరముహూర్తంబున దీక్ష్ణబాణంబులచే భయంకరాకారులగు పదునాలుగువేలమంది రాక్షసులను దూషణుని ఖరునిం గూడ వధించిపుచ్చెను. ౯

అట్లు రాముఁడు ఋషులకభయంబొసంగి దండకారణ్యంబున నేమియు బాధ లేనట్లు గావించెను. ౧౦

మహాత్ముఁడును ఆత్మజ్ఞానముగలవాఁడు నగురాముఁడు స్త్రీవధము కారాదని యతిప్రయాసంబున నన్నొకతెను మాత్రము నానావిధంబుల నవమానించి విడిచెను. ౧౧

ఈరామునకు మహాతేజుఁడును గుణవంతుఁడును మహాపరాక్రమశాలియు అన్నపై ననురాగంబును భక్తియుఁగలవాఁడునగు లక్ష్మణుఁ డను తమ్ముఁడొక్కఁ డున్నాఁడు. ౧౨

ఆ లక్ష్మణుఁడు మిక్కిలియుఁ గోపముగలవాఁడు; శత్రువులకు దుర్జయుఁడు. ఎట్టిశత్రువునైనను జయించువాఁడు; మహాపరాక్రమశాలి; బుద్ధిమంతుఁడు, బలవంతుఁడు; రామునకుఁ గుడిభుజమువంటివాఁడు. ౧౩

రామస్య తు విశాలాక్షీ పూర్ణేన్దుసదృశాననా,
భర్తృపత్నీ ప్రియా భర్తు ర్నిత్యం ప్రియహితే గతా. ౧౪

సా సుకేశీ సునాసోరు స్సురూపా చ యశస్వినీ,
దేవతేవ వనస్యాస్య రాజతే శ్రీ రి వాపరా. ౧౫

తప్తకాఞ్చనవర్ణాభా రక్తతుఙ్గనఖీ శుభా,
సీతా నామ వరారోహా వైదేహీ తనుమధ్యమా. ౧౬

నైవ దేవీ న గన్ధర్వీ న యక్షీ న చ కిన్నరీ,
నైవంరూపా మయా నారీ దృష్టపూర్వా మహీతలే. ౧౭

యస్య సీతా భవే ద్భార్యా యం చ హృష్టా పరిష్వజేత్,
అతిజీవే త్స సర్వేషు లోకే ష్వపి పురన్దరాత్. ౧౮

సా సుశీలా వపుఃశ్లాఘ్యా రూపే ణాప్రతిమా భువి,
తవానురూపా భార్యా స్యా త్త్వం చ తస్యా స్తథా పతిః. ౧౯

తాన్తు విస్తీర్ణజఘనాం పీనశ్రోణీపయోధరామ్,
భార్యార్థే చ తవానేతు ముద్యతో ఽహం వరాననామ్. ౨౦

విరూపితా ఽస్మి క్రూరేణ లక్ష్మణేన మహాభుజ!,

తా న్తు దృష్ట్వా ఽద్య వైదేహీం పూర్ణచన్ద్రనిభాననామ్. అగ
మన్మథస్య శరాణాం వై త్వం విధేయో భవిష్యసి,

రామునిభార్యయు విశాలములయినకన్నులుగలది; నిండుచందురునిం బోలు ముఖంబుగలది; పెనిమిటికిఁ బ్రియంబును హితంబు నగుకార్యమును జేయుచుండును. ౧౪

ఆ రామునిభార్య సుందరము లయిన వెండ్రుకలతో సుందరములయిన ముక్కుఁ దొడలతో నొప్పుచు రమణీయాకారయయి యాదండకారణ్యదేవత యో రెండవ లక్ష్మీదేవియో యనందగి ప్రకాశించుచున్నది. ౧౫

ఆబిడ మంచిబంగారుచాయగలమేనితో నొప్పుచుండును; ఎఱ్ఱని యున్నతములయిన నఖములును సుందరములయిన పిఱుఁదులును సన్ననినడుమును గలది. మంగళలక్షణంబులుగలది; ఆబిడపేరు సీత. విదేహదేశపు రాజు కూఁతురు. ౧౬

నేను దేవతలలోఁగాని యక్షులలోఁగాని కిన్నరులలోఁగాని యీసీత వంటిరూపముగల యాఁడుదాని నిదివఱకుఁ జూడలేదు. ఇంక భూలోకంబున లేదని చెప్పనేల? ౧౭

సీతాదేవి యెవ్వనికి భార్యయో ఎవ్వని సంతోషంబునం గవుఁగిలించుకొనునో అమ్మహాపురుషుఁడు సమస్తలోకంబులందును దేవేంద్రునికన్నను అధికుఁడు. ౧౮

సదాచారసంపన్నయు సుందరాంగియు సౌందర్యంబున భూలోకంబున నెచ్చటను సాటిలేనిదియు నగు నాసీత నీకుఁ దగిన భార్య ఆట్లు నీవాబిడకుఁ దగిన పెనిమిటివి. ౧౯

విశాలమయినజఘనమును బలిసినపిఱుందులును స్తనములును సుందరమయిన ముఖమును గలయాసీతను నీకు భార్యగా నుండునని నే నిచ్చటికిఁ బ్రయత్నించితిని. ౨౦

మహాబాహుఁడవగు రావణుఁడా! నే నట్లు సీత నపహరింపఁ బ్రయత్నించుటను జూచి క్రూరుఁడు లక్ష్మణుఁడు నన్నిట్లు విరూపఁగావించెను.

నీవు నిండుచందురుంబోలు మొగముగల యాసీతను జూచితివేని తత్క్షణంబున మన్మథబాణబాధం బొక్కుదువు. ౨౧

యది తస్యా మభిప్రాయో భార్యార్థే తవ జాయతే. ౩౪
శీఘ్ర ముద్ధ్రియతాం పాదో జయార్థ మిహ దక్షిణః,
కురు ప్రియం తథా తేషాం రక్షసాం రాక్షసేశ్వర!. ౩౫
వధా త్తస్య నృశంసస్య రామస్యా ఽశ్రమవాసినః,

తం శరై ర్నిశితై ర్హత్వా లక్ష్మణం చ మహారథమ్. ౩౬
హతనాథాం సుఖం సీతాం యథావ దుపభోక్ష్యసి,

రోచతే యది తే వాక్యం మ మైత ద్రాక్షసేశ్వర!. ౩౭
క్రియతాం నిర్విశఙ్కేన వచనం మమరావణ!,
విజ్ఞాయే హోత్తశక్తిం చ హ్రియతా మబలా బలాత్. ౩౮
సీతా సర్వానవద్యాఙ్గీ భార్యార్థే రాక్షసేశ్వర!,

నిశమ్య రామేణ శరై రజిహ్మగై
ర్హతా జనస్థానగతా నిశాచరాః,
ఖరఞ్చ బుద్ధ్వా నిహతం చ దూషణం
త్వ మత్ర కృత్యం ప్రతిపత్తు మర్హసి. ౩౯

ఇతి శ్రీమదరణ్యకాణ్డే చతుస్త్రింశస్సర్గః.

పఞ్చత్రింశస్సర్గః

తత శ్శూర్పణఖావాక్యం త చ్ఛ్రుత్వా రోమహర్షణమ్,
సచివా నభ్యనుజ్ఞాయ కార్యం బుద్ధ్వా జగామ సః. ౧

తత్కార్య మనుగమ్యాథ యథావ దుపలభ్య చ,
దోషాణాం చ గుణానాం చ సంప్రధార్య బలాబలమ్. ౨

నీకు ఆ సీత భార్యకావలె ననుకోర్కిగలదేని యిప్పుడె శీఘ్రముగా రామలక్ష్మణులను జయింపఁ గుడియడుగు ముందుపెట్టుము. ౩౩

రాక్షసరాజుఁడవగు రావణుఁడా! నీ వట్లు క్రూరుఁడును ఆశ్రమ వాసియుఁనైన రాముని వధించి యతనిచే వధింపఁబడిన రాక్షసుల కందఱికిను సంతోషము గావింపుము. ౩౪

ఆ రాముని మహారథుఁడగు లక్ష్మణునిఁ గఱకు బాణంబుల వధింతువేని యట్లనాథయయిన సీతను సుఖంబుగా భార్యగాఁ గావించుకొని నానావిధ భోగముల ననుభవింపఁగలవు. ౩౫

రాక్షసరాజుఁడవగు రావణుఁడా! నే నిప్పుడు చెప్పినమాట నీకు సమ్మతమగునేని నేను జెప్పినట్లు నిర్భయముగాఁ గావింపుము. ౩౬

రాక్షసనాథుఁడవగు రావణుఁడా! నీకుం గలబలాతిశయమును దెలిసి కొని సర్వాంగసుందరియగు సీతను బలాత్కారంబునం గొనితెచ్చి భార్య గావించుకొనుము. ౩౭

రాముఁడు జనస్థానంబునందలి రాక్షసులనందఱను ఖరదూషణులను దీక్ష్ణబాణంబుల వధించినసంగతిని వినియున్నావుగదా? ఇంకఁ గర్తవ్యమును గుఱించి నీవె నిశ్చయింపుము. అని శూర్పణఖ రావణునకుఁ జెప్పెను. ౩౮

ఇది ముప్పదినాల్గవసర్గము.

ముప్పదిరెండవసర్గము

అంత నారావణుఁడు భయంకరంబగు శూర్పణఖ చెప్పినమాటను విని మంత్రులవలన రాచకార్యంబులు తెలిసికొని వారలకు సెలవొసంగి యంతఃపురంబునకుఁ బోయెను. ౧

అంత నారావణుఁడు ఏకాంతంబున సీత నపహరించుటను గుఱించి చక్కఁగా నాలోచించి పరాక్రమంబునం గొనివచ్చుటయందును దొంగతన

ఇతికర్తవ్య మిత్యేవ కృత్వా నిశ్చయ మాత్మనః,
స్థిరబుద్ధి స్తతో రమ్యాం యానశాలాం జగామ హ. 3

యానశాలాం తతో గత్వా ప్రచ్ఛన్నో రాక్షసాధిపః,
సూతం సంచోదయామాస రథ స్సంయోజ్యతా మితి. ర

ఏవ ముక్తః క్షణేనైవ సారథి ర్లఘువిక్రమః,
రథం సంయోజయామాస తస్యాభిమత ముత్తమమ్. శీ

కాఞ్చనం రథ మాస్థాయ కామగం రత్నభూషితమ్,
పిశాచవదనై ర్యుక్తం ఖరైర్గ కాఞ్చనభూషణైః. ౬
మేఘప్రతిమనాదేన స తేన ధనదానుజః,
రాక్షసాధిపతి శ్శ్రీమా న్యయౌ నదనదీపతిమ్. ౭
స శ్వేతవాలవ్యజనః శ్వేతచ్ఛత్రో దశాననః,
స్నిగ్ధవైడూర్యసంకాశ స్తప్తకాఞ్చనకుణ్డలః. ౮
వింశద్భుజో దశగ్రీవో దర్శనీయపరిచ్ఛదః,
త్రిదశారి ర్దుస్సన్ధి ర్శిఖ్నో దశశీర్ష ఇవాద్రికాట్. ౯
కామగం రథ మాస్థాయ శుశుభే రాక్షసేశ్వరః,
విద్యున్మణ్డలవా న్మేఘ స్సబలాక ఇవామ్బరే. ౧౦
స్థైలం సాగరానూపం వీర్యవా నవలోకయన్,
నానాపుష్పఫలై ర్వృక్షై రనుకీర్ణం సహస్రశః. ౧౧

ముగా నపహరించుటయందును గుణదోషంబుల బలాబలములు విమర్శించి జనస్థానమున నున్న ఖరదూషణులు మున్నుగాఁ బదునాలుగువేల రాక్షసుల మూఁడుగడియలలో వధించిపుచ్చిన మహాపరాక్రమశాలియగురాము నెదుటఁ పరాక్రమంబున సీత నపహరించుట యెంతమాత్రము సాధ్యముకాదని యెఱింగి చౌర్యంబుననే యపహరింపవలయునని దృఢంబుగా నిశ్చయించి రమణీయంబగు గుఱ్ఱముల కొట్టమునకుఁ బోయెను. అ-3

రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు మందోదరి మంత్రులు మున్నగువార లెఱింగిన నివారింతు రని యెవ్వరికిని దెలియనట్లు యానశాలకుఁ బోయి సారథిం గని రథం బాయత్తంబు గావింపుమని యాజ్ఞాపించెను. ర

శీఘ్రమయిన నడకగల యాసారథి రావణుని యాజ్ఞను విని క్షణ మాత్రంబున రావణున కభిమతం బగు రమణీయరథంబు నాయత్తంబు గావించెను. శ్రీ

కుబేరునితమ్ముడఁగు రాక్షసాధీశ్వరుఁడు రావణుఁడు కామగమనంబును రత్నభూషితంబును బిశాచముఖంబులును గాంచనాలంకృతంబులు నగు ఖరంబులు పూన్చినదియగు కాంచనరథంబు నారోహించి సముద్రంబు చెంతకుం బోయెను. ఓ,2

ఇరువదిచేతులుగలవాఁడునుఁ బదితలలుగలవాఁడునగు నారాక్షసరాజుఁ డయిన రావణుఁడు పదిశిఖరంబులతో గూడినపర్వతంబు కరణిఁ జూపట్టుచు వైడూర్యంబువంటి మేనిచాయగల్గి దెల్లనివింజామరలును శ్వేతచ్ఛత్రము లును మంచిబంగారుపోఁగులును ధరించి కామగమనంబగు కాంచనరథంబు నారోహించియుండుటచే నాకాశంబున మెఱుపులతోనుం గూడిన మేఘుంబు వలె నెంతయుం శోభిల్లెను. ర,ర,౧౦

మహాపరాక్రశాలియగు రావణుఁడు పర్వతంబులతోను నానావిధంబు లగు పుష్పఫలంబులతో నొప్పుచున్న వృక్షములతోనుంగూడిన సముద్రంబును జూచుచుఁ బోయెను. ౧౧

శీతమఙ్గళతోయాభిగ పద్మినీభి స్సమన్తతః,
విశాలై రాశ్రమపదై ర్వేదిమద్భి స్సమావృతమ్. ౧౨

కదళ్యాశ్ఛకిసమ్బాధం నాళికేరోపశోభితమ్,
పాలై స్తాలై స్తమాలైశ్చ పుష్పితై స్తరుభి ర్వృతమ్. ౧౩

నాగై స్సుపర్ణై ర్గన్ధర్వై ర్గ కిన్నరై శ్చ సహస్రశః,
అజై ర్వైఖానసై ర్హాసై ర్వాలఖిల్యై ర్మరీచిపైః. ౧౪

అత్యన్తనియతాహారై శ్శోభితం పరమర్షి భిః,
జితకామై శ్చ సిద్ధై శ్చ చారణై రుపశోభితమ్. ౧౫

దివ్యాభరణమాల్యాభి ర్దివ్యరూపాభి రావృతమ్,
క్రీడారతివిధిజ్ఞాభి రప్సరోభి స్సహస్రశః. ౧౬

సేవితం దేవపత్నీభి శ్శ్రీమతీభి శ్శ్రియాఽఽవృతమ్,
దేవదానవసంఘైశ్చ చరితం త్వమృతాశిభిః. ౧౭

హంసకౌఞ్చప్లవాకీర్ణం సారసై స్సంప్రణాదితమ్,
వైడూర్యస్ఫటికప్రస్థం రమ్యం స్నిగ్ధం సాగరతేజసా. ౧౮

చల్లనిమంచినీళ్లుగల దామరకొలంకులతోను విశాలంబులును యాగ వేదికాలంకృతంబులు నగు నాశ్రమంబులతోను ఒప్పుచున్న సముద్రతీరంబుఁ జూచుచు రావణుఁడు పోయెను. ౧౨

అరఁటిచెట్లతోను కందితీఁగెలతోను టెంకాయచెట్లతోను గూడి నదియు మద్దిచెట్లు తాటిచెట్లు తమాలవృక్షంబులు మున్నగుచక్కఁగా బూచిన వృక్షములచే నిండియుండునదియునగు సముద్రతీరమును జూచుచు రావణుఁడు పోయెను. ౧౩

నాగములును గరుడులును గంధర్వులును గిన్నరులును అయోనిజులును జంద్రసూర్యకిరణంబులె యాహారంబుగా గొనువారలును నియతాహారులునగు వైఖానసులును వాలఖిల్యులును మున్నగువారలకు నివాసస్థానంబగు సముద్రతీరమును జూచుచు రావణుఁడు పోయెను. ౧౪

అవాప్తసమస్తకాములగు సత్పురుషులచేతను సిద్ధులచేతను జారణుల చేతను ఎంతయు నొప్పుచుండునట్టి సముద్రతీరముం జూచుచు రావణుఁడు పోయెను. ౧౫

దివ్యంబులగు నాభరణములను బుష్పమాలికలను దాల్చియుండు వారలును దివ్యసౌందర్యంబుగలవారలును నానావిధక్రీడలయందుఁ బొండిత్యంబుగలవారలు నగు నప్సరస్త్రీలతో నొప్పుచున్నసముద్రతీరముం జూచుచు రావణుఁడు పోయెను. ౧౬

కాంతిసంపన్నులగు దేవభార్యలచే సేవింపఁబడినదియుఁ గాంతిసంపన్నంబును అమృతంబు భుజించునట్టి దేవదానవులకు విహారస్థానంబునగు సముద్రతీరంబుఁ జూచుచు రావణుఁడు పోయెను. ౧౭

మధురముగాఁ గూయునట్టి హంసపక్షులు క్రౌంచపక్షులు నీరుకోళ్లు సారసపక్షులు మొదలగుపక్షులతో నొప్పుచున్నదియు రమణీయంబును సముద్రకాంతిచే మఱియు సుందరముగాఁ జూపట్టుచున్నదియు నగు సముద్ర తీరముఁ జూచుచు రావణుఁడు పోయెను. ౧౮

పాణ్డురాణి విశాలాని దివ్యమాల్యయుతాని చ,
తూర్యగీతాభిజుష్టాని విమానాని సమన్తతః. ౧౯

తపసా జితలోకానాం కామగా న్యభిసంపతన్,
గన్ధర్వాప్సరస శ్చైవ దదర్శ ధనదానుజః. ౨౦

నిర్యాసరసమూలానాం చన్దనానాం సహస్రశః,
వనాని పశ్యం శ్చైత్యాని ఘూర్ణితృప్తికరాణి చ. ౨౧

అగరూణాం చ ముఖ్యానాం వనాన్యుపవనాని చ,
తక్కోలానాం చ జాత్యానాం ఫలానాం చ సుగన్ధినామ్. ౨౨

పుష్పాణి చ తమాలస్య గుల్మాని మరిచస్య చ,
ముక్తానాం చ సమూహాని శుష్యమాణాని తీరతః. ౨౩
శఙ్ఖానాం ప్రస్థగం చైవ ప్రవాళనిచయం తథా,
కాఞ్చనాని చ శైలాని రాజతాని చ సర్వశః. ౨౪
ప్రస్రవాణి మనోజ్ఞాని ప్రసన్నాని హ్రదాని చ,
ధనధాన్యోపపన్నాని స్ఫీరత్వై శ్చోభితాని చ. ౨౫
హస్త్యశ్వరథగాఢాని నగరాణ్యవలోకయన్,
తం సమం సర్వత స్స్నిగ్ధం మృదుసంస్పర్శమారుతమ్. ౨౬
అనూపం సిన్ధురాజస్య దదర్శ త్రిదివోపమమ్,

త త్రాపశ్య త్స మేఘాభం న్యగ్రోధ మృషిభి ర్వృతమ్. ౨౭

కుబేరునితమ్ముఁ డగురావణుఁడు అప్పుడు మార్గంబునఁ బెల్లనివియుం విశాలంబులును దివ్యంబులగు పుష్పమాలికలతోఁ గూడినవియు నానావిధ వాద్యధ్వనులతోను గీతధ్వనులతోను ఒప్పుచున్నవియుఁ గామగమనంబులునగు తపోబలంబున దివ్యలోకంబుల సాధించినట్టి సత్పురుషులవిమానంబులను గంధర్వులను అప్సరస్త్రీలనుఁ జూచెను. ౧౯

సుగంధంబు గుబాళించుచుండు నిర్యాసంబులతోఁ గూడినవియు సుందరములును ఘ్రాణేంద్రియాహ్లాదకంబులునగు చందనవనంబులం జూచుచు రావణుఁడు పోయెను. ౨౦

శ్రేష్ఠములయిన యగరువృక్షములయొక్కయుఁ దక్కోలవృక్షముల యొక్కయు మంచివాసనగల జాతివృక్షములయొక్కయు వనంబులను ఉద్యాన వనంబులనుం జూచుచు రావణుఁడు పోయెను. ౨౧

తమాలవృక్షముల పుష్పములను మిటియపుఁదీఁగెలను సముద్రతీరంబు నంబడి యెండుచున్న ముత్తెములసమూహములను జూచుచు రావణుఁడు పోయెను. ౨౨

శంఖసమూహములను జిగురుటాకులసమూహములను బంగారుకొండలను వెండికొండలను వీనినన్నింటినిం జూచుచు రావణుఁడు పోయెను. ౨౩

మనోహరములగు సెలయేఱులను నిర్మలమయిన జలముగల మడుంగు లనుం జూచుచు రావణుఁడు పోయెను.

ధనధాన్యసంపన్నములును ఉత్తమస్త్రీలతో నొప్పుచున్నవియు నేనుఁ గులతోను గుట్టములతోను రక్షంబులతోను నిండినవియు నగు నగరంబులం జూచుచు రావణుఁడు పోయెను. ౨౪

మిట్టపల్లములు లేనిదియు అంతటను రమణీయంబును జల్లగాలిగలదియు స్వర్గంబువలె నతిసుందరంబై యున్నదియు నగుసముద్రతీరమును రావణుఁడు చూచెను. ౨౫

అచ్చట నారావణుఁడు నాలుగుప్రక్కలను నూఱుయోజనములనిడుపు

సమన్తా దస్య తా శ్శాఖా శ్శతయోజన మాయతాః,

యస్య హస్తిన మాదాయ మహాకాయం చ కచ్ఛపమ్. 29
భక్షార్థం గరుడ శ్శాఖా మాజగామ మహాబలః,
తస్య తాం సహసా శాఖాం భారేణ పతగో త్తమః. 30
సువర్ణః పర్ణబహులాం బభఞ్జ చ మహాబలః,
తత్ర వైఖానసా మాషా వాలఖిల్యా మరీచిపాః. 30
అజా బభూవు ర్ధూమ్రా శ్చ సఙ్గతాః పరమర్షయః,

తేషాం దయార్థం గరుడ స్తాం శాఖాం శతయోజనామ్. 31
జగా మాదాయ వేగేన తా చోభా గజకచ్ఛపా,
ఏకపాదేన ధర్మాత్మా భక్షయిత్వా తదామిషమ్. 32
నిషాదవిషయం హత్వా శాఖయా పతగో త్తమః,
ప్రహర్ష మతులం లేభే మోక్షయిత్వా మహామునీన్. 33
స తేనైవ ప్రహర్షేణ ద్విగుణీకృతవిక్రమః,
అమృతానయనార్థం వై చకార మతిమా న్మతిమ్. 34
అయోజాలాని నిర్మథ్య భిత్వా రత్నమయం గృహమ్,
మహేన్ద్రభవనా ద్దుష్ట మాజహారామృతం తతః. 35

తం మహర్షిగణై ర్జుష్టం సువర్ణకృతలక్షణమ్,
నామ్నా సుభద్రం న్యగ్రోధం దదర్శ ధనదానుజః. 36

తం తు గత్వా పరం పారం సముద్రస్య నదీపతేః,
దదర్శాశ్రమ మేకాన్తే రమ్యే పుణ్యే వనా న్తరే. 37

గల కొమ్మలుగలదియు మేఘసమానంబును ఋషులకు నివాసభూతంబునగు న్యగ్రోధవృక్షముం జూచెను. 32

మున్ను మహాబలశాలియగు గరుత్మంతుఁడు వీనుఁగును మహాకాయంబగు కచ్ఛపంబును దీసికొని వానిం దినుటకై యాచెట్టుకొమ్మపైకి వ్రాలెను. 33

మహా బలశాలియగు నా గరుత్మంతునిభారము తాళఁజాలక యాచెట్టు కొమ్మ తటాలున విఱిగినది. 34

ఆ కొమ్మక్రింద చంద్రసూర్యకిరణాంబులు వ్రాలువారలును ధూమపులును అయోనిజులునగు వైఖానసులును వాలఖిల్యులును మాషులు ననుమహర్షులు తపస్సు చేయుచుండిరి. 35

గరుత్మంతుఁడు ఆ ఋషులపై దయచేత నూఱుయోజనంబుల నిడుపుగల యా శాఖను ఆ గజకచ్ఛపంబుల రెంటినిం దీసికొని వేగంబునం బోయెను. 36

ధర్మాత్ముఁడగు గరుత్మంతుఁడు ఒక్కకాలిచే నిలిచి యా గజకచ్ఛపంబులం దిని యంత నాశాఖచే నిషాదుల నందఱిం జంపి వారలను భక్షించి యమ్మహా మునులను విడిపించి పరమసంతోషము నొందెను. 37-38

బుద్ధిమంతుఁడగు నా గరుత్మంతుఁడు ఆ సంతోషంబున కెట్టించిన పరాక్రమముగలవాఁడై యమృతంబుదేరం దలంచెను. 39

అంత నా గరుత్మంతుఁడు ఇనుపకిటికీలను బగులఁగొట్టి రత్నమయంబగు గృహమును భేదించి మహేంద్రునింట రక్షితంబైన యమృతంబుఁ దెచ్చెను. 40

కుబేరునితమ్ముఁడగు రాముఁడు మహర్షిసేవితంబును గరుత్మంతునిచేఁ గొమ్మువిఱిగిన గుఱుతుగలదియుం సుభద్రమను పేరుగలదియుం నగు నాన్యగ్రోధ వృక్షమును జూచెను. 41

అంత నారావణుఁ డట్లు సముద్రముయొక్క యావలిగట్టుఁజేరి యచ్చట నేకాంతంబును రమణీయంబును బుణ్యంబు నగువనంబు నడుమ నొక యాశ్ర మంబుఁ గనెను. 42

తత్ర కృష్ణాజినధరం జటావల్కలధారిణమ్,
దదర్శ నియతాహారం మారీచం నామ రాక్షసమ్. 3౮

స రావణ స్సమాగమ్య విధివత్తేన రక్షసా,
మారీచే నార్చితో రాజా సర్వకామై రమానుషైః. 3౯

తం స్వయం పూజయిత్వా తు భోజనేనోపకేన చ,
అర్థోపహితయా వాచా మారీచో వాక్య మబ్రవీత్. ౪౦

కచ్చి త్సుకుశలం రాజ! న్లజ్ఝాయాం రాక్షసేశ్వర!,
కేనార్థేన పున స్త్వం వై తూర్ణ మేవ మిహాగతః. ౪౧

వీవ మువ్తో మహాతేజా మారీచేన స రావణః,
తతః పశ్చా దిదం వాక్య మబ్రవీ ద్వాక్యకోవిదః. ౪౨

ఇతి శ్రీమదరణ్యకాణ్డే పఞ్చత్రింశస్సర్గః.

షట్త్రింశ స్సర్గః

మారీచ! శ్రూయతాం తాత! వచనం మమ భాషతః,
ఆర్తోఽస్మి మమ చార్తస్య భవా న్హి పరమా గతిః. ౧
జానీషే త్వం జనస్థానే యథా భ్రాతా ఖరో మమ,
భూషణశ్చ మహాబాహు స్సస్వసా శూర్పణఖా చ మే. ౨
త్రిశిరాశ్చ మహాతేజా రాక్షసః పిశితాశనః,
అన్యే చ బహవ శ్శూరా లబ్ధలక్షా నిశాచరాః. ౩
వసన్తి మన్నియోగేన నిత్యవాసం చ రాక్షసాః,
బాధమానా మహారణ్యే మునీ న్వై ధర్మచారిణః. ౪
చతుర్దశ సహస్రాణి రక్షసాం భీమకర్మణామ్,
శూరాణాం లబ్ధలక్షాణాం ఖరచిత్తానువర్తినామ్. ౫

రావణుఁడయ్యాశ్రమంబునఁ గృష్ణాజినంబును జటావల్కలంబులును ధరించినవాఁడును నియతాహారుఁడునగు మారీచుఁడను రాక్షసుఁ జూచెను. 3౮

అంత మారీచుఁడు రాక్షసరాజుం డగురావణుఁడు వచ్చుటం జూచి యథాశాస్త్రంబుగా మనుష్యదుర్లభంబులగు నానావిధ మహార్హపదార్థములచే నతనిం బూజించెను. 3౯

మారీచుఁడు ఆ రావణునకు అర్ఘ్యపాద్యంబులను ఆహారంబులను ఒసఁగి పూజించి యతనిం జూచి యధికార్థసహితంబగు మాటచే నిట్లని చెప్పెను. ౪౦

రాక్షసరాజుఁడవగు రావణుఁడా ! లంకయందంతయు క్షేమమేకదా ! నీవే యింతశీఘ్రముగా మఱల నిచ్చటి కెందుకు వచ్చినావు ? అని మారీచుఁడు రావణుఁ నడిగెను. ౪౧

మహాతేజుఁడును మాటలు చెప్పుటయందుఁ బండితుఁడు నగురావణుఁడు మారీచుఁడు చెప్పినమాటను విని యంత నీమాటం జెప్పెను. ౪౨

ఇది ముప్పదిరెండవసర్గము.

ముప్పదియాఱవసర్గము

నాయనా ! నేను జెప్పుమాట లన్నియు వినుము; నేను మిక్కిలియు దుఃఖితుండనైతిని. అట్టార్తుఁడనగు నాకుఁ బరమగతివి నీవేకదా !. ౧

నా తమ్ముఁడు ఖరుఁడును మహాబాహుఁడగు దూషణుఁడును నాచెల్లెలు శూర్పణఖయు మహాతేజుఁడగు త్రిశిరుఁడును మఱియు నితరులగు శూరులయిన రాక్షసులు పెక్కండ్రును నా యాజ్ఞచే దండకారణ్యంబున ధర్మచారులగు మునులను బాధించుచు జనస్థానంబున నున్నారనుసంగతి నీకుం దెలిసి యున్నది. ౨-3-౪

భయంకరకర్ములును శూరులును మహోత్సాహులు నగు రాక్షసులు పదునాలుగువేలమంది ఖరునిక్రింద నున్నారు. ౫

తే త్వదానీం జనస్థానే వసమానా మహాబలాః,
సజ్జితాః పరమాయత్తా రామేణ సహ సంయుగే. ౬

నానాప్రహరణోపేతాః ఖరప్రముఖరాక్షసాః,
తేన సంజాతరోషేణ రామేణ రణమూర్ధని. ౭

అనుక్త్వా పరుషం కిఞ్చి చ్చురై ర్వ్యాపారితం ధనుః,
చతుర్దశ సహస్రాణి రక్షసా ముగ్ర తేజసామ్. ౮
నిహతాని శరై స్తీక్ష్ణై స్తానుషేణ పదాతినా,
ఖరశ్చ నిహత స్సంఖ్యే దూషణ శ్చ నిపాతితః. ౯

హత శ్చ త్రిశిరా శ్చాపి నిర్భయా దణ్డకాః కృతాః,
పిత్రా నిర స్తః క్రుద్ధేన సభార్యః క్షీణజీవితః. ౧౦

స హంతా తస్య సైన్యస్య రామః క్షత్రియపాంసనః,
దుశ్శీలః కర్కశ స్తీక్ష్ణో మూర్ఖో లుబ్ధోఽజితేన్ద్రియః. ౧౧

త్యక్తధర్మోహ్యధర్మాత్మా భూతానా మహితే రతః,
యేన వైరం వినాఽరణ్యే స త్త్వ మాశ్రిత్య కేవలమ్. ౧౨
కర్ణనాసాపహరణా దభగినీ మే విరూపితా,
తస్య భార్యాం జనస్థానా త్సీతాం సురసుతోపమామ్. ౧౩
ఆనయిష్యామి విక్రమ్య సహాయ స్తత్ర మే భవ,
త్వయా హ్యహం సహాయేన పార్ష్ణినేన మహాబల!. ౧౪
శ్వశురేణ చ సురా స్సర్వే సమగ్రా న్నాభిచిన్తయే,

జనస్థానంబునందు నివసించుచున్న మహాబలశాలులగు నాఖరుఁడు మొదలగురాక్షసులు నానావిధాయుధంబులం జేకొని సన్నద్ధులయి రామునితో యుద్ధంబు గావించిరి. ౬

అంత నారాముఁడు పరమకుపితుఁడై యుద్ధంబునఁ గొంచెమేని పరుష వార్త యాడక ధనుస్సున బాణంబులుగూర్చి ధనుర్విద్యాపాండిత్యంబుఁ జూపెను. ౭

పదాతియును మనుష్యుఁడునగు రాముఁ డొక్కఁడు భయంకరపరాక్రములగు పదునాలుగువేల రాక్షసుల వధించెను. ౮

ఖరుఁడు దూషణుఁడుఁ ద్రిశిరుఁడు ఇమ్మహావీరులందఱు వధింపఁబడిరి; ఇప్పుడు దండకారణ్యమున ఋషులకు ఎంతమాత్రము భయములేనట్లు చేయఁబడినది. ౯

కుపితుఁడగు తండ్రిచేఁ దఱుమఁబడినవాఁడును భార్యాసహితుఁడును ఆయుస్సుదీఱినవాఁడును క్షత్రియాధముఁడునగు నారాముఁడు అంతసైన్యము నంతయు వధించినాఁడు. ౧౦

ఆ రాముఁడు దుష్టుఁడు, క్రూరుఁడు; కఠినహృదయుఁడు మూర్ఖుఁడు; లుబ్ధుఁడు. ఇంద్రియాబులకు లోఁబడియుండువాఁడు. ధర్మంబువిడిచి యధర్మం బాచరించువాఁడు; ప్రాణులకుఁ గీడు గావించువాఁడు. ౧౧

ఎవ్వఁడు ఎంతమాత్రము వైరములేకున్నను కేవల బలగర్వంబున వనంబు నందు నాచెల్లెలి శూర్పణఖను ముక్కుఁ జెవులుఁ గోసి విరూపగావించెనో ఆ రామునిభార్యను దేవకన్యాసమానురాలని సీతం దేవలయు. నీ వావిషయము నందు సాహాయ్యంబుసేయుము. ౧౩

మహాబలుఁడవగు మారీచుఁడా! నీవును నాతమ్ములును నాకు సహాయులుగా నా ప్రక్కనుండఁగా నేను యుద్ధంబున దేవతలందఱు నొకటిగా వచ్చినను సరకుసేయకుందును గదా! ౧౪

తత్సహాయో భవ త్వం మే సమగ్రో హ్యసి రాక్షస!. ౧౫

వీర్యే యుద్ధే చ దర్పే చ న హ్యస్తి సదృశస్తవ,
ఉపాయజ్ఞో మహాశూర స్సర్వమాయావిశారదః. ౧౬

ఏతదర్థ మహం ప్రాప్త స్త్వత్సమీపం నిశాచర!,
శృణు తత్కర్మ సాహాయ్యే యత్కార్యం వచనా న్మమ. ౧౭
సౌవర్ణ స్త్వం మృగో భూత్వా చిత్రో రజతబిన్దుభిః,
ఆశ్రమే తస్య రామస్య సీతాయాః ప్రముఖే చర. ౧౮
తాం త్వాం తు నిస్సంశయం సీతా దృష్ట్వా తు మృగరూపిణమ్,
గృహ్యతా మితి భర్తారం లక్ష్మణం చాభిధాస్యతి. ౧౯
తత స్తయో రపాయే తు శూన్యే సీతాం యథాసుఖమ్,
నిరాబాధో హరిష్యామి రాహు శ్చన్ద్రప్రభా మివ. ౨౦

తతః పశ్చా త్సుఖం రామే భార్యాహరణకర్మితే,
విస్రబ్ధః ప్రహరిష్యామి కృతార్థే నా న్తరాత్మనా. ౨౧
తస్య రామకథాం శ్రుత్వా మారీచస్య మహాత్మనః,
శుష్కం సమభవ ద్వక్త్రం పరిత్రస్తో బభూవ హ. ౨౨
ఓష్ఠౌ పరిలిహ ఞ్ఛుష్కౌ నేత్రే రనిమిషై రివ,
మృతభూతణ వా ర్త స్తు రావణం సముదైక్షత. ౨౩

స రావణం త్రస్తవిషణ్ణచేతా
మహావనే రామపరాక్రమజ్ఞః,
కృతాఞ్జలి స్తత్త్వ మువాచ వాక్యం
హితం చ తస్మై హిత మాత్మన శ్చ. ౨౪

ఇతి శ్రీమదరణ్యకాణ్డే షట్త్రింశస్సర్గః.

మారీచుఁడా! అందువలన నీవు నాకు సహాయుఁడవగుము. నీవు మిక్కిలియు సమర్థుండవు. ౧౫

పరాక్రమంబునను దర్పంబునను యుద్ధంబునను నీకు సరియయిన వాఁ డెవ్వఁడును లేఁడు. నీవు ఉపాయంబు దెలిసినవాఁడవు. మహాశూరుఁడవు. సమస్తమాయలును దెలిసినవాఁడవు. ౧౬

మారీచుఁడా! ఇందుకొఱకే నేను నీయొద్దకు వచ్చినాను. నాకు వచ్చి సాహాయ్యముసేయ నేమిచేయవలెనో చెప్పెదను వినుము. ౧౭

నీవు వెండిబిందువులతో నొప్పుచున్న బంగారుజింకరూపము ధరించి రాముని యాశ్రమంబున సీతయెదుట సంచరింపుము. ౧౮

సీత కాంచనమృగరూపంబు ధరించిన నిన్నుఁజూచినంతనె దీనిం బట్టి యిండని తన పెమిటితోను లక్ష్మణునితోను నిస్సంశయముగాఁ జెప్పెను. ౧౯

అంత నా రామలక్ష్మణులు పోయినపెనుక శూన్యంబగు నరణ్యంబున నడ్డులేనివాఁడనై సుఖంబుగ రాహువు చంద్రప్రభను గబళించునట్లు సీత నపహరించెదను. ౨౦

అంత రాముఁడు భార్యావిరహంబునఁ బరమదుఃఖితుఁడై కృషించును గావున నతఁడు యుద్ధంబునకు వచ్చినను గృతార్థుఁడనై నిర్భయంబుగాఁ బ్రవరించెదను. ౨౧

రాముని పేరు విన్నంతనే మహాబలుఁడగు నమ్మారీచుని నోరెండి యతఁడు పరమభీతుఁ డయ్యెను. ౨౨

ఆ మారీచుఁడు ఎండినపెదవులం దడుపుకొనుచు చచ్చినవాఁడువలెఁ బరమార్తుఁడై ఱెప్పపాటులేనికన్నులతో రావణుఁ జూచుచుండెను. ౨౩

దండకారణ్యంబున నిదివఱకు రామునిపరాక్రంబు నెఱింగియుండునట్టి యమ్మారీచుఁడు పరమభీతుఁడై పరమదుఃఖితుఁడై చేతులు మొగిడ్చి రావణుం జూచి యతనికి దనకును హితంబును యథార్థంబునగు నీమాటం జెప్పెను.

ఇది ముప్పదియాఱవసర్గము.

సప్తత్రింశ సర్గః

తచ్ఛ్రుత్వా రాక్షసేన్ద్రస్య వాక్యం వాక్యవిశారదః,
ప్రత్యువాచ మహాప్రాజ్ఞో మారీచో రాక్షసేశ్వరమ్. ౧

సులభాః పురుషా రాజం! స్సతతం ప్రియవాదినః,
అప్రియస్య తు పథ్యస్య వక్తా శ్రోతా చ దుర్లభః. ౨

న నూనం బుధ్యసే రామం మహావీర్యం గుణోన్నతమ్,
అయుక్తచార శ్చపలో మహేన్ద్రవరుణోపమమ్. ౩

అపి స్వస్తి భవే త్తాత! సర్వేషాం భువి రక్షసామ్,
అపి రామో న సంక్రుద్ధః కుర్యా ల్లోక మరాక్షసమ్. ౪

అపి తే జీవితాన్తాయ నోత్పన్నా జనకాత్మజా,
అపి సీతానిమి త్తం చ న భవే ద్వ్యసనం మమ. ౫

అపి త్వా మీశ్వరం ప్రాప్య కామవృత్తం నిరఙ్కుశమ్,
న వినశ్యే త్పురీ లఙ్కా త్వయా సహ సరాక్షసా. ౬

త్వద్విధః కామవృత్తో హి దుశ్శీలః పాపమన్త్రితః,
ఆత్మానం స్వజనం రాష్ట్రం స రాజా హన్తి దుర్మతిః. ౭

న చ పిత్రా పరిత్యక్తో నామర్యాదః కథంచన,
న లుబ్ధో న చ దుశ్శీలో న చ క్షుద్రియసేవనః. ౮

న చ ధర్మగుణై ర్హీనః కౌసల్యానన్దవర్ధనః,
న తీక్ష్ణో నచ భూతానాం సర్వేషా మహితే రతః. ౯

వఞ్చితం పితరం దృష్ట్వా కైకేయ్యా సత్యవాదినమ్,

ముప్పదియేడవ సర్గము

మాటలయందు గట్టివాఁడును మహాపండితుఁడు నగు మారీచుఁడు రాక్షసరాజుఁడగు రావణునిమాటను విని రావణునిఁజూచియిట్లని చెప్పెను. ౧

రాక్షసరాజుఁడవగురావణుఁడా! కీడు లెంచక ఇచ్ఛకములాడు వారలు ఎల్లప్పుడును గావలసినంతమంది దొరకుదురు; అప్రియమయిన హితమును జెప్పువాఁడును జెప్పినచో వినువాఁడును లేఁడు. ౨

నీవు చారులచే శత్రువునిజాడ దెలిసికొనలేదు. మఱియుఁ జపలుండవు కావున రాముఁడు మహాపరాక్రమశాలియనియు సమస్తసద్గుణసంపన్నుఁడనియు మహేంద్రవరుణులకు సాటివచ్చువాఁడనియు నీకుఁ దెలియదు. ఇది నిశ్చయము. ౩

నాయనా! భూమిలో నింక రాక్షసులకందఱకు మంగళముకలుగునా? రాముఁడు కోపించి లోకములోరాక్షసులే లేకుండునట్లుచేయఁడాయేమి? ౪

సీతాదేవి నీమరణంబుకైపుట్టలేదాయేమి? సీతానిమిత్తముగా నాకు దుఃఖము కలుగదాయేమి? ౫

నిరంకుశంబుగా మనసునకు వచ్చినట్లాచరించునట్టి నిన్ను నాథునిఁగాఁ బొంది లంకాపురి నీతోను సమస్తరాక్షసులతోనుంగూడ నాశము నొందకుండునాయేమి? ౬

ఎవ్వఁడు నీవలె మనస్సునకువచ్చినట్లాచరించుచు దుష్టస్వభావుఁడై పాపాలోచనముంజేయుచుండునో అట్టిదుర్మతియగురాజు తన్నును తనబంధువులను తనరాజ్యమును జెఱచుకొనును. ౭

రాముఁడు తండ్రిచేఁ దఱుమఁగొట్టఁబడినవాఁడు కాఁడు, మర్యాద లేనివాఁడుకాఁడు, లుబ్ధుఁడుకాఁడు, దుష్టస్వభావుఁడుకాఁడు, క్షత్రియాధముఁడుకాఁడు, ధర్మంబుగాని గుణంబులుగాని లేనివాఁడుకాఁడు, క్రూరుఁడుకాఁడు. సమస్తభూతంబులకును గీడుగావించువాఁడునుగాఁడు. ౮, ౯

నాయనా! తనతండ్రి కైకేయికి మోసపోయి సత్యపాశబద్ధుఁడై

కరిష్యామీతి ధర్మాత్మా తాత! ప్రవ్రజితో వనమ్. ౧౦

కైకేయ్యాః ప్రియకామార్థం పితు ర్దశరథస్య చ,
హిత్వా రాజ్యం చ భోగాం శ్చ ప్రవిష్టో దణ్డకావనమ్. ౧౧
న రామః కర్కశ స్తాత! నావిద్వా న్నాజితేన్ద్రియః,
అనృతం దుశ్శ్రుతం చైవ నైవం త్వం వక్తు మర్హసి. ౧౨
రామో విగ్రహవా న్ధర్మ స్సాధు సత్యపరాక్రమః,
రాజా సర్వస్య లోకస్య దేవానాం మఘవా నివ. ౧౩

కథం త్వం తస్య వై దేహీం రక్షితాం స్వేన తేజసా,
ఇచ్ఛసి ప్రసభం హర్తుం ప్రభా మివ వివస్వతః. ౧౪

శరార్చిష మనాధృష్యం చాపఖడ్గేన్ధనం రణే,
రామాగ్నిం సహసా దీప్తం న ప్రవేష్టుం త్వ మర్హసి. ౧౫

ధనుర్వ్యాదితదీప్తాస్యం శరార్చిష మమర్షణమ్,
చాపపాశధరం వీరం శత్రుసైన్యప్రహారిణమ్. ౧౬
రాజ్యం సుఖం చ సంత్యజ్య జీవితం చేష్ట మాత్మనః,
నాశ్యాసాదయితుం తాత! రామా న్తక మి హార్హసి. ౧౭
అప్రమేయం హి తత్తేజో యస్యసా జనకాత్మజా,
నత్వం సమర్థ స్తాం హర్తుం రామచాపాశ్రయం వనే. ౧౮

తస్య సా నరసింహస్య సింహోరస్కస్య భామినీ,

యుండుటంజూచి ధర్మాత్ముఁడగు రాముఁడు కైకేయికోర్కిని గావించి తండ్రిని అసత్యదోషము లేనివానిఁ గావించెద నని చెప్పి యడవికి వచ్చినాఁడు. ౧౦

రాముఁడు కైకేయికిని దశరథునకును సంతోషంబుగలుగుటకై రాజ్యంబును భోగంబులను విడిచి దండకారణ్యంబునకు వచ్చినాఁడు, వేఱుగాదు.

నాయనా! రాముఁడు క్రూరుఁడుకాఁడు, మూఢుఁడుకాఁడు, ఇంద్రియవశ్యుఁడునుగాఁడు. తప్పుడుమాటలను విని నీ విట్లుబద్ధముఁ జెప్పరాదు. ౧౨

రాముఁడు ఆకారమునొందిన ధర్మం బనందగును. సత్పురుషుఁడు. సత్యపరాక్రముఁడు. దేవతల కందఱికును ఇంద్రుఁడు ప్రభువగునట్లు జనుల కందఱికును అతఁడు ప్రభుఁడు. ౧౩

అట్టి రాముని తేజంబుచే సురక్షితయయియున్న సీతాదేవిని బలాత్కారంబున నీ వెట్లుపహరింపఁ గోరెదవు? ఎవ్వరేని సూర్యునికాంతిని హరింపఁ గలరా? ౧౪

నీవు యుద్ధమునందు బాణంబులె జ్వాలలుగాఁగలదియు ధనుస్సు ఖడ్గంబులె కట్టెలుగాఁ గలదియు నెదిరింప నలవిగానిదియుఁ బ్రజ్వలించుచున్నదియు నగురాముఁడను నగ్నిహోత్రములో నెంతమాత్రము పడకుము.

నాయనా! నీవు రాజ్యంబును సుఖంబును ప్రియమయిన జీవితంబును విడిచి యిప్పుడు ధనుస్సే లోకసంహారార్థమయి తెఱవఁబడిన నోరు గాఁగల వాఁడును బాణంబులె జ్వాలలుగాఁగలవాఁడును గుపితుఁడును జాపపాశంబులు దాల్చినవాఁడును వీరుఁడు శత్రుసైన్యంబుల సంహరించువాఁడు నగు రాముఁడను యమునిచెంతకుఁ జనవలదు. ౧౬

ఆ సీతకుఁ బెనిమిటియయిన రాముని తేజస్సు అప్రమేయమయినది. అట్టి రామధనుస్సు నాశ్రయించియున్న సీతాదేవిని హరింప నీవు సమర్థుఁడవుకావు. ౧౭

ఆ సీతను పురుషోత్తముఁడును సింహంబునకుంబోలె విశాలంబగు

ప్రాణేభ్యోఽపి ప్రియతరా భార్యా నిత్య మనువ్రతా. ౯౯

న సా ధర్షయితుం శక్యా మైథిలో్యజస్వినగ ప్రియా,
దీప్తా జ్వేవ హుతాశస్య శిఖా సీతా సుమధ్యమా. ౩౦

కి ముద్యమ మిమం వ్యర్థం కృత్వా తే రాక్షసాధిప!,
దృష్ట శ్చే త్త్వం రణే తేన తవ న్తం తవ జీవితమ్. ౩౧

జీవిత ఞ్చ సుఖం చైవ రాజ్యం చైవ సుదుర్లభమ్,
య దిచ్ఛసి చిరం భోక్తుం మాకృథా రామనిప్రియమ్. ౩౨

స సర్వై స్సచివై స్సార్ధం విభీషణపురోగమైః,
మన్త్రయిత్వా తు ధర్మిష్ఠై కృత్వా నిశ్చయ మాత్మనః. ౩౩

దోషాణాం చ గుణానాం చ సంప్రధార్య బలాబలమ్,
ఆత్మన శ్చ బలం జ్ఞాత్వా రాఘవస్య చ తత్త్వతః. ౩౪

హితాహితం వినిశ్చిత్య క్షమం త్వం కర్తు మర్హసి.
అహం తు మన్యే తవ న క్షమం రణే
సమాగమం కోసలరాజసూనునా,
ఇదం హి భూయ శ్శృణు వాక్య ముత్తమం
క్షమం చ యుక్తం చ నిశాచరేశ్వర! ౩౫

ఇతి శ్రీమదరణ్యకాణ్డే సప్తత్రింశస్సర్గః

అష్టత్రింశస్సర్గః

కదాచి దప్యహం వీర్యా త్పర్యట న్పృథివీ మిమామ్,
బలం నాగసహస్రస్య ధారయ న్పర్వతోపమః. ౧

ఱొమ్ముగలవాఁడు నగు నారాముఁడు తనప్రాణంబులకన్న నెచ్చుగాఁ జూచుకొనుచుండును. ఆ సీతయు నెల్లప్పుడును బెనిమిటి ననుసరించియే యుండును. ౧౯

మండుచున్నయగ్నిజ్వాలను దాఁకుట కలవిగానట్లు మహాపరాక్రమ శాలియగు రాముని ప్రియభార్యయగు నాసీతాదేవిని ధర్షింప నెంతమాత్రము నలవిగాదు. ౨౦

రాక్షసరాజుఁడవగు రావణుఁడా! నిష్ప్రయోజనమగు నీప్రయత్నమును గావించుటవలన నీకేమి ప్రయోజనముగలుగును? యుద్ధంబున నిన్ను రాముఁడు ఎప్పుడుచూచునో ఆక్షణమె నీప్రాణము నశించును. ౨౧

జీవితంబును సుఖంబును దుర్లభంబగు రాజ్యంబును అనుభవింపఁ గోరుదువేని రామునిజోలికిఁ బోవలదు. ౨౨

నీవు పరమధార్మికులగు విభీషణుఁడు మున్నగుమంత్రులతో నాలోచించి గుణదోషంబులను బలాబలంబులను విచారించి నీబలంబును రాముని బలంబును జక్కఁగా దెలిసికొని, కీడుమేలుల నాలోచించి, యేదియుక్తమో దానిం జేయుము. ౨౩-౨౪

రాక్షసరాజుఁడవగు రావణుఁడా! నాకుమాత్రము నీవు దశరథ మహారాజపుత్రుఁడగు రామునితో యుద్ధంబు గావించుట మంచిదికాదని తోఁచుచున్నది. నేను మాటిమాటికి దీనినే చెప్పెదను. యుక్తియుక్తంబును దేశకాలయోగ్యంబునగు నీమాటను వినుము. ౨౫

ముప్పదియేడవసర్గము.

ముప్పదియెనిమిదవసర్గము

మున్నొకప్పుడు నేను వేయిగజంబులబలంబుగలిగి పర్వతాకారుఁడనై నీలమేఘవర్ణుఁడనై మంచిబంగారుపోఁగులుధరించి కిరీటధరుఁడనై పరిఘుంబు

నీలజీమూతసంకాశ స్తప్తకాఞ్చనకుణ్డలః,
భయం లోకస్య జనయ న్కిరీటీ పరిఘాయుధః. ౫

వ్యచరం దణ్డకారణ్యే ఋషిమాంసాని భక్షయన్,
విశ్వామిత్రోఽథ ధర్మాత్మా మద్వితస్తో మహామునిః. ౩
స్వయం గత్వా దశరథం నరేన్ద్ర మిద మబ్రవీత్,
అద్య రక్షతు మాం రామ ఏష్యకాలే సమాహితః. ౨
మారీచా న్మే భయం ఘోరం సముత్పన్నం నరేశ్వర!,

ఇత్యేవ ముక్తో ధర్మాత్మా రాజా దశరథ స్తథా. ౧
ప్రత్యువాచ మహాభాగం విశ్వామిత్రం మహామునిమ్,
బాలో ద్వాదశవర్షోఽయ మకృతాస్త్ర శ్చ రాఘవః. ౬

కామం తు మమ యత్సైన్యం మయా సహ గమిష్యతి,
బలేన చతురంగేణ స్వయ మేత్య నిశాచరాన్. ౭
వధిష్యామి మునిశ్రేష్ఠ! శత్రూం స్తే మనసేప్సితాన్,
ఇత్యేవ ముక్త స్య మునీ రాజాన మిద మబ్రవీత్. ౮

రామా న్నాన్య ద్బలం లోకే పర్యాప్తం తస్య రక్షసః,

దేవతానా మపి భవాం స్తమరే ష్వభిపాలకః. ౯
ఆసీ త్తవ కృతం కర్మ త్రిలోకే విదితం నృప!,

కామ మస్తు మహా సైన్యం తిష్ఠ త్వీహ పర న్తప!. ౧౦

చేతంగొని లోకంబునకంతయు భయంబుగలిగించుచు భూమిం గ్రుమ్మరుచు ఋషిమాంసంబు భక్షింపవలయునని కొంతకాలము దండకారణ్యంబున సంచరించుచుంటిని. ౭

అంత ధర్మాత్ముఁడగు విశ్వామిత్రమహాముని నాకు భయపడి తానే దశరథమహారాజు నొద్దకుఁ బోయి యిట్లని చెప్పెను. ౩

దశరథమహారాజా! మారీచుఁడు మమ్ము మిక్కిలియు బాధించుచున్నాడు, కావున నిప్పుడు రాముఁడు వచ్చి పర్వకాలంబున నన్ను రక్షింపుచుండవలయును అని విశ్వామిత్రుఁడు దశరథునితోఁ జెప్పెను. ౪

అప్పుడు ధర్మాత్ముఁడగు దశరథమహారాజు విశ్వామిత్రుడు చెప్పిన మాటను విని మహాభాగుఁడగు విశ్వామిత్రమహాముని జూచి యిట్లని చెప్పెను. ౫

ఈ రాముఁడు పండ్రెండేండ్లపిన్నవాఁడు; అస్త్రబలంబులను అన్నియుఁ జక్కఁగాఁ దెలియనివాఁడు. ౬

నీవుకావలెనన్నచో నాసైన్యంబంతయు వెంటఁదీసికొని నేనువచ్చెదను.

మునివరుఁడవగు విశ్వామిత్రుఁడా! నేనేచతురంగసైన్యముతో వచ్చి నీశత్రువులగు రాక్షసుల వధించి పుచ్చెదను. అని దశరథమహారాజు విశ్వామిత్రునితోఁ జెప్పెను. ౭

ఆవిశ్వామిత్రమహాముని దశరథమహారాజు మాటను విని యతనిం జూచి యిట్లని చెప్పెను. ౮

లోకమున రాముఁడుదక్క మఱియెంతబలమయినలు ఆమారీచు సాధింప నలవిగాదు.

నీవు యుద్ధంబులను దేవతలనుంగూడ రక్షించినవాఁడవు. ౯

దశరథమహారాజా! నీవు గావించినగొప్పకార్యములు ముల్లోకంబులందును వినుతిఁజెందియున్నవి.

శత్రువులఁ దపింపఁజేయునట్టి దశరథమహారాజా! నీసైన్యము చాల

బాలోఽప్యేష మహాతేజా స్సమర్థ స్తస్య నిగ్రహే,
గమిష్యే రామ మాదాయ స్వస్తి తేఽస్తు పరన్తప!. ౧౧

ఏవ ముక్త్వా తు స ముని స్త మాదాయ నృపాత్మజమ్,
జగామ పరమప్రీతో విశ్వామిత్ర స్స్వ మాశ్రమమ్. ౧౨
తం తదా దణ్డకారణ్యే యజ్ఞ ముద్దిశ్య దీక్షితమ్,
బభూవోపస్థితో రామ శ్చిత్రం విస్ఫారయ న్ధనుః. ౧౩

అజాతవ్యఞ్జన శ్శ్రీమాన్ పద్మపత్రనిభేక్షణః,
ఏకవస్త్రధరో ధన్వీ శిఖి కనకమాలయా. ౧౪
శోభయ న్దణ్డకారణ్యం దీప్తేన స్వేన తేజసా,
అదృశ్యత తతో రామో బాలచన్ద్ర ఇవోదితః. ౧౫

తతోఽహం మేఘసఙ్కాశ స్తప్తకాఞ్చనకుణ్డలః,
బలీ దత్తవరో దర్పా దాజగామ తదాశ్రమమ్. ౧౬

తేన దృష్టస్య ప్రవిష్టోఽహం సహసై వోద్యతాయుధః,

మాం తు దృష్ట్వా ధను స్సజ్య మసంభ్రా న్తశ్చకార సః. ౧౭

అవజాన న్నహం మోహా ద్బాలోఽయ మితి రాఘవమ్,

గొప్పదే అయినను దానితోఁ బనిలేదు. ఆదంతయు నిచ్చటనె యుండుగాకఁ.

ఈ రాముఁడు బాలుఁడయినను మహాతేజుఁడు గావున నారాక్షసుని వధింపఁగలఁడు.

శత్రువులఁ దపింపఁజేయునట్టి దశరథమహారాజా! అట్లు కావున నేను రామునిం దీసికొనిపోయెదను. నీకు మంగళముగలుగుఁగాక అని విశ్వామిత్రుఁడు దశరథునితోఁ జెప్పెను. ౧౧

ఆ విశ్వామిత్రమహాముని యిట్లుచెప్పి రాచకొమరుఁడగు రాముం దీసికొని పరమసంతుష్టుఁడై తన యాశ్రమంబునకుఁ బోయెను. ౧౨

అప్పుడు రాముఁడు దండకారణ్యంబున నవ్విశ్వామిత్రునాశ్రమము నందుఁ గాంచనచిత్రితంబగు ధనుస్సు చేతంగొని జ్యానాదంబు పరఁగించుచు యాగదీక్షవహించిన విశ్వామిత్రునిచెంత నుండెను. ౧౩

అంత ఇంకనుమీసములు మొదలగుపురుషచిహ్నములు గలుగకున్న వాఁడును శ్రీమంతుఁడును దామఅపూజేకులుంబోలె విశాలసుందరంబులగు కన్నులుగలవాఁడును ఒక్కటెవస్త్రంబు గట్టుకొనియున్నవాఁడును బంగారు మాలికలతోఁ జుట్టఁబడిన జుట్టుగలవాఁడును దనదివ్యతేజంబున దండకారణ్యంబు నంతయు వెలిఁగింపుచున్నవాఁడును నవోదితుఁడగు బాలచంద్రునిమాట్కిం దేజరిల్లుచున్నవాఁడునగు రాముం జూచితిని. ౧౪,౧౫

అంత మేఘాకారుఁడను మంచి బంగారుపోఁగులు ధరించియున్న వాఁడును బలవంతుఁడను వరంబులు పొందియున్నవాఁడ నగునేను గర్వంబున నావిశ్వామిత్ర నాశ్రమంబునకుఁ బోతిని. ౧౬

నేను ఆయుధధరుఁడనై రాముఁడు చూచుచుండ శీఘ్రంబున నాశ్రమంబుఁ బ్రవేశించితిని.

ఆ రాముఁడు నన్నుఁ జూచినంతనే యెంతమాత్రము సంభ్రమంబు నొందక ధనుస్సును సజ్యంబు గావించెను. ౧౭

నేను అజ్ఞానంబున "ఇతఁడు పిల్లవాఁ"డని రాముని సరకుసేయక

విశ్వామిత్రస్య తాం వేది మభ్యర్థావం కృతత్వరః. ౧౮
తేన ముక్తస్తతో బాణ శ్శిత శ్శత్రునిబర్హణః,

తే నాహం త్వాహతః క్షిప్త స్సముద్రే శతయోజనే. ౧౯
నేచ్ఛతా తాత! మాం హన్తుం తదా వీరేణ రక్షితః,

రామస్య శరవేగేన నిరస్తోఽహ మచేతనః. ౨౦
పాతితోఽహం తదా తేన గమ్భీరే సాగరామ్భసి,
ప్రాప్య సంజ్ఞాం చిరా త్తాత! లఙ్కాం ప్రతిగతస్తి పురీమ్. ౨౧
వీవ మస్మి తదా ముక్త స్సహాయాస్తు నిపాతితాః,
అకృతాస్త్రేణ బాలేన రామేణాక్లిష్టకర్మణా. ౨౨
తస్మాయా వార్యమాణ స్త్వం యది రామేణ విగ్రహమ్,
కరిష్యస్యాపదం ఘోరాం క్షిప్రం ప్రాప్స్యసి రావణ!. ౨౩
క్రీడారతివిధిజ్ఞానాం సమాజోత్సవశాలినామ్,
రక్షసాంచైవ సంతాప మనర్థం చాహరిష్యసి. ౨౪
హర్మ్యప్రాసాదసమ్బాధాం నానారత్నవిభూషితామ్,
ద్రక్ష్యసి త్వం పురీం లఙ్కాం వినష్టాం మైథిలీకృతే. ౨౫

అకుర్వన్తోఽపి పాపాని శుచయః పాపసంశ్రయాత్,
పరపాపై ర్వినశ్యన్తి మత్స్యానాగ్రహ్రదే యథా. ౨౬

వేగంబున విశ్వామిత్రుని యాగవేదికమీఁదికిఁ బోతిని. ౧౮

అంత నా రాముఁడు శత్రుసంహరణంబగు మొక్కతీక్ష్ణబాణంబు విడిచెను.

ఆబాణంబుదెబ్బకు నేను నూఱుయోజనంబుల కావల సముద్రంబునం బడితిని. ౧౯

నాయనా ! అప్పుడు వీరుఁడగు రాముఁడు నన్ను వధింపనొల్లనందున నాప్రాణంబులు గొనక రక్షించెను.

నేను రాముని బాణవేగంబునకు సముద్రంబునం బడి మూర్ఛనొందితిని.

నాయనా ! అప్పుడు ఆ బాణవేగంబున నేను లోఁతయిన సముద్ర జలంబులంబడి బహుకాలంబునకు సంజ్ఞనొంది లంకానగరంబునకు వచ్చినాను.

అప్పటికి రాముఁడు బొలుఁడు. ఇంకను అస్త్రములుగూడ నేర్చియుండ లేదు. అట్లుండఁగానే నాసహాయులనందఱు వధించి నన్ను నంతటితో విడిచెను.

రావణుఁడా ! అట్లుకావున నీవు నేను జెప్పినమాటను వినక రామునితో యుద్ధముగావింతువేని శీఘ్రంబున గొప్పయాపదం బొందఁగలవు. ౨౩

నీవు చెడుటయెగాక నానావిధంబుగాఁ గ్రీడలం దేలుచు నానావిధ సంభోగరసంబనుభవింపుచు సభలుచేరి బహువిధోత్సవసుఖంబులం బొందు చున్న రాక్షసులకునుగూడ సంతాపంబును నాశంబును దెచ్చినవాఁడ వగు చున్నావు. ౨౪

మేడలచేతను రాజగృహములచేతను నిండియుండునదియు నానావిధ మణులచే నలంకృతంబునగు లంకాపురి సీతానిమిత్తమయి నశించుటం జూడ గలవు. ౨౫

సర్పములు నివసించునట్టి తటాకమునందుండుటచే మత్స్యములుగూడ గరుత్మంతునిచే భక్షింపబడునట్లు ఏపాపము నెఱుఁగనిపరిశుద్ధాత్ములుగూడఁ బాపులసహవాసముచేత వారల పాపదోషంబునఁ దామును నశింతురు. ౨౬

దివ్యచన్దనదిగ్ధాఙ్గా న్దివ్యాభరణభూషితాన్,
ద్రక్ష్యస్యభిహతా న్భూమౌ తవ దోషా త్తు రాక్షసాన్. 29

హృతదారాం స్తదారాం శ్చ దశ విద్రవతో దిశః,
హతశేషా నశరణా న్ద్రక్ష్యసి త్వం నిశాచరాన్. 30

శరజాలపరిక్షిప్తా మగ్నిజ్వాలాసమావృతామ్,
ప్రదగ్ధభవనాం లఙ్కాం ద్రక్ష్యసి త్వం న సంశయః. 31

పరదారాభిమర్శా త్తు నాన్యా త్పాపతరం మహత్,
ప్రమదానాం సహస్రాణి తవ రాజ! న్పరిగ్రహః. 32

భవ స్వదారనిరత స్స్వకులం రక్ష రాక్షస!,
మాన మృద్ధిం చ రాజ్యం చ జీవితం చేష్ట మాత్మనః. 33

కళత్రాణి చ సౌమ్యాని మిత్రవర్గం తథైవ చ,
య దీచ్ఛసి చిరం భోక్తుం మాకృథా రామవిప్రియమ్. 34

నివార్యమాణ స్సుహృదా మయా భృశం
ప్రసహ్య సీతాం యది ధర్షయిష్యసి,
గమిష్యసి క్షీణబల స్సబాన్ధవో
యమక్షయం రామశరా త్తజీవితః. 35

ఇతి శ్రీమదరణ్యకాణ్డేఽష్టాత్రింశ స్సర్గః

ఏకోనచత్వారింశ స్సర్గః

ఏవ మస్తి తదా ముక్తః కథంచి త్తేన సంయుగే,

దివ్యచందనంబు మేన నలందికొని దివ్యభూషణధారులయియుండు రాక్షసులు నీదోషంబునంజేసి రామబాణాభిహతులయి నేలం గూలియుండుటం జూడఁగలవు. 29

నీవు హతశేషులగురాక్షసులు రక్షకుం గానక కొందఱు భార్యలతోను దశదిశలకుం బరుగెత్తుటను జూడఁగలవు. 30

నీవు లంకాపురియంతయు బాణసమూహంబులం గప్పఁబడి యగ్ని జ్వాలాసమావృతమయి మండిపోయినవియు మండుచున్నవియు నగుగృహం బులతో నుండుటం జూడఁగలవు. ఇందుకు సంశయములేదు. 31

రాక్షసరాజుఁడవగు రావణుఁడా! పరస్త్రీసంగమముకన్నను వేఱే యధికపాప మేదియుంలేదు. నీకు భార్యలు వేయిమందియున్నారు. పరస్త్రీల నపేక్షింపకుము. 32

రావణుఁడా! స్త్రీలను విడిచి స్వభార్యలయందే యాసక్తుఁడవై యుండుము. నీవంశమును గౌరవంబును సంపదను రాజ్యమును బ్రియంబగు జీవితంబును రక్షించుకొనుము. 33

బహుకాలము సౌందర్యవతులగు భార్యల నుపభోగించుచు స్నేహి తులతోఁగూడ సుఖంబు ననుభవించుటకుఁ గోరుదువేని రామున కెంతమాత్ర మపకారము సేయవలదు. 34

స్నేహితుఁడగు నేను జెప్పినమాటను వినక నీవు బలాత్కారంబున సీత నపహరింతువేని నీవు రామబాణాభిహతుఁడవై బంధుసహితంబుగా నాశంబునొంది యమపురంబు సేరంగలవు. 35

ముప్పదియెనిమిదవసర్గము.

ముప్పదితొమ్మిదవసర్గము

అప్పుడు బాల్యంబున రాముఁడు యుద్ధంబున నన్నెట్టకేలకు మన్నించి

ఇదానీ మపి యద్వృత్తం తచ్ఛృణుష్వ నిరుత్తరమ్. ౧

రాక్షసాభ్యా మహం ద్వాభ్యా మనిర్విణ్ణస్తథాకృతః,
సహితో మృగరూపాభ్యాం ప్రవిష్టో దణ్డకావనమ్. ౨
దీప్తజిహ్వో మహాకాయ స్తీక్ష్ణదంష్ట్రో మహాబలః,
వ్యచరం దణ్డకారణ్యం మాంసభక్షో మహామృగః. ౩

అగ్నిహోత్రేషు తీర్థేషు చైత్యవృక్షేషు రావణ!,
అత్యన్తఘోరో వ్యచరం తాపసాం స్తాంప్రధర్షయన్. ౪

నిహత్య దణ్డకారణ్యే తాపసా నగ్ని చారిణః,
రుధిరాణి పిబం స్తేషాం తథా మాంసాని భక్షయన్. ౫
ఋషిమాంసాశనః క్రూర స్త్రాసయ న్ననగోచరాన్,
తథా రుధిరమత్తోఽహం విచరన్ ధర్మదూషకః. ౬

ఆసాదయం తదా రామం తాపసం ధర్మచారిణమ్,
వైదేహీం చ మహాభాగాం లక్ష్మణం చ మహారథమ్. ౭
తాపసం నియతాహారం సర్వభూతహితే రతమ్,
సోఽహం వనగతం రామం పరిభూయ మహాబలమ్. ౮
తాపసోఽయ మితి జ్ఞాత్వా పూర్వమేవ మనుస్మరన్,
అభ్యధావం హి సంక్రుద్ధ స్తీక్ష్ణశృఙ్గో మృగాకృతిః. ౯
జిఘాంసు రకృతప్రజ్ఞ స్తం ప్రహార మనుస్మరన్,
తేన ముక్తా స్త్రయో బాణా శ్శితా శ్శత్రునిబర్హణాః. ౧౦
వికృష్య బలవ చ్చాపం సుపర్ణానిలనిస్వనాః,

విడిచెను. ఇప్పుడు అతని యీవనంబు వచ్చినవెనుక జరగిన సమాచారమును జెప్పెదను మాఁతాడక యీరక వినుము. ౧

అట్లు రామునిచే దెబ్బదినియు నంత నూరకుండక నేను మఱల జింకల రూపు దాల్చిన యిద్దఱిరాక్షసులతో దండకారణ్యంబుఁ జొచ్చితిని. ౨

నేను వెలుంగుచున్న నాలుకయుఁ గఱకుగోఱలును బెద్దమేనునుం గలదియు మహాబలంబును మాంసభక్షంబునగు పెద్దజింకనై దండకారణ్యంబున సంచరించితిని. ౩

రావణుఁడా! నేను భయంకరాకారుఁడనై యగ్నిహోత్రంబులయొద్దను బుణ్యతీర్థంబులయందును జైత్యవృక్షసమీపంబులందును బుషులను భయపఱచుచు సంచరించుచుంటిని. ౪

దండకారణ్యంబున ధర్మంబు నాచరించుచుండు బుషులను వధించి వారల రక్తంబు గ్రోలుచు మాంసంబు భక్షింపుచుంటిని. ౫

నేను గ్రూరుఁడనై బుషులమాంసంబు దినుచు వనంబున నుండువారల వెఱపించుచు యథేచ్ఛముగా నెత్తురు ద్రావి మంచి ధర్మంబుఁ జెఱచుచు నీ ప్రకారంబున విహరింపుచుంటిని. ౬

అప్పుడు నేను బుషివేషధరుఁడును ధార్మికుఁడునగు రాముని మహాభాగురాలగు సీతాదేవిని మహారథుఁడగు లక్ష్మణునిం జూచితిని. ౭

కఱకుగొమ్ములుగల జింకరూపంబు దాల్చియున్న నేను రాముఁ జూచి నంతనె మున్నతఁడు నన్ను గొట్టినదెబ్బను దలఁచుకొని మునుపటివైరంబు దలఁచి యుక్తాయుక్తంబు విచారింపక "ఈతఁడు తాపసుఁడుగా నున్నాఁడు; ఇప్పు డేమిసేయఁగలఁడు?" అని యెంచి తాపసాకారుఁడును నియతాహారుఁడును సర్వభూతహితాసక్తుఁడును బలశాలియుఁ నగు రాముని దిరస్కరించి వధింప వలయునని యాతనిపైకిఁ బరుఁగెత్తితిని. ౮-౯

ఆ రాముఁడు గరుత్మంతునకును వాయువునకునుంబోలె మహావేగంబు గలవియుఁ దీక్ష్ణములును శత్రువధంబు సేయునవియునగు మూఁడుబాణంబులు ప్రయోగించెను. ౧౦

తే బాణా వజ్రసఙ్కాశా స్సుముక్తా రక్తభోజనాః. ౧౧
ఆజగ్ము స్సహితా స్సర్వే త్రయ స్సన్నతపర్వణాః,

పరాక్రమజ్ఞో రామస్య శరో దృష్టభయః పురా. ౧౨
సముద్భ్రాన్త స్తతో ముక్త స్తౌ వుభౌ రాక్షసౌ హతౌ,

శరేణ ముక్తో రామస్య కథంచి త్ప్రాప్య జీవితమ్. ౧౩
ఇహ ప్రవ్రాజితోయుక్త స్తాపసోఽహం సమాహితః,

వృక్షేవృక్షే చ పశ్యామి చీరకృష్ణాజినామ్బరమ్. ౧౪
గృహీతధనుషం రామం పాశహస్త మి వాన్తకమ్,

అపి రామసహస్రాణి భీతః పశ్యామి రావణ!ఁ ౧౫
రామభూత మిదం సర్వ మరణ్యం ప్రతిభాతి మే,

రామ మేవ హి పశ్యామి రహితే రాక్షసాధిప!. ౧౬

దృష్ట్వా స్వప్నగతం రామ ముద్భ్రమామి విచేతనః,

రకారాదీని నామాని రామత్ర స్తస్య రావణ!. ౧౭
రత్నాని చ రథా శ్చైవ త్రాసం సఞ్జనయన్తి మే,

అహం తస్య ప్రభావజ్ఞో న యుద్ధం తేన తే క్షమమ్. ౧౮
బలిం వా నముచిం వాపి హన్యా ద్ధి రఘునన్దనః,

వజ్రములవంటియుఁ జెవిఁబడకుండనున్న నాకర్షించి విడువఁబడినదియుం రక్తంబు స్రావునదియుం సన్నతపర్వంబులునగు నా బాణంబులు మూఁడు నొక్కపెట్ట మాపైకి వచ్చినవి. ౧౧

నేను రామబాణవేగంబును మున్నొకమాఱనుభవించి రాముని పరాక్రమంబు దెలిసికొనియున్నాను. గావునఁ బరుగెత్తి తప్పించుకొంటిని. ఆ యిద్దఱు రాక్షసులు వధింపఁబడిరి. ౧౨

నేను రాముని బాణంబువాతం బడక ప్రాణంబు దక్కించుకొని దుష్ట కార్యంబుల నన్నియుం విడిచి తపోనిష్ఠుఁడనై యోగాభ్యాసంబు సేయుచు నిచ్చట నున్నాను. ౧౩

రాముఁడు నారచీరలును కృష్ణాజినంబును దాల్చి ధనుర్ధరుఁడై పాశ హస్తుఁడగు యమునికైవడి నతిభయంకరాకారుఁడై నాకుఁ బ్రతివృక్షంబు నందును జూపట్టుచున్నాడు. ౧౪

రావణుఁడా! పెక్కువేలరాములు నాకంటి కగపడి నాకు భయంబు గలిగించుచున్నారు. ఈ యడవియంతయు నాకు రామమయముగా నగపడు చున్నది. ౧౫

రాక్షసరాజుఁడవగు రావణుఁడా! ఎవ్వరును లేని ప్రదేశములందంతటను నాకు రాముఁడే తప్పక పొడసూపుచున్నాఁడు. ౧౬

కలలో రాయునిఁ జూచి మూర్ఛనొంది పరమభయంబునం గలవ రించెదను.

రావణుఁడా! నాకు రామునివలన భయంబునంజేసి రత్నారము మొదటగల రత్నములు రథములు మొదలగు పేళ్లుగూడ మహాభయంబు గలిగించుచున్నవి. ౧౭

ఆ రాముని ప్రభావంబు నాకుఁ జక్కఁగాఁ దెలియును. కావున నతనితో యుద్ధముసేయుట నీ కెంతమాత్రము తగదు. రాముఁడు బలినిగాని నముచినింగాని వధింపఁజాలినంతటి మహాపరాక్రమశాలి. ౧౮

రణే రామేణ యుధ్యస్వ మమాం వా కురు రాక్షస!. ౧౯
న తే రామకథా కార్యా యది మాం ద్రష్టు మిచ్ఛసి,

బహవ స్సాధవో లోకే యుక్తా ధర్మ మనుష్ఠితాః. ౨౦
పరేషా మపరాధేన వినష్టా స్సపరిచ్ఛదాః,
సోఒహం తవాపరాధేన వినశ్యేయం నిశాచర !. ౨౧

కురు యత్తే క్షమం తత్త్వ మహం త్వా నానుయామి వై,

రామ శ్చ హి మహాతేజా మహాసత్త్వో మహాబలః. ౨౨
అపి రాక్షసలోకస్య న భవే దన్తకోఒపి సః,
యది శూర్పణఖా హేతో ర్జనస్థానగతః ఖరః. ౨౩
అతివృత్తో హతః పూర్వం రామేణాక్లిష్టకర్మణా,
అత్ర బ్రూహి యథాతత్త్వం కో రామస్య వ్యతిక్రమః. ౨౪

ఇదం వచో బన్ధుహితార్థినా మయా
యథోచ్యమానం యది నాభిపత్స్యసే,
సబాన్ధవ స్త్వం క్షయ మాసి జీవితం రణే
హతో ఒద్య రామేణ శరై రజిహ్మగైః. ౨౫

ఇతి శ్రీమదరణ్యకాణ్డ ఏకోనచత్వారింశస్సర్గః.

రావణుఁడా! నీవు రాముని తో యుద్ధము చేసినను జేయుము. ఊర
కున్నను ఊరకుండుము. నీయిష్టము. నీవు నన్నుఁ జూడఁగోరుదువేని రాముని
ప్రస్తాపమునుమాత్రము నాయొద్దఁ జేయకుము. ౧౯

లోకమునందు యోగ్యులును ధార్మికులునగు సత్పురుషులు పెక్కండ్రు
ఒరుల యపరాధంబునఁ బరివారజనంబులతోఁగూడ నాశంబు నొందియున్నాను.

రావణుఁడా! అట్టి సాధువృత్తి నవలంబించియున్న నేను నీ యప
రాధంబున నాశంబు నొందుదును. ౨౦

నీ కేమి యుక్తముగాఁ దోఁచునో ఆప్రకారమ నీవు చేసికొనుము.
నాకక్కఱలేదు నీతోఁగూడ నెంతమాత్రము రాను.

మహాతేజుఁడును మహోత్సాహుడును మహాబలుఁడు నగు నారాముఁడు
రాక్షసుల నందఱను వధింపక విడువఁడు. ౨౨

రాముఁ డొరులకు దుఃఖముగలిగించువాఁడుకాఁడు "శూర్పణఖను
విరూపంగావించెను; ఆకోపంబున యుద్ధంబునకు వచ్చిన ఖరునివధించెను." అని
రాముని పై దోషంబు చెప్పుదువు కాఁబోలు; శూర్పణఖ సీతను బాధింపఁ
బోవుటచే రాముఁడాబిడను విరూపఁగావించెను. ఖరుఁడు పైఁబడి కొట్టవచ్చి
నందువలన నాత్మసంరక్షణార్థమయి యతని వధించెను. ఇందు రాముని దప్పేమి
యున్నది? యథార్థముగాఁ జెప్పుమఁ. ౨౩-౨౫

బంధుఁడను నీమేలుగోరువాఁడను నగునేను యథార్థముగాఁ జెప్పినట్టి
మాట నంగీకరింపవేని యుద్ధంబున రాముని బాణంబుల నభిహతుఁడవై బంధు
సహితంబుగాఁ బ్రాణంబులు విడువంగలవు. అని మారీచుఁడు రావణునకుం
జెప్పెను. ౨౬

ముప్పదితొమ్మిదవసర్గము.

చతుష్పఞ్చాశస్సర్గః

మారిచేన తు తదా వాక్యం హితమం యుక్తం నిశాచరః,
ఉక్తో న ప్రతిజగ్రాహ మర్తుకామ ఇవౌషధమ్. ౧

తం పథ్యహితవక్తారం మారీచం రాక్షసాధిపః,
అబ్రవీ త్పరుషం వాక్య మయుక్తం కాలచోదితః. ౨

యత్కృతే త దయుక్తార్థం మారీచ! మయి కథ్యతే,
వాక్యం నిష్ఫల మత్యర్థ ముష్ణం బీజ మివోషరే. ౩

త్వద్వాక్యైర్న తు మాం శక్యం భేత్తుం రామస్య సంయుగే,
పాపశీలస్య మూఢస్య మానుషస్య విశేషతః. ౪

యస్త్యక్త్వా సుహృదో రాజ్యం మాతరం పితరం తథా,
స్త్రీవాక్యం ప్రాకృతం శ్రుత్వా వన మేకపదే గతః. ౫

అవశ్యస్తు మయా తస్య సంయుగే ఖరఘాతినః,
ప్రాణైర్ప్రియతరా సీతా హర్తవ్యా తవ సన్నిధౌ. ౬

ఏవం మే నిశ్చితా బుద్ధి ర్హ్యాది మారీచ! వర్తతే,
న వ్యావర్తయితుం శక్యా సేన్ద్రైర పి సురాసురైః. ౭

దోషం గుణం వా సంపృష్ట స్త్వ మేవం వక్తు మర్హసి,
అపాయం వా ప్యుపాయం వా కార్యస్యాస్య వినిశ్చయే. ౮
సంపృష్టేన తు వక్తవ్యం సచివేన విపశ్చితా,
ఉద్యతాఞ్జలినా రాజ్ఞే య ఇచ్ఛే ద్భూతి మాత్మనః. ౯

నలువదియవసర్గము

రావణుఁడు మారీచుఁడు యుక్తియుక్తంబుగా నెంతచెప్పినను జావఁగోరినవాఁడు మందును బుచ్చుకొననట్లు మారీచునిమాట నంగీకరింపఁడయ్యె.

రాక్షసరాజుఁడగు రావణుఁడు కాలచోదితుఁడై మేలుగలిగించు మాటలం జెప్పినమారీచుం జూచి పరుషంబును అయుక్తంబు నగు నీమాటం జెప్పెను. ౨

మారీచుఁడా! నా విషయమయి యిట్లు చెప్పరానిమాటలం జెప్పినావు. చవుటినేలయందు వేయఁబడిన విత్తనమువలె నీ మాటలంతయు వ్యర్థము. 3

పాపిష్ఠుఁడును మూర్ఖుఁడును విశేషించి మనుష్యుఁడునగు రానునితో యుద్ధంబుసేయువిషయమునందు నన్ను మఱిలింప నీమాటలచే నెంతమాత్రము శక్యముగాదు. ౪

ఆఁడుది యగు కైకేయిచెప్పిన యుపయోగములేని మాటనువిని తత్క్షణమున స్నేహితులను రాజ్యంబునుం దలిదండ్రులను విడిచి వనంబుఁ జేరినంతటి మూర్ఖుఁడు రాముఁడు. ౫

యుద్ధంబున ఖరునివధించినట్టి దుర్ధర్షుఁడగు నా రామునకుఁ బ్రాణంబులకన్నఁ బ్రియతరయగు భార్యను సీతను నీయెడుట నే నవశ్యము హరింపవలయునని నిశ్చయించితిని. ౬

మారీచుఁడా! ఈ ప్రకారంబున నేను మనంబున నిశ్చయించుకొనియున్నాను. ఈ నిశ్చయమును దేవేంద్రుఁడు సురాసురులు నందఱు నొకటియయినను మఱిల్పఁజాలరు. ౭

ఈ కార్యము నిశ్చయించువిషయమయి ఉపాయాపాయంబులనుగాని గుణదోషంబులనుగాని చెప్పుమని నే నడిగినట్టయిన నీ విట్లు చెప్పవచ్చును. ౮

సంపదంబొందఁగోరిన పండితుఁడగు మంత్రి తన్ను రాజడిగిన పిమ్మటనే చేతులు మోడ్చుకొని తనకుఁ దోఁచినది రాజునకుఁ జెప్పుకొనవలయును. అడుగని యెడఁ జెప్పఁగూడదు. ౯

వాక్య మప్రతికూలం తు మృదుపూర్వం శుభం హితమ్,
ఉపచారేణ యుక్తం చ వక్తవ్యో వసుధాధిపః. ౧౦

సావమర్దం తు యద్వాక్యం మాకీచ! హిత ముచ్యతే,
నాభినన్దతి తద్రాజా మానార్హో మానవర్జితమ్. ౧౧

పఞ్చ రూపాణి రాజానో ధారయ న్త్యమితౌజసః,
అగ్నే రిన్ద్రస్య సోమస్య వరుణస్య యమస్య చ. ౧౨
ఔష్ణ్యం తథా విక్రమం చ సౌమ్యం దణ్డం ప్రసన్న తామ్,
ధారయన్తి మహోత్సాహా రాజానః క్షణదాచర!. ౧౩

తస్మా త్సర్వా స్వవస్థాసు మాన్యాస్తి పూజ్యా శ్చ పార్థివాః,

త్వం తు ధర్మ మవిజ్ఞాయ కేవలం మోహ మాస్థితః. ౧౪
అభ్యాగతం మాం దౌరాత్మ్యా త్పరుషం వక్తు మిచ్ఛసి,

గుణదోషౌ న పృచ్ఛామి క్షమం చాత్మని రాక్షస!. ౧౫

మయోక్తం తవ చైతావ త్సంప్రత్యమితవిక్రమ!,

అస్మిం స్తు త్వం మహాకృత్యే సాహాయ్యం కర్తు మర్హసి. ౧౬
శృణు తత్కర్మ సాహాయ్యే యత్కార్యం వచనా న్మమ,

సౌవర్ణ స్త్వం మృగో భూత్వా చిత్రో రజతబిన్దుభిః. ౧౭
ఆశ్రమే తస్య రామస్య సీతాయాః ప్రముఖే చర,

అట్లు మంత్రి రాజున్నకు హితంబుఁ జెప్పుటలోను రాజునకు విరుద్ధము గాకుండను మృదువుగను వినయసహితంబుగను మంచిమాటలుగనుం జెప్ప వలయును. ౯౦

మారీచుఁడా! తిరస్కారముతోఁ జెప్పఁబడునేని యది హితవాక్య మయినను సమ్మానరహితమగుటచే రాజు సమానయోగ్యుఁడు కావున దాని నంగీకరింపఁడు. ౯౧

అమితప్రతాపులగు రాజులు అగ్ని ఇంద్రుఁడు చంద్రుఁడు వరుణుఁడు యమునుఁడు ఈ యయిదుగురి రూపంబులను దాల్చియుందురు. ౯౨

మారీచుఁడా! మహోత్తులగు రాజులు అట్లు అగ్నిదేవునివేఁడిమిని ఇంద్రుని పరాక్రమంబును జంద్రుని చల్లఁదనంబును వరుణుని ప్రసన్న తను యముని శిక్షాశక్తిని దాల్చియుందురు. ౯౩

అందువలన రాజులను సర్వావస్థలయందును గౌరవింపుచుఁ బూజింపుచు నుండవలయును.

నీవు రాజధర్మంబుఁ దెలియనివాఁడ వగుటచే నజ్ఞానంబున నిట్లు దౌష్ట్యంబు వహించి నీయింటికి వచ్చిన సకలరాక్షసరాజును నన్నుఁ జూచి పరుషంబు లాడఁబూనితివి. ౯౫

మారీచుఁడా! ఇప్పు డీవిషయమునందు గుణదోషంబులనుగాని యుక్తా యుక్తంబులను గాని నేను నిన్నడుగలేదు. ౯౫

కొలఁదిలేని పరాక్రమంబుగల మారీచుఁడా! నీకు నేను జెప్పిన కార్యమింత మాత్రము దాని నీవు చేయవలసినదేకాని బదులు చెప్పఁగూడదు.

ఇమ్మహాకార్యంబునందు నీవు సాహాయ్యంబు సేయవలయును. ౯౬

సాహాయ్యము సేయుటయందు నీవు నామాటప్రకారము నా కేమి చేయవలయునో దానిం జెప్పెదను వినుము.

నీవు వెండిచుక్కలచేఁ జిత్రితమయిన బంగారుజింకరూపు దాల్చి యా రాముని యాశ్రమంబునకుఁబోయి సీతయెదుటఁ దిరుగుము. ౯౭

ప్రలోభయిత్వా వైదేహీం యథేష్టం గన్తు మర్హసి. ౧౮

త్వాం తు మాయామృగం దృష్ట్వా కాఞ్చనం జాతవిస్మయా,
ఆనయేతి మితి ఖిప్రం రామం వక్ష్యతి మైథిలీ. ౧౯

అపక్రాన్తే తు కాకుత్స్థే దూరం యాత్వా పునఃదారా,
హా సీతే! లక్ష్మణే త్యేవం రామవాక్యానురూపకమ్. ౨౦

తచ్ఛ్రుత్వా రామపదవీం సీతయా చ ప్రచోదితః,
అనుగచ్ఛతి సంభ్రాన్తః సౌమిత్రి రపి సౌహృదాత్. ౨౧

అపక్రాన్తే చ కాకుత్స్థే లక్ష్మణే చ యథాసుఖమ్,
ఆనయిష్యామి వైదేహీం సహస్రాక్ష శ్చమీమివ. ౨౨
ఏవం కృత్వా త్విదం కార్యం యథేష్టం గచ్ఛ రాక్షస!,
రాజ్యస్యార్ధంప్రయచ్ఛామి మారీచ! తవ సువ్రత!. ౨౩
గచ్ఛ సౌమ్య! శివం మార్గం కార్యస్యాస్య వివృద్ధయే,
అహం త్వానుగమిష్యామి సరథో దణ్డకావనమ్. ౨౪

ప్రాప్య సీతా మయుద్ధేన వఞ్చయిత్వా తు రాఘవమ్,
లఙ్కాం ప్రతిగమిష్యామి కృతకార్య స్సహా త్వయా. ౨౫
న చే త్కరోషి మారీచ! హన్మి త్వా మహ మద్య వై,
వీత త్వాకార్య మవశ్యం మే బలా దపి కరిష్యసి. ౨౬
రాజ్ఞో హి ప్రతికూలస్థో న జాతు సుఖ మేధతే,
ఆసాద్య తం జీవితసంశయ స్థే
మృత్యు ర్ధ్రువో హ్యద్య మయా విరుధ్య,

అట్లు సీతకు మృగరూపధారివగు నీపై ఆశగల్గునట్లుచేసి యథేచ్ఛం బొమ్ము. ౧౮

బంగారుమాయజింకరూపుదాల్చియున్న నిన్నుఁ జూచినంతనే సీత యాశ్చర్యపడి యాజింకను దెచ్చియిమ్మని రాము నడుగంగలదు. ౧౯

రాముఁడు నిన్నుఁ బట్టుటకు సీతాలక్ష్మణులను వదలివచ్చినపిమ్మట నీవు దూరముగాఁ బోయి రాముఁడు చెప్పినట్లుగా "అయ్యో! సీతా! లక్ష్మణా!" అని యఱవుము. ౨౦

లక్ష్మణుఁడును ఆమాటను విన్నంతనె యేమియుం దోఁచక యన్నపై స్నేహమువలనను సీతప్రేరణవలనను రాముఁడు పోయినమార్గంబుఁ బట్టి పోవును. ౨౧

అట్లు రాముఁడును లక్ష్మణుఁడును ఆవలికిం బోయినపిమ్మట నేను ఇంద్రుఁడు శచీదేవినింబోలె సుఖంబున సీతం దెచ్చెదను. ౨౨

మంచివ్రతములుగల మారీచుఁడా! నీ వింతమాత్రముచేసి నీయిచ్చకు వచ్చినచోటికిం బొమ్ము. నీకు నా రాజ్యంబులో సగ మిచ్చెదను. ౨౩

సౌమ్యుఁడవగు మారీచుఁడా! ఈకార్యం బభివృద్ధినొందుటకొఱకు సుందరంబగు మృగరూపంబు నొంది దండకారణ్యంబునకుఁ బొమ్ము. నేను రథారూఢుఁడనై నీవెంట వచ్చెదను. ౨౪

ఈ ప్రకారమున రాముని వంచించి యుద్ధంబుసేయవలసినది లేకయే సీత నపహరించుకొని కృతార్థుఁడనై నీతోఁగూడ లంకకుం బోయెదను. ౨౫

మారీచుఁడా! నీ వీకార్యముసేయవేని నే నిప్పుడే నిన్ను వధింతును. అవశ్యముగా బలాత్కారంబునైనను నీచేత నీకార్యముఁ జేయింతును. ౨౬

రాజునకుఁ బ్రతికూలముగా నుండువాని కెప్పటికిని సుఖముగలుగదు.

నీవు ఆ రాముని యొద్దకుఁ బోవుదువేని మరణంబు గలుగుట సందేహము. ఒకవేళఁ దప్పినను దప్పవచ్చును. నాతో విరోధింతువేని యిప్పుడే

ఏతదర్థావ మప్రీతిగృహ్యా బుద్ధ్యా
యదత్ర కృత్యం కురు తత్తథా త్వమ్. ౩౭

ఇతి శ్రీమదరణ్యకాణ్డే చత్వారింశస్సర్గః.

ఏ క చ త్వా రిం శ స్స ర్గః

ఆజ్ఞప్తో రాజవ దాక్యం ప్రతికూలం నిశాచరః,
అబ్రవీ త్పరుషం వాక్యం మారీచో రాక్షసాధిపమ్. ౧

కేనాయ ముపదిష్టస్తే వినాశః పాపకర్మణా,
సపుత్రస్య సరాష్ట్రస్య సామాత్యస్య నిశాచర!. ౨
కస్త్వయా సుఖినా రాజ! న్నాభినన్దతి పాపకృత్,
కేనేద ముపదిష్టం తే మృత్యుద్వార ముపాయతః. ౩

శత్రవస్తవ సుపర్యాప్తం హీనవీర్యా నిశాచరాః,
ఇచ్ఛన్తి త్వాం వినశ్యన్త ముపరుద్ధం బలీయసా. ౪
కేనేద ముపదిష్టం తే క్షుద్రే ణాహితవాదినా,
యస్త్వా మిచ్ఛతి నశ్యన్తం స్వకృతేన నిశాచర!. ౫
వధ్యాః ఖలు న హన్యన్తే సచివా స్తవ రావణ!,
యే త్వా ముత్పథ మారూఢం న నిగృహ్ణన్తి సర్వశః. ౬

అమాత్యైర్యః కామవృత్తో హి రాజా కాపథ మాశ్రితః,
నిగ్రాహ్యో స్సర్వథా సద్భి ర్ననిగ్రాహ్యో నిగృహ్యతే. ౭

ధర్మ మర్థం చ కామం చ యశశ్చ జయతాం వర!,
స్వామిప్రసాదా త్సచివాః ప్రాప్నువన్తి నిశాచర!. ౮

మరణంబు గల్గును. ఇది నిశ్చితము. నీ వీరెంటిని జక్కఁగా నాలోచించి నీకేదిహిత మో దానిఁ గావింపుము. అని రావణుఁడు మారీచునితోఁ జెప్పెను.

ఇది నలువదియవసర్గము.

నలుబదియొకటవసర్గము

రావణుఁడు తనయధికార మేర్పడ "నీయిష్టమునకుఁ బ్రతికూలమయినను నీ వీ కార్యముఁ జేయవలయును" అని యాజ్ఞాపింప మారీచుఁడు రాక్షస రాజుఁడగు రావణుం జూచి యిట్లని పరుషవాక్యంబునుం బలికెను. ౧

నీకును నీకొడుకులకును నీరాజ్యంబునకును నీమంత్రులకును అందఱికును వినాశంబు గలిగించునట్టి యీ యుపాయమును నీ కే పాపాత్ముఁడుపదేశించెను.

రాక్షసరాజుఁడవగు రావణుఁడా! నీవు సుఖంబున నుండుట నే పాపాత్ముఁడు చూడఁజాలకున్నాఁడు? మృత్యుద్వారతుల్యంబగు నీకార్యమును నీకెవ్వఁ డుపదేశించెను? ౩

పరాక్రమహీనులగు రాక్షసులు నీశత్రువులు సందేహములేదు. నీవు బలిష్ఠుఁడగు రాముని చేతం జిక్కి నాశంబునొందవలెనని తోఁచెదను. ౪

రావణుఁడా! క్షుద్రుఁడగు నెవ్వఁడు నీనాశంబుఁ గోరి నీ కీయహితం బుపదేశించెను? ౫

రావణుఁడా! ఈ మంత్రు లెవ్వరును ఇట్టు దుర్మార్గప్రవృత్తుఁడగు నిన్ను నిగ్రహింపకున్నారు. కావున వారలందఱు వధ్యులు. వారల నేల వధింపకున్నావు? ౬

రాజు ఇచ్చకు వచ్చినట్లు దుర్మార్గంబు నొందునేని సత్పురుషులగు మంత్రు లతని నన్నివిధంబుల నిగ్రహింపవలయును. నిన్నేల నిగ్రహింప కున్నారు. ౭

జయించువారలలో నుత్తముఁడ నగురావణుఁడా! రాజు నిర్దోషుఁడై యుండునేని మంత్రులకు ధర్మకామంబులును గీర్తియుఁ గల్గును.

విపర్యయే తు త స్సర్వం వ్యర్థం భవతి రావణ!,
వ్యసనం స్వామివై గుణా స్తా ప్నువన్తీతరే జనాః. ౯

రాజమూలో హి ధర్మ శ్చ జయ శ్చ జయతాంవర!,
తస్మా త్సర్వా స్వవస్థాసు రక్షితవ్యా నరాధిపాః. ౧౦

రాజ్యం పాలయితుం శక్యం న తీక్ష్ణేన నిశాచర!,
న చాపి ప్రతికూలేన నావినీతేన రాక్షస!. ౧౧

యే తీక్ష్ణమన్త్రా స్సచివా భజన్తే సహ తేన వై,
విషమే తురగా శ్శీఘ్రా మన్దసారథయో యథా. ౧౨

బహవ స్సాధవో లోకే యుక్తా ధర్మ మనుష్ఠితాః,
పరేషా మపరాధేన వినష్టా స్సపరిచ్ఛదాః. ౧౩

స్వామినా ప్రతికూలేన ప్రజా స్తీక్ష్ణేన రావణ!,
రక్ష్యమాణా న వర్ధన్తే మేషా గోమాయునా యథా. ౧౪

అవశ్యం వినశిష్యన్తి సర్వే రావణ! రాక్షసాః,
యేషాం త్వం కర్కశో రాజా దుర్బుద్ధి రజితేన్ద్రియః. ౧౫
త దిదం కాకతాళీయం ఘోర మాసాదితం మయా,
అత్రైవ శోచనీయ స్త్వం ససై న్యో వినశిష్యసి. ౧౬

రావణుఁడా! రాజు దుర్గుణుఁడగునేని మంత్రుల కేప్రయోజనమును లేదు. ఇతరజనులుగూడ మిక్కిలియుఁ గష్టంబు నొందుదురు. ౯

జయించువారలలో నుత్తముఁడవగురావణుఁడా! ధర్మమునకును జయమునకును రాజే కారణము. కావున సర్వావస్థలయందును రాజులను రక్షింపవలయును. ౧౦

రావణుఁడా! క్రూరుఁడగువాఁడుగాని ప్రజలకుఁ బ్రతికూలుఁడగు వాఁడుగాని యింద్రియనిగ్రహంబు లేనివాఁడుగాని రాజ్యంబు నెంతమాత్రము పాలింపఁజాలఁడు. ౧౧

చేతఁగాని సారథిగలగుఱ్ఱములు మిట్టపల్లముగానుండు ప్రదేశమునందతి వేగముగాఁ బోయి సారథితోఁగూడఁ గూలునట్లు అపాయకరములగు నాలోచనలు చెప్పునట్టి మంత్రులు యసమర్థుఁడగుటచేఁ దమమాటలు విను రాజుతోఁ గూడ నాశము నొందుదురు. ౧౨

లోకమునందు నీతిమార్గవర్తులును ధర్మానుష్ఠానంబు తప్పక గావించు వారలునగు సత్పురుషులు పెక్కండ్రు ఇతరుల నమ్మి వారలుగావించిన యపరాధంబువలనఁ బరివారసమేతంబుగా నాశంబు నొందియున్నారు. ౧౩

మేఁకలు బెఱికితినునట్టి నక్కచే రక్షింపఁబడు మేఁకలు తీణించునట్లు క్రూరుఁడు జనవిరోధియు నగు రాజుచే రక్షింపఁబడు జనులు నానాఁటికి తీణింతురు. ౧౪

రావణుఁడా! క్రూరుఁడవు దుర్బుద్ధివింద్రియసుఖలోలుఁడవునగు నీవు రాక్షసరాజుగా నుండుటచే రాక్షసులందఱు తప్పక నాశంబు నొందఁగలరు.

నేను ప్రైవికముగా భయంకరంబగు నీయాపదం బొందితిని నేను గావలెనని దెచ్చుకొనలేదు గావునను నాకొక్కనికే నాశముగలుగుటవలనను ననున్నగుఱించి దుఃఖింపవలసినది లేదు. నీవు బుద్ధిపూర్వకముగాఁ దెచ్చుకొన్న వాఁడవు. మఱియు నీ వొక్కఁడవే కాదు పుత్రభ్రాతృబంధుసమేతంబుగా నాశంబు నొందెదవు కావున నిన్నుఁజూచియే దుఃఖింపవలసియున్నది. ౧౫

మాం నిహత్య తు రామ శ్చ నచిరా త్త్వాం వధిష్యతి,
అనేన కృతకృత్యో ఽస్మి మ్రియే య దరిణా హతః. ౧౬

దర్శనా దేవ రామస్య హతం మా మవధారయ,
ఆత్మానం చ హతం విద్ధి హృత్వా సీతాం సబాన్ధవమ్. ౧౭

ఆనయిష్యసి చే త్సీతా మాశ్రమా త్సహితో మయా,
నైవ త్వ మసి నాహం చ నైవలఙ్కా న రాక్షసాః. ౧౮

నివార్యమాణ స్తు మయా హితైషిణా
న మృష్యసే వాక్యమిదం నిశాచర !,
పరేతకల్పా హి గతాయుషో నరా
హితం న గృహ్ణన్తి సుహృద్భి రీరితమ్. ౧౯

ఇతి శ్రీమదరణ్యకాణ్డ ఏకచత్వారింశస్సర్గః.

ద్వి చ త్వా రిం శ స్స ర్గః

ఏవ ముక్త్వా తు వచనం మారీచో రావణం తతః,
గచ్ఛ చేత్యబ్రవీ ద్దీనో భయా ద్రాత్రించరప్రభోః. ౧
దృష్ట శ్చాహం పున స్తేన శరచాపాసిధారిణా,
మద్వ్యథోద్యతశ స్త్రేణ వినష్టం జీవితం చ మే. ౨

న హి రామం పరాక్రమ్య జీవ న్ప్రతినివ ర్తతే,
వర్తతే ప్రతిరూపో ఽసౌ యమదణ్డహతస్య తే. ౩

రాముఁడు నన్ను వధించినపిమ్మట శీఘ్రంబుననే నిన్నును వధించును. నిన్ను వధించునట్టి రాముని చేతఁ జావుఁబొందుటవలనఁ గృతార్థుఁడ నయ్యెదను. (లేక) నీచే నిప్పుడు చచ్చుటకన్న రాముని చేఁ జచ్చుటవలనఁ గృతార్థుఁడ నగుదును. ౬౭

రాముని ఁ జూచినంతనే నేను హతుఁడ నయ్యెదనని నిశ్చయించు కొనుము. సీతాదేవి నపహరించినంతనే నీవు బంధుసమేతంబుగా హతుఁడ వౌదువని తలంపుము. ౬౮

నీవును నేనును రాముని యాశ్రమంబుననుండి సీతాదేవిం దెత్తుమేని యింక నీవును జీవించియుండఁ బోవునది లేదు. నేనును లేదు. రాక్షసులును జీవించియుండఁబోరు. లంకయు నాశంబునొందక మానదు. ౬౯

రావణుఁడా ! నేను నీ మేలుగోరి వలదని యెంతదూరము చెప్పినను నా మాటను వినకున్నావు. ఆయుస్సంతయుఁ గడచినపిమ్మట మరణం బతి సమీపంబున నుండునప్పుడు మనుష్యులు స్నేహితులు చెప్పెడు హితోక్తుల నాలకింపరు. అని మారీచుఁడు రావణునితోఁ జెప్పెను. ౭౦

ఇది నలువదియొకటవసర్గము.

నలువది రెండవసర్గము

అంత మారీచుఁడు రావణునితో నీప్రకారంబునఁ జెప్పి యంత రాక్షస రాజుఁడగు రావణునకు భయపడి దుఃఖితుఁడై పోయెదమని చెప్పెను. ౧

నేను ధనుర్బాణంబులు దాల్చి నన్ను వధింపంబూనియున్న రాముని యెదుటం బడవలసినదంతే. రాముఁడు బాణము వేయవలసినదిగూడ నక్కఱ లేదు. మృతుఁడ నగుదును. ౨

రామునియెదుటఁ బరాక్రమంబుఁ జూపి యెట్టివాఁడును మఱలి బ్రతికి రాలేఁడు. నీవొక్కఁడవు యమదండహతుఁడవై చావనున్నవాఁడవు. నీవలె నేనొకఁడ నున్నాను. ౩

కిం ను శక్యం మయా కర్తు మేవం త్వయి దురాత్మని,
వీర గచ్ఛామ్యహం తాత! స్వస్తి తేఽస్తు నిశాచర!. ౪

ప్రహృష్ట స్త్వభవత్తేన వచనేన స రావణిః,
పరిష్వజ్య సుసంశ్లిష్ట మిదం వచన మబ్రవీత్. ౫
ఏతచ్ఛ్రుత్వా ర్యయుక్తం తే మచ్ఛ్రద్ధా దివ భాషితమ్,
ఇదానీ మసి మారీచ పూర్వ మన్యో నిశాచరః. ౬

ఆరుహ్యతా మయం శీఘ్రం రథో రత్నవిభూషితః,
మయా సహ తథా యుక్తశ్చ పిశాచవదనైశ్చ ఖరైః. ౭
ప్రలోభయిత్వా వై దేహీం యథేష్టం గన్తు మర్హసి,
తాం హృన్యే ప్రసభం సీతా మానయిష్యామి మైథిలీమ్. ౮

తతో రావణమారీచౌ విమాన మివ తం రథమ్,
ఆరుహ్య యయతు శ్శీఘ్రం తస్మా దాశ్రమమణ్డలాత్. ౯
తత్రైవ తత్ర పశ్యన్తౌ పత్తనాని వనాని చ,
గిరిం శ్చ సరిత స్సర్వా రాష్ట్రాణి నగరాణి చ. ౧౦

సమేత్య దణ్డకారణ్యం రాఘవ స్యాశ్రమం తతః,
దదర్శ సహమారీచో రావణో రాక్షసాధిపః. ౧౧

అవతీర్య రథా త్తస్మా త్తతశ్చ కాఞ్చనభూషణాత్,
హస్తే గృహీత్వా మారీచం రావణో వాక్య మబ్రవీత్. ౧౨
ఏత ద్రామాశ్రమపదం దృశ్యతే కదళీవృతమ్,
క్రియతాం త త్సఖే! శీఘ్రం యదర్థం వయ మాగతాః. ౧౩

నీ కిట్లు దుర్బుద్ధిగలిగియుండఁగా నేనేమి చేయఁగలను? ఇదిగో నేను బోవుచున్నాను. నీకు మంగళముగలుగుఁగాక. అని మారీచుఁడు రావణునితోఁ జెప్పెను. ౪

ఆ రావణుఁడు మారీచుఁడు చెప్పినమాటకుఁ బరమసంతుష్టుఁడై యతని గాఢంబుగాఁ గవుఁగిలించుకొని యీ మాటం జెప్పెను. ౫

నాయిచ్చ ననుసరించి చెప్పినట్లు చెప్పినావుగాని యిదియె నీవుగాఁ జెప్పినమాట. ఇప్పుడు నీవు మారీచుఁడవు. ఇంతకుమున్ను వేఱొకరాక్షసుఁడవుగా నుంటివి. ౬

నానావిధ రత్నాలంకృతంబును బిశాచముఖంబులగు ఖరంబులు పూన్చి నదియు నగు నీరథమును శీఘ్రంబున నాతోఁగూడ నారోహింపుము. ౭

నీవు సీతను మోసపుచ్చి యంత యథేచ్ఛంజనుము. నేను రామలక్ష్మణు లిద్దఱు లేనప్పుడు సీతం దీసికొనివచ్చెదను. అని రావణుఁడు మారీచునితోఁ జెప్పెను. ౮

అంత రావణమారీచులు విమానంబువంటి యా రథము నారోహించి యయ్యాశ్రమపదంబుననుండి శీఘ్రంబునం బోయిరి. ౯

అ రావణమారీచులు అట్లు రథగతులయి పట్టణంబులను వనంబులను బర్వతంబులను నదులను రాజ్యంబులను జిన్నపత్తనంబులనుం జూచుచుఁ బోయిరి. ౧౦

అంత రాక్షసరాజుఁడగు రావణుఁడును మారీచుఁడును అట్లు దండ కారణ్యంబునకు వచ్చి రాముని యాశ్రమంబునఁ జూచిరి. ౧౧

అంత రావణుఁడు కాంచనాలంకృతంబగు నారథంబుననుండి డిగ్గి మారీచుని చేయిఁ బట్టుకొని యిట్లని చెప్పెను. ౧౨

చెలికాఁడా! అరఁటిచెట్లచే నావృతమయి యిదిగో రామాశ్రమ మున్నది చూడుము. ఇంక మన మెందుకు వచ్చినామో ఆ పనిని శీఘ్రముగా నారంభింపుము. అని రావణుఁడు మారీచునితోఁ జెప్పెను. ౧౩

స రావణవచ శ్శ్రుత్వా మారీచో రాక్షస స్తదా,
మృగో భూత్వాఽఽశ్రమద్వారి రామస్య విచచార హ. ౧౪
సతు రూపం సమాస్థాయ మహా దద్భుతదర్శనమ్,
మణిప్రవరశృఙ్గాగ్ర స్నితాసితముఖాకృతిః. ౧౫

రక్తపద్మోత్పలముఖ ఇన్ద్రనీలోత్పలశ్రవాః,
కించిదభ్యున్నతగ్రీవ ఇన్ద్రనీలదళాధరః. ౧౬

కున్దేన్దువజ్రసఙ్కాశ ముదరం చాస్య భాస్వరమ్,

మధూకనిభపార్శ్వ శ్చ పద్మకిఞ్జల్కసన్నిభః. ౧౭
వైడూర్యసంకాశఖుర స్తనుజఙ్ఘ స్సుసంహతః,

ఇన్ద్రాయుధసవర్ణేన పుచ్ఛేనోర్ధ్వం విరాజతా. ౧౮

మనోహరస్నిగ్ధవర్ణో రత్నై ర్నానావిధై ర్వృతః,

క్షణేన రాక్షసో జాతో మృగగ పరమశోభనః. ౧౯
వనం ప్రజ్వాలయన్ రమ్యం రామాశ్రమపదం చ తత్,

మనోహరం దర్శనీయం రూపం కృత్వా స రాక్షసః. ౨౦
ప్రలోభనార్థం వై దేహ్యా నానాధాతువిచిత్రితమ్,
విచర న్నచ్ఛతే తస్తౌ చ్ఛాద్యాలాని సమన్తతః. ౨౧
రూపై ర్బిన్దుశతై శ్చిత్రో భూత్వా స ప్రియదర్శనః,

అప్పుడు అమ్మారీచుఁడు రావణుఁడు చెప్పినమాటను విని జింకరూపు దాల్చి రామాశ్రమద్వారంబున సంచరింపుచుండెను. ౧౪

ఆ మారీచుఁడు చూపరులకు మిక్కిలియు నాశ్చర్యము గలిగించునట్టి మృగరూపంబు దాల్చి ఇంద్రనీలంబులవంటి శృంగాగ్రంబులను గొంతభాగము తెల్లనిదియుఁ గొంతభాగము నల్లనిదియు నగుముఖంబును ధరించెను. ౧౫

మృగరూపధరుఁడగు నమ్మారీచుఁడు పైభాగమున నెఱ్ఱిదామరపూవు వలెను గ్రిందిభాగమున నల్లకలువలువలె నున్ననోరును ఇంద్రనీలమణి ప్రభంబులగు నల్లకలువలవంటి చెవులును గొంచెమున్నతమయిన కంఠమును ఇంద్రనీలమణి పలుకువలెనుండు పెదవియుం గలిగియుండెను. ౧౬

ఈ మారీచుని కడుపుమొల్లలు చంద్రబింబము వజ్రము వీనివలెఁ దెల్లఁగా నెంతయుఁ బ్రకాశించుచుండినది.

అతనిపార్శ్వ మొకటి యిప్పపువ్వువన్నెగలదిగాను ఇతరావయవము లన్నియుఁ గమలకేసరవర్ణములుగాను గిట్టలు వైడూర్యమణి వర్ణంబులుగాను పిక్కలు సన్నవిగాను సంధిబంధంబులు సుదృఢంబులుగాను నుండినవి. ౧౭

అమ్మారీచునితోఁక ఇంద్రధనుస్సువన్నెగలిగి యూర్ధ్వముఖంబయి యెంతయుఁ బ్రకాశించుచుండినది. ౧౮

అమ్మారీచుఁడు మనోహరాకారుఁడై నానావిధరత్నాలంకృతుఁడై యొప్పియుండెను.

అట్లు మారీచుఁడు రమణీయంబగు నవ్వనంబును రాముని యాశ్రమంబును ప్రకాశింపఁజేయుచు క్షణమాత్రంబునఁ బరమసుందరం బగుమృగరూపంబు ధరియించెను. ౧౯

ఆ మారీచుఁ డట్లు రమణీయంబును నానావర్ణంబులచే విచిత్రంబునగు రూపంబుదాల్చి సీతాదేవిని మోసపుచ్చుటకై పచ్చికలు మెసవుచు లీలమెయి బోయెను. ౨౦, ౨౧

అమ్మారీచుఁడు వెండిచుక్కలు గలుగుటచేఁ జిత్రవర్ణుఁడై చూపరుల

విటపీనాం కిసలయా న్బభక్ష్యాఽదన్విచచార హ. ౩౯
కదళీగృహకం గత్వా కర్ణికారా నిత స్తతః,
సమాశ్రయ న్దగతి స్సీతాసందర్శనం తథా. ౪౩

రాజీవచిత్రపృష్ఠ స్స విరరాజ మహామృగః,
రామాశ్రమపదాభ్యాశే విచచార యథాసుఖమ్. ౪౨

పున ర్గత్వా నివృత్త శ్చ విచచార మృగోత్తమః,
గత్వా ముహూర్తం త్వరయా పునగి ప్రతినివర్తతే. ౪౩

విక్రీడం శ్చ క్వచి ద్భూమౌపున రేవ నిషీదతి,
ఆశ్రమద్వార మాగమ్య మృగయూథాని గచ్ఛతి. ౪౬

మృగయూథై రనుగతగి పున రేవ నివర్తతే,
సీతావర్శన మాకాఙ్క్షన్ రాక్షసో మృగతాం గతః. ౪౭

పరిభ్రమతి చిత్రాణి మణ్డలాని వినిష్పతన్,
సముద్వీక్ష్య చ తం సర్వే మృగా హ్యన్యే వనేచరాః. ౪౮
ఉపాగమ్య సమాఘ్రాయ విద్రవన్తి దిశో దశ,

రాక్షస స్సోఽపి తా న్వన్యా న్మృగా న్మృగవధే రతః. ౪౯
ప్రచ్ఛాదనార్థం భావస్య న భక్షయతి నంస్పృశన్,

తస్మిన్నేవ తతగ కాలే వైదేహీ శుభలోచనా. ౫౦
కుసుమావచయవ్యగ్రా పాదపా నభ్యవర్తత,

కానందంబు గలిగించుచు వృక్షంబుల చిగుళ్లంగొఱికి దినుచు సంచరించెను. ౨౨

ఆ మారీచుఁడు గృహాకారంబుగానుండు కదళీవృక్షంబులను గొండ గోఁగుచెట్లను దాఁటిపోయి ఎచ్చట సీతఁజూడ నవకాశముగలుగునో ఆ స్థలముం జేరి యచ్చటచ్చట సంచరించుచుండెను. ౨౩

అట్టి మృగరూపము దాల్చిన యమ్మారీచుఁడు కమలకేసరవర్ణమంబున యాశ్చర్యకరమగు పృష్ఠభాగంబుతోఁ దేజరిల్లుచు రామాశ్రమపదసమీపంబున సుఖముగా విహరించుచుండెను. ౨౪

అమ్మృగోత్తమరూపధరుఁడగు మారీచుఁడు మఱుల నా ప్రదేశముననుండి యావలికిఁబోయి మఱుల వచ్చి విహరించుచు మఱులఁ గొంతసేపు ఆవలికిఁ బోయి మఱలి వచ్చుచు నిట్లు నానావిధంబున సంచరించుచుండెను. ౨౫

ఆ మారీచుఁడు అట్లు క్రీడించుచుండి యొకచోటఁ గొంతసేపు నేలపైఁ గూర్చుండును. అంత నాశ్రమద్వారంబునకుఁ బోయి యచ్చట నుండుమృగ యూథంబులఁ జేరఁజూచును. ౨౬

మృగరూపుఁడై సీతాదర్శనంబుఁగోరుచున్న యామారీచుఁడు మృగ సమూహంబులు తనయొద్దకుఁ జేరవచ్చుటం జూచి మఱలి దూరంబునకుఁ బోవును. ౨౭

అట్లు నానావిధంబులుగ మండలాకారగమనంబులు సేయుచుండును.

అడవియందుండునట్టి యితరమృగంబులన్నియు విచిత్రమృగరూప ధరుఁడగు నమ్మారీచుం జూచి సమీపమునకుం బోయి యాఘ్రాణించి దమ్ము భక్షించు రాక్షసుఁడని తెలిసికొని భయంబున దశదిశలకుం బాఱినవి. ౨౮

మృగంబులం జంపి భక్షించుటె స్వభావముగాఁగల యా రాక్షసుఁడును తన యథార్థస్వభావము బయలుపడకుండుటకై యావన్యమృగంబులను స్పృశించియుం భక్షింపఁడయ్యె. ౨౯

అంత నాకాలమునందె మంగళకరంబులగు కన్నులుగల సీతాదేవి పూలుగోయఁగోరి యా వృక్షంబులయొద్దకు వచ్చెను. ౩౦

కర్ణికారా నశోకాం శ్చ చూతాం శ్చ మదిరేక్షణా. 30
కుసుమా న్యపచిన్వన్తీ చచార రుచిరాననా,

అన్వాఽరణ్యవాసస్య సా తం రత్నమయం మృగమ్. 31
ముక్తామణివిచిత్రాఙ్గం దదర్శ పరమాఙ్గనా,

సా తం రుచిరదన్తోష్ఠీ రూప్యధాతుతనూరుహామ్. 33
విస్మయోత్ఫుల్లనయనా సస్నేహం సముదైక్షత,

స చ తాం రామదయితాం పశ్యన్నాయామయో మృగః. 32
విచచార పున శ్చిత్రం దీపయ న్నివ తద్వనమ్,

అదృష్టపూర్వం తం దృష్ట్వా నానారత్నమయం మృగమ్. 34
విస్మయం పరమం సీతా జగామ జనకాత్మజా.

ఇతి శ్రీమదరణ్యకాణ్డే ద్విచత్వారింశస్సర్గః.

త్రిచత్వారింశస్సర్గః

సా తం సంప్రేక్ష్య సుశ్రోణీ కుసుమాన్యపచిన్వతీ,
హైమరాజతవర్ణాభ్యాం పార్శ్వాభ్యా ముపశోభితమ్. 1

ప్రహృష్టా చానవద్యాఙ్గీ మృష్టహాటకవర్ణినీ,
భర్తార మభిచక్రన్ద లక్ష్మణం చాపి సాయుధమ్. 2

తయాఽఽహూతౌ నరవ్యాఘ్రౌ వైదేహ్యా రామలక్ష్మణౌ,
వీక్షమాణౌ తు తం దేశం తదా దదృశతు ర్మృగమ్. 3

మదముగప్పిన కన్నులుగలదియు సుందరంబగు మొగముగలదియు నగు సీతాదేవి పూలుగోయుచుఁ గొండగోఁగుచెట్లు అశోకవృక్షంబులు మామిడిచెట్లు మొదలగు వృక్షంబులఁ యొద్దకుఁ బోయెను. 30

అడవిలో నివసించుటకుఁ దగనిదియు నుత్తమస్త్రీయు నగు నాసీతాదేవి ఉత్తమంబును మంచిముత్తెములు రత్నములునుంబోలె నుండుబిందువులచే నలంకృతమయిన దేహముగలదియు నగు నామృగమును జూచెను. 31

సుందరములగు దంతములును బెదవులును గల యా సీతాదేవి యాశ్చర్యంబున వికసించిననేత్రంబులతో వెండివలెను గైరికధాతువులువలెను నుండు వెండ్రుకలతో నొప్పుచున్న యాజింకను స్నేహంబునం జూచెను. 32

అమ్మాయా మృగంబు రామభార్యయగు సీతాదేవి వచ్చుటం జూచి మఱియు నాశ్చర్యకరంబుగా నవ్వనంబుఁ బ్రకాశింపం జేయుచు విహరించెను.

జనకమహారాజపుత్రియగు సీతాదేవి మున్నెప్పుడును జూడనట్టి లోకోత్తరమయిన నానారత్నములవంటి బిందువులు గల యా మాయామృగమును జూచి పరమాశ్చర్యంబు నొందెను. 33

ఇది నలువదిరెండవసర్గము

నలువదిమూఁడవసర్గము

సుందరములయిన పిఱుందులుగలదియు ననింద్యములగు నవయవములు గలదియుఁ బరిశుద్ధమయిన బంగారమువంటి మేనుగలదియు నగు సీతాదేవి ఒకపార్శ్వమునఁ గాంచనవర్ణముగను మఱియొకపార్శ్వమున రజతవర్ణముగను నుండునట్టి యమ్మాయామృగమును జూచి సంతుష్టయయి పెనిమిటియగు రాముని ఆయుధధారియయి యున్నలక్ష్మణునిం బిలిచెను. 1,2

అట్లు ఆ సీతాదేవి పిలుచుటవలనఁ బురుషశ్రేష్ఠులగు రామలక్ష్మణులు వచ్చి యాప్రదేశము నలుప్రక్కలం జూచుచు నామాయాజింకం గనిరి. 3

శఙ్కమాన స్తు తం దృష్ట్వా లక్ష్మణో రామ మబ్రవీత్,

త మే వైన మహం మన్యే మారీచం రాక్షసం మృగమ్. ౪౪
చరన్తో మృగయాం హృష్టాగ పాపే నోపాధినా వనే,
అనేన నిహతా రాజ! న్రాజానః కామరూపిణా. ౪౫

అస్య మాయావిదో మాయామృగరూప మిదం కృతమ్,
భానుమ త్పురుషవ్యాఘ్ర! గన్ధర్వపురసన్నిభమ్, ౪౬

మృగో హ్యేవంవిధో రత్నవిచిత్రో నా స్తి రాఘవ!
జగత్యాం జగతీనాథ! మా య్తైషా హి న సంశయః. ౪౭

వీవం బ్రువాణం కాకుత్స్థం ప్రతివార్య శుచిస్మితా,
ఉవాచ సీతా సంహృష్టా చర్మణా హృతచేతనా. ౪౮

ఆర్యపుత్రాభిరామోఒసౌ మృగో హరతి మే మనః,
ఆనయైనం మహాబాహో! క్రీడార్థం నో భవిష్యతి. ౪౯

ఇహాఒశ్రమపదేఒస్మాకం బహవః పుణ్యదర్శనాః,
మృగా శ్చరన్తి సహితా శ్చమరా స్సృమరా స్తథా. ౫౦

ఋషయాః పృషతసంఘా శ్చ వానరాః కిన్నరా స్తథా,
విచరన్తి మహాబాహో! రూపత్రేష్టా మనోహరాః. ౫౧

న చాస్య సదృశో రాజ! న్దృష్టపూర్వో మృగః పురా,

లక్ష్మణుఁడు మాత్రము ఆ మాయామృగముం జూచినంతనే సందేహము నొంది రాముంజూచి యిట్లని చెప్పెను.

ఈ మృగమే యా మారీచుఁడను రాక్షసుఁడని నాకుఁ దోఁచుచున్నది.

రాముఁడా! కామరూపియగు నీమారీచుఁడు పాపిష్ఠంబగు నీమృగ రూపమునే ధరించి వనంబునందు సంతోషంబున వేటాడవచ్చిన రాజులం జంపినాఁడు. ౪

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! అమ్మారీచుఁడు బహుమాయల నెఱింగిన వాఁడు; అతఁడే మాయచేత నీప్రకారంబునఁ గాంతిమంతంబును గంధర్వ నగరాకారంబు నగు నీమృగరూపంబుఁ దాల్చినాఁడు. ౬

సమస్తభూమండలాధీశ్వరుఁడ వగురాముఁడా! ఇట్టి రత్నాకారబిందు వులతో నలంకృతమయిన మృగము ప్రపంచంబునం దెచ్చటను లేదు. కావున నిది మాయయే. సందియము లేదు. అని లక్ష్మణుఁడు రాముని తోఁ జెప్పెను. ౭

స్వచ్ఛమయిన చిఱునగవుగల సీతాదేవి యాప్రకారంబునం జెప్పుచున్న లక్ష్మణుని వారించి ఆ మాయామృగచర్మసౌందర్యంబునకు మోహించి సంతుష్టయయి రాముం జూచి యిట్లని చెప్పెను. ౮

మహాబాహుఁడవగు రాముఁడా! ఈ మృగంబు మిక్కిలియు సుందరంబుగ నుండుటవలన దీనియందు నా మనస్సునకు మిక్కిలియు మక్కువ గలిగియున్నది. దీనిం బట్టితెమ్ము. మనము క్రీడార్థ ముంచుకొనవచ్చును. ౯

ఇచ్చట మన యాశ్రమమునందు అతిసుందరంబులగు మృగంబులును సృమరంబులును చమరమృగములును అనేకంబులు గుంపుగుంపుగాఁ దిరుగు చున్నవి. ౧౦

మహాబాహుఁడ వగురాముఁడా! అట్లు సుందరరూపంబులగు నెలుఁగు బంటులును బిందువులతోఁగూడిన జింకలును గోఁతులును గిన్నరమృగంబులును మనయాశ్రమంబునం దిరుగుచున్నవి. ౧౧

రాముఁడా! ఎట్లు ఈ మృగంబు రంగును ఓర్పును దేహకాంతియుఁ

తేజసా తవమయా దీప్త్యా యథాఽయం మృగసత్తమః. ౧౫

నానావర్ణవిచిత్రాఙ్గో రత్నబిన్దుసమాచితః,
ద్యోతయన్నివ మవ్యగ్రం శోభతే శశిసన్నిభః. ౧౩

అహో రూప మహో లక్ష్మీ స్సున్వరసంపచ్చ శోభనా,
మృగోఽద్భుతో విచిత్రాఙ్గో హృదయం హరతీవ మే. ౧౪

యదిగ్రహణ మభ్యేతి జీవన్నేవ మృగస్తవ,
ఆశ్చర్యభూతం భవతి విస్మయం జనయిష్యతి. ౧౫

సమాప్తవనవాసానాం రాజ్యస్థానాం చ నః పునః,
అన్తఃపురవిభూషార్థో మృగ ఏష భవిష్యతి. ౧౬

భరతస్యార్యపుత్రస్య శ్వశ్రూణాం మమ చ ప్రభో!,
మృగరూప మిదం వ్యక్తం విస్మయం జనయిష్యతి. ౧౭

జీవన్న యది తేఽభ్యేతి గ్రహణం మృగసత్తమః,
అజినం నరశార్దూల! రుచిరం మే భవిష్యతి. ౧౮

నిహతస్యాస్య సత్త్వస్య జామ్బూనదమయత్వచి,
శష్పబృస్యాం వినీతాయా మిచ్ఛా మ్యహ ముపాసితుమ్. ౧౯

కామవృత్త మిదం రౌద్రం స్త్రీణా మసదృశం మతమ్,
వపుషా త్వస్య సత్త్వస్య విస్మయో జనితో మమ. ౨౦

తేన కాఞ్చనరూపేణ మణిప్రవరశృఙ్గిణా,
తరుణాదిత్యవర్ణేన నక్షత్రపథవర్చసా. ౨౧

గలిగియున్నదో అట్లు రంగు ఓర్పు దేహకాంతికలిగి దీనికి సరియయియుండు మృగమును ఇదివఱకు మనమెప్పుడును జూచినదిలేదు. ౧౨

విచిత్రములయిన నానావిధంబులగు వర్ణంబులతోను రత్నాకారంబులయిన బిందువులతోను ఒప్పుచున్న యీ మృగము చంద్రుఁడుంబోలె నీవనంబంతయుఁ బ్రకాశింపఁజేయుచుఁ దేజరిల్లుచున్నది. ౧౩

ఇదియేమి సౌందర్యము ! ఇదియేమికాంతి ! దీనికంఠధ్వనియేమి ! అవయవసంపత్తియేమి ! ఆశ్చర్యకరంబును విచిత్రరూపంబు నగు నీమృగంబు నా మనస్సు నెంతయుఁ నాకర్షించుచున్నది. ౧౪

ఈ మృగంబు ప్రాణముతోనే నీకుఁ బట్టుపడునేని ఇతరులకును మనకును ఆశ్చర్యంబు గలిగించుచు మనయొద్ద నుండఁగలదు. ౧౫

మనము వనవాసవ్రతంబు ముగించుకొని మఱల రాజ్యంబున నుండునప్పుడు ఈ మృగంబు మన యంతఃపురంబున కలంకారముగా నుండఁగలదు.

రామాఁడా ! ఈ మృగంబు అయోధ్యలో భరతునకును నీకును నాయత్తలకును నాకును ఎల్లప్పుడును ఆశ్చర్యంబు గలిగించుచుండఁగలదు. ౧౬

పురుషశ్రేష్ఠుఁడా ! ఈ మృగశ్రేష్ఠంబు ప్రాణంబుతో నీచేతికిఁ జిక్కఁదేని దీనిం జంపి తెత్తువేని సుందరంబయిన దీని చర్మమును నే నుంచుకొందును. ౧౭

ఈ మృగమును జంపితెత్తువేని నేను కాంచనమయంబగు దీని చర్మమును దర్భాసనముపైఁ బఱచుకొని నీతోఁగూడ శయనింపఁగోరెదను. ౧౮

ఇట్లు స్త్రీలు స్వేచ్ఛగా భర్తం బ్రేరేపించుట మిక్కిలియుం భయంకరము. ఇది స్త్రీల కెంతమాత్రము తగదు. అయినను ఈ మృగము రూపసౌందర్యాదులచేఁ బరవశనై యడుగుచున్నాను. అని సీత రామునితోఁ జెప్పెను. ౧౯

కాంచనవర్ణంబును ఇంద్రనీలములవంటి కొమ్ములుగలదియు బాల సూర్యునికాంతివంటి కాంతిగలదియును దెల్లనిబిందువులు గలుగుటంజేసి నక్షత్ర

బభూవ రాఘవస్యాపి మనో విస్మయ మాగతమ్,

ఏవం సీతావచ శ్శ్రుత్వా తం దృష్ట్వా మృగ మద్భుతమ్. ౨౫
లోభిత స్తేన రూపేణ సీతయా చ ప్రచోదితః,
ఉవాచ రాఘవో హృష్టో భ్రాతరం లక్ష్మణం వచః. ౨౬

పశ్య లక్ష్మణ! వై దేహ్యాః స్పృహాం మృగగతామిమామ్,
రూపశ్చాత్ర తయా హ్యేష మృగోఽద్య న భవిష్యతి. ౨౭

న వనే నన్దనోద్దేశే న చైత్రరథసంశ్రయే,
కుతః పృథివ్యాం సౌమిత్రే!యోఽస్య కశ్చి త్సమో మృగః.
ప్రతిలోమానులోమా శ్చ రుచిరా రోమరాజయః,
శోభన్తే మృగమాశ్రిత్య చిత్రాః కనకబిన్దవః. ౨౯

పశ్చాత్సస్య జృమ్భమాణస్య దీప్తా మగ్నిశిఖోపమామ్,
జిహ్వాం ముఖా న్నిస్సరన్తీం మేఘా దివ శతహ్రదామ్. ౩౨

మసారగల్లర్కముఖ శ్శఙ్ఖముక్తానిభోదరః,
కస్య నామాభిరూపోఽసౌ న మనో లోభయే న్మృగః. ౩౧

కస్య రూప మిదం దృష్ట్వా జామ్బూనదమయం ప్రభో!,
నానారత్నమయం దివ్యం న మనో విస్మయం వ్రజేత్. ౩౨

మాంసహేతో రపి మృగా న్వినోదార్థం చ ధన్వినః,
హన్తి లక్ష్మణ! రాజానో మృగయాయాం మహావనే. ౩౩

గణయుక్తంబగు నాకాశంబు పగిదిఁ దేజరిల్లుచున్నదియుఁ నగు నామృగంబుం
జూచి రాముఁడును ఆశ్చర్యంబు నొందెను. ౨౧

రాముఁడు ఇట్లు సీతాదేవి చెప్పినమాటను విని యాశ్చర్యకరంబగు
నా మృగంబునుం జూచి దాని సౌందర్యంబునకు ఆశనొంది సీతాదేవిచేతను
అట్లడుగంబడినవాఁడై సంతోషంబునఁ దమ్ముఁడగు లక్ష్మణుం జూచి యిట్లని
చెప్పెను. ౨౨,౨౩

లక్ష్మణుఁడా! సీతాదేవికి ఈ మృగంబుపై నెంత యాశగలిగియున్నదో
చూడుము. ఇంత సౌందర్యము గల మృగమెందును లేదు. కావున నిట్టి
మృగంబు ఈ వనములో దొరకదు. ౨౪

లక్ష్మణుఁడా! దీనికి సరియయిన మృగము నందనవనమునందును చైత్ర
రథవనమునందును దొరకదు. ఇంక భూమియం దెట్లు దొరకును. ౨౫

ప్రతిలోమములుగాను అనులోమములుగాను నుండు వెండ్రుకలు
బంగారుబిందువులచేఁ జిత్రితంబులయి మృగశరీరంబున కెంతయుఁ బ్రకాశము
గలిగించుచున్నవి. ౨౬

ఈ మృగము ఆవలించునప్పుడు దీనినాలుకను నోటనుండివెడలి యగ్ని
జ్వాలవలె వెలుంగుచు మేఘుంబుననుండి వెడలునట్టి మెఱుపుకైవడి మెఱయం
చున్నది చూడుము. ౨౭

ఇంద్రనీలమణిగిన్నెవంటి నోరుగలదియు శంఖములును ముత్తెములునుం
బోలెఁ దెల్లనైన కడుపుగలదియు నిట్టిదని నిరూపించి చెప్ప నలవిగానిదియుం
నగు నీమృగంబుపై నెవ్వని కాశగలుగదు? ౨౮

సమర్థుఁడవగు లక్ష్మణుఁడా! కాంచనవర్ణంబును నానావిధ రత్నాకార
బిందువులచే నలంకృతంబును దివ్యంబునగు వీరూపంబుఁ జూచి యెవ్వని
మనస్సున కాశ్చర్యంబు గలుగదు? ౨౯

లక్ష్మణుఁడా! రాజులు వనంబున మాంసము సంపాదించుకొఱకును
నురిధ్వహారముకొఱకును వేఁటయందు మృగంబులం జంపుదురు. ౩౦

ధనాని వ్యవసాయేన విచీయన్తే మహావనే,
ధాతవో వివిధా శ్చాపి మణిరత్నసువర్ణినః. 30

తత్సార మఖిలం స్యాణాం ధనం నిచయవర్ధనమ్,
మనసా చి న్తితం సర్వం యథా శుక్రస్య లక్ష్మణ!. 31

అర్థి యేనార్థకృత్యేన సంప్రజ ల్యవిచారయన్,
త మగ్ర మర్థశాస్త్రజ్ఞాః ప్రాహు రర్థ ఇతి లక్ష్మణ!. 33

ఏతస్య మృగరత్నస్య పరార్థ్యే కాఞ్చనత్వచి,
ఉపవేక్ష్యతి వై దేహీ మయా సహ సుమధ్యమా. 34

న కాదలీ న ప్రియకీ న ప్రవేణీ న చావికీ,
భవే దేతస్య సదృశీ స్పర్శనేనేతి మే మతిః. 35

ఏషవై మృగ శ్రీర్మమ న్యశ్చ దివ్యో నభశ్చరః,
ఉభా వేతౌ మృగౌదివ్యౌ తారామృగమహీమృగౌ. 36

యది వాఽయం తథా యన్మాం భవే ద్వాదసి లక్ష్మణ!,
మాయైషా రాక్షసస్యేతి కర్తవ్యోఽస్య వధో మయా. 32

ఏతేన హి నృశంసేన మారిచే నాకృతాత్మనా.
వనే విచరతా పూర్వం హింసితా మునిపుఙ్గవాః. 37

ఉత్థాయ బహవో యేన మృగయాయాం జనాధిపాః,
నిహతాః పరమేష్వాసా స్తస్తా ద్వధ్యస్తు మే మృగః. 38

యది వాఽయం తథా యన్మాం భవే ద్వాదసి లక్ష్మణ!,
మాయైషా రాక్షసస్యేతి కర్తవ్యోఽస్య వధో మయా. 32

ఏతేన హి నృశంసేన మారిచే నాకృతాత్మనా.
వనే విచరతా పూర్వం హింసితా మునిపుఙ్గవాః. 37

ఉత్థాయ బహవో యేన మృగయాయాం జనాధిపాః,
నిహతాః పరమేష్వాసా స్తస్తా ద్వధ్యస్తు మే మృగః. 38

వనంబున వేటాడుటచే రాజులకు అచ్చటచ్చట నిధులందుండు ధనములును మంచి రత్నములును బంగారును గలిగియుండు ధాతుప్రదేశంబులును దొరకును. 30

లక్ష్మణుఁడా ! శుక్రుఁడు మనుష్యులు మనస్సున గొంతెమకోర్కులం గోరుధనమునంతయు అనాయాసముగాఁ గొని తనకోశంబు నిండించు కొనునట్లు రాజులు అడవులయందు నానావిధంబులం బడియున్న యుత్తమ మయిన ధనములనంతయు కష్టములేక గ్రహించి తమకోశంబుల నిండించు కొందురు. 31

లక్ష్మణుఁడా ! అపూర్వవస్తువుఁ గోరునట్టి పురుషుఁడు ఎంతమాత్ర మాలోచింపక దేని సంపాదించుటకై ప్రయత్నించునో అర్థసంపాదనసమర్థులును శాస్త్రముఁ దెలిసినవారలు నగువారలు దానినే అర్థము అనఁగా సంపాదింపఁదగిన వస్తువని చెప్పుదురు. ఈమృగ మట్టిది. 32

మృగశ్రేష్ఠంబగు దీని కాంచనవర్ణమయిన యుత్తమచర్మమునందు సుందరమయిన నడుముగల సీతాదేవి నాతోఁగూడఁ గూర్చుండఁగలదు. 33

అధిక రోమములుగల కదళీమృగముగాని ప్రియకీమృగముగాని ప్రవేణీ మృగముగాని ఆవిమృగముగాని మృదుత్వంబున దీనిసరి కాఁజాలవు. 34

శ్రీమంతంబగు నీమృగంబును ఆకాశంబున నుండునట్టి దివ్యంబగు మృగశీర్షనక్షత్రంబును మృగంబును ఈ భూమిమృగమును నక్షత్రమృగమును రెండును ఉత్తమమృగములు. 35

లక్ష్మణుఁడా ! నీవు నాతోఁ జెప్పినట్లు ఇది మారీచుని మాయయే యగు నేని నేను దీని నవశ్యము వధింపవలయును. 36

మున్ను బుద్ధిహీనుఁడును క్రూరుఁడు నగు నీమారీచుఁడు ఈ వనంబునం దిరుగుచు బెక్కుమునివరులం జంపియున్నాఁడు గదా ! 37

ఈ మృగము వేటకువచ్చిన మహాధనుర్ధరులను రాజులఁ బెక్కండ్రు వధించియున్నది. కావున దీని నవశ్యము వధింపవలయును. 38

పురస్తా దిహ వాతాపిః పరిభూయ తపస్వినమ్,
ఉదరస్థో ద్విజా న్హన్తి స్వగర్భమివ శ్వతరీ మివ. ౪౦

స కదాచి చ్చిరా ల్లోభా దాససాద మహామునిమ్,
అగ స్త్యం తేజసా యు క్తం భక్ష స్తస్య బభూవ హ. ౪౧

సముత్థానే చ తద్రూపం కర్తుకామం సమీక్ష్య తమ్,
ఉత్స్థాయిత్వా తు భగవా న్వాతాపి మిద మబ్రవీత్. ౪౨

త్వయా విగణ్య వాతాపే! పరిభూతా స్స్వతేజసా,
జీవలోకే ద్విజశ్రేష్ఠా స్తస్తా దపి జరాం గతః. ౪౩

తదేవం న భవే ద్రక్షో వాతాపి రివ లక్ష్మణ!,
మద్విధం యోఽతిమన్యేత ధర్మనిత్యం జితేన్ద్రియమ్. ౪౪

భవేద్ధతోఽయం వాతాపి రగస్త్యేనేవ మాం గతః,

ఇహ త్వం భవ సన్నద్ధో యన్త్రితో రక్ష మైథిలీమ్. ౪౫
అస్యా మాయత్త మస్మాకం యత్కృత్యం రఘునన్దన!,

అహ మేనం వధిష్యామి గ్రహిష్యా మ్యపి వా మృగమ్. ౪౬
యావ ద్గచ్ఛామి సౌమిత్రే! మృగ మానయితుం ద్రుతమ్,
పశ్య లక్ష్మణ! వై దేహీం మృగత్వచి గతస్పృహామ్. ౪౭

ము న్నీదండకారణ్యంబున వాతాపి యను రాక్షసుఁ డొకఁడు ఋషులను వంచించి తాను మేఁకరూపమెత్తి వారలకు భోజ్యమయి వారల యుదరముఁ బ్రవేశించి యశ్వతరి యీనునప్పుడు దూడ గర్భంబుఁ జీల్చుకొని వచ్చి తల్లిం జంపునట్లు యీ ఋషులకడుపు చించుకొనివచ్చి వారల వధించుచుండెను. ౪౦

ఆ వాతాపి యట్లు బహుకాలముండి యంత నొకప్పుడు మాంసాశచేఁ బ్రభావసంపన్నుఁడగు నగస్త్యమహామునియొద్దకుఁ బోయి యథాక్రమముగ భోజ్యమయి యీయన యుదరముఁ బ్రవేశించెను. ౪౧

భగవంతుఁడగు నగస్త్యుఁడు భోజనాంతంబునఁ దనయుదరంబు భేదించుటకై యీ వాతాపి నిజరూపంబు ధరింపఁగోరుటం జూచి యతనిం బేర్కొని యిట్లని జెప్పెను. ౪౨

వాతాపీ! నీవు భూలోకంబునఁ బాపమనిగూడ విచారింపక పెక్కు బ్రాహ్మణోత్తములం జంపినావు. అందువలన నీవు నాయుదరంబున జీర్ణుఁడ వయితివి. అని యగస్త్యుఁడు వాతాపితోఁ జెప్పెను. ౪౩

లక్ష్మణుఁడా! ధర్మంబునందుఁ జలనము లేకుండువాఁడును జితేంద్రి యయుండునగు నా యట్టివాని నతిక్రమించునేని యీ మారీచుఁడు వాతాపివలె నిహతుఁ డగును. ౪౪

అగస్త్యునిచేత వాతాపి హతుఁడయినట్లు మారీచుఁడు నాచే హతుఁ డగును.

లక్ష్మణుఁడా! నీ విచ్చట సన్నద్ధుఁడవై జాగ్రత్తతో సీతాదేవిని రక్షింపుచుండుము. మనకార్యములన్నియు ఈ బిడయంచె యున్నవి. (ఈబిడను రక్షించుటె మనకు ముఖ్యకార్యము.) ౪౫

లక్ష్మణుఁడా! నేను ఈ మృగమును పట్టనైనను బట్టెదను. లేక వధింపనైనను వధించెదను. నేను బోయి మృగమును దీసికొని శీఘ్రంబున వచ్చెదను.

లక్ష్మణుఁడా! ఈ మృగచర్మమునందు సీత కాశ గలిగి యున్నది.

త్వచా ప్రధానయా హ్యేష మృగోఽద్య న భవిష్యతి,

అప్రమత్తేన తే భావ్య మాశ్రమస్థేన సీతయా. ౨౮
యావ త్పృషత మేకేన సాయకేన నిహన్మ్యహమ్,
హ తైవ్యేతచ్చర్మ చాదాయ శీఘ్ర మేష్యామి లక్ష్మణ!. ౨౯
ప్రదక్షిణేనాతిబలేన పక్షిణా
జటాయుషా బుద్ధిమతా చ లక్ష్మణ!,
భవాప్రమత్తగ పరిగృహ్య మైథిలీం
ప్రతిక్షణం సర్వత ఏవ శఙ్కితః. ౩౦

ఇతి శ్రీమదరణ్యకాణ్డే త్రిచత్వారింశస్సర్గః

చతుశ్చత్వారింశస్సర్గః

తథా తు తం సమాదిశ్య భ్రాతరం రఘునన్దనః,
బబన్ధాసిం మహాతేజా జామ్బూనదమయత్సరుమ్. ౧
తత స్త్రూణవనతం చాప మాదా యాఽత్మవిభూషణమ్,
ఆబధ్య చ కలాపౌ ద్వౌ జగామోదగ్రవిక్రమః. ౨
తం వఞ్చయానో రాజేన్ద్రిమాపత న్తం నిరీక్ష్యై వై,
బభూవా స్తర్హి త స్త్రాసా త్పున స్సన్దర్శనేఽభవత్. ౩

బద్ధాసి ర్ధను రాదాయ ప్రదు ద్రావ యతో మృగః,

తం స్మ పశ్యతి రూపేణ ద్యోతమాన మి వాగ్రతః. ౪
అవేక్ష్యావేక్ష్య ధావన్తం ధనుష్పాణిం మహావనే,
అతివృత్త మిషోగ పాతా ల్లోభయానం కదాచన. ౫

కావున దీనిచర్మమె మనకు ముఖ్యము కాఁబట్టి యీ మృగమును వధించి దీని చర్మమును దెచ్చెదను. ౪౭

నే నొక్కబాణంబున నీ మృగమును వధించి వచ్చువఱకు నీవు సీతకుఁగా నీయాశ్రమంబున ఎంతమాత్ర మేమఱక కాచియుండవలయును.

లక్ష్మణుఁడా ! నేను మృగచర్మమును దీసికొని శీఘ్రముగ వచ్చెదను.

లక్ష్మణుఁడా ! నీవు మహాసమర్థుండును మహాబలుఁడును బుద్ధిమంతుఁడు నగు జటాయువుతోఁగూడ సమస్తమునందును శంకగలవాఁ డుండవలసినంతటి జాగ్రత్తతో నేమఱక సీతను రక్షింపుచుండుము. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౫౦

ఇది నలువదిమూఁడవసర్గము.

నలువదినాలవ సర్గము

మహాతేజుఁడగు రాముఁడు ఆప్రకారంబునఁ దమ్మునితోఁజెప్పి కాంచన మయంబగు పిడికిలిగల ఖడ్గంబును మొలను బంధించెను. ౧

అంత మహాపరాక్రమశాలియగు రాముఁడు తన కలంకారమయిన శార్జధనుస్సుఁ దీసికొని అమ్ములపొదులకెంటినిం గట్టుకొని పోయెను. ౨

ఆ మారీచుఁడు రాజశ్రేష్ఠుఁడగు నా రాముఁడు వచ్చుటంజూచి యతని మోసపుచ్చఁ దలంచి భయంబునఁ గొంతసే పంతర్హితుఁడై యుండి మఱల నతనికిం బొడసూపెను. ౩

రాముఁడు ఖడ్గంబు మొలయందు బంధించుకొని ధనుస్సు చేతంగొని మృగంబు పోయినదారిం బట్టిపోయెను.

అంత కాంత్యతిశయంబున ముందటనుండునట్లు తేజరిల్లుచు ధనుష్పాణి యగు రాముని యభిప్రాయంబు నెఱింగి యతఁడు బాణంబు నేయు సమయంబున బాణంబు తగలకుండునట్లు దూరంబు పరుగెత్తుచు నేమఱియుండు నప్పుడు సమీపించి యాశగల్గించుచు భీతుఁడై భ్రాంతుఁడై యాకాశంబునఁ

శఙ్కితస్తు సముద్భ్రాన్తమున్మత్తస్య మివామ్బరే,
దృశ్యమాన మదృశ్యం చ వనోద్దేశేషు కేషుచిత్. ౬
చిన్నాభ్రైరివ సంవీతం శారదం చన్ద్రమణ్డలమ్,

ముహూర్తా దేవ దదృశే ముహుర్ధూరా త్ప్రకాశతే. ౭

దర్శనాదర్శనాదేవం సోఽపాకర్షత రాఘవమ్.
సుదూరమాశ్రమస్యాస్య మారీచో మృగతాం గతః. ౮

ఆసీ త్తుద్గ్రిదస్తు కాకుత్స్థో వివశ స్తేన మోహితః,
అథావతస్థే సంభ్రాన్త శ్ఛాయా మాశ్రిత్య శాద్వలే. ౯

స త మున్నాదయామాస మృగరూపో నిశాచరః,
మృగైర్గ పరివృతో వన్యై రదూరా త్ప్రత్యదృశ్యత. ౧౦

గృహీతుకామం దృష్ట్వైవం పునరేవాభ్యధావత,
తస్మిణా దేవ సంత్రాసా త్పునర న్తర్హితోఽభవత్. ౧౧

పునరేవ తతో దూరా ద్వ్యదృశ్యన్తా ద్వినిస్సృతమ్,
దృష్ట్వా రామో మహాతేజా స్తం హన్తుం కృతనిశ్చయః. ౧౨

భూయస్తు శర ముద్ధృత్య కుపిత స్తత్ర రాఘవః,
సూర్యరశ్మిప్రతీకాశం జ్వల న్త మరిమర్దనః. ౧౩
సంధాయ సుదృఢే చాపే వికృష్య బలవ ద్బలీ,

నెగసిపోవునట్లు అతివేగంబునఁ బరుగెత్తుచు మేఘఖండంబులచేఁ గప్పఁబడిన చంద్రమండలంబు పగిదిఁ గొన్ని ప్రదేశంబుల బొడసూపుచుఁ గొన్నిట నంతర్ధాతుఁడగుచు నీరీతి నరణ్యంబున సంచరించుచున్న యమ్మారీచుని రాముఁడు చూచెను. ౪-౬

ఆ మృగము ముహూర్తమాత్రంబున సమీపంబున నుండును. మఱల నధికదూరంబునం దోఁచును. ౭

మృగరూపధరుఁడగు మారీచుఁడు అట్లు కొంచెముసేపు బొడసూపుచుఁ గొంచెముసే పంతర్ధాతుఁ డగుచు ఇట్లు రాముని ఆశ్రమంబునకు బహుదూరముగాఁ గొనిపోయెను. ౮

రాముఁడు ఆ మృగచేష్టకుఁ గొంతసేపు కోపంబును అంత దాని సౌందర్యంబునకు మోహితుఁడై పరవశత్వంబునుం బొంది యంత సంభ్రాంత చిత్తుఁడై యొక చెట్టునీడయందుఁ బచ్చికనేలపై నిలుచుండెను. ౯

అట్లు మృగరూపధరుఁడగు నమ్మారీచుఁడు రాముని బహుదూరము పరుగెత్తునట్లుచేసి. భ్రాంతచిత్తుం గావించెను. అంత మఱల నతని కాశ గలుగుటకై యా మాయామృగము వన్యమృగపరివృతంబై సమీపంబునం బొడసూపెను. ౧౦

ఆ మృగంబు రాముఁడు తన్నుఁ బట్టుకొనవచ్చుటం జూచి మఱలఁ బరుగెత్తెను. అంత క్షణమాత్రమున మఱల భయమువలన నంతర్ధాతం బయ్యెను. ౧౧

అంత మహాతేజుఁడగు రాముఁడు మఱల నామృగం బొకవృక్ష సమూహంబుననుండి వెడలుటం జూచి యా మృగంబును వధింపవలెనని నిశ్చయించెను. ౧౨

రాముఁ డట్లు బాణం బెత్తి పరమకుపితుఁడై యుండెను.

శత్రువుల మర్దించువాఁడును బలవంతుఁడు నగు రాముఁడు సూర్య ప్రకాశంబయి జ్వలించుచున్న దివ్యబాణంబును దృఢంబగు ధనుస్సున సంధించి

త మేవ మృగ ముద్దిశ్య శ్వసన్త మివ పన్నగమ్. ౧౪
ముమోచ జ్వలితం దీప్త మస్త్రం బ్రహ్మావినిర్మితమ్,

శరీరం మృగరూపస్య వినిర్భిద్య శరో త్తమః. ౧౫
మారీచ స్యైవ హృదయం బిభేదాశనిసన్నిభః,
తాళమాత్ర మథోత్ప్లుత్య న్యపత త్సశరాతురగి. ౧౬
వినద న్మైథిలం నాదం ధరణ్యా మల్పజీవితః,
మ్రియమాణ స్తు మారీచో జహా తాం కృత్రిమాం తనుమ్.

స్మృత్వా త ద్వచనం రక్షో దధ్యౌ కేన తు లక్ష్మణమ్,
ఇహ ప్రస్థాపయే త్సీతా శూన్యే తాం రావణో హరేత్.

స ప్రాప్తకాల మాజ్ఞాయ చకార చ తత స్స్వరమ్,
సదృశం రాఘవ స్యైవ హా సీతే! లక్ష్మణేతి చ. ౧౯
తేన మర్మణి నిర్భిద్ధ శ్శరే ణానుపమేన చ.
మృగరూపం తు త త్త్యక్త్వా రాక్షసం రూప మాత్మనః. ౨౦
చకే స సుమహాకాయో మారీచో జీవితం త్యజన్,
తతో విచిత్ర కేయూర స్సర్వాభరణభూషితః. ౨౧
హేమమాలీ మహాదంష్ట్రో రాక్షసోఽభూ చ్ఛరాహతః,

తం దృష్ట్వా పతితం భూమౌ రాక్షసం ఘోరదర్శనమ్. ౨౨
రామో రుధిరసిక్తాఙ్గం వేష్టమానం మహీతలే,
జగామ మనసా సీతాం లక్ష్మణస్య వచః స్మరన్.
మారీచస్యేతి మాయైషా పూర్వోక్తం లక్ష్మణేన తు,

యాకర్ణాంతం బాకర్షించి భయంబున సర్పంబువలె నిట్టూర్పులు పుచ్చుచున్న యామృగము నుద్దేశించి జ్వలించుచున్న బ్రహ్మనిర్మితంబగు నద్దివ్యాస్త్రంబు నేసెను. ౧౩,౧౪

పిడుగువంటిదైన యా బాణోత్తమము మొదట నమ్మారీచుఁడు ధరించిన మృగశరీరమును భేదించి యంత నతని హృదయమునే భేదించెను, ౧౫

అంత నా మారీచుఁడు బాణపీడితుఁడై తాటిచెట్టంతపొడ వెగిరి భయకరంబుగా నఱచుచు హీనజీవితుఁడై భూమిం బడెను. ౧౬

మారీచుఁడు మృతిఁబొందువాఁడై కృత్రిమంబగు నా మృగరూపంబు విడిచి నిజరూపంబు దాల్చెను. ౧౭

మారీచుఁడు రావణుఁడు చెప్పినమాటను దలఁచుకొని "ఏయుపాయంబు చేత సీతాదేవి లక్ష్మణు నిచ్చటికిఁ బంపి యెవ్వరును లేని కాలమందు రావణుఁడు సీతను హరించును?" అని యాలోచించెను. ౧౮

అమ్మారీచుఁడు ఇది సమయంబని తెనిసికొని రాముని కంఠధ్వని ననుసరించి "అయ్యో! సీతా! లక్ష్మణుఁడా!" అని యఱచెను. ౧౯

మహాకాయుఁడగు నమ్మారీచుఁడు రామునిచే దివ్యబాణంబున మర్మస్థానమునందుఁ గొట్టఁబడినవాఁడై మృగరూపమును విడిచి తన రాక్షసరూపమును గైకొని ప్రాణంబులు విడిచెను. ౨౦

అంత రామబాణహతంబయిన యమ్మాయామృగంబు విచిత్రంబులగు బాహుపురులుదాల్చి సమస్తాభరణంబులతో నొప్పుచుఁ గాంచనమాల ధరియించి భయంకరంబులగు కోఱలతోఁగూడియున్న రాక్షసశరీరంబు నొందెను. ౨౧

రాముఁడు నేలంబడి నెత్తుటం దోఁగుచుఁ బొరలాడుచున్న భయంకరాకారు నారాక్షసుం గని లక్ష్మణుఁడు చెప్పినమాటా దలపోసి మనస్సున సీతాదేవిం దలంచుకొనెను.

ఇది మారీచుని మాయయేగాని వేఱుకాదని లక్ష్మణుఁడు మున్ను

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
P.P.R.I.
Acc. No.

తత్తథా హ్యభవ చ్చాద్య మారీచోఽయం మయా హతః. ౩౪

హాసీతే! లక్ష్మణే త్యేవ మాక్రుశ్య తు మహాస్వనమ్,
మమార రాక్షస స్సోఽయం శ్రుత్వా సీతా కథం భవేత్. ౩౫
లక్ష్మణ శ్చ మహాబాహుగ తా మవస్థాం గమిష్యతి,

ఇతి సంచిన్త్య ధర్మాత్మా రామో హృష్టతనూరుహాః. ౩౬

తత్ర రామం భయం తీవ్ర మావివేశ విషాదజమ్,
రాక్షసం మృగరూపం తం హత్వా శ్రుత్వాచ తత్స్వరమ్. ౩౭

నిహత్య పృషతం చాన్యం మాంస మాదాయ రాఘవః,
త్వరమాణో జనస్థానం ససారాభిముఖ స్తదా. ౩౮

ఇతి శ్రీమదరణ్యకాణ్డే చతుశ్చత్వారింశస్సర్గః

పఞ్చచత్వారింశస్సర్గః.

ఆర్తస్వరం తు తం భర్తు ర్విజ్ఞాయ సదృశం వనే,
ఉవాచ లక్ష్మణం సీతా గచ్ఛ జానీహి రాఘవమ్. ౧
నహి మే హృదయం స్థానే జీవితం వావతిష్ఠతి,
క్రోశతః పరమార్తస్య శ్రుత శ్శబ్దో మయా భృశమ్. ౨
ఆక్రన్దమానం తు వనే భ్రాతరం త్రాతు మర్హసి,

తం శీఘ్ర మభిధావ త్వం భ్రాతరం శరణైషిణమ్. ౩
రక్షసాం వశ మాపన్నం సింహానా మివ గోవృషమ్,

చెప్పినాఁడు. అది యట్లె యయినది. నాచే నిప్పుడు వధింపఁబడిన రాక్షసుఁడు మారీచుఁడే. ౨౪

ఈ రాక్షసుఁడు నాకంఠధ్వని ననుసరించి 'అయ్యో! సీతా! లక్ష్మణుఁడా!' అని పేరెలుంగున నార్భోశించి ప్రాణంబులు విడిచెను. ఈ మాటను విని సీత యేమిదలఁచునో మహాబాహుఁడగు లక్ష్మణుఁ డెంతదుఃఖపడునో? అని రాముఁ డెంచెను. ౨౫

ధర్మాత్ముఁడగు రాముఁ డీప్రకారంబునం దలపోసి భయమువలన దేహమంతయు గగుర్పాటు నొందెను. ౨౬

ఇట్లు రాముఁడు మారీచుఁడు మృగరూపధరుఁడై వచ్చి హతుం డగుటయు నవ్విధంబునం బలుకుటయుఁ దలపోసి యిదియంతయు నేమో దుఃఖంబునకుఁ గారణంబని మహాభయము నొందెను. ౨౭

రాముఁడంత మఱియొక జింకంజంపి దానిమాంసముఁ దీసికొని యతి వేగంబున జనస్థానమధ్యంబుననున్న తనయాశ్రమంబుదారిఁ బట్టిపోయెను.

నలువదినాలవసర్గము.

నలువదిరెండవసర్గము

సీత పెనిమిటికంఠధ్వనివంటి యారోదనధ్వనిని విని లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. నీవుపోయి రాముని జూడుము. ౧

పరమార్తుఁడయి రోదనంబుగావించిన రాముని కంఠధ్వని వింటిని. ఇంక నా మనసుగాని ప్రాణముగాని దేహంబున నిలువఁజాలదు. ౨

అడవియందు దిక్కులేక రోదనంబుసేయుచున్న నీ యన్నను మాత్రము రక్షింపుము.

సింహంబులచేతం జిక్కిన యాఁబోఁతువలె రాక్షసులచేతం జిక్కి రక్షకుం గానక పరితపించుచున్న నీ యన్నయొద్దకు శీఘ్రంబుగాఁ బోయి యాయనను రక్షింపుము. అని సీత లక్ష్మణునితోఁ జెప్పెను. ౩

న జగామ తథోక్త స్తు భ్రాతు రాజ్ఞాయ శాసనమ్. ౪౪

తమువాచ తత స్తత్ర కుపితా జనకాత్మజా,

సౌమిత్రే! మిత్రరూపేణ భ్రాతు స్త్వ మసి శత్రువత్. ౪౫
యస్త్వ మస్యా మవస్థాయాం భ్రాతరం నాభిపద్యసే,

ఇచ్ఛసి త్వం వినశ్యన్తం రామం లక్ష్మణ! మత్కృతే. ౪౬
లోభా న్మమ కృతే నూనం నానుగచ్ఛసి రాఘవమ్,

వ్యసనం తే ప్రియం మన్యే స్నేహో భ్రాతరి నా స్తి తే. ౪౭
తేన తిష్ఠసి విస్రబ్ధ మవశ్య న్మహాద్యుతిమ్,

కిం హి సంశయ మాపన్నే తస్మిన్నిహ మయా భవేత్. ౪౮
కర్తవ్య మిహ తిష్ఠన్త్యా యత్ప్రిథాన స్త్వ మాగతః,

ఇతి బ్రువాణాం వైదేహీం బాష్పశోకపరిప్లుతామ్. ౪౯
అబ్రవీ ల్లక్ష్మణ స్త్రస్తాం సీతాం మృగవధూమివ,

పన్న గాసురగన్ధర్వ దేవమానుష రాక్షసైః. ౫౦
అశక్య స్తవ వైదేహి! భర్తా జేతుం న సంశయః,

దేవి! దేవమనుష్యేషు గన్ధర్వేషు పతత్రిషు. ౫౧
రాక్షసేషు పిశాచేషు కిన్న రేషు మృగేషు చ,

ఆ లక్ష్మణుఁడు సీతాదేవి యెంతదూరము చెప్పినను అన్నయాజ్ఞను దలంచిపోవ నొల్లఁడయ్యె. ౪౪

అంత జనకమహారాజు పుత్రియగు సీతాదేవి కోపమునొంది లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను.

లక్ష్మణుఁడా! నీవు నీయన్న యిట్టిదురవస్థ నొందినప్పుడుగూడ నతని రక్షింపఁబోవకున్నావు. కావున నీ వతనికి మిత్రుని యట్లు నటించుచున్నావు కాని యథార్థంబున శత్రుఁడవు. ౪౫

లక్ష్మణుఁడా! నీవు నాకుఁగా రాముఁడు నశింపవలయునని కోరెదవు. నిశ్చయముగ నీవు నాయం దాసవడి రాముఁడట్లే నశించుఁగాక యని యాతని యొద్దకుఁ బోవకున్నావు. ౪౬

రామునకుఁ గష్టము వచ్చుట నీకుఁ బ్రియమని తోఁచుచున్నది. నీకు రామునియం దెంతమాత్రము స్నేహము లేదు. కావుననే యమ్మహాతేజునకు నాపదగలిగినప్పుడు నీవు నెమ్మదిగా నున్నావు. ౪౭

నీవు రాముని జూచి యిటకు వచ్చినాఁడవుగాని నన్నుఁజూచి రాలేదు గదా! అట్టి రాముఁడు ప్రాణసందేహము నొందినపిదప నే నిచ్చట నీతోఁగూడ నుండి చేయవలసిన పనియేమియున్నది? కాఁబట్టి నీ వింక నన్ను రక్షింపవలసినది లేదు. అని సీత లక్ష్మణునితోఁ జెప్పెను. ౪౮

లక్ష్మణుఁడు ఈ ప్రకారంబునఁ గోపముచేఁ జెప్పుచున్నదియుఁ గన్నీళ్లు గాఱ రోదనంబుసేయుచు భయంబునొందిన యాఁడుజింకవై వడి నతిచపలయయి యున్నదియు నగు సీతం జూచి యిట్లని చెప్పెను. ౪౯

సీతాదేవీ! పన్నగులుగాని యసురులుగాని గంధర్వులుగాని దేవతలుగాని మనుష్యులుగాని రాక్షసులుగాని నీభర్తను రాముని జయింపఁజాలరు. ఇందుకు సందియము లేదు. ౫౦

మంగళస్వరూపిణివగు సీతాదేవీ! యుద్ధంబున దేవేంద్రతుల్యపరాక్రముఁడగు రామునితోఁ బోరువాఁడు దేవతలలోఁగాని మనుష్యులలోఁగాని

దానవేషు చ ఘోరేషు న స విద్యేత శోభనే!. ౧౩
యో రామం ప్రతియుధ్యేత సమరే వాసవోపమమ్,

అవధ్య స్సమరే రామో నైవం త్వం వక్తు మర్హసి. ౧౪
న త్వా మస్మి న్వనే హంతు ముత్సహే రాఘవం వినా,

అనివార్యం బలం తస్య బలై ర్బలవతా మపి. ౧౫
త్రిభి ర్లోకై స్సముదగ్రై స్సేశ్వరై రపి సామరైః,
హృదయం నిర్వృతం తేఽస్తు సంతాప స్త్యజ్యతా మయమ్.
ఆగమిష్యతి తే భర్తా శీఘ్రం హత్వా మృగోత్తమమ్,
న చ తస్య స్వరో వ్యక్తం మాయయా కేనచి త్కృతః. ౧౬
గన్ధర్వనగరప్రఖ్యా మాయా సా తస్య రక్షసః,

న్యాసభూతాఽసి వై దేహి! న్యస్తా మయి మహాత్మనా. ౧౭
రామేణ త్వం వరారోహే! న త్వాం త్యక్తుమిహోత్సహే,

కృతవై రాశ్చ వై దేహి! వయమేతై ర్నిశాచరైః. ౧౮
ఖరస్య నిధనాదేవ జనస్థానవధం ప్రతి,

రాక్షసా వివిధా వాచో విసృజన్తి మహావనే. ౧౯
హింసావిహారా వై దేహి! న చిన్తయితు మర్హసి,

లక్ష్మణే నైవ ముక్తా సా క్రుద్ధా సంరక్తలోచనా. ౨౦
అబ్రవీ త్పురుషం వాక్యం లక్ష్మణం సత్యవాదినమ్,
అనార్యాకరుణారమ్భ! నృశంస! కులపాంసన!. ౨౧

గంధర్వులలోఁగాని పక్షులలోఁగాని రాక్షసులలోఁగాని పిశాచంబులలోఁగాని కిన్నరులలోఁగాని మృగంబులలోఁగాని భయంకరాకారులగుదానవులలోఁగాని యుండఁడు. ౧౧-౧౨

రాముఁడు యుద్ధంబున నెట్టివారికిని వధ్యుఁడుకాఁడు. నీ విట్లు చెప్ప వలదు. రాముఁడు లేకుండునప్పుడు నిన్నొంటిమెయి నీవనంబున విడిచి పోఁజాలను. ౧౩

ఇంద్రునితోను దేవతలతోనుం గూడ ముల్లోకంబులు నొక్కఁ బెట్టి వచ్చినను ఎట్టి బలవంతులకును రాము నెదిరింప నలవిగాదు. ౧౪

మనస్సును నెమ్మదిగాఁ జేసికొనుము. ఈ పరితాపంబు విడువుము. నీ పెనిమిటి రాముఁడు ఆ మృగశ్రేష్ఠంబును వధించి శీఘ్రంబున వచ్చును. ౧౫

ఈ ధ్వనియు రామునికంఠధ్వని కాదు. ఆ మారీచుఁడు మాయచే నిట్టి ధ్వనిని నిర్మించినాఁడు. మారీచునిమాయ గంధర్వనగరమువంటిది. అది విచిత్రముగా వ్యామోహము గలిగించును. ౧౬

సుందరములయిన పిఱుఁదులుగల సీతాదేవీ! మహోత్సుఁడగు రాముఁడు "ఈబిడను రక్షించి నేను వచ్చినప్పుడు నాకప్పగింపుము" అని నావశంబున నిన్నుంచెను. కావున నేను ని న్నీవనంబున నొంటిమెయి విడువంజాలను. ౧౭

సీతాదేవీ! మఱియు ఖరునివధించుటవలన జనస్థానయుద్ధంబు మొదలు తమ ప్రభువును జంపినామని మనమీఁద నీ రాక్షసు లందఱుఁ బగగొని యున్నారు. ౧౮

సీతాదేవీ! అట్లు హింసాస్వభావులగు రాక్షసులును మన్నపై విరోధంబున మనకు భయమోహంబులు గలుగవలయునని నానావిధములగు మాటలుచెప్పు చున్నారు. అని లక్ష్మణుఁడు సీతాదేవితోఁ జెప్పెను. ౧౯

ఆ సీతాదేవి లక్ష్మణుఁడు చెప్పినమాటను విని కోపంబునొంది కన్నుల నెఱ్ఱఁదనంబుగదురప సత్యవాదియగు లక్ష్మణుం జూచి పరుషవచనంబున నిట్లనియె.

చేయరానిపని చేయఁగోరినవాఁడవు క్రూరుఁడవు కులంబుఁ జెఱిపం

అహం తవ ప్రియం మన్యే రామస్య వ్యసనం మహత్,
రామస్య వ్యసనం దృష్ట్వా తేనైతాని ప్రభాషసే. ౩౪

నైత చ్చిత్రం సపత్నేషు పాపం లక్ష్మణ! యద్భవేత్,
త్వద్విధేషు నృశంసేషు నిత్యం ప్రచ్ఛన్నచారిషు. ౩౫

సుదుష్టస్త్వం వనే రామ మేక మేకోఽనుగచ్ఛసి,
మమహేతోః ప్రతిచ్ఛన్నః ప్రయుక్తో భరతేన వా. ౩౬

తన్న సిద్ధ్యతి సౌమిత్రే! తవ వా భరతస్య వా,
కథ మిన్దీవరశ్యామం పద్మపత్రనిభేక్షణమ్. ౩౭
ఉపసంశ్రిత్య భర్తారం కామయేయం పృథగ్జనమ్,

సమక్షం తవ సౌమిత్రే! ప్రాణాం స్త్యక్ష్యే న సంశయః. ౩౮
రామం వినా క్షణ మపి నహి జీవామి భూతలే,

ఇత్యుక్తః పరుషం వాక్యం సీతయా రోమహర్షణమ్. ౩౯
అబ్రవీ ల్లక్ష్మణ స్సీతాం ప్రాఞ్జలి ర్విజితేన్ద్రియః,

ఉత్తరం నోత్సహే వక్తుం దైవతం భవతీ మమ. ౪౦
వాక్య మప్రతిరూపం తు న చిత్రం స్త్రీషు మైథిలి!,
స్వభావ స్త్వేష నారీణా మేవం లోకేషు దృశ్యతే. ౪౧

ఱట్టినవాఁడవు నగులక్ష్మణుఁడా! రామునకు మహావిపత్తు గలుగుటంతయుఁ నీకు సంతోషంబని నాకుఁ దోఁచుచున్నది. ౨౧

అందువలననె రామున కాపద గలిగినప్పుడు అతని రక్షింపంబోక యీమాటం జెప్పుచున్నావు. ౨౨

కపటంబున మిత్రవేషంబుతో వ్యవహరించువారలను యథార్థంబున శత్రువులును గ్రూరులు నగు నీయట్టివారల కిట్టి ద్రోహబుద్ధి గలుగుట యెంత మాత్ర మాశ్చర్యకరముగాదు. ౨౩

నీవు పరమదుష్టుఁడవు నీకైయె లేక భరతప్రేరితుఁడవైయె నానిమిత్తమయి కపటంబున నడవియందు ఒక్కఁడవై రాముని వెంబడించి వచ్చుచున్నావు. ౨౪

లక్ష్మణుఁడా! నీకుఁగాని భరతునికిఁగాని నన్నుఁ బొందవలెనను కోర్కి మాత్రము సిద్ధింపదు.

నల్లనికలువలవలె నల్లనిమనోహర దేహముగలవాఁడును తామరపూ జేకులుంబోలె విశాలసుందరంబులగు కన్నులుగలవాఁడునగు రామునిభర్తనుగాఁ బొంది అన్యపురుషు నెట్లు కామింతును? ౨౫

లక్ష్మణుఁడా! నీయెదుటఁ బ్రాణంబులు విడిచెదను. అందుకు సంశయము లేదు. రాముని విడిచి క్షణమేని భూమియందు జీవించియుండజాలను. అని సీత లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౬

జితేంద్రియుఁడగు లక్ష్మణుఁడు అట్లు సీతాదేవి చెప్పిన పరుషంబును గగుర్పాటుగలిగించునదియు నగుమాటను విని చేమోడ్పు గీలించి సీతంజూచి యిట్లని చెప్పెను. ౨౭

నేను నీకు బదులు చెప్పనొల్లను. నీవు నాకు దేవతవు. ౨౮

సీతాదేవీ! ఇట్లు అనుచితమయినమాటచెప్పుట స్త్రీలయం దెంత మాత్రము ఆశ్చర్యకరముగాదు. స్త్రీల కిది స్వభావము లోకములం దంతయు నిట్టి యగపడుచున్నది. ౨౯

విముక్తధర్మా శ్చపలా స్తీక్ష్ణా భేదకరాః స్త్రియః,

న సహే హీదృశం వాక్యం వైదేహి! జనకాత్మజే!. 30
శ్రోత్రయో రుభయో ర్నేదృశ్య తప్తనారాచసన్నిభమ్,
ఉపశృణ్వన్తు మే సర్వే సాక్షిభూతా వనేచరాః. 31
న్యాయవాదీ యథాన్యాయ ముక్తోఽహం పరుషం త్వయా,

ధిక్త్వా మద్య ప్రణశ్య త్వం యన్త్వా మేవం విశఙ్కసే. 32
స్త్రీత్వం దుష్టం స్వభావేన గురువాక్యే వ్యవస్థితమ్,

గమిష్యే యత్ర కాకుత్స్థ స్నస్తి తేఽస్తు వరాననే!. 33

రక్షన్తు త్వాం విశాలాక్షి! సమగ్రా వనదేవతాః,

నిమిత్తాని హి ఘోరాణి యాని ప్రాదుర్భవన్తి మే. 34
అపి త్వాం సహ రామేణ పశ్యేయం పునరాగతః,
నవేత్యేత న్న జానామి వైదేహి! జనకాత్మజే!. 35

లక్ష్మణే నైవ ముక్తా సా రుదన్తీ జనకాత్మజా,
ప్రత్యువాచ తతో వాక్యం తీవ్రం బాష్పపరిప్లుతా. 36
గోదావరీం ప్రవేక్ష్యామి వినా రామేణ లక్ష్మణ!,

ఆబన్ధిష్యేఽథవా త్యక్ష్యే విషమే దేహ మాత్మనః. 37
పిబామ్యహం విషం తీక్ష్ణం ప్రవేక్ష్యామి హుతాశనమ్.

స్త్రీలు ధర్మంబు విడిచినవారలు. చంచలబుద్ధులు క్రూరచిత్తలు. ఎట్టి స్నేహితుల కేని విరోధము గలిగింతురు.

జనకమహారాజు కొమార్తెవగు సీతాదేవీ! ఈమాట నాచెవులకు నిప్పులోఁ గాచిన బాణమువలె నున్నది. ఇట్టి మాటను నేను సహింపఁజాలను. 30

నీవు న్యాయవాదినగు నన్నుఁ జూచి యిట్లన్యాయముగాఁ బరుష వాక్యంబు లాడినసంగతిని వనచరదేవతలందఱు నాకు సాక్షులయి వినియుందురుగాక. 31

అన్నగారియాజ్ఞను శిరసావహించియున్న నామీఁద నిట్లు సందేహించి నింద మోపుచున్నావు కావున నీవు దహింపఁబడుదువుగాక. ఇప్పుడే నాశము నొందుము. స్త్రీలు స్వభావంబుననే దుష్టలు. 32

సుందరమయిన ముఖముగల సీతాదేవీ! నేను రాముఁ డుండుచోటికిఁ బోయెదను. నీకు మంగళ మగుఁగాక. 33

విశాలంబులగు కన్నులుగల సీతాదేవీ! వనదేవతలందఱు నిన్ను రక్షింపు చుందురుగాక.

జనకమహారాజు కొమార్తెవగు సీతాదేవీ ! ఇప్పుడు ఇట్లు భయంకరంబు లగుదుర్నిమిత్తంబులు తోఁచుటం జూడఁగా నేను మఱల వచ్చి రామునితోఁ గూడ నిన్నుఁ జూతునో లేనో అనునదిగూడ సందేహముగా నున్నది. అని లక్ష్మణుఁడు సీతాదేవితోఁ జెప్పెను. 34

అంత నాసీతాదేవి లక్ష్మణుఁడు చెప్పినమాటను విని రోదనంబు సేయుచుఁ గన్నీళ్లుగాఁ నాలక్ష్మణుం జూచి తీక్ష్ణంబగు నీమాటఁ జెప్పెను. 35

లక్ష్మణుఁడా! రామునివిడిచి నేను నిమిషమేని జీవింపఁజాలను. గోదావరీ నదిలోఁ బడి ప్రాణంబులు విడిచెదను. 36

నేను ఉరిఁబోసికొనియైనను పర్వతంబుపైనుండి పడి యయినను ఉగ్రంబగు విషంబు త్రావియయినను అగ్నిలోఁబడియయినను ప్రాణంబులు విడిచెదను. 37

న త్వహం రాఘవా దన్యం పదాపి పురుషం స్పృశే. 3౮

ఇతి లక్ష్మణ మాక్రుశ్య సీతా దుఃఖసమన్వితా,
పాణిభ్యాం రుదతీ దుఃఖా దుదరం ప్రజఘాన చ. 3౯

తా మాత్తరూపాం విమనా రుదన్తీం
సౌమిత్రి రాలోక్య విశాలనేత్రామ్,
ఆశ్వాసయామాస న చైవ భర్తు
స్తం భ్రాతరం కిఞ్చి దువాచ సీతా. ౪౦
తత స్తు సీతా మభివాద్య లక్ష్మణః
కృతాఞ్జలిః కిఞ్చి దభిప్రణమ్య చ,
అన్వీక్షమాణో బహుశశ్చ మైథిలీం
జగామ రామస్య సమీప మాత్తవాక్. ౪౧

ఇతి శ్రీమదరణ్యకాండే పఞ్చచత్వారింశస్సర్గః.

షట్చత్వారింశ స్సర్గః

తయా పరుష ముక్త స్తు కుపితో రాఘవానుజః,
స విదీక్ష్ణ ఞ్చభృశం రామం ప్రతస్థే నచిరా దివ. ౧

త దాసాద్య దశగ్రీవః క్షిప్ర మన్తర మాస్థితః,
అభిచక్రామ వై దేహీం పరివ్రాజకరూపధృత్. ౨

శ్లక్ష్ణకాషాయసంవీత శ్శిఖీ చ్ఛత్రీ ఉపానహీ,
వామే చాంసేఽవసజ్యాథ శుభే యష్టికమణ్డలూ. ౩

నేను రామునికన్న నితరపురుషునిమాత్రము పాదముతోనైనను స్పృశింపను. అని సీతాదేవి లక్ష్మణునితోఁ జెప్పెను. 36

సీతాదేవి ఈ ప్రకారంబున లక్ష్మణుని నిందించి పరమదుఃఖితయయి దుఃఖాతిశయంబునఁ జేతులతో నుదరంబు మోఁదుకొనుచు రోదనము గావించెను. 37

లక్ష్మణుఁడు సీతాదేవి యిట్లు దుఃఖితయయి విశాలనేత్రంబులనుండి నీళ్లుగాఁ రోదనంబుసేయుటం చూచి దుఃఖితుఁడై యూబిడ నూఁఱడించెను. సీతాదేవి మఱఁదితో నేమియుఁ బలుకకుండెను. 40

అంత మహాత్ముఁడగు లక్ష్మణుఁడు సీతాదేవి కభివాదనంబుగావించి మఱలఁ గోపంబు దేఁటపడఁ జేమోడ్పుగీలించి కొంచెముగా నమస్కరించి పెక్కుమాఱులు వెనుకకుఁ దిరిగితిరిగి సీతాదేవిం జూచుచు రాముని సమీపంబు నకుఁ బోయెను. 48

ఇది నలువదియైదవసర్గము.

నలువదియాఱవసర్గము

ఆ లక్ష్మణుఁడు సీతాదేవిచే నట్లు పరుషంబుగాఁ బలుకఁబడినవాఁడై ఎంతమాత్రము మనంబున నిచ్చలేనివాఁడయ్యును సీత నొంటిగా విడిచి పోవలయునే యని కాళ్ళు వెనుక కీడ్వఁగా శీఘ్రంబునం బోవలెనని యతి ప్రయత్నంబున రామునొద్దకుఁ బోయెను. 1

అవకాశము నెదురుచూచుచున్న రావణుఁడు లక్ష్మణుఁడుగూడఁ బోవుటయు సీత యొంటిమెయి నుండుటయుంగని యిదెసమయంబని శీఘ్రంబున సన్న్యాసిరూపంబు దాల్చి సీతాదేవియొద్దకుఁ బోయెను. 4

ఆ రావణుఁడు సన్నకావివస్త్రమును ధరియించి మంచిజుట్టుగలవాఁడై ఛత్రంబును బాదుకలునుదాల్చి వామభుజంబుమీఁద దండమునకుఁ గమండలువు

పరివ్రాజకరూపేణ వైదేహీ మన్వపద్యత,

తామాససాదాతిబలో భ్రాతృభ్యాం రహితాం వనే. ౪
రహితాం చన్ద్రసూర్యాభ్యాం సన్ధ్యా మివ మహత్తమః,

తా మపశ్యత్తతో బాలాం రామపత్నీం యశస్వినీమ్. ౫
రోహిణీం శశినా హీనాం గ్రహవ దబ్భయదారుణః,

త ముగ్ర తేజఃకర్మాణం జనస్థానరుహా ద్రుమాః. ౬
సమీక్ష్య సంప్రకమ్పన్తే న ప్రవాతి చ మారుతః,

శిఖిస్రోతా శ్చ తం దృష్ట్వా వీక్షన్తం రక్తలోచనమ్. ౭
స్తిమితం గన్తు మారేభే భయా ద్గోదావరీ నదీ,

రామస్య త్వన్తరం ప్రేప్సు ర్దశగ్రీవ స్తదన్తరే. ౮
ఉపతస్థే చ వైదేహీం భిక్షురూపేణ రావణః,

అభవో్య భవ్యరూపేణ భర్తార మనుశోచతీమ్. ౯
అభ్యవర్తత వైదేహీం చిత్రా మివ శనైశ్చరః,

స పాపో భవ్యరూపేణ తృణైః కూప ఇవావృతః. ౧౦
అతిష్ఠత్ప్రేక్ష్య వైదేహీం రామపత్నీం యశస్వినీమ్,

శుభాం రుచిరదన్తోష్ఠీం పూర్ణ చన్ద్రనిభాననామ్. ౧౧
ఉసీనాం పర్ణశాలాయాం బాష్పశోకాభిపీడితామ్,

దలిగించి యఁంచుకొని యిట్లు సన్న్యాసిరూపంబుదాల్చి సీతాదేవియొద్దకుఁ బోయెను. 3

చంద్రసూర్యులు లేకుండునప్పుడు భయంకరంబగు చీఁకటి సంధ్యం బొందునట్లు మహాబలుఁడగు రావణుఁడు రామలక్ష్మణులు లేకుండుసమయంబున సీతయొదకుఁ బోయెను. ౪

అంత మహాభయంకరమగు నంగారకగ్రహము చంద్రహీనయయియుండు నప్పుడు రోహిణిం జూచునట్లు రావణుఁడు రామలక్ష్మణహీనయయియున్న సీతాదేవిం జూచెను. ౫

భయంకరపరాక్రముఁడును లోకంబుల నళింపజేయువాఁడునగు నా రావణుం జూచి జనస్థానంబునం గల వృక్షంబు లన్నియు గడగడ వడంకినవి. వాయువును వీవఁడయ్యె. ౬

శీఘ్రముగాఁ బ్రవహించునట్టి గోదావరీనదియు నెట్టనికన్నులతోఁ జూచుచున్న యారావణుం జూచి భయంబున సద్దులేకుండునట్లు మెల్లగాఁ బోయెను. ౭

రామునిపక్షంబున నెప్పుడు ఛిద్రంబు సంభవించునని నిరీక్షించుచుండిన రావణుఁడు అదియె యవకాశంబుగాఁ గొని సన్న్యాసిరూపంబున సీతాదేవి సమీపంబునకుఁ బోయెను. ౮

దుర్జనుఁడగు రావణుఁడు సుజనవేషంబు దాల్చి పెనిమిటిని గుఱించి చింతించుచున్న సీతాదేవియొద్దకు చిత్రానక్షత్రమును శనైశ్చరుఁడు పొందునట్లు పోయెను. ౯

పచ్చికలచేఁ గప్పఁబడిన కూపంబుపగిదిఁ బాపిష్ఠుఁడగు నారావణుఁడు పుణ్యవంతునివేషంబు వేసికొని మహాపతివ్రతయు రామభార్యయు నగు సీతాదేవిం జూచుచు నిలుచుండెను. ౧౦

దుష్టాత్ముఁడగు నారావణుఁడు మంగళాంగియు సుందరములగు దంత ములును బెదవులునుగలదియు నిండుచంద్రునివంటి మొగంబుగలదియు ౧౧

స తాం పద్మపలాశాక్షీం పీతకౌశేయవాసినీమ్. ౧౨
అభ్యగచ్ఛత వైదేహీం దుష్టచేతా నిశాచరః,

స మన్మథశరావిష్టో బ్రహ్మఘోష ముదీరయన్. ౧౩
అబ్రవీ త్పుష్కలం వాక్యం రహితే రాక్షసాధిపః,
తా ముత్తమాం స్త్రియం లోకే పద్మహీనా మివ శ్రియమ్. ౧౪
విభూషణమానాం వపుషా రావణః ప్రశశంసహ,

కా త్వం కాఞ్చనవర్ణాభే! పీతకౌశేయవాసిని!. ౧౫
కమలానాం శుభాం మాలాం పద్మినీవ హి బిభ్రతీ,

హ్రీ శ్శ్రీ కీర్తి శ్శుభా లక్ష్మీ రప్సరా వా శుభాననే!. ౧౬
భూతిర్వా త్వం వరారోహే! రతిర్వా స్వైరచారిణీ,

సమా శ్శిఖరిణ స్స్నిగ్ధాః పాణ్డురా దశనా స్తవ. ౧౭
విశాలే విమలే నేత్రే రక్తాన్తే కృష్ణతారకే,

విశాలం జఘనం పీన మూరూ కరికరోపమౌ. ౧౮

ఏతా వుపచితౌ వృత్తౌ సంహతౌ సంప్రవల్గితౌ,
పీనోన్నతముఖౌ కాన్తౌ స్నిగ్ధౌ తాళఫలోపమౌ. ౧౯
మణిప్రవేకాభరణౌ రుచిరౌ తే పయోధరౌ,

దామరపూజేకులవంటి నేత్రంబులు గలదియుఁ బీతాంబరంబు గట్టుకొని యున్నదియుఁ బర్ణశాలయందుఁ గన్నీళ్లుగాఁ రోదనంబు సేయుచుఁ గూర్చుండి యున్నదియుఁ నగు సీతాదేవియొద్దకుఁ బోయెను. ౧౧-౧౨

రాక్షసరాజుఁడగు రావణుఁడు మన్మథపరవశుఁడై వేదంబులం బఠింపుచు నెవ్వరును లేనప్పుడు సీతంజూచి సవినయంబుగా నిట్లని చెప్పెను. ౧౩

రావణుఁడు లోకంబునందంతయు నుత్తమస్త్రీయు రామహీనయగుటం జేసి పద్మహీనయగు లక్ష్మీదేవివైవడి నున్నదియు దేహకాంతిం జేజిల్లు చున్నదియు నగు నాసీతాదేవి నీప్రకారంబునం బ్రశంసించెను. ౧౪

బంగారువంటి దేహవర్ణముగలదానవు. మంచిపసపు పట్టుచీరఁగట్టుకొని యున్నదానవగు చిన్నదానా ! కమలంబులవంటి ముఖమును నేత్రంబులును హస్తంబులును బాదంబులును గలదానవగుటంజేసి కమలమాలికను ధరించియున్న తామరతీఁగవలె నున్నావు. నీ వెవ్వతెవు. ౧౫

మంగళకరమయిన ముఖంబును సుందరమయిన పిఱుందులును గల చిన్నదానా ! నీవు పార్వతివా ? కాంత్యధిష్ఠానదేవతవా ? కీర్త్యధిష్ఠానదేవతవా? లక్ష్మీదేవివా? అప్సరసవా? భూత్యధిష్ఠానదేవతవా? స్వతంత్రయగురతివా? చెప్పుము.

నీదంతములు సమములుగాను సుందరములయిన యగ్రములుగలవిగాను కాంతిగలవిగాను తెల్లనివిగాను నున్నవి. నీనేత్రంబులు విశాలంబులును నిర్మలంబులు గొనల నెఱ్ఱనివియు నల్లనిపాపలుగలవియు నై యున్నవి.

నీజఘనంబు మిక్కిలియు విలాసమయినది. నీతొడలు ఏనుఁగు తొండములుం బోలె నున్నవి. ౧౭

నీస్తనములు ఉన్నతములయి గుండ్రములయి ఱిండొంటితో నంటుకొని మిక్కిలియు బరువుగా నుండుటచేఁ గొంచెము చలించునట్లున్నవై బలిసినవియుఁ గోరఁదగినవియుం స్నిగ్ధంబులును తాలఫలసమానంబులునై మణిమయ హారంబులతో నలంకరింపఁబడి యెంతయు రమణీయంబు లయి యున్నవి. ౧౮

చారుస్మితే! చారుదతి! చారునేత్రే! విలాసిని!. ౨౦
మనో హరసి మే కాన్తే! నదీకూలమివామ్భసా,

కరాన్తమితమధ్యాఽసి సుకేశీ సంహతస్తనీ. ౨౧

నైవ దేవీ న గన్ధర్వీ న యక్షీ న చ కిన్నరీ,
నైవంరూపా మయా నారీ దృష్టపూర్వా మహీతలే. ౨౨

రూప మగ్ర్యం చ లోకేషు సౌకుమార్యం వయ శ్చతే,
ఇహ వాస శ్చ కాన్తారే చిత్త మున్మాదయన్తి మే. ౨౩

సా ప్రతిక్రామ భద్రం తే న త్వం వస్తు మి హార్హసి,
రాక్షసానా మయం వాసో ఘోరాణాం కామరూపిణామ్.౨౪

ప్రాసాదాగ్రాణి రమ్యాణి నగరోపవనాని చ,
సంపన్నాని సుగన్ధీని యుక్తాన్యాచరితుం త్వయా. ౨౫
వరం మాల్యం వరం భోజ్యం వరం వస్త్రం చ శోభనే!,
భర్తారం చ వరం మన్యే త్వద్యుక్త మసితేక్షణే!. ౨౬

కా త్వం భవసి రుద్రాణాం మరుతాం వా వరాననే!,
వసూనాం వా వరారోహే! దేవతా ప్రతిభాసి మే. ౨౭

సుందరమయిన చిరునగవును సుందరములయిన దంతములును సుందరములయిన నేత్రంబులును గలదానవు. విలాసశాలినగు చిన్నదానా! నది ప్రవాహముచేఁ దీరమును హరించునట్లు నీవు సౌందర్యముచే నామనస్సు నాకర్షించుచున్నావు. ౩౦

నీవు పిడికిలియంతటికౌనును సుందరములగు తలవెండ్రుకలుసు ఒండొంటితో నొరసుకొనియున్న కఠినస్తనంబులునుగలిగి యెంతయుఁ మనోహరంబుగానున్నావు. ౩౧

నేను మనుష్యులలోఁగాని దేవతలలోఁగాని గంధర్వులలోఁగాని యక్షులలోఁగాని కిన్నరులలోఁగాని యిట్టి రూపసౌందర్యాదులుగల స్త్రీ నిదివఱకెప్పుడును జూడనేలేదు. ౩౨

లోకంబులం దంతటను దుర్లభంబగు నీరూపంబును సౌకుమార్యంబును నీవయస్సును ఈయడవియందు వాసంబు గావించుటయుఁ జూడఁగా నామనస్సున కెంతయుఁ దుఃఖము గలుగుచున్నది. ౩౩

ఆట్టి సుకుమారాంగి వగు నీ వి ట్లీయడవియం దుండఁదగదు. నీస్థానంబునకుఁ బొమ్ము. ఇది భయంకరాకారులును గామరూపులును నగు రాక్షసులు నివాసము గావించుస్థలము. ౩౪

నీవు సమృద్ధంబులును సుగంధయుక్తంబులును రమణీయంబులునగు ప్రాసాదశిఖరంబులందు నుద్యానవనంబులందును సంచరింపఁదగినదానవు. ౩౫

మంగళరూపిణివి నల్లనికన్నులుగలదానవు నగు సీతాదేవీ! లోకోత్తరమగు నిన్నుఁబొందిన పుష్పమాలికలు భోగ్యద్రవ్యంబులును వస్త్రంబును సరోత్తమములని తలంచెదను. అట్టి నిన్ను భార్యగాఁ బడసిన నీపెనిమిటియుఁ సరోత్తముఁడని తలఁచెదను. ౩౬

సుందరమయిన ముఖముగలదానవు. సుందరములయిన పిఱుఁదులుగలదానవు నగు చిన్నదానా! నిన్నుఁజూడ నాకు నీవు దేవతాస్త్రీవిగాఁ దోఁచుచున్నది. నీవు రుద్రపత్నివా? వాయుపత్నివా? లేక వసుపత్నివా? చెప్పుము.

నేహ గచ్ఛన్తి గన్ధర్వా న దేవా న చ కిన్నరాః,
రాక్షసానా మయం వాసగ కథం ను త్వ మి హాగతా. 29
ఇహ శాఖామృగా సింహా ద్వీపివ్యాఘ్రమృగా స్తథా,
ఋక్షా స్తరక్షవగ కర్కాగ కథం తేభ్యో న బిభ్యసి. 28

మదాన్వితానాం ఘోరాణాం కుఞ్జరాణాం తరస్వినామ్,
కథ మేకా మహారణ్యే న బిభేషి వరాననే!. 30

కాఽసి కస్య కుతశ్చి త్వం కిన్నిమిత్తం చ దణ్డకాన్,
ఏకా చరసి కల్యాణి! ఘోరా న్రాక్షససేవితాన్. 31

ఇతి ప్రశస్తా వైదేహీ రావణేన దురాత్మనా,
ద్విజాతివేషేణ హి తం దృష్ట్వా రావణ మాగతమ్. 32
సర్వై ర్వతిథిసత్కారై ర్గిపూజయామాసమైథిలీ,

ఉపనీయాసనం పూర్వం పాద్యేనాభినిమన్త్ర్య చ. 33
అబ్రవీ త్సిద్ధ మిత్యేవ తదా తం సౌమ్యదర్శనమ్,

ద్విజాతివేషేణ సమీక్ష్య మైథిలీ
సమాగతం పాత్రకుసుమ్భధారిణమ్,
అశక్య ముద్వేష్టు మపాయదర్శనం
న్యమన్త్రయద్బ్రాహ్మణవత్తదాఽజ్ఞినా. 34
ఇయం బృసీ బ్రాహ్మణ! కామ మాస్యతా
మిదంచ పాద్యం ప్రతిగృహ్యతా మితి,

గంధర్వులుగాని దేవతలుగాని కిన్నరులుగాని యిచ్చటికి రారు. ఇది రాక్షసులు నివసించు ప్రదేశము. నీ వెట్లిచ్చటికి వచ్చియున్నావు. అర భయంకరాకారంబులగు కోతులును సింహంబులును జిఱుతపులులును బెద్దపులులును ఎలుగుబంటులును రాపులుగుపక్షులును ఈవనంబునందు సంచరించుచుండును. వానింజూచి యెట్లు భయంబు నొందకున్నావు?. అర్ధ

సుందరముఖంబగు చిన్నదానా! ఇమ్మహారణ్యంబున నీ వొక్కతెవె మదించియున్న భయంకరాకారంబులును బలవంతంబులు నగు నేనుఁగులకు భయపడ కెట్లున్నావు? ౩౦

మంగళరూపిణి వగుచిన్నదానా! నీ వెవ్వతెవు. ఎవ్వరిసంబంధముదానవు? ఎందుండి వచ్చితావు? భయంకరంబును రాక్షసవాసస్థలంబు నగు నీ దండ కారణ్యంబున నొంటిమెయి సంచరించుచున్నా వేల? అని రావణుఁడు సీతాదేవితోఁ జెప్పెను. ౩౧

సీతాదేవి యట్లు దురాత్ముఁడగు రావణునిచేఁ బ్రశంసింపఁబడి బ్రాహ్మణ సన్న్యాసివేషంబుదాల్చి వచ్చిన యా రావణుం గని నిక్కంబుగ సన్న్యాసియె యని భ్రమించి యతని కర్ఘ్యపాద్యాద్యతిథిసత్కారంబులు యథావిధిం గావించెను. ౩౨

ఆసీతాదేవి పీట దెచ్చివేసి రావణునకుఁ బాద్యం బొసంగి యింత సౌమ్యవేషంబు వేసికొనియున్న యారావణుం జూచి "పక్వాన్నంబు సిద్ధం బయ్యె" భుజింపు మని చెప్పెను. ౩౩

సీతాదేవి బ్రాహ్మణసన్న్యాసివేషంబు నొంది కమండలువును ధరించి గాషాయవస్త్రంబు గట్టుకొనివచ్చుటవలన నెంతమాత్రము దుర్జ్ఞుఁడని సంశయింప నలవిగానివాఁడును దుర్జ్ఞంబుసేయుంటకే వచ్చియున్నవాఁడునగు నారావణుని బ్రాహ్మణునింబోలె భుజింపఁ బ్రార్థించెను. ౩౪

బ్రాహ్మణుఁడా! ఇదిగో ఆసనము. కూర్చుండుము. ఇదిగో పాద్య మంగీకరింపుము. నీకొఱకుఁ బక్వము చేయఁబడిన యుత్తమంబగు వన్యపదార్థము

ఇదం చ సిద్ధం వనజాత ముత్తమం
త్వదర్థ మవ్యగ్ర మి హోపభుజ్యతామ్. 34
నిమన్త్ర్యమాణస్య ప్రతిపూర్ణభాషిణీం
నరేన్ద్రపత్నిం ప్రసమీక్ష్య మైథిలీమ్,
ప్రసహ్య తస్యా హరణే ధృతం మన
స్సమర్పయ త్యాత్మవధాయ రావణః. 35
తత స్సువేషం మృగయాగతం పతిం
ప్రతీక్షమాణా సహ లక్ష్మణం తదా,
విపీక్షమాణా హరితం దదర్శ త
న్మహా ద్వనం నైవ తు రామలక్ష్మణౌ. 36

ఇతి శ్రీమదరణ్యకాణ్డే షట్చత్వారింశస్సర్గః.

సప్తచత్వారింశస్సర్గః

రావణేన తు వైదేహీ తథా పృష్టా జిహీర్షతా,
పరివ్రాజకలిఙ్గేన శశంసాత్మాన మఞ్జనా. 1

బ్రాహ్మణ శ్చాతిథి శ్చాయ మనుక్తో హి శపేత మామ్,
ఇతి త్యాత్వా ముహూర్తం తు సీతా వచన మబ్రవీత్. 2

దుహితా జనక స్యాహం మైథిలస్య మహాత్మనః,
సీతా నామ్నాఽస్మి భద్రం తే రామభార్యా ద్విజోత్తమ!. 3
ఉషిత్వా ద్వాదశ సమా ఇక్ష్వాకూణాం నివేశనే,
భుఞ్జానా మానుషా న్భోగాం స్సర్వకామసమృద్ధినీ. 4

లిదిగో భుజింపుము అని సీతాదేవి రావణుం బ్రార్థించెను. 31

రావణుఁడు అట్లు సీతచేఁ బ్రార్థింపఁబడుచున్నవాఁడై కపటములేక నోటినిండుగా మాటలాడుచున్నరామభార్యయగు నాసీతాదేవిం జక్కఁగాఁ జూచి తనచావుకొఱకై ధైర్యంబున బలాత్కారంబున నాబిడ నపహరింవఁ దలంచెను. 32

అంత నప్పు డాసీతాదేవి సుందరాకారుఁడగు వేఱుకుబోయిన తన పెనిమిటిని రాముని లక్ష్మణుని ఎదురుచూచుచు నానావిధంబుల నాదిక్కుఁ బట్టి యెంతచూచినను ఆబిడకు వట్టి యరణ్యమే కానవచ్చెనుగాని రామ లక్ష్మణు లెంతమాత్రము కానరారైరి. 33

ఇది నలువదినూఱవసర్గము.

నలువదియేడవసర్గము

సీతాదేవి యట్లు తన్నుపహరించుటకై సన్న్యాసివేషము వేసికొనివచ్చి యున్న రావణుఁడడుగఁగానే తనవృత్తాంతమంతయు నీప్రకారంబునం జెప్పం బొడంగెను. 1

సీతాదేవి ఈతఁడు బ్రాహ్మణుఁడు అతిథియుఁగావున "నీతఁ డడిగినది చెప్పకుందునేని నన్ను శపించును" అని కొంచెముసే పాలోచించి యంతయు నిట్లని చెప్పెను. 2

బ్రాహ్మణశ్రేష్ఠుఁడా! నీకు మంగళముగలుఁగుగాక నేను మహోత్సుఁడును మిథిలానాయకుఁడు నగు జనకమహారాజు కొమార్తెను. రాముని భార్యను.

నేను వివాహమయిన పిమ్మట నత్తగారింటఁ బండ్రెండుసంవత్సరములు సమస్తకామ్యపదార్థంబులతోను సమృద్ధంగాఁగూడి పెనిమిటితోఁ గూడ నానావిధంబులగు మనుష్యదుర్లభంబులయిన భోగంబు లనుభవించుచుంటిని. 4

తత స్త్రయోదశే వర్షే రాజాఽమన్త్రయత ప్రభుః,
అభిషేచయితుం రామం సమేతో రాజమన్త్రిభిః. ౫

తస్మిం స్సంభ్రియమాణే తు రాఘవ స్యాభిషేచనే,
కైకేయీ నామ భర్తార మార్యా సా యాచతే వరమ్. ౬

ప్రతిగృహ్యా తు కైకేయీ శ్వశురం సుకృతేన మే,
మమ ప్రవ్రాజనం భర్తు ర్భరత స్యాభిషేచనమ్. ౭
డ్వా వయాచత భర్తారం సత్యసన్ధం నృపో త్తమమ్,

నాద్య భోక్ష్యే న చ స్వప్స్యే న పాస్యే చ కథంచన. ౮
ఏష మే జీవిత స్యాన్తో గామో య దభిషిచ్యతే,
ఇతి బ్రువాణాం కైకేయీం శ్వశురో మే స మానదః. ౯
అయాచ తార్థిరన్వర్థై ర్న చ యాచ్ఞాం చకార సా,

మమభర్తా మహాతేజా వయసా పఞ్చవింశకః. ౧౦
అష్టాదశ హి వర్షాణి మమ జన్మని గణ్యతే,
రామేతి ప్రథితో లోకే గుణవాం స్సత్యవాన్ శుచిః. ౧౧
విశాలాక్షో మహాబాహు స్సర్వభూతహితే రతః,

కామా ర్త స్తు మహాతేజా గ పితా దశరథ స్స్వయమ్. ౧౨
కైకేయ్యాః ప్రియకామార్థం తం రామం నాభ్యషేచయత్,

అభిషేకాయ తు పితు స్సమీపం రామ మాగతమ్. ౧౩
కైకేయీ మమ భర్తార మిత్యువాచ ధృతం వచః,

అంతఁ బదుమూఁడవసంవత్సరంబున మా మామ దశరథమహారాజు సామంతరాజులతోను మంత్రులతోనుంగూడ రామునకుఁ బట్టాభిషేకము సేయవలెనని యాలోచించెను. ౫

అట్లు రామునకుఁ బట్టాభిషేకము సేయ నారంభించుకాలంబునందు నాయత్తగా రొకతె కైకేయి యనునాబిడ పెనిమిటి నీప్రకారంబున వరం బడిగెను. ౬

ఆకైకేయి సత్యసంధుఁడును రాజశ్రేష్ఠుఁడు నగు దశరథమహారాజును తాను ము న్నాయనకుఁ గావించియున్న యుపకారముచే స్వాధీనపఱచుకొని నా పెనిమిటియగు రాముని వనంబునకుఁ బంపుట తనకొడుకు భరతునకుఁ బట్టాభిషేకముఁ జేయుఁట యను నీరెండువరముల నడిగెను. ౭

నీ వేమిచేసెదవు నే నింక భోజనముసేయను. నిదురపోవను ? నీళ్లు త్రాగను. రామునకుఁ బట్టాభిషేకము గావింతువేని యిప్పుడే ప్రాణంబుల విడిచెదను. అని కైకేయి దశరథునితోఁ జెప్పెను. ౮

నానావిధబహుమానంబుల నిచ్చునట్టి యాదశరథమహారాజు కైకేయి యాప్రకారమునం జెప్పుటఁజూచి యమూల్యంబులగు నానావిధ ధనంబుల నొసంగి యూరకుండుమని యెంత ప్రార్థించినను ఆబిడ యంగీకరింపదయ్యె. ౯

అప్పుడు మహాపరాక్రమశాలియగు నా పెనిమిటి యిరువదియయిదేండ్లవాఁడు. నేను బుట్టి యప్పటికిఁ బదునెనిమిదేండ్లయినవి. ౧౦

నా పెనిమిటి రాముఁడను పేర లోకంబునఁ బ్రసిద్ధుఁడు. గుణవంతుఁడు సత్యవాది పరిశుద్ధాత్ముఁడు విశాలంబులగు కన్నులుగలవాఁడు ఆజానుబాహుఁడు సర్వభూతంబులకును మేలుసేయువాఁడు. ౧౧

మహాతేజుఁడగు తండ్రి దశరథుఁడును మన్మథబీడితుఁడై కైకేయి మాటకు మాఱుపలుకంజాలక కైకేయికిసంతోషంబుగలుగుటకై యట్టి రాముని నకుఁ బట్టాభిషేకంబు సేయుటను మానెను. ౧౨

కైకేయి పట్టాభిషేకార్థమయియే తండ్రిసమీపంబునకు వచ్చిన నా భర్తను రాముని జూచి ధైర్యంబున నీమాటను జెప్పెను. ౧౩

తవ పిత్రా సమాజ్ఞప్తం మమేదం శృణు రాఘవ!. ౧౨

భరతాయ ప్రదాతవ్య మిదం రాజ్య మకణ్టకమ్,
త్వయా హి ఖలు వస్తవ్యం నవ వర్షాణి పఞ్చ చ. ౧౩
వనే ప్రవ్రజ కాకుత్థ్స! పితరం మోచ యానృతాత్,

తథే త్యుక్త్వా చ తాం రామః కై కేయీ మకుతో భయః.౧౪
చకార తద్వచ స్తస్యా మమ భర్తా దృఢవ్రతః,
దదా న్న ప్రతిగృహ్ణీయా త్సత్యం బ్రూయా న్నచానృతమ్.
ఏత ద్బ్రాహ్మణ! రామస్య ధ్రువం వ్రత మనుత్తమమ్,

తస్య భ్రాతా తు ద్వై మాత్రో లక్ష్మణో నామ వీర్యవాన్.
రామస్య పురుషవ్యాఘ్ర స్సహాయ స్సమరేఽరిహా,

స భ్రాతా లక్ష్మణో నామ ధర్మచారీ దృఢవ్రతః. ౯౯
అన్వగచ్ఛ ద్ధనుష్పాణిః ప్రవ్రజన్తం మయా సహా,
జటీ తాపసరూపేణ మయా సహ సహానుజ. ౨౦
ప్రవిష్టో దణ్డకారణ్యం ధర్మనిత్యో జితేన్ద్రియః,

తే వయం ప్రచ్యుతా రాజ్యా ల్లైకకేయ్యా స్తు కృతే త్రయః.
విచరామ ద్విజశ్రేష్ఠ! వనం గమ్భీరమోజసా.

సమాశ్వస మహాభాగం తు శక్యం వస్తు మిహ త్వయా. ౨౧
ఆగమిష్యతి మే భర్తా వన్య మాదాయ పుష్కలమ్,
రురూన్గోధాన్వరాహాంశ్చ హత్వాఽదాయాఽమిషాన్బహూన్.

రాముఁడా! నీకు నీతండ్రి యీప్రకారంబున నాజ్ఞాపించినాఁడు చెప్పెదను వినుము. ౧౪

శత్రురహితమయిన యీ రాజ్యమును భరతుని కివ్వవలయును.

రాముఁడా! నీవుమాత్రము పదునాలుగుసంవత్సరము లడవిలో వాసము సేయవలయును. కాఁబట్టి శిఖ్రముగాఁ బొమ్ము. నీతండ్రికి అసత్యదోషము తగులకుండునట్లు చేయుము. ౧౫

ఎందును భయపడనినాఁడును దృఢవ్రతుఁడునగు నాభర్త రాముఁడు ఆకైకేయికి అట్లే చేసెదననిచెప్పి యాబిడమాటప్రకారము వనమునకు వచ్చెను.

బ్రాహ్మణుఁడా! రాముఁడు ఒరుల కిచ్చునుగాని ప్రతిగ్రహింపఁడు. సత్యమునే చెప్పునుగాని యబద్ధము నెంతమాత్రమును జెప్పఁడు. ఇది రాముని ముఖ్యవ్రతము దీని నెప్పుడును వదలఁడు. ౧౭

మహాపరాక్రమశాలియు యుద్ధంబున శత్రువధంబుసేయువాఁడును పురుషశ్రేష్ఠుఁడు నగువాఁడును రాముని చవతితల్లికొడుకు లక్ష్మణుఁ డనువాఁడు మాత్రము ఎల్లప్పుడు రామునకు సహాయుఁడుగా నుండును. ౧౮

పరమధార్మికుఁడును దృఢవ్రతుఁడు నగు నాలక్ష్మణుఁడు రాముఁడు నాతోఁగూడ వనంబునకు వచ్చునప్పుడు ధనుర్ధరుఁడై యతనివెంబడి వచ్చెను.

ధర్మమునం దెంతమాత్రము చలనములేనివాఁడును జితేంద్రియుఁడునగు రాముఁడు తాపసవేషంబు ధరించి జటలుదాల్చి నేనును లక్ష్మణుఁడును వెంబడింప నీదండకారణ్యంబునకు వచ్చినాఁడు. ౨౦

బ్రాహ్మణశ్రేష్ఠుఁడా! అట్లు కైకేయి నిమిత్తమయి రాజ్యభ్రష్టులమయిన మేము మువ్వురమును అతిభయంకరంబగు నీయరణ్యంబునఁ బరాక్రమాతిశయంబుచే సంచరించుచున్నాము. ౨౧

కొంచెముసేపు శ్రమము దీర్చుకొనుచు నిచ్చటనుండుము. ఇచ్చట నీకు సుఖముగానుండును. నాభర్త జింకలను ఉడుముల వరాహంబులను వధించి పెక్కుమాంసములను ఇతరవన్యపదార్థంబులనుం దీసికొని శిఘ్రంబుగా వచ్చును. ౨౨

స త్వం నామ చ గోత్ర ఞ్చ కులం చాచక్ష్వ తత్త్వతః,
వికశ్చ దణ్డకారణ్యే కిమర్థం చరసి ద్విజ!. ౨౮

ఏవం బ్రువన్త్యాం సీతాయాం రామపత్న్యాం మహాబలః,
ప్రత్యువాచోత్తరం తీవ్రం రావణో రాక్షసాధిపః. ౨౯

యేన విత్రాసితా లోకా స్సదేవాసురపన్నగాః,
అహన్తురావణో నామ సీతే! రక్షోగణేశ్వరః. ౩౫

త్వాన్తు కాఞ్చనవర్ణాభాం దృష్ట్వా కౌశేయవాసినీమ్,
రతిం స్వకేషు దారేషు నాధిగచ్ఛా మ్యనిన్దితే!. ౩౬

బహ్వీనా ముత్తమస్త్రీణా మాహృతానా మితస్తతః,
సర్వాసామేవ భద్రన్తే మమాగ్రమహిషీ భవ. ౩౭

లఙ్కా నామ సముద్రస్థ మమ మధ్యే మహాపురీ,
సాగరేణ పరిక్షిప్తా నివిష్టా నగమూర్ధని. ౩౮
తత్ర సీతే! మయా సార్ధం వనేషు విహరిష్యసి,
న చాస్యారణ్యవాసస్య స్మృహాయిష్యసి భామిని!. ౩౯

పఞ్చ దాస్య స్సహస్రాణి సర్వాభరణభూషితాః,
సీతే! పరిచరిష్యన్తి భార్యా భవసి మే యది. ౪౦

రావణే నైవ ముక్తా తు కుపితా జనకాత్మజా,
ప్రత్యువాచానవద్యాఙ్గీ తమనా దృత్య రాక్షసమ్. ౪౧

బ్రాహ్మణుఁడా ! ఇఁక నీవును నీపేరును గోత్రంబును జెప్పుము. ఇట్లే కాకిగా నీదండకారణ్యంబున నేల తిరుగుచున్నావు. అని సీతాదేవి రావణునితోఁ జెప్పెను.

అర

రామభార్యయగు సీతాదేవి యీప్రకారంబునం జెప్పఁగా నంత మహాబలుఁడును రాక్షసేశ్వరుఁడు నగు రావణుఁడు భయంకరంబగు నీమాటను బదులు చెప్పెను.

అగి

సీతా ! దేవాసురులు మున్నుగా సమస్తలోకంబులును ఎవ్వనికి భయపడునో అట్టి రాక్షససమూహానాథుఁడగు రావణుఁ డనువాఁడను నేనే ! అఓ

నిందింపఁదగనట్టి సీతా ! బంగారువంటి మేనిచాయతోఁ బట్టువస్త్రము కట్టుకొని తేజరిల్లుచున్న నిన్ను జూచినది మొదలు నా భార్యలయందు నా కెంతమాత్రము ఇచ్ఛ గలుగకున్నది.

అఔ

నీకు మంగళము గలుగుఁగాక. అయ్యేష్ఠలములందుండి తేఁబడిన యుత్తమ స్త్రీలు పెక్కండ్రు న్నారు. వారియందఱిలోను నీవు నాకు మొదటిభార్యవుగా నుండుము.

అఅ

నాకు లంకయను మహాపురియున్నది. అదిచుట్టును సముద్రముచే నావరింపఁబడిసముద్రమధ్యంబునం బర్వతాగ్రంబుపై బ్రతిష్ఠితమయి యున్నది.

సీతా ! ఆ లంకయందు నీవు నాతోఁగూడ నుద్యానవనంబులం గ్రీడించుచుండవచ్చును. అట్టి సుఖంబులకుఁ దగిన నీవు ఈవనములో నింక నెంతమాత్రము ముండవలదు.

౩౦

సీతా ! నీవు నాకు భార్యవగుదువేని సమస్తాభరణభూషితలగు నైదువేల దాసీలు నీ కెల్లప్పుడును బరిచర్య సేయుచుందురు అని రావణుఁడు సీతతోఁ జెప్పెను.

౩౧

అతిసుందరంబులగు నవయవములుగల సీతాదేవి ఈప్రకారంబున రావణుఁడు చెప్పినమాటను విని పరమకుపితయయి యారావణు నెంతమాత్రము సరకుసేయక యిట్లని యుత్తరము చెప్పెను.

౩౨

"మహాగిరి మివాకమ్ప్యం మహేన్ద్రసదృశం పతిమ్,
మహోదధి మి వాక్షోభ్య మహం రామ మనువ్రతా. 33

సర్వలక్షణసమ్పన్నం న్యగ్రోధపరిమణ్డలమ్,
సత్యసన్ధం మహాభాగ మహం రామ మనువ్రతా. 34

మహాబాహుం మహోరస్కం సింహవిక్రాన్తగామినమ్,
నృసింహం సింహసంకాశ మహం రామ మనువ్రతా. 35

పూర్ణచన్ద్రాననం రామం రాజవత్సం జితేన్ద్రియమ్,
పృథుకీర్తిం మహోత్సాన మహం రామ మనువ్రతా. 36

త్వం పున ర్జమ్బుక స్సింహీం మా మిచ్ఛసి సుదుర్లభామ్,
నాహం శక్యా త్వయా స్ప్రష్టుమాదిత్యస్య ప్రభా యథా.

పాదపా న్నాక్షిపా న్నూనం బహూ న్పశ్యసి మన్దభాక్,
రాఘవస్య ప్రియాం భార్యాం యస్త్వమిచ్ఛసి గాహణ!. 37

క్షుధితస్య హి సింహస్య మృగశత్రో స్తరస్వినః,
ఆశీవిషస్య చ ముఖా ద్దంష్ట్రా మాదాతు మిచ్ఛసి. 38

రాముఁడు మహాపర్వతముంబోలె నెట్టివారికిని గదలింప నలవిగాని వాఁడు. మహాసముద్రమువలె నతిగంభీరుఁడు. ఎట్టి కష్టమున కేని కలఁతనొందఁడు. దేవేంద్రునకు సరివచ్చువాఁడు. ఆట్టి నాభర్తయయిన రాముని నే ననువర్తించి యున్నాను. ఇట్టిమాట లాడుచున్నావే నీకు భయములేదా యేమి ?. 33

నేను సమస్తశుభలక్షణములతోనుం గూడినవాఁడును మఱియెట్టునకుఁ గొమ్ములుండునట్లు అనేకబంధువులుగలవాఁడును సత్యసంధుఁడును మహా భాగుఁడునగు రాము ననువర్తించిన దానను. నీయట్టి నీచుని గంటనైనం జూతునా !. 34

నేను మహాబాహుఁడును విశాలవక్షుఁడును సింహంబునకుంబోలె మహాపరాక్రమంబుగలవాఁడగుటచే సగర్వంబుగా నడచువాఁడును బురుష శ్రేష్ఠుఁడును సింహంబువంటివాఁడు నగు రాము ననువర్తించియున్నాను. తప్పుడుమాట లాడకుము. 35

నేను నిండుచందురుంబోలె మొగంబుగలవాఁడును సమస్తలోకంబులను రమింపఁ జేయువాఁడును రాజకుమారుఁడును జితేంద్రియుఁడును మహా యశుఁడును మహాత్ముఁడునగు రాము ననువర్తించినాను. ఇంకవొరులఁ గన్నెత్తి చూతునా ? 36

నీవు నక్కవు అఁడుసింహమును నీకెంతమాత్రము పొందనలవిగానిదాన నగు నన్ను గోరెదవు. సూర్యునికాంతి స్పృశింప నలవిగానట్లు నన్ను స్పృశింప నీకెంతమాత్ర మలవిగాదు. 37

రావణుఁడా ! రాముని ప్రియభార్యనగు నన్నుఁ గోరుచున్నావు. కావున మందభాగ్యుఁడవగు నీవు ఇంక శీఘ్రంబుగ బంగారువృక్షంబుల ననేకంబులం జూఁడగలవు. ఇది నిశ్చయము. (చావు సమీపించినప్పుడు బంగారువృక్షంబు లగపడునని ప్రసిద్ధి.) 38

ఆఁకలిగొన్నదియు బలవంతంబులు నగు సింహసర్పంబుల నోటనుండి కొఱంబెఱుకఁ గోరినట్లు నన్నుఁ గోరుట నీకు మరణము గల్గించును సిద్ధము.

మన్దరం పర్వతశ్రేష్ఠం పాణినా హర్తు మిచ్ఛసి,
కాలకూటం విషం పీత్వా స్వస్తిమా న్గన్తు మిచ్ఛసి. ౨౦

అతీసూచ్యా ప్రమృజసి జిహ్వయా లేఢి చ క్షురమ్,
రాఘవస్య ప్రియాం భార్యాం యోఽధిగన్తుం త్వ మిచ్ఛసి.

అవసజ్య శిలాం కణ్ఠే సముద్రం తర్తు మిచ్ఛసి,
సూర్యా చన్ద్రమసౌ చోభౌ పాణిభ్యాం హర్తు మిచ్ఛసి. ౨౨
యో రామస్య ప్రియాం భార్యాం ప్రధర్షయితు మిచ్ఛసి,
అగ్నిం ప్రజ్వలితం దృష్ట్వా వస్త్రే ణాహర్తు మిచ్ఛసి. ౨౩
కళ్యాణవృత్తాం రామస్య యో భార్యాం హర్తు మిచ్ఛసి,
అయోముఖానాం శూలానా మగ్రే చరితు మిచ్ఛసి. ౨౪
రామస్య సదృశీం భార్యాం యోఽధిగన్తుం త్వ మిచ్ఛసి.

యదన్తరం సింహసృగాలయోర్వనే
యదన్తరం స్థన్దికాసముద్రయోః,
సురాగ్ర్యసౌవీరకయో ర్యదన్తరం
తదన్తరం వై తవ రాఘవస్య చ. ౨౫
యదన్తరం కాఞ్చనసీసలోహయో
ర్యదన్తరం చన్దనవారిపఙ్కయోః,
యదన్తరం హస్తిబిడాలయో ర్వనే
తదన్తరం దాశరథే స్తవైవ చ. ౨౬
యదన్తరం వాయసవైనతేయయో
ర్యదన్తరం ముద్గుమయూరయో రపి,

నీవు పర్వతోత్తమమయిన మందరపర్వతమును చేతం దీసికొనఁగోరు చున్నావు. అది నీకెట్లు సిద్ధించును. మఱియుఁ గాలకూటమును ద్రావి సుఖంబుగా నింటికిఁ బోఁగోరెదవు. కాలకూటంబు ద్రావినట్లు నన్నుఁ గోరుట వలన నీవు ఇంక నిల్లు చూడఁబోవునది లేదు. ఇక్కడనే మరణము నొందుదువు.

నీవు రాముని ప్రియభార్యనగు నన్ను బొందఁగోరుటవలన సూదితోఁ గన్ను తుడుచుకొనుటవలనఁ గన్ను నఱించునట్లు కత్తి నాలుక నాకుటవలన నాలుక చెడునట్లు నాశంబు నొందుదువు. ౪౧

నీవు రాముని ప్రియభార్యనగు నన్ను ధర్షింపఁగోరుటవలన మెడకు తాయి గట్టుకొని సముద్రంబు దాఁటఁగోరినవాఁడ వగు చున్నావు. చంద్ర సూర్యుల నిద్దఱను జేతులఁ బట్టుకొనంగూడఁ బ్రయత్నింతువు. ౪౨

నీవుమహాపతివ్రతను రాముని ప్రియభార్య నగు నన్ను హరింపఁగోరుటం జూడఁగా మండుచున్న నిప్పును గుడ్డలోఁ గట్టుకొనిపోఁ గోరినట్లున్నది. ౪౩

నీవు రాముని ప్రియభార్యనగు నన్నుఁ బొందఁగోరుటం జూడఁగా ఊకుక్కశూలంబుల సమూహాముపై నడవఁ గోరినట్లున్నది. అది యెట్లపాయ కరమో నన్నుఁ గోరుటయు నట్లని తలంపుము. ౪౪

సింహమునకును నక్కకును ఎంతభేదమున్నదో చిన్నచెలమకును సముద్ర మునకును ఎంతభేదమున్నదో ఉత్తమమయిన మధ్యమునకును కడుగునీళ్లకును ఎంతభేదమున్నదో రామునకును నీకును అంతభేద మున్నది. ౪౫

బంగారమునకును సీసమునకును ఎంతభేదమున్నదో చందనపుముద్దకును బురదకును ఎంతభేదమున్నదో ఏనుంగునకును పిల్లికిని ఎంతభేదమున్నదో రామునకును నీకును అంతభేదం బున్నది. ౪౬

కాకికిని గరుత్మంతునకును ఎంతభేదమున్నదో నీరుకాకికిని నెమలికిని ఎంతభేమున్నదో గ్రద్దకును హంసకును ఎంతభేదమున్నదో నీకును రామునకును

యదన్తరం సారసగృధ్రయో ర్వనే
తదన్తరం దాశరథే స్తవైవ చ. ౨౩

తస్మిం స్తథాస్రాక్షసమప్రభావే
రామే స్థితే కార్ముకబాణపాణౌ
హృతాఽపి తేఽహం న జరాం గమిష్యే
వజ్రం యథా మణికయాఽవగీర్ణమ్. ౨౫

ఇతీవ తద్వాక్య మదుష్టభావా
సుదుష్ట ముక్త్వా రజనీచరం తమ్,
గాత్రప్రకమ్పవ్యథితా బభూవ
వాతోద్ధతా సా కదలీవ తన్వీ. ౨౬

తాం వేపమానా ముపలభ్య సీతాం
స రావణో మృత్యుసమప్రభావః,
కులం బలం నామ చ కర్మ చ స్వం
సమాచచక్షే భయకారణార్థమ్. ౨౯

ఇతి శ్రీమదరణ్యకాణ్డే సప్తచత్వారింశస్సర్గః.

అష్టచత్వారింశస్సర్గః

ఏవం బ్రువన్తాం సీతాయాం సంరబ్ధః పరుషం వచః,
లలాటే భ్రుకటీం కృత్వా రావణః ప్రత్యువాచ హ. ౧

భ్రీతా వైశ్రవణ స్యాహం సాపత్నో ఽపి వరవర్ణిని!,
రావణో నామ భద్రన్తే దశగ్రీవః ప్రతాపవాన్. ౨

యస్య దేవా స్సగన్ధర్వాః పిశాచపతగోరగాః,
విద్రవన్తి భయా ద్భీతా మృత్యో రివ సదా ప్రజాః. ౩

అంతభేదం బున్నది. ౪౭

దేవేంద్రసమప్రభావుఁడగు రాముఁడు ధనుర్బాణధరుఁడై నిలిచి యుండఁగా నీవు నన్నుపహరించినను ఈఁగె వజ్రముపలుకు మ్రింగినచో నది దానికి జీర్ణముగానట్లు నీకు నేను స్వాధీనఁగాను మఱి నీకు మరణమె గల్గింతును. అని సీతాదేవి రావణునితోఁ జెప్పెను. ౪౯

పరిశుద్ధహృదయయగు నాసీతాదేవి యీప్రకారంబున నతిధైర్యముగా నారావణాసురునితోఁ జెప్పి యంత భయంబున గాలిచేఁ గదలింపఁబడిన యరటిచెట్టుకైవడి గడగడవడంకసాగెను. ౫౯

మృత్యువునకుంబోలె మహాప్రభావంబుగల యారావణుఁడు అట్లు సీతాదేవి భయంబున వడంకుటఁజూచి మఱియు భయంబుగలిగించుటకై తన కులంబును బలంబును బేరును దాను గావించినమహాకార్యంబులను జెప్పెను.

ఇది నలువదియేడవసర్గము.

నలువదియెనిమిదవసర్గము

సీతాదేవి చెప్పినమాటను విని రావణుఁడు కుపితుఁడై నొసట బొమముడిపాటు గదురఁ పరుషవచనంబున నిట్లని బదులుచెప్పెను. ౧

ఉత్తమస్త్రీవగు సీతా! నేను కుబేరునితమ్ముఁడను. అతని చవితిథిల్లికొడుకును. నాపేరు రావణుఁడందురు. పదితలలుగలవాఁడను. మహాపరాక్రమశాలిని.

మృత్యువునుజూచి ప్రజలు భయపడి పాఱిపోవునట్లు దేవతలును గంధర్వులను బిశాచములును బక్షులును సర్పములును నాభయంబున ఉన్నచోట నిలువక పాఱిపోవుచుందురు. ౩

యేన వైశ్రవణో రాజా ద్వైమాత్రః కారణాన్తరే,
ద్వన్ద్వ మాసాదితః శ్రోథా ద్రణే విక్రమ్య నిర్జితః. ౬
యద్భయా ర్తః పరిత్యజ్య స్వమధిష్ఠాన మృద్ధిమత్,
కైలాసం పర్వతశ్రేష్ఠ మధ్యాస్తే నరవాహనః. ౯

యస్య తత్పుష్పకం నామ విమానం కామగం శుభమ్,
వీర్యాదేవా ర్జితం భద్రే! యేన యామి విహాయసమ్. ౬

మమ సంజాతరోషస్య ముఖం దృష్ట్వైవ మైథిలి!,
విద్రవన్తి పరిత్రస్తా స్సురా శ్శక్రపురోగమాః. ౭
యత్ర తిష్ఠామ్యహం తత్ర మారుతో వాతి శఙ్కితః,
తీవ్రాంశు శ్శిశిరాంశు శ్చ భయా త్సంపద్యతే రవిః. ౮

నిష్కమ్పపత్రా స్తరవో నద్యశ్చ స్తిమితోదకాః,
భవన్తి యత్ర యత్రాహం తిష్ఠామి విచరామి చ. ౯

మమ పారే సముద్రస్య లఙ్కా నామ పురీ శుభా,
సంపూర్ణా రాక్షసై ర్ఘోరై ర్రక్షద్భి స్స్వామరావతీ. ౧౦

ప్రాకారేణ పరిక్షిప్తా పాణ్డురేణ విరాజతా,
హేమకక్ష్యా పురీ రమ్యా వైడూర్యమయతోరణా. ౧౧

హస్త్యశ్వరథసంబాధా తూర్యనాదవినాదితా,
సర్వకాలఫలై ర్వృక్షై స్సంకులోద్యాననోభితా. ౧౨

మున్ను ఒక కారణంబున నాయన్నకు బేరునకును నాకును మహాయుద్ధము గలిగినప్పుడు నేను బరాక్రమంబున నతని జయించియుంన్నాను. ౪

కుబేరుఁడు నాభయంబువలననే సమృద్ధంబగు తనపట్టణమును లంకను విడిచి కైలాసపర్వతంబు శివస్థానంబు కావున నే నచ్చటఁ దొందరచేయనని యప్పర్వతోత్తమంబుపై నున్నాఁడు ౫

మంగళరూపిణి వగుసీతా! ఇప్పుడు నేను దేని నారోహించి యాకాశంబున సంచరించుచున్నానో కామగమనంబగు నాపుష్పకవిమానంబు ఆ కుబేరునియొద్దనుండి పరాక్రమబలంబునఁ నేను బెఱుకుకొన్నదే. ౬

ఇంద్రుఁడు మొదలగుదేవతలందఱు నేను కోపమునొందియుండునప్పుడు నామొగంబుఁజూచిరేని తత్క్షణంబున భయంబుచేఁ బరుగెత్తుదురు. ౭

నే నెచ్చటనుందునో అచ్చట నంతయు వాయువు భయంబున అనుకూలుఁడై వీచును. వేడికిరణములుగల సూర్యుఁడు భయంబునఁ జల్లనికిరణంబులు గలవాఁ డగును. ౮

నే నెచ్చటెచ్చట నిలుచుందునో ఎచ్చటెచ్చట సంచరించుచుందునో అచ్చటంతయు వృక్షంబుల పత్రములుగూడఁ జలింపవు. నదులు ప్రవహింపక నిశ్చలజలంబు లయియె యుండును. ౯

ఇంద్రున కమరావతీపట్టణ ముండునట్లు నాకు సముద్ర దక్షిణతీరంబునందు భయంకరాకారులగు రాక్షసులతోనిండిన లంకయనెడు మహాపట్టణము గలదు. ౧౦

ఆలంకాపురికిఁ జుట్టును తెల్లనిగొప్పప్రాకారంబును, అందు మేడలు బంగారముతోఁ గట్టఁబడియుండును. పురద్వారంబులు వైడూర్యమణిమయంబులయియుండును. ౧౧

ఆలంక యేనుఁగులచేతను గుఱ్ఱములచేతను రథములచేతను నిండినదై యెల్లప్పుడును వాద్యధ్వనులతోఁగూడి సమస్తకాలంబులందును ఫలించునట్టి వృక్షములతోనిండిన యుద్యానవనంబులతో నొప్పుచుండును. ౧౨

తత్ర త్వం వసతీ సీతే! రాజపుత్త్రి! మయా సహా,
నస్మరిష్యసి నారీణాం మానుషీణాం మనస్వినీ. ౧౩

భుఞ్జానామానుషా న్భోగా న్దివ్యాం శ్చ వరవర్ణిని!,
న స్మరిష్యసి రామస్య మానుషస్య గతాయుషః. ౧౪

స్థాపయిత్వా ప్రియం పుత్త్రం రాజ్యే దశరథేన యః,
మన్దవీర్య స్సుతో జ్యేష్ఠస్తతః ప్రస్థాపితో హ్యాయమ్. ౧౫

తేన కిం భ్రష్టరాజ్యేన రామేణ గతచేతసా,
కరిష్యసి విశాలాక్షి! తాపసేన తపస్వినా. ౧౬

సర్వరాక్షసభర్త్తారం కామాత్స్వయ మి హాగతమ్,
న మన్మథశరావిష్టం ప్రత్యాఖ్యాతుం త్వ మర్హ్హసి. ౧౭

ప్రత్యాఖ్యాయ హి మాం భీరు! పరితాపం గమిష్యసి,
చరణేనాభిహత్యేవ పురూరవస మూర్వ్వశీ. ౧౮

అఙ్గుళ్యా న సమో రామో మమ యుద్ధే స మానుషః,
తవ భాగ్యేన సంప్రాప్తం భజస్వ వరవర్ణిని!. ౧౯

ఏవ ముక్తా తు వై దేహీ క్రుద్ధా సంరక్తలోచనా,
అబ్రవీ త్పరుషం వాక్యం రహితే రాక్షసాధిపమ్. ౨౦

మంచి మనస్సుగలదానవు రాచకొమార్తెవు నగుసీతా! ఆలంకాపురి యందు నీవు నాతోఁగూడ విహరింపుచుందువేని యామనుష్యస్త్రీల నెంత మాత్రము స్మరింపకుందువు. ౧౩

ఉత్తమస్త్రీవగు సీతా! అచ్చట నీవు నాతోఁగూడ మనుష్యలోకంబు నందలి భోగంబులను దేవలోకంబునందలి భోగంబులను అనుభవించుచు మనుష్యుండును ఆసన్నమరణుఁడునగు రాము నెంతమాత్రము స్మరింపవు. ౧౪

దశరథమహారాజు తనప్రియపుత్రుఁడగు భరతుని రాజ్యంబున నుంచి రాముఁడు జ్యేష్ఠపుత్రుఁడయినను బరాక్రమ హీనుఁడగుటచే గదా యరణ్యంబునకుఁ బంపినాఁడు. ఆట్టి రాముని ఏల యూరక పొగడెదవు. ౧౫

విశాలములగు కన్నులుగల సీతా! అట్లు పరాక్రమహీనుఁడును రాజ్యభ్రష్టుఁడును బుద్ధిహీనుఁడును దాపసుఁడగుటచే శౌర్యంబులేనివాఁడును శోచనీయుండు నగు రాముని బెట్టుకొని నీవేమి చేయఁగలవు! ౧౬

సమస్తరాక్షసేశ్వరుఁడనగు నేను నేనైయే కామావేశంబున నీయొద్దకు వచ్చి మన్మథశరపీడితుఁడనై నిన్ను వేఁడుకొనుచుండునప్పుడు నీవు నన్నుఁ దిరస్కరింపఁదగదు. ౧౭

భయముగలదానా! ఒకవేళ రామభయంబున నన్నిప్పుడు నీవు తిరస్కరించినను ఊర్వశి మొదటఁ జరణపతితుఁడగు పురూరవస్సును గాలందన్ని యావల నతనిం బొందఁ బరితపించినట్లు నీవు అట్టి మహాస్నేహంబుఁ జెఱుపుకొంటినే యని పశ్చాత్తాపంబు నొందఁగలవు. ౧౮

ఉత్తమస్త్రీవగుసీతా! మనుష్యుఁడగు రాముఁడు యుద్ధంబున నాయొక్కవ్రేలికి సరిచాలఁడు. నీవు అతనికి భయపడవలదు. నేను నీభాగ్యవశంబున నీయొద్దకువచ్చి నిన్ను వేఁడుచున్నాను. నన్నుఁ బొందుము. అని రావణుఁడు సీతతోఁ జెప్పెను. ౧౯

సీతాదేవి రావణుఁడు చెప్పినమాటను విని కోపంబునొంది కన్నుల నెట్టి దనంబుగదుర విజనప్రదేశంబున రాక్షసరాజుఁడగు రావణుం జూచి పరుష వచనంబున నిట్లనియె. ౨౦

కథం వైశ్రవణం దేవం సర్వభూతనమస్కృతమ్,
భ్రాతరం వ్యపదిశ్య త్వ మశుభం కర్తు మిచ్ఛసి. ౨౧
అవశ్యం వినశిష్యన్తి సర్వే రావణ! రాక్షసాః,
యేషాం త్వం కర్కశో రాజా దుర్బుద్ధి రజితేన్ద్రియః. ౨౨

అపహృత్య శచీం భార్యాం శక్ర మిన్ద్రస్య జీవితుమ్,
న చ రామస్య భార్యాం మా మపనీయా స్తి జీవితమ్. ౨౩

జీవే చ్చిరం వజ్రధరస్య హస్తా
చ్ఛచీం ప్రధృష్యాప్రతిరూపరూపామ్,
న మాదృశీం రాక్షస! దూషయిత్వా
పీతామృతస్యాపి తవా స్తి మోక్షః. ౨౪

ఇతిశ్రీమదరణ్యకాణ్డేఽష్టచత్వారింశస్సర్గః.

ఏకోనపఞ్చాశస్సర్గః

సీతాయా వచనం శ్రుత్వా దశగ్రీవః ప్రతాపవాన్,
హస్తే హస్తం సమాహత్య చకార సుమహా ద్వ్యపుః. ౧

స మైథిలీం పున ర్వాక్యం బభాషే చ తతో భృశమ్,
నోన్మత్తయా శ్రుతౌ మన్యే మమ వీర్యపరాక్రమౌ. ౨

ఉద్వాహేయం భుజాభ్యాం తు మేదినీ మమ్బరే స్థితః,
ఆపిబేయం సముద్రం చ హన్యాం మృత్యుం రణే స్థితః. ౩

:వు సమస్తభూతనమస్కృతుఁడును ఋణ్యాత్ముఁడ నగు కుబేరుఁడు నా కన్నయని చెప్పుకొనుచు నిట్టిపాపము చేయఁబూనితివేమి ? ౩౧

రాక్షసులకు రాజయిన నీ విట్లు క్రూరుఁడవుగాను దురాత్ముఁడవుగాను ఇంద్రియలోలుఁడవుగా నున్నావు గావున రాక్షసులందఱు తప్పక నాశంబు నొందుదురు. ౩౨

ఇంద్రునిభార్యను శచీదేవి నపహరించియయినను బ్రాణముతో నుండ వచ్చునుగాని రాముని భార్యనగు నన్నపహరించిమాత్రము ఎంతయుఁజీవింప నలవి గాదు. ౩౩

వజ్రాయుధంబుదాల్చియుండు దేవేంద్రుని యెదుటఁ బరమసౌందర్య శాలినియగు శచీదేవి నవమానించియైనను బ్రతుకవచ్చునుఁగాని నాయట్టి దాని నవమానించి నీవు అమృతంబు ద్రావినను బ్రాణముతో నుండఁజాలవు. అని సీతాదేవి రావణునితోఁ జెప్పెను. ౩౪

ఇది నలువదియొనిమిదవసర్గము.

నలువదితొమ్మిదవసర్గము

మహాపరాక్రమశాలియగు రావణుఁడు సీతాదేవి చెప్పిన మాటను విని కోపంబున చేయిమోద చేయిగొట్టి భయంకరాకారంబగు రూపముఁ దాల్చెను. ౧

ఆరావణుఁ డంత మఱల సీతాదేవిం జూచి మఱియుఁ గఠినంబుగా నిట్లని చెప్పెను.

నీవు పిచ్చిదానవుగా నున్నావు. నా బలపరాక్రమములను నేను మున్ను చెప్పినప్పుడు నీవు వినవే లేదని తలంచెదను. ౨

నేను ఆకాశంబున నిలిచి రెండుచేతులచే నీభూమినంతయు నెత్తుదును. సముద్రం బంతయుఁ ద్రావివేయుదును. యుద్ధంబున మృత్యువునుం గూడ వధించిపుత్తును. ౩

అర్కం రున్ధ్యాం శరై స్తీక్ష్ణై ర్విభిన్ద్యాం హి మహీతలమ్,
కామరూపిణ మున్మత్తే! పశ్య మాం కామదం పతిమ్. ౪

ఏవ ముక్తవత స్తస్యసూర్యకల్పే శిఖిప్రభే,
క్రుద్ధస్య హరిపర్యన్తే రక్తే నేత్రే బభూవతుః. ౫

సద్య స్సౌమ్యం పరిత్యజ్య భిక్షురూపం స రావణః,
స్వం రూపం కాలరూపాభం భజే వైశ్రవణానుజః. ౬

సంరక్తనయన శ్శ్రీమాం స్తప్తకాఞ్చనకుణ్డలః,
క్రోధేన మహతాఽఽవిష్టో నీలజీమూతసన్నిభః. ౭

దశాస్యః కార్ముకీ బాణీ బభూవ క్షణదాచరః,

స పరివ్రాజకచ్ఛద్మ మహాకాయో విహాయ తత్. ౮
ప్రతిపద్య స్వకం రూపం రావణో రాక్షసాధిపః,
సంరక్తనయనః క్రోధా జ్జీమూతనిచయప్రభః. ౯
రక్తామ్బరధర స్తస్థౌ స్త్రీరత్నం ప్రేక్ష్య మైథిలీం,
స తామసితకేశాన్తాం భాస్కరస్యప్రభా మివ. ౧౦
వసనాభరణోపేతాం మైథిలీం రావణోఽబ్రవీత్,

త్రిషు లోకేషు విఖ్యాతం యది భర్తార మిచ్ఛసి. ౧౧
మామాశ్రయ వరారోహే! తవాహం సదృశః పతిః.

మాం భజస్వ చిరాయ త్వ మహం శ్లాఘ్యః ప్రియ స్తవ. ౧౨

తీక్ష్ణబాణంబుల సూర్యు నడ్డగింతును. భూమినంతయుం భేదింతును. పిచ్చిదానా! నాసంగతి నీకుఁ దెలియలేదు. కామరూపిని. కోరినవారినెల్ల నొసంగువాఁడను. నీకుఁ దగినపెనిమిటినగు నారూపంబుఁ జూడుము అని రావణుఁడు సీతతోఁ జెప్పెను. ౪

ఇట్లు చెప్పుచున్న క్రుద్ధుఁడగు నారావణునియొక్క సూర్యాగ్ని సమానములును గొనలఁ బింగళవర్ణములునగు నేత్రంబులు మిక్కిలియుం నెట్టిని వయ్యెను. ౫

కుబేరునితమ్ముఁడగు నారావణుఁడంత నాక్షణమె సౌమ్యంబును బూజనీయంబు నగు నాసన్న్యాసిరూపంబు విడిచి యమునిరూపమువలె నతిభయంకరంబగు తనరూపము ధరించెను. ౬

రావణుఁడు పరమకుపితుఁడై కన్నుల నెట్టఁదనంబుగదుర నపుడు ఆ భిక్షురూపంబు విడిచి శ్రీమంతుఁడును మంచిబంగారుపోఁగులు గలవాఁడును నీలమేఘవర్ణుండును బదితలలుగలవాఁడును ధనుర్బాణంబులుగలవాఁడునై పొడ సూపెను. ౭

మహాకాయుఁడును రాక్షసేశ్వరుఁడునగు నారావణుఁడు ఆసన్న్యాసి రూపమును విడిచి నిజరూపంబుఁ దాల్చి కోపంబునఁ గన్నుల నెట్టఁదనంబు గదుర మేఘసమానవర్ణుఁడై రక్తవస్త్రధరుండై యుత్తమస్త్రీయగు సీతాదేవిం జూచుచు నిలుచుండెను. ౮-౯

ఆరావణుఁడు నల్లనివెండ్రుకల కొనలుగలదియు సూర్యకాంతివలెఁ దేఱిచూడ నలవిగాకున్నదియు మంచివస్త్రంబును ఆభరణంబులను ధరించి యున్నదియు నగు నాసీతాదేవిం జూచి యిట్లనియె. ౧౧

సుందరమయిన పిఱుఁదులుగల సీతా! మూల్లోకంబులయందును బ్రసిద్ధిగాంచిన పెనిమిటి కావలెనని కోరెదవేని నన్నాశ్రయింపుము. నీకు సరియయిన పెనిమిటిని నేను.

మంగళరూపిణివగుసీతా! బహుకాలమునకు నీకుఁ దగినశ్లాఘ్యుభర్తను

నైవ చాహం క్వచిద్భద్రే! కరిష్యే తవ విప్రియమ్,

త్యజ్యతాం మానుషో భావో మయి భావనః ప్రణీయతామ్.౧౩
రాజ్యాచ్చ్యుతమసిద్ధార్థం రామం పరిమితాయుషమ్,
కైర్గుణైరనురక్తాఽసి మూఢే! పణ్డితమానిని!. ౧౪
యః స్త్రియా వచనా ద్రాజ్యం విహాయ ససుహృజ్జనమ్,
అస్మిన్వ్యళానుచరితే వనే వసతి దుర్మతిః. ౧౫

ఇత్యుక్త్వా మైథిలీం వాక్యం ప్రియార్హాం ప్రియవాదినీం,
అభిగమ్య సుదుష్టాత్మా రాక్షసః కామమోహితః, ౧౬

జగ్రాహ రావణ స్సీతాం బుధః ఖే రోహిణీమివ,
వామేన సీతాం పద్మాక్షీం మూర్ధజేషు కరేణ సః. ౧౭
ఊరోస్తు దక్షిణే నైవ పరిజగ్రాహ పాణినా,
తం దృష్ట్వా మృత్యుసంకాశం తీక్ష్ణదంష్ట్రం మహాభుజమ్. ౧౮
ప్రాద్రవన్గిరిసఙ్కాశం భయార్తా వనదేవతాః,
స చ మాయామయో దివ్యః ఖరయుక్తః ఖరస్వనః. ౧౯
ప్రత్యదృశ్యత హేమాఙ్గో రావణస్య మహారథః,

తత స్తాం పరుషైర్వాక్యైర్భర్త్సయన్ స మహాస్వనః. ౨౦
అఙ్కే నాదాయ వైదేహీం రథ మారోపయ త్తదా,
సా గృహీతా విచుక్రోశ రావణేన యశస్వినీ. ౨౧
రామేతి సీతా దుఃఖార్తా రామం దూరగతం వనే,

నేను దొరికితిని. కావున నన్నాశ్రయింపుము. నేను నీ కెప్పుడును ఏవిధ మయిన యపకారమును జేయను. ౧౨

నీవు మనుష్యునిపై మనస్సు విడిచి నాపై మనసు నుంచుము. ౧౩

సీతా ! నీకేమియుఁ దెలియకున్నను పండితురాల వని యహంకారము మాత్రముగలదు. స్త్రీమాట వినియకంటకంబగు రాజ్యమును బంధువులను విడిచి క్రూరమృగసేవితం బగు నీ యరణ్యంబున నున్నాఁడే. యిట్టి దుర్బుద్ధియు రాజ్యభ్రష్టుఁడును ఏకార్యముఁ దెలియనివాఁడును ఆసన్నమరణుఁడునగు రాముని యందు ఏగుణములు చూచి నీ వతనిపై ననురాగము నొందియున్నావు. అని రావణుఁడు సీతతోఁ జెప్పెను. ౧౪-౧౫

దుష్టాత్ముఁడగు రావణుఁడు ప్రియవచనంబులకే దగినదియు నొకప్పుడేని యెరులంజూచి యప్రియంబు లాడనిదియునగు సీతం జూచి యట్టి క్రూరవచనంబులాడి ఆకాశంబున బుధుఁడు రోహిణిం బట్టునట్లు సీతం బట్టుకొనెను. ౧౬

ఆరావణుఁడు శాపభయంబున సీతాదేవిదేహము తనచేయి దగులకుండు నట్లు వామహస్తంబున వెండ్రుకలను గుడిచేతం దొడలను బట్టుకొనెను. ౧౭

వనదేవతలందఱు ఆ సీతాదేవి నెత్తుకొనుచున్న మృత్యువుంబోలె భయంకరాకారుఁడును పర్వతాకారుఁడును దీక్ష్ణదంష్ట్రుఁడును మహాబాహుఁడు నగు నారావణుంజూచి భయంబునం బరుగెత్తిరి. ౧౮

మాయచే నింతవఱకుఁ బ్రచ్ఛన్నమయియుండిన, దివ్యంబును గాడిదలు పూన్చినదియు మహాధ్వనిగలదియు బంగారుచక్రములుగలదియు నగు నా రావణుని మహారథము నప్పుడు పొడసూపెను. ౧౯

మహాధ్వనియగు నారావణుఁడంతఁ బరుషవచనంబుల నాసీతను బెద రించుచు ఎత్తి తనరథముపైఁ గూర్చుండఁబెట్టెను. ౨౦

మహాపతివ్రతయగు నాసీత అట్లు రావణునిచే గ్రహింపఁబడినదై యరణ్యంబునందు దూరమునన్న రాముని బేరొక్కని యెంతయు విల పించెను. ౨౧

తా మకామాం స కామార్తః పన్న గేన్ద్రివధూ మివ. 11
వివేష్టమానామాదాయ ఉత్పపాతాథ రావణః,

తత స్సా రాక్షసేన్ద్రేణ హ్రియమాణా విహాయసా. 13
భృశం చుక్రోశ మత్తేవ భ్రాన్తచిత్తా యథాఽఽతురా,

హా లక్ష్మణ! మహాబాహో! గురుచిత్తప్రసాదక!. 14
హ్రియమాణాం న జానీషే రక్షసా మామమర్షిణా,

జీవితం సుఖ మర్థాం శ్చ ధర్మ హేతోఃపరిత్యజన్. 15
హ్రియమాణా మధర్మేణ మాం రాఘవ! న పశ్యసి,

నను నామావినీతానాం వినేతాఽసి పర న్తప!. 16
కథ మేవంవిధం పాపం న త్వం శాసి హి రావణమ్,
నను సదోఽవినీతస్య దృశ్యతే కర్మణః ఫలమ్. 17
కాలోఽప్యజ్ఞోభవత్యత్ర సస్యానా మివ పక్తయే,

స కర్మ కృతవానేతత్కాలోపహతచేతనః. 18
జీవితా న్తకరం ఘోరం రామా ద్వ్యసన మాప్నుహి,
హన్తేదానీం సకామాఽస్తు కైకేయీ సహ బాన్ధవైః. 19
హ్రియే యధర్మకామస్య ధర్మపత్నీ మయశస్వినః,

ఆమన్త్రయే జనస్థానే కర్ణికారాం స్తుపుష్పితాన్. 30
శీఘ్రం రామాయ శంసధ్వం సీతాం హరతి రావణః,

కామార్తుఁడగు నారావణుఁడు తనతోఁగూడవచ్చుట కెంతమాత్రము నిచ్చలేనిదియు నాగకన్యకవలెఁ బొరలాడుచున్నదియు నగు నాసీతాదేవిం దీసికొని యంత నాకాశంబున కుద్గమించెను. ౭౮

అంత నాసీతాదేవి యట్లు రాక్షసరాజుఁడగు రావణునిచే నాకాశమార్గంబునం గొనిపోఁబడుచు నైపునొందినదివలె మోహమునొందినదివలెఁ బరమదుఃఖితయయి యఱచెను. ౭౯

అయ్యో ! అన్నమనస్సున కెప్పుడును సంతోషంబుగలుగఁజేయువాఁడవు మహాబాహుఁడవు నగు లక్ష్మణుఁడా ! కుపితుఁడగు నీరాక్షసుఁడు నన్నిప్పుడు అపహరించుకొనిపోవుచున్నాఁడనుట నీకుఁ దెలియదుగదా ! ౮౦

రాముఁడా ధర్మమునిమిత్తమయి ప్రాణంబును సుఖంబును ధనంబులును అన్నిటిని విడుచునట్టి మహానుభావుఁడవు నీవుగూడ అధర్మంబున నన్నీ రావణుఁడపహరించుకొని పోవుటఁ జూడకున్నావుగదా ! ౮౧

శత్రువుల వధించునట్టి రాముఁడా ! నీవు దుష్టుల నందఱను శిక్షించువాఁడవే. ఇట్టి పరమదుష్టుఁడగు నీరావణుని శిక్షింపకున్నా వేల ? ౮౨

ఓయి ! దుష్టకార్యముచేసినట్టయినదానికి ఫలము తక్షణమే యనుభవమునకువచ్చును. పైరుపండుటకుఁ గాలము సహాయపడునట్లు దీనికిం గాలమె సహాయపడును. ౮౩

అట్లు నీవు కాలవశంగతుఁడవై యిట్టికార్యము గావించినావు. కావున నీవు భయంకరంబగు నాపదంబొంది రాముని చేతనే వధింపఁబడుదువుగాక. ౮౪

ధర్మకాముఁడును గీర్తిమంతుఁడు నగురాముని ధర్మపత్నినగు నన్ను రాక్షసుఁ డపహరించుకొని పోవుచున్నాఁడు. కావున ఇప్పుడు నైకేయియు ఆబిడకుఁ గావలసినవారలును దమమనోరథం బీడేఱినది కాఁబట్టి సంతోషంబు నొందుదురుగాక. ౮౫

జనస్థానంబునందుఁ బుష్పితంబులయియుండు కర్ణికారవృక్షములారా ! మిమ్ముఁ బిలిచి వేఁడుకొనెదను. 'రావణుఁడు సీత నపహరించుకొని పోవుచున్నాఁడని శీఘ్రంబున రామునకుఁ జెప్పుఁడు. ౮౬

మాల్యవన్తం శిఖరిణం వన్దే ప్రస్రవణం గిరిమ్. 30
క్షిప్రం రామాయ శంస త్వం సీతాం హరతి రావణః,

హంసకారణ్డవాకీర్ణాం వన్దే గోదావరీం నదీమ్. 31
క్షిప్రం రామాయ శంస త్వం సీతాం హరతి రావణః,

వైదేహాని చ యా న్యస్తాన్యనే వివిధపాదపే. 33
నమస్కరోమ్యహం తేభ్యో భర్తు శ్శంసత మాం హృతామ్,

యానికానిచిదప్యత్ర సత్త్వాని నివస న్తీహ. 34
సర్వాణి శరణం యామి మృగపక్షిగణా నపి,
ప్రియమాణాం ప్రియాం భర్తుః ప్రాణేభ్యోఽపి గరీయసీమ్.
వివశాఽపహృతా సీతా రావణేనేతి శంసత,

విదిత్వా మాం మహాబాహు రముం క్రాపి మహాబలః. 35
ఆనేష్యతి పరాక్రమ్య వైవస్వతహృతా మపి,

సా తదా కరుణా వాచో విలప న్తీ సుదుఃఖితా. 32
వనస్పతిగతం గృధ్రం దదర్శాఽయతలోచనా,

సా త ముద్వీక్ష్య సుశ్రోణీ రావణస్య వశం గతా. 37
సమాక్రన్ద దభయపరా దుఃఖోపహతయా గిరా,

జటాయో! పశ్య మా మార్య! హ్రియమాణా మనాథవత్.
అనేన రాక్షసేన్ద్రేణ కరుణం పాపకర్మణా,

ప్రస్రవణపర్వతమా ! పుష్పములుగలవాఁడవును మంచిశిఖరములుగల వాఁడవు నగు నీకు నమస్కరించెదను. నీవు రావణుఁడు సీతాదేవి నపహరించు కొనిపోవుచున్నాఁడని శీఘ్రంబున రామునకుఁ జెప్పుము. 30

మధురంబుగాఁగూయు హంససారసపక్షులతో నొప్పుచున్న గోదావరీ నదీ ! నీకు నమస్కరించెదను. నీవు రావణుఁడు సీతను అపహరించుకొనిపోవు చున్నాఁడని శీఘ్రంబుగా రామునకుఁ జెప్పుము. 31

నానావిధములగు వృక్షములుగల యీ వనమునం దుండు దేవతల కందఱకు నమస్కరించెదను. వారలైనను నన్ను రాక్షసుఁ డపహరించినాఁడని నా పెనిమిటికిఁ జెప్పుదురుగాక. 32

ఈ వనంబునందు నివసించుజంతువులలో మృగపక్షులు మొదలుగాఁ గలవాని నన్నిఁటిని శరణుపొందెదను. 33

మీరలు రామునొద్దకుఁబోయి నీకుఁబ్రాణంబులకన్నఁ బ్రియంరాలగు నీభార్య సీత పరవశురాలయి రావణునిచే నపహరింపఁబడినదని రామునకుఁ జెప్పుఁడు. 34

మహాబాహుఁడును మహాబలుఁడు నగురాముఁడు నేనున్నస్థలముఁ దెలియనేని నేను స్వర్గముననున్నను యమలోకంబుననున్నను బరాక్రమ బలంబున నన్నుఁ దెచ్చుకొనును. అని సీతాదేవి యఱచినది. 35

అప్పుడు విశాలంబులగు నేత్రంబులుగల యా సీతాదేవి పరమదుఃఖిత యయి వినువారికిఁగూడ దుఃఖంబు గలుగునట్లు రోదనంబుసేయుచు వృక్ష గతుఁడై యున్న జటాయువుం జూచెను. 36

అట్లు రావణవశంగతయయియున్న సుందరములగు పిఱుఁదులుగల యా సీతాదేవి ఆ జటాయంవుఁ జూచి భయదుఃఖంబులు మనంబునఁ బెనంగొన నీప్రకారంబున నఱచెను. 37

పూజ్యుఁడవగుజటాయువా! పాపిష్ఠుఁడగు నీరాక్షసరాజు రావణుఁడు నన్ను దిక్కులేనిదానింబోలె నపహరించుకొని పోవుచున్నాఁడు చూడుము.

నైష వారయితుం శక్నస్తవ క్రూరో నిశాచరః. ౧౦
సత్త్వవా ఞ్ఛీతకాశీ చ సాయుధ శ్చైవ దుర్మతిః,
రామాయ తు యథాతత్త్వం జటాయో! హరణం మమ. ౧౧
లక్ష్మణాయ చ తత్సర్వ మాఖ్యాతవ్యమశేషతః. ౧౧౫

ఇతి శ్రీమదరణ్యకాణ్డ ఏకోనపఞ్చాశస్సర్గః.

పఞ్చాశస్సర్గః

తం శబ్ద మవసుప్తస్తు జటాయు రథ శుశ్రువే,
నిరీక్ష్య రావణం క్షిప్రం వైదేహీం చ దదర్శ'సః. ౧
తతః పర్వతకూటాభ స్తీక్ష్ణతుణ్డః ఖగోత్తమః,
వనస్పతిగత శ్శ్రీమా న్వ్యక్తజవర శుభాం గిరమ్. ౨

దశగ్రీవ! స్థితో ధర్మే పురాణే సత్యసంశ్రయః,
జటాయు ర్నామ నామ్నాఽహం గృధ్రరాజో మహాబలః. 3

రాజా సర్వస్య లోకస్య మహేన్ద్రవరుణోపమః,
లోకానాం చ హితే యుక్తో రామో దశరథాత్మజః. ౪

తస్యైషా లోకనాథస్య ధర్మపత్నీ యశస్వినీ,
సీతానామ వరారోహా యాం త్వం హర్తు మిహేచ్ఛసి. ౫
కథం రాజా స్థితో ధర్మే పరదారా న్పరామృశేత్,
రక్షణీయా విశేషేణ రాజదారా మహాబల!. ౬

ఈ రాక్షసుఁడు బలవంతుఁడు జయశీలుఁడు నాయుధధరుఁడును గ్రూరుఁడును గావున నీ కితని నెదిరింప నలవిగాదు. ౪౦

జటాయువా! అందువలన నీవు రావణుఁడు నన్నుపహరించిన సమాచారమునంతయు యథార్థముగా నిశ్శేషముగా రామునకును లక్ష్మణునకును జెప్పుము. అని సీత జటాయువుతోఁ జెప్పెను. ౪౧

ఇది నలువదితొమ్మిదవసర్గము.

వేఁబదియవసర్గము

అంతఁ జెట్టుమీఁదఁ నిద్రించుచుండిన జటాయువు ఆశబ్దమును విని మేల్కొని రావణుని సీతాదేవినిం జూచెను. ౧

అంతఁ బర్వతశిఖరాకారుఁడును దీప్తవాసుఁడును శ్రీమంతుఁడునగు నాజటాయువు చెట్టుమీఁదనుండియె రావణుం జూచి మంగళకరంబగు నీమాటం జెప్పెను. ౨

రావణుఁడా! నేను ధర్మంబు దప్పనివాఁడను సత్యవాదిని. నాపేరు జటాయువందురు. గృధ్రరాజుఁడను మహాబలశాలిని. నేను చెప్పుమాటను వినుము. ౩

దశరథమహారాజకుమారుఁడగు రాముఁడు సమస్తలోకంబునకును ప్రభువు. దేవేంద్రవరుణులకు సమానుండు. సమస్తలోకంబులకు హితంబు సేయువాఁడు. ౪

ఈ సీతాదేవి లోకనాథుండగు నారాముని ధర్మపత్ని మహాపతివ్రత. ఆబిడను నీవు అపహరించుట ఎంతమాత్రము తగదు. ౫

మహాబలుఁడవగు రావణుఁడా! ధర్మంబు నవలంబించియున్న నీయట్టి రాజు పరస్త్రీలం బాఁకవచ్చునా? అందును విశేషించి రాజస్త్రీల నేమఱక రక్షింపవలెను. ౬

నివర్తయ మతిం నీచాం పరదారాభిమర్శనాత్,
న తత్సమాచరే ద్ధీరో య త్పరోఽస్య విగర్హయేత్. ౬

యథాఽఽత్మన స్తథాఽన్యేషాం దారా రక్ష్యా విపశ్చితా,
ధర్మమర్థం చ కామం చ శిష్టా శ్శాస్త్రేష్వనాగతమ్. ౭
వ్యవస్యన్తి న రాజానో ధర్మం పౌల స్త్యనన్దన!,

రాజా ధర్మస్య కామస్య ద్రవ్యాణాం చో త్తమోనిధిః. ౮
ధర్మశ్శుభం వా పాపం వా రాజమూలం ప్రవర్తతే,

పాపస్వభావ శ్చపలః కథం త్వం రక్షసాం వర!. ౯౦
ఐశ్వర్య మభిసంప్రాప్తో విమాన మివ దుష్కృతిః,

కామం స్వభావో యో యస్య న శక్యః పరిమార్జితుమ్. ౯౧
న హి దుష్టాత్మనా మార్య మావసత్యాలయే చిరమ్,

విషయే వా పురే వా తే యదా రామో మహాబలః, ౯౨
నాపరాధ్యతి ధర్మాత్మా కథం తస్యాపరాధ్యసి,

యది శూర్పణఖా హేతో ర్జనస్థాన గతః ఖరః. ౯౩
అతివృత్తో హతః పూర్వం రామే ణాక్లిష్టకర్మణా,
అత్ర బూహి యథాతత్త్వం కో రామస్య వ్యతిక్రమః. ౯౪
యస్య త్వం లోకనాథస్య భార్యాం హృత్వా గమిష్యసి,

నీచమయిన యీపరదారాభిమర్శనబుద్ధిని వదలుము. పండితుఁడగువాఁడు తా నేకార్యముచేసిన నితరులు దన్ను నిందింతురో ఆకార్యము నెంతమాత్రము చేయఁగూడదు. ౭

ఎట్లు తనభార్యను బరపురుషసంబంధము గలుగకుండునట్లు తాను రక్షించుకొనునో అట్లు ఇతరభార్యలనుగూడ రక్షింపవలెను.

రావణుఁడా! శిష్టులగురాజులు శాస్త్రనిషిద్ధమయిన ధర్మమునుగాని యర్థమునుగాని కామమునుగాని యెంతమాత్రము కోరరు. కావున నీవు ధర్మంబు దప్పకుము. ౯

రాజు ధర్మమునకును గామమునకును అర్థమునకును మూలము. రాజు ధర్మము నాచరించిన జనులును ధర్మము నాచరింతురు. రాజు పాపము నాచరించిన జనులును బాపము నాచరింతురు. కావున రాజవగు నీవు ధర్మము దప్పరాదు. ౯

రాక్షసశ్రేష్ఠుఁడవగు రావణుఁడా! పాపస్వభావుఁడవు విషయలోలుఁడవు నగు నీకు పాపిష్ఠునకు దేవవిమానము లబ్ధమయినట్లు ఈ యైశ్వర్య మెట్లు లబ్ధమయినది? ఇంక శీఘ్రమున నశింపఁగలదు. ౧౦

వారివారిస్వభావమును బోఁగొట్టుట కెంతమాత్రము శక్యముకాదు; అయితే దుష్టాత్ములయింట నైశ్వర్యము చిరకాల ముండఁజాలదు. శీఘ్రముగనే నశించును. ౧౧

మహాబలశాలియు ధర్మాత్ముఁడునగు రాముఁడు నీరాజ్యంబునందుఁగాని పట్టణమునందుఁగాని యేవిధమయిన యపరాధమును జేయకుండునప్పుడు నీవేల యతని కపరాధము గావించెదవు? ౧౨

ఎవ్వరికిని దుఃఖముగలిగింపని రాముఁడు మున్ను శూర్పణఖనిమిత్తమయి యధిక ప్రసంగము గావించిన ఖరుని వధించినాఁడు. అందుకు నేను రాముని భార్య నపహరించుకొని పోయెద నని చెప్పుదువు కాఁబోలు; ఈ విషయమునందు రాముని తప్పేమియున్నది. నీవు యథార్థముగాఁ జెప్పుము.

క్షిప్రం విసృజ వై దేహీం మా త్వా ఘోరేణ చక్షుషా. ౧౫
దహే ద్దహనభూతేన వృత్ర మిన్ద్రోశని ర్యథా,

సర్ప మాశీవిషం బద్ధ్వా వస్త్రాన్తే నావబుధ్యసే. ౧౬

గ్రీవాయాం ప్రతిముక్తం చ కాలపాశం న పశ్యసి,

స భార స్సైన్య! భర్తవ్యో యో నరం నావసాదయేత్. ౧౭
తదన్నమపి భోక్తవ్యం జీర్యతే య దనామయమ్,

య త్కృత్వా న భవే ద్ధర్మో న కీర్తి ర్న యశో భువి. ౧౮
శరీరస్య భవే ద్ధేతోః క స్తత్కర్మ సమాచరేత్,
షష్టి ర్వర్ష సహస్రాణి మమ జాతస్య రావణ!. ౧౯
పితృపై తామహం రాజ్యం యథావదనుతిష్ఠతః,
వృద్ధోఽహం త్వం యువా ధన్వీ సశరః కవచీ రథీ. ౨౦
తథాఽప్యాదాయ వై దేహీం కుశలీ న గమిష్యసి,

న శక్త స్త్వం బలా ద్ధర్తుం వై దేహీం మమ పశ్యతః. ౨౧
హేతుభి ర్న్యాయసంసిద్ధై ర్ధర్మివాం వేదశ్రుతి మివ,
యుధ్యస్వ యది శూరోఽసి ముహూర్తం తిష్ఠ రావణ!. ౨౨
శయిష్యసే హతో భూమౌ యథా పూర్వం ఖర స్తథా,
అసకృత్సంయుగే యేన నిహతా దైత్యదానవాః ౨౩
నచిరాచ్చీరవాసా స్త్వాం రామో యుధి వధిష్యతి,
కిన్తు శక్యం మయా కర్తుం గతే దూరం నృపాత్మజే. ౨౪
క్షిప్రం త్వం నశ్యసే నీచ! తదో ర్భితో న సంశయః,

సీతాదేవిని శిక్షింపుము; లేనియెడఁ గోపముతోఁగూడిన భయంకరాకారంబగు రామునినేత్రము నిప్పులుగ్రక్కుచు నింద్రుని వజ్రాయుధము వృత్రుని వధించినట్లు నిన్ను దహింపఁగలదు. ౧౫

మహావిషం బగు సర్పమును గొంగునం గట్టుకొని యేమియుఁ దెలియ కున్నావు. ౧౬

నీకంఠమునకుఁ బ్రాణహారంబగు కాలపాశంబు తగులుకొని యుండుటను గూడఁ జూచుకొనకున్నావు.

సౌమ్యుఁడా! దేని మోసిన మనిషికి నుపాధి గలుగదో ఆబరువును మోయవలయును. ఏది రోగమేమియుఁ గలిగింపక సుఖముగా జీర్ణమగునో ఆయన్నమును భుజింపవలయును. ఆలోచించుము. ౧౭

దేనిచేసినచో ధర్మముగాని కీర్తిగాని గలుగదో దేహమునకు దుఃఖము మాత్రము గలుగునో అట్టి కార్యము నెవ్వఁడు సేయును? ౧౮

రావణుఁడా! నేనుబుట్టి నాపితృపైతామహమయిన గృధ్రరాజ్యంబుఁ గ్రమంబుగఁ బరిపాలించుచు నిప్పటికి అఱువదివేలయేండ్లు గడపినాను. ౧౯

నేను ముసలివాఁడను నిరాయుధుఁడను. నీవు యౌవనవంతుఁడవు ధనుర్బాణంబులు దాల్చి కవచంబుదొడుగుకొని రథగతుఁడవైయున్నావు. అట్లయినను నిన్ను సీతం దీసికొని క్షేమంబుగఁ బోనివ్వను. ౨౦

తర్కముతోఁగూడినకారణముచే వేదము ఖండింప నలవిగానట్లు నేను జూచుచుండఁగా సీతాదేవిఁ గొనిపోవ నీకెంతమాత్ర మలవిగాదు. ౨౧

రావణుఁడా! శూరుఁడవగుదువేని కొంచెముసేపు నిలిచి యుద్ధము సేయుము. మున్ను ఖరుఁడువలె నీవును హతుఁడవై నేలంబరుండి యుందువు.

ఎవ్వఁడును యుద్ధంబునఁబలుమాఱు దైత్యదానవులం జంపినాఁడో ఆ వల్కలధరుఁడగు రాముఁడు శిక్షింబుననే నిన్ను యుద్ధంబున వధించిపుచ్చును.

నీచుఁడా! రామలక్ష్మణులు బహుదూరము పోయియున్నారు. నేను వారలను శిక్షింపుగాఁ బిలుచుకొని రాఁజాలనని నీవు వారలభయంబున శిక్షింపుమన వారల కంటంబడక పోవలెనని పోవుచున్నావు. సాహసము లేదు. ౨౨

న హి మే జీవమానస్య నయిష్యసి శుభా మిమామ్. ౨౫
సీతాం కమలపత్రాక్షీం రామస్య మహిషీం ప్రియామ్,

అవశ్యం తు మయా కార్యం ప్రియం తస్య మహాత్మనః. ౨౬
జీవితేనాపి రామస్య తథా దశరథస్య చ,

తిష్ఠ తిష్ఠ దశగ్రీవ! ముహూర్తం పశ్య రావణ!. ౨౭
యుద్ధాతిథ్యంప్రదాస్యామి యావత్ప్రాణం నిశాచర!,
వృన్తా దివ ఫలం త్వాం తు పాతయేయం రథోత్తమాత్. ౨౮

ఇతి శ్రీమదరణ్యకాండే పఞ్చాశస్సర్గః

ఏకపఞ్చాశస్సర్గః

ఇత్యుక్తస్య యథాన్యాయం రావణస్య జటాయుషా,
క్రుద్ధస్యాగ్నినిభా స్సర్వా రేజు ర్వింశతిదృష్టయః. ౧
సంరక్తనయనః కోపా త్తప్తకాఞ్చనకుణ్డలః,
రాక్షసేన్ద్రోఽభిదుద్రావ పతగేన్ద్రి మమర్షణః. ౨

స సంప్రహార స్తుములస్తయో స్తస్మి న్మహావనే,
బభూవ వాతోద్ధతయో ర్మేఘయో ర్గగనే యథా. ౩

తదబ్భూవాద్భుతం యుద్ధం గృధ్రరాక్షసయో స్తథా,
సపక్షయో ర్మాల్యవతో ర్మహాపర్వతయో రివ. ౪
తతో నాళీకనారాచై స్తీక్ష్ణాగ్రై శ్చ వికర్ణిభిః,
అభ్యవర్ష న్మహాఘోరై ర్గృధ్రరాజం మహాబలః. ౫

నేను బ్రతికియుండునంతవఱకు నీవు తామరపూఱేకులవంటి విశాల నేత్రములుగలదియు రామునిప్రియభార్యయు మంగళరూపిణియునగు నీ సీతా దేవిం గొనిపోఁజాలవు. ౫౫

నే నవశ్యము ప్రాణమువిడిచియయినను మహోత్సుడగు రామునకును ఆతని తండ్రియు నా స్నేహితుఁడు నగు దశరథునకును బ్రియము సేయ వలయును. ౫౬

రావణుఁడా ! నిలునిలు. కొంచెము సేపు చూడుము. నా బలముకొలఁది యుద్ధముగావించెదను. నిన్నే మొ యూరకపోనివ్వను. ౫౭

తొడిమనుండి ఫలమును బడఁద్రోయునట్లు నిన్ను రథంబుననుండి నేలం బడఁద్రోసెదను. అని జటాయువు రావణునితోఁ జెప్పెను. ౫౮

ఇది యేఁబదియవసర్గము.

ఏఁబదియొకటవసర్గము

ఇట్లు జటాయువు న్యాయము నవలంబించి చెప్పఁగానే రావణుఁడు ఇరువదికన్నుల నిప్పులురాలఁ బరమకుపితుఁ డయ్యెను. ౧

మంచి బంగారుపోగులు ధరించి యున్న రాక్షసరాజు రావణుఁడు కుపితుఁడై కోపంబునఁ గన్నుల నెఱ్ఱిదనంబు గదురఁ బక్షిరాజుఁడగు జటాయువుపై కడచెను. ౨

ఆకాశంబున మేఘుంబులు వాతోద్ధతంబులయి యొండొంటిం దాఁకునట్లు అమ్మహావనంబునందు ఆరావణజటాయువులు ఒండొరులం దాఁకి తుములంబుగాఁ బోరిరి. ౩

అప్పుడు మాల్యవంతములను పేరుగలపర్వతములు రెండును ఱెక్కల నొంది పోరునట్లు ఆ జటాయురావణులు ఆశ్చర్యకరంబుగాఁ బోరిరి. ౪

అంత మహాబలుఁ డగు రావణుఁడు గృధ్రరాజుఁడగు జటాయువుపై తీక్ష్ణంబులును మహాభయంకరములు నగు నానావిధబాణంబులం బ్రయోగించెను. ౫

సతాని శరజాలాని గృధ్రరాజ పత్రరథేశ్వరః,
జటాయుః ప్రతిజగ్రాహ రావణాస్త్రాణి సంయుగే. ౬
తస్య తీక్ష్ణనఖాభ్యాం తు చరణాభ్యాం మహాబలః,
చకార బహుధా గాత్రే వ్రణా న్పతగసత్తమః. ౭
అథ క్రోధాద్దశగ్రీవో జగ్రాహ దశ మార్గణాన్,
మృత్యుదణ్డనిభా న్ఘోరా ఞ్ఛత్రుమర్దనకాఙ్క్షయా. ౮
సప్తభి ర్బాణైర్మహావీర్యః పూర్ణము క్తైరజిహ్మగైః,
బిభేద నిశితై స్తీక్ష్ణై ర్గృధ్రం ఘోరై శ్శిలీముఖైః. ౯

స రాక్షసరథేపశ్య ఞ్జానకీం బాష్పలోచనామ్,
అచిన్తయిత్వా తా న్బాణా న్రాక్షసం సమభిద్రవత్. ౧౦
తతోఽస్య సశరం చాపం ముక్తామణివిభూషితమ్,
చరణాభ్యాం మహాతేజా బభఞ్జ పతగేశ్వరః. ౧౧
తతోఽన్య ద్ధను రాదాయ రావణః క్రోధమూర్ఛితః,
వవర్ష శరవర్షాణి శతశోఽథ సహస్రశః. ౧౨
శరై రావారిత స్తస్య సంయుగే పతగేశ్వరః,
కులాయ ముపసంప్రాప్తః పక్షీవ ప్రబభౌ తదా. ౧౩

స తాని శరవర్షాణి పక్షాభ్యాం చ విధూయ చ,
చరణాభ్యాం మహాతేజా బభఞ్జాస్య మహా ద్ధనుః. ౧౪
తచ్చాగ్నిసదృశం దీప్తం రావణస్య శరావరమ్.
పక్షాభ్యాం స మహావీర్యో వ్యాధునో త్పతగేశ్వరః. ౧౫

కాఞ్చనోరశ్ఛదా న్దివ్యా న్విశాచవదనా న్ఖరాన్,
తా ం శ్చాస్య జవసంపన్నా ఞ్జఘాన సమరే బలీ. ౧౬

పక్షిరాజుఁడగుజటాయువు రావణుఁడు ప్రయోగించిన యాబాణం బుల నన్నింటిని సరకుసేయక సహించెను. ౬

మహాబలుఁడగు నాజటాయువు కఱకుగోళ్లుగల చరణములతో గీఱి ఆరావణుని దేహమంతయుఁ బెక్కుప్రణములు గావించెను. ౭

అంత రావణుఁడు కోపంబునొంది జటాయువును నొప్పించు తలంపున భయంకరంబులగు కాలదండములవంటి పదిబాణముల నెత్తెను. ౮

మహాపరాక్రమశాలియగు నారావణుఁడు చక్కఁగా సానబెట్టఁబడి మిక్కిలియుఁ దీక్ష్ణములయియుండు నాబాణంబుల నాకర్ణాంతము నాకర్షించి జటాయువుపై నేసెను. ౯

ఆజటాయువు నొచ్చియు రావణునిరశంబునఁ గన్నీళ్ళుగార్చుచున్న సీతాదేవింజూచి యాబాణంబుల సరకుసేయక మఱల రావణునిపై కడరెను.

అంత మహాబలుఁడగు జటాయువు రావణుని ముక్తామణిభూషితంబును బాణసహితంబునగు ధనుస్సును గాళ్లచే విఱిచివేసెను. ౧౧

అంత రావణుఁడు పరమకుపితుఁడై మఱియొకధనుస్సును దీసికొని జటాయువుమీఁద నూఱునూఱు వేనవేలుగాను బాణంబులు గురిపించెను. ౧౨

అప్పుడు యుద్ధంబున జటాయువు రావణప్రయుక్తంబులగు బాణం బులచేఁ గప్పఁబడి వానినడుమ నున్నవాఁడై గూటిలోనుండుపక్షివలె నొప్పెను. ౧౩

మహాతేజుఁడగు జటాయువు ఆబాణంబుల నన్నియు ఱెక్కలచేఁ దట్టివేసి పాదములచే నారావణుని మహాధనుస్సును ద్రుంచెను. ౧౪

మహాపరాక్రమశాలియగు నాజటాయువు నిప్పువలె వెలుంగుచుండు నట్టి యారావణుని కవచంబును ఱెక్కలచే భిన్నమయి యెగరిపోవునట్లు గావించెను. ౧౫

బలవంతుఁడగు జటాయువు యుద్ధంబున బంగారుకవచంబులు వేసిన దియు దివ్యంబులును బిశాచముఖంబులునగు నారావణుని ఖరంబులనుఁగూడ వధించెను. ౧౬

వరం త్రివేణుసంపన్నం కామగం పావకార్చిషమ్,
మణిహేమవిచిత్రాఙ్గం బభఞ్జ చ మహారథమ్. ౧౬

పూర్ణచన్ద్రప్రతీకాశం ఛత్రం చ వ్యజనై స్సహ,
పాతయామాస వేగేన గ్రాహిభీ రాక్షసై స్సహ. ౧౭
సారథేశ్చాస్య వేగేన తుణ్డే నైవ మహా చ్ఛిరః,
పున ర్వ్యపాహర చ్ఛీఘ్రమా న్నష్టీరాజో మహాబలః. ౧౮

స భగ్నధన్వా విరథో హతాశ్వో హతసారథిః,
అఙ్కే నాదాయ వైదేహీం పపాత భువి రావణః. ౧౯
దృష్ట్వా నిపతితం భూమౌ రావణం భగ్నవాహనమ్,
సాధుసాధ్వితి భూతాని గృధ్రరాజ మపూజయన్. ౨౦
పరిశ్రాన్తం తు తం దృష్ట్వా జరయా పక్షియూథపమ్,
ఉత్పపాత పునర్హృష్టో మైథిలీం గృహ్య రావణః. ౨౧

తం ప్రహృష్టం నిధాయాఙ్కే గచ్ఛన్తం జనకాత్మజామ్,
గృధ్రరాజ స్సముత్పత్య సమభిద్రుత్య రావణమ్. ౨౨
సమావార్య మహాతేజా జటాయు రిద మబ్రవీత్,
వజ్రసంస్పర్శబాణస్య భార్యాం రామస్య రావణ!. ౨౩
అల్పబుద్ధే! హరస్యేనాం వధాయ ఖలు రక్షసామ్,

సమిత్రబన్ధు స్సామాత్య స్సబల స్సపరిచ్ఛదః. ౨౪
విషపానం పిబస్యేత త్పిపాసిత ఇవోదకమ్,

ఉత్తమంబును దృఢమయిన నొగతోఁగూడినదియుఁ గామగమనం
బును అగ్నివలె వెలుఁగుచున్నదియు బంగారుచేతను రత్నములచేత నలంకరింపఁ
బడిన చక్రములుగలదియు నగు నతని మహారథంబునుగూడ జటాయువు
విఱిచెను. ౧౬

ఆ జటాయువు నిండుచంద్రునింబోలునట్టి శ్వేతచ్ఛత్రంబును వింజామ
రలను వానింబట్టుకొనియుండిన రాక్షసులనుం బడవేసెను. ౧౭

శ్రీమంతుఁడును మహాబలశాలియు నగు నాజటాయువు అంత నూర
కుండక వేగంబున నారావణుని సారథియొక్క భయంకరమయిన శిరస్సును
ముక్కుతోఁ ద్రుంచివేసెను. ౧౮

ఆరావణుఁడు భగ్నధనుష్కుఁడై విరథుఁడై చంపఁబడిన గుఱ్ఱములును
సారథియునుగలవాఁడై సీతాదేవిని చంకనెత్తుకొని నేలకు దుమికెను. ౧౯

రావణుఁడు విరథుఁడై నేలపై నుండుటను జూచి సమస్తభూతంబు
లును జటాయంవుం బూజించిరి. ౨౦

అంత పక్షిరాజుఁడగు జటాయువు ముసలితనంబున నలసియుండుటం
జూచి సంతోషంబున రావణుఁడు మఱల సీతాదేవి నెత్తుకొని ఆకాశంబున
కుద్గమించెను. ౨౧

మహాతేజుఁడగు జటాయువు అట్లు రావణుఁడు తన్ను సరకుసేయక
సంతోషంబున సీతను చంకనెత్తుకొని పోవుచుండుటనుజూచి ఎగిరి రావణుఁ
డఱుముకొనిపోయి యతని నడ్డగించి యతనితో నిట్లని చెప్పెను. ౨౨

అల్పబుద్ధివగురావణుఁడా ! నీవు రాక్షసవధార్థమయియే వజ్రసమాన
ములగు బాణములుగల రాముని భార్యను అపహరించుకొని పోవుచున్నావు
గదా ! ౨౩

నీవు దప్పిగొన్నవాఁడు జలమును ద్రాగునట్లు సీతాహరణరూపమగు నీ
విషమును త్రాగుచున్నావు; ఇది నీకుమాత్రమేగాదు, నీ స్నేహితులకును
బంధువులకును మంత్రులకును సైన్యమునకును బరివారములకును ఆదివఱకును
నాశము గలిగించును. ౨౪

అనుబన్ధ మజానన్తః కర్మణా మవిచక్షణాః. 28
శిష్ట మేవ వినశ్యన్తి యథా త్వం వినశిష్యసి,
బద్ధస్త్వం కాలపాశేన క్వ గత స్తస్య మోక్ష్యసే. 29
వధాయ బడిశం గృహ్య సామిషం జలజో యథా,
న హి జాతు దురాధర్షా కాకుత్స్థా తవ రావణ!. 30
ధర్షణం చాశ్రమస్థస్య ఋషిమిష్యేతే తు రాఘవౌ,
యథా త్వయా కృతం కర్మ భీరుణా లోకగర్హితమ్. 31
తస్కరాచరితో మార్గో నైష వీరనిషేవితః,
యుధ్యస్వ యది శూరోఽసి ముహూర్తం తిష్ఠ రావణ!. 32
శయిష్యసే హతో భూమౌ యథా భ్రాతా ఖర స్తథా,
పరేతకాలే పురుషో య త్కర్మ ప్రతిపద్యతే. 33
వినాశాయాత్మనోఽధర్మం ప్రతిపన్నోఽసి కర్మ తత్,

పాపానుబన్ధో వై యస్య కర్మణః కర్మ కోను తత్. 34
కుర్వీత లోకాధిపతి స్స్వయంభూ ర్భగవా నపి,

ఏవ ముక్త్వా శుభం వాక్యం జటాయు స్తస్య రక్షసః. 35
నిపపాత భృశం పృష్ఠే దశగ్రీవస్య వీర్యవాన్,
తం గృహీత్వా నఖై స్తీక్ష్ణై ర్విరరాద సమన్తతః. 36
అధిరూఢో గజారోహో యథా స్థా ద్దుష్టవారణమ్,

విరరాద నఖై రస్య తుణ్డం పృష్ఠే సమర్పయన్. 37

మూఢులగువారలు తాము చేయుకార్యములఫలముఁ దెలుసుకొనని వారలయి నీయట్లు శిక్షింబున వినాశంబు నొందుదురు. ౨౬

నీవు కాలపాశముచే వధమునకు బద్ధుఁడ వయియుఁన్నావు. మాంసము గ్రుచ్చివేసిన గాలమును మ్రింగిన మత్స్యముకైవడి నీవెందుఁబోయినను అది నిన్ను వదలదు. ౨౭

రావణుఁడా! దుర్ధర్షులగు రామలక్ష్మణులు నీ విప్పుడు గావించిన మహాపరాధమును ఎంతమాత్రమును క్షమింపరు. ని న్నవశ్యము వధింతురు. ౨౮

నీ విప్పుడు పిఱికివై ఎవరులేనప్పుడు లోకనిందితమగు నీకార్యము చేసినావే ఇది దొంగలుచేయుపని. వీరు లెంతమాత్రము ఇట్లుచేయరు. ౨౯

రావణుఁడా! నీవు శూరుఁడ వగుదువేని రామలక్ష్మణులు వచ్చువఱకుఁ గొంచెముసేపు నిలిచియుండి యుద్ధముగావింపుము. అప్పుడు నీతమ్ముఁడు ఖరుని యట్లు నిహతుఁడవై నేలమీఁద శయనింతువు. ౩౦

మృత్యుసమయమువచ్చినప్పుడు పురుషుఁడు తనవినాశంబునకై ఎట్టి యధర్మంబు గావించునో నీ విప్పుడాయధర్మముఁ జేసినావు. నీకు మరణము సిద్ధము. ౩౧

ఏకార్యము పాపముగలిగించునో ఆకార్యమును సమస్తలోకాధీశ్వరుఁడును భగవంతుఁడునగు బ్రహ్మదేవుఁడు గూడఁ జేయఁజాలఁడు. అని జటాయువు రావణునితోఁ జెప్పెను. ౩౨

మహాపరాక్రమశాలియగు జటాయువు ఈప్రకారంబున ధర్మ్యంబగు మాట చెప్పి యంత నారావణుఁడు తనమాట వినక పాఱిపోవుటంజూచి యతని వీపుపైకి వ్రాలెను. ౩౩

మావటీఁడు దుష్టగజము నారోహించి అంకుశముచే దాని నానా విధంబులం బొడుచునట్లు ఆజటాయువు రావణుని వీపుపై వ్రాలి తీక్ష్ణములగు నఖములచే నానావిధంబులం గీఱెను. ౩౪

గోళ్లను ఱెక్కలను ముఖమును ఆయుధములుగాఁగల జటాయువు

కేశాంశ్చోత్పాటయామాస నఖపక్షిముఖాయుధః,

స తథా గృధ్రరాజేన క్లిశ్యమానో ముహుర్ముహుః. 3౬
అమృష్యస్ఫురితోష్ఠస్య న్వాక్షిప్తమత స రావణః,
స పరిష్వజ్య వైదేహీం వామే నాజ్ఞేన రావణః. 3౭
తలేనాభిజఘానాశు జటాయుం క్రోధమూర్ఛితః,
జటాయు స్తమభిక్రమ్య తుణ్డే నాస్య ఖగాధిపః. 3౮
వామబాహూన్ది శ తదా వ్యపాహరదరిన్దమః,

సంచిన్నబాహో స్సహ్యైవ బాహవ స్సహసాఽభవన్. 3౯
విషజ్వాలావళీయుక్తా వల్మీకా దివ పన్నగాః,
తతః క్రోధాద్దశగ్రీవ స్సీతా ముత్సృజ్య రావణః. ౪౦
ముష్టిభ్యాం చరణాభ్యాం చ గృధ్రరాజ మపోథయత్,
తతో ముహూర్తం సంగ్రామో బభూవాతులవీర్యయోః.
రాక్షసానాం చ ముఖ్యస్య పక్షిణాం ప్రవరస్య చ,
తస్య వ్యాయచ్ఛమానస్య రామస్యార్థే స రావణః. ౪౨
పక్షౌ పార్శ్వౌ చ పాదౌ చ ఖడ్గ ముద్ధృత్య సోఽచ్ఛినత్,

స చ్ఛిన్నపక్ష స్సహసా రక్షసా రౌద్రకర్మణా. ౪3
నిపపాత హతోగృధ్రో ధరణ్యా మల్పజీవితః.
తం దృష్ట్వా పతితం భూమౌ కృతజార్ధ్రిం జటాయుషమ్. ౪౪
అభ్యధావత వైదేహీ స్వబన్ధు మివ దుఃఖితా.

తం నీలజీమూతనికాశకల్పం
సుపాణ్డురోరస్కముదారవీర్యమ్,

నోటిచేతను నఖములచేతను రావణుని వీపునందుఁ జక్కఁగా గీఱెను. తలవెండ్రుకలం బెఱికెను. ౩౫

ఆరావణుఁడు అట్లు జటాయువుచే నానావిధంబుల బాధింపఁబడి కోపంబునఁ బెదవులు స్ఫురింప గడగడవడంకెను. ౩౬

ఆరావణుఁడు పరమకుపితుఁడై యెడమచంకను సీత నుంచుకొని శీఘ్రంబున జటాయువు నరచేతం జఱిచెను. ౩౭

అప్పుడు శత్రువుల నడంగఁ ద్రొక్కఁజాలినవాఁడును పక్షిరాజుఁడు నగుజటాయువు రావణుని నెదిరించి నోటిచే నతని యెడమచేతులం బదింటిని ఖండించివైచెను. ౩౮

అట్లు రావణుని యెడమచేతులు పదియుఁ దెగఁగానే తక్షణంబుననే పాదనుండి విషజ్వాలలతోఁగూడిన సర్పములు బయలుదేఱునట్లు మఱిల బాహువులు ప్రాదుర్భవించినవి. ౩౯

అంతఁ గోపంబున రావణుఁడు సీతను నేలనుంచి పిడికిళ్ళచేతను పాదంబులచేతను జటాయువుం గ్రుమ్మెను. ౪౦

అంత సరిలేని పరాక్రమంబుగల రాక్షసోత్తముఁడు రావణునకును పక్షివర్యుఁడు జటాయువునకును బొంచెమునేపు మహాయుద్ధంబుగలిగినది. ౪౧

ఆరావణుఁడు అట్లు రామకార్యార్థంబై యుద్ధముసేయుచున్న జటాయువుం జూచి ఖడ్గంబుచే నతని ఱెక్కలను బార్శ్వంబులను బాదంబులను ఛేదించివైచెను. ౪౨

ఆజటాయువు భయంకరకర్ముండగు రావణునిచేఁబక్షంబులు ఖండింపఁబడ హతుఁడై యల్పజీవితుఁడై నేలం బడెను. ౪౩

సీతాదేవి జటాయువు నెత్తుటం దోఁగుచు నేలంబడి యుండుట జూచి తనబంధు వెవ్వఁడైన నట్టియాపదనొందినచో దుఃఖము నొందునట్లు పరమదుఃఖితయయి యతనియొద్దకుఁ బరుగెత్తెను. ౪౪

లంకేశ్వరుఁడగు రావణుఁడు అట్లు నేలఁబడినవాఁడును నీలమేఘ వర్ణుఁడును బెల్లనివక్షస్థలంబుగలవాఁడును మహాపరాక్రమశాలియుఁ జల్లాఱిన

దదర్శ లజ్జాధిపతిగ పృథివ్యాం
జటాయుషం శాన్త మి వాగ్నిదావమ్. ౨౫

తత స్తు తం పత్రరథం మహీతలే
నిపాతితం రావణవేగమర్దితమ్,
పునగ పరిష్వజ్య శశిప్రభాననా
రురోద సీతా జనకాత్మజా తదా. ౨౬

ఇది శ్రీమదరణ్యకాణ్డ ఏకషష్టితమస్సర్గః.

ద్వి ష ష్టి త మ స్స ర్గః

త మల్పజీవితం గృధ్రం స్ఫుర న్తం రాక్షసాధిపః,
దదర్శ భూమౌ పతితం సమీపే రాఘవాశ్రమాత్. ౧

సా తు తారాధిపముఖీ రావణేన సమీక్ష్య తమ్,
గృధ్రరాజం వినిహతం విలలాప సుదుఃఖితా. ౨

ఆలిఙ్గ్య గృధ్రం నిహతం రావణేన బలీయసా,
విలలాప సుదుఃఖార్తా సీతా శశినిభాననా. ౩

నిమి త్తం లక్షణజ్ఞానం శకునిస్వరదర్శనమ్,
అవశ్యం సుఖదుఃఖేషు నరాణాం ప్రతిదృశ్యతే. ౪

నూనం రామ! న జానాసి మహా ద్వ్యసన మాత్మనః,
ధావ న్తి నూనం కాకుత్స్థం మదర్థం మృగపక్షిణ.. ౫

అయం హి పాపచారేణ మాం త్రాతు మభిసఙ్గతః,
శేతే వినిహతో భూమౌ మమాభాగ్యా ద్విహఙ్గమః. ౬

దావాగ్నిచందంబున నున్నవాఁడునగు నాజటాయువుం జూచెను. ౪౫

అంత నప్పుడు చంద్రబింబముంబోలె సుందరంబగు మొగంబుగల జనకమహారాజపుత్రి సీతాదేవి రావణపరాక్రమనిహతుఁడై భూమిం బడియున్న జటాయువును మాటిమాటికిఁ గవుఁగిలించుకొని రోదనంబు గావించెను. ౪౬

ఇది ఏఁబదియొకటవసర్గము.

ఏఁబది రెండవసర్గము

రాక్షసరాజుఁడగు రావణుఁడు అల్పజీవితుఁడును ఇట్టిటు కదలుచున్నవాఁడును రామునియాశ్రమంబునకు సమీపంబున నేలంబడియున్నవాఁడు నగు జటాయువుం జూచెను. ౧

చంద్రబింబమువంటి మొగంబుగలసీతాదేవి రావణనిహతుఁడైన యా జటాయువ్వం జూచి పరమదుఃఖితయయి విలపించెను. ౨

చంద్రబింబసుందరంబగు ముఖంబుగల సీతాదేవి బలిష్ఠుండగు రావణుసిచే వధింపఁబడిన జటాయుఁవుం గవుఁగిలించుకొని పరమదుఃఖితయయి విలపించెను. ౩

నేత్రస్పందాదిలక్షణములు పక్షిధ్వనులు ఇవి తప్పక మనుష్యుల సుఖదుఃఖముల సూచించుచుండును. ౪

రాముఁడా! నీ కిప్పుడు గలిగిన మహావ్యసనమును ఇంక నెఱుంగకున్నావా యేమి? నేత్రస్పందాదినిమిత్తంబులఁ దెలిసికొన లేదా? ఈ మృగపక్షులు పరుగెత్తుచున్నవే; ఇవి నానిమిత్తమైయె రామునియొద్దకుఁ బోవుచున్నవికాఁబోలుఁ. ఇది నిశ్చయము. ౫

నన్నుఁ గాపాడుటకై వచ్చిన యాజటాయువు నా దౌర్భాగ్యంబునం జేసి పాపిష్ఠుఁడగు రావణునిచేత నిహతుండై భూమియందు శయనించియున్నాఁడు. ౬

త్రాహి మా మద్య కాకుత్స్థ! లక్ష్మణేతి వరాఙ్గనా,
సుసంత్రస్తా సమాక్రన్ద చ్ఛృణ్వాతాం తు యథాన్తికే. ౬

తాం క్లిష్టమాల్యాభరణాం విలపన్తీ మనాథవత్,
అభ్యధావత వైదేహీం రావణో రాక్షసాధిపః. ౭

తాం లతా మివ వేష్టన్తీ మాలిఙ్గన్తీం మహాద్రుమాన్,
ముఞ్చముఞ్చేతి బహుశః ప్రవద న్రాక్షసాధిపః. ౮

క్రోశన్తీం రామరామేతి రామేణ రహితాం వనే,
జీవితాన్తాయ కేశేషు జగ్రాహాన్తకసన్నిభః. ౯

ప్రధర్షితాయాం సీతాయాం బభూవ సచరాచరమ్,
జగత్సర్వ మమర్యాదం తమసాఽన్ధేన సంవృతమ్. ౧౦

న వాతి మారుత స్తత్ర నిష్ప్రభోఽభూ ద్దివాకరః,
దృష్ట్వా సీతాం పరామృష్టాం దీనాం దివ్యేన చక్షుషా. ౧౧
కృతం కార్య మితి శ్రీమా న్వ్యాజహార పితామహః,

ప్రహృష్టా వ్యథితాశ్చాసం స్తస్రే తే పరమర్షయః. ౧౩
దృష్ట్వా సీతాం పరామృష్టాం దణ్డకారణ్యవాసినః,
రావణస్య వినాశం చ ప్రాప్తం బుద్ధ్వా యదృచ్ఛయా. ౧౪
స తు తాం రామరామేతి రుదతీం లక్ష్మణేతి చ,
జగామాదాయ చాకాశం రావణో రాక్షసాధిపః. ౧౫

"రాముఁడా! లక్ష్మణుఁడా! ఇప్పుడు నన్నురక్షింపుము" అని యివ్వి
ధంబున సీతాదేవి సమీపంబునకుండి వినుచున్నవారలంబోలె రామలక్ష్మణులం
బేరొక్కని యాక్రందించెను. ౭

రాక్షసరాజుఁడగు రావణుఁడు నలిగినపుష్పమాలికలును భూషణంబు
లును గలదియు ననాథయుంబోలె విలపించుచున్నదియు నగు నాసీతాదేవి
యొద్దకుఁ బోయెను. ౮

యమునితో సమానుండగు నారాక్షసరాజు రావణుఁడు లతలను జుట్టు
కొనుచున్నదియు మహావృక్షంబులం గవుఁగిలించుకొనుచున్నదియు మహార
ణ్యంబున రాముని విడిచి యొంటిమెయి నున్నదియు "రామరామా!" అని
యఱచుచున్నదియు నగు సీతాదేవిని "ఈ చేష్టలు విడువు విడువు" మని
నానాప్రకారంబులం జెప్పుచుఁ దనజీవితనాశంబుపొందెఁ గేశంబులం
బట్టుకొనెను. ౯;౧౦

సీతాదేవి యట్లు ధర్షింపఁబడఁగానే చరాచరంబులతోఁగూడిన
ప్రపంచం బంతయు మర్యాదావిహీనంబై గాఢాంధకారంబుచేఁ గప్పఁబడిన
ట్లుండినది. ౧౧

అప్పుడు వాయువు వీవలేదు. సూర్యుఁడు కాంతిహీనుం డయ్యె.

శ్రీమంతుఁడగు బ్రహ్మదేవుఁడు సీతాదేవి రావణునిచే వెండ్రుకలఁ
బట్టఁబడి దీనయయి యుండుటను దివ్యదృష్టిం జూచి "కార్యంబయినది" అని
నుడివెను. ౧౨

దండకారణ్యవాసులగు నమ్మహర్షులందఱును సీతాదేవి యట్లు రావణునిచే
ధర్షింపఁబడుటం జూచి రావణునకు వినాశంబును శీఘ్రంబునఁ సిద్ధముగాఁ
గలదిగా నెఱింగి దుఃఖితులను సంతుష్టులును అయిరి. ౧౩

రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు రామరామా యనియు లక్ష్మణా
యనియు రోదనంబు సేయుచున్న యా సీతాదేవిం జేకొని యాకాశమార్గంబు
నొందెను. ౧౪

తప్తాభరణసర్వాఙ్గీ పీతకౌశేయవాసినీ,
రరాజ రాజపుత్రీ తు విద్యు త్సౌదామినీ యథా. ౧౬

ఉద్ధూతేన చ వస్త్రేణ తస్యాః పీతేన రావణః,
అధికం ప్రతిబభ్రాజ గిరి ర్దిప్త ఇవాగ్నినా. ౧౭

తస్యాః పరమకల్యాణా స్తామ్రాణి సురభీణి చ,
పద్మపత్రాణి వైదేహ్యా అభ్యకీర్యన్త రావణమ్. ౧౮
తస్యాః కౌశేయ ముద్ధూత మాకాశే కనకప్రభమ్,
బభౌ చాదిత్యరాగేణ తామ్ర మభ్ర మి వాతపే. ౧౯

తస్యా స్తత్సునసం వక్త్ర మాకాశే రావణాఙ్కగమ్,
న రరాజ వినా రామం వినాళ మివ పఙ్కజమ్. ౨౦

బభూవ జలదం నీలం భిత్త్వా చన్ద్ర ఇవోదితః,
సులలాటం సుకేశాన్తం పద్మగర్భ మివ ప్రణమ్. ౨౧
శుక్లైస్సునిమలై ర్దన్తైః ప్రభావద్భి రలఙ్కృతమ్,
తస్యా స్తద్వి మలం వక్త్ర మాకాశే రావణాఙ్కగమ్. ౨౨
రుదితం వ్యపమృష్టాస్రం చన్ద్ర ర్షత్ప్రియదర్శనమ్,
సునాసం చారుతామ్రోష్ఠ మాకాశే హాటకప్రభమ్. ౨౩

రాక్షసేన సమాధూతం తస్యా స్తద్వ్యదనం శుభమ్,
శుశుభే న వినా రామం దివా చన్ద్ర ఇవోదితః. ౨౪

ఉత్తమంబగు బంగారమువంటి మేనుగలదియుఁ బసుపుపట్టువస్త్రంబుఁ గట్టుకొనియున్నదియు నగు సీతాదేవి మేఘుంబునందు మెఱుపువలె రావణుని యంకంబునం బ్రకాశించినది. ౧౬

సీతాదేవి పీతవస్త్రంబు గాలికి ఎగురుటుఁజేసి యారావణుండు అగ్ని హోత్రముచే వ్యాపింపఁబడినపర్వతంబుకరణి మిక్కిలియుఁ బ్రకాశించెను. ౧౭

మిక్కిలియు మంగళస్వరూపిణియగు నాసీతాదేవి మేననుండి మంచి వాసనగల యెఱ్ఱనైన తామరపూఁజేకులు రావణుని మేనం బడినవి. ౧౮

గాలికి ఎగిరిన కాంచనవర్ణంబగు నాసీతాదేవిపసుపుపట్టువస్త్రము మధ్యాహ్నమున సూర్యునికాంతిచే నెఱ్ఱనైన యాకాశంబుపగిదిం బ్రకాశించెను. ౧౯

ఆకాశంబున రావణుని యంకంబుననున్న సుందరమయిన ముక్కుగల యాసీతాదేవిముఖంబు రాముఁడు లేకుండుటంజేసి కాడలేనికమలంబుపగిది ఎంతమాత్రము ప్రకాశింపదయ్యె. ౨౦

సుందరమయిన లలాటంబు గలదియు సుందరములగు ముంగురులతోఁ గొప్పుచున్నదియు వికసితంబగు కమలంబువంటిదియుఁ దోషరహితంబును చెల్లనివియుఁ స్వచ్ఛంబులును గాంతిమంతములు నగుదంతంబులచే నలంకృతంబును ఏడ్చియేడ్చి తుడుపఁబడిన కన్నీళ్లుగలదియుఁ చంద్రబింబమువలెఁ బ్రియదర్శనంబును సుందరమయిననాసికగలదియుఁ సుందరములయిన యెఱ్ఱని పెదవ్రులుగలదియు బంగారమువంటి వన్నెగలదియు నిర్మలంబునగు రావణాంకంబున నున్న యాసీతాదేవిముఖంబు నల్లనిమేఘుమండలంబు భేదించి తన్మధ్యంబున నగపడు చంద్రుంబోలి యొప్పినది. ౨౧-౨౩

రావణునిచే భయకంపితంబయిన మంగళకరంబగు నాసీతాదేవిముఖంబు రాముఁడు లేకుండుటంజేసి పగలు ఉదయించిన చంద్రునిభంగి నెంతమాత్రమును బ్రకాశింపదయ్యె. ౨౪

సా హేమవర్ణా నీలాఙ్గం మైథిలీ రాక్షసాధిపమ్,
శుశుభే కాఞ్చనీ కాఞ్చీ నీలం మణిమి వాశ్రితా. ౨౫

సా పద్మగౌరీ హేమాభా రావణం జనకాత్మజా,
విద్యు ద్ఘన మి వావిశ్య శుశుభే తప్తభూషణా. ౨౬

తస్యా భూషణఘోషేణ వైదేహ్యా రాక్షసాధిపః,
బభౌ సచపలో నీల స్సఘోష ఇవ తోయదః. ౨౭

ఉత్తమాఙ్గా చ్చ్యుతా తస్యాః పుష్పవృష్టి స్సమ న్తతః,
సీతా యా హ్రియమాణాయాః పపాత ధరణీతలే. ౨౮

సా తు రావణవేగేన పుష్పవృష్టి స్సమ న్తతః,
సమాధూతా దశగ్రీవం పునరేవాభ్యవ ర్తత. ౨౯

అభ్యవ ర్తత పుష్పాణాం ధారా వైశ్రవణానుజమ్,
నక్షత్రమాలా విమలా మేరుం నగమివోన్నతమ్. ౩౦

చరణా న్నూపురం భ్రష్టం వైదేహ్యా రత్నభూషితమ్,
విద్యున్మణ్డలసంకాశం పపాత మధురస్వనమ్. ౩౧

తరుప్రవాళరక్తా సా నీలాంగం రాక్షసేశ్వరమ్,
ప్రాశోభయత వైదేహీ గజం కక్ష్యేవ కాంచనీ. ౩౨

తాం మహోల్కామివాకాశే దీప్యమానాం స్వతేజసా,
జహారాకాశ మావిశ్య సీతాం వైశ్రవణానుజః. ౩౩

తస్యా స్తా న్యగ్నివర్ణాని భూషణాని మహీతలే,

బంగారువన్నెగల యాసీతాదేవి నీలదేహుఁడై రావణునిఁ బొందియుం డుటవలన నీలరత్నముఁ బొందిన బంగారు మొలనూలువలెఁ బ్రకాశించినది.

బంగారుసొమ్ములు ధరించియున్నదియుఁ గమలంబువలెఁ గోమలంబగు గౌరవర్ణంబుగలదియు బంగారువన్నెగలదియు నగు నాజనకమహారాజు కొమార్తయైన సీతాదేవి రావణునియంకంబున మేఘుంబునందు మెఱుపువలె నెంతయుం బ్రకాశించినది. ౨౯

రాక్షసరాజుఁడగు రావణుఁడు ఆసీతాదేవిని ధరించి యాబిడ యాభరణధ్వనులతోఁ గూడియుండుటచే మెఱుపులతోను గర్జనలతోనుఁ గూడిన మేఘమువలెం బ్రకాశించినది. ౩౨

అప్పు డపహరింపఁబడుచున్న సీతాదేవిశిరస్సుననుండి పుష్పంబులు జాఱి యచ్చటిభూమియంతటుం బడినవి. ౩౧

ఆపుష్పవర్షము రావణుఁడు పోవు వేగంబుచేత నాకర్షింపఁబడినవై మఱల రావణునిం బొందినది. ౩౨

ఉన్నతమగు మేరుపర్వతముచుట్టును విమలంబగు నక్షత్రమాల యావరించునట్లు రావణునిచుట్టును ఆపుష్పవర్షంబు పరివేష్టించినది. ౩౦

సీతాదేవి రామపాదంబుననుండి రత్నభూషితంబును మెఱుపులసమూహమువలెఁ జూపట్టునదియు నగు నూపురంబు వీడి మధురధ్వనిగల్గునట్లు నేలం బడినది. ౩౧

చిగురుటాకువలె నెఱ్ఱనయిన సీతాదేవి నీలదేహుఁడగు రావణునిమేన నుండుటవలన బంగారుతోఁ జేయఁబడిన కట్యతో నొప్పుచున్న యేమంగువలె నారావణుఁ డెంతయుఁ బ్రకాశించెను. ౩౩

కుబేరునితమ్ముఁడగు రావణుఁడు ఆకాశంబున నిజదేహకాంతిచే మహోల్కవైవడి వెలుంగుచున్న సీతాదేవిం జేకొని యాకాశమార్గంబునఁ బోయెను. ౩౩

అగ్నివర్ణంబులగు నాసీతాదేవి యాభరణంబులు మహాధ్వని గదుర

సఘోషాణ్యవకీర్ణాని స్తూణా స్తారా ఇవామ్బరాత్. 31
తస్యాః స్తనా న్తరా దభ్రిష్టో హార స్తారాధిపద్యుతిః,
వైదేహ్యా నిపత న్భాతి గఙ్గేవ గగనా చ్చ్యుతా. 32
ఉత్పన్న వాతాభిహతా నానాద్విజగణాయుతాః,
మాభై రితి విధూతాగ్ర వ్యాజహ్రు రివ పాదపాః. 33

నళినో ధ్వస్తకమలా స్త్రస్తమీనజలేచరాః,
సఖీ మివ గతోచ్ఛ్వాసా మన్వశోచ న్తదా మైథిలీమ్. 34

సమన్తా దభిసంపత్య సింహవ్యాఘ్రమృగద్విజాః,
అన్వధావం స్తదా రోషా త్సీతాం ఛాయానుగామినః. 35

జలప్రపాతాస్రముఖా శ్శ్మశ్ర్టై రుచ్ఛ్రితబాహుభిః.
సీతాయాం హ్రియమాణాయాం విక్రోశ న్తీవ పర్వతాః. 36

హ్రియమాణా స్తు వైదేహీం దృష్ట్వా దీనో దివాకరః,
ప్రతిధ్వస్తప్రభ శ్శ్రీమా నాసీ త్పాణ్డురమణ్డలః. 37
నాస్తి ధర్మ్మః కుత స్సత్యం నార్జవం నానృశంసతా,
యత్ర రామస్య వైదేహీం భార్యాం హరతి రావణః. 38
ఇతి సర్వాణి భూతాని గణశః పర్యదేవయన్,

విత్రస్తకా దీనముఖా రురుదుర్మృగపోతకాః. 39
ఉద్వీక్ష్యోద్వీక్ష్య నయనై ర స్రపాతావిలేక్షణాః,
సుప్రవేపితగాత్రా శ్చ బభూవు ర్వనదేవతాః. 40

నాకాశంబుననుండి నక్షత్రంబులుం బోలె నేలం బడినవి. ౩౪

అప్పుడు చంద్రధవళంబైన యాసీతాదేవిహారంబు స్తనాంతరంబున నుండి పతితంబై ఆకాశంబున నుండి పడు గంగానదియుం బోలె నొప్పినది.

పెనుగాలి వీచుటయు నప్పుడు నానావిధపక్షులతోఁ గూడినవృక్షంబులు మధురంబులగు పక్షిధ్వనులతో శాఖాగ్రంబులను చేతులం గదలించుచు సీతకు భయపడవల దని యభయంబుఁ జెప్పినట్లు చూపట్టినవి. ౩౫

తామరకొలంకులు కాంతిహీనంబులయిన కమలంబు లను ముఖంబుల తోను ఆకులితంబులగు మీనంబు లను నేత్రంబులతోను ఒప్పుచు ఆపన్న యగు చెలిం జూచి దుఃఖపడునట్లు తోచినవి. ౩౬

అప్పుడు సింహవ్యాఘ్రాది మృగంబులును బక్షులును అచ్చటచ్చట నుండి వచ్చి రావణునిపైఁ గోపంబున నీడ ననుసరించి సీతాదేవివెంటం బరుగెత్తినవి. ౩౭

పర్వతంబులు కన్నీళ్ళవలె నుండు జలప్రవాహంబులతోను బైకెత్తఁ బడిన చేతులువలెఁ గనుపట్టు నున్నతశిఖరంబులతోను సీతాదేవియపహరింపఁ బడుటంజూచి రోదనంబు సేయుచున్నట్లు చూపట్టినవి. ౩౮

సూర్యుఁడు సీతాదేవి యపహరింపంబడుటను జూచి దీనుఁడై కాంతి హీనుఁడై తెల్లఁబోయెను. ౪౦

మహాత్ముఁడగు రాముని భార్యయయిన సీతాదేవిని రావణుఁ డపహరించు చున్నాఁడే! ఇట్టికాలంబున ధర్మము సత్యమునిష్కపటత దయ ఇవి యెక్కడ నుండును?

ఈ ప్రకారంబునఁ జెప్పుచు సమస్తభూతంబులు గుంపులుగుంపులుగాఁ బేరి రోదనంబుఁ జేసిరి.

చిన్నజింకపిల్లలు భయపడి దుఃఖితములై కన్నుల నీళ్ళుగాఁ దల యెత్తి చూచిచూచి రోదనంబు గావించినవి. ౪౩

ఆట్టి లక్ష్మణా! రామా! యని మధురస్వరంబుగా నాక్రోశించు

విక్రోశన్తీం దృఢం సీతాం దృష్ట్వా దుఃఖం తథాగతామ్,
తాం తు లక్ష్మణ రామేతి క్రోశన్తీం మధురస్వరామ్. ౨౨

అవేక్షమాణాం బహుశో వై దేహీం ధరణీతలమ్,
స తా మాకుల కేశాన్తాం విప్రమృష్టవిశేషకామ్. ౨౩
జహారాత్మవినాశాయ దశగ్రీవో మనస్వినీమ్.
తత స్తు సా చారుదతీ శుచిస్మితా
వినాకృతా బన్ధుజనేన మైథిలీ,
అపశ్యతీ రాఘవలక్ష్మణా వుభౌ
వివర్ణవక్త్రా భయభారపీడితా. ౨౪

ఇతి శ్రీమదరణ్యకాణ్డే ద్విపఞ్చాశస్సర్గః.

త్రిపఞ్చాశస్సర్గః

ఋముత్పతన్తం తం దృష్ట్వా మైథిలీ జనకాత్మజా,
దుఃఖితా పరమోద్విగ్నా భయే మహతి వర్తినీ. ౧

రోషరోషవశతామ్రాక్షీ భీమాక్షం రాక్షసాధిపమ్,
రుదతీ కరుణం సీతా హ్రియమాణేదమబ్రవీత్. ౨

న వ్యపత్రపసే నీచ! కర్మణాఽనేన రావణ!,
జ్ఞాత్వా విరహితం యన్మాం చోరయిత్వా పలాయసే. ౩

త్వయైవ నూనం దుష్టాత్మ! నీభరుణా హార్తు మిచ్ఛతా,
మమాపవాహితో భర్తా మృగరూపేణ మాయయా. ౪

చున్నదియుఁ బరమదుఃఖితయయు రోదనంబు సేయుచున్నదియు మాటిమాటికి భూమిం జూచుచున్నదియు నగు సీతాదేవిం జూచి వనదేవత లందఱుఁ దుఃఖ భయంబులచే గడగడ వడంకిరి. ౪౪

ఆరావణుఁడు కలంగినముంగురులు గలదియయు మాసిన తిలకంబు గల దియుఁ బతివ్రతయు నగు నాసీతాదేవిని ఆత్మనాశంబు కలుగునని యెఱుం గక యపహరించెను. ౪౫

అంతసుందరంబులగు దంతములుగలదియు ధవళస్వచ్ఛమయిన చిఱు నగవుగలదియు నగు నాసీతాదేవి యప్పుడు బంధుహీనయయి రామలక్ష్మణులం గానక ముఖంబు వివర్ణంబుగాఁ బరమభీతయయినది. ౪౬

ఇది యేఁబదిరెండవసర్గము.

ఏఁబదిమూఁడవసర్గము

జనకమహారాజుకూఁతురయిన సీతాదేవి రావణుఁడు తన్నుఁ దీసికొని యాకాశంబునం బోవుటం జూచి మహాభయంబు నొంది పరమదుఃఖితయయి కంపంబునొందినది. ౧

అట్లపహరింపఁబడుచున్న సీతాదేవి కరుణంబుగా రోదనంబుసేయుచు రోదనముచేతను రోషముచేతనుం గన్నుల నెఱ్ఱఁదనంబు గదుర భయంకర నేత్రుఁడగు రాక్షసేశ్వరుని రావణుం జూచి యిట్లని చెప్పెను. ౨

నీచుఁడవగు రావణుఁడా! రామలక్ష్మణు లెవ్వరును లేకుండుటం జూచి నన్ను దొంగిలించుకొని పరుగెత్తుచున్నావే; ఇట్టికార్యమున నీకు సిగ్గులేదా యేమి?

దుష్టాత్ముండవగు రావణుఁడా! నీవే నన్ను హరింపఁగోరి పిఱికివి కావున రామునకు భయపడి మాయచే శృంగారమృగరూపంబు దాల్చి మోసం బున రాముని దూరమునకుఁ గొనిపోయినావు నిశ్చయమ్ము.

NARA MEMORIAL LIBRARY V.R. NARLA D. P. R. I. Acc. No.

యో హి మా ముద్యత స్త్రాతుం సోఽప్యయం వినిపాతితః,
గృధ్రరాజః పురాణోఽసౌ శ్వశురస్య సఖా మమ. ౫

పరమం ఖలు తే వీర్యం దృశ్యతే రాక్షసాధమ!,
విశ్రావ్య నామధేయం హి యుద్ధే నాస్మిజితా త్వయా. ౬

ఈదృశం గర్హితం కర్మ కథం కృత్వా న లజ్జసే,
స్త్రియాశ్చ హరణం నీచ! రహాతేతు పరస్య చ. ౭
కథయిష్యన్తి లోకేషు పురుషాః కర్మకుత్సితమ్,
సునృశంస మధర్మిష్ఠం తవ శౌణ్డీర్యమానినః. ౮

ధిక్తే శౌర్యం చ సత్త్వం చ యత్త్వం కథితవాంస్తదా,
కులాక్రోశకరం లోకే ధిక్తే చారిత్ర మీదృశమ్. ౯

కిం కర్తుం శక్యమేవం హి యజ్జవే నైవ థావసి,
ముహూర్త మపి తిష్ఠస్వ న జీవన్ప్రతియాస్యసి. ౧౦

న హి చక్షుష్పథం ప్రాప్య తయోః పార్థివపుత్రయోః,
ససైన్యోఽపి సమర్థస్త్వం ముహూర్త మపి జీవితుమ్. ౧౧

న త్వం తయో శ్శరస్పర్శం సోఢుం శక్తః కథంచన,
వనే ప్రజ్వలితస్యేవ స్పర్శ మగ్నే ర్విహఙ్గమః. ౧౨
సాధు కృత్వాఽఽత్మనః పథ్యం సాధు మాం ముఞ్చ రావణ!,

మత్ప్రధర్షణరుష్టో హి భ్రాత్రా సహ పతి ర్మమ. ౧౩

జటాయువు మిక్కిలి వృద్ధుఁడు. నామామయగు దశరథమహారాజునకు మిత్రుఁడు గావున నన్ను అపహరించుటను జూచి సహింపఁజాలక యెట్లయిన నన్నుఁ గాపాడవలయునని యుద్ధంబునకు వచ్చినాఁడు. అతనింగూడ వధించితివి.

౫

రాక్షసాధమఁడవగు రావణుఁడా! నీవు నీచే రంతయు స్తుతించుకొని తుదకు భయంబున నన్నుఁ జౌర్యంబునం గొనిపోవుచున్నావు. కావున నీ పరాక్రమము మిక్కిలియు గొప్పదే.

౬

నీచుఁడా! పతిలేనికాలంబునఁ బరస్త్రీని హరించితివే! ఇట్టి నిందిత కార్యము గావించి నీ వెట్లు లజ్జ నొందకున్నావు?

౭

పురుషులు శూరుఁడ ననుఁ నహంకారముగల నీ విప్పుడు గావించిన నిందితంబును క్రూరంబును అధర్మిష్ఠంబు నగు కార్యమును జెప్పుకొందురు.

ఆప్పుడు నీవు చెప్పుకొన్న నీబలకార్యంబులు దహింపఁబడుఁగాక. పుట్టినకులమున కంతయు నింద గలిగించునట్టి నీ చరిత్రమును దహింపఁబడుఁ గాక.

౯

ఇట్లు బహువేగంబునఁ బరుగెత్తిపోవుదువేని యేమిసేయవచ్చును? రెండుగడియ లయినను నిలిచియుందువేని యింకఁ బ్రాణంబులతో బ్రతికి పోఁజాలవు.

౧౦

నీవు రాక్షససైన్యముల నన్నింటినిం గూడి వచ్చినను రాజపుత్రులగు రామలక్ష్మణులయెదుటం బడుదువేని ముహూర్తకాలమయినను జీవించియుండఁ జాలవు.

౧౧

అడవియందు మండుచున్న దావాగ్నిస్పర్శమును బక్షి సహింపఁజాల నట్లు నీవు ఆ రామలక్ష్మణులబాణపాతమును ఎంతమాత్రము సహింపఁజాలవు.

రావణుఁడా! నీవు హితంబుగోరుదువేని నన్నుఁ దక్షణంబ చక్కఁగా విడిచిపెట్టుము.

నీవు నన్ను విడిచిపెట్టవేని నాపెనిమిటియగు రాముఁడు నన్నప

విధాస్యతి వినాశాయ త్వం మాం యది న ముఞ్చసి,

యేన త్వం వ్యవసాయేన బలా న్మాం హర్తు మిచ్ఛసి. ౧౪
వ్యవసాయ స్స తే నీచ! భవిష్యతి నిరర్థకః,
న హ్యహం త మపశ్యన్తీ భర్తారం విబుధోపమమ్. ౧౫
ఉత్సహే శత్రువశగా ప్రాణా న్ధారయితుం చిరమ్,
న నూనం చాత్మన శ్శ్రేయః పథ్యం వా సమవేక్షసే. ౧౬
మృత్యుకాలే యథా మర్త్యో విపరీతాని సేవతే,
ముమూర్షూణాం హి సర్వేషాం యత్పథ్యం తన్న రోచతే.౧౭
పశ్యా మ్యద్య హి కణ్ఠే త్వాం కాలపాశావపాశితమ్,
యథాచాస్మి న్భయస్థానే న బిభేషి దశానన!. ౧౮
వ్యక్తం హిరణ్మయాన్ద్వా త్వం సంపశ్యసి మహీరుహాన్,

నదీం వైతరణీం ఘోరాం రుధిరౌఘనివాహినీమ్. ౧౯
అసిపత్త్రవనం చైవ భీమం పశ్యసి రావణ!,

తప్తకాఞ్చనపుష్పాం చ వైడూర్యప్రవరచ్ఛదామ్. ౨౦
ద్రక్ష్యసే శాల్మలీం తీక్ష్ణా మాయసైః కణ్టకై శ్చితామ్,

న హి త్వమీదృశం కృత్వా తస్యాలీకం మహాత్మనః. ౨౧
ధరితుం శక్ష్యసి చిరం విషం పీత్వేవ నిర్ఘృణః,

బద్ధ స్త్వం కాలపాశేన దుర్నివారేణ రావణ!. ౨౨
క్వ గతో లప్స్యసే శర్మ భర్తు ర్మమ మహాత్మనః,
నిమేషా న్తరమాత్రేణ వినా భ్రాత్రా మహావనే. ౨౩

హరించుటకుఁ బరమకుపితుఁడై తమ్మునితోఁగూడ నిన్ను వధించుటకై ప్రయత్నము సేయుఁను. ౧౩

నీచుఁడా! నీ వేప్రయత్నమున నన్నిట్లు బలాత్కారంబున నవమానించుచున్నావో? ఆప్రయత్నం బంతయు వ్యర్థంబు కాఁగలదు. ౧౪

నేను దేవేంద్రసమానుఁడగు నాభర్తను రాముని జూడక శత్రువశంగతనై బహుకాలము జీవించియుండ నొల్లను. ౧౫

మనుష్యుఁడు మరణకాలంబున విపరీతబుద్ధియగునట్లు నీవు నీకు హితమునుగాని శ్రేయస్సునుగాని తెలిసికొనకున్నావు. ఇది నిశ్చయము. ౧౬

చావఁబోవువారల కందఱికును హిత మేదో అది రుచింపదు. నీ విప్పుడు కంఠంబునఁ గాలపాశంబుఁ దగిలించుకొనియుండుటం జూచుచున్నానుగదా!

రావణుఁడా! భయపడవలసినకాలంబున నీ విప్పుడు భయంబునొంద కున్నావు కావున నీ వింక శీఘ్రంబునఁ బంగారువృక్షంబులనుఁ జూడఁగలవు. స్పష్టము. ౧౭

రావణుఁడా! నీ వింక శీఘ్రంబునఁ భయంకరంబును నెత్తురుప్రవాహములతోఁ గూడినదియు నగు వైతరణీనదిని అసిపత్రవనంబునుం గూడ యమలోకంబునం జూడఁగలవు. ౧౮

మంచిబంగారువన్నెగల పుష్పములుగలదియు వైడూర్యములవంటి యాకులుగలదియుఁ దీక్ష్ణము నినుపముండ్లతో నిండినదియు నగు శాల్మలీవృక్షముం జూడఁగలవు. ౧౯

నిర్దయుఁడవగు నీవు మహాత్ముఁడగు నారామునకు నిట్టి యపకారంబు గావించినావు కావున విషంబు ద్రావినవాఁడువలె నింక బహుకాలము బ్రతికియుండఁజాలవు. ౨౧

రావణుఁడా! మహాత్ముఁడగు నాభర్త రాముఁ డుండఁగా కాలపాశంబుచే బద్ధుండవగు నీవు ఎచ్చటికిఁ బోయినను సుఖంబు పొందఁజాలవు. ౨౨

ఎవ్వఁడు తమ్ముఁడుగూడ లేక తానొక్కఁడే మహారణ్యంబునందు

రాక్షసా నిహతా యేన సహస్రాణి చతుర్దశ,
స కథం రాఘవో వీర స్సర్వాస్త్రకుశలో బలీ. ౩౮
న త్వాం హన్యా చ్ఛరై స్తీక్ష్ణై రిష్టభార్యాపహారిణమ్,
వీతచ్ఛాన్యచ్చ పరుషం వై దేహీ రావణాజ్ఞగా. ౩౯
భయశోకసమావిష్టా కరుణం విలలాప హ.

తథా భృశార్తాం బహు చైవ భాషిణీం
విలాపపూర్వం కరుణం చ భామినీం,
జహార పాపః కరుణం విచేష్టతీం
నృపాత్మజా మాగతగాత్ర వేపథుమ్. ౪౦

ఇతి శ్రీమదరణ్యకాణ్డే త్రిషష్ఠ్యాధికశతతమస్సర్గః.

చతుఃషష్ఠ్యాధికశతతమస్సర్గః

ప్రియామాణా తు వైదేహీ కంచి న్నాథమపశ్యతీ,
దదర్శ గిరిశృఙ్గస్థా న్పఞ్చ వానరపుఙ్గవాన్. ౧
తేషాం మధ్యే విశాలాక్షీ కౌశేయం కనకప్రభమ్,
ఉత్తరీయం వరారోహా శుభాన్యాభరణాని చ. ౨
ముమోచ యది రామాయ శంసేయు రితి మైథిలీ,

వస్త్ర ముత్సృజ్య తన్మధ్యే నిక్షిప్తం సహభూషణమ్. ౩
సంభ్రమా త్తు దశగ్రీవ స్తత్కర్మ న స బుద్ధవాన్,

పిఙ్గాక్షా స్తాం విశాలాక్షీం నేత్రైరనిమిషై రివ. ౪
విక్రోశ న్తీం తథా సీతాం దదృశు ర్వానరర్షభాః,

నిమేషమాత్రంబునఁ బదునాలుగువేలమహారాక్షసులను వధించిపుచ్చెనో అట్టి మహాపరాక్రమశాలియు సర్వాస్త్రసమర్థుఁడును బలవంతుఁడు నగు రాముఁడు తనప్రియభార్యను హరించినట్టి నిన్నుఁ దీక్ష్ణబాణంబుల వధింపక విడుచునా? అని సీతాదేవి రావణునితోఁ జెప్పినది. ౩౩-౩౪

రావణుని యంకంబున నుండి సీతాదేవి భయదుఃఖపీడితయయి పరుషంబుగాను గరుణంబుగాను విలపించుచు ఈ మాటలను ఇతరములయిన మాటలను జెప్పెను. ౩౫

అట్లు సీతాదేవి పరమదుఃఖితయయి విలపించుచు దుఃఖకరముగా నానావిధంబులం జెప్పుచున్నను దుఃఖమున వేష్టనమునేయుచున్నను దేహమంతయు గడగడవడంకుచున్నను బాపిష్ఠుఁడగు రావణుఁడు దాని నంతయు సరకుసేయక యూబిడం గొనిపోయెను. ౩౬

ఇది యేఁబదిమూఁడవ సర్గము.

వేఁబదినాలవసర్గము

సీతాదేవి యట్లుపహరింపఁబడుచు ఎచ్చటను రక్షకుం గానక యొక పర్వతశిఖరంబున నైదుగురు వానరశ్రేష్ఠులం గాంచెను. ౧

విశాలములగు కన్నులుగలదియు సుందరములగు పిఱుందులుగలదియు నగు సీతాదేవి "యీ వానరోత్తములు రామునకు నాసంగతిని జెప్పినం జెప్పుదు" రని తలంచి కాంచనవర్ణంబగు తనయుత్తరీయంబున ఆభరణంబుల మూఁటగట్టి వారినడుమం బడునట్లు పాఱవైచెను. ౨

ఆసీతాదేవి యుత్తరీయంబున నాభరణంబులును దీసి మూఁటఁగట్టి యవ్వానరులనడుమ వేసినది రావణుఁడు సీతాపహారసంభ్రమంబున నెఱుంగఁడయ్యెఁ. ౩

పింగళనేత్రులగు నా వానరోత్తములు అట్లు రోదనంబుసేయుచున్న విశాలాక్షియగు సీతాదేవిని జెప్పపాటుగూడ వేయక చూచుచుండిరి. ౪

స చ పమ్పామతిక్రమ్య లఙ్కా మభిముఖః పురీమ్. ౫
జగామ రుదతీం గృహ్య వై దేహీం రాక్షసేశ్వరః,
తాం జహార సుసంహృష్టో రావణో మృత్యు మాత్మనః. ౬
ఉత్సఙ్గేనేవ భుజగీం తీక్ష్ణదంష్ట్రాం మహావిషామ్,

ఏనాని సరిత శ్శైలాం స్తరాంసి చ విహాయసా. ౭
స క్షిప్రం సమతీయాయ శరశ్చాపా దివ చ్యుతః,

తిమినక్రనికేతం తు వరుణాలయ మక్షయమ్. ౮
సరితాం శరణం గత్వా సమతీయాయ సాగరం,

సంభ్రమా త్పరివృత్తోర్మి రుద్ధమీనమహోరగః. ౯
వైదేహ్యాం ప్రియమాణాయాం బభూవ వరుణాలయః,

అన్తరిక్షగతా వాచ స్ససృజు శ్చారణా స్తదా. ౧౦
ఏతదన్తో దశగ్రీవ ఇతి సిద్ధా స్తదాఽబ్రువన్,
సతు సీతాం వివేష్టన్తీ మఙ్కేనాదాయ రావణః. ౧౧
ప్రవివేశ పురీం లఙ్కాం రూపిణీం మృత్యు మాత్మనః,

సోఽభిగమ్య పురీం లఙ్కాం సువిభక్తమహాపథామ్. ౧౨
సంరూఢకక్ష్యాబహులం స్వ మన్తఃపుర మావిశత్,

తత్ర తా మసితాపాఙ్గాం శోకమోహపరాయణామ్. ౧౩
నిదధే రావణ స్సీతాం మయో మాయా మివ స్త్రియం,

రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు రోదనంబుసేయుఁ సీతాదేవిం జేకొని పంపాసరస్సు నతిక్రమించి లంకాపట్టణాభిముఖుఁడై పోయెను. ౫

రావణుఁడు పరమసంతుష్టుఁడై తనకు మృత్యుభూతయయిన సీతాదేవిని రామలక్ష్మణు లను కోఅలుగలమహావిషమయిన సర్పమని యెఱుంగక చంకలో నుంచుకొనిపోయెను. ౬

ఆరావణుఁడు వింటనుండి విడువఁబడిన బాణంబు మాడ్కి నతివేగంబున ఆకాశమార్గమున వనంబులను నదులను బర్వతంబులను గొలంకులను నతిక్రమించిపోయెను. ౭

రావణుఁడు తిములకు మకరంబులకును నివాసస్థానంబైనదియు నాశరహితంబైనదియు నదుల కన్నిటికిని బొందఁ దగినదియు నగు సముద్రంబు నొంది దానిం దాఁటెను. ౮

రావణుఁడు సీతాదేవి నపహరించుకొనిపోవుటం జూచి సముద్రము భయసంభ్రమంబులం జేసి తరంగంబులు లేనిదిగాను లోపలనడంగియున్న మత్స్యములును మహాసర్పంబులును గలదిగాను ఉండినది. ౯

అప్పు డాకాశంబుననున్న చారణులును సిద్ధులును "రావణుఁడు ఇప్పుడు సీతను హరించినాఁడు; ఈతఁడు దీనితోసరి" అని చెప్పుకొనిరి. ౧౦

ఆరావణుఁడు రూపంబుదాల్చివచ్చిన తనమృత్యువనం దగినదియుం దుఃఖంబునం జుట్టుకొనుచున్నదియు నగు సీతాదేవిని జంక నెత్తుకొని లంకాపురిం బ్రవేశించెను. ౧౧

రావణుఁడు సుందరముగా నేర్పఱుపఁబడిన రాజమార్గంబులుగల లంకాపురిం బ్రవేశించి జననిబిడంబులగు తొట్టికట్లతోఁ గూడిన తన యంతఃపురముం బ్రవేశించెను. ౧౨

రావణుఁడు మయుఁ డాసురమాయనువలె నల్లనికన్నులుగలదియుం బరమదుఃఖమోహితయు నగు నాసీతను నచ్చట నుంచెను. ౧౩

అబ్రవీచ్చ దశగ్రీవః పిశాచీ ర్ఘోరదర్శనాః. ౧౪
యథా నేమాం పుమాన్ స్త్రీవా సీతాం పశ్య త్యసమ్మతః,

ముక్తామణిసువర్ణాని వస్త్రా ణ్యాభరణాని చ. ౧౫
యదస్యదిచ్ఛే త్తదేవాస్యా దేయం మచ్ఛన్దతో యథా,

యా చ వక్ష్యతి వైదేహీం వచనం కించి దప్రియమ్. ౧౬
అజ్ఞానా ద్యది వా జ్ఞానా న్న తస్యా జీవితం ప్రియం,

తథోక్త్వా రాక్షసీ స్తాస్తు రాక్షసేన్ద్రాః ప్రతాపవాన్. ౧౭
నిష్క్రా మ్యాన్తఃపురా త్తస్మా త్కిం కృత్య మితి చిన్తయన్,
దదర్శాష్టౌ మహావీర్యా న్రాక్షసా న్నిశితాశనాన్. ౧౮

స తా న్దృష్ట్వా మహావీర్యో వరదానేన మోహితః,
ఉవాచైతానిదం వాక్యం ప్రహస్య బలవీర్యతః. ౧౯

నానా ప్రహరణాః క్షిప్ర మితో గచ్ఛత సత్వరాః,
జనస్థానం హతస్థానం భూతపూర్వం ఖరాలయమ్. ౨౦

తత్రోష్యతాం జనస్థానే శూన్యే నిహతరాక్షసే,
పౌరుషం బల మాశ్రిత్య త్రాస ముత్సృజ్య దూరతః. ౨౧

బలం హి సుమహద్యన్మే జనస్థానే నివేశితం,
సదూషణఖరం యుద్ధే హతం రామేణ సాయకైః. ౨౨

అంత రావణుఁడు భయంకరాకారలగు రాక్షసస్త్రీలం జూచియిట్లనియెఁ. నా యనుజ్ఞ లేక పురుషుఁడుగాని స్త్రీగాని యీసీతనుఁ జూడగూడదు. మీర లాప్రకారమునఁ గావలియుండుఁడు. ౧౪

ముత్తైములుగాని రత్నములుగాని సువర్ణంబుగాని వస్త్రములుగాని యాభరణంబులుగాని యేమేమి గోరునో అదంతయు నీబిడకు నాయాజ్ఞ యయినట్లై యివ్వవలయును. ౧౫

ఎవ్వతెగాని ప్రాణమునందుఁ బ్రియము లేనిదగునేని యీ సీతకు జ్ఞాన మువలనఁగాని యజ్ఞానమువలనఁగాని కొంచెమేని యప్రియవార్తఁ జెప్పును. చెప్పినచో నవశ్యము వధించిపుత్తును. అని రావణుఁడు రాక్షసస్త్రీలకు జెప్పెను.

మహాపరాక్రమశాలియగు రావణుఁడు ఆ రాక్షసస్త్రీలకు ఆప్రకారం బునం జెప్పి యాయంతఃపురంబుననుండి వెడలి యింకేమి చేయవలయు నని యాలోచించుచు మహాపరాక్రములగు మాంసాహారుల నెనిమిదిమంది రాక్ష సులం జూచెను. ౧౬,౧౭

మహాపరాక్రమశాలియు వరదానగర్వితుఁడునగు నారావణుఁడు ఆ రాక్షసులం జూచి వారలబలపరాక్రమంబులం బేర్కొని ప్రశంసించి యిట్లని చెప్పెను. ౧౯

మీరలు ఇచ్చటనుండి శీఘ్రముగా నానావిధాయుధములు ధరించి వేగంబునం బూర్వము ఖరుని యధినికిపట్టుగా నుండినదియు నిష్పాపమును శూన్యంబైనదియునగు జనస్థానమునకుఁ బొండు. ౨౦

మీరలు పౌరుషంబును బలంబును నాశ్రయించి దూరంబున భయ ముం బాఱఁదోలి రాక్షసులందరు వధింపఁబడుటచే శూన్యంబయియుండు నాజనస్థానంబున నుండుఁడు. ౨౧

నేను ఖరదూషణుల నాయకులఁగా నేర్పఱిచి గొప్పసైన్యమును జన స్థానంబున నుంచితినే ఆసైన్యము నంతయుఁ రాముఁడు యుద్ధంబున బాణం బులవధించి పుచ్చెను. ౨౨

తత్ర క్రోధో మమామర్షాద్ధైర్యస్యోపరి వర్తతే,
వైరం చ సుమహ జ్జాతం రామం ప్రతి సుదారుణమ్. 13
నిర్యాతయితు మిచ్ఛామి తచ్చ వైర మహం రిపోఃr,
నహి లప్స్యామ్యహం నిద్రా మహత్వా సంయుగే రిపుమ్. 14
తం త్వదానీ మహం హత్వా ఖరదూషణఘాతినమ్,
రామం శర్వోపలప్స్యామి ధనం లబ్ధ్వేవ నిర్ధనఃr. 15
జనస్థానే వసద్భి స్తు భవద్భి రామ మాశ్రితా,
ప్రవృత్తి రుపనేతవ్యా కిఙ్కరో తీతి తత్త్వతఃr. 16
అప్రమాదాచ్చ గన్తవ్యం సర్వై రపి నిశాచరైఃr,
కర్తవ్య శ్చ సదా యత్నో రాఘవస్య వధం ప్రతి. 17
యుష్మాకం చ బలజ్ఞోఽహం బహుశో రణమూర్ధని,
అత శ్చాస్మిన్ జనస్థానే మయా యూయం నియోజితాఃr. 18

తతః ప్రియం వాక్య మువేత్య రాక్షసా
మహార్థ మష్టా వభివాద్య రావణమ్,
విహాయ లఙ్కాం సహితాఃr ప్రతస్థిరే
యతో జనస్థాన మలక్ష్యదర్శనాఃr. 19
తత స్తు సీతా ముపలభ్య రావణ
స్సుసంప్రహృష్టఃr పరిగృహ్య మైథిలీమ్,
ప్రసజ్య రామేణ చ వైర ముత్తమం
బభూవ మోహా న్ముదిత స్స రాక్షసఃr. 20

ఇతి శ్రీమదరణ్యకాణ్డే చతుఃషష్ఠాశస్సర్గఃr.

ఆ నిమిత్తమయి నాకుఁ జాలకోపముగలిగియున్నందున నాకు దేహము దెలియకున్నదికావున నేను బోవుటకులేదు. నాకు రామునిపై మహాభయం కరంబగు గొప్పవైరంబునుం గలిగియున్నది. 23

శత్రుఁడగు నారామునిపైఁ గల్గినపగను దీర్చుకొనఁ గోరెదను. శత్రువును యుద్ధంబున వధింపకపోతే నాకు నిదురగూడ పట్టదు. 24

ఖరదూషణులఁ జంపిన యారాముని నే నిప్పుడు వధింతునేని ధనంబు నొందిన వేదవాఁడువలె సుఖంబు నొందుదును. 25

మీరుమాత్రము జనస్థానముననుండి రాముఁ డెప్పుడేమి సేయఁనదియు యథార్థముగాఁ దెలిసికొని యీ సంగతి నాకుఁ దెలుపుచుండవలయును. 26

మీర లందఱు ఎంతమాత్రము ఏమఱక బహుజాగ్రత్తతోఁ బోవలెను. ఎల్లప్పుడును రామునివధమును గుఱించి ప్రయత్నముఁ జేయుచునే యుండవలయును. 27

నేను యుద్ధంబునఁ బెక్కుమాఱులు మీబలపరాక్రమంబులం జూచినవాఁడను. కావుననే ఈజనస్థానకార్యంబున మిమ్ము నియోగించినాను అని రావణుఁ డారాక్షసులకుఁ జెప్పెను. 28

అంత నారాక్షసు లెన్మిదిమందియు నధికార్థమగు రావణుఁడు చెప్పిన ప్రియవాక్యంబు విని రావణునకు నమస్కరించి యంతర్ధాతరూపులయి లంక నుండి జనస్థాన ముండుస్థలమునకుం బోయిరి. 29

అంత నారావణుఁడు సీతం జూచి సీతం బొందితిఁగదా! యని మిక్కిలియు సంతోషంబునొందినాఁడు. ఆతఁడు మహాపరాక్రమశాలియగు రామునితో వైరంబు గొనియు భయదుఃఖములు పొందవలసినకాలంబున అజ్ఞానముచే సంతోషంబు నొందెను. 30

ఇది యేఁబదినాలవసర్గము.

పఞ్చపఞ్చాశస్సర్గః.

సన్దిశ్య రాక్షసాన్ఘోరా న్రావణోఽష్టౌ మహాబలాన్,
ఆత్మానం బుద్ధివైక్లబ్యా త్కృతకృత్య మమన్యత. ౧

స చిన్తయానో వైదేహీం కామబాణసమర్పితః,
ప్రవివేశ గృహం రమ్యం సీతాం ద్రష్టు మభిత్వరన్. ౨
స ప్రవిశ్య తు తద్వేశ్మ రావణో రాక్షసాధిపః,
అపశ్య ద్రాక్షసీమధ్యే సీతాం శోకపరాయణామ్. 3

అశ్రుపూర్ణముఖీం దీనాం శోకభారాభిపీడితాం,
వాయువేగై రివాఽక్రాన్తాం మజ్జన్తీం నావ మర్ణవే. ౪
మృగయూథపరిభ్రష్టాం మృగీం శ్వభిరివావృతాం,
అధోముఖముఖీం సీతా మభ్యేత్య చ నిశాచరః. ౫
తాం తు శోకపరాం దీనా మవశ్యాం రాక్షసాధిపః,
స బలా ద్ధర్మయామాస గృహం దేవగృహోపమమ్. ౬

హర్మ్యప్రాసాదసంబాధం స్త్రీసహస్రనిషేవితం,
నానాపతీగణై ర్జుష్టం నానారత్నసమన్వితమ్. ౭
దాన్తకై స్తాపనీయై శ్చ స్ఫాటికై రాజతై రపి,
వజ్రవైడూర్యచిత్రై శ్చ స్తమ్భై ర్దృష్టిమనోహరైః. ౮

దివ్యదున్దుభినిర్ఘోషం తప్తకాఞ్చనతోరణం,
సోపానం కాఞ్చనం చిత్ర మారురోహ తయా సహ. ౯

వేఁబదియైదవసర్గము

రావణుఁడు అట్లు భయంకరాకారులును మహాబలశాలులు నగు నెనిమిది వంది రాక్షసుల జనస్థానంబునకుం బంపి బుద్ధిహీనుఁడు కావున అంతటితోఁ దాను కృతార్థుఁడైనట్లు తలంచుకొనెను. ౧

ఆ రావణుఁడు మన్మథబాధపీడితుఁడై సీతాదేవిఁ దలంచి సీతం జూడఁగోరి యాతురతతో రమణీయంబగు నంతఃపురంబునకుఁ బోయెను. ౨

రాక్షసరాజుఁడగు రావణుఁడు అంతఃపురగృహంబుఁ బ్రవేశించి యా రాక్షసస్త్రీలనడుమ బహుదుఃఖపరాయణయయి యున్న సీతాదేవిం జూచెను. ౩

రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు కన్నులనిండఁ గన్నీళ్లుగాఁ దీనయయి పరమదుఃఖితయయి వాయువేగంబునం గొట్టఁబడినదియుం సముద్రంబున మునుంగుచున్నదియుం నగు నోడవలెఁ బరమవ్యాకులమయి మృగయూథంబు దప్పి కుక్కలనడుమం జిక్కిన లేడికైవడి రామలక్ష్మణుల విడిచి రాక్షసస్త్రీల నడుమం జిక్కి పరితపించుచుఁ దల వాంచి దుఃఖాకులయయియున్న సీతాదేవి యొద్దకుఁ బోయి యాబిడ దుఃఖపరాయణయయి దీనయయి వివశయయి వలదని యెంతచెప్పినను వినక బలాత్కారంబున నాబిడం దీసికొనిపోయి దేవతాగృహతుల్యంబగు తన గృహ మంతయుం జూపెను. ౪-౫-౬

హర్మ్యప్రాసాదమయంబును జెక్కుచేలస్త్రీలతోఁ గూడినదియుం నానాపక్షిసమూహాములతోను నానావిధరత్నములతోను ఒప్పుచున్నదియుం దంతవికారంబులును గాంచనమయంబులును స్ఫటికశిలతోఁ జేయఁబడినదియుం రజతవికారంబులును వజ్రవైడూర్యఖచితంబులగు స్తంభంబులతోఁ గూడినదియుం నగు తన గృహంబును రావణుఁడు సీతకుఁ జూపెను. ౭-౮

ఆ రావణుఁడు సీతం దీసికొని ఎక్కునప్పుడు దివ్యంబగు భేరివలె ధ్వనించునదియుం మంచిబంగారుతోఁ జేయఁబడిన ద్వారముగలదియుం బంగార ముతోఁ జేయఁబడినదియుం నాశ్చర్యకరంబునగు సోపానపఙ్క్తి నాక్రమించెను.

దాన్తకా రాజతా శ్చైవ గవాక్షాః ప్రియదర్శనాః,
హేమజాలావృతా శ్చాసం స్తత్ర ప్రాసాదపఙ్క్తయః. ౧౦

సుధామణివిచిత్రాణి భూమిభాగాని సర్వశః,
దశగ్రీవ స్స్వభవనే ప్రాదర్శయత మైథిలీమ్. ౧౧

దీర్ఘికాః పుష్కరిణ్య శ్చ నానావృక్షసమన్వితాః,
రావణో దర్శయామాస సీతాం శోకపరాయణామ్. ౧౨

దర్శయిత్వా తు వైదేహ్యాః కృత్స్నం త ద్భవనోత్తమం,
ఉవాచ వాక్యం పాపాత్మా సీతాం లోభితు మిచ్ఛయా. ౧౩

దశ రాక్షసకోట్య శ్చ ద్వావింశతి రథాపరాః,
తేషాం ప్రభు రహం సీతే! సర్వేషాం భీమకర్మణామ్. ౧౪

వర్జయిత్వా జరావృద్ధా న్బాలాం శ్చ రజనీచరాన్,
సహస్రమేక మేకస్య మమ కార్యపురస్సరమ్. ౧౫

య దిదం రాజతన్త్రం మే త్వయి సర్వం ప్రతిష్ఠితం,
జీవితం చ విశాలాక్షి! త్వం మే ప్రాణైర్గరీయసీ. ౧౬

బహూనాం స్త్రీసహస్రాణాం మమ యోఽసౌ పరిగ్రహః,
తాసాం త్వ మీశ్వరా సీతే! మమ భార్యా భవ ప్రియే!. ౧౭

సాధు కిం తేఽన్యయా బుద్ధ్యా రోచయస్వ వచో మమ,
భజస్వ మాఽభితప్తస్య ప్రసాదం కర్తు మర్హసి. ౧౮

పరితప్తా సహస్రేణ లఙ్కేయం శతయోజనా,
నేయం ధర్షయితుం శక్యా సేన్ద్రై రపి సురాసురైః. ౧౯

అచ్చట సోపానపట్టిక్రయందుఁ గిటికీలు దంతముతోను వెండితోను జేయఁబడియుండినవి. మేడలపైని కిటికీలు బంగారుతోఁ జేయఁబడియుండినవి. ౧౦

రావణుఁడు తనగృహంబున సున్నము పూసి రత్నంబులు పొదిగి విచిత్రములయియున్న యయ్యిప్రదేశముల నన్నింటిని సీతాదేవికిఁ జూపెను.

రావణుఁడు పరమదుఃఖితయగు సీతాదేవికి నడబావ్రలను నానావిధములగు వృక్షములతో నొప్పుచుండెడి కొలంకులను జూపించెను. ౧౨

పాపాత్ముఁడగు రావణుఁడు ఉత్తమంబగు తనగృహంబంతయు సీతకుఁ జూపి ఆమెకు ఆశగలుగునట్లు చేయఁదలంచి యీమాటం జెప్పెను. ౧౩

సీతా! పదికోటులరాక్షసులును ఇంక నిరువదికోటుల రాక్షసులును ఉన్నారు. వార లందఱు భయంకరకర్ములు. వారల కందఱికిను నేను బ్రభుండను. ౧౪

వృద్ధులును బాలురు దప్ప అందు ముఖ్యులగు రాక్షసుల కొక్కొక్కనికిని వేయిమంది పరిచారకు లున్నారు. ౧౫

నారాజపరికరము ఏదేదియున్నదో అదంతయు నీయధీనము. నా ప్రాణముగూడ నీయధీనమె. వెడఁదకన్నులుగల సీతా! నీవు నాకుఁ బ్రాణంబులకన్న నధికురాలవు. ౧౬

ప్రియురాలవగు సీతా! నీవు నాభార్య వగుము. అట్లగుదువేని యీ యంతఃపురంబుననుండు నుత్తమస్త్రీల పెక్కండ్రలో నాభార్య లెవ్వ రెవ్వరున్నారో వారలకును గూడ నీ పీశ్వరి వగుదువు. ౧౭

నీవు వేఱేబుద్ధిని వదలుము. దానివలనఁ బ్రయోజనము లేదు. నేను జెప్పినమాట మంచిది. దాని నంగీకరింపుము. మన్మథతప్తుండ నగు నామీఁద ననుగ్రహం బుంచుము. ౧౮

ఈలంక నూఱుయోజనంబుల వైశాల్యముగల సముద్రముచేఁ జుట్టును బరివేష్టింపఁబడి యున్నది. ఇంద్రసహితులగు దేవాసురులకుఁ గూడ నీపట్టణమును ధర్షింపనలవిగాదు. ౧౯

న దేవేషు న యక్షేషు న గన్ధర్వేషు పక్షిషు,
అహం పశ్యామి లోకేషు యో మే వీర్యసమో భవేత్. ౩౦

రాజ్యభ్రష్టేన దీనేన తాపసేన గతాయుషా,
కిం కరిష్యసి రామేణ మానుషేణాల్పతేజసా. ౩౧

భజస్వ సీతే! మామేవ భర్తాఽహం సదృశస్తవ,
యావనం హ్యధ్రువం భీరు! రమస్వేహ మయా సహ. ౩౨

దర్శనే మాకృథా బుద్ధిం రాఘవస్య వరాననే!,
కాఽస్య శక్తిరిహాఽగన్తుమపి సీతే! మనోరథైః. ౩౩

న శక్నోతి వాయు రాకాశే పాశైర్బద్ధుం మహాజవః,
దీప్యమానస్య వా పక్షగ్నే ర్గృహీతుం విమలాం శిఖామ్. ౩౪

త్రయాణా మపి లోకానాం నతం పశ్యామి శోభనే!,
విక్రమేణ నయే దస్తాం మద్బాహుపరిపాలితామ్. ౩౫

లఙ్కాయాం సుమహా ద్రాజ్య మిదం త్వ మనుపాలయ,
త్వత్ప్రేష్యా మద్విధా శ్చైన దేవాశ్చాపి చరాచరాః. ౩౬

అభిషేకోదకక్లిన్నా శ్లుష్టా చ రమయస్వ మాం,

దుష్కృతం య త్పురా కర్మ వనవాసేన త ద్గతమ్. ౩౭
యశ్చ తే సుకృతో ధర్మస్తస్యేహ ఫల మాప్నుహి,
ఇహ మాల్యాని సర్వాణి దివ్యగన్ధాని మైథిలి!. ౩౮
భూషణాని చ ముఖ్యాని సేవస్వ చ మయా సహ,

పరాక్రమంబున నాకు సమానుఁడగువాఁడు లోకంబుల దేవతలయందుఁ గాని యక్షులయందుఁగాని గంధర్వులయందుఁగాని పక్షులయందుఁగాని యెవ్వఁడును లేఁడు. ౨౦

రాజ్యభ్రష్టుఁడును దీనుఁడును దాపసుఁడును గతప్రాణుఁడును మనుష్యుఁడును అల్పతేజస్కుఁడు నగు రామునితో నీ కేమిపని ? ౨౧

సీతా ! నీవు నన్నే పొందుము. నేను నీకుఁ దగినపెనిమిటిని. యౌవనము అస్థిరముగదా ! నాతోఁగూడ నిచ్చట రమింపుచుండుము. ౨౨

సుందరముఖివగు సీతా ! రాముని జూడవలె నని మనంబున నాశ యంచుకొనకుము. ఇచ్చటికి రావలెనని మనంబునం దలంచుటకుఁగూడ నతనికి శక్తిలేదు. ౨౩

మహావేగంబగు వాయువును ఆకాశంబునఁ బ్రాల్గం బట్టి కట్ట నలవి యగునా? మండుచున్న యగ్నిహోత్రుని విమలంబగు శిఖను బట్ట నలవి యగునా ? ౨౪

మంగళకరివగు సీతా ! నా భుజబలంబునఁ బరిపాలింపఁబడుచున్నట్టి నిన్నుఁ బరాక్రమంబున నిచ్చటనుండి గొనిపోఁజాలినవాఁడు ఈ ముల్లోకం బులనుం గూడఁ గానంబడఁడు. ౨౫

నీవు లంకయందు ఇమ్మహారాజ్యంబును బాలింపుచుండుము. నేను ఇంకను నాయట్టి మహాశూరులును దేవతలును జంగమస్థావరంబులును నీకుఁ బరిచారకులు కాఁగలము. ౨౬

నీవు పట్టాభిషేకము నొంది లంకారాజ్యాధిపతివై సంతోషంబున నాతోఁగూడి రమింపుచుండుము.

నీవు మున్ను గావించిన పాపము వనవాసముచే ననుభవించితివి. ఇంక నీవు చేసికొనియున్న పుణ్యంబునకు ఫలమును ఇచ్చట ననుభవింపుము.

సీతా నీ విచ్చట దివ్యగంధ పుష్పమాలికలను ఉత్తమంబులగు భూష ణంబులను నాతోఁగూడ సేవించి క్రీడింపుము.

పుష్పకం నామ సుశ్రోణి! భ్రాతు ర్వైశ్రవణస్య మే. 29
విమానం సూర్యసఙ్కాశం తరసా నిర్జితం మయా,

విశాలం రమణీయం చ తద్విమాన మనుత్తమమ్. 30
తత్ర సీతే! మయా సార్ధం విహారస్వ యథాసుఖం,

వదనం పద్మసఙ్కాశం విమలం చారుదర్శనమ్. 31
శోకార్త స్తు వరారోహే! న భ్రాజతి వరాననే!,

ఏవం వదతి తస్మింస్తా వస్త్రాన్తేన వరాఙ్గనా. 32
పిధాయేన్దునిభం సీతా ముఖ మశ్రూ ణ్యవర్తయత్,

ధ్యాయన్తీం తామివాస్వస్థాం దీనాం చిన్తాహతప్రభామ్. 33
ఉవాచ వచనం పాపో రావణో రాక్షసేశ్వరః,

అలం వ్రీడేన వైదేహి! ధర్మలోపకృతేన చ. 34
ఆర్షోఽయం వైవనిష్యన్దో య స్త్వా మభిగమిష్యతి,

ఏతౌ పాదౌ మయా స్నిగ్ధౌ శిరోభిః పరిపీడితౌ. 35
ప్రసాదం కురు మే క్షిప్రం వశ్యో దాసోఽహ మస్మి తే,

ఇమా శ్చాన్యా మయా వాచ శ్చుష్యమాణేన భాషితాః. 36
న చాపి రావణః కాఞ్చి న్మూర్ధ్నా స్త్రీం ప్రణమేత హ,

సుందరములయిన పిఱుందులుగల సీతా! నాయన్న యగు కుబేరుని దగు సూర్యప్రభంబయిన పుష్పకమను విమానమును నేను భుజబలంబున జయించితిని. ౨౬

సీతా! ఉత్తమంబగు నావిమానము విశాలంబును రమణీయంబును గా నున్నది; అవ్విమానంబునందు సుఖముగా నాతోఁగూడ విహరింపు చుండుము. ౩౦

సుందరములయిన పిఱుందులుగలదానవు. సుందరమయిన మొగముగల దానవు నగుసీతా! కమలతుల్యంబును నిర్దోషంబును సుందరమునగు నీముఖము దుఃఖపీడితమయి యున్నది కావునఁ బ్రకాశింపకున్నది. దుఃఖము వదలుము. అని రావణుండు సీతతోఁ జెప్పెను. ౩౧

ఆరావణుఁ డీప్రకారంబునం జెప్పుచుండఁగా నుత్తమవనితయగు నాసీతాదేవి చీరకొంగునఁ జంద్రసుందరమగు ముఖంబు గప్పుకొని కన్నీళ్లు గాఱ రోదనంబుఁ జేసెను. ౩౨

పాపిష్ఠుఁడయిన రాక్షసరాజుం డగు రావణుఁడు చింతాధ్యాన పరాయణయయి పరవశయయి దీనయయి కాంతిహీనయయియున్న సీతాదేవిం జూచి యీమాటం జెప్పెను. ౩౩

సీతా! ధర్మలోపములు గలుగునని నీవు సిగ్గుపడవలదు. ఇప్పుడు నైవగతిచే నీకుఁ దటస్థించిన యీసంబంధము పునర్భావిధులచే ధర్మశాస్త్రము లందుఁ జెప్పఁబడియుండు ధర్మమే. ౩౪

సుందరములగు నీపాదముల నాతలలు సోఁకునట్లు పెక్కుమార్లు నమస్కారము సేయుచున్నాను. నామోఁద ననుగ్రహం బుంచుము. నీకు నేను వశ్యుండను దాసుండ నైతిని. ౩౫

నేను మన్మథబాణపీడితుండనై నీచములయిన యీమాటలం జెప్పినాను. రావణుం డిదివఱకు ఎట్టి స్త్రీకిని తలవంచి నమస్కరించి యెఱుంగఁడు. అని రావణుఁడు సీతతోఁ జెప్పెను. ౩౬

ఏవ ముక్త్వా దశగ్రీవో మైథిలీం జనకాత్మజామ్. 38
కృతాన్తవశ మాపన్నో మమేయ మితి మన్యతే,

ఇతి శ్రీమదరణ్యకాణ్డే పఞ్చషఞ్చాశస్సర్గః

షట్పఞ్చాశస్సర్గః

సా తథోక్తా తు వైదేహీ నిర్భయా శోకకర్శితా,
తృణ మన్తరతః కృత్వా రావణం ప్రత్యభాషత. ౧

రాజా దశరథో నామ ధర్మసేతు రి వాచలః,
సత్యసన్ధః పరిజ్ఞాతో యస్య పుత్ర స్స రాఘవః. ౨
రామో నామ స ధర్మాత్మా త్రిషు లోకేషు విశ్రుతః,
దీర్ఘ బాహు ర్విశాలాక్షో భ్రైవతం హి పతి ర్మమ. 3

ఇక్ష్వాకూణాం కులే జాత స్సింహస్కన్ధో మహాద్యుతిః,
లక్ష్మణేన సహ భ్రాత్రా యస్తే ప్రాణా న్హరిష్యతి. ౪

ప్రత్యక్షం య దహం తస్య త్వయా స్యాం ధర్షితా బలాత్,
శయితా త్వం హత స్సంఖ్యే జనస్థానే యథా ఖరః. ౫

య ఏతే రాక్షసాః ప్రోక్తా ఘోరరూపా మహాబలాః,
రాఘవే నిర్విషా స్సర్వే సుపర్ణే పన్నగా యథా. ౬

రావణుండు జనకమహారాజ పుత్రియగు సీతతో నీప్రకారము చెప్పి కాలవశంగతుఁడై "ఈ సీత నెట్లయినను వశికరించుకొనవలెను" అని తలంచెను. 32

ఇది యేఁబదియైదవ సర్గము.

ఏఁబదియాఱవసర్గము

దుఃఖపీడితయగు నాసీత రావణుఁడు చెప్పినదంతయు విని భయంబు విడిచి రావణునకును దనకును నడుమం దృణం బుంచుకొని రావణుం జూచి యిట్లని చెప్పెను. 1

దశరథుండను మహారాజొకఁడుండెను. అఁతడు ధర్మవ్యవస్థాపరుఁడుఁ, స్థిరుడు. సత్యసంధుండని ప్రసిద్ధుఁడు; ఆ రాముఁడు ఆయనపుత్రుఁడు.

రాముఁడు ధర్మాత్ముఁడు ముల్లోకంబులయందును ప్రసిద్ధి వహించినవాఁడు; ఆజానుబాహుఁడు; వెడఁదకన్నులవాఁడు; నా పెనిమిటి; కావున నీతండె నాకు దేవత. 3

అతఁడు ఇక్ష్వాకువంశమునం బుట్టినవాఁడు. సింహమునకుంబోలె నున్నతభుజశిఖరంబులు గలవాఁడు; మహాతేజుఁడు; అతనికి లక్ష్మణుండను తమ్ముఁడు గలఁడు. ఆ రాముఁడె తమ్మునితోఁ గూడ వచ్చి యుద్ధంబున నిన్ను వధింపఁ గలఁడు. 5

నీవు రాముని సమక్షంబున మాత్రము నన్ను బలాత్కారంబున హరించియుందువేని నీ వింతకాలమునకు ఖరుని యట్లు యుద్ధంబున నిహతుఁడవై జననభూమిం బరుండియుండుదువు. 7

భయంకరాకారులయిన మహాబలశాలులఁనగు నీరాక్షసు లున్నారని చెప్పినావే; గరుత్మంతునిమీఁద సర్పముల విషము పనికిరానట్లు రాముని మీఁద నెంతమాత్రము వీరల జవము సాగదు. 8

తస్య జ్యావిప్రముక్తా స్తే శరాః కాఞ్చనభూషణాః,
శరీరం విధమిష్యన్తి గఙ్గాకూలమివోర్మయః. ౬
అసురైర్వా సురైర్వా త్వం యదవధ్యోఽసి రావణ!,
ఉత్పాద్య సుమహా న్వైరం జీవం స్తస్య న మోక్ష్యసే. ౭

స తే జీవితశేషస్య రాఘవోఽన్తకరో బలీ,
పశోర్యూపగతస్యేవ జీవితం తవ దుర్లభమ్. ౮

యది పశ్యేత్స రామ స్త్వాం రోషదీప్తేన చక్షుషా,
రక్ష! స్త్వమద్య నిర్దగ్ధో గచ్ఛే స్సద్యః పరాభవమ్. ౯
య శ్చన్ద్రాం నభసో భూమా పాతయే న్నాశయేత వా,
సాగరం శోషయే ద్వాపి న సీతాం మోచయే దిహ. ౧౦

గతాయు స్త్వం గతశ్రీకో గతసత్త్వో గతేన్ద్రియః,
లఙ్కా వైధవ్యసంయుక్తా త్వత్కృతేన భవిష్యతి. ౧౧

న తే పాప మిదం కర్మ సుఖోదర్కం భవిష్యతి,
యోఽహం నీతా వినాభావం సతిపార్శ్వా త్త్వయా వనే. ౧౨

స హి దైవతసంయుక్తో మమ భర్తా మహాద్యుతిః,
నిర్భయో వీర్య మాశ్రిత్య శూన్యే వసతి దణ్డకే. ౧౩

స తే దర్పం బలం వీర్యముత్సేకం చ తథావిధమ్,
అపనేష్యతి గాత్రేభ్య శ్శరవర్షేణ సంయుగే. ౧౪

ఆ రాముని ధనుశ్చ్యుతంబులగు కాంచనాలంకృతంబులయిన బాణంబులు తరంగంబులు నదీతీరంబు గలంచునట్లు నీదేహమును ఛేదించును. ౭

రావణుఁడా! నీవు అసురులకుఁగాని సురలకుఁగాని యవధ్యుండవయ్యును ఆ రామునకు నీమీఁద మహావైరంబు గలుగునట్లు చేసికొన్నావు; ఇంక బ్రాణముతో విడువఁ బడవు. ౮

నీ కింక నేమైన బ్రతుకవలసిన దినము లున్నట్లయితే వానికి బలవంతుఁడగు రాముఁడంతకుఁడు. యూపస్తంభంబునం గట్టంబడిన పశువున కింక జీవితాశ లేనట్లు నీకింక జీవితాశ యెంతమాత్రము లేదు. ౯

రావణుఁడా! రాముఁడు ని న్నిప్పుడు రోషరక్తంబగు నేత్రంబునం జూచునేని నీవు తత్క్షణమునఁ దగ్ధుండవై పరాభవంబు నొందుదువు. ౧౦

రాముఁడు ఆకాశంబుననుండి చంద్రుని నేలం బడవైచును; నాశంబు నొందింపనుం జాలును. సముద్రంబు నంతయుం శోషిల్లం జేయఁ జాలును. అట్టి రాముఁడు సీత నిచ్చటనుండి కొనుపోఁ గలం డనుట యేమి యాశ్చర్యము.

నీవు ఆయుర్హీనుఁడవు. తేజోహీనుండవు. బలహీనుండవు. జ్ఞాన హీనుండవు నైతివి. నీవు చేసిన పరస్త్రీపరామర్శనముచేతనె లంకయుం వైధవ్యము నొందఁగలదు. ౧౨

నీవు వనంబునఁ బెనిమిటిపార్శ్వంబుననుండి నన్ను వియోగంబు నొందించి యిచ్చటికి దెచ్చినావు. కావున ఈ పాపకార్యము నీ కెంతమాత్రము సుఖము కలిగింపదు. దుఃఖమునే కలిగించును. ౧౩

వైవబలంబుగలవాఁడును మహాతేజుఁడునగు నా పెనిమిటి రాముఁడు పరాక్రమంబు నాశ్రయించి శూన్యంబగు దండకారణ్యంబునందు నిర్భయుండై యున్నాఁడు. నిన్ను వదలఁడు. ౧౪

ఆ రాముఁడు యుద్ధంబున బాణవర్షంబు పఱఁగించి నీదేహమునం దుండు మదంబును బలంబును బరాక్రమంబును గర్వంబును విడిపింపఁ గలఁడు. ౧౫

యదా వినాశో భూతానాం దృశ్యతే కాలచోదితః,
తదా కార్యే ప్రమాద్యన్తి నరాః కాలవశం గతాః. ౧౬
మాం ప్రధృష్య స తే కాలః ప్రాప్తోఽయం రాక్షసాధమ!,
ఆత్మనో రాక్షసానాం చ వధాయాన్తఃపురస్య చ. ౧౭

న శక్యా యజ్ఞమధ్యస్థా వేది స్మ్రిగ్భణ్డమణ్డితా,
ద్విజాతిమన్త్రపూతా చ చణ్డాలేనావమర్దితుమ్. ౧౮

తథాఽహం ధర్మనిత్యస్య ధర్మపత్నీ పతివ్రతా,
త్వయా స్పృష్టుం న శక్యాఽస్మి రాక్షసాధమ! పాపినా. ౧౯

క్రీడన్తీ రాజహంసేన పద్మషణ్డేషు నిత్యదా,
హంసీ సా తృణషణ్డస్థం కథం పశ్యేత మద్గుకమ్. ౨౦

ఇదం శరీరం నిస్సంజ్ఞం బన్ధ వా ఖాదయస్వ వా,
నేదం శరీరం రక్ష్యం మే జీవితం వాపి రాక్షస!. ౨౧

నతు శక్ష్యామ్యుపక్రోశం పృథివ్యాం దాతు మాత్మనః,

ఏవ ముక్త్వా తు వైదేహీ క్రోధా త్సుపరుషం వచః. ౨౩

రావణం మైథిలీ తత్ర పున ర్నోవాచ కించన,
సీతాయా వచనం శ్రుత్వా పరుషం రోమహర్షణమ్. ౨౩
ప్రత్యువాచ తత స్సీతాం భయసన్దర్శనం వచః,

శృణు మైథిలి! మద్వాక్యం మాసా న్ద్వాదశ భామిని!. ౨౪

దైవగతిచే భూతవినాశంబు కలుగఁబోవుకాలంబున మనుష్యులు కాలవశంగతులయి విపరీతకార్యంబులం జేయుదురు. ౧౬

రాక్షసాధమఁడవగు రావణుఁడా! నీవు నన్నుపహరించినావు కావున నీ కిప్పుడు నీవును రాక్షసు లందఱును అంతఃపురజనులును వధంబునొందునట్టి యాకాలంబు వచ్చినది. ౧౭

యాగశాలామధ్యంబున నుండునదియు స్రుక్స్రువాద్యుపకరణములతోఁ గూడినదియు బ్రాహ్మణులు పఠించు మంత్రంబులచేఁ బరిశుద్ధంబునగు యాగవేదికను జండాలుఁడు కాలం ద్రొక్కఁజాలఁడు గదా! ౧౮

రాక్షసాధమఁడవగు రావణుఁడా! ఆప్రకారంబునఁ బరమధార్మికుఁడగు రాముని ధర్మపత్నిని బతివ్రతను అయిన నన్నుఁ బాపిష్ఠుఁడవగు నీకు స్పృశింప నెంతమాత్ర మలవికాదు. ౧౯

ఎల్లప్పుడు కమలవనంబునందు రాజహంసతోఁ గ్రీడించుచుండు హంసి తృణంబులం దిరుగు నీరకాకిని గన్నెత్తి చూచునా? ౨౦

రావణుఁడా! నీవు తాఁకినంతనె యీదేహంబు నిస్సంజ్ఞంబగును దీని బంధించినను బంధించుము. భక్షించినను భక్షించుము. నాకు ఈదేహమును ప్రాణమును గాని రక్షించుకొనవలయుఁనని యెంతమాత్రము లేదు.

నేను బాతివ్రత్యభంగంబునొందితినని లోకములో నపవాదమును బొందుట నెంతమాత్రము సహింపఁజాలను అని సీతాదేవి రావణునికిఁ జెప్పెను.

సీతాదేవి కోపావేశంబున, నీప్రకారము పరుషముగాఁ జెప్పి యంత రావణునితోఁ మఱేమియు మాటాడక యూరకుండెను. ౨౨

ఆ రావణుఁడు సీతాదేవి చెప్పిన పరుషంబును గనుర్వాటు నొందించునదియు నగు మాటను విని కుపితుఁడై సీతాదేవిం జూచి భయంకరమగు నీమాటం జెప్పెను. ౨౩

సీతా! నేను జెప్పెడిమాట వినుము. నీకుఁ బండ్రెండుమాసములు గడువొసంగెదను. ౨౪

కాలేనానేన నాభ్యేషి యది మాం చారుహాసిని!,
తత స్త్వాం ప్రాతరాశార్థం సూదాశ్ఛేత్స్యన్తి లేశశః. 26

ఇత్యుక్త్వా పరుషం వాక్యం రావణ శ్శత్రురావణః,
రాక్షసీ శ్చ తతః క్రుద్ధ ఇదం వచన మబ్రవీత్. 27
శీఘ్ర మేవ హి రాక్షస్యో! వికృతా ఘోరదర్శనాః,
దర్పమస్యా వినేష్యధ్వం మాంసశోణితభోజనాః. 28

వచనాదేవ తా స్తస్య సుఘోరా రాక్షసీగణాః,
కృతప్రాఞ్జలయో భూత్వా మైథిలీం పర్యవారయన్. 29
స తాః ప్రోవాచ రాజా తు రావణో ఘోరదర్శనః,
ప్రచాల్య చరణోత్కర్షై ర్దారయ న్నివ మేదినీమ్. 30
అశోకవనికామధ్యే మైథిలీ నీయతా మియమ్,
తత్రేయం రక్ష్యతాం గూఢం యుష్మాభిః పరివారితా. 31
తర్జనైర్భర్జనైర్ఘోరై ర్భక్షణైశ్చ మైథిలీమ్,
ఆనయధ్వం వశం సర్వా వన్యాం గజవధూమివ. 32

ఇతి ప్రతిసమాదిష్టా రాక్షస్యో రావణేన తాః,
అశోకవనికాం జగ్ము ర్మైథిలీం ప్రతిగృహ్య తు. 33
సర్వకాలఫలైర్వృక్షై ర్నానాపుష్పఫలై ర్వృతాం,
సర్వకాలమదై శ్చాపి ద్విజై స్సముపసేవితామ్. 34
సా తు శోకపరీతాఙ్గీ మైథిలీ జనకాత్మజా,
రాక్షసీవశ మాపన్నా వ్యాఘ్రీణాం హరిణీ యథా. 35

సుందరమయిన నగవుగల సీతా! ఈ పండ్రెండుమాసములలో నీవు నన్నుఁ బొందఁజేని యంత మఱునాటి ప్రాతఃకాలభోజనంబునకై నిన్ను నావంటవాండ్రు తునకలు తునకలుగా ఛేదింతురు. అని రావణుఁడు సీతతోఁ బల్కెను. ౨౫

శత్రువుల నేడ్పించునట్టి రావణుఁడు ఇట్లు పరుషంబుగాఁ సీతతోడం బల్కి కుపితుఁడై రాక్షసస్త్రీలం జూచి యీమాటం బల్కెను. ౨౬

మాంసరక్తాహారలగు రాక్షసస్త్రీలారా! మీరలు శిక్షింబున వికృతంబును భయంకరంబునగు నాకారంబునొంది యీ సీతాదేవి గర్వం బడంతురు గాక. అని రాక్షసస్త్రీలతోఁ బల్కెను. ౨౭

భయంకరాకారలగు నారాక్షసస్త్రీలు రావణుని మాటమాత్రమునఁనె చేమోడ్పులు గీలించి సీతాదేవిచుట్టును బరివేష్టించి నిలిచిరి. ౨౮

భయంకరాకారుండగు రాక్షసరాజుఁడు రావణుఁడు కోపంబున భూమి చలించి పగులునట్లు కాళ్ళఁ జే నేలందన్నుచు నారాక్షసస్త్రీలం జూచి యిట్లని చెప్పెను. ౨౯

ఈ సీతను అశోకవనంబునడుమనుంచి మీరలు ఈబిడచుట్టును బరివేష్టించి యుండి రహస్యముగా నీబిడను రక్షింపుఁడు. ౩౦

ఆయ్యశోకవనంబున మీరలు భయంకరముగా బెదరించియు మఱియుఁ దిన్ననిమాటలం జేర్చియు అడవి యాఁడేనుఁగునుంబోలె నీసీతను వశీకరింపుఁడు. అని రావణుఁడు రాక్షసస్త్రీల కాజ్ఞాపించెను. ౩౧

ఆ రాక్షసస్త్రీలు రావణునాజ్ఞను శిరసావహించి సీతం దీసికొని యెల్లప్పుడును నానావిధఫలపుష్పంబులతోఁ గూడిన వృక్షంబులతోను ఎల్ల కాలంబులయందును మదకలములయిన పక్షులతోను ఒప్పుచున్న యశోక వనమునకుఁ బోయిరి. ౩౨, ౩౩

జనకమహారాజు కొమార్తెయగు నాసీతాదేవి యారాక్షసస్త్రీల నడుమం జిక్కి పులులనడుమం జిక్కిన లేడికైవడి దుఃఖభయంబుల నెంతయుఁ బరితపించెను. ౩౪

శోకేన మహతా గ్రస్తా మైథిలీ జనకాత్మజా,
న శర్మ లభతే భీరుః పాశబద్ధా మృగీ యథా. 3౫

న విన్దతే తత్ర తు శర్మ మైథిలీ
విరూపనేత్రాభికతీవ తర్జితా,
పతిం స్మరన్తీ దయితం చ దైవతం
విచేతనాఽభూ దృభయశోకపీడితా. 3౬

ఇతి శ్రీమదరణ్యకాణ్డే షట్పఞ్చాశస్సర్గః.

సప్తపఞ్చాశస్సర్గ

రాక్షసం మృగరూపేణ చరన్తం కామరూపిణం.
నిహత్య రామో మారీచం తూర్ణం పథి నివర్తతే. ౧
తస్య సన్త్యారమాణస్య ద్రష్టుకామస్య మైథిలీం,
క్రూరస్యానోఽథ గోమాయు ర్వినినాదాస్య పృష్ఠతః. ౨
స తస్య స్వర మాజ్ఞాయ దారుణం రోమహర్షణం,
చిన్తయామాస గోమాయో స్స్వరేణ పరిశఙ్కితః. 3

అశుభం బత మన్యేఽహం గోమాయు ర్వాశ్యతే యథా,
స్వస్తి స్యాదపి వైదేహ్యా రాక్షసై ర్భక్షణం వినా. ౪
మారీచేన తు విజ్ఞాయ స్వర మాలంబ్య మామకమ్,
విక్రుష్టం మృగరూపేణ లక్ష్మణ శ్శ్రుణుయా దన్యది. ౫
స సౌమిత్రి స్స్వరం శ్రుత్వా తాం చ హిత్వా చ మైథిలీం,
తవైవ ప్రహితః క్షిప్రం మత్సకాశ మి హైష్యతి. ౬
రాక్షసై స్సహితై ర్నూనం సీతాయా ఈప్సితో వధః,

జనకమహారాజ పుత్రియగు సీతాదేవి స్వభావంబున భీరువుకావున త్రాళ్లం గట్టఁబడిన లేడికైవడిఁ బరమదుఃఖితయయి ఎంతమాత్రము సుఖంబు నొందదయ్యెఁ. 34

అప్పుడు సీతాదేవి వికృతనయనలగు నారాక్షసస్త్రీలు నానావిధంబుల బెదరింప నెంతమాత్రము సుఖంబు నొందక ప్రియుండును దైవంబును బెనిమిటియయినగు రాముం దలంచుకొని భయదుఃఖంబులు మనంబునఁ బెనంగొన మూర్ఛితయయ్యెను. 35

ఇది యేఁబదియాఱవర్గము.

ఏఁబదియేడవ సర్గము

రాముఁడు మృగరూపంబునం దిరుగుచున్న కామరూపియగు మారీచుని వధించి శీఘ్రంబునఁ దనయాశ్రమంబు దారిఁబట్టిపోయెను. 1

అంత నారాముఁడు సీతం జూడఁగోరి శీఘ్రంబునఁ బోవుచుండఁగా నతనివెనుకను నక్క భయంకరధ్వనితో నఱచెను. 2

రాముఁడు భయంకరమును రోమహర్షణంబు నగు నానక్కధ్వనిని విని యట్లు తనవెనుకఁ జేరి నక్క కూయుటచే సందేహమునొంది యిట్టని యాలోచించెను. 3

ఈప్రకారంబున నక్క యఱచుటవలన ఏమో యమంగళంబు గలుగునని తలంచెదను. అయ్యో! సీత రాక్షసులచే భక్షింపఁబడక క్షేమంబుగనుండునా యేమి? 4

లక్ష్మణుఁడు మృగరూపముదాల్చిన మారీచుఁడు నాకంఠధ్వనిఁ జక్కఁగా గనిపెట్టి యనుసరించి యఱచిన ధ్వనిని వినియుండునేని అట్లే యా ధ్వనిని విన్నసీతచేఁ బంపఁబడినవాఁడై యతఁడు సీతను విడిచి నన్ను వెదకుకొని యిచ్చటికి రాఁగలఁడు. 5-6

మారీచుఁడు కాంచనమృగరూపంబున వచ్చి నన్ను ఆశ్రమంబున

కాఞ్చన శ్చ మృగో భూత్వా వ్యపనీ యాశ్రమాత్తు మామ్.
దూరం నీత్వా తు మారీచో రాక్షసోఽభూ చ్ఛరాహతః,
హా లక్ష్మణ! హతోఽస్మీతి య ద్వాక్యం వ్యాజహార చ. ౭

అపి స్వస్తి భవే త్తాభ్యాం రహితాభ్యాం మహావనే,
జనస్థాననిమి త్తం హి కృతవై రోఽస్మి రాక్షసైః. ౮

నిమిత్తాని చ ఘోరాణి దృశ్యన్తేఽద్య బహూని చ,

ఇత్యేవం చిన్తయ న్రామ శ్రుత్వా గోమాయునిస్వనమ్. ౧౦
ఆత్మన శ్చాపనయనా న్మృగరూపేణ రక్షసా,
ఆజగామ జనస్థానం రాఘవః పరిశఙ్కితః. ౧౧

తం దీనమనసో దీన మాసేదు ర్మృగపక్షిణః,
సవ్యం కృత్వా మహాత్మానం ఘోరాం శ్చ ససృజు స్స్వరాన్.
తా ని దృష్ట్వా నిమిత్తాని మహాఘోరాణి రాఘవః,
న్యవ ర్తతాథ త్వరితో జవేనాశ్రమ మాత్మనః. ౧౩
స తు సీతాం వరారోహాం లక్ష్మణం చ మహాబలం,
ఆజగామ జనస్థానం చిన్తయ న్నేవ రాఘవః. ౧౪

తతో లక్ష్మణ మాయాన్తం దదర్శ విగతప్రభమ్,

తతోఽవిదూరే రామేణ సమీయాయ స లక్ష్మణః. ౧౫
విషణ్ణ స్సువిషణ్ణేన దుఃఖితో దుఃఖభాగినా,
సంజగర్హేఽథ తం భ్రాతా జ్యేష్ఠో లక్ష్మణ మాగతమ్. ౧౬

నుండి బహుదూరంబునకు గొనిపోయి తుదకు బాణహతుండై మఱల రాక్షసుం డయినాఁడు. మఱియు నూరక చావక "హాలక్ష్మణా! హతుండ నైతిని" అని నాకంఠధ్వనియట్లు కూసెను. ఈ కారణములవలన రాక్షసులందఱు చేరి సీతను జంపివేయవలెనని కోరుచున్నారనుట నిశ్చయము. ౭-౮

జనస్థానయుద్ధమె నిమిత్తముగా రాక్షసులతో వైరంబుఁ బెట్టుకొంటిని. మహారణ్యంబున నొంటిమెయి నున్న సీతాలక్ష్మణులు క్షేమంబుగానుందురా యేమి? ౯

మఱియు నిప్పుడు భయంకరములయిన నిమిత్తంబులుఁ గూడఁ బెక్కులు చూపట్టుచున్నవి. అని రాముఁడు చింతించెను.

రఘువంశమునఁ బుట్టిన రాముఁడు మృగరూపుఁడగు మారీచునిధ్వనిని విని యతఁడు తన్నట్లు దూరంబు గొనిపోవుటవలనను సంశయము నొందిన వాఁడై యా ప్రకారంబునం జింతించుచు జనస్థానంబునందలి తనయాశ్ర మంబునకు వచ్చెను. ౧౦,౧౧.

మృగపక్షులు దీనములయి దీనుఁడైన రాముని చెంతఁ జేరి మహోత్సుడగు నతని కప్రదక్షిణముగాఁ దిరిగి భయంకరంబుగా నఱచినవి. ౧౨

రాముఁడు మహాభయంకరములయిన యా దుష్టనిమిత్తములం జూచి శంకితుఁడై వేగంబున దనయాశ్రమంబు దారిఁబట్టి నడిచెను. ౧౩

రాముఁడు సుందరంబులయిన పిఱుందులుగల సీతాదేవిని మహాబలుండగు లక్ష్మణునిం దలంచుకొనుచునే జనస్థానంబునందలి తన యాశ్రమంబునకు వచ్చుచుండెను. ౧౪

అంత రాముఁడు వెలవెలంబాఱు మోముతోఁ దనయొద్దకు వచ్చుచున్న లక్ష్మణుం జూచెను.

అంత దిగులొంది దుఃఖితుఁడై యున్న యాలక్ష్మణుఁడు అట్లు దిగులుపడి యున్నవాఁడును దుఃఖితుఁడునైన రాముని సమీపంబునకుఁ బోయెను. ౧౫

అంత అన్నయగు రాముఁడు నిర్జనంబయిన రాక్షసు లుండునట్టి మహా

విహాయ సీతాం విజనే వనే రాక్షససేవితే,
గృహీత్వా చ కరం సవ్యం లక్ష్మణం రఘునన్దనః. ౧౬
ఉవాచ మధురోదర్కమిదం పరుష మార్తిమత్,
అహో లక్ష్మణ! గర్వ్యం తే కృతం యత్త్వం విహాయ తామ్.
సీతా విహీనగత స్నేహ్య! కచ్చి త్స్వస్తి భవే దిహ,

న మేఽస్తి సంశయో వీర! సర్వథా జనకాత్మజా. ౧౯
వినష్టా భక్షితా వాపి రాక్షసై ర్వనచారిభిః,
అశుభా న్యేవ భూయిష్ఠం యథా ప్రాదుర్భవన్తి మే. ౨౦

అపి లక్ష్మణ! సీతాయా స్సానుక్రోశం ప్రహ్లాయావహే,
జీవన్త్యాగే పురుషవ్యాఘ్ర్య! సుతాయా జనకస్య వై. ౨౧
యథా వై మృగసంఘా శ్చ గోమాయు శ్చైన భైరవమ్,
వాశ్యన్తే శకునా శ్చాపి ప్రదీప్తా మభీతో దిశమ్. ౨౨
అపి స్వస్తి భవే త్తస్యా రాజపుత్ర్యా మహాబల!.
ఇదం హి రక్షో మృగసన్నికాశం
ప్రలోభ్య మాం దూర మనుప్రయాతం,
హతం కథంచి న్మహతా శ్రమేణ
స రాక్షసోఽభూ న్మ్రియమాణ ఏవ. ౨౩
మనశ్చ మే దీనమివాప్రహృష్టం
చక్షు శ్చ సవ్యం కురుతే వికారం,
అసంశయం లక్ష్మణ! నాస్తి సీతా
హృతా మృతా వా పథి వర్తతే వా. ౨౪

ఇతి శ్రీమదరణ్యకాణ్డే సప్తషష్ఠితమస్సర్గః.

రణ్యంబున సీతాదేవి నొంటి విడిచివచ్చిన లక్ష్మణు నెంతేయు నిందించెను.

రాముఁడు లక్ష్మణుని యెడమచేయిఁ బట్టుకొని మొదటఁ బరుషంబును దుదను మధురంబును దుఃఖయుక్తంబునగు నీమాటం జెప్పెను. ౧౬

లక్ష్మణుఁడా! నీవు సీత నచ్చట నొంటిమెయి విడిచివచ్చితివే, తప్పుపని చేసినావు. ఆశ్చర్యముగా నున్నది. సౌమ్యుఁడా! ఇప్పుడు మనకు క్షేమము కలుగునా యేమి? ౧౭

పరాక్రమవంతుఁడవగు లక్ష్మణుఁడా! ఇప్పుడు నాకు దుర్నిమిత్తములె యధికముగా నగపడుచుండుటం జూడఁగా నన్నివిధంబులను సీతను వనచరులగు రాక్షసులు అపహరించుకొనియయినను బోయియందురు లేక భక్షించియయిన నుందురు. నాకు సందియము లేదు. ౧౯,౨౦

పురుషశ్రేష్ఠుఁడవగు లక్ష్మణుఁడా! జనకమహారాజు కొమార్తెయగు సీతాదేవి బ్రతికి క్షేమముతో నుండుటను మనము చూడఁగలమాయేమి? ౨౧

ఎందువలస ననఁగా! జింకలు నక్కలును బక్షులును సూర్యుఁడుండు దిక్కుఁ జేరి భయంకరంబుగా నఱచుచున్నవి. ౨౨

మహాబలశాలివగు లక్ష్మణుఁడా! రాచకొమార్తెయగు సీతకు క్షేమంబు గలుగునా యేమి?

జింకరూపుదాల్చిన యీ రాక్షసుఁడు తన్ను వెంబడించుచున్న నన్ను మోసపుచ్చి బహుదూరము కొనిపోయి మహాశ్రమంబున నాచే హతుఁడై మరణకాలంబునఁ బె రాక్షసరూపంబు నొందెను. ౨౩

ఇప్పుడు నామనస్సు దీనమై సంతోషము లేకున్నది. నా యెడమకన్ను అదరుచున్నది. కావున లక్ష్మణుఁడా సీత రాక్షసులచే నపహరింపఁబడినదో, మరణంబునొందినదో, మార్గంబునం గొనిపోఁబడుచున్నదో గాని యీ శ్రమంబునందు లేదు. సందేహము లేదు. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను.

ఇది యేఁబదియేడవసర్గము.

అష్టపఞ్చాశస్సర్గః

స దృష్ట్వా లక్ష్మణం దీనం శూన్యే దశరథాత్మజః,
పర్యపృచ్ఛత ధర్మాత్మా వైదేహీ మాగతం వినా. ౧

ప్రస్థితం దణ్డకారణ్యం యా మా మనుజగామ హ,
క్వ సా లక్ష్మణ! వైదేహీ యాం హిత్వా త్వమిహాగతః. ౨

రాజ్యభ్రష్టస్య దీనస్య దణ్డకా న్పరిధావతః,
క్వ సా దుగిఖసహాయా మే వైదేహీ తనుమధ్యమా. 3

యాం వినా నోత్సహే వీర! ముహూర్త మపి జీవితుం,
క్వ సా ప్రాణసహాయా మే సీతా సురసుతోపమా. ౪

పతిత్వ మమరాణాం వా పృథివ్యా శ్చాపి లక్ష్మణ!,
తాం వినా తపనీయాభాం నేచ్ఛేయం జనకాత్మజామ్. ౫

కచ్చి జ్జీవతి వైదేహీ! ప్రాణైర ప్రియతరా మమ,
కచ్చి త్ప్రవ్రాజనం సౌమ్య! న మే మిథ్యా భవిష్యతి. ౬

సీతానిమి త్తం సౌమిత్రే! మృతే మయి గతే త్వయి,
కచ్చి త్సకామా సుఖితా కైకేయీ సా భవిష్యతి. ౭

సపుత్రరాజ్యం సిద్ధార్థాం మృతపుత్రా తపస్వినీ,
ఉపస్థాస్యతి కౌసల్యా కచ్చి త్సౌమ్య! న కైకయీమ్. ౮

ఏఁబదియొనిమిదవ సర్గము

ధర్మాత్ముఁడగు దశరథమహారాజు పుత్రుఁడైన రాముఁడు శూన్యంబగు మహారణ్యంబున సీతాదేవిని విడిచివచ్చినవాఁడును దీనుఁడునగు లక్ష్మణుం జూచి యిట్లని యడిగెను. ౧

లక్ష్మణుఁడా! ఎవ్వతె దండకారణ్యంబునకు వచ్చుచున్న నన్ను వెంబడించి వచ్చెనో అట్టి సీతను నీ విప్పుడు విడిచి వచ్చినావే; ఆ సీత యిప్పు డెచ్చట నున్నది? ౨

రాజ్యభ్రష్టుఁడనై దీనుఁడనై దండకారణ్యంబునం దిరుగుచున్న నాతో సమానముగా దుఃఖము ననుభవించుచు నాకుఁ దోడుగానున్న సన్న నడుముగల యాసీత యెచ్చట నున్నది? ౩

పరాక్రమశాలివగు లక్ష్మణుఁడా! ఎవ్వతెను విడిచి నేను ముహూర్త కాలమేని జీవింపఁజాలనో అట్టి దేవకన్యతో సరిపచ్చునట్టి నా ప్రాణంబులకుఁ దోడైన సీత యెచ్చట నున్నది? ౪

లక్ష్మణుఁడా! బంగారుచాయవంటి దేహముగల జనకమహారాజ పుత్రియగు నాసీత లేనియెడ దేవేంద్రత్వముగాని భూమండలాధిపత్యముగాని నా కెంతమాత్ర మక్కఱలేదు. ౫

సౌమ్యుఁడవగు లక్ష్మణుఁడా! నాకుఁ ప్రాణంబులకన్నను ప్రియయయిన సీత బ్రతికియున్నదా? సీతా వియోగమువలన నే నిప్పుడె ప్రాణంబులు వదలఁగాఁ బదునాలుగు సంవత్సరములు వనవాసముసేయుటయును నా వ్రతము తప్పిపోనుగదా? ౬

లక్ష్మణుఁడా! సీత నశించుటవలన నేనును మరణంబు నొంది నీవు అయోధ్యకుఁ బోఁగానే ఆకైకేయి నిన్నుం జూచి తనకోర్కి యీడేఱెనని సుఖంబు నొందఁగలదా యేమి? ౭

అట్లు పుత్రుఁడనైన నేనును మృతినిబొంది కనికరింపఁదగిన స్థితిలో నుండు కౌసల్యాదేవి కొడుకుతోను దొరతనముతోనుం గూడినదియుఁ దన

యది జీవతి వై దేహీ గమిష్యామ్యాశ్రమం పునః,
సువృత్తా యది వృత్తా సా ప్రాణాం స్త్యక్ష్యామి లక్ష్మణ!. ౯

యది మా మాశ్రమగతం వై దేహీ నాభిభాషతే,
పునగ ప్రహసితా సీతా వినశిష్యామి లక్ష్మణ!. ౧౦

బ్రూహి లక్ష్మణ! వై దేహీ యది జీవతి వా నవా,
త్వయి ప్రమత్తే రక్షోభి ర్భక్షితా వా తపస్వినీ. ౧౧
సుకుమారీ చ బాలా చ నిత్యం చాదుఃఖదర్శినీ,
మద్వియోగేన వై దేహీ వ్యక్తం శోచతి దుర్మనాః. ౧౨

సర్వథా రక్షసా తేన జిహ్మేన సుదురాత్మనా,
వదతా లక్ష్మణే త్యుచ్చై స్త్వయాపి జనితం భయమ్. ౧౩
శ్రుతస్తు శబ్దో వైదేహ్యా స స్వకస్సదృశో మమ,
త్రస్తయా ప్రేషితస్త్వం చ ద్రష్టుం మాం శీఘ్ర మాగతః.

సర్వథా తు కృతం కష్టం సీతా ముత్సృజతా వనే,
ప్రతికర్తుం నృశంసానాం రక్షసాం దత్త మన్తరమ్. ౧౪

దుఃఖితాగ ఖరఘూతేన రాక్షసాః పిశితాశనాః,
తై స్సీతా నిహతా ఘోరై ర్భవిష్యతి న సంశయః. ౧౫

ఆహోఽస్మిన్న వ్యసనే మగ్న స్సర్వథా శత్రుసూదన!,
కిం న్వదానీం కరిష్యామి శబ్దే ప్రాప్తవ్య మీదృశమ్. ౧౬

కోర్కలన్నియు నీడేర్చుకొన్నదియు నగు కైకేయిని వినయంబున సేవింపు చుండఁ గలదాయేమి? ౮

లక్ష్మణుఁడా! సీత బ్రతికియుండునేని మఱల నాశ్రమంబునకు వచ్చెదను. సదాచారసంపన్నయగు నాసీత మృతిఁబొందియుండినయెడఁ బ్రాణంబులు విడిచెదను. ౯

లక్ష్మణుఁడా! నే నాశ్రమంబునకుఁ జేరఁగానే సీత మొగంబునం జిఱునగ వొప్ప మధురాలాపంబు లాడుచు నాచెంతకు రాకుండునేని నేను దక్షణంబ మరణంబు నొందుదును. ౧౦

లక్ష్మణుఁడా! సీత బ్రతికియున్నదా లేదా? చెప్పు లేక నీవు ఏమఱి యుండఁగా రాక్షసులు చూచి దిక్కులేనిసీతను భక్షించివేసినారా? ౧౧

సుకుమారశరీరయును బిన్నవయస్సుదియు నెప్పుడును దుఃఖమునెఱుం గనిదియు నగుసీత నావియోగంబు గలుగుటచే దుఃఖంబునొందగలదు. ఇది స్పష్టము. ౧౨

కపటియు దురాత్ముఁడు నగు నారాక్షసుఁడు "లక్ష్మణుఁడా" యని గట్టిగా నఱచుటచేత శూరుఁడవగు నీకును భయంబు గలిగినది. ౧౩

నా కంఠధ్వని యట్లు రాక్షసుఁడు కూసినమాటను సీత వినియుం డును. అంత భయపడి నిన్నుఁ బంపఁగా నీవు నన్నుఁ జూచుటకై శీఘ్రంబున వచ్చినావని తలంచెదను. ౧౪

అడవియందు సీత నొంటి విడిచి వచ్చుటచేత నీవు చాలఁ గష్టము గావించినావు. క్రూరులగు రాక్షసులకు మనపై వైరంబు దీర్చుకొనుట కవకా శంబు లేకుండినది. ఇప్పుడు నీవు అవకాశము గలిగించితివి. ౧౫

మాంసాహారులగురాక్షసులు నేను ఖరుని వధించుటచేఁ జాలదుఃఖంబు నొందియున్నారు. భయంకరాకారులగు నారాక్షసులు సీతను వధించియుం దురు. సందియము లేదు. ౧౬

శత్రువులం జంపునట్టి లక్ష్మణుఁడా! అయ్యో! నే నిప్పు డీవ్యసన సముద్రమునందు మునింగి యేమి చేయఁగలను? ఇట్టియాపదను బొందవలసి

ఇతి సీతాం వరారోహాం చిన్తయ న్నేవ రాఘవః,
ఆజగామ జనస్థానం త్వరయా సహలక్ష్మణః. ౧౮
విగర్హమాణోఽనుజ మార్తరూపం
క్షుధాశ్రమా చ్చైవ పిపాసయా చ,
వినిశ్శ్వసన్ శుష్కముఖో వివర్ణ
ప్రతిశ్రయం ప్రాప్య సమీక్ష్య శూన్యమ్. ౧౯
స్వ మాశ్రమం సమ్ప్రవిగాహ్య వీరో
విహంగదేహా ననుసృత్య కాంశ్చిత్,
వీత త్తదిత్యేవ నివాసభూమా
ప్రహృష్టరోమా వ్యథితో బభూవ. ౨౦

ఇతి శ్రీమదరణ్యకాణ్డేఽష్టపఞ్చాశ స్సర్గః.

ఏకోనషష్టితమస్సర్గః

అథాఽశ్రమా దుపావృత్త మన్తరా రఘునన్దనః,
పరిపప్రచ్ఛ సౌమిత్రిం రామో దుఃఖార్దితం పునః. ౧

త మువాచ కిమర్థం త్వమాగతోఽపాస్య మైథిలీం,
యదా సా తవ విశ్వాసా ద్వనే విరహితా మయా. ౨

దృష్ట్వై వాభ్యాగతం త్వాం మే మైథిలీం త్యజ్య లక్ష్మణ!,
శఙ్కమానం మహా త్రాపం య త్సత్యం వ్యథితం మనః. 3

స్ఫురతే నయనం సవ్యం బాహు శ్చ హృదయం చ మే,

నట్లు విధియున్నదని తలంచెదను. అని రాముఁడు లక్ష్మణునితోఁ బెఁపెన్నెను.

రాముఁ డీప్రకారంబున సుందరంబులగు పిఱుందులుగల సీతనే తలం చుచు లక్ష్మణునితోఁ గూడ వేగంబున జనస్థానంబునకుఁ బోయెను. ౧౪

పరాక్రమవంతుఁడగు రాముఁడు దుఃఖితుఁడైయున్న తమ్ముని లక్ష్మణు నీప్రకారంబున నిందించుచు ఱాకలిదప్పులవలనను శ్రమంబువలనను నిట్టూర్పులు పుచ్చుచు ఎండినకోరుగలవాఁడై వివర్ణుఁడై తనయాశ్రమ సమీపప్రదేశ మునకుఁ బోయి యచ్చట సీతం గానక యంత నాశ్రమంబుఁ జొచ్చి యచ్చటను బ్రియురాలిం గానక విహారప్రదేశంబులం జూచి యాక్రీడా వాసస్థానంబునందు "ఈ ప్రదేశం బిట్టిది ఇది యట్టి"దని చెప్పుచు మేనం గగుర్పాటు గదురఁ బరమదుఃఖితుఁడయ్యె. ౧౫-౨౦

ఇది యేఁబదియెనిమిదవసర్గము.

వేఁబదితొమ్మిదవసర్గము

అంత రఘువంశమునకు సంతోషంబు గలిగించునట్టి రాముఁడు ఆశ్ర మముననుండి వచ్చిన పరమదుఃఖితుఁడగు లక్ష్మణుని దారినడుమం జూచి మఱల నిట్టని యడిగెను. ౧

రాముఁడు లక్ష్మణుఁ జూచి యిట్లనియె. నేను నీయందలి నమ్మకంబున సీతను వనంబునందు విడిచిపోయియుండఁగా నీవు ఆబిడను విడిచి యెందుకు వచ్చితివి? ౨

లక్ష్మణుఁడా! సీత నడవిలో విడిచివచ్చిన నిన్నుఁ జూచినంతనె సీత కేమో మహాభయంబు గలిగియుండునని భయంబునొంది నామనస్సు వాస్త వముగా మిక్కిలియు దుఃఖము నొందినది. ౩

లక్ష్మణుఁడా! సీతను విడిచివచ్చుచున్న నిన్ను దూరంబుననుండి దారిలోఁ జూచినంతనె నాయెడమకన్నులు ఎడమభుజంబును వక్షంబును అదరుచున్నవి.

దృష్ట్వా లక్ష్మణ! దూరే త్వాం సీతావిరహితం పథి. ౬
ఏవ ముక్తస్తు సౌమిత్రి ర్లక్ష్మణ శ్శుభలక్షణః,
భూయో దుగఖసమావిష్టో దుగఖితం రామ మబ్రవీత్. ౫
న స్వాయం కామకారేణ తాం త్యక్త్వాఽహా మి హాగతః,
ప్రచోదిత స్తయై వో క్తై స్త్వత్సకాశ మి హాగతః. ౬

ఆర్యేణేవ పరాక్రుష్టం హా సీతే! లక్ష్మణేతి చ,
పరిత్రా హీతి య ద్వాక్యం మైథిల్యా స్త చ్ఛ్రుతిం గతమ్. ౭

సా త మార్తస్వరం శ్రుత్వా తవ స్నే హేన మైథిలీ,
గచ్ఛగచ్ఛేతి మా మాహ రుదతీ భయవిహ్వాలా. ౮

ప్రచోద్యమానేన మయా గచ్ఛేతి బహుశ స్తయా,
ప్రత్యుక్తా మైథిలీ వాక్య మిదం త్వత్స్నేహ్యయాన్వితమ్. ౯

న త త్పశ్యా మ్యహం రక్షో య దస్య భయ మావహేత్,
నిర్వృతా భవ నాస్త్యేతత్కథా పేవ ముదాహృతమ్. ౧౦

విగర్హితం చ నీచం చ కథ మార్యోఽభిధాస్యతి,
త్రా హీతి వచనం సీతే! య స్త్రాయే త్త్రిదశా నపి. ౧౧

కిం నిమి త్తం తు కే నాపి భ్రాతు రాలమ్బ్య మే స్వరం,
రాక్షసేనేరితం వాక్యం త్రాహి త్రాహీతి శోభనే!. ౧౨

అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౪

మంగళకరంబులగు లక్షణంబులుగల సుమిత్రాపుత్రుఁడగు లక్ష్మణుఁడు ఇటు రాముఁడు చెప్పిన మాటలను విని దుఃఖితుఁడై యిట్లని చెప్పెను. ౫

నేనై స్వేచ్ఛగా సీత నచ్చట విడిచి యిచ్చటికి వచ్చినవాఁడనుగాను. ఆసీతయె అతితీక్ష్ణములగు మాటలచేఁ బొమ్ము పొమ్మని పలుమాఱు ప్రేరింపఁగా నేను నీయొద్ద కిచ్చటికి వచ్చినానుగాని వేఱుగాదు. ౬

"అయ్యో! సీతా లక్ష్మణుఁడా" అనియుం "రక్షింపుము" అనియుం నీ కంఠధ్వని ననుసరించి యేమాట యారాక్షసునిచే నఱవఁబడినదో ఆమాట సీతాదేవిచెవి సోఁకెను. ౭

సీత యీ యేడ్పును విన్నంతనె నీయందలిస్నేహముచేత నీకేమో యాపద వాటిల్లె ననుభయంబున గడగడవణంకుచు రోదనంబు సేయుచు నన్ను నీయొద్దకుఁ బొమ్ముపొమ్మని బలాత్కారముచేసెను. ౮

అట్లు సీత పలుమాఱు నన్నుఁ బొమ్మని చెప్పఁగా నేను నీ భార్య పరాక్రమంబులయందు దృఢమయిన నమ్మకముగలవాఁడ నగుటచే నాబిడం జూచి యిట్లని చెప్పితిని. ౯

రామునకు భయంబు గలిగించునట్టి రాక్షసుఁడీ ప్రపంచంబున నేలేఁడు. ఇది రాముఁ డఱచినమాటగాదు. నీవు సుఖంబు నొందుము. ఎవ్వఁడో యిట్లు కూసినాఁడు గాని వేఱుగాదు. ౧౦

దేవతలనైనను భయంబు గలిగినప్పుడు రక్షింపఁజాలినట్టి రాముఁడు మహాకులంబునఁ బుట్టిన శూరునకు నిందితంబును అందును ఆపత్కాలంబున స్త్రీని బిలుచుటచే నతినీచంబు నగు "సీతా! రక్షించుము" అను నీమాట నెట్లు చెప్పును? ౧౧

మంగళరూపిణివగు సీతా! ఎవ్వఁడో యొకరాక్షసుఁడు ఏదోయొక ప్రయోజనము నుద్దేశించి నాయన్నయగు రాముని కంఠధ్వనికి సరిగా నుండునట్లు "రక్షించు రక్షించు" మని యఱచినాఁడేగాని వేఱుగాదు. ౧౨

విస్వరం వ్యాహృతం వాక్యం లక్ష్మణ! త్రాహి మా మితి,
న భవత్యా వ్యథా కార్యా కునారీజనసేవితా. ౧౩

అలం వైక్లబ్య మాలమ్బ్య స్వస్థా భవ నిరుత్సుకా,

న సోఽస్తి త్రిషు లోకేషు పుమా న్వై రాఘవం రణే. ౧౪
జాతోవా జాయమానోవా సంయుగే యః పరాజయేత్,
న జయ్యో రాఘవో యుద్ధే దేవై శ్శక్రపురోగమైః. ౧౫

ఏవ ముక్తా తు వై దేహీ పరిమోహితచేతనా,
ఉవాచాశ్రూణి ముఞ్చన్తీ దారుణం మా మిదం వచః. ౧౬
భావో మయి తవాత్యర్థం పాప ఏవ నివేశితః,
వినష్టే భ్రాతరి ప్రాప్తుం నచ త్వం మా మవాప్స్యసి. ౧౭

సంకేతా ద్భరతేన త్వం రామం సమనుగచ్ఛసి,
క్షిప్తం హి యథాఽత్యర్థం నైన మభ్యవపద్యసే. ౧౮

రిపుః ప్రచ్ఛన్నచారీ త్వం మదర్థ మనుగచ్ఛసి,
రాఘవ స్యాన్తరప్రేప్సు స్త్వ మైనం నాభిపద్యసే. ౧౯

ఏవ ముక్తో హి వై దేవ్యా సంరబ్ధో రక్తలోచనః,
కోపా త్ప్రస్ఫురమాణోష్ఠ ఆత్మా దభినిర్గతః. ౨౦

"లక్ష్మణుఁడా ! నన్ను రక్షింపుము" అని చెప్పినమాటధ్వని వికృతముగా వినంబడినది కాఁబట్టి చక్కఁగా నాలోచించినచో నది రామధ్వని యనియె తోఁచదు ; కావున కుత్సితస్త్రీలవలె నుత్తమస్త్రీవగు నీ విట్లు దుఃఖించుట యుక్తముగాదు. ౧౩

దుఃఖము వదిలి నెమ్మదిగా నుండుము. నన్నుబంపవలెనను తలంపును విడువుము.

యుద్ధంబున రాముని గెలువఁగలయట్టి పురుషుఁడు ముల్లోకంబులం దెచ్చటను ఇదివఱకుఁ బుట్టియుండఁడు, ఇంకం బుట్టనుంబోఁడు. ౧౪

దేవేంద్రుని ముందిడుకొని దేవతలంద ఱెత్తివచ్చినను యుద్ధంబున రాముని జయింపఁజాలరు. అని సీతతోఁ జెప్పితిని. ౧౫

ఈప్రకారము నేను జెప్పినంత సీతయుక్తాయుక్తబుద్ధి లేక కన్నీళ్లు విడుచుచు నన్నుఁ జూచి భయంకరంబులగు మాటల నిట్లని చెప్పెను. ౧౬

అన్న యెట్టయినను నాశంబు నొందినంత నన్నుఁ బొందవలె నని నీవు నాయందు మిక్కిలియుఁ బాపిష్ఠంబగు నభిప్రాయమునే యుంచియు న్నావు. అయితే నీవేమొ నన్నుఁబొందఁజాలవు. ౧౭

ఇంత అఱచినను రాముని యొద్దకుఁబోవుటకు నీ కిష్టముగాలేదే కావున నీవు భరతునితో సంకేతముచేసికొని రాముని వెంబడి కపటంబున నిట్లు వచ్చుచున్నావుకాని వేఱుగాదు. ౧౮

నీవు శత్రుఁడవు. కపటవేషంబుతో నున్నావు. రాముని కెప్పుడు వినాశంబు గలుగునో యని నాకొఱకై వెంబడివచ్చుచున్నావు. అందువలననే నీవు ఆపత్కాలంబున రాముని యొద్దకుఁ బోయి సాహాయ్యము సేయనొల్ల కున్నావు. అని సీత నాతోఁ జెప్పినది. ౧౯

ఇట్లు సీత చెప్పఁగానే నేను కోపంబు నొంది సంరబ్ధుఁడనై కన్నుల నెఱ్ఱఁదనంబుఁ గదురఁ బెదవు లదర నాశ్రమంబు వెడలి నీ కెదురుగా వచ్చితిని. అని లక్ష్మణుఁడు రాముని తోఁ జెప్పెను. ౨౦

ఏవం బ్రువాణం సౌమిత్రిం రామ స్సన్తాపమోహితః,
అబ్రవీ ద్దుష్కృతం సౌమ్య! తాం వినా యత్త్వ మాగతః.
జాన న్నపి సమర్థం మాం రక్షసాం వినివారణే,
అనేన క్రోధవాక్యేన మైథిల్యా నిస్సృతో భవాన్. ౩౭
నహి తే పరితుష్యామి త్యక్త్వా య ద్యాసి మైథిలీమ్,
క్రుద్ధాయాః పరుషం శ్రుత్వా స్త్రియా శ్చ త్వ మిహాగతః.

సర్వథా త్వపనీతం తే సీతయా యత్ప్రచోదితః,
క్రోధస్య వశ మాపన్నో నాకరో శ్శాసనం మమ. ౩౮
అసౌ హి రాక్షస శ్శేతే శరే ణాభిహతో మయా,
మృగరూపేణ యేనాహ మాశ్రమా దపవాహితః. ౩౯

విక్రృష్య చాపం పరిధాయ సాయకం
సలీలబాణేన చ తాడితో మయా,
మార్గం తనుం త్యజ్య స విక్లబస్వరో
బభూవ కేయూరధర స్సరాక్షసః. ౪౦

శరాహతే నైవ తదా ర్తయా గిరా
స్వరం మమాఽలమ్బ్య సుదూరసంశ్రవం,
ఉదాహృతం తద్వచనం సుదారుణం
త్వ మాగతో యేన విహాయ మైథిలీమ్. ౪౧

ఇతి శ్రీమదరణ్యకాణ్డ ఏకోనషష్టితమస్సర్గః.

రాముఁడు పరమదుఃఖితుఁడై దేహంబు దెలియక యిట్లు చెప్పుచున్న లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. సౌమ్యుఁడా! సీతను విడిచి నీవు వచ్చుట మిక్కిలి తప్పయిన పని. ౨౧

నీవు నేను రాక్షసులం జయింప సమర్థుఁడనని యెఱింగియు సీత చెప్పిన యా కోపవచనముచే నిట్లు సీత నొంటి విడిచి వచ్చినావు గదా! ౨౨

నీవు సీతను విడిచి వచ్చినావు కావున నిన్నుఁ జూడ వాకు సంతోషము కలుగలేదు. స్త్రీ కోపంబునొంది యేమో పరుషముగాఁ బెట్టిపలికితే నీవు అంతటితో నాబిడను విడిచి వచ్చినావు. ఇది యెంతమాత్రము యుక్తము కాదు. ౨౩

నీవు సీత చెప్పినమాటలు విని క్రోధపరవశుఁడవై నాయాజ్ఞను మీఱినావు. అన్నివిధంబులఁ జూచినను ఇది నీది గొప్ప తప్పు. ౨౪

ఎవ్వఁడు మృగరూపంబు ధరించి మోసంబున నన్నాశ్రమంబుననుండి దూరంబు తొలఁగఁదీసికొని పోయెనో ఆ రాక్షసుం డిదిగో నా బాణముచే హతుఁడై నేలంబడియున్నాఁడు. ౨౫

నేను వింట విలాసార్థముగా నుండు బాణంబుఁ గూర్చి యాకర్షించి వేయఁగా నతం డా బాణంబుచే హతుఁడై యేమ్చుచు మృగదేహము విడిచి బాహుపురులతో నొప్పునట్టి రాక్షసరూపంబు నొందెను. ౨౬

అప్పుడు బాణహతుఁడైనంతనే యారాక్షసుఁడు ఆర్తస్వరంబున నాకంఠధ్వని ననుసరించి బహుదూరము చక్కఁగా వినునట్లు భయంకరమయిన యామాట నఱచినాఁడు దాని విని నీవు సీతను విడిచి వచ్చినావు. అని రాముఁడు లక్ష్మణునితోఁ బెట్టిపలికెను. ౨౭

ఇది యేఁబదితొమ్మిదవసర్గము.

షష్టితమస్సర్గః

భృశ మావ్రజమానస్య తస్యాధో వామలోచనం,
ప్రాస్ఫుర చ్చాస్ఖల ద్రామో వేపథు శ్చా ప్యజాయత. ౧

ఉపాలక్ష్య నిమిత్తాని సోఽశుభాని ముహుర్ముహుః,
అపి క్షేమం ను సీతాయా ఇతి వై వ్యాజహార చ. ౨

త్వరమాణో జగామాథ సీతాదర్శనలాలసః,
శూన్య మావసథం దృష్ట్వా బభూవోద్విగ్న మానసః. ౩

ఉద్భ్రమ న్నివ వేగేన విక్షిప న్రఘునన్దనః,
తత్ర తత్రోటజస్థాన మభివీక్ష్య సమన్తతః. ౪

దదర్శ పర్ణశాలాం చ రహితాం సీతయా తదా,
శ్రియా విరహితాం ధ్వస్తాం హేమన్తే పద్మినీ మివ. ౫

రుదన్త మివ వృక్షైశ్చ మ్లానపుష్పమృగద్విజం,
శ్రియా విహీనం విధ్వస్తం సన్త్యక్తవనదేవతమ్. ౬

విప్రకీర్ణాజినకుశం విప్రవిద్ధబృసీకటం,
దృష్ట్వా శూన్యం నిజస్థానం విలలాప పునఃపునః. ౭

హృతామృతా వా నష్టా వా భక్షితా వా భవిష్యతి,
నీలీనా ప్యథ వా భీరు రథ వా వనమాశ్రితా. ౮

గతా విచేతుం పుష్పాణి ఫలాన్యపి చ వా పునః,
అథవా పద్మినీం యాతా జలార్థం వా నదీం గతా. ౯

యత్నా న్మృగయమాణ స్తు నాససాద వనే ప్రియాం,

అఱువదియవ సర్గము

అట్లు రాముఁడు ఆశ్రమంబునకు వచ్చుచుండఁగా అతని యెడమకంటి క్రిందిభాగము మిక్కిలియు నదరినది; రాముఁడు నడచునప్పుడు తొట్రు పడెను. ఆతనిదేహమున వడఁకు పుట్టినది. ౧

ఆ రాముఁడు మాటిమాటికి దుర్నిమిత్తంబు లెచ్చుగాఁ బొటసూపుటం జూచి "సీతకు క్షేమంబు గలుగునా స్వామీ!" అని చెప్పెను. ౨

అంత రాముఁడు సీతం జూడవలెనను తొందరచే నతివేగంబున నాశ్ర మంబునకుఁ బోయి యందు సీత లేకుండుటం జూచి పరదుఃఖితుం డయ్యె. ౩

రాముఁడు ఎగిరినట్లు అతివేగంబున దుఃఖపారవశ్యంబుచేఁ జేతులుఁ గాళ్ళు విదిలించుచు నచ్చటచ్చట సీతయుండు ప్రదేశముల నన్నింటినిం జూచి సీత లేకుండుటచేఁ గాంతిహీనమయి హేమంతర్తువునందుఁ జెడిపోయి యుండు తామరకొలంకుంబోలియున్న పర్ణశాలం జూచెను. ౪,౫

రాముఁడు వికృతస్వరంబులగు తుమ్మెదలతోఁ గూడినవగుటచే రోదనంబు సేయఁనట్లున్న వృక్షంబులతోఁ గూడినదియు వాడినపూలును దీనములగు మృగపక్షులును గలదియుఁ గాంతిహీనంబును ధ్వంసంబునొందినదియు వనదేవతలచేఁ బరిత్యక్తంబును అచ్చటచ్చట వెదచల్లంబడియుండు కృష్ణాజి నంబులును దర్భలును ఆసనంబులును చాఁపలును గలదియుఁ శూన్యంబునగు తన యాశ్రమంబుఁ జూచి మాటిమాటికి విలపించెను. ౬,౭

భీరువగు సీత రాక్షసులచే నపహరింపఁబడినదో, మరణంబు నొందినదో, నష్టయయినదో, భక్షింపఁబడినదో, లేకయెండేని దాఁగియున్నదో లేక వనంబునకే పోయియున్నదో!. ౮

సీత పూలనుగాని ఫలంబులనుగాని కోయుటకే పోయినదో; లేక విహారార్థము తామరకొలనునకే పోయినదో; లేక జలంబుగొనివచ్చుటకై నదికే పోయెనో. అని రాముఁడు విలపించెను. ౯

రాముఁ డట్లు మహాప్రయాసముతో నెంత వెదకినను వనంబునఁ బ్రియురాలిం గానఁడయ్యె.

శోకరక్తేక్షణ శ్శోకా దున్మత్త ఇవ లక్ష్యతే. ౧౦
వృక్షా దృక్షం ప్రధావం త్స గిరే శ్చాద్రిం నదా న్నదీం,

బభూవ విలప న్రామ శ్శోకార్ణవపరిప్లుతః. ౧౧

అపి కాచి త్త్వయా దృష్టా సా కదమ్బప్రియా ప్రియా,
కదమ్బ! యది జానీషే శంస సీతాం శుభాననామ్. ౧౨

స్నిగ్ధపల్లవసఙ్కాశా పీతకాశేయవాసినీ,
శంసస్వ యది వా దృష్టా బిల్వ! బిల్వోపమ స్తనీ. ౧౩

అథవాఽర్జున! శంస త్వం ప్రియాం తా మర్జున్నప్రియాం,
జనకస్య సుతా భీరు ర్యది జీవతి వా నవా. ౧౪

కకుభః కకుభోరూం తాం వ్యక్తం జానాతి మైథిలీం,
యథా పల్లవపుష్పాఢ్యో భాతి హ్యేష వనస్పతిః. ౧౫

భ్రమరై రుపగీత శ్చ యథా ద్రుమవరో హ్యయం,
వేష వ్యక్తం విజానాతి తిలక స్తిలకప్రియామ్. ౧౬

అశోక! శోకాపనుద! శోకోపహతచేతసం,
త్వన్నామానం కురు క్షిప్రం ప్రియాసన్దర్శనేన మామ్. ౧౭

రాముఁడు దుఃఖాతిశయంబునఁ గన్నుల నెట్టిఁదనంబు గదుర దుఃఖపరవశుండై పిచ్చిపట్టినట్లు ఒక వృక్షంబుననుండి మఱియొకవృక్షంబు నొద్దకును ఒక పర్వతంబుననుండి మఱియొక పర్వతమునొద్దకును ఒక నదియొద్దనుండి మఱియొకనదియొద్దకును బరుగెత్తుచుండెను. ౧౦

అట్లు రాముఁడు దుఃఖసముద్రంబున మునింగి యీ ప్రకారంబున విలపించుచుండెను. ౧౧

కదంబవృక్షమా! కదంబపుష్పములయందుఁ బ్రీతిగల నాప్రియురాలయిన సీతయను నొకానొక స్త్రీని నీవు చూచినావా? ఆబిడ మొగము సుందరముగా నుండును. తెలిసియుండునేని ఆబిడ యెక్కడనున్నదో నాకుఁ దెలుపుము. ౧౨

బిల్వవృక్షమా! సుందరమయిన చిగురుటాకువంటి దేహముగలదియుఁ బసపుపట్టువస్త్రము కట్టుకొనియుండునదియు బిల్వఫలంబులవంటి స్తనములు గలదియుఁ నగు సీతను జూచియుందువేని యాబిడ యెచట నున్నది? చెప్పుము. ౧౩

అటుగాదేని అర్జునవృక్షమా! నీయం దధికప్రీతిగల నాప్రియురాలి సంగతిని నీవైనం జెప్పుము. భీరువగు జనకమహారాజపుత్రి బ్రతికియున్నదా? లేదా? ౧౪

ఈకకుభవృక్షము పల్లవంబులతోను బుష్పంబులతోనుం బ్రకాశించుచున్నది. కాఁబట్టి యీకకుభవృక్షమునకుఁ దనవంటి తొడలుగల సీతసంగతి స్పష్టముగాఁ దెలిసియుండును. ౧౫

ఈ తిలకవృక్షము భ్రమరగానముతో నొప్పుచున్నది కాఁబట్టి దీనికిఁ దనయం దధికప్రీతిగల సీతసంగతి చక్కఁగాఁ దెలిసియుండును. ౧౬

ఆశోకవృక్షమా! నీ వెప్పుడును దుఃఖముఁ బోఁగొట్టుదువు. దుఃఖితుఁడనగు నాకు నాప్రియురాలిం జూచి శీఘ్రమున నన్ను దుఃఖములేనివానిఁగాఁ జేయుము. ౧౭

యది తాల! త్వయా దృష్టా పక్వతాలఫల స్తనీ,
కథయస్వ వరారోహాం కారుణ్యం యది తే మయి. ౧౮

యది దృష్టా త్వయా సీతా జమ్బు! జమ్బూబ్జఫలోపమా,
ప్రియాం యది విజానీషే నిశ్శఙ్కం కథయస్వ మే. ౧౯

అహో! త్వం కర్ణికారాద్య సుపుష్పైర్ణ శోభసే భృశం,
కర్ణికారప్రియా సాధ్వీ శంస దృష్టా ప్రియా యది. ౨౦

చూతనీపమహాసాలా న్వనసా న్నూరవా న్ధవాన్,
దాడిమా నసనా న్నత్వా దృష్ట్వా రామో మహాయశాః. ౨౧
మల్లికామాధవీ శ్చైవ చమ్పకాక్ష కేతకీ స్తథా,
పృచ్ఛ న్రామో వనే భ్రాన్త ఉన్మత్తఇవ లక్ష్యతే. ౨౨

అథవా మృగశాబాక్షీం మృగ! జానాసి మైథిలీం,
మృగవిప్రేక్షణీ కాన్తా మృగీభి స్సహితా భవేత్. ౨౩

గజ! సా గజనాస్తోరూ ర్యది దృష్టా త్వయా భవేత్,
తాం మన్యే విదితాం తుభ్య మాఖ్యాహి వరవారణ!. ౨౪

శార్దూల! యది సా దృష్టా ప్రియా చన్ద్రనిభాననా,
మైథిలీ మమ విస్రబ్ధం కథయస్వ న తే భయమ్. ౨౫

కిం త్వావసి ప్రియే! దూరం దృష్ట్వాఽసి కమలేక్షణే!,

తాలవృక్షమా ! పక్వములయిన తాలఫలములవంటి స్తనములుగల సీతను నీవు చూచియుందువేని నాయందు నీకు దయగలపక్షమునకు సుందరములయిన పిఱుందులుగల యాసీత యెచ్చట నున్నదో నాకుఁ జెప్పుము. ౧౮

జంబూవృక్షమా ! సీతం జూచియుందువేని జంబూఫలంబులుంబోలె స్నిగ్ధమయిన మేనుగల నాప్రియురా లుండుస్థలము నీకుఁ దెలిసినపక్షమునకు నాకుఁ జక్కఁగాఁ జెప్పుము. ౧౯

కర్ణికారవృక్షమా ! నీ విప్పుడు సుందరంబులగు పుష్పంబులతోఁ నొప్పుచు నెంతయుఁ నాశ్చర్యంబు గలిగించుచున్నావు. నీపుష్పంబులపై నధిక ప్రీతి గలదియుం బతివ్రతయు నగు నాప్రియురాలిం జూచి యుందువేని యెచ్చట నున్నదో నాకుఁ జెప్పుము. ౨౦

మహాకీర్తిశాలియగు రామునిడు అట్లు వనంబునం దిరిగి తిరిగి చూత వృక్షంబులను గదంబవృక్షంబులను సాలవృక్షంబులను బనసవృక్షంబులను గురవకంబులను జంద్రచెట్లను దాడిమవృక్షంబులను అసనవృక్షంబులను మల్లె గురివెంద సంపెఁగ మొగిలి మొదలగువానినిం జూచి "సీత యెచ్చట నున్నది?" అని యడుగుచుఁ బిచ్చిపట్టినవానిపగిదిఁ జూపట్టుచుండెను. ౨౧

మృగమా ! ఈ వృక్షంబు లెఱుంగకున్నను జింకపిల్ల కన్నులవంటి కన్నులుగల సీతను నీవెఱింగియుందువు. జింకలువలెఁ జపలముగాఁ జూచుచున్నది కావున నాప్రియురాలు లేళ్లతోఁగూడి యుండును. ౨౨

గజమా! నీ తొండమువంటి తొడలుగల సీతను నీవు చూచియుందువేని నాకుఁ జెప్పుము. ఉత్తమగజమా ! ఆసీతసంగతి నీకుఁ దెలిసియుండునని తలంచెదను. ౨౩

వ్యాఘ్రమా ! చంద్రబింబమువంటి మొగముగల నాప్రియురాలయిన సీతం జూచితివేని నిర్భయంబుగా నాకుఁ జెప్పుము. ని న్నేమి చేయను భయపడవలదు. ౨౪

ప్రియురాలా ! ఏల పరుగెత్తెదవు? కమలంబులంబోలు కన్నులు

వృక్షై రాచ్ఛాద్య చాత్మానం కిం మాం న ప్రతిభాషసే. 28

తిష్ఠ తిష్ఠ వరారోహే! న తేఽస్తి కరుణా మయి,
నాత్యర్థం హాస్యశీలాఽసి కిమర్థం మా ముపేక్షసే. 29

పీతకాశేయకే నాసి సూచితా వరవర్ణిని!,
థావ న్త్యపి మయా దృష్టా తిష్ఠ యదర్థ స్తి సౌహృదమ్. 30

నైవ సా నూన మథవా హింసితా చారుహాసినీ,
కృచ్ఛ్రం ప్రాప్తం న మాం నూనం య థోపేక్షేతు మర్హతి. 31

వ్యక్తం సా భక్షితా బాలా రాక్షసైః పిశితాశనైః,
విభజ్యాఙ్గాని సర్వాణి మయా విరహితా ప్రియా. 30

నూనం తచ్ఛుభదన్తోష్ఠం సునాసం చారుకుణ్డలం,
పూర్ణచన్ద్ర మివ గ్రస్తం ముఖం నిష్ప్రభతాం గతమ్. 31

సా హి చమ్పకవర్ణాభా గ్రీవా గ్రైవేయశోభితా,
కోమలా విలపన్త్యా స్తు కున్తాయా భక్షితా శుభా. 32

నూనం విక్షిప్యమాణౌ తౌ బాహూ పల్లవకోమలౌ,
భక్షితౌ వేపమానాగ్రౌ సహస్తాభరణాఙ్గదౌ. 33

గలదానా! నిన్ను దూరంబునం జూచితిని. ఇంక నిలువుము. వృక్షంబులం డాఁగి నాతో మాటాడకున్నావేల? ౨౬

సుందరములయిన పిఱుందులుగలదానా! నిలునిలు పరుగెత్తకుమం. నీకు నాయందుఁ గొంచెమేని దయలేదు. నీవు అంతనవ్వులాటదానవు కావు. ఇప్పు డేల న న్నిట్లుపేక్షించి యాడించెదవు? ౨౭

చలికాలంబున వేఁడిగాను వేసంగికాలంబున చల్లఁగాను సుఖంబుగా నుండుదేహము గలిగి భర్తయం దనురాగముగలదానా! నీవు పరుగెత్తు చున్నను నీ పసపుపట్టుచీరచే నిన్నుఁ జూచినాను. నాయందు నీకు స్నేహము కలదేని పరుగెత్తక నిలువుము. ౨౮

సుందరమయినసగవుగల సీత లేనే లేదని తోఁచుచున్నది. రాక్షసు లచేఁ జంపఁబడియుండును. ఇది నిశ్చయము. అటుగానియెడ ఇట్లు దుఃఖితుఁడ నైన న న్నెంతమాత్ర ముపేక్షించియుండదు. ౨౯

నేను లేనప్పుడు మాంసమునే దినునట్టి రాక్షసులు బాలయగు ప్రియు రాలను అన్నియవయవంబులను వేఱువేఱఁ దీసి భక్షించియుందురు. ఇది స్పష్టము. ౩౦

మంగళకరంబులయిన దంతములును బెదవులును గలదియు సుందర మయిన ముక్కుగలదియు సుందరములయిన కుండలములతో నొప్పుచున్నదియు నిండుచందురునిం బోలినదియు నగు నాప్రియురాలిముఖంబు రాక్షసులచే భ్రింగఁబడినచో కాంతిహీనయయి యుండును. నిశ్చయము. ౩౧

సంపెంగపూవువంటి వన్నెగలదియుఁ గంఠాభరణముతో నొప్పుచు న్నదియు సుకుమారంబును మంగళలక్షణలక్షితంబు నగు సీతయొక్క కంఠమును ఆబిడ విలపించుచుండఁగా రాక్షసులు భక్షించియుందురు.

భక్షింతురను భయంబున నిట్టటువీవఁబడుచుండునయియు విదలింపఁబడు కొనలుగలవియు నగు కడియములతోను బాహుపుత్తులతోను ఒప్పుచున్న పల్లవసుకుమారంబులయిన యాప్రియురాలిచేతులంగూడ రాక్షసులు భక్షించి యుందురు.

NARAYANA MEMORIAL LIBRARY
D. P. R. I.
Acc. No. 33

మయా విరహితా బాలా రక్షసాం భక్షణాయ వై,
సార్థేనేవ పరిత్యక్తా భక్షీతా బహుబాన్ధవా. 3౪

హాలక్ష్మణ! మహాబాహో! పశ్యసి త్వం ప్రియాం క్వచిత్,
హాప్రియే క్వ గతా భద్రే! హా సీతే!తి పునఃపునః. 3౫

ఇత్యేవం విలప న్రామః పరిధావ న్వనా ద్వనమ్,
క్వచి దుద్భ్రమతే వేగా త్క్వచి ద్విభ్రమతే బలాత్. 3౬

క్వచి న్న త్త ఇవాభాతి కాన్తాన్వేషణతత్పరః,
స వనాని నదీ శైలా న్గిరిప్రస్రవణాని చ. 3౭
కాననాని చ వేగేన భ్రమత్యపరిసంస్థితః.

తథా స గత్వా విపులం మహాద్వనం
పరీత్య సర్వం త్వథ మైథిలీం ప్రతి,
అవిష్ఠితాశ స్స చకార మార్గణే
పునఃప్రియాయాః పరమం పరిశ్రమమ్. 3౮

ఇతి శ్రీమదరణ్యకాణ్డే షష్టితమస్సర్గః.

ఏకషష్టితమస్సర్గః

దృష్ట్వాఽశ్రమపదం శూన్యం రామో దశరథాత్మజః,
రహితాం పర్ణశాలాం చ విధ్వస్తా న్యాసనాని చ. ౧
అదృష్ట్వా తత్ర వై దేహీం సన్నిరీక్ష్య చ సర్వశః,

బాలయగు సీతను రాక్షసులు భక్షించుటకైయే నేను విడిచిపోయి నట్లయినది. తోడిబాటసారులచే విడువఁబడినస్త్రీ మృగాములచే భక్షింపఁ బడునట్లు సీత యిప్పుడు రాక్షసులచే భక్షింపఁబడినది. 30

అయ్యో! మహాబాహుఁడవగు లక్ష్మణుఁడా! నీ వెండేని ప్రియురాలిం జూచినావా! మంగళరూపిణివగు ప్రియురాలా! అయ్యో సీతా! నీ వెచ్చ టికిఁబోయినావు? అని మాటిమాటికి రాముఁడు విలపించెను. 31

రాముఁ డీప్రకారంబున విలపించుచు వనంబుననుండి వనంబునకుఁ దిరుగుచు ఒక్కచో దుఃఖాతిశయంబున జడపదార్థంబులనుంగూడ సీతాదేవి వృత్తాంతంబు నడుగుచు నొక్కచో సీతపోల్కిగలలతాములం జూచి సీతం జూచినట్లై భ్రమించి పరితపించుచు నుండెను. 32

అట్లు మఱియొకచోఁ బ్రియురాలి వెదకుచుఁ గైపునొందినవాఁడువలె మార్గామార్గవివేకంబులేక దిరుగుచుండెను.

రాముఁ డట్లు మనస్సునిలుకడలేక చిన్నయడవులను బెద్దయడవులను నదులను బర్వతంబులను సెలయేళ్ళను అతివేగంబున ఒక్కచో నుండి మఱి యొకచోటికిఁ దిరుగుచుండెను. 33

రాముఁ డట్లు అనంతంబగు నాగొప్పయరణ్యంబు నొంది యవ్వనం బంతయుఁ దిరిగి సీతం గానక మఱలఁ బ్రియురాలిని వెదకుటకై మఱియు నధికముగా శ్రమంబుఁ బొచ్చుకొనెను. 34

ఇది యఱువదియవ సర్గము.

అఱువదియొకటవసర్గము

దశరథమహారాజపుత్రుఁడగు రాముఁడు సీత లేకుండుటచేఁ బాడుపడి యుండు నాశ్రమంబును శూన్యమయినపర్ణశాలను జెడిపోయియున్న యాసనంబులనుం జూచి యంతటను వెదకి యచ్చట సీతం గానక సీతం బోల్కాని గట్టిగా నఱచి చేతులు కట్టుకొని యిట్టని చెప్పెను. 1, 2

ఉవాచ రామః ప్రాక్రుశ్య ప్రగృహ్య రుచిరౌ భుజౌ. ౧
క్వ ను లక్ష్మణ! వై దేహీ కం వా దేశ మితో గతా,
కేనాహృతా వా సౌమిత్రే! భక్షితా కేన వా ప్రియా. ౨

వృక్షేణాచ్ఛాద్య యది మాం సీతే! హసితు మిచ్ఛసి,
అలం తే హసితేనాద్య మాం భజస్వ సుదుఃఖితమ్. ౩

యది స్మ హ క్రీడసే సీతే! విశ్వస్తై ర్మృగపోతకైః,
ఏతే హీనా స్త్వయా సౌమ్యే! ధ్యాయ న్త్యా స్త్రాహి లేక్షణాః ౪

సీతయా రహితోఽహం వై నహి జీవామి లక్ష్మణ!,
మృతం శోకేన మహతా సీతాహరణజేన మామ్. ౫
పరలోకే మహారాజో నూనం ద్రక్ష్యతి మే పితా,

కథం ప్రతిజ్ఞాం సంశ్రుత్య మయా త్వ మభియోజితః. ౬
అపూరయిత్వా తం కాలం మత్సకాశ మిహాగతః,
కామవృత్త మనార్యం మాం మృషావాదిన మేవ చ. ౭
ధి క్త్వా మితి పరే లోకే వ్యక్తం వక్ష్యతి మే పితా,

వివశం శోకసంతప్తం దీనం భగ్నమనోరథమ్. ౮
మా మిహోత్సృజ్య కరుణం కీర్తి ర్నర మి వానృజుమ్,
క్వ గచ్ఛసి వరారోహే! మాం నోత్సృజ సుమధ్యమే!. ౯

లక్ష్మణుఁడా! సీత యెచ్చట? ఇచ్చటనుండి యెక్కడికిఁ బోయి నది? లక్ష్మణుఁడా! ఎవ్వఁ డపహరించినాఁడు? ప్రియంకరాలిని ఎవ్వఁడు భక్షించివేసినాఁడు?

సీతా! నీవు చెట్టుమఱుఁగున డాఁగియుండి నన్ను నవ్వుపట్టింపఁ గోరుదువేనియింక నీనవ్వుచాలును. నేను బరమదుఃఖితుఁడనైయున్నాను. నా యొద్దకు రమ్ము. ౪

సౌమ్యవగు సీతా! బహుకాలముగా లాలనము సేయుటచేత నీపట్ల భయమువదలియుండ నీజింకపిల్లలతోఁ గ్రీడింపుచుందువుగదా! ఆయీజింక పిల్ల లిప్పుడు నీవు లేకుండుటచేఁ గన్నుల నీళ్లుగాఁ జింతాక్రాంతములయి యున్నవి. ౫

లక్ష్మణుఁడా! నేను సీతను విడిచి బ్రతుకఁజాలనుగదా!

ఇట్లు సీతాపహరణంబునం గలిగినమహాదుఃఖమువలన నేను మృతిఁ బొందఁగా నన్ను స్వర్గంబున నాతండ్రి దశరథమహారాజు చూడఁగలఁడు. నిశ్చయము. ౬

పరలోకంబున నాతండ్రి నన్నుఁ జూచి "నీవు నాచే నాజ్ఞాపితుఁడవై యాజ్ఞాప్రకారము పదునాలుగు సంవత్సరములు వనవాసంబు గావించెద నని ప్రతిజ్ఞచేసి ఆపదునాలుగేండ్లు నిండుటకుమున్నె యిచ్చటికి నాయొద్ద కెట్లు వచ్చినావు? నీవు యథేచ్ఛముగా నాచరించువాఁడవు దుష్టుండవు అబద్ధము చెప్పువాఁడవు. నీవు దహింపఁబడుదువుగాక. అని నిందించును. సందేహము లేదు. ౬, ౮

సుందరములయిన పిఱుఁదులుగలదానా! సుందరమయిన సన్ననినడుము గలదానా! పరవశుఁడను బరమదుఃఖితుండను దీనుండను భగ్నమయిన మనోరథముగలవాఁడనగు నన్ను ఇచ్చట కపటియగు పురుషుని గీర్తి విడుచునట్లు విడిచిపెట్టి నీ వెచ్చటికిఁ బోయెదవు? నన్ను విడిచి నీ వెచ్చటికిఁ బోయెదవు?

త్వయా విరహిత శ్చాహం మోక్ష్యే జీవిత మాత్మనః,

ఇతీవ విలప న్రామ స్సీతాదర్శనలాలసః. ౧౧
న దదర్శ సుదుఃఖార్తో రాఘవో జనకాత్మజామ్,
అనాసాదయమానం తం సీతాం దశరథాత్మజమ్. ౧౨
పఙ్కమాసాద్య విపులం సీదన్త మివ కుఞ్జరమ్,
లక్ష్మణో రామ మత్యర్థ మువాచ హితకామ్యయా. ౧౩
మా విషాదం మహాబాహో! కురు యత్నం మయా సహ,
ఇదం చ హి వనం శూర! ఒహుకన్దరశోభితమ్. ౧౪

ప్రియ కాననసంచారా వనోన్మత్తా చ మైథిలీ,
సా వనం వా ప్రవిష్టా స్యా న్నలినీం వా సుపుష్పితామ్. ౧౫

సరితం వాఽపి సంప్రాప్తా మానవఞ్చుళసేవితామ్,
స్నాతుకామా నిలీనా స్యా ద్ధాసకామా వనే క్వచిత్ . ౧౬

విత్రాసయితుకామా వా లీనా స్యా త్కాననే క్వచిత్,
జిజ్ఞాసమానా వైదేహీ త్వాం మాం చ పురుషర్షభ!. ౧౭

తస్యా హ్యన్వేషణే శ్రీమన్!ఔప్ర మేవ యతావహే,

వనం సర్వం విచినవో యత్ర సా జనకాత్మజా. ౧౮
గన్యతే యది కాకుత్స్థ! మాస్మ శోకే మనః కృథాః,

నేను నిన్ను విడిచి నిమిషంబేని జీవించియుండఁజాలను ప్రాణంబులు విడిచెదను. అని రాముఁడు విలపించెను.

రాముఁడు సీతాదేవిం గానఁగోరి పరమదుఃఖితుఁడై యిట్లెంత విల పించినను సీతాదేవి గానరాదయ్యె. ౧౧

లక్ష్మణుఁడు అట్లు పెద్దబురదలోఁబడి నళించుగజంబువలె సీతంగానక దుఃఖసముద్రంబున మునుంగుచున్న దశరథమహారాజపుత్రుఁడగు రాముం జూచి మిక్కిలియు నతనిహితంబు గోరి యిట్లని చెప్పెను. ౧౨, ౧౩

మహాబాహుఁడవు శూరుఁడవు నగురాముఁడా! దుఃఖింపకుము. నాతోఁ గూడ సీతాదేవిని వెదకుటయందుఁ బ్రయత్నము గావింపుము. ఈయడవి గుహలవంటి లతాగృహములు పెక్కులు గలది. కావున సీతాదేవి యెందేని యుండవచ్చును. ౧౪

సీత అడవిం దిరుగుటయందు మిక్కిలియుఁ బ్రీయముగలది. కావున వనంబులోకిఁగాని చక్కఁగాఁ బుష్పించియుండు తామరకొలంకునకుఁగాని బోయియుండును. ౧౫

సీత స్నానముచేయవలెనని మానంబులతోను బబ్బలితీఁగెలతోను నొప్పుచున్ననదికిఁ బోయియో నవ్వలాటకుఁగా వనంబున నొక్కచో డాఁగియో యుండును. ౧౬

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! సీత మనల భయపఱుపఁగోరియో లేక మనసామర్థ్యము నెఱుఁగఁగోరియో యరణ్యంబున నొక్కచో నెందేని డాఁగియుండును. ౧౭

కాంతిమంతుఁడవగు రాముఁడా! సీతను వెదకుటకు శీఘ్రముగాఁ బ్రయత్నింతము.

రాముఁడా! నీకిష్టముండునేని సీత యుండు స్థలంబు దెలియుటకై యీవనంబునంతయు వెదకుదము. మనంబున దుఃఖం బుంచుకొనకుము. అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. ౧౮

ఏవ ముక్తస్తు సౌహార్ద్రా ల్లక్ష్మణేన సమాహితః. ౯౯
సహ సౌమిత్రిణా రామో విచేతు ముపచక్రమే,
తౌ వనాని గిరిం శ్చైవ సరిత శ్చ సరాంసి చ. ౧౦
నిఖిలేన విచిన్వానౌ సీతాం దశరథాత్మజౌ,
తస్య శైలస్య సానూని గుహా శ్చ శిఖరాణి చ. ౧౧
నిఖిలేన విచిన్వానౌ నైవ తా మభిజగ్మతుః,
విచిత్య సర్వత శ్శైలం రామో లక్ష్మణ మబ్రవీత్. ౧౨

నేహ పశ్యామి సౌమిత్రే! వైదేహీం పర్వతే శుభామ్,

తతో దుఃఖాభిసంతప్తో లక్ష్మణో వాక్య మబ్రవీత్. ౧౩
విచరన్దణ్డకారణ్యం భ్రాతరం దీప్తతేజసమ్,
ప్రాప్స్యసి త్వం మహాప్రాజ్ఞ! మైథిలిం జనకాత్మజామ్. ౧౪
యథా విష్ణు ర్మహాబాహు ర్బలిం బద్ధ్వా మహీ మిమామ్,

ఏవ ముక్తస్తు సౌహార్ద్రా ల్లక్ష్మణేన స రాఘవః. ౧౫
ఉవాచ దీనయా వాచా దుఃఖాభిహతచేతనః,
వనం సర్వం సువిచితం పద్మిన్యాః ఫుల్లపఙ్కజాః. ౧౬
గిరిశ్చాయం మహాప్రాజ్ఞ! బహుకన్దరనిర్ఝరః,

నహి పశ్యామి వైదేహీం ప్రాణేభ్యోఽపి గరీయసీమ్. ౧౭

ఏవం స విలప న్రామ స్సీతాహరణకర్శితః,
దీనశోకసమావిష్టో ముహూర్తం విహ్వలోఽభవత్. ౧౮

రాముఁడు స్నేహంబున లక్ష్మణుఁడు చెప్పినమాటలను విని సమాధానము
నొంది లక్ష్మణునితోఁ గూడ సీతను వెదక నారంభించెను. ౧౯

దశరథమహారాజపుత్రులగు నారామలక్ష్మణులు అడవులను బర్వతంబు
లను నదులను గొలంకులను అంతటను సీతాదేవిని వెదకిరి. ౨౦

ఆ రామలక్ష్మణులు ఆ ప్రస్రవణపర్వతమునందలి సానువులను గుహాలను
శిఖరంబులను అంతటను ఎంతవెదకినను సీత యగపడనేలేదు. ౨౧

అట్లా ప్రస్రవణపర్వతమంతయు వెదకి రాముఁడు లక్ష్మణుఁ జూచి
యిట్లనియె. ౨౨

లక్ష్మణుఁడా! ఈ ప్రస్రవణపర్వతంబునందును మంగళరూపిణియగు
సీత యగపడలేదు. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను.

అంత దండకారణ్యంబున సీతను వెదకుచున్న లక్ష్మణుఁడు పరమ
దుఃఖితుఁడై మహాతేజుఁడగు రాముం జూచి యిట్లని చెప్పెను. ౨౩

మహాపండితుఁడవగు రాముఁడా! మహాబాహుఁడగు విష్ణువు
బలిచక్రవర్తిని బంధించి యీ భూమిం బొందినట్లు నీవు నిస్సందేహముగా
సీత నపహరించినవాని శిక్షించి జనకమహారాజపుత్రియగు సీతం బొందఁగలవు.
అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. ౨౪

రాముఁడు లక్ష్మణుఁడు స్నేహంబునఁ జెప్పినమాటను విని పరమ
దుఃఖితుఁడై లక్ష్మణుం జూచి దీనవాక్యంబున నిట్లనియె. ౨౫

మహాపండితుఁడవగు లక్ష్మణుఁడా! ఈ యడవియంతయు వికసిత
కమలంబులగు తామరకొలంకులును పెక్కుగుహలును సెలయేళ్లును గల
యీ ప్రస్రవణపర్వతంబును జక్కఁగా వెదకినాము. ౨౬

ఇంకను నాకుఁ బ్రాణంబులకన్న నధికమయిన సీత యగపడకున్నది
గదా! అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౭

రాముఁడు సీతాపహరణంబుచే నలఁగినవాఁడై దీనుఁడై దుఃఖితుఁడై
యీ ప్రకారంబున విలపించుచు దుఃఖాతిశయంబున మూర్ఛనొందెను. ౨౮

సంతప్తో హ్యవసన్నాఙ్గో గతబుద్ధి ర్విచేతనః,
నిషసాదాతురో దీనో నిశ్శ్వాస్యాశీత మాయతమ్. ౨౯

బహుళం స తు నిశ్శ్వస్య రామో రాజీవలోచనః,
హా ప్రియేతి విచుక్రోశ బహుశో బాష్పగద్గదః. 30

తం తత స్సా న్త్వయామాస లక్ష్మణః ప్రియబాన్ధవః,
బహుప్రకారం ధర్మజ్ఞః ప్రశ్రితం ప్రశ్రితాఞ్జలిః. 3౧

అనాదృత్య తు తద్వాక్యం లక్ష్మణోష్ఠపుటాచ్చ్యుతమ్,
అపశ్యం స్తాం ప్రియాం సీతాం ప్రాక్రోశ త్స పునఃపునః. 3౨

ఇతి శ్రీమదరణ్యకాణ్డే ఏకషష్టితమస్సర్గః.

ద్విషష్టితమస్సర్గః

సీతా మపశ్య న్నార్తా కామోపహతచేతనః,
విలలాప మహాబాహు ర్రామః కమలలోచనః. ౧

పశ్యన్నివ చ తాం సీతా మపశ్య న్మదనార్దితః,
ఉవాచ రాఘవో వాక్యం విలాపాశ్రయదుర్వచమ్. ౨

త్వ మశోకస్య శాఖాభిః పుష్పప్రియతయా ప్రియే!,
ఆవృణోషి శరీరం తే మమ శోకవివర్ధనీ. 3

కదలీకాణ్డసదృశౌ కదళ్యా సంవృతా వుభౌ,
ఊరూ పశ్యామి తే దేవి! నాసి శక్తా నిగూహితుమ్. ౪

రాముఁడు సంతాపమునొంది దేహము కృశించి నిస్సంజ్ఞుడై నిశ్చేష్టుఁడై యాతురుఁడై దుఃఖితుఁడై వేఁడినిట్టూర్పులు పుచ్చుచు ఏమియుఁ జేయంజాలక యూర్చుండెను. ౨౮

కమలంబులంబోలు కన్నులుగల రాముఁడు అట్లధికంబుగా నిట్టూర్పులు నిగుడించుచు కంఠంబున మిక్కిలియుఁ డగ్గుత్తిక గదుర "అయ్యో ప్రియురాలా" యని గట్టిగా నేడ్చెను. ౨౯

అంత బంధుప్రియుఁడును ధర్మంబు దెలిసినవాఁడు నగు లక్ష్మణుఁడు చేమోడ్పుగీలించి నానావిధంబుల సవినయంబుగా నారాముని మంచిమాటల నాశ్వాసించెను. ౩౦

ఆ రాముఁడు లక్ష్మణుఁడు చెప్పెడు నాశ్వాసనవచనముల నెంత మాత్రము సరకుసేయక ప్రియురాలగు సీతం జూడకున్నందున మాటిమాటికి రోదనముసేయుచునే యుండెను. ౩౧

ఇది యఱువదియొకటవసర్గము.

అఱువది రెండవసర్గము

ధర్మాత్ముఁడును ఆజానుబాహుఁడును గమలంబులంబోలు కన్నులుగల వాఁడునగు రాముఁడు సీతాదేవి యగపడనందున బ్రియావిరహముచేఁ బరవశుఁడై యిట్లని విలపించెను. ౧

రాముఁడు సీత యెదుట లేకుండుటచే నాబిడం జూడకున్నను మన్మథ పరవశుఁడై సీతాదేవిఁ గట్టెదుటం జూచుచున్నవాఁడువలె రోదనంబుచే డగ్గుత్తికవలన శబ్దము లుచ్చరింప నశక్యముగా నీమాటఁ జెప్పెను. ౨

ప్రియురాలా ! నీవు పుష్పమూలయందుఁ బ్రీతిగలదాన వగుటచేత నాదుఃఖము వృద్ధిఁ బొందునట్లు నీదేహమును అశోకశాఖలచేఁ గప్పుకొనుచున్నావు. ౩

అరటిస్తంభములతో సమానములును అరటిచెట్లు మఱుఁగున నున్నవియు నగు నీతొడలకెఁటినిఁ జూచితిని. నీకుఁ జక్కఁగా మఱుఁగుచేసికొనఁ దెలియదు.

కర్ణికారవనం భద్రే! హస్తినీ దేవి! సేవసే,
అలం తే పరిహాసేన మమ బాధావహేన వై. ౫

పరిహాసేన కిం సీతే! పరిశ్రాన్తస్య మే ప్రియే!,
అయం స పరిహాసోఽపి సాధు దేవి! న రోచతే. ౬

విశేషేణాశ్రమస్థానే హాసోఽయం న ప్రశస్యతే,
అవగచ్ఛామి తే శీలం పరిహాసప్రియం ప్రియే!. ౭
ఆగచ్ఛ త్వం విశాలాక్షి! శూన్యోఽయ మటజ స్తవ,

సువ్యక్తం రాక్షసై స్సీతా భక్షితా వా హృతాఽపి వా. ౮
న హి సా విలపన్తం మా ముపసంప్రైతి లక్ష్మణ!,

ఏతాని మృగయూథాని సాశ్రునేత్రాణి లక్ష్మణ!. ౯
శంసన్తీవ హి వై దేహీం భక్షితాం రజనీచరైః,
హా మమార్యే! క్వ యాతాఽసి హా సాధ్వి! వరవర్ణిని!. ౧౦
హా సకామా త్వయా దేవీ క్రైకేయీ సా భవిష్యతి,

సీతయా సహ నిర్యాతో వినా సీతా ముపాగతః. ౧౧
కథం నామ ప్రవేక్ష్యామి శూన్యా మన్తఃపురం పునః,
నిర్వీర్య ఇతి లోకో మాం నిన్దయిష్యేతి వక్ష్యతి. ౧౨
కాతరత్వం ప్రకాశం హి సీతాపనయనేన మే,

మంగళరూపిణివగు ప్రియురాలా ! నీవు నవ్వుచుఁ గొండగోఁగుచెట్లలోఁ దిరుగుచున్నావు. నీనవ్వులాట చాలును; దానివలన నాకుఁ జాలబాధ గలుగుచున్నది. ౫

ప్రియురాలవగు సీతా! న న్నెగతాళిసేయుటచే నీకేమి ప్రయోజనము? మున్ను నా కీపరిహాసము సంతోషకరముగనే యున్నను ఇప్పుడు చాల డస్సి యున్నాను గావున మిక్కిలియు బాధకరముగ నున్నది. ౬

ప్రియురాలా ! విశేషించి పరిహాసము ఆశ్రమములయందు మంచిది కాదు; నీవు పరిహాసప్రియవని నీస్వభావము నాకుఁ జక్కఁగాఁ దెలియును.

విశాలంబులగు కన్నులుగల సీతా ! నీవు ఇంక రమ్ము ! నీవు లేకుండుటచే నీపర్ణశాల పాడుపడియున్నది. ౭

లక్ష్మణుఁడా ! రాక్షసులు సీతను భక్షించివేసియయిన నుందురు; లేక యపహరించుకొనిపోయియయిన నుందురు; స్పష్టము. ఎందువలన ననఁగా నేను ఎంత విలపించినను సీత నాయొద్దకు రాకయెయున్నదే. ౮

లక్ష్మణుఁడా! ఈ మృగసమూహములు కన్నీళ్లుగార్చుచు సీత రాక్షసులచే భక్షింప బడినదని చెప్పినట్లు చూపట్టుచున్నవి. ౯

అయ్యో ! నా ప్రియురాలా ! పూజ్యురాలా ! పతివ్రతాశిరోమణీ ! ఉష్ణకాలమున సుఖశీతంబును శీతకాలమున సుఖోష్ణమునగు నంగము గలిగి భర్తయందు బద్ధానురాగముగల యుత్తమనారీమణీ ! ఎచ్చటికిఁ బోతివి ? అయ్యో ! నీవు ఇట్లు నశించుటచే రాణియగు నాకై కేయికోర్కి యీడేఱఁ గలదు. ౧౦

నేను సీతతోఁగూడ వెడలివచ్చి సీతలేకయె యూరికిఁబోయి శూన్యంబై యుండు నంతఃపురమును మఱల నెట్లు ప్రవేశింపఁగలను ? ౧౧

జనులు ఇంక నన్ను వీర్యహీనుండనియు దయలేనివాఁడనియుం జెప్పుదురు. సీతను రాక్షసు లపహరించుకొనిపోవుటచేత నా పిఱికితనము స్పష్టముగా నందఱికి వెల్లడియయినది గదా ! ౧౨

నివృత్తవనవాసశ్చ జనకం మిథిలాధిపమ్. ౧౩
కుశలం పరిపృచ్ఛన్తం కథం శక్ష్యే నిరీక్షితుమ్,
విదేహరాజో నూనం మాం దృష్ట్వా విరహితం తయా. ౧౪
సుతాన్మే హీన సంతప్తో మోహస్య వశ మేష్యతి,
అథవా న గమిష్యామి పురీం భరతపాలితామ్. ౧౫
స్వర్గోఒపి సీతయా హీన శూన్యశ్చ ఏన మతో మమ,
మా మిహోత్సృజ్య హి వనే గచ్ఛాయోధ్యాం పురీంశుభామ్.
న త్వహం తాం వినా సీతాం జీవేయం హి కథంచన,

గాఢ మాశ్లిష్య భరతో హాచోశ్య మిదమ్వచనా త్త్వయా. ౧౭
అనుజ్ఞాతోఒసి రామేణ పాలయేతి వసున్ధరామ్,

అమ్బా చ మమ కైకేయీ సుమిత్రా చ త్వయా విభో!. ౧౮
కౌసల్యా చ యథాన్యాయ మభివాద్యా మమాఒజ్ఞయా,
రక్షణీయా ప్రయత్నేన భవతా సూక్తకారిణా. ౧౯

సీతాయాశ్చ వినాశోఒయం మమ చామిత్రకర్శన!,
విస్తరేణ జనన్యా మే వినివేద్య స్త్వయా భవేత్. ౨౦

ఇతి విలపతి రాఘవే సుదీనే
వన ముపగమ్య తయా వినా సుకేశ్యా,
భయవికలముఖ స్తు లక్ష్మణోఒపి
వ్యథితమనా భృశ మాతురో బభూవ. ౨౧

ఇతి శ్రీరుదరణ్యకాణ్డే ద్విషష్టితమస్సర్గః.

నేను వనవాసము సమాప్తినొందించి యూరుఁ జేరఁగానే క్షేమం బడుగుటకై వచ్చునట్టి మిథిలారాజుఁడగు జనకమహారాజు మొగంబెట్లు చూతును?

జనకమహారాజు సీతలేక నేను మాత్రము వచ్చియుండుటను జూచి కొమాత్తెయందలి ప్రేమచేఁ బరితపించుచు మూర్ఛనొందును. నిశ్చయము. ౧౪

లేక భరతునిచేఁ బాలింపఁబడుచు సమృద్ధార్థంబై యుండునట్టి యా యయోధ్యాపట్టణమునకు నేను బోవుటయె లేదు. స్వర్గమయినను సీతలేనియెడ నాకుఁ బాడుపడియున్నట్లె తోఁచును. ౧౫

లక్ష్మణుఁడా! నీవు నన్నిచ్చట వనంబుననే విడిచిపెట్టి యయోధ్యా పట్టణంబునకుఁ బొమ్ము. నేను సీతను విడిచి యెట్లయినను ఎంతమాత్రము జీవింపఁజాలను. ౧౬

నీవు భరతుని గాఢంబుగాఁ గవుఁగిలించుకొని "రాముఁడు నీ కనుమతి యొసంగెను; యభీష్టంబు భూమిం బాలింపుచుండుము" అని నేను జెప్పినట్లు ఆతనికిఁ జెప్పవలయును. ౧౭

లక్ష్మణుఁడా! నీవు నాయాజ్ఞ చే నాతల్లులు కైకేయికిని సుమిత్రకును కౌసల్యకును యథాన్యాయముగా నమస్కారములు చేయవలయును. ౧౮

నీవు చెప్పినట్లు చేయువాఁడవు కావున నాతల్లి కౌసల్యను ప్రయత్నంబున రక్షింపుచుండవలయును. ౧౯

శత్రువులం జయించునట్టి లక్ష్మణుఁడా! ఇట్లు సీతయు నేనును నాశంబు నొందుటను నీవు సవిస్తరముగ నాతల్లియగు కౌసల్యకుఁ జెప్పవలయును. అని రాముఁడు విలపించెను. ౨౦

అట్లు సీతాదేవి యగపడకపోవుటకై వనంబున రాముఁడు పరమ దుఃఖితుఁడై విలపింపఁగా లక్ష్మణుఁడు భయంబున మొగంబు వివర్ణతనొంద దుఃఖంబుచే మిక్కిలియుఁ బీడితుఁ డయ్యెను. ౨౧

ఇది యరువదిరెండవసర్గము.

త్రిషష్టితమస్సర్గః

స రాజపుత్త్రస్య ప్రియయా విహీనస్య
కామేన శోకేన చ పీడ్యమానః,
విషాదయన్భ్రాతరమార్తరూపో
భూయో విషాదం ప్రవివేశ తీవ్రమ్. ౧

స లక్ష్మణం శోకవశాభిపన్నం
శోకే నిమగ్నో విపులే తు రామః,
ఉవాచ వాక్యం వ్యసనానురూప
ముష్ణం వినిశ్శ్వస్య రుదంత్సశోకమ్. ౨

న మద్విధో దుష్కృతకర్మకారీ
మన్యే ద్వితీయోఽస్తి వసున్ధరాయామ్,
శోకేన శోకో హి పరంపరాయా
మా మేతి భిన్ద న్హృదయం మనశ్చ. ౩

పూర్వం మయా నూన మభీప్సితాని
పాపాని కర్మా ణ్యసకృ త్కృతాని,
తత్రాయ మద్యాపతితో విపాకో
దుఃఖేన దుఃఖం య దహం విశామి. ౪

రాజ్యప్రణాశ స్స్వజనై ర్వియోగః
పితు ర్వినాశో జననీవియోగః,
సర్వాణి మే లక్ష్మణ! శోకవేగ
మాపూరయన్తి ప్రవిచిన్తితాని. ౫

సర్వం తు దుఃఖం మమ లక్ష్మణేదం
శూన్యం శరీరే వన మేత్య శూన్యమ్,
సీతావియోగా త్పున రప్యదీర్ణం
కాష్ఠై రి వాగ్ని స్సహసా ప్రదీప్తమ్. ౬

అఱువదిమూఁడవసర్గము

రాచకొమరుఁడగు నారాముఁడు ప్రియురాలి సీత నెడఁబాసి దుఃఖ మోహంబు లతిశయిల్లఁ బరమపీడితుఁడై తమ్ముఁడును దన్నుఁ జూచి మిక్కి లియుం దుఃఖింప మఱలఁ దీవ్రంబగు దుఃఖంబు నొందెను. ౧

ఆరాముఁడు అపారంబగు దుఃఖసముద్రంబున మునింగి యట్లు పరమ దుఃఖపీడితుఁడగు లక్ష్మణుం జూచి వ్యసనంబునకుఁ దగినట్లు వేఁడినిట్టూర్పులు నిగుడించుచు రోదనంబు సేయుచు దుఃఖయుక్తంబగు నీమాటం బిట్లనియె. ౨

నావలెఁ బాపంబులు చేసినవాఁడు నాకన్న వేఱె రెండవవాఁడు భూలోకములో లేఁడని తలంచెదను. దుఃఖముపై దుఃఖము పరంపరగా ఒకొ కటియు గుండెకాయను మనస్సును భేదించుచున్నవి. ౩

నేను బూర్వజన్మంబునఁ గావలెనని పెక్కుపాపంబులఁ బలుమాఱు చేసియున్నాను. నిశ్చయము. నాకిప్పుడు దుఃఖముపై దుఃఖము వచ్చుటంతయు వానిఫలము. ఇప్పు డనుభవమునకు వచ్చినది. ౪

లక్ష్మణుఁడా! రాజ్యభ్రంశము బంధువుల నెడఁబాయుట తండ్రిమృతిఁ బొందుట తల్లిని విడిచివచ్చుట ఇవన్నియు ఒకొకటియుఁ దలంచుకొని విపరీ తముగా దుఃఖము గల్గించుచున్నవి. ౫

లక్ష్మణుఁడా! నే సీజనశూన్యంబగు వనంబుఁ జేరినపిదప ఈదుఃఖంబు నంతయు గడుపులో నణఁచుకొని యుంటిని. కట్టెలచేనిప్పు ప్రజ్వరిల్లునట్లు ఇప్పుడు సీతావిరహమువలన నాదుఃఖమంతయుఁ మఱల బయలుపడినది. ౬

సా నూన మార్యా మమ రాక్షసేన
బలా ద్ధృతా ఖం సముపేత్య భీరుః,
అపస్వరం సస్వరవిప్రలాపా
భయేన విక్రన్దితవ త్యభీక్ష్ణమ్. ౭

తా లోహితస్య ప్రియదర్శనస్య
సదోచితా వుత్తమచన్దనస్య,
వృత్తౌ స్తనౌ శోణితపఙ్కదిగ్ధౌ
నూనం ప్రియాయా మమ నాభిభాతః. ౮

తత్ శ్లక్ష్ణసువ్యక్తమృదుప్రలాపం
తస్యా ముఖం కుఞ్చితకేశభారమ్,
రక్షోవశం నూన ముపాగతాయా
న భ్రాజతే రాహుముఖే యథేన్దుః. ౯

తాం హారపాశస్య సదోచితాయా
గ్రీవాం ప్రియాయా మమ సుప్రతాయాః,
రక్షాంసి నూనం పరిపీతవన్తి
విభిద్య శూన్యే రుధిరాశనాని. ౧౦

మయా విహీనా విజనే వనే యా
రక్షోభి రాహృత్య వికృష్యమాణా,
నూనం వినాదం కురరీవ దీనా
సా ముక్తవత్యాయతకాన్తనేత్రా. ౧౧

అస్మిన్మయా సార్ధ ముదారశీలా
శిలాతలే పూర్వ ముపోపవిష్టా,
కాన్తస్మితా లక్ష్మణ! జాతహాసా
త్వా మాహ సీతా బహువాక్యజాతమ్. ౧౨

భయస్వభావయగు నాప్రియురాలు రాక్షసుఁడు బలాత్కారంబున నపహరించుకొని యాకాశంబునకుఁ గొని పోవ భయంబున మహాధ్వని గదుర తనమధురస్వరంబు విడిచి వికృతస్వరంబున నధికముగా రోదనంబుచేసి యుండును. నిశ్చయము. ౬

చూపరులకు సంతోషంబు గలిగించునట్టియుఁ త్తమమయినరక్తచందనం బులకుఁ దగినవియు వర్తులంబులునగు నాప్రియురాలిస్తనంబులు ఇప్పుడు రాక్ష సునిచే భక్షణార్థము ఛేదింపఁబడి నెత్తురుతోఁ గప్పఁబడి ప్రకాశింపకుండును. నిశ్చయము. ౭

మధురంబులును స్వచ్ఛంబులును బహుషాఖులు గానివియునగు మాటలు గలదియుఁ వక్రంబులయిన వెండ్రుకలతో నొప్పుచుండునదియుఁ నగు నాసీత మోము ఇప్పుడు రాక్షసునిచేఁ జిక్కినదగుటచే రాహువుచేఁ గబళింపఁబడిన చంద్రునిపగిది నెంతమాత్రము ప్రకాశింపకుండును. నిశ్చయము. ౮

పాతివ్రత్యవ్రతముగల నాప్రియురాలికంఠము ఎప్పుడును హారముచే నలంకృతంబై యుండఁదగినది. ఆట్టికంఠమును రాక్షసులు నిర్జనారణ్యంబున విఱిచి నెత్తురు ద్రావియుందురు. నిశ్చయము. ౯౦

ప్రియురాలు నిర్జనంబగు నరణ్యంబున నన్నెడఁబాసి రాక్షసులు తన్నపహరించి యాకర్షించుచుఁ గొనిపోవ దుఃఖితయయి లేడివలె సుందరంబు లయిన విశాలనేత్రంబుల దిక్కులం బఱపుచుంబేరెలుంగున నేడ్చినది. నిశ్చ యము. ౯౧

లక్ష్మణుఁడా! ఉత్తమస్వభావురాలును మధురమయిన చిఱునగవుగల దియునగు సీత మున్ను ఈజాతిమోద నాసమీపంబునఁ గూర్చుండి యయ్యో పరిహాసవచనంబులకు నవ్వుచు నిన్నుఁజూచి పెక్కుమాటలం జెప్పుచుండెను.

గోదావరీయం సరితాం వరిష్ఠా
ప్రియా ప్రియాయా మమ నిత్యకాలమ్,
అస్యత్ర గచ్ఛేదితి చిన్తయామి
నైకాకినీ యాతి హి సా కదాచిత్. ౧౩
పద్మాననా పద్మవిశాలనేత్రా
పద్మాని వాఽనేతు మభిప్రయాతా,
తదప్యయుక్తం న హి సా కదాచి
న్నయా వినా గచ్ఛతి పఙ్కజాని. ౧౪
కామం త్విదం పుష్పితవృక్షషణ్డం
నానావిధైః పక్షిగణై రుపేతమ్,
వనం ప్రయాతా ను తదప్యయుక్త
మేకాకినీ సాఽతిబిభేతి భీరుః. ౧౫
ఆదిత్య! భో లోకకృతాకృతజ్ఞ!
లోకస్య సత్యానృతకర్మసాక్షిన్!,
మమ ప్రియా సా క్వ గతా హృతా వా
శంసస్వ మే శోకవశస్య సత్యమ్. ౧౬

లోకేషు సర్వేషు చ నాస్తి కించి
దస్మత్తో న నిత్యం విదితం భవేత్తత్,
శంసస్వ వాయో! కులశాలినీం తాం
హృతా మృతా వా పథి వర్తతే వా. ౧౭
ఇతీవ తం శోకవిధేయదేహం
రామం విసంజ్ఞం విలపన్త మేవమ్,
ఉవాచ సౌమిత్రి రదీనసత్త్వో
న్యాయే స్థితః కాలయుతం చ వాక్యమ్. ౧౮

నదులలో నుత్తమనదియయిన యీగోదావరిమీఁద నాప్రియురాలి
కెల్లప్పుడును బ్రీతి యతిశయించి యుండును. ఒకవేళ నిచ్చటికిఁ బోయి
యుండునా? యని తలంచెదను; పోయియుండదు; నన్ను విడిచి యాబిడ
ఱొంటిగా నెప్పుడును బోయినదిలేదు. ౧౩

కమలములవంటి మోములుగలదియుఁ గమలంబులుంబోలె విశాలంబు
లయిన కన్నులుగలదియు నగు నాప్రియురాలు ఒకవేళఁ గమలంబులఁ గోసి
తెచ్చుటకై పోయినదో యేమో; ఆ! అదిసరికాదు; ఆబిడ యెప్పుడును
నన్ను విడిచి కమలంబులు గోయుటకుఁ బోయినదేలేదు. ౧౪

ఈవనమునందలివృక్షములు మిక్కిలియుఁ బుష్పించియున్నవి. నానా
విధములయిన మధురస్వనంబులగు పక్షులతోఁగూడియున్నవి. ఈవనంబున
కేమైనఁ బోయెనో; కాదు; ఆబిడ పిఱికి; ఒంటిగానుండినప్పుడు మిక్కిలియు
భయపడును. ౧౫

ఓసూర్యుఁడా! నీవు లోకంబున నేది జరగుచున్నదో యేది జరగదో
ఆవ్యాపారంబుల నన్నింటినిం దెలిసినవాఁడవు. జనులు చేయుపుణ్యాపాపకర్మం
బులకు సాక్షివి; నాప్రియురాలు ఎక్కడికిఁ బోయినది? రాక్షసు లాబిడ
నపహరించుకొని పోయినారా? నే నెప్పుడును దుఃఖమునే యనుభవించు
టకుఁ బుట్టినాను. నా కింతమాత్రము చెప్పుము. ౧౬

వాయుదేవుఁడా! సమస్తలోకంబులయందును నీకుఁ దెలియనిది కొంచె
మేని యెప్పుడును లేదు; కాఁబట్టి నాప్రియురాలు రాక్షసులచే నపహరింపఁ
బడినదా? మృతిఁ బొందినదా? మార్గంబున నున్నదా? సత్కులప్రసూతయగు
నాభార్యసంగతిఁ జెప్పుము. అని రాముఁడు విలపించెను. ౧౭

ఇట్లు విలపించుచు దుఃఖపరవశుఁడై విసంజ్ఞుఁడై యున్న రాముం
జూచి న్యాయంబు నవలంబించియున్నవాఁడును మహోద్ధైర్యుండు నగు లక్ష్మ
ణుఁడు కాలోచితంబుగా నీప్రకారంబున నాశ్వాసించెను. ౧౮

శోకం విముఞ్చార్య! ధృతిం భజస్వ
సోత్సాహతా చాస్తు విమార్గణేఽస్యాః,
ఉత్సాహవన్తో హి నరా న లోకే
సీదన్తి కర్మస్వతిదుష్కరేషు. ౧౯
ఇతీవ సౌమిత్రి ముదగ్రపౌరుషం
బ్రువన్త మార్తో రఘువంశవర్ధనః,
న చిన్తయామాస ధృతిం విముక్తవా
న్పునశ్చ దుఃఖం మహదభ్యుపాగమత్. అం

ఇతి శ్రీమదరణ్యకాణ్డే త్రిషష్టితమస్సర్గః.

చతుష్షష్టితమస్సర్గః

స దీనో దీనయా వాచా లక్ష్మణం వాక్య మబ్రవీత్,

శీఘ్రం లక్ష్మణ! జానీహి గత్వా గోదావరీం నదీమ్. ౧
అపి గోదావరీం సీతా పద్మాన్యానయితుం గతా,

ఏవ ముక్తస్తు రామేణ లక్ష్మణః పరవీరహా. ౨
నదీం గోదావరీం రమ్యాం జగామ లఘువిక్రమః,
తాం లక్ష్మణ స్తీర్థవతీం విచిత్యా రామ మబ్రవీత్. ౩

నైనాం పశ్యామి తీర్థేషు స్రోతసో న హృణోతి మే,

కం ను సా దేశ మాపన్నా వైదేహీ క్లేశనాశినీ. ౪
న హ్యహం వేద తం దేశం యత్ర సా జనకాత్మజా,

పూజ్యుఁడవగు రామఁడా! దుఃఖఁబు విడిచి ధైర్యము నవలంబిం పుము. జానకిని వెదకుటయం దుత్సాహము నొందుము. లోకంబున నుత్సా హముగల పురుషులు ఎంతదుష్కరకార్యములయంచైనను బరాజయంబు నొందరు. అని లక్ష్మణుఁడు రామునకుఁ జెప్పెను. ౧౯

మహాపౌరుషుఁడగు లక్ష్మణుఁడు ఈప్రకారమున నెంతచెప్పినను రఘు వంశఁబు వృద్ధినొందింపం ఱట్టిరామునఁడు దుఃఖాతిశయంబున లక్ష్మణునిమాటల సరకుసేయకయే యున్నధైర్యఁబునుంగూడ విడిచి మఱియును మహా దుఃఖంబు నొందెను. ౨౦

ఇది యఱువదిమూఁడవసర్గము.

అఱువదినాలవసర్గము

ఆరామునఁడు దుఃఖితుఁడై లక్ష్మణుఁ జూచి దీనవాక్యంబున నిట్లని చెప్పెను.

లక్ష్మణుఁడా! జానకి కమలంబులఁగోయుటకై గోదావరీనది కేమైనఁ బోయినదో నీవు శీఘ్రంబున గోదావరీనదికిఁ బోయి తెలిసికొనిరమ్ము. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౧

శత్రువీరుల వధించునట్టి లక్ష్మణుఁడు రామునిమాటను విన్నంతనె శీఘ్రగమనంబున రమణీయంబగు గోదావరీనదికిఁ బోయెను. ౨

లక్ష్మణుఁడు ఆగోదావరీనదిలో శేవులనంతటను సీతనువెదకి రాము నొద్దకు వచ్చి యిట్లనిచెప్పెను. ౩

గోదావరిశేవులందెచ్చటను నాకు జానకి యగపడలేదు. నేనెంత పిలి చినను బలుకలేదు.

దుఃఖమును బొఁగొట్టునట్టిసీత యెచ్చటికిఁ బోయినదో; జనకమహారాజు పుత్రియగు నాసీత యెచ్చటికిఁ బోయియుండునో ఆస్థలము నాకుఁ దెలియ లేదు. అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పె. ౪

లక్ష్మణస్య వచ శ్శ్రుత్వా దీన స్సన్తాపమోహితః. ౫
రామ స్సమభిచక్రామ స్వయం గోదావరీం నదీమ్,
స తా ముపస్థితో రామః క్వ సీతేత్యేవ మబ్రవీత్. ౬
భూతాని రాక్షసేన్ద్రేణ వధార్హేణ హృతా మితి,
న తాం శశంసూ రామాయ తథా గోదావరీ నదీ. ౭
తతః ప్రచోదితా భూతై శ్శం సాస్తాం ప్రియా మితి,
నతు సాఽభ్యవద త్సీతాం పృష్టా రామేణ శోచతా. ౮

రావణస్య న తద్రూపం కర్మాణి చ దురాత్మనః.
ధ్యాత్వా భయా త్తు వైదేహీం సా నదీ న శశంస తామ్. ౯
నిరాశ స్తు తయా నద్యా సీతాయా దర్శనే కృతః,
ఉవాచ రామః సౌమిత్రిం సీతాఽదర్శనకర్శితః. ౧౦

ఏషా గోదావరీ సౌమ్య! కించి న్న ప్రతిభాషతే,
కిన్ను లక్ష్మణ! వక్ష్యామి సమేత్య జనకం వచః. ౧౧
మాతరం చైవ వైదేహ్యా వినా తా మహ మప్రియమ్,
యా మే రాజ్యవిహీనస్య వనే వన్యేన జీవతః. ౧౨
సర్వం వ్యపనయేచ్ఛోకం వైదేహీ క్వను సా గతా,
జ్ఞాతిపక్షవిహీనస్య రాజపుత్త్రీ మపశ్యతః. ౧౩
మన్యే దీర్ఘా భవిష్యన్తి రాత్రయో మమ జాగ్రతః,

రాముఁడు లక్ష్మణుఁడు పలికినమాటను విని దీనుఁడై సంతాపంబునం జేసి యుక్తాయుక్తంబు దెలియనివాఁడై తానే గోదావరినదియొద్దకుం బోయెను. ౫

అట్లు రాముఁడు గోదావరీనది సమీపంబునకుఁ బోయి "సీత యెచ్చట!" అని యడిగెను. ౬

వధ్యుఁడగు రాక్షసేశ్వరుఁడు రావణుఁడు సీత నపహరించినాఁడని రామునకు భూతంబులును జెప్పలేదు. అట్లై గోదావరీనదియుఁ జెప్పదయ్యె.

అంత సమస్తభూతంబులును "మాకుఁగా నీవు రామునకుఁ బ్రియురాలి వార్తం జెప్పుమని వేఁడినను రాముఁడు దుఃఖితుఁడై యెంతయడిగినను గోదావరీనది సీతావృత్తాంతంబు నెంతమాత్రము చెప్పనేలేదు. ౮

గోదావరీనది దురాత్ముఁడగు నారావణుని భయంకరాకారంబునుం దలంచి భయపడియుండుటవలననే రామునకుం బ్రియురాలివృత్తాంతంబుఁ జెప్పలేదు. ౯

సీతం జూడకుండుటచే మిక్కిలియుఁ దుఃఖితుఁడై కృశించియుండు రాముఁడు ఇంకను సీత దొరకినను దొరకవచ్చు ననువిషయమునందు గోదావరీనది యేమియుఁ బ్రత్యుత్తర మివ్వకుండుటవలన నిరాశుఁడై లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. ౧౦

సౌమ్యుఁడవగు లక్ష్మణుఁడా! ఈ గోదావరి ఎంతమాత్రము బదులు చెప్పకున్నది. నేను సీతలేక జనకరామహారాజునొద్దకుఁ మనతల్లి కౌసల్య యొద్దకునుబోయి వారి కప్రియంబుగా నెట్లు చెప్పుదును? ౧౧

రాజ్యభ్రష్టుఁడనై యడవియందుఁ గందమూలాదులం దిని జీవించు చున్న నా దుఃఖమునంతయు నెవ్వతె పోఁగొట్టునో ఆ సీత యెక్కడికిఁ బోయినది? ౧౨

బంధువర్గమును బాసి రాచకొమార్తెయగు ప్రియురాలి నెడఁబాసి కంటికి నిదురపట్టకున్న నాకు ఒక్కొకరాత్రి యొక యుగముగా నుండునని తలంచెదను. ౧౩

మన్దాకినీం జనస్థాన మిమం ప్రస్రవణం గిరిమ్. ౧౪
సర్వాణ్యనుచరిష్యామి యది సీతా హి దృశ్యతే,

ఏతే మృగా మహావీర్యా మా మిశన్తే ముహుర్ముహుః. ౧౫
వక్తుకామా ఇవ హి మే ఇఙ్గితాన్యుపలక్షయే,

తాం స్తు దృష్ట్వా నరవ్యాఘ్రో రాఘవః ప్రత్యువాచహ. ౧౬
క్వ సీతేతి నిరీక్ష్యైవ బాష్పసంరుద్ధయా దృశా,
ఏవ ముక్తా నరేన్ద్రేణ తే మృగా స్సహసోత్థితాః. ౧౭
దక్షిణాభిముఖా స్సర్వే దర్శయన్తో నభస్థలమ్,
మైథిలీ హ్రియమాణా సా దిశం యా మన్వపద్యత. ౧౮
తేన మార్గేణ ధావన్తో నిరీక్షన్తే నరాధిపమ్,
యేన మార్గం చ భూమిం చ నిరీక్షన్తే స్మ తే మృగాః. ౧౯
పున శ్చ మార్గ మిచ్ఛన్తి లక్ష్మణే నోపలక్షితాః,
తేషాం వచనసర్వస్వం లక్షయామాస చేఙ్గితమ్. ౨౦
ఉవాచ లక్ష్మణో జ్యేష్ఠం ధీమా న్భ్రాతర మార్తవత్,

క్వ సీతేతి త్వయా పృష్టా యథేమే సహ సోత్థితాః. ౨౧
దర్శయన్తి క్షితించైవ దక్షిణాం చ దిశం మృగాః,
సాధు గచ్ఛావహే దేవ! దిశ మేతాం హి నైర్ఋతీమ్. ౨౨
యది స్యా దాగమః కశ్చి దార్యా వా సాఽథ లక్ష్యతే,

బాఢ మిత్యేవ కాకుత్స్థః ప్రస్థితో దక్షిణాం దిశమ్. ౨౩
లక్ష్మణానుగత శ్శ్రీమా న్వీక్షమాణో వసున్ధరామ్,
ఏవం సంభాషమాణౌ తా వన్యోన్యం భ్రాతరా వుభౌ. ౨౪

ఇప్పుడు సీత యగపడునేని నే నాబిడంగూడి గోదావరీనదీతీరంబులను జనస్థానంబునను ఈ ప్రస్రవణపర్వతంబునను సమస్తరమణీయప్రదేశంబులను విహరింతునుగదా! ౧౪

మహాపరాక్రమశాలివగు లక్ష్మణుఁడా! ఈ మృగములు నన్ను మాటి మాటికిఁ జూచుచున్నవి. ఇవి నాకు సీతసంగతి చెప్పవలయునని యున్నట్లు వాని యింగితంబులవలనఁ దెలియవచ్చుచున్నది. ౧౫

పురుషశ్రేష్ఠుఁడగు రాముఁడు ఆ మృగంబులం జూచినంతనే కన్నులు నిండఁగ నీళ్లుగాఁ "సీత యెచ్చట?" అని యడిగెను. ౧౬

ఆ మృగంబులు రాముఁడు చెప్పినది విని వేగంబున అన్నియు లేచి దక్షిణాభిముఖంబులయి యాకాశంబుఁ జూపుచు సీతాదేవిని రావణుఁడపహరించుకొని యేమార్గంబునఁ బోయినాఁడో యా మార్గంబుఁబట్టి పరుగెత్తుచు రాముఁ జూచుచుండినవి. ౧౭,౧౮

ఆ మృగంబులు దక్షిణదిక్కు మార్గంబునను పోవుటకుఁ గోరుచుండుటం జూచి దాని యభిప్రాయంబును లక్ష్మణుఁడు దెలిసికొనెను. ౧౯

బుద్ధిమంతుఁడగు లక్ష్మణుఁడు ఆ మృగంబుల చేష్టలవలన మాటలవలనం బోలె నభిప్రాయంబు నూహించి దీనస్వరంబున అన్నఁజూచి యిట్లని చెప్పెను. ౨౦

దేవరా! నీవు సీత యెక్కడ? అని యడిగినంతనే యా మృగంబులు వేగంబున లేచి దక్షిణదిక్కును భూమినిం జూపుచున్నవి కావున మనము దక్షిణపుదిక్కునబట్టియే పోవుదము. ఒకవేళ యేమైన నుపాయమేని తెలియఁను. పూజ్యురాలగు నాసీతయై దొరకినను దొరకును అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. ౨౧,౨౨

శ్రీమంతుఁడగు రాముఁడు మంచిదే యని లక్ష్మణుఁడు తోడ వెంబడింపఁ దలవంచి నేలం జూచుచు దక్షిణదిక్కును బట్టిపోయెను. ౨౩

అన్నదమ్ములగు నా రామలక్ష్మణులు ఈ ప్రకారంబున నొండొరులతో

వసున్ధరాయాం పతితం పుష్పమార్ద్ర మపశ్యతామ్,

తాం పుష్పవృష్టిం పతితాం దృష్ట్వా రామో మహీతలే. 27
ఉవాచ లక్ష్మణం వీరో దుఃఖితో దుఃఖితం వచః,

అభిజానామి పుష్పాణి తానీమానీహ లక్ష్మణ!. 28
పినద్ధాని హి వై దేవ్యా మయా దత్తాని కాననే,
మన్యే సూర్యశ్చ వాయు శ్చ మేదినీ చ యశస్వినీ. 29
అభిరక్షన్తి పుష్పాణి ప్రకుర్వన్తో మమ ప్రియమ్,

ఏవ ముక్త్వా మహాబాహుం లక్ష్మణం పురుషర్షభః. 30
ఉవాచ రామో ధర్మాత్మా గిరిం ప్రస్రవణాకులమ్,
కచ్చి త్సీతా బిభృతాం నాథ! దృష్ట్వా సర్వాఙ్గసున్దరీ!. 31
రామా రమ్యే వనోద్దేశే మయా విరహితా త్వయా,

క్రుద్ధోఽబ్రవీ ద్గిరిం తత్ర సింహాః క్షుద్రమృగం యథా. 32

తాం హేమవర్ణాం హేమాభాం సీతాం దర్శయ పర్వత!,
యావత్తానూని సర్వాణి న తే విధ్వంసయామ్యహమ్. 33

ఏవ ముక్త స్తు రామేణ పర్వతో మైథిలీం ప్రతి,
శంసన్నివ తత స్సీతాం నాదర్శయత రాఘవే. 34
తతో దాశరథీ రామ ఉవాచ చ శిలోచ్చయమ్,

మమ బాణాగ్నినిర్దగ్ధో భస్మీభూతో భవిష్యసి. 35

మాటలాడుకొనుచుం బోయి మార్గంబున నేలపైఁ బూలురాలియుండుటం జూచిరి. ౨౪

పరాక్రమవంతుఁడగు రాముఁడు నేలం బడియున్న యాపుష్పంబులం జూచి దుఃఖితుఁడై తనయట్లు దుఃఖితుఁడైన లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. ౨౫

లక్ష్మణుఁడా ! నే నీపుష్పంబుల నెఱుంగుదును; నేనే యాపుష్పంబుల సీత కివ్వఁగా నాబిడ వీని గొప్పనఁ బెట్టుకొనెను. ౨౬

సూర్యుఁడును వాయుదేవుఁడును యశస్స్వినియగు భూదేవియుం నాకు సంతోషంబు సేయవలెనని యాపుష్పంబు రక్షింపుచుందు రని తలంచెదను. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౨౭

పురుషశ్రేష్ఠుఁడును ధర్మాత్ముఁడు నగురాముఁడు మహాబాహుఁడగు లక్ష్మణునితో నీప్రకారముచెప్పి ప్రస్రవణగిరిం జూచి యిట్లని చెప్పెను. ౨౮

పర్వతశ్రేష్ఠమవగు ప్రస్రవణపర్వతమా ! నేను లేక పరితపించుచుండు సర్వాంగసుందరియగు నొకానొకస్త్రీ నేమైన రమణీయంబగు వనప్రదేశమునం జూచితివా యేమి ? అని రాముఁడు పర్వతంబుతోఁ జెప్పెను. ౨౯

అంతఁ బర్వతంబు మాఱువలుకకుండుటంజూచి రాముఁడు సింహంబు ఆల్పమృగంబుంబోలె నప్పర్వతంబును బెదరింపుచు నిట్లనియె. ౩౦

ప్రస్రవణపర్వతమా ! నేను గోపించి నీసానువుల నన్నింటిని నశింపఁ జేయుటకు మున్నె నీవు బంగారువన్నెగలదియు బంగారు ప్రతిమవంటిదియునగు నాసీతం జూపుము. అని రాముఁడు పర్వతముతోఁ జెప్పెను. ౩౧

అంతఁ బర్వతంబు రాముఁడు చెప్పినది విని ప్రతిధ్వనిచే సీతనుగూర్చి యేమో చెప్పినట్లు చూపట్టె గాని రామున కాబిడను జూపలేదు.

అంత దశరథకుమారుఁడగు రాముఁడు మఱలఁ గొండంజూచి యిట్లని చెప్పెను.

బాణాగ్నిచే నిన్ను దహించి భస్మంబుగావించెదను. అంత నీయందుఁ

అసేవ్య స్నాతం చైవ నిస్తృణద్రుమపల్లవమ్,

ఇమాం వా సరితం చాద్య శోషయిష్యామి లక్ష్మణ!. 3౪
యది నాఖ్యాతి మే సీతా మార్యాం చన్ద్రనిభాననామ్,

ఏవం సరుషితో రామో దిధక్ష న్నివ చక్షుషా. 3౫
దదర్శ భూమౌ నిష్క్రాన్తం రాక్షసస్య పదం మహత్,
త్రస్తాయా రామకాఙ్క్షిణ్యాః ప్రధావన్త్యా ఇతస్తతః. 3౬
రాక్షసేనానువృత్తాయా మైథిల్యాశ్చ పదాన్యథ,
స సమీక్ష్య పరిక్రాన్తం సీతాయా రాక్షసస్య చ. 3౭
భగ్నం ధనుశ్చ తూణీ చ వికీర్ణం బహుధా రథమ్,
సంభ్రాన్తహృదయో రామ శ్శశంస భ్రాతరం ప్రియమ్. 3౮

పశ్య లక్ష్మణ! వై దేహ్యా శ్శిగ్రాణా కనకబిన్దవః,
భూషణానాం హి సౌమిత్రే! మాల్యాని వివిధాని చ. 3౯

తప్తబిన్దునికాశైశ్చ చిత్రైః క్షతజబిన్దుభిః,
ఆవృతం పశ్య సౌమిత్రే! సర్వతో ధరణీతలమ్. ౪౦
మన్యే లక్ష్మణ! వై దేహీ రాక్షసైః కామరూపిభిః,
భిత్త్వా భిత్త్వా విభక్తా వా భక్షితా వా భవిష్యతి. ౪౧
తస్యా నిమిత్తం వై దేహ్యా ద్వయో ర్వివదమానయోః,
బభూవ యుద్ధం సౌమిత్రే! ఘోరం రాక్షసయో రివ. ౪౨
ముక్తామణిమయం చేదం తపనీయవిభూషితమ్,
ధరణ్యాం పతితం సౌమ్య! కస్య భగ్నం మహా ద్ధనుః. ౪౩
తరుణాదిత్యసఙ్కాశం వైదూర్యగుళికాచితమ్,

బచ్చికగాని వృక్షములుగాని జిగుళ్లుగాని లేకుండుటవలన నిన్నెవ్వరును సేవింపరు. అని రాముఁడు పర్వతముతోఁ జెప్పెను. 33

లక్ష్మణుఁడా! ఈ నదిగాని పూజ్యారాలును చంద్రబింబమువంటి సుందరమయిన ముఖముగలదియయినను సీతసంగతిని నాకుఁ జెప్పదేని దీని నిప్పుడె శోషింపఁజేసెదను. అని రాముఁడు చెప్పెను. 34

ఆ రాముఁడు ఇట్లు కోపంబునఁ గన్నుల నిప్పులురాల లోకంబుల దహింపఁదలఁచినట్లుండఁగా భూమియందు పెద్దవగు రాక్షసుని యడుగులును భయపడి రామునియొద్దకుఁ బోఁగోరి రాక్షసుఁడు వెంటనంటి తఱుముటచే నిటునటుపరు గెత్తుచున్న సీతయడుగులును అతని కగపడినవి. 35, 36

రాముఁడు సీతాదేవి యడుగులును రాక్షసుని యడుగులునుం జూచి మఱియు నచ్చటచ్చట భగ్నంబులయి పడియున్న ధనుస్సును అమ్ములపొదులను నానావిధముగా భిన్నమైయున్న రథంబునుఁగని తమ్మునింజూచి యిట్లని చెప్పెను. 37, 38

లక్ష్మణుఁడా! ఇటుచూడుము; జానకి భూషణంబులనుండి బంగారు శకలంబులు రాలియున్నవి. మఱియు నానావిధంబులయిన పుష్పమాలికలును రాలియున్నవి. 39

లక్ష్మణుఁడా ఆశ్చర్యకరంబుగా బంగారుబిందువులువలెనుండు రక్త బిందువులచేత భూమియంతయుఁ గప్పఁబడియున్నది చూడుము. 40

లక్ష్మణుఁడా! కామరూపులగు రాక్షసులు సీతను ఛేదించి తలాకొంచెము పంచుకొనియైనను లేక భక్షించియైన నుందురు. 41

లక్ష్మణుఁడా! ఆ జానకినిమిత్తమయి ఇద్దఱురాక్షసులు వివాదమాడి యిచ్చట భయంకరమయిన యుద్ధముగావించిరి. 42

సౌమ్యుఁడా! ముత్తెములును మణులును బొదిగి కాంచనభూషితమయి విఱిగి నేలంబడియున్న యీ ధనుస్సు ఎవ్వనిది? 43

బాలసూర్యునితో సమానంబును వైడూర్యమణుల పొదిగినదియయినగు

విశీర్ణం పతితం భూమౌ కవచం తస్య కాఞ్చనమ్. ౪౪
ఛత్రం శతశలాకం చ దివ్యమాల్యోపశోభితమ్,
భగ్నదణ్డ మిదం కస్య భూమౌ సమ్యఙ్నిపాతితమ్. ౪౫
కాఞ్చనోరశ్ఛదా శ్చేమే పిశాచవదనాః ఖరాః,
భీమరూపా మహాకాయాః కస్య వానిహతా రణే. ౪౬

దీప్తపావకసంకాశో ద్యుతిమాం స్తమరధ్వజః.
అపవిద్ధశ్చభగ్నశ్చ కస్య సాఙ్గ్రామికో రథః. ౪౭
రథాక్షమాత్రా విశిఖా స్తపనీయవిభూషణాః,
కస్యేమేఽభిహతా బాణాః ప్రకీర్ణా ఘోరకర్మణః. ౪౮

శరావరా శ్శరైః పూర్ణా విధ్వస్తా పశ్య లక్ష్మణ!,
ప్రతోదాభీశుహస్తో వై కస్యాయం సారథిర్హతః. ౪౯

కస్యేమౌ పురుషవ్యాఘ్ర! శయాతే నిహతౌ యుధి,
చామరగ్రాహిణౌ సౌమ్య! సోష్ణీషమణికుణ్డలౌ. ౫౦

పదవీ పురుష స్యైషా వ్యక్తం కస్యాపి రక్షసః,
వైరం శతగుణం పశ్య మమేదం జీవితాన్తకమ్. ౫౧

సుఘోరహృదయై స్సౌమ్య! రాక్షసైః కామరూపిభిః,
హృతా మృతా వా సీతా సా భక్షితావా తపస్వినీ. ౫౨

న ధర్మ స్త్రాయతే సీతాం హ్రియమాణాం మహావనే,

విఱిగి నేలంబడియున్న యీ బంగారుకవచం బెవ్వనిది? ౪౪

నూఱుకమ్ములుగలిగి దివ్యమాలికతో నొప్పుచున్న చక్కఁగా దండము
విఱిచి నేలంబడవేయఁ బడియున్న యాఛత్రం బెవ్వనిది? ౪౫

బంగారుకవచంబులుగలవియు భయంకరాకారంబులును విశాల
ముఖంబులునగు యుద్ధంబున వధింపఁబడి నేలంబడియున్న యీకంచుఱగాడిదలు
ఎవ్వనివి? ౪౬

మండుచున్న యగ్నివలెఁ బ్రకాశించుచున్నవియుఁ గాంతిమంతంబులు
నగు విఱిగిపడియున్న ధ్వజంబును యుద్ధార్థమయిన రథంబును ఎవ్వనివి? ౪౭

నాలుగువందలయంగుళములనిడుపుగల కాంచనాలంకృతంబులును మండి
తాగ్రంబులు నగుబాణంబులు ఇచ్చట విఱిగి యిచ్చటిచ్చటఁ బడియున్నవే
ఇవి యే భయంకర కర్ములవి? ౪౮

లక్ష్మణుఁడా! బాణపూర్ణంబులగు తూణీరంబులును రెండును విఱిగి
యున్నవి చూడుము; మునికోలయును బగ్గములు జేతులంబట్టుకొని చచ్చి
పడియుండు నీతఁడు ఎవ్వనిసారథి? ౪౯

పురుషశ్రేష్ఠుఁడవు సౌమ్యుఁడవు నగు లక్ష్మణుఁడా! తలగుడ్డలతో
రత్నకుండలంబులతోను నొప్పుచు యుద్ధంబున నిహతులయి పడియున్నారే;
వీరలిద్దఱు ఎవ్వని చామరగ్రాహులు? ౫౦

ఈ మార్గము ఎవ్వఁడో యొకరాక్షసునిది; సందేహములేదు. ఇదివఱకు
రాక్షసులమీఁద నా కంతగా వైరంబుగలుగలేదు. కాఁబట్టి వారి యపరాధం
బుల కోర్చియుంటిని. ఇప్పుడు నూఱింతలు వైరంబుగలిగినది ఇఁక రాక్షసుల
యందఱి ప్రాణంబులను హరించెదఁ జూడుము. ౫౧

సౌమ్యుఁడవగు లక్ష్మణుఁడా! శోచనీయయగు జానకిని గామరూపులును
భయంకరమయిన కఠినమనస్కులగలవారలు నగురాక్షసులు అపహరించిగాని
భక్షించిగానియుందురు. లేక జానకి మరణంబునేని బొందియుండును.

మహారణ్యంబునందు రాక్షసులు సీత నపహరింపఁగా ధర్మంబైనను
ఆబిడను రక్షింపకున్నదే!

భక్షితాయాం హి వై దేహ్యాం హృతాయామపి లక్ష్మణ!. 43
కేహి లోకే ప్రియం కర్తుం శక్తా స్యాన్మ్య! మమేశ్వరాః,

కర్తార మపి లోకానాం శూరం కరుణవేదినమ్. 44
అజ్ఞానా దవమన్యేరంస్సర్వభూతాని లక్ష్మణ!,

మృదుం లోకహితే యుక్తం దాన్తం కరుణవేదినమ్. 45
నిర్వీర్య ఇతి మన్యన్తే నూనం మాం త్రిదశేశ్వరాః,

మాం ప్రాప్య హి గుణో దోష స్సంవృత్తః పశ్య లక్ష్మణ!. 46
అద్యైవ సర్వభూతానాం రక్షసామభవాయ చ,
సంహృత్యైవ శశిజ్యోత్స్నాం మహాంస్సూర్య ఇవోదితః.
సంహృత్యైవ గుణాం స్సర్వా న్మమ తేజః ప్రకాశతే,

నైవ యక్షా న గన్ధర్వా న పిశాచా న రాక్షసాః. 47
కిన్న రావా మనుష్యావా సుఖం ప్రాప్స్యన్తి లక్ష్మణ,

మమాస్త్రబాణసంపూర్ణ మాకాశం పశ్యలక్ష్మణ!. 48
నిస్సంపాతం కరిష్యామి హ్యద్య త్రైలోక్యచారిణామ్,

సన్నిరుద్ధగ్రహగణ మావారితనిశాకరమ్. 60
విప్రణష్టానలమరుద్భాస్కరద్యుతిసంవృతమ్,
వినిర్మథితశైలాగ్రం శుష్యమాణజలాశయమ్. 61
ధ్వస్తద్రుమలతాగుల్మం విప్రణాశితనాగరమ్,
త్రైలోక్యం తు కరిష్యామి సంయుక్తం కాలకర్మణా. 62

సౌమ్యుఁడవగు లక్ష్మణుఁడా! రాక్షసులు జానకిని భక్షించిగాని యపహరించిగాని యయినపిదప నా కింక నెట్టివారును సంతోషంబు సేయంజాలరు. ౪౩

లక్ష్మణుఁడా! లోకంబుల సృజింపఁజాలినవాఁడైనను ఈశుఁడైనను దయాపరుఁడైనచో నతనిసామర్థ్యంబుఁ దెలియమిఁజేసి సమస్తభూతంబులు నతని నవమానించును. ౪౪

నేను లోకహితార్థినై మృదువుగా జితేంద్రియుఁడనై దయాపరుఁడనై యుండుటవలన దేవతలందఱు నన్ను నిర్వీర్యుఁడని తలఁచుచున్నారు. నిశ్చయము. ౪౫

లక్ష్మణుఁడా! నన్నుఁబొందిన సద్గుణముగూడ దోషమయినది చూడుము.

ఇప్పుడే సమస్తభూతంబులును రాక్షసులందఱును నాశంబు నొందునట్లు సూర్యుఁడు వెన్నెలనంతయుఁ సంహరించి లోకసంతాపకరుఁడై యుదయించునట్లు కారుణ్యాదిగుణంబులన్నియుఁ సంహరించి లోకనాశార్థము నా తేజస్సు ప్రకాశించుచున్నది చూడుము. ౪౬

లక్ష్మణుఁడా! ఇఁక యక్షులుగాని గంధర్వులుగాని పిశాచములుగాని రాక్షసులుగాని కిన్నరులుగాని మనుష్యులుగాని సుఖంబు నొందకుండునట్లు గావించెదను. ౪౭

లక్ష్మణుఁడా! బ్రహ్మాస్త్రాదిదివ్యాస్త్రంబులచేతను బాణంబులచేతను ఆకాశంబు నిండించెదను చూడుము. ఇప్పుడు మున్లోకంబులయందును ఎంతమాత్రము సందులేనట్లు గావించెదను. ౪౮

ఇప్పుడు గ్రహములకు సంచారము లేనట్లును జంద్రునకుఁ జలనము లేనట్లును చేసెదను. అగ్నిని జలమును వాయువును సూర్యుని నశింపఁజేసెదను. పర్వతశిఖరంబులఁ జూర్ణంబు గావించెదను. కొలంకుల నెల్ల నెండించెదను. వృక్షలతాగుల్మంబుల ధ్వంసంబు గావించెదను. సముద్రము శోషింపఁజేసెదను. ఇట్లు మున్లోకంబులను నాశంబు నొందించెదఁ జూడుము. ౪౯-౫౪

న తాం కుశలినీం సీతాం ప్రదాస్యన్తి మమేశ్వరాః,
అస్మిన్ముహూర్తే సౌమిత్రే! మమ ద్రక్ష్యన్తి విక్రమమ్. ౬౩
నాకాశ ముత్పతిష్యన్తి సర్వభూతాని లక్ష్మణ!,
మమ చాపగుణోన్ముక్తై ర్బాణజాలై ర్నిరన్తరమ్. ౬౪

అర్దితం మమ నారాచై ర్ధ్వస్తభిన్నమృగద్విజమ్,
సమాకులమమర్యాదం జగత్పశ్యాద్యలక్ష్మణ!. ౬౫
ఆకర్ణపూర్ణై ర్విషుభి ర్జివలోకం దురావరైః,
కరిష్యే మైథిలీహేతో ర్విపిశాచ మరాక్షసమ్. ౬౬

మమ రోషప్రయుక్తానాం సాయకానాం బలం సురాః,
ద్రక్ష్యన్త్యద్య విముక్తానా మతిదూరాతిగామినామ్. ౬౭
నైవ దేవా నధై తేయా న పిశాచా నరాక్షసాః,
భవిష్యన్తి మమ క్రోధా త్త్రిలోక్యే విప్రణాశితే. ౬౮
దేవదానవయక్షాణాం లోకా యే రక్షసా మపి,
బహుధా న భవిష్యన్తి బాణౌఘై శ్శకలీకృతాః. ౬౯

నిర్మర్యాదా నిమా న్లోకా న్కరిష్యా మ్యద్య సాయకైః,
హృతాం మృతాం వా సౌమిత్రే! న దాస్యన్తి మమేశ్వరాః.

తథారూపాం హి వై దేహీం నదాస్యన్తి యదిప్రియామ్,
నాశయామి జగత్సర్వం త్రైలోక్యం సచరాచరమ్. ౭౧

ఇత్యుక్త్వా రోషతామ్రాక్షః రామో నిష్పీడ్య కార్ముకమ్,
శర మాదాయ సందీప్తం ఘోరమాశీవిషోపమమ్. ౭౨

ఇప్పుడు దేవతలు నాకు క్షేమంబుతోఁగూడిన సీత నొసంగకున్నారు గదా! ఈ క్షణమునందే నాపరాక్రమముఁ జూడఁగలరు. ౬౩

లక్ష్మణుఁడా! సమస్తభూతంబులకును ఆకాశమున సంచరించుట కెంత మాత్రము నవకాశము లేకుండునట్లు నా ధనుర్ముక్తంబులగు బాణంబులు ఆకాశమంతయు నిరవకాశంబు గావింపఁగలవు. ౬౪

లక్ష్మణుఁడా! నా బాణంబులచేఁ బీడితంబై మృగంబులును బక్షులు నశించి జగమంతయు వ్యాకులంబై మర్యాదాహీనంబు కాఁగలదు చూడుము.

ఇప్పుడు తానిమిత్తంబుగా దుష్ప్రధర్షణంబులగు బాణంబులఁ జేవివఱకు నాకర్షించి ప్రయోగించి ప్రాణిలోకంబునఁ బిశాచంబులుగాని రాక్షసులుగాని లేకుండునట్లు గావించెదను. ౬౬

ఇప్పుడు రోషంబునం ప్రయోగింపఁబడినవియు బహుదూరము పోయినవియు నగు నా బాణంబులబలంబును దేవతలు చూతురుగాక. ౬౭

నాకోపమువలన ముల్లోకంబులును నాశంబు నొందఁగా దేవతలును దైత్యులును బిశాచంబులును రాక్షసులును తోడనే నశింతురు. ౬౮

దేవలోకంబులును దానవలోకంబులును యక్షలోకంబులును రాక్షస లోకంబులును ఏవిగలవో అవన్నియు నిప్పుడు నాబాణంబులచేఁ బెక్కు ప్రయ్యలై నాశంబు నొందును. ౬౯

లక్ష్మణుఁడా! దేవతలు అపహృతయయినగాని మరణంబునొందిగాని యుండు సీతను నాకొసఁగరు. నే నిప్పుడు బాణంబులచేఁ బ్రపంచంబునంతయుం నిర్మర్యాదంబు గావించెదను. ౭౦

అపహరింపఁబడిగాని మరణంబు నొందిగాని యుండు ప్రియురాలిని దేవతలు నాకొసంగరేని యిప్పుడు జంగమస్థావరంబులతోఁ గూడిన ప్రపంచము నంతయు నశింపఁ జేసెదను. అని రాముఁడు చెప్పెను. ౭౧

ఇట్లు బీరంబులువలికి కోపంబునఁ గన్నుల నెఱ్ఱఁదనంబుగదుర ధనుస్సు చేతంబట్టి దేదీప్యమానంబును భయంకరాకారంబును గ్రూరసర్పముం బోలినదియుం

సన్ధాయ ధనుషిశ్రీమా న్రామః పరపురఞ్జయః,
యుగాన్తాగ్ని రివ క్రుద్ధ ఇదం వచన మబ్రవీత్. 23

యథా రాజా యథాధర్మ్య స్తథా కాలో యథా విధిః,
నిత్యం న ప్రతిహన్యన్తే సర్వభూతేషు లక్ష్మణ!. 24
తథాఽహం క్రోధసంయుక్తో న నివార్యోఽస్మి సర్వథా.
పురేవ మే చారుదతీ మనిన్దితాం
దిశన్తి సీతాం యది నాద్య మైథిలీమ్,
స దేవగన్ధర్వమనుష్యపన్నగం
జగత్సశైలం పరివర్తయా మ్యహమ్. 25

ఇతి శ్రీమదరణ్యకాణ్డే చతుష్షష్టితమస్సర్గః.

పఞ్చషష్టితమస్సర్గః

తప్యమానం తథా రామం సీతాహరణకర్శితమ్,
లోకానా మభవే యుక్తం సాంవర్తక మివానలమ్. 1
వీక్షమాణం ధనుస్సజ్యం నిశ్శ్వసన్తం పునఃపునః,
దగ్ధుకామం జగత్సర్వం యుగాన్తే తు యథా హరమ్. 2
అదృష్టపూర్వం సంక్రుద్ధం దృష్ట్వా రామం తు లక్ష్మణః,
అబ్రవీ త్ప్రాఞ్జలి ర్వాక్యం ముఖేన పరిశుష్యతా. 3

పురా భూత్వా మృదు ర్దాన్త స్సర్వభూతహితే రతః,
న క్రోధవశమాపన్నః ప్రకృతిం హాతు మర్హసి. 4

చన్ద్రే లక్ష్మీః ప్రభా సూర్యే గతి ర్వాయౌ భువి క్షమా,

నగు బాణంబుదీసి వింటంగూర్చి శ్రీమంతుఁడును శత్రుపట్టణంబుల జయించు వాఁడునగు రాముఁడు ప్రళయకాలానలంబుకైవడిఁ బరమక్రుద్ధుఁడై యిట్లని చెప్పెను. ౭౩

లక్ష్మణుఁడా! లోకంబున సమస్తభూతంబులును ఎట్లు రాజునుగాని మృత్యువునుగాని కాలమునుగాని విధినిగాని యెప్పుఁడు నివారింపఁజాలవో అట్లు క్రుద్ధుఁడనగు నన్నును నివారింప నేరికి నలవిగాదు. ౭౪

మును పుండినట్లు సుందరములయిన దంతములుగలదియుఁ బతివ్రతయు నగు సీతను నాకు దేవత లొసంగకేని దేవగంధర్వమనుష్య పన్నగంబులతోను బర్వతంబులతోనుంగూడఁ బ్రపంచమునంతయు నాశంబు నొందించెదను. అని రాముఁడు చెప్పెను. ౭౫

ఇది యఱువదినాల్గవసర్గము.

అఱువదియైదవసర్గము

అట్లు సీతాహరణంబునంజేసి పరితపించుచున్నవాఁడును ప్రళయ కాలాగ్నిహోత్రునిమాడ్కి లోకనాశంబు సేయఁబ్రవృత్తుఁడై యున్న వాఁడును ఎక్కుపెట్టఁబడిన ధనుస్సుంజూచుచుఁ గ్రోధపారవశ్యంబున మాటికి మాటికి నిట్టూర్పులు నిగుడించుచున్నవాఁడు ప్రళయకాలరుద్రునికైవడి భయంకరాకారుఁడై జగంబంతయు దహింపఁ జూచుచున్నవాఁడును ఆదివఱి కెన్నఁడుం జూడని యాకారవిశేషంబు నొందినవాఁడును బరమక్రుద్ధుఁడునగు రాముంజూచి లక్ష్మణుఁడు దుఃఖభయంబుల నోరెండఁ జేమోడ్పుగీలించి యిట్లని చెప్పెను. ౧-౩

నీవు ఇంతవఱకు మృదుస్వభావుడవుగాను జితేంద్రియుఁడవుగాను సమస్తభూతంబులకును హితంబుసేయువాఁడవుగాను ఉండి యిప్పుడు క్రోధ పారవశ్యంబునొంది నీస్వభావంబును వదలుట యుచితముగాదు. ౪

చంద్రునియందుఁ గాంతియు సూర్యునియందు వెలుఁగును వాయువు

వీతచ్చ నియతం సర్వం త్వయి చానుత్తమం యశః. ౫

వీకస్య నాపరాధేన లోకాన్ హన్తుం త్వ మర్హసి,

నతు జానామి కస్యాయం భగ్న స్సజ్జ్ఞాత్మికో రథః. ౬
కేన వా కస్య వా హేతో స్సాయుధ స్సపరిచ్ఛదః,

ఖురనేమిక్షత శ్చాయం సిక్తో రుధిరబిన్దుభిః. ౭
దేశో నిర్వృత్తసజ్ఞాత్మ స్సుఘోరః పార్థివాత్మజ!,

వీకస్యతు విముర్దోఽయం న ద్వయో ర్వదతాం వర!. ౮
నహి వృత్తంహి పశ్యామి బలస్య మహతః పదమ్,

నైకస్య తు కృతే లోకా న్వినాశయితుమర్హసి. ౯
యుక్తదణ్డా హి మృదవః ప్రశాన్తా వసుధాధిపాః,

సదా త్వం సర్వభూతానాం శరణ్యః పరమా గతిః. ౧౦

కోను క్షారప్రణాశం తే సాధు మన్యేత రాఘవ!,

సరిత స్సాగరా శైలా దేవగన్ధర్వదానవాః. ౧౧
నాలం తే విప్రియం కర్తుం దీక్షితస్యేవ సాధవః,

నందు గమనమును భూమియందు క్షమయును ఇట్లొక్కొక్కరియందు ఒక్కొక్కటి నియతముగానుండును. నీయందు గాంభీర్యాదులన్నియు అసదృశంబగు కీర్తియు నియతముగా నుండును. ౫

ఒకఁడు తప్పుచేయుటచేత నీవు నిరపరాధంబులగు లోకంబుల నన్నిటిని వధించుట యుక్తముకాదు.

ఆయుధములతోను ఇతరములయిన యుద్ధోపకరణములతోనుం గూడి విఱిగి పడియున్న యీ యుద్ధరథము ఎవ్వనిది? ఎవ్వనిచే విఱువఁబడినది? ఎందుకుఁగా విఱువఁబడినది? ఈ సంగతి నాకేమియుఁ దెలియలేదు. ౬

రాచకొమరుఁడవగు రాముఁడా! ఈ ప్రదేశము గుఱ్ఱములచేతను రథచక్రములచేతను ఛిన్నంబై నెత్తురుచేఁ దడుపఁబడి భయంకరముగా నుండుట వలన ఇందు ఇంతకుమునుపు మహాయుద్ధము జరిగినట్లు తోచుచున్నది. ౭

మాటలాడువారలలోను తమ్ముఁడవగు రాముఁడా! యుద్ధ మొకనిదిగానే తోఁచుచున్నది. ఇద్దఱిదిగాని బహుమందిదిగాని కాదు. ఏలయనఁగా గొప్పసేన యుండినట్లు అడుగులజాడ యగపడలేదు. ౮

ఒక్కనికిఁగా లోకంబులనన్నింటిని నశింపజేయుట యుచితముకాదు. రాజులు ఎవ్వని కెంత దగునో యంత శిక్షయే చేయువారలుగాను మృదువులుగాను శాంతులుగాను నుందురుగదా! ౯

నీవు ఆ రాజులవంటివాఁడవు మాత్రమెకావు ఎల్లప్పుఁడును సమస్త భూతంబులకును శరణ్యుఁడవు. పరమగతివి. ౧౦

రాముఁడా! నీ కిప్పుడు గలిగిన భార్యావియోగము మంచిదని యెవ్వఁడు తలంచును?

యాగదీక్షితునకు ఋత్విజులు అప్రియంబుచేసినచో అది యాగ విఘాతమూలంబునఁ దమకును సంభవించునని భయంబున అతని కప్రియంబు సేయవెఱచునట్లు లోకరక్షకుఁడవగు నీకు నదులుగాని సముద్రంబులుగాని పర్వతంబులుగాని దేవగంధర్వదానవులుగాని దాపెచెడుదు రనుభయంబున నప్రియం బెంతమాత్రము చేయఁజాలరు. ౧౧

యేన రాజన్! హృతా సీతా తమన్వేషితుమర్హసి. ౧౨
మద్ద్వితీయో ధనుష్పాణి స్సహాయైః పరమర్షిభిః,
సముద్రం చ విచేష్యామః పర్వతాం శ్చ వనాని చ. ౧౩
గుహాశ్చ వివిధా ఘోరా నదీః పద్మవనానిచ,

దేవగన్ధర్వలోకాం శ్చ విచేష్యామ స్సమాహితాః. ౧౪
యావన్నాధిగమిష్యామ స్తవ భార్యాపహారిణమ్,

నచే త్వామాన ప్రదాస్యన్తి పత్నిం తే త్రిదశేశ్వరాః. ౧౫
కోసలేన్ద్ర తతః పశ్చా త్ప్రాప్తకాలం కరిష్యసి,

శీలేన సామ్నావినయేన సీతాం
నయేన నప్రాప్స్యసి చే న్నరేన్ద్ర!,
తత స్సముత్పాదయ హేమపుఙ్ఖై
ర్మహేన్ద్రవజ్రప్రతిమైశ్శరౌఘైః. ౧౬

ఇతి శ్రీమదరణ్యకాణ్డే పఞ్చషష్టితమస్సర్గః.

షట్షష్టితమస్సర్గః

తం తథా శోకసంతప్తం విలపన్త మనాథవత్,
మోహేన మహతాఽఽవిష్టం పరిద్యూన మచేతనమ్. ౧
తత స్సౌమిత్రి రాశ్వాస్య ముహూర్తా దివ లక్ష్మణః,
రామం సంబోధయామాస చరణౌ చాభిపీడయన్. ౨
మహాతాతపసారామ! మహతా చాపి కర్మణా,
రాజ్ఞా దశరథే నాసి లబ్ధోఽమృత మి వామరైః. ౩

రాముఁడా ! సీతను ఎవ్వఁడపహరించెనో నాతోడంగూడి ధనుర్ధరుఁడవై పరమర్షులతోడ్పడ నా పాపాత్ముని వెదకుము. ౧౨

సముద్రంబునను బర్వతంబులను వనంబులను నానావిధంబులును భయంకరాకారంబులునగు గుహలను నదులను దామరకొలంకులను సీతాదేవిని వెదకుదము. ౧౩

అట్లు సమాహితులమయి దేవలోకంబులను గంధర్వలోకఁబులనుం గూడ వెదకుదము. అట్లు నీభార్య నపహరించినవాఁడు దొరకువఱకు వెదకు చుందము. ౧౪

కోసలదేశరాజుఁడవగు రాముఁడా ! దేవతలు సామోపాయంబునకు నీభార్య నొసంగకేని యటుపిమ్మట యుక్తకాలము వచ్చినందువలన యుద్ధము గావింపఁగలవు. ౧౫

రాముఁడా ! సదాచారంబునను సామోపాయంబునను వినయంబునను నయంబునను సీత దొరకకపోవునేని యంతమీఁదఁ గాంచనపుంఖంబులును మహేంద్రుని వజ్రమువంటివియు నగు బాణంబులచే నాశంబు గావింపుము. అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. ౧౬

ఇది యఱువదియైదవసర్గము

అఱువదియాఱవసర్గము

అంత నట్లు పరమదుఃఖితుఁడై యనాథునిపగిది విలపించుచు బరమ మోహితుఁడై రోదనంబుసేయుచు నస్వస్థహృదయుఁడై యున్నరాముని ముహూర్తమాత్రంబున నాశ్వాసించి పాదంబులఁ బట్టుకొని మఱిల నిట్లని చెప్పెను. ౧

రాముఁడా ! దేవత లమృతంబులు సంపాదించినట్లు దశరథమహారాజు మహాతపస్సుచేసి గొప్పగొప్ప యాగంబులగావించి నిన్నుబొందెను. ౨

తవ చైవ గుణై ర్బద్ధ స్త్వద్వియోగాన్మహీపతిః,
రాజా దేవత్వ మాపన్నో భరతస్యయథా శ్రుతమ్. ౨

యది దుఃఖ మిదం ప్రాప్తం కాకుత్స్థ! న సహిష్యసే,
ప్రాకృత శ్చాల్పసత్త్వ శ్చ ఇతరః క స్సహిష్యతి. ౩

దుఃఖితో హి భవాన్లోకాం స్తేజసా యది ధక్ష్యతే,
ఆర్తాః ప్రజా నరవ్యాఘ్ర! క్వను యాస్యన్తి నిర్వృతిమ్. ౪

లోకస్వభావ వీవైష యయాతి ర్నహుషాత్మజః,
గత శ్శక్రేణ సాలోక్య మనయ స్తం సమస్పృశత్. ౫

మహర్షి ర్యో వసిష్ఠ స్తు యః పితు ర్నః పురోహితః,
అహ్నా పుత్రశతం జజ్ఞే తస్యా వాస్య పునర్వ్రాతమ్. ౬

యా చేయం జగతాం మాతా దేవీ లోకనమస్కృతా,
అస్యా శ్చ చలనం భూమే ర్దృశ్యతే సత్యసంశ్రవ!. ౭

యా ధర్త్రీ జగతాం నేత్రీ యత్ర సర్వం ప్రతిష్ఠితమ్,
ఆదిత్యచన్ద్రౌ గ్రహణమభ్యుపేతౌ మహాబలౌ. ౧౦

సుమహా న్త్యపి భూతాని వేదా శ్చ పురుషర్షభ!,
నదైవస్య ప్రముచ్యన్తి సర్వభూతాదిదేహినః. ౧౧
శక్రాది ష్వపి దేవేషు వర్తమానౌ నయానయా,

దశరథమహారాజు నీదు సద్గుణంబులచే బద్ధుఁడై నీవియోగంబు సహింపఁ జాలకయె దేవత్వంబు నొందెనని భరతునివలన వింటిమి. ౪

రాముఁడా! నీవు యిప్పుడు సంభవించిన దుఃఖమును సహింపఁజాలవేని యిఁక క్షుద్రుఁడును అల్పబలుఁడునగువాఁ డెవ్వఁడు సహింపఁగలఁడు? ౫

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! నీవు ఇట్లు దుఃఖితుఁడవై తేజస్సుచే లోకంబు నెల్ల దహింతువేని నీతేజస్సుచేఁ బీడితులగు ప్రజలు సుఖంబెట్లు పొందగలరు? ౬

ఇట్లు ఆపదలం బొందుట లోకంబులందలి స్వభావమే; నహుష పుత్రుడగు యయాతి ఇంద్రలోకముం బొందియు అచ్చట అసూయచే నింద్రునిచే "మీరాజ్యంబున నెవ్వఁడు శ్రేష్ఠుండు" అని యడుగఁబడినవాఁడై యథార్థవాదియగుటచే నేనే శ్రేష్ఠుడనని చెప్పి యంత మహేంద్రునిచే నీ వాత్మశ్లాఘివి స్వర్గంబున నుండఁదగదని త్రోయఁబడి యాపదం బొందెను. ౭

ఎవ్వఁడు వసిష్ఠమహర్షియని లోకంబులం ప్రఖ్యాతిగాంచెనో యెవ్వఁడు మనతండ్రికిఁ బురోహితుఁడో అట్టి వసిష్ఠమహర్షికి ఒక్క దినంబునఁ నే నూఱుకొడుకులు పుట్టియుండి అట్లొకదినంబున నె విశ్వామిత్రునిచే హతులైరి. ౮

సత్యప్రతిజ్ఞుఁడవగు రాముఁడా! ఏడేవి జగంబులకుఁ దల్లియు లోక నమస్కృతయునై యొప్పుచుండునో ఆ భూమికింగూడఁ జలనంబు కలుగుచున్నది. ౯

ఎవ్వరు ధర్మస్వరూపులో ఎవ్వరు లోకనాయకులో ఎవ్వరియందు సమస్తమును ప్రతిష్ఠితమయియుండునో అట్టి మహాబలశాలులగు చంద్ర సూర్యులకుఁగూడ గ్రహణము కలుగుచున్నది. ౧౦

పురుషశ్రేష్ఠుఁడా! మహాభూతంబులును దేవతలునుగూడ సమస్త భూతాంతర్యామియగు దైవము నతిక్రమింపఁజాలరు. ౧౧

పురుషశ్రేష్ఠుఁడవగు రాముఁడా! దేవేంద్రుఁడు మొదలుగాఁగల

శ్రూయేతే నరశార్దూల! న త్వం శోచితు మర్హసి. ౧౩

నష్టాయా మపి వై దేహ్యాం హృతాయా మపి చానఘ!,
శోచితుం నార్హసే వీర యథాఽన్యః ప్రాకృత స్తథా. ౧౩

త్వద్విధా నహి శోచన్తి సతతం సత్యదర్శినః,
సుమహా త్స్వపి కృచ్ఛ్రేషు రామానిర్విణ్ణదర్శనాః. ౧౪

తత్త్వతో హి నరశ్రేష్ఠ! బుద్ధ్యా సమనుచిన్తయ,
బుద్ధ్యా యుక్తా మహాప్రాజ్ఞా విజానన్తి శుభాశుభే. ౧౫

అదృష్టగుణదోషాణా మధృతానాం తు కర్మణామ్,
నాన్తరేణ క్రియాం తేషాం ఫల మిష్టం ప్రవర్తతే. ౧౬

త్వమేవ హి పురా రామ! మా మేవ బహుశోఽన్వశాః,
అనుశిష్యాద్ధి కో ను త్వా మపి సాక్షా దబృహస్పతిః. ౧౭

బుద్ధి శ్చ తే మహాప్రాజ్ఞ! దైవై రపి దురన్వయా,
శోకే నాభిప్రసుప్తం తే జ్ఞానం సమ్బోధయామ్యహమ్. ౧౮

దివ్యం చ మానుషం చ త్వ మాత్మన శ్చ పరాక్రమమ్,
ఇక్ష్వాకువృషభావేక్ష్య యతస్వ ద్విషతాం వధే. ౧౯

దేవతలయందుఁగూడ సుఖదుఃఖము లుండునట్లు తెలియవచ్చుచున్నది. కాఁబట్టి నీవు దుఃఖింపవలదు. ౧౨

పాపరహితుఁడవు వీరుఁడవగు రాముఁడా! సీత నశించిపోయినను అపహరింపఁబడినను నీవు మఱియొక క్షుద్రునియట్లు దుఃఖించుట యుచితము గాదు. ౧౩

రాముఁడా! ఎల్లప్పుడును సత్యంబు విడువనివారలును నాశములేని వివేకముగలవారలు నగు నీయట్టివారలు ఎట్టి కష్టంబులయందేని దుఃఖింపరు.

పురుషశ్రేష్ఠుఁడా! చక్కఁగా నీబుద్ధితోనే యాలోచించుకొనుము: ఈ కష్టమేల సంభవించెనో నీకే తెలియవచ్చును: అబాధితంబగు బుద్ధితోఁ గూడిన మహాపండితులు బుద్ధిబలంబువలనఁ దమకు రాఁబోవు మంచిచెడుగులను దెలిసికొందురు. ౧౪

పూర్వజన్మమునందు అయ్యోఫలములఁ గల్గించునట్టి కర్మంబులు జేసి యున్నంగాని, యిప్పుడు ఆయాఫలములు అనుభవమునకు రావు. ఆ కర్మముల గుణదోషములు మనకు సాక్షాత్తుగాఁ దెలియవు. ఇట్టివని నిశ్చయింప నశక్యములు, ఫలానుభవముచేత మాత్రమె యూహింపఁదగినవి. ౧౫

రాముఁడా! నీవే మున్ను నా కీసంగతులన్నియు బహువిధముగా బోధించియున్నావు. సాక్షాద్బృహస్పతి యయినను నీ కెవ్వఁడు చెప్పఁగలడు?

మహాపండితుఁడవగు రాముఁడా! నీబుద్ధిని దేవతలుగూడఁ దెలిసికొనఁ జాలరు; అయితే నీజ్ఞాన మిప్పుడు దుఃఖముచే మఱుఁగుపడియున్నది కావున నేను దాని జ్ఞాపకపఱచుచున్నానుగాని వేఱుగాదు. ౧౭

ఇక్ష్వాకువంశమునందుఁ బుట్టినవారలలో శ్రేష్ఠుఁడవగు రాముఁడా! నీవు స్వర్గమునందలి దేవగంధర్వాది ప్రాణివర్గమును మనుష్యలోకంబునందలి బ్రాహ్మణక్షత్రియాదిప్రాణివర్గంబును అవధ్యమగుటకు సమస్తలోకసంహార సమర్థంబగు నీపరాక్రమంబునుం జూచి శత్రువుల వధించుటకుఁ బ్రయత్నింపుము. ౧౮

కిం తేన సర్వనాశేన కృతేన పురుషర్షభ!,
తమేవ త్వం రిపుం పాపం విజ్ఞాయోద్ధర్తు మర్హసి. ౨౦

ఇతి శ్రీమదరణ్యకాణ్డే షట్షష్టితమస్సర్గః.

షట్షష్టితమస్సర్గః

పూర్వజోఽపుక్తమాత్రస్తు లక్ష్మణేన సుభాషితమ్,
సారగ్రాహీ మహాసారం ప్రతిజగ్రాహ రాఘవః. ౧

సన్నిగృహ్య మహాబాహుః ప్రవృత్తం కోప మాత్మనః,
అవష్టభ్య ధను శ్చిత్రం రామో లక్ష్మణ మబ్రవీత్. ౨

కిం కరిష్యావహే వత్స! క్వవా గచ్ఛావ లక్ష్మణ!,
కేనోపాయేన గచ్ఛేయం సీతా మితి విచిన్తయ. ౩

తం తథా పరితాపార్తం లక్ష్మణో రామ మబ్రవీత్,

ఇద మేవ జనస్థానం త్వ మన్వేషితు మర్హసి. ౪
రాక్షసై ర్బహుభిః కీర్ణం నానాద్రుమలతాయుతమ్,
సన్తీహ గిరిదుర్గాణి నిర్ఝరాః కన్దరాణిచ. ౫
గుహా శ్చ వివిధా ఘోరా నానామృగగణాకులాః,
ఆవాసాః కిన్నరాణాం చ గన్ధర్వభవనాని చ. ౬

తాని యుక్తో మయా సార్ధం త్వమన్వేషితు మర్హసి,
స్వద్విధా బుద్ధిసమ్పన్నా మహోత్సాహో నరర్షభ!. ౭
ఆపత్సు న ప్రకమ్పన్తే వాయువేగై రి వాచలాః,

పురుషశ్రేష్ఠుడా! ఆ రాక్షసుఁడు సీతను మాత్రమెగాదు. ఇంక నేమి చేసినను ఏమికాఁగలదు? నీవు పాపిష్ఠుఁడగు ఆ శత్రువుని తెలిసికొని వధింపుము. అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. ౩౦

ఇది యఱువదియాఱవసర్గము.

అఱువదియేడవసర్గము

రాముఁడు జ్యేష్ఠుఁడైనను సారగ్రాహి యగుటవలనఁ దమ్ముఁడగు లక్ష్మణుఁడు సారయుక్తంబును యుక్తియుక్తంబునగు నీమాటను జెప్పఁగానే యంగీకరించెను. ౧

బాహాబాహుఁడగు రాముఁడు తనకుఁ బుట్టినకోపమును నిగ్రహించుకొని కాంచనచిత్రంబగు ధనుస్సుపై నానుకొని లక్ష్మణునితో నిట్లనియెను. ౨

లక్ష్మణుఁడా! ఏమిచేయుదము? ఎచ్చటికిఁ బోవుదము? సీతను బొందు నుపాయమేదో ఆలోచింపుము. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౩

లక్ష్మణుఁ డట్లు పరమదుఃఖితుఁడైయున్న రాముం జూచి యిట్లని చెప్పెను.

నీవు పెక్కుండ్రరాక్షసులతోఁ గూడినదియు నానావిధరమణీయ వృక్షలతలతో నొప్పుచున్నదియునగు నీజనస్థానమునే వెదకవలయును. ౪

ఈ జనస్థానమునందు దుర్గమప్రదేశములును విరిసినకొండ్లనడుమనుండు ప్రదేశములును పాషాణసంధులును నానావిధంబులును నానావిధక్రూర మృగంబులతోఁ గూడియుండుటచే భయంకరములునగు గుహలును గిన్నర గృహములును గంధర్వగృహములును ఉన్నవి. ౫

ఆ స్థలంబుల నన్నిటిని నీవు నాతోఁగూడ జక్కఁగా వెదకుము.

పురుషోత్తముఁడవగు రాముఁడా! నీయట్టిబుద్ధిమంతులును మహోత్సులు నగువారలు వాయువేగంబునఁ బర్వతంబులు చలింపనట్లు ఎట్టి యాపదలం దేని భయపడరు. అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. ౭

ఇత్యుక్త స్తద్వనం సర్వం విచచార సలక్ష్మణః. ౮
క్రుద్ధో రామ శ్శరం ఘోరం సంధాయ ధనుషి క్షురమ్,

తతః పర్వతకూటాభం మహాభాగం ద్విజోత్తమమ్. ౯
దదర్శ పతితం భూమౌ క్షతజార్ద్రం జటాయుషమ్,

తం దృష్ట్వా గిరిశృఙ్గాభం రామో లక్ష్మణ మబ్రవీత్. ౧౦

అనేన సీతా వైదేహీ భక్షితా నాత్ర సంశయః,

గృధ్రరూపమిదం రక్షో వ్యక్తం భవతి కాననే. ౧౧
భక్షయిత్వా విశాలాక్షీమాస్తే సీతాం యథాసుఖమ్,

ఏనం వధిష్యే దీప్తాగ్రై ర్ఘోరై ర్బాణై రజిహ్మగైః. ౧౨

ఇత్యుక్త్వాఽభ్యపతద్గృధ్రం సంధాయ ధనుషి క్షురమ్,
క్రుద్ధో రామ స్సముద్రాన్తాం కమ్పయన్నివ మేదినీమ్. ౧౩

తం దీనం దీనయా వాచా సఘేనం రుధిరం వమన్,
అభ్యభాషత పక్షీ తు రామం దశరథాత్మజమ్. ౧౪

యామోషధిమివాఽయుష్మన్న న్వేషసి మహావనే,
సా దేవీ మమ చ ప్రాణా రావణేనోభయం హృతమ్. ౧౫

త్వయా విరహితా దేవీ లక్ష్మణేన చ రాఘవ!,
ప్రియామాణా మయా దృష్టా రావణేన బలీయసా. ౧౬

రాముఁడు ఇట్లు లక్ష్మణునిమాటను విని కోపంబున భయంకరంబగు నర్ధచంద్రాకారబాణంబు వింటంగూర్చి లక్ష్మణునితోడంగూడి యవ్వనం బంతయుఁ దిరిగెను. ౬

అంత రాముఁడు పర్వతశిఖరాకారుఁడును నెత్తుటందోఁగుచు నేలం బడియున్నవాడును బక్షిశ్రేష్ఠుఁడును మహాభాగుఁడు నగు జటాయుంవుఁ జూచెను. ౯

రాముఁడు పర్వతశిఖరాకారుఁడగు నా జటాయుంవుంజూచి లక్ష్మణునితో నిట్లని చెప్పెను. ౧౦

జనకమహారాజపుత్రియగు సీతను ఈతఁడె భక్షించియుండును; సందేహము లేదు.

ఈ రాక్షసుఁడు గద్దరూపముదాల్చి యీవనంబున నున్నాఁడు. నిశ్చయము. విశాలంబులగు కన్నులుగల సీతను భక్షించి సుఖంబుగాఁ గూర్చుండి యున్నాఁడు. ౧౨

దేదీప్యమానంబులగు ముఖంబులుగలవియుం భయంకరములును లక్ష్యంబు దప్పనివియుం నగుబాణంబుల నీతని వధించెదను. అని రాముఁడు లక్ష్మణునితో నిట్లనెను. ౧౩

రాముఁడు ఇట్లు చెప్పి యంత గుపితుఁడై వింట నర్ధచంద్రాకార బాణంబుఁ గూర్చి సముద్రపర్యంతంబగు భూమియంతయు బాదాఘాతంబున వడఁక నాగద్దపైకి బోయెను. ౧౩

ఆ జటాయువు దుఃఖితుఁడగు దశరథమహారాజపుత్రుని రాముంజూచి నురుగును నెత్తురును గ్రక్కుచు దీనవాక్యంబున నిట్లని చెప్పెను. ౧౪

దీర్ఘాయుష్మంతుఁడవగు రాముఁడా! నీవు ఎవ్వనెరు దివ్యౌషధినివలె మహావనంబున వెదచున్నానో ఆ సీతాదేవిని నాప్రాణంబులను రెంటిని రావణుఁ డపహరించెను. ౧౫

రాముఁడా! సీతాదేవి నీవును లక్ష్మణుఁడును లేకుండునప్పుడు బలవంతుఁడగు రావణునిచేత నపహరింపఁబడుచుండుటను జూచినాను. ౧౬

సీతామభ్యవపన్నోఽహం రావణశ్చ రణే మయా,
విధ్వంసితరథచ్ఛత్ర పాతితో ధరణీతలే. ౧౬
ఏతదస్య ధను ర్భగ్న మేతదస్య శరావరమ్,
అయమస్య రథో రామ! భగ్నస్సాఙ్గ్రామికో మయా.। ౧౭

అయం తు సారథి స్తస్య మత్పక్షనిహతో యుధి,

పరిశ్రాన్తస్య మే షష్ఠౌ చ్ఛిత్త్వా ఖడ్గేన రావణిః. ౧౯
సీతా మాదాయ వై దేహీ ముత్పపాత విహాయసమ్,
రక్షసా నిహతం పూర్వం న మాం హన్తుం త్వ మర్హసి. ౨౦

రామ స్తస్య తు విజ్ఞాయ బాష్పపూర్ణముఖ స్తదా,
ద్విగుణీ కృత తాపార్త స్సీతాసక్తాం ప్రియాం కథామ్. ౨౧

గృధ్రరాజం పరిష్వజ్య పరిత్యజ్య మహా ధనుః,
నిపపాతావశో భూమౌ రురోద సహలక్ష్మణః. ౨౨

ఏకమేకాయనే దుర్గే నిశ్వస న్తం కథంచన,
సమీక్ష్య దుఃఖితతరో రామ స్సౌమిత్రి మబ్రవీత్. ౨౩

రాజ్ఞో దణ్డధరస్యేవ వనే వాస స్సీతా నష్టా హతో ద్విజః,
ఈదృశీయం మమాలక్ష్మీర్నిర్దహేదపి పావకమ్. ౨౪
సంపూర్ణ మపి చే దదన్ధీ ప్రవిశేయం మహోదధిమ్,
సోఽపి నూనం మమాలక్ష్మ్యా విశుష్యే త్సరితాం పతిః. ౨౫

నే నంత సీతయొద్దకుఁ బోయి యుద్ధంబున ఈ స్థలంబుననే రావణుని రథంబును భగ్నంబు గావించి యతని నేలపయిబడఁ ద్రోసితిని. ౧౬

రాముఁడా! నాచే విఱువఁబడిన రావణునిధనుస్సు ఇదిగో యున్నది; కవచము ఇదిగో; యుద్ధంబున నాచే భగ్నమయిన రావణుని యుద్ధార్హారథం బిదిగో చూడుము. ౧౭

ఇతఁడు రావణునిసారథి. ఇతఁడు యుద్ధంబున నాపక్షఘాతంబునం గూలెను.

రావణుఁడు నే నలసియుండఁగా నాపక్షంబులను ఖడ్గంబుచే ఖండించి జనకమహారాజపుత్రియగు సీతం దీసికొని యాకాశమార్గంబున బోయెను. ౧౯

మున్ను నేనొకమాఱు రాక్షసునిచే వధింపఁబడియున్నాను. నీవు మఱల నన్ను వధింపకుము. అని జటాయువు రామునితోఁ బల్కెను. ౨౦

అప్పుడు రాముఁడు జటాయువుచెప్పిన సీతనుగుఱించిన ప్రియమైన మాటనంతయు విన్నంతనే ముఖంబునిండఁ గన్నీళ్లుగాఁ బెండింతల దుఃఖము నొంది యార్తుఁడయ్యెను. ౨౧

రాముఁడంత జటాయువుం గవుఁగిలించుకొని చేతనుండు మనోధనుస్సును జాఱవిడిచి దుఃఖపరవశుఁడై నేలంబడి లక్ష్మణునితోఁగూడ రోదనంబు గావించెను. ౨౨

జటాయువు ఏకాకిగా మిక్కిలియు సన్నమయిన దారియందు దుర్గమప్రదేశంబున హతుఁడై యతిప్రయాసంబున నిట్టూర్పులు పుచ్చు చుండుటం జూచి రాముఁడు మఱియుఁ దుఃఖితుఁడై లక్ష్మణుంజూచి యిట్లని చెప్పెను. ౨౩

రాజ్యభ్రంశము వనవాసము సీత యపహరింపఁబడుట, జటాయువు హతుఁడగుట, ఇట్టి నాదౌర్భాగ్యము అగ్నిహోత్రునైనను దహించును. ౨౪

ఇప్పుడు, నేను నిండియున్న సముద్రముఁ బ్రవేశించినను నదీపతి యగు సముద్రముకూడ నాదౌర్భాగ్యముచే ఎండిపోవును. ఇది నిశ్చయము.

నా స్త్యభాగ్యతరో లోకే మత్తోఽస్తీం త్సచరాచరే,
యేనేయం మహతీ ప్రాప్తా మయా వ్యసనవాగురా. ౩౬

అయం పితృవయస్యో మే గృధ్రరాజో జరాన్వితః,
శేతే వినిహతో భూమౌ మమ భాగ్యవిపర్యయాత్. ౩౭

ఇత్యేవ ముక్త్వా బహుశో రాఘవ స్సహలక్ష్మణః,
జటాయుషం చ పస్పర్శ పితృస్నేహం విదర్శయన్. ౩౮

నిక్కృత్తపక్షం రుధిరావసిక్తం
స గృధ్రరాజం పరిరభ్య రామః,
క్వ మైథిలీ ప్రాణసమా మమేతి
విముచ్య వాచం నిపపాత భూమౌ. ౩౯

ఇతి శ్రీమదరణ్యకాణ్డే సప్తషష్టితమస్సర్గః.

అష్టషష్టితమస్సర్గః

రామ స్సమ్ప్రేక్ష్య తం గృధ్రం భువి రౌద్రేణ పాతితమ్,
సౌమిత్రిం మిత్రసమ్పన్న మిదం వచన మబ్రవీత్. ౧
మమాయం నూన మర్థేషు యతమానో విహఙ్గమః,
రాక్షసేన హత స్సంఖ్యే ప్రాణాం స్త్యక్ష్యతి దుస్త్యజాన్. ౨
అయ మస్య శరీరేఽస్తి న్ప్రాణో లక్ష్మణ! విద్యతే,
తథాహి స్వరహీనోఽయం విక్లబస్సముదీక్ష్యతే. 3
జటాయో! యది శక్నోషి వాక్యం వ్యాహరితుం పునః,
సీతామాఖ్యాహి భద్రం తే వధమాఖ్యాహి చాత్మనః. ౪

ఇట్టి పరంపర గానుండు దుఃఖంబు వలలోఁ జిక్కియున్న నాకన్నను అధికదౌర్భాగ్యుఁడు జంగమస్థావరసహితంబగు నీప్రపంచంబున నెచ్చటను లేఁడు. ౩౬

నా తండ్రిగారికి మిత్రుఁడును వృద్ధుఁడునగు నీజటాయువు నా దౌర్భాగ్యమువలన నిహతుఁడై నేలంబడియున్నాఁడు. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౩౭

రాముఁడు, ఈప్రకారమున ననేకవిధంబులం జెప్పి లక్ష్మణునితోఁ గూడఁ దమతండ్రివైఁ జూపవలసిన స్నేహగౌరవంబులు చూపుచు జటాయువు దేహంబంతయుఁ దడవెను. ౩౮

ఆరాముఁడు అట్లు ఛిన్నపక్షుఁడై నెత్తుటఁ దోఁగుచున్న జటాయువుం గవుఁగిలించుకొని నాప్రాణసమానురాలైన సీత యెచ్చట? అని చెప్పి శోక పరవశుఁడై నేలంబడెను. ౩౯

ఇది యఱువదియేడవసర్గము

అఱువదిఎనిమిదవసర్గము

రాముఁడు భయంకరుఁడగు రావణునిచేత వధింపఁబడి నేలంబడియున్న జటాయువుంజూచి తనకుఁ బరమమిత్రుఁడగు లక్ష్మణునితో నిట్లని చెప్పెను.

ఈ జటాయువు నాకార్యము నిమిత్తమయి యుద్ధంబున రాక్షసునిచే హతుఁడై విడువరాని ప్రాణంబుల నిప్పుడు విడువఁగలఁడు. ౧

లక్ష్మణుఁడా! ఈజటాయువు దేహమునందు ఇంకను ప్రాణంబున్నది, ఈతఁడు హీనస్వరుఁడుగాను బరవశుఁడుగాను అగపడుచున్నాఁడు. ౨

జటాయువా! నీకు మాటచెప్పుటకు శక్తిగలదేని సీతసంగతి చెప్పుము. నీకు మంగళమగుఁగాక! నిన్ను రాక్షసుఁడు వధించినసంగతియుం జెప్పుము.

కింనిమిత్తోఽహర త్సీతాం రావణ స్తస్య కిం మయా,
అపరాధం తు యం దృష్ట్వా రావణేన హృతాప్రియా. ౫
కథం తచ్చన్ద్ర సంకాశం ముఖ మాసీ న్మనోహరమ్,
సీతయా కాని చోక్తాని తస్మిన్కాలే ద్విజోత్తమ!. ౬

కథంవీర్యః కథంరూపః కింకర్మా సచ రాక్షసః,
క్వ చాస్య భవనం తాత! బ్రూహి మే పరిపృచ్ఛతః. ౭
త ముద్వీక్ష్యాథ దీనాత్మా విలప న్త మనన్తరమ్,
వాచాఽతిసన్నయా గామం జటాయు రిద మబ్రవీత్. ౮
హృతా సా రాక్షసేన్ద్రేణ రావణేన విహాయసా,
మాయా మాస్థాయ విపులాం వాతదుర్దినసంకులామ్. ౯

పరిశ్రాన్తస్య మే తాత! పక్షౌ చిత్వా స రాక్షసః,
సీతా మాదాయ వై దేహీం ప్రయాతో దక్షిణాం దిశమ్. ౧౦
ఉపరుద్ధ్యన్తి మే ప్రాణా దృష్టిర్భ్రమతి రాఘవ!,
పశ్యామి వృక్షాం స్తోవర్ణా నుశీరకృతమూర్ధజాన్. ౧౧

యేన యాతి ముహూర్తేన సీతా మాదాయ రావణః,
విప్రణష్టం ధనం క్షిప్రం తత్సామీ ప్రతిపద్యతే. ౧౨

విన్దో నామ ముహూర్తోఽయం సచ కాకుత్స్థ! నాబుధత్,

త్వత్ప్రియాం జానకీం హృత్వా రావణో రాక్షసేశ్వరః. ౧౩
ఋషవద్బడిశం గృహ్య క్షిప్ర మేవ వినశ్యతి,

రావణుఁడు ఎందుకుఁగా సీత నపహరించెను? నాప్రియురాలను రావణుఁడు హరించునంతటి యపరాధమును నేనేమి యతనికిఁ జేసినాను? ౫

పక్షిశ్రేష్ఠుఁడవగు జటాయువా! చంద్రబింబమువంటివియు మనోహరంబునగు నాసీతయొక్క మోము అచ్చ డెట్టుండినది? అప్పుడు సీత యేమిచెప్పినది? ౬

నాయనా! ఆ రాక్షసుని పరాక్రమ మెట్టిది? అతనిరూప మెట్టిది? అతని కార్యము లెట్టివి? అతనిస్థాన మెచ్చట? నే నడిగెదను? చెప్పుము. ౭

అంత జటాయువు దీనుఁడై నిరంతరముగా విలపించుచున్న యాగామిఁ జూచి మిక్కిలియు హీనమయిన స్వరంబున నిట్లని చెప్పెను. ౮

రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు మాయచేఁ బెనుగాలియు మేఘంబులును బుట్టించి చీఁకటిక్రమ్మునట్లుచేసి యాకాశమార్గంబున సీతను హరించుకొని పోయెను. ౯

నాయనా! ఆ రావణుఁడు నే నలసియుండునప్పుడు నాఱెక్కలం దెగనేసి జనకమహారాజపుత్రియగు సీతం దీసికొని దక్షిణదిశం బట్టిపోయెను.

రామఁడా! నాప్రాణంబులు నిరోధింపబడుచున్నవి; దృష్టి తిరుగుడు గొందుచున్నది; వెట్టువేఱువంటి వెండ్రుకలుగల బంగారువృక్షంబులు నాకంటికి అగపడుచున్నవి. (మృతిఁబొందఁబోవుకాలమున బంగారువృక్షంబు లగపడునని ప్రసిద్ధి.) ౧౧

రావణుఁడు ఏముహూర్తమునందు సీతను హరించుకొనిపోయెనో ఆ ముహూర్తంబున నశించినసౌమ్య శీఘ్రంబునఁ స్వామియొద్దకుఁ జేరఁగలదు; ఇది దాని స్వభావము. ౧౨

రామఁడా! ఈ ముహూర్తమునకు విందమని పేరు. ఇది రావణునకుఁ దెలియలేదు కావున సీతను శీఘ్రంబునఁ బొందఁగలవు.

నీప్రియురాలగు సీత నపహరించిన రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు గాలమును క్రింగినమత్స్యమువలె శీఘ్రమునఁ వినాశంబు నొందఁగలఁడు.

న చ త్వయా వ్యథా కార్యా జనకస్య సుతాం ప్రతి. ౧౪
వైదేహ్యా రంస్యసే క్షిప్రం హత్వా తం రాక్షసం రణే,

అసమ్మూఢస్య గృధ్రస్య రామం ప్రత్యనుభాషతః. ౧౫
ఆస్యాత్స్రస్రావ రుధిరం మ్రియమాణస్య సామిషమ్,

పుత్రో విశ్రవసస్సాక్షా ద్భ్రాతా వైశ్రవణస్య చ. ౧౬
ఇత్యుక్త్వా దుర్లభాన్ప్రాణా న్ముమోచ పతగేశ్వరః,

బ్రూహి బ్రూహీతి రామస్య బ్రువాణస్య కృతాఞ్జలేః. ౧౭
త్యక్త్వా శరీరం గృధ్రస్య జగ్ముర్గి ప్రాణా విహాయసమ్,
స నిక్షిప్య శిరో భూమౌ ప్రసార్య చరణౌ తదా. ౧౮
విక్షిప్య చ శరీరం స్వం పపాత ధరణీతలే,
తం గృధ్రం ప్రేక్ష్య తామ్రాక్షం గతాసు మచలోపమమ్. ౧౯
రామ స్సుబహుభి ర్దుఃఖై ర్దిన స్సౌమిత్రి మబ్రవీత్,
బహూని రక్షసాం వాసే వర్షాణి వసతా సుఖమ్. ౨౦
అనేన దణ్డకారణ్యే విశీర్ణ మిహ పక్షిణా,

అనేకవార్షికో య స్తు చిరకాలసముత్థితః. ౨౧
సోఽయ మద్య హత శ్శేతే కాలో హి దురతిక్రమః,

పశ్య లక్ష్మణ! గృధ్రోఽయ ముపకారీ హత శ్చమే. ౨౨
సీతా మభ్యవపన్నో వై రావణేన బలీయసా,

గృధ్రరాజ్యం పరిత్యజ్య పిత్రైవ తామహం మహత్. ౨౩

జనకమహారాజపుత్రియగు సీతంగుఱించి నీ వెంతమాత్రము దుఃఖింప వలదు. నీవు యుద్ధంబున నారావణుని వధించి శీఘ్రంబున సీతంబొంది రమింపఁ గలవు. అని జటాయువు రామునితోఁ జెప్పెను. ౧౪

అంతవఱకుఁ దెలివితప్పక రామునితోఁ బ్రత్యుత్తరంబులు చెప్పుచున్న యాజటాయువు మరణంబు నొందునప్పుడు నోటనుండి మాంససహితంబగు నెత్తురు వెడలెను. ౧౫

జటాయువు "రావణుఁడు విశ్రవసుని కొరసపుత్రుఁడు కుబేరునకుఁ దమ్ముఁడు" అనిచెప్పి యాపై నేమియు నుడువకయె దుర్లభంబులగు ప్రాణంబుల విడిచెను. ౧౬

రాముఁడు చేమోడ్పుగీలించి చెప్పుమని యడుగుచుండఁగానే జటాయువుప్రాణంబులు మేనువిడిచి యాకాశంబు నొందినవి. ౧౭

అప్పుడు జటాయువు తల నేలపైనునిచి కాళ్లుసాఁచి దేహమంతయు నెగురవేయుచు ప్రాణంబులు విడిచి నేలంబడెను. ౧౮

రాముఁడు ఎఱ్ఱనికన్నులతోఁ జచ్చిపడియున్న పర్వతాకారుఁడగు నాజటాయువుం జూచి పరమదుఃఖితుఁడై లక్ష్మణునితో నిట్లని చెప్పెను. ౧౯

ఈ జటాయువు రాక్షసులయనికిపట్టైన యీదండకారణ్యంబునం బెక్కుసంవత్సరములు సుఖంబున నిర్భయంబుగానుండి యిప్పుడు మనకుఁగా నిహతుఁడై గూలెను. ౨౦

ఎవ్వఁడు పెక్కువేలవర్షంబుల వయస్సుగలిగి బహుకాలముగా వృద్ధి నొందుచుండెనో అట్టి జటాయువుగూడ ఇప్పుడు హతుఁడై పరుండి యున్నాఁడు. కాలము నతిక్రమింప నేరికి నలవిగాదు. ౨౧

లక్ష్మణుఁడా! ఈ జటాయువు నా కుపకారముచేయవలెనని సీతను రక్షింపఁబోయి బలవంతుఁడగు రావణునిచే వధింపఁబడియున్నాఁడు చూడుము. ౨౨

పక్షిరాజుఁడగు నీజటాయువు తండ్రితాతలనాటనుండి వచ్చిన గొప్ప

మమ హేతోరయం ప్రాణా స్త్యమోచ పతగేశ్వరః,

సర్వత్ర ఖలు దృశ్యన్తే సాధవో ధర్మచారిణః. ౨౪
శూరా శ్చరణ్యా సౌమిత్రే! తిర్యగ్యోనిగతేష్వపి,
సీతాహరణజం దుఃఖం న మే సౌమ్య! తథాగతమ్. ౨౫
యథా వినాశో గృధ్రస్య మత్కృతే చ పరన్తప!,

రాజా దశరథ శ్శ్రీమా న్యథా మమ మహాయశాః. ౨౬
పూజనీయశ్చ మాన్యశ్చ తథాఽయం పతగేశ్వరః,
సౌమిత్రే! హర కాష్ఠాని నిర్దహిష్యామి పావకమ్. ౨౭
గృధ్రరాజం దిధక్ష్యామి మత్కృతే నిధనం గతమ్,

నాథం పతగలోకస్య చితా మారోప్యరాఘవ!. ౨౮
ఇమం ధక్ష్యామి సౌమిత్రే! హతం రౌద్రేణ రక్షసా,

యా గతి ర్యజ్ఞశీలానా మాహితాగ్నే శ్చ యా గతిః. ౨౯
అపరావర్తినాం యాచ యాచ భూమిప్రదాయినామ్,
మయా త్వం సమనుజ్ఞాతో గచ్ఛ లోకా ననుత్తమాన్. ౩౦
గృధ్రరాజ! మహాసత్త్వ! సంస్కృత శ్చ మయా వ్రజ,

ఏవ ముక్త్వా చితాం దీప్తా మారోప్య పతగేశ్వరమ్. ౩౧
దదాహ రామో ధర్మాత్మా స్వబన్ధు మివ దుఃఖితః,

రామోఽథ సహసౌమిత్రి ర్వనం గత్వా సవీర్యవాన్. ౩౨

గృధ్రరాజ్యంబువిడిచి నానిమిత్తంబై యుద్ధంబుగావించి ప్రాణంబులు విడిచెను. ౩౩

లక్ష్మణుఁడా! అంతటను మృగపక్షిజాతులందుఁగూడ సాధువులును ధార్మికులును శూరులును శరణ్యులు నగువార లగపడుచున్నారు. ౩౪

శత్రువులఁ దపింపఁజేయునట్టివాఁడ వగులక్ష్మణుఁడా! నానిమిత్తముగా నీజటాయువు మరణంబు నొందుటవలనం గలిగినంతటి దుఃఖము నాకు సీతాహరణంబునంగూడఁ గలుగలేదు. ౩౫

నాకు శ్రీమంతుఁడును మహాకీర్తిశాలియునగు దశరథమహారాజు ఎట్లో అట్లు ఈ జటాయువుగూడ పూజ్యుఁడును మాన్యుఁడు నగుచున్నాఁడు. ౩౬

లక్ష్మణుఁడా! కట్టెలందెమ్ము; మఖనంబున నగ్నిని సంపాదించి నానిమిత్తమయి మరణంబునొందిన జటాయువునకు దహనసంస్కారము గావించెదను. ౩౭

రఘువంశమునందుఁ బుట్టినలక్ష్మణుఁడా! భయంకరాకారుఁడగు రాక్షసునిచే నిహతుఁడయిన పక్షిరాజుఁడగు నీజటాయువును జితివై నునిచి దహించెదను. ౩౮

మహాబలుఁడవగు జటాయువా! యాగములుసేయువార లేలోకముఁ బొందుదురో పంచాగ్నిమధ్యంబునఁ దపంబుసేయునట్టి వానప్రస్థుఁ డేలోకంబునకుఁ బోవునో సన్యాసులు ఏలోకముఁ బొందుదురో భూదానము సేయుచుండువారలకు ఏలోకము గలుగునో నీవు నాచే సంస్కృతుఁడవై నాయనుమతిం బొందినవాఁడవై యుత్తమంబులగు నాలోకంబుల నన్నిటిని బొందుము. అని రాముఁడు చెప్పెను. ౩౯

ధర్మాత్ముఁడగు రాముఁడు ఈప్రకారమునం జెప్పి జటాయువును జితివై నునిచి దుఃఖితుఁడై తనబంధువునుంబోలె మంత్రపూర్వకంబుగా దహించెను.

అంత మహాపరాక్రమశాలియగు రాముఁడు లక్ష్మణునితోఁ గూడ నడవికిఁ

V.R. NARLA MEMORIAL LIBRARY
VR NARLA
D.P.R. Inst
Acc. No

సూలా స్నాత్వా మహారోహీ సనుతస్తార తం ద్విజమ్,

రోహిమాంసాని చోత్కృత్య పేశీకృత్య మహాయశాః. 33
శకునాయ దదౌ రామో రమ్యే హరితశాద్వలే,
యత్తత్ప్రీతస్య మర్త్యస్య కథయన్తి ద్విజాతయః. 34
తత్స్వర్గగమనం తస్య పిత్ర్యం రామో జజాపహ,

తతో గోదావరీం గత్వా నదీం నరవరాత్మజౌ. 35
ఉదకం చక్రతు స్తస్మై గృధ్రరాజాయ తావుభౌ,
శాస్త్రదృష్టేన విధినా జలే గృధ్రాయ రాఘవౌ. 36
స్నాత్వా తౌ గృధ్రరాజాయ ఉదకం చక్రతు స్తదా,

స గృధ్రరాజః కృతవా న్నిశస్కరం
సుదుష్కరం కర్మ రణే నిపాతితః,
మహార్హికల్పేన చ సంస్కృత స్తదా
జగామ పుణ్యాం గతి మాత్మన శ్శుభామ్. 38
కృతోదకౌ తౌ వపి పక్షిసత్తమే
స్థిరాం చ బుద్ధిం ప్రణిధాయ జగ్మతుః,
ప్రవేశ్య సీతాధిగమే తతో మనో
వనం సురేన్ద్రా వివ విష్ణువాసవౌ. 39

ఇతి శ్రీమదరణ్యకాణ్డే అష్టపష్టితమస్సర్గః

ఏకోనసప్తతితమస్సర్గః

కృత్వైవ ముదకం తస్మై ప్రస్థితౌ రామలక్ష్మణౌ,
అవేక్షన్తౌ వనే సీతాం పశ్చిమాం జగ్మతుర్దిశమ్. 1

బోయి పెద్దకేసరీమృగంబులం జంపి తెచ్చి జటాయువునకుఁ బిండప్రదానము సేయఁటకై దర్భలుపఱిచెను. 31

మహాయశుఁడగు రాముఁడు ఆ కేసరిమాంసములందీసి పిండములుగాఁ జేసి రమణీయంబగు పచ్చికసేలపై జటాయువునకు ఒసంగెను. 33

దేని బ్రాహ్మణులు మరణమునొందిన మనుష్యునకు స్వర్గప్రదమని జపింతురో అట్టి పితృదేవతాకమయిన మంత్రమును జటాయువునకుఁగా రాముఁడు జపించెను. 34

రాచకొమరులగు నారామలక్ష్మణులు ఇద్దఱు గోదావరీనదికింబోయి గృధ్రరాజుఁడగు జటాయువునకు జలతర్పణంబు గావించిరి. 35

అప్పుడు రామలక్ష్మణులు యథాశాస్త్రముగ జటాయువు నుద్దేశించి గోదావరీజలంబున స్నానము గావించి జటాయువునకు జలతర్పణము గావించిరి. 36

ఆజటాయువు సీతానిమిత్తమయి యుద్ధముచేసి హతుఁడగుటవలన శూరుఁడనియు నెవ్వరికిం జేయనలవిగానికార్యముం జేసినవాఁడనియుఁ గీర్తినొందెను. మహర్షితుల్యుఁడగు రామునిచే సంస్కారము నొందుటంజేసి శాశ్వతంబును పవిత్రమునగు పుణ్యలోకంబును బొందెను. 38

దేవనాథులగు విష్ణుదేవేంద్రులుంబోలెనున్న యారామలక్ష్మణులును జటాయువునకుం బిండోదకములుచేసి జటాయువు చెప్పినమాటయందు దృఢమయినమ్మకము గలవారలయి యంత సీతను వెదకుటయందు మనస్సుంచి వనంబునకుఁ బోయిరి. 39

ఇది యఱువదియెనిమిదవ సర్గము.

అఱువదితొమ్మిదవసర్గము

రామలక్ష్మణులు అట్లు జటాయువునకు జలతర్పణాదులు గావించి బయలుదేఱి వనంబున సీతను వెదకును నిర్ఋతిదిక్కుంబట్టి పోయిరి. 1

తౌ దిశం దక్షిణాం గత్వా శరచాపాసిధారిణౌ,
అవిప్రహత మైక్ష్వాకా పన్థానం ప్రతిపేదతుః. ౨

గుల్మై ర్వృక్షై శ్చ బహుభి ర్లతాభిశ్చ ప్రవేష్టితమ్,
ఆవృతం సర్వతో దుర్గం గహనం ఘోరదర్శనమ్. 3

వ్యతిక్రమ్యతు వేగేన వ్యాళసింహనిషేవితమ్,
సుభీమం తన్మహారణ్యం వ్యతియాతౌ మహాబలౌ. ౪

తతః పరం జనస్థానా త్త్రిక్రోశం గమ్య రాఘవౌ,
క్రౌఞ్చారణ్యం వివిశతు ర్గహనం తౌ మహాజసౌ. ౫
నానామేఘఘనప్రఖ్యం ప్రహృష్ట మివ సర్వతః,
నానాపక్షిగణై ర్జుష్టం నానావ్యాళమృగైర్యుతమ్. ౬
దిదృక్షమాణౌ వైదేహీం తద్వనం తౌ విచిక్యతుః,
తత్ర తత్రావతిష్ఠన్తౌ సీతాహరణకర్శితౌ. ౭

తతః పూర్వేణ తౌ గత్వా త్రిక్రోశం భ్రాతరౌ తదా,
క్రౌఞ్చారణ్య మతిక్రమ్య మతఙ్గాశ్రమ మన్తరా. ౮
దృష్ట్వా తు తద్వనం ఘోరం బహుభీమమృగద్విజమ్,
నానాసత్త్వసమాకీర్ణం సర్వం గహనపాదపమ్. ౯
దదృశాతే తు తౌ తత్ర దరీం దశరథాత్మజౌ,
పాతాళసమగమ్భీరాం తమసా నిత్యసంవృతామ్. ౧౦
ఆసాద్య తౌ నరవ్యాఘ్రౌ పర్యస్తస్యావిదూరతః,
దదృశాతే మహారూపాం రాక్షసీం వికృతాననామ్. ౧౧

భయదా మల్పసత్త్వానాం బీభత్సాం రౌద్రదర్శనామ్,

ఇక్ష్వాకువంశమునందుఁ బుట్టినవారలగు నారామలక్ష్మణులు ధను ర్బాణంబులు ఖడ్గంబులును దాల్చి నిర్భయమూలంబట్టిపోయి పెక్కుగుల్మంబుల చేతను వృక్షంబులచేతను లతలచేతను అంతటను నిండినదియు దుర్గమంబును భయంకరంబును ఎవ్వరిచేతను సంచరింపఁబడనిదియంనగు మార్గంబుఁ బ్రవేశించిరి.

మహాబలశాలులగు రామలక్ష్మణులు వేగంబున వ్యాళసింహాది క్రూరమృగంబులతోఁ గూడినదియు మహాభయంకరమునగు నాదండకారణ్యము నతిక్రమించి పోయిరి. ౪

అంత మహాపరాక్రమశాలులగు నారామలక్ష్మణులు జనస్థానంబుదాఁటి మూఁడుకోసులదూరము పోయి గహనంబగు క్రౌంచారణ్యముఁ బ్రవేశించిరి.

సీతాహరణంబునఁ బరమదుఃఖితులయియున్న యారామలక్ష్మణులు నానావిధమేఘసమూహముం బోలినదియుఁ ఋష్యాదులచే నంతటను సంతుష్టం బయినట్లు చూపట్టుచున్నదియు నానావిధపక్షిసమూహయుక్తంబును నానావిధ సర్పమృగయుక్తంబునగు నాక్రౌంచవనంబంతయుం విశ్రమార్థము అచ్చటచ్చట నిలుచుచు సీతం జూడఁగోరి వెదకిరి. ౬-౭

అంత దశరథమహారాజపుత్రులగు నారామలక్ష్మణులు తూర్పుదిక్కుఁ బట్టి మూఁడుఁకోసులుపోయి క్రౌంచారణ్యంబు నతిక్రమించి మతంగాశ్రమ సమీపంబున భయంకరంబును భయంకరంబులగు మృగపక్షులతోఁ గూడినదియుం నానావిధమృగసేవితంబును మహావృక్షంబులతో నొప్పుచున్నదియంనగు నవ్వనంబుఁ జూచి యచ్చట పాతాళంబువలె నతిగంభీరంబును అంధకార సంవృతంబు నగు నొక్కగుహం గనిరి. ౯,౧౦

పురుషశ్రేష్ఠులగు రామలక్ష్మణులు ఆ గుహాసమీపంబునకుఁ బోయి యచ్చట వికృతంబయిన రూపంబుగలదియు వికృతంబయిన నోరుగలదియంనగు నొకరాక్షసిం జూచిరి. ౧౧

అంత అన్నదమ్ములగు నారామలక్ష్మణులు అల్పులకు భయంబుగలిగించు

లమ్బోదరీం తీక్ష్ణదంష్ట్రాం కరాళాం పరుషత్వచమ్. ౧౪
భక్షయన్తీం మృగాన్భీమా న్వికటాం ముక్తమూర్ధజామ్,
ప్రైక్షేతాం తౌ తత స్తత్ర భ్రాతరౌ రామలక్ష్మణౌ. ౧౩

సా సమాసాద్య తౌ వీరౌ ప్రజన్తం భ్రాతు రగ్రతః,
వీహి రంస్యావహేత్యుక్త్వా సమాలమ్బత లక్ష్మణమ్. ౧౪
ఉవాచ చైనం వచనం సౌమిత్రి ముపగూహ్యసా,
అహం త్వయోముఖీ నామ లాభస్తే త్వ మసి ప్రియః. ౧౫
నాథ! పర్వతకూటేషు నదీనాం పులినేషు చ,
ఆయుశ్శేష మిమం వీర! త్వం మయా సహ రంస్యసే. ౧౬

ఏవ ముక్తస్తు కుపితఖడ్గ ముద్ధృత్య లక్ష్మణః,
కర్ణనాసే స్తనౌ చాస్యా నిచకర్తారిసూదనః. ౧౭

కర్ణనాసే నికృత్తే తు విస్వరం సా వినద్య చ,
యథాగతం ప్రదుద్రావ రాక్షసీ భీమదర్శనా. ౧౮
తస్యాం గతాయాం గహనం విశన్తౌ వన మోజసా,
ఆసేదతు రమిత్రఘ్నౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ. ౧౯

లక్ష్మణ స్తు మహాతేజా స్సత్త్వవాన్ శీలవాన్ శుచిః,
అబ్రవీద్భ్రాతరం రామం భ్రాతరం దీప్తతేజసమ్. ౨౦

స్పన్దతే మే దృఢం బాహు రుద్విగ్న మివ మే మనః,
ప్రాయశశ్చా ప్యనిష్టాని నిమిత్తాన్యుపలక్షయే. ౨౧

నదియు జుగుప్సితమయిన యాకారముగలదియు భయంకరములయిన కన్నులు గలదియు లంబోదరియుఁ గఱకుగోఱలుగలదియు ఉన్నతశరీరయుఁ బరుష మయిన చర్మముగలదియు భయంకరంబులగు సింహవ్యాఘ్రాదిమృగంబుల భక్షించుచున్నదియు భయంకరాకారయు వెండ్రుకలు విరియఁబోసికొని యున్నదియు నగు నారాక్షసి నచ్చటం జూచిరి. ౧౨-౧౩

ఆ రాక్షసి వీరులగు రామలక్ష్మణుల చెంతకు వచ్చి అన్నముందట నడచుచున్న లక్ష్మణుంజూచి రమింతము రమ్మనిచెప్పి యతనిం బట్టుకొనెను.౧౪

ఆరాక్షసి లక్ష్మణునిం బిగియఁ గవుఁగిలించి యిట్లని చెప్పెను.

వీరుఁడవగు నాథుఁడా! నేను అయోముఖియను పేరుగలదానను నీకు దొరకితిని. నీవును నాకుఁ బ్రియుఁడవు దొరకితివి. కావున నీవు ఇంక బ్రతికియుండుటకుఁ బర్వతశిఖరములయందును నదీపులినంబులయందును నాతోఁగూడ రమింపుచుండుము. అని యారాక్షసి లక్ష్మణునితోఁ జెప్పెను.

శత్రులవధించునట్టి లక్ష్మణుఁడు ఈప్రకార మారాక్షసి చెప్పుటను విని కుపితుఁడై ఖడ్గంబెత్తి యారాక్షసియొక్క చెవులను ముక్కును స్తనంబులను ఖండించెను. ౧౬

చెవులను ముక్కును స్తనములనుఖండింపఁగానే భయంకరాకారయగు నారాక్షసి వికృతస్వరంబున నఱచి వచ్చినదారిఁబట్టి పరుగెత్తెను. ౧౭

ఆ రాక్షసిపోఁగానే శత్రువుల వధించునట్టి యారామలక్ష్మణులు పరాక్రమంబు నవలంబించి గహనంబగు వనంబునంబోవుచు ఈదుర్నిమిత్తంబులం గనిరి. ౧౮

మహాతేజుఁడును బలవంతుఁడును సదాచారసంపన్నుఁడును బరిశుద్ధుఁడు నగులక్ష్మణుఁడు దీప్తతేజుఁడగు నన్నం జూచి చేమోడ్పుగీలించి యిట్లని చెప్పెను. ౧౯

నాయెడమభుజము అధికముగా నదరుచున్నది. నామనస్సులో జాల దిగులుగలిగియున్నది. అధికముగా దుర్నిమిత్తములు చూపట్టుచున్నవి. ౨౧

తస్తాత్సజ్జీభవార్య! త్వం కురుష్వ వచనం హితమ్,
మయైవ హి నిమిత్తాని సద్యశ్శంసన్తి సమ్ప్రతిమ్. ౨౪

ఏష ఋష్యమూకో నామ పశ్య పరమదారుణః,
ఆవయోర్ద్వియం యుద్ధే శంసన్నివ వినర్దతి. ౨౫

తదోర రన్వేషతో రేవం సర్వం తద్వన మోజసా,
సంజజ్ఞే విపులశ్శబ్దగ ప్రభఞ్జన్నివ తద్వనమ్. ౨౬

సంవేష్టితమివాత్యర్థం గగనం మాతరిశ్వనా,
వనస్య తస్య శబ్దోఽభూ ద్దివ మాపూరయ న్నివ. ౨౭
తం శబ్దం కాఙ్క్షమాణ స్తు రామగ కత్థే సహానుజః,
దదర్శ సుమహాకాయం రాక్షసం విపులోరసమ్. ౨౮

ఆసేదతు స్తత స్తత్ర తా వుభౌ ప్రముఖే స్థితమ్,
వివృద్ధ మణిరోగ్రీవం కబన్ధ ముదరే ముఖమ్. ౨౯
రోమభి ర్నిచితై స్తీక్ష్ణై ర్మహాగిరి మివోచ్ఛ్రితమ్,
నీలమేఘనిభం రౌద్రం మేఘ స్తనితనిస్వనమ్. ౩౦
అగ్నిజ్వాలానికాశేన లలాటస్థేన దీప్యతా,
మహాపక్ష్మణ పిఙ్గేన విపులేనాయతేన చ. ౩౧
ఏకేనోరసి ఘోరేణ నయనేనాతిదర్శినా,
మహాదంష్ట్రోపపన్నం త ల్లేలిహానం మహాముఖమ్. ౩౨
భక్షయ న్తం మహాఘోరా న్ఋక్షసింహమృగద్విపాన్,
ఘోరౌ భుజౌ వికుర్వాణముభా యోజనమాయతౌ. ౩౩
కరాభ్యాం వివిధా న్గృహ్య బుక్షా న్ఋక్షగణా న్బహూన్,

పూజ్యుఁడవగు రాముఁడా? అందువలన నీవు ఆయత్తుఁడవై యుండుము. హితంబగు నామాటం జేయుము. ఈ దుర్నిమిత్తంబులం జూడగా "తత్క్షణంబు భయంబుగలుగు" నని నాకుఁ దోఁచుచున్నది. ౨౨

పరమభయంకరంబగు నీవంచులకపక్షి యఱచుటంజూడఁగా మనకు యుద్ధంబునం జయంబుగలుగునని తెలియవచ్చుచున్నది. అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. ౨౩

అట్లు రామలక్ష్మణులు పరాక్రమంబు నవలంబించి ఆ వనంబంతయుం సీతను వెదకుచుండఁగా నచ్చట నవ్వనంబంతయుం విఱుచునట్లు మహాధ్వని యొకటి పుట్టెను. ౨౪

ఆవనంబునందలిధ్వని ఆకాశంబునంతయుఁ బెనువాయువుచే నాహతంబు సేయుచు నాకాశంబు నిండి చెలంగినది. ౨౫

రాముఁడు ఆధ్వనియొక్క మూలంబుఁ దెలియఁగోరి తమ్మునితోఁ గూడ బోయి యొక్క పొదయందు మహాకాయుఁడును విశాలవక్షుఁడునగు రాక్షసుం జూచెను. ౨౬

అంత నారామలక్ష్మణులు మహాకాయుఁడును దలయును మెడయును లేనివాఁడును గడుపున నోరుగలవాఁడును దేహమంతయుం దట్టముగాఁ దీక్ష్ణములయిన వెండ్రుకలుగలవాఁడును మహాపర్వతంబువలె నత్యున్నతాకారుఁడును నల్లనిమేఘమువంటి మేనుగలవాఁడును కౌద్రాకారుఁడును మేఘగర్జనమువంటి ధ్వనిగలవాఁడును అగ్నిజ్వాలంబోలినదియుం పెద్దజెప్పతో వెలుంగుచున్నదియుఁ బింగలవర్ణంబును విశాలంబును దీర్ఘంబును శీఘ్రదృష్టిగలదియుం వక్షస్థలంబున నున్నదియునగు నొక్కనేత్రముతోఁ గూడినవాఁడును బెద్దకోఱలుగలవాఁడును నాలుకను గదలించుచున్నవాఁడును భయంకరాకారంబును గంభీరంబునగు నోరుగలవాఁడును మహాభయంకరంబులగు నెలుఁగుబంటులను సింహములను మృగంబులను ఏనుఁగులను భక్షించుచున్నవాఁడును భయంకరంబులగు యోజనాయతంబులు నగు చేతులకెంటిని జూచుచున్న

ఆకర్షన్తం వికర్షన్త మనేకా న్మృగయూథపాన్. 31
స్థిత మావృత్య పన్థానం తయో ర్భ్రాతో ప్రపన్న యోః,
అథ తౌ సమభిక్రమ్య క్రోశమాత్రే దదర్శతుః. 32

మహన్తం దారుణం భీమం కబన్ధం భుజసంవృతమ్,
కబన్ధ మివ సంస్థానా దతిఘోరప్రదర్శనమ్. 33

స మహాబాహు రత్యర్థం ప్రసార్య విపులౌ భుజౌ,
జగ్రాహ సహితా వేవ రాఘవౌ పీడయ న్బలాత్. 34
ఖడ్గినౌ దృఢధన్వానౌ తిగ్మతేజోవపుర్ధరౌ,
భ్రాతరౌ వివశం ప్రాప్తౌ కృష్యమాణౌ మహాబలౌ. 35

తత్ర భైర్యేణ శూరస్తు రాఘవో నైవ వివ్యథే,
బాల్యా దనాశ్రయత్వా చ్చ లక్ష్మణ స్త్వతివివ్యథే. 36

ఉవాచ చ విషణ్ణ స్స న్రాఘవం రాఘవానుజః,

పశ్య మాం వీర! వివశం రాక్షసస్య వశం గతమ్. 37
మ యైకేన వినిర్భ్రక్తః పరిముచ్యస్వ రాఘవ!,

మాం హి భూతబలిం దత్త్వా పలాయస్వ యథాసుఖమ్. 38
అధిగన్తాసి వై దేహీ మచిరేణేతి మే మతిః,
ప్రతిలభ్య చ కాకుత్స్థ! పితృపైతామహీం మహీమ్. 39
తత్ర మాం రామ! రాజస్థః స్మర్తు మర్హసి సర్వదా,

వాఁడును నానావిధంబులగు మృగంబులను బక్షులను ఇటు నటు నాకర్షించు చున్నవాఁడును మార్గము నడ్డగించియున్నవాఁడునగు నారాక్షసుని సమీపించిరి.

అంత నారామలక్ష్మణులు ఎదురుగాఁ బోయి సమీపంబున మహా కాయుఁడును మహాభయంకరాకారుఁడును భుజములచే మృగాదుల నాకర్షించు వాఁడునగు మొండెమువలె నున్నవాఁడును మిక్కిలియు భయంకరమయిన నేత్రముగలవాఁడు నగు కబంధునిం జూచిరి. 33,3౪

మహాబాహుఁడగు నాకబంధుఁడు మహాదీర్ఘంబులయిన తనబాహువులను జాఁచి భుజబలంబున రామలక్ష్మణుల నిద్దఱం జేర్చిపట్టి యాకర్షించెను. 3౫

కత్తులును దృఢములయిన ధనుస్సులును ధరించియున్నవారలును మహాతేజంబున వెలుంగుచున్న మేనుగలవారలును మహాబలశాలులునగు నా యన్నదమ్ములు ఇర్వ్వరును కబంధునిబాహువులచే నాకర్షింపఁబడినవారలై పర వశులైరి. 3౬

ఆయవస్థయందు శూరుఁడగు రాముఁడు ధైర్యమునఁ గొంచెమేని దుఃఖము నొందకుండెను. లక్ష్మణుఁడుమాత్రము బాలుఁడగుటచేతను అంత ధైర్యము లేనివాఁడగుటచేతను మిక్కిలియు దుఃఖమునొందెను. 3౭

రాముని తమ్ముఁడగు లక్ష్మణుఁడు దుఃఖితుఁడై రామునితో నిట్లని చెప్పెను.

పరాక్రమశాలివగు రాముఁడా! నేను రాక్షసునిచేతులం జిక్కి పరవశుఁడనై యున్నాను జూడుము. నన్నొకని వినియోగించి నీవు విడిపించు కొనుము. 3౮

నీవు నన్ను ఈభూతమునకు బలియొసంగి సుఖంబుగా పరుగెత్తుము.

శీఘ్రమున నీవు సీతనుం బొందఁగలవని నాయభిప్రాయము.

కాకుత్థ్సవంశమునఁ బుట్టిన రాముఁడా! అచ్చట నయోధ్యకుఁ బోయి పితృపైతామహంబు రాజ్యంబు నొంది రాజ్యపరిపాలనంబుసేయుచు దివ్య

లక్ష్మణే నైవ ముక్తస్తు రామ స్సౌమిత్రి మబ్రవీత్. ౪౧
మా స్మ త్రాసం కృథా వీర! నహి త్వాదృగ్విషీదతి,

వితస్థి న్నన్తరే క్రూరో భ్రాతరావామలక్ష్మణౌ. ౪౨
పప్రచ్ఛ ఘననిర్ఘోషః కబన్ధో దానవోత్తమః,

కౌ యువాం వృషభస్కన్ధౌ మహాఖడ్గధనుర్ధరౌ. ౪౩
ఘోరం దేశ మిమం ప్రాప్తౌ మమ భక్షౌ పురస్థితౌ,

వదతం కార్య మిహ వాం కిమర్థం చాగతౌ యువామ్. ౪౪
ఇమం దేశ మనుప్రాప్తౌ క్షుధార్త స్యేహ తిష్ఠతః,
సబాణచాపఖడ్గౌ చ తీక్ష్ణశృఙ్గావివర్షభౌ. ౪౫
మమాఽస్య మనుసంప్రాప్తౌ దుర్లభం జీవితం పునః,

తస్య తద్వచనం శ్రుత్వా కబన్ధస్య దురాత్మనః. ౪౬
ఊవాచ లక్ష్మణం రామో ముఖేన పరిశుష్యతా,
కృచ్ఛ్రి తకృచ్ఛ్రితరం ప్రాప్య దారుణం సత్యవిక్రమః. ౪౭
వ్యసనం జీవితాన్తాయ ప్రాప్త మప్రాప్య తాం ప్రియామ్,

కాలస్య సుమహా ద్వీర్యం సర్వభూతేషు లక్ష్మణ!. ౪౮
త్వాం చ మాం చ నరవ్యాఘ్ర! వ్యసనైః పశ్య మోహితౌ,

భోగంబుల ననుభవించుచు నన్నుఁ దలంచుకొనుచుండుము. అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. ౪౦

రాముఁడు లక్ష్మణుఁడు చెప్పినమాటను విని యతనిం జూచి యిట్లని పలికెను. ౪౧

వీరుఁడా! భయపడకుము. నీయట్టివాఁ డిట్లు విషాదంబునొందుట సరిగాదు. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను.

ఇంతలో క్రూరుఁడగు దానవోత్తముఁడు కబంధుఁడు అన్నదమ్ములగు నారామలక్ష్మణులం జూచి మేఘగర్జనముంబోలు గంభీరధ్వనితో నిట్లని యడిగెను. ౪౨

ఆఁబోఁతుమూఁపులవంటి భుజశిఖరములుగల్గి గొప్పవగు ఖడ్గములును ధనుస్సులును దాల్చియున్నారలు మీరలెవ్వరు? భయంకరంబగు నీవనంబునకు వచ్చి నా కాహారం బయితిరి? ౪౩

ఇచ్చట మీకేమి కార్యమున్నది చెప్పుఁడు. నే నాఁకలిగొనియుండఁగా నాయాఁకలి దీఱునట్లు ఇచ్చటి కేల వచ్చినారలు? ౪౪

ధనుర్బాణంబులు ఖడ్గంబులును ధరించి తీక్ష్ణశృంగములగు ఆఁబోతులవలె నున్న మీరలు నానోటిసమీపంబునకు వచ్చినారు.ఇంక మిమ్ముఁ బ్రాణంబులతోఁ బోనివ్వను. ౪౫

రాముఁడు దురాత్ముఁడగు నాకబంధునిమాటను విని భయంబునఁ బోరెండఁగా లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. ౪౬

సత్యపరాక్రముఁడవగు లక్ష్మణుఁడా! మొదట రాజ్యభ్రంశము వనవాసము ఆవల సీతాపహరణము ఇట్లు కష్టముపయిఁ గష్టమునొంది మనము సీతం బొందకయె ప్రాణనాశకరంబగు నీకష్టంబు నొందినాము. ౪౭

పురుషశ్రేష్ఠుఁడవగు లక్ష్మణుఁడా! సమస్తభూతంబులయందును గాలము యొక్క బలమున కెదురులేదు. నీవును నేనును ఇట్లు కష్టములచేఁ బీడింపఁ బడుచున్నాము చూడుము. ౪౮

నాతిభారోఽస్తి దైవస్య సర్వభూతేషు లక్ష్మణ!. ౪౯

శూరాశ్చ బలవన్తశ్చ కృతాస్త్రాశ్చ రణాజిరే,
కాలాభిపన్నా స్సీదన్తి యథా వాలుకసేతవః. ౫౦

ఇతి బ్రువాణో దృఢసత్యవిక్రమో
మహాయశా దాశరథిః ప్రతాపవాన్,
అవేక్ష్య సౌమిత్రి ముదగ్రపౌరుషం
స్థిరాం తదా స్వాం మతి మాత్మనాఽకరోత్. ౫౧

ఇతి శ్రీమదరణ్యకాణ్డే వీరోనసప్తతితమస్సర్గః.

సప్తతితమస్సర్గః

తౌ తు తత్ర స్థితౌ దృష్ట్వా భ్రాతరౌ రామలక్ష్మణౌ.
బాహుపాశపరిక్షిప్తౌ కబన్ధో వాక్య మబ్రవీత్, ౧
తిష్ఠతః కిన్ను మాం దృష్ట్వా క్షుధార్తం క్షత్రియర్షభౌ,
ఆహారార్థం తు సందిష్టౌ దైవేన గతచేతసౌ. ౨

తచ్ఛ్రుత్వా లక్ష్మణోవాక్యం ప్రాప్తకాలం హితం తదా,
ఉవాచార్తిం సమాపన్నో విక్రమే కృతలక్షణః. ౩
త్వాం చ మాం చ పురా తూర్ణ మాదత్తే రాక్షసాధమః,
తస్తాదసిభ్యామస్యాశు బాహూ చ్ఛిన్ద్వావహై గురూ. ౪

భీషణోఽయం మహాకాయో రాక్షసో భుజవిక్రమః,
లోకం వ్యాతిజితం కృత్వా హ్యావాం హన్తు మిహేచ్ఛతి. ౫

లక్ష్మణుఁడా! సమస్తభూతములయందును గాలంబున కసాధ్యమయిన దేదియుఁ లేదు. ౪౯

యుద్ధభూమియందు శూరులును బలవంతులును అస్త్రవేత్తలు నగు వారలునుగూడ కాలవశులయి యీసుకతోఁ గట్టఁబడిన యనకట్టలువలె నాశఁబొందుదురు. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౫౦

దృఢంబును సత్యంబునగు పరాక్రమముగలవాఁడును మహాకీర్తిశాలియుఁ బ్రతాపవంతుఁడునగు దశరథమహారాజుపుత్రుఁడైన రాముఁడు మహాపౌరుషశాలియగు లక్ష్మణుంజూచి ధైర్యంబునఁ దనబుద్ధిని స్థిరంబుగావించుకొనెను. ౫౧

ఇది యఱువదితొమ్మిదవసర్గము.

డెబ్బదియవసర్గము

కబంధుఁడు పాశంబులవంటి తనబాహువులచేఁ బరివేష్టితులయి యచ్చట నిలుచున్న యన్నదమ్ముల నారామలక్ష్మణులఁ జూచి యిట్లనిచెప్పెను. ౧

క్షత్రియశ్రేష్ఠులారా! దైవము నాకాహారార్థముగాఁ బంపఁగా మీరలిచ్చటికి వచ్చినారే బుద్ధిలేనివారివలె ఏల యూరక నిలుచున్నారు? అని కబంధుఁడు రామలక్ష్మణులతోఁ జెప్పెను. ౨

లక్ష్మణుఁ డామాటను విని దుఃఖితుఁడై యెట్టకేలకుఁ బరాక్రమంబు నవలంబించి యప్పటికిఁ దగినదియుఁ హితంబునగు నీమాటం జెప్పెను. ౩

ఈ రాక్షసాధముఁడు ఇంక శీఘ్రమున నిన్నును నన్నును భ్రింగును. కావున నీతని విస్తీర్ణంబులగు బాహువులరెంటిని శీఘ్రంబున ఖడ్గములచే నఱుకుదము. ౪

భయంకరాకారుఁడును మహాకాయుఁడును భుజములయందు మాత్రమె పరాక్రమముగలవాఁడునగు నీరాక్షసుఁడు లోకమునంతయు వశముచేసికొని మనలఁ జంపఁగోరుచున్నాఁడు. ౫

నిశ్చేష్టానాం వధో రాజ! న్యూత్నితో జగతీపతేః,
క్రతుమధ్యోపనీతానాం పశూనా మివ రాఘవ!. ౬

ఏత త్సఞ్జల్పితం శ్రుత్వా తయోగి క్రుద్ధ స్తు రాక్షసః,
విదార్యాఽస్యం తదా రౌద్ర స్తౌ భక్షయితు మారభత్. ౭

తత స్తౌ దేశకాలజ్ఞౌ ఖడ్గాభ్యామేవ రాఘవౌ,
అచ్ఛిన్దతాం సుసంహృష్టౌ బాహవౌ తస్యాంసదేశతః. ౮

దక్షిణో దక్షిణం బాహు మసక్త మసినా తతః,
చిచ్ఛేద రామో వేగేన సవ్యం వీర స్తు లక్ష్మణః. ౯

స పపాత మహాబాహు శ్ఛిన్న బాహు ర్మహాస్వనః,
ఖం చ గాం చ దిశశ్చైవ నాదయ న్భీమదో యథా. ౧౦

స నికృత్తౌ భుజౌ దృష్ట్వా శోణితౌఘపరిప్లుతః,
దీనః పప్రచ్ఛ తౌ వీరౌ కౌ యువా మితి దానవః. ౧౧

ఇతి తస్య బ్రువాణస్య లక్ష్మణ శ్శుభలక్షణః,
శశంస రాఘవం తస్య కబన్ధస్య మహాత్మనః. ౧౨
అయ మిక్ష్వాకుదాయాదో రామో నామ జనైశ్శ్రుతః,
అస్యైవావరజం విద్ధి భ్రాతరం మాం చ లక్ష్మణమ్. ౧౩
అస్య దేవప్రభావస్య వసతో విజనే వనే,
రక్షసాఽపహృతా పత్నీ యా మిచ్ఛన్తా విహాగతౌ. ౧౪

త్వం తు కోవా కిమర్థం వా కబన్ధసదృశో వనే,

రాజువగురాముఁడా! యాగమధ్యమునకు దక్షిణార్థమై తేఁబడిన పశువులను వధింపఁగూడనట్లు ఏమియుఁ నపకారముచేయనివారలను రాజు వధింపరాదు. అని లక్ష్మణుఁడు రామునితోఁ జెప్పెను. ౬

భయంకరాకారుఁడగు నాకబంధుఁడు రామలక్ష్మణుల యామాటను విని కుపితుఁడై యంత నోరుదెఱచి వారల మ్రింగఁబోయెను. ౭

అంత ఏదేశమునం దేకాలమునం దేదిక ర్తవ్యమో చక్కఁగాఁ దెలిసినట్టి యారామలక్ష్మణులు భయంబున వడంకుచున్న కబంధుని రెండుచేతులను మూఁపులవఱకు ఖడ్గంబులచే ఖండించిరి. ౮

అంత సమర్థుఁడగు రాముఁడు వేగంబున ఎంతమాత్రము అడ్డము లేకుండునట్లు కబంధుని కుడిభుజమును ఖండించెను. పరాక్రమశాలియగు లక్ష్మణుఁడు ఎడమచేతిని నఱికెను. ౯

మహాకాయుఁడగు నాకబంధుఁడు చేతులుదెగి పేరెలుంగున నఱచుచు మేఘమువలె భూమ్యాకాశంబులను దిక్కులను ప్రతిధ్వనిగదుర గర్జించుచు నేలం బడెను. ౧౦

ఆకబంధుఁడు నెత్తుటందోఁగుచుఁ దనచేతులురెండును ఖండింపఁ బడుటను గని దీనుఁడై వీరులగు నారామలక్ష్మణులంజూచి "మీరలెవ్వరు?" అని యడిగెను. ౧౧

ఇట్లు కబంధుఁ డడుగ మంగళలక్షణుఁడగు లక్ష్మణుఁడు మహాపరాక్రమ శాలియగు నతనికి రాముని వృత్తాంతంబు చెప్పెను. ౧౨

ఈతఁడు ఇక్ష్వాకువంశంబునం బుట్టిన దశరథమహారాజు కుమారుఁడు. ఇతని రాముఁడని జనులు పిలుతురు. నే నతనితమ్ముఁడ లక్ష్మణుఁడను. ౧౩

విజనంబగు వనంబున వాసముసేయుచున్న దేవేంద్రపరాక్రముఁడగు నీరాముని భార్యను రాక్షసుఁ డొకఁ డపహరించినాఁడు. మే మాబిడనె వెదకు కొనుచు యిచ్చటికి వచ్చినాము. ౧౪

నీ వెవ్వఁడవు? కబంధాకారుఁడవై పిక్కలుఁ దలయులేక యొమ్మునఁ

ఆస్యేనోరసి దీప్తేన భగ్నజఙ్ఘో వివేష్టసే. ౧౫

ఏవ ముక్తస్తు లక్ష్మణోత్తరం వచః,
ఉవాచ పరమప్రీత స్తన్నివచనం స్మరన్. ౧౬

స్వాగతం వాం నరవ్యాఘ్రౌ దిష్ట్యా పశ్యామి చాప్యహమ్,
దిష్ట్యా చేమౌ నికృత్తౌ మే యువాభ్యాం బాహుబన్ధనౌ. ౧౭

విరూపం యచ్చ మే రూపం ప్రాప్తం హ్యావినయా దహం,
తన్మే శృణు నరవ్యాఘ్రౌ! తత్త్వత శ్శంసత స్తవ. ౧౮

ఇతి శ్రీమదరణ్యకాణ్డే సప్తతితమస్సర్గః.

ఏకసప్తతితమస్సర్గః

పురా రామ! మహాబాహో! మహాబలపరాక్రమ!,
రూపమాసీన్మమాచిన్త్యం త్రిషు లోకేషు విశ్రుతమ్. ౧
యథా సోమస్య శక్రస్య సూర్యస్యాగ్నేశ్చ యథా వపుః,
సోఽహం రూప మిదం కృత్వా లోకవిత్రాసనం మహత్. ౨
ఋషీ న్వానగతా న్రామ! త్రాసయామి తతస్తతః,

తత్ర స్థూలశిరా నామ మహర్షిః కోపితో మయా. ౩
సంచిన్వన్వివిధం వన్యం రూపేణానేన ధర్షితః,

తేనాహముక్తగ ప్రేత్యైవం ఘోరశాపాభిధాయినా. ౪
ఏతదేవ నృశంసం తే రూప మస్తు విగర్హితమ్,

బ్రకాశమానంబగు నోరుగలిగి యివ్వనంబునఁ బొరలుచున్నావేల? అని లక్ష్మణుఁడు కబంధునితోఁ జెప్పెను. ౧౫

కబంధుఁడు లక్ష్మణునిమాటను విని పూర్వము తన కింద్రుఁడు చెప్పిన మాటలం దలఁచుకొని శాపావసానకాలము వచ్చినదని పరమసంతుష్టుఁడై యిట్లని చెప్పెను. ౧౬

పురుషశ్రేష్ఠులారా! మీకు స్వాగతంబగుఁగాక. నాభాగ్యవశంబున మీదర్శనంబు గలిగినది. నాభాగ్యవశంబుననే నాభుజశిఖరంబులు రెండును మీచే ఛేదింపఁబడుటయుం నాకుఁ బ్రాప్తమయినది. ౧౭

పురుషోత్తముఁడవగు రాముఁడా! నాయవినయదోషంబున నాకీ వికృతరూపము గల్గినవిధంబంతయుం నీకు యథార్థముగాఁ జెప్పెదను; వినుము.

ఇది డెబ్బదియవసర్గము.

డెబ్బదియొకటవసర్గము

మహాబాహుఁడవు మహాబలపరాక్రమశాలివగు రాముఁడా! చంద్రునకును ఇంద్రునికిని సూర్యునకునుంబోలె మున్ను నాకు అచింత్యంబును ముల్లోకంబులందును బ్రసిద్ధంబునగు దివ్యరూపంబు గలిగియుండినది. ౧

అట్టి దివ్యరూపధరుఁడ నగు నేను లోకంబులకు భయంబుగలిగించునట్టి యీ మహాభయంకరరూపంబుదాల్చి వనంబులనుండు ఋషులను భయపెట్టుచుంటిని. ౨

అంత నొకప్పుడు కందమూలంబులకు గా వనంబునకు వచ్చిన సూలశిరుఁడనుమహర్షిని నేను ఈ రూపంబున ధర్షించి యతనికిఁ గోపంబు గలుగఁ జేసినాను. ౩

అంత నాస్థూలశిరుఁడు నన్నుఁజూచి "క్రూరంబును నిందితంబునగు ఈయాకారమె నీ కెల్లప్పుడు నుండుఁగాక" యని భయంకరంబగు శాపం బొసంగెను. ౪

స మయా యాచితగ స్తు ప్రభ్వర్థశ్శాపస్యాన్తో భవే దితి. ౫
అభిశాపకృతస్యేతి తేనేదం భాషితం వచః,

యథా చ్ఛిత్త్వా భుజౌ రామ స్త్వాం దహే ద్వ్యాజనే వనే. ౬
తదా త్వం ప్రాప్స్యసే రూపం స్వమేవ విపులం శుభమ్,

శ్రియా విరాజితం పుత్రం దనో స్త్వం విద్ధి లక్ష్మణ!. ౭
ఇన్ద్రకోపాదిదం రూపం ప్రాప్తమేవం రణాజిరే,

అహం హి తపసోగ్రేణ పితామహమతోషయమ్. ౮
దీర్ఘమాయు స్స మే ప్రాదా త్తతో మాంవిభ్రమోఽస్పృశత్,

దీర్ఘమాయు ర్మయా ప్రాప్తం కిం మే శక్రః కరిష్యతి. ౯
ఇత్యేవం బుద్ధి మాస్థాయ రణే శక్ర మధర్షయమ్,
తస్య బాహుప్రముక్తేన వజ్రేణ శతపర్వణా. ౧౦
స్కన్ధినీ చైవ మూర్ధా చ శరీరే సమ్ప్రవేశితమ్,
స మయా యాచ్యమాన స్స న్నానయ దృషభధ్వజమ్. ౧౧
పితామహవచ స్సత్యం తదస్త్వితి మమాబ్రవీత్,

అనాహారః కథం శక్తో భగ్నస్కన్ధశిరోముఖః. ౧౨
వజ్రేణాభిహతః కాలం సుదీర్ఘ మపి జీవితుమ్,

ఏవ ముక్తస్తు మే శక్రో బాహూ యోజన మాయతౌ. ౧౩
ప్రాదా దాస్యం చ మే కుక్షౌ తీక్ష్ణదంష్ట్ర మకల్పయత్,

కుపితుఁడగు నమ్మహర్షి నింజూచి నేను నాయపరాధముచేఁ గలిగిన యీ శాపమునకు అంతము ననుగ్రహింపుఁడని ప్రార్థించితిని. ఆయన యిట్లని యానతిచ్చెను. ౫

ఎప్పుడు రాముఁడు విజనంబగు నరణ్యఁబునకు వచ్చి నీచేతులు ఖండించి నిన్ను దహించునో అప్పుడు నీవు శాపవిముక్తుఁడవై దివ్యంబును సుందరంబు నగు నీరూపంబు నొందఁగలవు. అని యీ బుషి చెప్పెను. ౬

లక్ష్మణుఁడా! నేను దనువంశజుఁడైన శ్రీయనువాని పుత్రుఁడనని యెఱుంగుము. యీద్ధభూమియందు ఇంద్రునిచేపంబున నాకిట్టి కబంధరూపంబు ప్రాప్తించినది. ౭

నే నంతభయంకరమగు తపస్సుగావించి బ్రహ్మదేవుని సంతోషపెట్టితిని. ఆతఁడు నాకు దీర్ఘాయుస్సు నొసంగెను. అంత నాకు మిక్కిలియు గర్వంబు గలిగెను. ౮

దీర్ఘాయుస్సును బొందితిని, ఇంక నన్ను దేవేంద్రుఁడేమి చేయగలఁడు అని తలఁచి నేను యుద్ధంబున దేవేంద్రు నెదిరించితిని. ౯

ఆ యింద్రుఁడు ప్రయోగించిన శతధారంబగు వజ్రాయుధము నాతొడలను తలను దేహములోపలికిఁ ద్రోసివేసినది. ౧౦

నన్ను వధించివేయుమని నే నెంత ప్రార్థించినను ఇంద్రుఁడు నన్ను వధింపఁడయ్యె. బ్రహ్మదేవుఁడు నాఁడు నీ కొసంగినవరము సత్యము కావలెనని యతఁడు నాకుఁ జెప్పెను. ౧౧

వజ్రాయుధముచేఁ గొట్టఁబడి తొడలును తలయును నోరును విఱిగి తినుటకు నోరుగూడ లేమింజేసి యిట్లు నిరాహారుఁడనై దీర్ఘకాల మెట్లు జీవింతును? అని నే నింద్రునితోఁ జెప్పితిని. ౧౨

ఇంద్రుఁడు నామాటను విని ఆమడదూరము దీర్ఘములయిన బాహువులను రెంటిని నాకొసంగెను. మఱియు నాకడుపునందు కఱకుకోఱలతో నోరు నిర్మించెను. ౧౩

సోహం భుజాభ్యాం దీర్ఘాభ్యాం సంకృపాస్మిన్వనేచరాన్. ౧౪
సింహాద్వీపమృగవ్యాఘ్రాన్ నభక్షయామి సమన్తతః,

స తు మా మబ్రవీ ద్విద్వో యదా రామస్సలక్ష్మణః. ౧౫
ఛేత్స్యతే సమరే బాహూ తదా స్వర్గం గమిష్యసి,

అనేన వపుషా రామ! వనేఽస్మి న్రాజసత్తమ!. ౧౬
యద్య త్పశ్యామి సర్వస్య గ్రహణం సాధు రోచయే,

అవశ్యం గ్రహణం రామో మన్యేఽహం సముపైష్యతి. ౧౭
ఇమాం బుద్ధిం పురస్కృత్య దేహన్యాసకృతశ్రమః,

స త్వం రామోఽసి భద్రం తే నాహ మన్యేన రాఘవ!. ౧౮
శక్నోమ్య హస్తుం యథాతత్త్వ మేవ ముక్తం మహర్షిణా,

అహం హి మతిసాచివ్యం కరిష్యామి నరర్షభ!. ౧౯
మిత్రం చైవోపదేక్ష్యామియువాభ్యాం సంస్కృతోఽగ్నినా,

వీవ ముక్తస్తు ధర్మాత్మా దనునా తేన రాఘవః. ౨౦
ఇదం జగాద వచనం లక్ష్మణస్యోపశృణ్వతః,
రావణేన హృతా భార్యా మమ సీతా యశస్వినీ. ౨౧
నిపాకృన్తస్య జనస్థానా త్సహ భాగ్రా యథాసుఖమ్,

నామమాత్రం తు జానామి న రూపం తస్య రక్షసః. ౨౨

అట్టి నేను ఇవ్వనంబునకు వచ్చిన సింహంబులును ఏనుఁగులును మృగంబులును వ్యాఘ్రంబులును మొదలగు మృగంబులనెల్ల దీర్ఘభుజంబుల నాకర్షించుకొని భక్షించుచున్నాను. ౧౨

ఎప్పుడు రామలక్ష్మణులు వచ్చి యుద్ధంబున నీబాహువులను ఛేదింతురో అప్పుడు నీవు స్వర్గంబు నొందఁగలవు; అని యింద్రుఁడును నాతోఁ జెప్పెను. ౧౩

రాజశ్రేష్ఠుఁడవగు రాముఁడా! ఈ శరీరముపచ్చినది మొదలు ఇవ్వనంబున ఏదేది చూచుచున్నానో దానినంతయు భక్షింపవలెనని యెు నాకుఁ దోఁచుచున్నది. ఇది భక్ష్యము ఇది అభక్ష్యము అని చూచుటలేదు. ౧౪

రాముఁడు తప్పక నాయొద్దకు వచ్చును అని యమ్మహర్షి చెప్పిన మాటచే దృఢమైనసమ్మకము గలవాఁడనై దేహరక్షణమునందు ఎంతో శ్రమము గల్గుచున్నను ఓర్చి నీరాక కెదురుచూచుచున్నాను. ౧౫

రాముఁడా! నీ వారాముఁడవె వచ్చినావు. నన్ను వధించుటకు మఱి యొకని కెంతమాత్ర మలవిగాదు. ఇది యథార్థము. ఈప్రకార మమ్మహర్షి యానతిచ్చెను. ౧౬

పురుషశ్రేష్ఠుడవగు రాముఁడా! మీర లిద్దఱు నాకు అగ్నిసంస్కారము గావించినపిదప నేను మీకు నాబుద్ధికొలఁది యోచనచెప్పుటయొగాక మీకుఁ దగుమిత్రునింగూడఁ దెలిపెదను. అని కబంధుఁడు రామునితోఁ జెప్పెను. ౧౭

ధర్మాత్ముఁడగు రాముఁడు దనువంశజుఁడగు నాకబంధునిమాటను విని లక్ష్మణుఁడు సమీపంబున వినుచుండఁ గబంధునితో నిట్లని చెప్పెను. ౧౦

నేను దమ్మునితోడ జనస్థానమునుండి దూరముగాఁ బోయియుండు నప్పుడు రావణుఁడు మే మెవ్వరము లేకుండుటఁ జేసి సుఖముగా పతివ్రత యయిన నాభార్యను సీతను రావణుఁడు హరించెను. ౧౧

ఆరాక్షసుని పేరుమాత్రము మాకుఁ దెలియఁను గాని యతనికి యఁనికి

నివాసం వా ప్రభావం వా వయం తస్య న విద్మహే,
శోకార్తానా మనాథానామేవం విపరిధావతామ్. 13
కారుణ్యం సదృశం కర్తు ముపకారే చ వర్తితామ్,

కామ్పానాదాయ శుష్కాణి కాలే భగ్నాని కుఞ్జరైః. 14
భక్ష్యామ స్తాం వయం వీర! శ్వభ్రే మహతి కల్పితే,

స త్వం సీతాం సమాచక్ష్వ యేన వా యత్రవా హృతా. 15
కురు కల్యాణ మత్యర్థం యది జానాసి తత్త్వతః,

ఏవ ముక్త స్తు రామేణ వాక్యం దను రనుత్తమమ్. 16
ప్రోవాచ కుశలో వక్తుం వక్తార మపి రాఘవమ్,

దివ్య మస్తి న మే జ్ఞానం నాభిజానామి మైథిలీమ్. 17
యస్తాం జ్ఞాస్యతి తం వక్ష్యే దగ్ధ స్తవం రూప మాస్థితః,
అదగ్ధస్య తు విజ్ఞాతుం శక్తిరస్తి న మే ప్రభో!. 18
రాక్షసం తం మహావీర్యం సీతా యేన హృతా తవ,

విజ్ఞానం హి మమ భ్రష్టం శాపదోషేణ రాఘవ!. 19
స్వకృతేన మయా ప్రాప్తం రూపం లోకవిగర్హితమ్,

కింతు యావన్న యాత్యస్తం సవితా శ్రాన్తవాహనః. 20
తావ న్తా మవధే ధీష్వా దహ రామ! యథావిధి,
దగ్ధ స్త్వయాఽహ మవధే న్యాయేన రఘునన్దన!. 21
వక్ష్యామి త మహం వీర! య స్తం జ్ఞాస్యతి రాక్షసమ్,

పట్టుగాని ప్రభావంబుగాని రూపముగాని మాకెంతమాత్రము దెలియదు. అది దుఃఖితులును అనాథులును ఇట్లు దిక్కులేక అల్లాడుచున్నవారలును బరోపకారాసక్తులు నగు మావంటివారల విషయమయి దయయుంచుట యుక్తమయినది. అ3

పరాక్రమవంతుఁడవగు కబంధుఁడా! ఏనుఁగులచే విఱువఁబడి బనుకాలమైయుండుటచేతఁ జక్కఁగా ఎండియుండు కట్టెలందీసి పెద్దపల్లము ద్రవ్వి యందు నిన్ను దహించెదము. అ4

అట్టి నీవు యథార్థముగా నెఱుంగుదువేని సీత యెవ్వనిచే నెచ్చటికిఁ గొనిపోఁబడినదో నాకుఁ దెలియఁజేసి మహోపకారముచేయుము. అని రాముఁడు కబంధునితోఁ జెప్పెను. అ5

మాటలయందుఁ బండితుఁడగు రామునితోఁగూడ మాటలాడుటకు సమర్థుఁడగు నాకబంధుఁడు రాముఁడు చెప్పిన యుత్తమంబగు మాటనువిని ఇట్లని బదులు చెప్పెను. అ6

నాకు దివ్యజ్ఞానములేదు. సీతసంగతిని నే నెఱుఁగఁజాలను. నన్ను దహించినపిమ్మట నానిజరూపము నొంది సీత నెఱుంగఁగలవానిం జెప్పెదను.

రాజవగురాముఁడా! దహింపఁబడుటకు మున్ను నాకు నీభార్యను సీత నపహరించిన మహాపరాక్రమశాలియగు రాక్షసునిఁ దెలిసికొనుటకు శక్తిలేదు. అ7

రాముఁడా! శాపముచే నాదివ్యజ్ఞానము నశించినది. అట్లు నేను జేసి యున్న దుష్కృతమువలననే యీలోకనిందితమగు రూపంబును నాకుఁ గల్గినది. అ8

రాముఁడా! సూర్యుఁడు అలసినగుఱ్ఱములతోఁ గూడినవాఁడై యస్తమయమునొందుటకు మున్నె నన్నుఁ బల్లముననుంచి చక్కఁగా దహింపుము.

పరాక్రమశాలివగు రాముఁడా! నీవు నన్నుఁ గ్రమంబుగాఁ బల్లంబున నుంచి దహించినపిదప నేను సీత నపహరించినరాక్షసు నెఱుంగంగల యట్టివాని నీకుఁ జెప్పెదను. అ9

తేన సఖ్యం చ కర్తవ్యం న్యాయవృత్తేన రాఘవ!. 32
కల్పయిష్యతి తే ప్రీత స్సాహాయ్యం లఘువిక్రమః,
నహి తస్యా స్త్రిషువిజ్ఞాతం త్రిషు లోకేషు రాఘవ!. 33
సర్వా న్పరిసృతో లోకా న్పురాఽసౌ కారణా న్తరే,

ఇతి శ్రీమదరణ్యకాణ్డ ఏకసప్తతితమస్సర్గః.

ద్విసప్తతితమస్సర్గః

ఏవ ముక్తౌ తు తౌ వీరౌ కబన్ధేన నరేశ్వరౌ,
గిరిప్రదరమాసాద్య పావకం విససర్జతుః. 1
లక్ష్మణ స్తు మహోల్కాభి ర్జ్వలితాభి స్సమన్తతః,
చితా మాదీపయామాస సా ప్రజజ్వాల సర్వతః. 2
తచ్ఛరీరం కబన్ధస్య ఘృతపిణ్డోపమం మహత్,
మేదసా పచ్యమానస్య మన్దం దహతి పావకః. 3
స విధూయ చితా మాశు విధూమోఽగ్నిరివోత్థితః,
అరజే వాససీ బిభ్ర న్నాలాం దివ్యాం మహాబలః. 4
తత శ్చితాయా వేగేన భాస్వరో విమలాంబరః,
ఉత్పపాతాఽశు సంహృష్ట స్సర్వప్రత్యఙ్గభూషణః. 5

విమానే భాస్వరే తిష్ఠ న్హంసయుక్తే యశస్కరే,
ప్రభయా చ మహాతేజా దిశో దశ విరాజయన్. 6

రామఁడా! న్యాయ్యమయిన చరిత్రముగల నాపురుషునితో స్నేహము గావింపుము. అతఁడు మహాపరాక్రమవంతుఁడు. సంతోషంబున నీకు సాహాయ్యము గావించును. 31

రామఁడా! అతనికిఁ జెలియనిప్రదేశము మూల్లోకంబులయందును లేదు. అతఁ డొకకారణమునకుఁగా మున్నొకమాఱు సమస్తలోకంబులనుం దిరిగియున్నాఁడు. అని కబంధుఁడు రామునితోఁ జెప్పెను. 33

ఇది డెబ్బదియొకటవసర్గము.

డెబ్బది రెండవసర్గము

మనుష్యేశ్వరులును పరాక్రమవంతులునగు నారామలక్ష్మణులు కబంధుఁడు చెప్పినమాటను విని కబంధునికళేబరమును బర్వతంబులోని యొక పల్లములోనుంచి నిప్పంటించిరి. 1

లక్ష్మణుఁడును జక్కఁగా మండినపెద్దకొఱివ్రల నలుప్రక్కలంబెట్టి చితిని జక్కఁగా మండునట్లు గావింప నాచితి చక్కఁగా మండెను. 2

గొప్పదగు నాకబంధుని కళేబరముఘృతప్రాయమయియున్నను మేదఃపూర్ణమగుటంజేసి దానిని అగ్ని తిన్నతిన్నఁగా దహించెను. 3

మహాబలుఁడగు నాకబంధుఁడంత శీఘ్రంబున చితిం ద్రోసివేసి నిర్మలములయిన వస్త్రములను దివ్యంబగుమాలికనుం దాల్చి పొగలేనియగ్నివైవడిం బ్రకాశించుచు లేచెను. 4

అంత నాకబంధుఁడు దివ్యతేజంబున వెలుఁగుచు నిర్మలంబులగు వస్త్రంబులు ధరించి సమస్తావయవంబులందును భూషణంబులు దాల్చి సంతుష్టుఁడై వేగఁబున నాచితినుండి బయలువెడలెను. 5

మహాతేజుఁడగు కబంధుఁడు ప్రకాశమానంబును హంసలచే నలంకరింపఁబడినదియు యశస్కరంబునగు విమానంబు నొంది కాంతిచే దశదిశల వెలుంగఁజేయుచుండెను. 6

సోఽన్తరిక్షగతో రామం కబన్ధో వాక్య మబ్రవీత్,
శృణు రాఘవ! తత్త్వేన యథా సీతా మవాప్స్యసి. ౬

రామ! షడ్భాగయో లోకే యాభి స్సర్వం విమృశ్యతే,
పరిమృష్టో దశాన్తేన దశాభాగేన సేవ్యతే. ౭

దశాభాగగతో హీన స్త్వం హి రామ! సలక్ష్మణః,
యత్కృతే వ్యసనం ప్రాప్తం త్వయా దారప్రధర్షణమ్. ౮

త దవశ్యం త్వయా కార్య స్సుహృ త్సుహృదాం వర!,
అకృత్వా హి న తే సిద్ధి మహం పశ్యామి చిన్తయన్. ౯౦

శ్రూయతాం రామ! వక్ష్యామి సుగ్రీవో నామ వానరః,
భ్రాత్రా నిరస్తః క్రుద్ధేన వాలినా శక్రసూనునా. ౯౧

ఋశ్యమూకే గిరివరే పమ్పాపర్యన్తశోభితే,
నివసత్యాత్మవా న్వీర శ్చతుర్భి స్సహ వానరైః. ౯౨

వానరేన్ద్రో మహావీర్య స్తేజో వానమిత ప్రభః,
సత్యసన్ధో వినీతశ్చ ధృతిమా న్మతిమా న్మహాన్. ౯3

దక్షిః ప్రగల్భో భ్యతిమా న్మహాబలపరాక్రమః,

ఆ కబంధుఁడు అంతరిక్షంబుననుండి రాముం జూచి యిట్లని చెప్పెను.

రాముఁడా! నీకు సీతాదేవిదొరకు నుపాయమును యథార్థముగాఁ జెప్పెదను వినుము. ౭

రాముఁడా! లోకంబున సంధివిగ్రహ యానాసనద్వైధీభావసమాశ్ర యంబులని యీఱు ఉపాయంబులు గలవు. వానింబట్టియే రాజులు సమస్త కార్యంబులను నిర్వహించుకొందురు.

కష్టమునొందినవాఁడు తనవలెనే కష్టమునొందియున్నవానితోఁ జేరి కార్యమును సాధించుకొనును. ౯

రాముఁడా! నీవు భార్య యపహరింపఁబడి మహాదుఃఖము నొంది యున్నావు కావున నీవును లక్ష్మణుఁడును దురవస్థనొందినవారలై తక్కువ యయినారు. ౮

రాముఁడా! అట్లు కావున నీయట్లు దురవస్థాపీడితుఁడగువానికి నీవు స్నేహితుఁడవయి యతని నీ వవశ్యము స్నేహితునిగాఁ జేసికొనవలయును. అట్లు చేయనియెడ నీకుఁ గార్యసిద్ధియగునట్లు ఎంత యాలోచించినను నాకుఁ దోఁచలేదు. ౧౦

రాముఁడా! అట్టివానిం జెప్పెదను వినుము సుగ్రీవుఁ డనువానరు నొకఁడని అతనియన్న యింద్రపుత్రుఁడగు వాలి కోపించి రాజ్యంబుననుండి తఱుమఁగొట్టినాఁడు. ౧౧

బలవంతుఁడును మహాపరాక్రమశాలియు నగు నాసుగ్రీవుఁడు పంపా సరోవరసమీపంబున రాజిల్లుచున్న ఋష్యమూకంబను పర్వతంబునందు నలువురు వానరవీరులతోఁగూడ నివసించుచున్నాఁడు. ౧౨

వానరరాజుఁడగు నాసుగ్రీవుఁడు మహాపరాక్రమశాలి తేజస్వి అమితమయిన కాంతిగలవాఁడు. సత్యసంధుఁడు, వినయసంపన్నుఁడు, ధైర్యవంతుఁడు, బుద్ధిమంతుఁడు పూజనీయుఁడు. ౧౩

మఱియు నతఁడు. సమర్థుఁడు, ప్రౌఢుఁడు, కాంతిమంతుఁడు, మహాబలపరాక్రమశాలి.

భ్రాత్రా వివాసితో రామ! రాజ్యహేతో ర్మహాబలః. ౧౪

స తే సహాయో మిత్రం చ సీతాయాః పరిమార్గణే,
భవిష్యతి హి తే రామ! మా చ శోకే మనః కృథాః. ౧౫

భవితవ్యం హి య చ్చాపి న త చ్ఛక్య మి హాన్యథా,
కర్తు మిక్ష్వాకుశార్దూల! కాలో హి దురతిక్రమః. ౧౬

గచ్ఛ శీఘ్ర మితో రామ! సుగ్రీవం తం మహాబలమ్,

వయస్యం తం కురు క్షిప్ర మితో గత్వాఽద్య రాఘవ!. ౧౭
అద్రోహాయ సమాగమ్య దీప్యమానే విభావసౌ,

సచ తే నావమ న్తవ్య స్సుగ్రీవో వానరాధిపః. ౧౮
కృతజ్ఞః కామరూపీ చ సహాయార్థి చ వీర్యవాన్,

శక్తో హ్యద్య యువాం కర్తుం కార్యం తస్య చికీర్షితమ్. ౧౯
కృతార్థో వాఽకృతార్థోవా కృత్యం తవ కరిష్యతి,

స ఋక్షరజసః పుత్రః పమ్పా మటతి శజ్కితః. ౨౦
భాస్కరస్యౌరసః పుత్రో వాలినా కృతకిల్బిషః,
సన్నిధాయాఽయుధం క్షిప్ర మృశ్యమూకాలయం కపిమ్.
కురు రాఘవ! సత్యేన వయస్యం వనచారిణమ్,
స హి స్థానాని సర్వాణి కాత్స్న్యేన కపికుఞ్జరః. ౨౧
నరమాంసాశినాం లోకే నైపుణ్యా దధిగచ్ఛతి,

రాముఁడా ! అతనియన్న వాలి రాజ్యము నిమి త్తమయి మహాబలుఁడగు నాసుగ్రీవుని డూరువెడలఁగొట్టినాఁడు. ౧౪

రాముఁడా ! ఆ సుగ్రీవుఁడు సీతను వెదకుటయందును నీకు హితము సేయుటయందును నీకు తోడును స్నేహితుఁడునుగా నుండఁగలఁడు. నీవు మనంబున దుఃఖం బుంచకుము. ౧౫

ఇక్ష్వాకువంశమునఁ బుట్టినవారలలో నుత్తముఁడవగు రాముఁడా ! మఱియు నేది యెట్లుకావలయునో అది యట్లే యగునుగాని దాని వేఱు విధముగాఁ జేయ నేరికి నలవికాదు. కాలమును ఎవ్వ రతిక్రమింపఁజాలుదురు?

రాముఁడా ! నీవిచ్చటనుండి బయలుదేఱి శీఘ్రమున మహాబలశాలి యగు నాసుగ్రీవునొద్దకుఁ బొమ్ము.

రాముడా ! నీ విప్పుడు శీఘ్రమున నిచ్చటనుండిపోయి సుగ్రీవునిం జేరి ఎవ్వరికిని మఱుల ద్రోహబుద్ధిగలుగకుండుటకై దీప్యమానంబగు నగ్నిసాక్షిగా నుంచుకొని యతని మిత్రుం జేసికొనుము. ౧౭

కృతుజ్ఞుఁడును గామరూపియు ఆపన్నుఁడై సహాయుం గోరుచున్న వాఁడును బరాక్రమశాలియునగు వానరాధీశ్వరు నాసుగ్రీవుని నీవు వానరుఁడితఁ డెంతమాత్రమని చులకనగాఁ దలంపరాదు. ౧౮

మీర లిప్పు డా సుగ్రీవుఁడు కోరియుండు కార్యమును సాధించుటకు సమర్థులనై యుఁన్నారుగదా ఆతఁడును తనకార్యము నెఱవేఱినను నెఱవేఱకున్నను మీకార్యమును జేయును. ౧౯

ఋష్యమూకపర్వతంబున సూర్యుని వీర్యంబునకుఁ బుట్టిన యాసుగ్రీవుఁడు వాలితో వైరంబుచేసికొని భయంబునఁ బంపాతీరంబున సంచరించుచున్నాఁడు.

రాముఁడా నీవు శీఘ్రంబునఁబోయి ఆయుధసాక్షికంబుగా సత్యము చేత ఋశ్యమూకపర్వతంబుననున్న సుగ్రీవునితో సఖ్యముగావింపుము. ౨౧

వానరోత్తముఁడగు నాసుగ్రీవుఁడు లోకంబున రాక్షసులుండు స్థానంబుల నన్నిఁటిని తనసామర్థ్యంబునంజేసి ఎఱింగియున్నాఁడు. ౨౨

న తస్యావిదితం లోకే కించి దస్తి హి రాఘవ!. ౩౩
యావ త్సూర్యో ప్రతపతి సహస్రాంశు రరిన్దమ!,

స నదీ ర్విపులాన్ శైలా న్గిరిదుర్గాణి కన్దరాన్. ౩౪
అన్వీక్ష్య వానరై స్సార్ధం పత్నీం తేఽధిగమిష్యతి,

వానరాం శ్చ మహాకాయా న్ప్రేషయిష్యతి రాఘవ!. ౩౫
దిశో విచేతుం తాం సీతాం త్వద్వియోగేన శోచతీమ్,
స జ్ఞాస్యతి వరారోహాం నిష్కలాం రావణాలయే. ౩౬

స మేరుశృఙ్గాగ్రగతా మనిన్దితాం
ప్రవిశ్య పాతాళతలేఽపివా శ్రితామ్,
ప్లవఙ్గమానాం ప్రవర స్తవ ప్రియాం
నిహత్య రక్షాంసి పునః ప్రదాస్యతి. ౩౭

ఇతి శ్రీమదరణ్యకాణ్డే ద్విసప్తతితమస్సర్గః.

త్రిసప్తతితమస్సర్గః

నిదర్శయిత్వా రామాయ సీతాయాః ప్రతిపాదనే,
వాక్య మన్వర్థ మర్థజ్ఞో కబన్ధః పున రబ్రవీత్.

ఏష రామ! శివః పన్థా యత్రైతే పుష్పితా ద్రుమాః,
ప్రతీచీం దిశ మాశ్రిత్య ప్రకాశన్తే మనోరమాః. ౨
జమ్బూ ప్రియాళ పనస ప్లక్ష న్యగ్రోధ తిన్దుకాః,
అశ్వత్థాః కర్ణికారాశ్చ చూతా శ్చాన్యే చ పాదపాః. ౩
ధన్వనా నాగవృక్షా శ్చ తిలకా నక్తమాలకాః,

శత్రువులనడంగఁ ద్రొక్కినట్టి రాముఁడా! సహస్రకిరణుఁడగు సూర్యుఁ డెంతవఱకు నెండగాయుచున్నాఁడో అంతవఱకు ఈ లోకంబున ఆ సుగ్రీవునకుఁ దెలియనిప్రదేశ మేమియులేదు. ౨౩

ఆ సుగ్రీవుఁడు వానరులంగూడి విశాలంబులగు పర్వతంబులను గుహలను దుర్గమంబులగు పర్వతప్రదేశములను గుహలను వెదకి నీభార్యయగు సీత యుండుస్థలంబు నెఱుంగఁగలఁడు. ౨౪

నీవియోగంబునఁజేసి పరితపించుచున్న సీతను వెదకుటకై యాసుగ్రీవుఁడు మహాకాయులగు వానరులను దిక్కులకుం బంపును. ౨౫

ఆ సుగ్రీవుఁడు రావణుఁ నింటనున్నదియు మహాపతివ్రతయు సుందరంబులగు పిఱుందులుగలదియు నగు సీతాదేవిని గనుఁగొనఁగలఁడు. ౨౬

వానరోత్తముఁడగు నాసుగ్రీవుఁడు నీప్రియంరాలగు సీత మేరుశిఖరాగ్రంబుననున్నను బాతాళలోకంబుననున్నను అచ్చటికిఁబోయి రాక్షసులనందఱవధించి నీకు మఱల నొసంగఁగలఁడు. అని కబంధుఁడు రామునితోఁ జెప్పెను. ౨౭

ఇది డెబ్బదిరెండవసర్గము.

డెబ్బదిమూఁడవసర్గము

కార్యములు సాధించుటయందుఁ బండితుఁడగు నాకబంధుఁడు ఈ ప్రకారంబున రామునకు సీతం బొందు నుపాయంబుఁ జెప్పి మఱల ఆర్థయుక్తంబగు నీమాటం జెప్పెను. ౧

రాముఁడా! ఇట్లు పడమటిప్రక్కను నేరెడుచెట్లును మోరటిచెట్లును, పనసవృక్షంబులును, జువ్విచెట్లును, వటవృక్షంబులును తిందుకవృక్షములును, అశ్వత్థవృక్షంబులును, కర్ణికారంబులును, మామిడిచెట్లును, మఱియు నితరములు వెక్కువృక్షములును, చంద్రచెట్లును, పొన్నలును, తిలకంబులును, కానుగులును, నీలాశోకంబులును, గదంబంబులును, గరవీరంబులును, భల్లాతకంబులును,

నీలాశోకాః కదమ్బాశ్చ కరవీరా శ్చ పుష్పితాః. ౪
అగ్నిముఖ్యా అశోకాశ్చ సురక్తాః పారిభద్రకాః,
తానారుహ్యథవా భూమౌ పాతయిత్వా చ తాన్బలాత్.
ఫలాన్యమృతకల్పాని భక్షయన్తో గమిష్యథః,

త దతిక్రమ్య కాకుత్స్థ! వనం పుష్పితపాదపమ్. ౫
నన్దనప్రతిమం చాన్య త్కురవో హ్యుత్తరా ఇవ,

సర్వకామఫలా వృక్షాః పాదపా స్తు మధుస్రవాః. ౬

సర్వే చ ఋతవ స్తత్ర వనే చైత్రరథే యథా,

ఫలభారానతా స్తత్ర మహావిటపధారిణః. ౭
శోభన్తే సర్వత స్తత్ర మేఘపర్వతసన్నిభాః,

తానారుహ్యథవా భూమౌ పాతయిత్వా యథాసుఖమ్. ౮
ఫలాన్యమృతకల్పాని లక్ష్మణ స్తే ప్రదాస్యతి,
చక్రవాకాన్తో పరా న్హంసాన్ శైలా శ్చైలం వనా ద్వనమ్. ౯
తతః పుష్కరిణీం వీరా పమ్పాం నామ గమిష్యథః,
అశర్కరా మవిభ్రంశాం సమతీర్థా మశైవలామ్. ౧౦
రామ! సంజాతవాలూకాం కమలోత్పలశాలినీమ్,

తత్ర హంసాః ప్లవాః క్రౌఞ్చాః కురరాశ్చైవ రాఘవ!. ౧౧
వల్గుస్వానాని కూజన్తి పమ్పాసలిలగోచరాః,

అశోకంబులును, వేపచెట్లును బుష్పితంబులయి మనోహరంబుగాఁ బ్రకాశించు చున్నవే యిదియె శుభమైనమార్గము. ఆ-3-ర

మీరలు ఆ వృక్షముల నారోహించిగాని లేక బలంబున వాని నేలం బడఁద్రోచిగాని అమృతసమానంబులగు వానిఫలంబులను భక్షించుచుఁ బోఁగలరు. ౫

రామాఁడా! ఆ వనముదాఁటగానే పుష్పించియుండు వృక్షములు గలదియు నందనవనంబుంబోలునదియు నుత్తరకురుదేశమువలె సర్వకామ సమృద్ధంబునగు మఱియొక వనం బున్నది. ౬

అచ్చటి వృక్షంబులు నానావిధరమణీయఫలంబులు గలిగి తేనె స్రవించుచుండును. ౭

కుబేరుని చైత్రరథవనంబునందుం బోలె నవ్వనంబున నెల్లప్పుడును సమస్తఋతువులును సన్నిహితంబు లయియుండును.

అవ్వనంబునం దంతటను వృక్షంబులు పెద్దపెద్దకొమ్మలుకలవై ఫలంబు లధికంబుగాఁ గలుగుటంజేసి వంగినవై మేఘపర్వతాకారంబులయి ప్రకాశించు చుండును. ౯

లక్ష్మణుఁడు ఆ వృక్షంబుల నారోహించిగాని లేక నేలంబడద్రోసిగాని యమృతసమానంబులగు ఫలంబుల గోసి నీ కొసంగఁగలఁడు. ౯

రామాఁడా! అంతఁ బరాక్రమవంతులగు మీరలు ఈ పర్వతంబున నుండి ఆ పర్వతంబునకు ఈవనంబుననుండి యావనంబునకు ఇట్లుత్తమ ప్రదేశంబుల విహరించుచుఁబోయి మొఱిపరాళ్లుగాని జొఱుటగాని పాఁచి గాని లేక అంత మిట్టయు నంత లోఁతునుంగాని రేవులుగలిగి మంచియిసుకతోఁ గూడి కమలోత్పలంబులతో నొప్పుచున్నపంప యను సరస్సును బొందఁ గలరు. ౧౦-౧౧

రామాఁడా! ఆపంపాసరసియందు హంసలును బ్లవంబులును క్రౌంచం బులును గురరంబులును మధురంబుగాఁ గూయుచుండును. ౧౨

నోద్విజన్తేనరా న్దృష్ట్వా పథస్యాకోవిదా శ్శుభాః. ౧౩

ఘృతపిణ్డోపమాన్ స్థూలాం స్తా న్ద్విజా న్భక్షయిష్యథః,
రోహితా న్వ్యక్తతుణ్డాం శ్చ నడమీనాం శ్చ రాఘవ!. ౧౪
పమ్పాయా మిషుభిర్హ తాన్మృగం స్తత్ర రామ!వరాహ హతాన్,
నిష్పక్వమాంస నయ స్తప్తా న కృష్ణా నేకకణ్టకాన్. ౧౫
తవ భక్ష్యా సమాయుక్తో లక్ష్మణ స్సమ్ప్రదాస్యతి,

భృశం తే ఖాదతో మత్స్యా న్సమ్పాయాః పుష్పసంచయే.౧౬
పద్మగన్ధి శివం వారి సుఖశీత మనామయమ్,
ఉద్ధృత్య సతతాక్లిష్టం రౌప్యస్ఫాటికసన్నిభమ్. ౧౭
అసౌ పుష్కరపర్ణేన లక్ష్మణః పాయయిష్యతి,
స్థూలా న్నిరిగుహాశయ్యాన్వరాహా న్వనచారిణః. ౧౮
అపాం లోభా దుపావృత్తా న్వృషభా నివ నర్దతః,
రూపాన్వితాంశ్చ పమ్పాయాం ద్రక్ష్యసి త్వం నరోత్తమ!.౧౯
సాయాహ్నే విచర న్రామ! విటపీ న్తాలధారిణః,
శీతోదకం చ పమ్పాయా దృష్ట్వా శోకం విహాస్యసి. ౨౦

సుమనోభిశ్చితాం స్తత్ర తిలకా న్కృతమాలకాన్,
ఉత్పలాని చ ఫుల్లాని పఙ్కజానిచ రాఘవ!. ౨౧

న తాని కశ్చి న్తాలాని తత్రారోపయితా నరః,
నచ వైస్మానతాం యాన్తి నచ శీర్యన్తి రాఘవ!. ౨౨

వధ మెట్టిదో యెఱుఁగని వగుటచేత సుందరంబులగు నాపత్తులు మనుష్యులం జూచి భయపడవు. ౧౩

నేతిముద్దవంటివియు మాంసపుష్టంబులు నగు నాపత్తులను మీరు భక్షింపఁగలరు.

రామఁడా ! అచ్చట పంపాసరస్సునందు లక్ష్మణుఁడు ఉత్తమంబులును బలిసియున్నవియు అధికముగా ముండ్లులేనివియునగు గండుమీనులు చొర మీనులు రొయ్యమీనులు మొదలుగాఁగల మత్స్యంబులను బాణంబులచే వధించి చర్మమును ఱెక్కలనుండీసి యినుపశలాకం గ్రుచ్చి పక్వము గావించి భక్తితో నీ కొసంగఁగలఁడు. ౧౪-౧౫

నీ వట్లు యథేచ్ఛముగా మత్స్యములు భక్షించుచుండఁగా ఈలక్ష్మణుఁడు పుష్పరాశిగలసియుండుటం జేసి కమలగంధియు పాపహరంబును సుఖకరంబగునట్లు చల్లఁగా నుండునదియు ఆరోగ్యంబును స్వచ్ఛమును వెండివలె స్ఫటికశిలవలెఁ బ్రకాశించుచున్నదియు నగుజలంబును పంపాసరస్సుననుండి తామరాకు దొప్పతోఁ గొనితెచ్చి నీ కొసంగఁగలఁడు. ౧౬,౧౭

పురుషశ్రేష్ఠుఁడవగు రామఁడా! ఆపంపాసరస్సునకు నీళ్ళు ప్రాఁవుటకుఁగా వచ్చునట్టి స్థూలంబులును బర్వతగుహలనుండునవియు ఆఁబోతులుంబోలె గర్జించునవియు సుందరఁబులునగు వరాహంబులం జూడఁగలవు. ౧౮-౧౯

రామఁడా ! నీవు సాయంకాలంబున విహరించుచుఁ బుష్పమాలికలు ధరించియుండు వృక్షంబులను పంపాసరస్సునందలి చల్లనినీళ్లనుంజూచి దుఃఖము విడిచి సంతోషంబు నొందఁగలవు. ౨౦

రామఁడా ! నీ వచ్చట పుష్పములతో నిండియుండు తిలకవృక్షంబులను నక్తమాలంబులను వికసించిన కలువలను కమలంబులనుం జూచి దుఃఖము లేనివాఁడవు కాఁగలవు. ౨౧

రామఁడా ! అచ్చట నాపుష్పంబుల ధరించువాఁ డెవ్వఁడును లేఁడు. ఆవి వాడిపోవకుండుటయే గాక రాలుటయులేక కొత్తపుష్పములమాడ్కి నెల్లప్పుడును జూపట్టుచుండును. ౨౨

మతఙ్గశిష్యా స్తత్రాఽస నృషయ స్సుసమాహితాః,

తేషాం భారాభితప్తానాం వన్యమాహరతాం గురోః. 23
యే ప్రపేతు ర్మహీం తూర్ణం శరీరాత్స్వేదబిన్దవః,
తాని జాతాని మాల్యాని మునీనాం తపసా తదా. 24
స్వేదబిన్దుసముత్థాని న వినశ్యన్తి రాఘవ!,

తేషాం గతానా మద్యాపి దృశ్యతే పరిచారిణీ. 25
శ్రమణీ శబరీ నామ కాకుత్స్థ! చిరజీవినీ,
త్వాం తుధర్మే స్థితా నిత్యం సర్వభూతనమస్కృతమ్. 26
దృష్ట్వా దేవోపమం రామ! స్వర్గలోకం గమిష్యతి,

తత స్తత్ర మయా గన్తా స్థిర మాశ్రిత్య పశ్చిమమ్. 27
ఆశ్రమస్థాన మతులం గుహ్యం కాకుత్స్థ! పశ్యసి,

న తత్రాక్రమితుం నాగా శ్శక్నువన్తి త మాశ్రమమ్. 28
వివిధా స్తత్ర వై నాగా వనే తస్మిం శ్చ పర్వతే,

ఋషే స్తత్ర మతఙ్గస్య విధానా త్తచ్చ కాననమ్. 29

తస్మి న్నన్దనసఙ్కాశే దేవారణ్యోపమే వనే,
నానావిహగసంకీర్ణే రంస్యసే రామ! నిర్వృతః. 30

ఋశ్యమూక శ్చ పమ్పాయాగి పురస్తా త్ప్రుష్పితద్రుమః,

అచ్చట మతంగమహాముని శిష్యులయిన ఉత్తమంబగు సమాధిగల మహర్షు లుండిరి.

ఆ మునులు గురువునకుఁగా వన్యపదార్థములం గొనిపోవుచు బరువుచేఁ బీడింపఁబడఁగా వారిదేహంబుననుండి నేలంబడిన చెమటబిందువులన్నియు వారి తపోబలాతిశయంబునం జేసి పుష్పంబులయినవి. 24

రాముఁడా! ఆమునుల చెమటబిందువులవలనం బుట్టిన యాపుష్పంబులు వారితపోమహిమంబునం జేసి నాశంబు నొందకున్నవి.

రాముఁడా! ఆమతంగశిష్యులందఱు స్వర్గస్థులైరి. వారలపనికత్తె చిరజీవిని యయిన సన్యాసిస్త్రీ శబరి యను పేరుగలదిమాత్రము ఇప్పటికి నున్నది.

రాముఁడా! ఎల్లప్పుడును ధర్మమునే యాశ్రయించియున్నట్టి యా శబరి సమస్తభూతంబులచేతను నమస్కరింపఁబడినవాఁడవును దేవేంద్ర తుల్యుండవు నగు నీదర్శంబునొంది స్వర్గలోకంబునకుఁ బోఁగలదు. 28

రాముఁడా! అంత నీ వాపంపాసరస్సుయొక్క పశ్చిమతీరంబునకుఁ బోదువేని యచ్చట ఉత్తమంబును రహస్యంబునగు నొక్క యాశ్రమపదంబుఁ జూడఁగలవు. 29

అచ్చట వీనుంగులు అయ్యాశ్రమంబులోనికిఁ బోఁజాలవు. 30

ఆవ్వనంబునందును ఆపర్వశంబునందును నానావిధంబులయిన గజంబులు పెక్కులున్నవి.

ఆయాశ్రమవనంబు మతంగమహర్షిచే నిర్మింపఁబడినది కావున చుట్టు ప్రక్కలవనంబునందును వీనుఁగులు కావలసినవి ఉన్నను అవ్వనంబునకు మాత్రము మతంగమహాముని తపఃప్రభావంబున నయ్యేనుఁగులు పోఁజాలవు.

రాముఁడా! నందనము చైత్రరథము మొదలగు దేవవనములతో సమానమయినదియు మధురంబుగాఁ గూయుంచుండు నానావిధపక్షులతోఁ గూడినదియు నగు నావనంబునందు నీవు దుఃఖము వీడి విహరింపఁగలవు. 30

పుష్పితంబులగు వృక్షములుగలదియు వీనుఁగుపిల్ల లెచ్చుగాఁ గ్రొత్తి

సుదుగ్ధారోహణో నామ శిశునాగాభిరక్షితః. 30
ఉదారో బ్రహ్మణా చైవ పూర్వకాలే వినిర్మితః,

శయానగ పురుషో రామ! తస్య శైలస్య మూర్ధని. 31
య త్నవ్వప్నే లభతే విత్తం త త్ప్రబుద్ధోఽధిగచ్ఛతి,

న త్వేనం విషమాచారగ పాపకర్మాఽధిరోహతి. 32

య స్తు తం విషమాచారః పాపకర్మాఽధిరోహతి,
తత్రైవ ప్రహరన్త్యేనం సుప్త మాదాయ రాక్షసాః. 33

తత్రాపి శిశునాగానా మాక్రన్ద శ్రూయతే మహాన్,
క్రీడతాం రామ! సమ్భాయాం మతఙ్గారణ్యవాసినామ్. 34

సిక్తారుధిరధారాభి స్సంహృత్య పరమద్విపాః,
ప్రచరన్తి పృథక్కీర్ణా మేఘవర్ణా స్తరస్వినః. 35

తే తత్ర పీత్వా పానీయం విమలం శీత మవ్యయమ్,
నిర్వృతా స్సంవిగాహన్తే వనాని వనగోచరాః. 36

ఋక్షాం శ్చ ద్వీపిన శ్చైవ నీలకోమలకప్రభాన్.
రురూ నపేతాపజయాఽదృష్ట్వా శోకం జహిష్యసి. 37

రామ! తస్య తు శైలస్య మహతీ శోభతే గుహా,
శిలాపిధానా కాకుత్స్థ! దుఃఖం చాస్యాఃప్రవేశనమ్. 38

యడంగుటంజేసి యారోహింప సులభసాధ్యముకానియెడం బ్రశస్తంబును మున్ను బ్రహ్మదేవునిచేత నిర్మింపఁబడినదియు నగు ఋశ్యమూకపర్వతము పంపాసరస్సునకు ముందటనే యున్నది. 30

రాముఁడా! ఋశ్యమూకపర్వతశిఖరంబునఁ బరుండినపురుషుఁడు ఏధనమును పొందినట్లు కలగనునో మేలుకొన్నపిమ్మట ఆ ధనమును దప్పక పొందును. 31

పాపిష్ఠుఁడును దురాచారవంతుఁడు నగువాఁడుమాత్రము ఈ పర్వతము నారోహింపఁజాలఁడు. 32

ఎవ్వఁడేని దురాచారసంపన్నుఁడును పాపిష్ఠుఁడు నగువాఁడు ఆపర్వతంబు నారోహించునేని రాక్షసులు అచ్చటనే నిదురనొందినప్పు డతనింబట్టి వధింతురు. 33

రాముఁడా! పంపాసరస్సునఁ గ్రీడించుచుండు మతంగవనవాసులగు నేనుఁగుపిల్లల గర్జధ్వనులు సమీపంబగుటవలన ఋశ్యమూకపర్వతంబున వినఁబడుచుండును. 34

మేఘములవలె నల్లనిమేనుగలవియు బలవంతంబులు నగు నాయుత్తమ గజంబులు ఒకొకప్పుడు పరస్పరము నెత్తురువెల్లువలుగాఁ గొట్టుకొని యంత వేఱువేఱ విహరించుచుండును. 35

వనంబులనుండునట్టి యీమేనుఁగులు పంపాసరస్సున నిర్మలంబును సుఖశీతలంబును ఆరోగ్యకరంబునగు జలంబు ద్రావి సుఖితంబులయి వనంబులం బ్రవేశించును. 36

నీ విచ్చటనుండు నెలుఁగుబాటులను వ్యాహృంబులను నీలమణికిఁబోలె మనోహరకాంతిగలవియు భయమునే యెఱుఁగనివియు నగు నల్లచాఱల దుప్పులను జూచి దుఃఖము మఱచి సుఖంబు నొందఁగలవు. 37

రాముఁడా! ఆ పర్వతమునందు పెనుఱాయిచే మూయఁబడియుండు నొకగొప్పగుహ ప్రకాశించుచున్నది. దానిలోనికిఁ బోవుట మిక్కిలియుఁ గష్టము. 38

తస్యా గుహాయాః ప్రాగ్ద్వారే మహాన్ శీతోదకో హ్రదః,
ఫలమూలాన్వితో రమ్యో నానామృగసమావృతః. ౨౦

తస్యాంవసతి సుగ్రీవ శ్చతుర్భి స్సహ వానరైః,
కదాచి చ్ఛిఖరే తస్య పర్వతస్యావతిష్ఠతే. ౨౧

కబన్ధ స్త్వనుశా సైన్యం తా వుభౌ రామలక్ష్మణౌ,
ప్రగృహ్య భాస్కరవర్ణాభః ఖే వ్యరోచత వీర్యవాన్. ౨౨

తం తు ఖస్థం మహాభాగం కబన్ధం రామలక్ష్మణౌ,
ప్రస్థితౌ త్వం వ్రజస్వేతి వాక్య ముచతు రస్థితౌ. ౨౩
గమ్యతాం కార్యసిద్ధ్యర్థ మితి తా వబ్రవీ త్తచ,
సుప్రీతౌ తా వనుజ్ఞాప్య కబన్ధః ప్రస్థిత స్తదా. ౨౪

స త తక్కబన్ధః ప్రతిపద్య రూపం
వృత శ్రియా భాస్కరతుల్యదేహాః,
నిదర్శయ న్రామ మవేక్ష్య ఖస్థ
స్సఖ్యం కురుష్వేతి తదాఽభ్యువాచ. ౨౫

ఇతి శ్రీమదరణ్యకాండే త్రిసప్తతితమస్సర్గః.

చతుస్సప్తతితమస్సర్గః

తా కబన్ధేన తం మార్గం పమ్పాయా దర్శితం వనే,
ప్రతస్థతు ర్దిశం గృహ్య ప్రతీచీం నృవరాత్మజౌ. ౧

తౌ శైలే ప్యాచితానేకా ఉద్రకల్పఫలా స్స్రిమాన్,
వీక్షన్తౌ జగ్మతు ర్దృష్ట్వం సుగ్రీవం రామలక్ష్మణౌ. ౨

ఆ గుహాయొక్క తూర్పుద్వారంబున తీరంబులందు ఫలమూలంబులతోఁ గూడినదియు నానావిధమృగసమన్వితంబును సుందరంబును చల్లనినీళ్లుగలదియు నగు నొక గొప్పమడుఁ గున్నది. ౪౦

సుగ్రీవుఁడు నలువురు వానరులం గూడి ఆగుహాయందున్నాఁడు. ఒకానొక్కడు అతఁడు విహారార్థము ఆ ఋశ్యమూకపర్వతశిఖరంబుపైననుం దిరుగును. అని కబంధుఁడు రామలక్ష్మణులకుఁ జెప్పెను. ౪౧

పరాక్రమశాలియగు నాకబంధుఁడు ఇట్లు రామలక్ష్మణుల కిద్దఱికిని జెప్పి పుష్పమాలికలతో నొప్పుచు సూర్యుఁడుంబోలె నాకాశంబున వెలుఁగుచుండెను. ౪౨

రామలక్ష్మణు లంత బయలుదేఱినవారలయి ఆకాశంబుననున్న మహాభాగుఁడగు కబంధుని సమీపించి "నీ వింక పోవచ్చును" అని చెప్పిరి. ౪౩

అప్పుడు కబంధుఁడును రామలక్ష్మణులం జూచి "కార్యసిద్ధికొఱకు మీరలుపొం"డని చెప్పి సంతుష్టులయిన యారామలక్ష్మణుల యనుమతిఁ గైకొని పోయెను. ౪౪

అప్పు డాకబంధుఁడు అట్లు దివ్యరూపంబు నొంది మహాతేజంబున సూర్యుఁడువలె వెలుఁగుచు నాకాశంబుననుండి రాముం జూచి ఋశ్యమూకమార్గంబుఁ జూపుచు "సుగ్రీవునితోఁ దప్పక సఖ్యంబుగావింపు" మని చెప్పెను. ౪౫

ఇది డెబ్బదిమూఁడవసర్గము.

డెబ్బదినాలవసర్గము

రాజపుత్రులగు రామలక్ష్మణులు కబంధుఁడు చెప్పినప్రకారంబునఁ బంపాసరోవరంబునకుఁ బోవుమార్గంబు నవలంబించి పడమటిదిక్కును బట్టిపోయిరి. ౧

ఆ రామలక్ష్మణులు పర్వతంబుల నిండియుండు తేనియవంటి ఫలంబులుగలవృక్షంబులఁ జూచుచు సుగ్రీవునిం జూడవలెనను కోర్కితోఁ బోయిరి.

కృత్వా చ శైలపృష్ఠే తు తౌ వాసం రఘునన్దనౌ,
పమ్పాయాః పశ్చిమం తీరం రాఘవావుపతస్థతుః. 3

తౌ పుష్కరిణ్యాః పమ్పాయాస్తీర మాసాద్య పశ్చిమమ్,
అపశ్యతాం తత స్తత్ర శబర్యా రమ్య మాశ్రమమ్. ౪

తౌ తమాశ్రమ మాసాద్య ద్రుమై ర్బహుభి రావృతమ్,
సురమ్య మభివీక్షన్తౌ శబరీ మభ్యుపేయతుః. ౫

తౌ చ దృష్ట్వా తదా సిద్ధా సముత్థాయ కృతాఞ్జలిమ్,
రామస్య పాదౌ జగ్రాహ లక్ష్మణస్య చ ధీమతః. ౬

పాద్య మాచమనీయం చ సర్వం ప్రాదా దథానఘి,

తా మువాచ తతో రామ శ్శ్రమణీం సంశితవ్రతామ్. ౭

కచ్చి త్తే నిర్జితా విఘ్నాః! కచ్చి త్తే వర్ధతే తపః!,
కచ్చి త్తే నియతః క్రోధ! ఆహార శ్చ తపోధనే!. ౮

కచ్చి త్తే నియమాః ప్రాప్తాః కచ్చి త్తే మనస స్సుఖమ్!,
కచ్చి త్తే గురుశుశ్రూషా సఫలా చారుభాషిణి!. ౯

రామేణ తాపసీ పృష్టా సా సిద్ధా సిద్ధసమ్మతా,
శశంస శబరీ వృద్ధా రామాయ ప్రత్యుపస్థితా. ౧౦

అద్యప్రాప్తా తపస్సిద్ధి స్తవ సందర్శనా న్మయా,
అద్యమే సఫలం తప్తం గురవ శ్చ సుపూజితాః. ౧౧

ఆ రామలక్ష్మణులు పర్వతంబుపై నారాత్రియుండి మఱునాఁడు పంపాసరోవరముయొక్క పశ్చిమతీరంబు నొందిరి. 3

ఆ రామలక్ష్మణులు పంపాసరస్సుపశ్చిమతీరంబుఁజేరి యంత నచ్చట రమణీయంబగు శబరియాశ్రమంబుఁ జూచిరి. ౪

ఆ రామలక్ష్మణులు బహువృక్షములచేఁ బరివేష్టితమయిన యాశబర్యాశ్ర మమును జేరి యందలి సౌందర్యంబున కచ్చెరువంది చూచుచు శబరియొద్దకుఁ బోయిరి. ౫

అప్పుడు యోగసిద్ధినొందియున్న యా శబరి యారామలక్ష్మణులం జూచినంతనె లేచి చేమోడ్పుగీలించి రాముని పాదంబులకును నమస్కరించి బుద్ధిమంతుఁడగు లక్ష్మణుని పాదంబులకును నమస్కరించెను. ౬

అంత రామలక్ష్మణులకు యథాశాస్త్రముగా అర్ఘ్యపాద్యంబులను ఆచమనీయంబును ఒసఁగెను.

అంత రాముఁడు తీక్ష్ణమగు వ్రతముగల సన్యాసినియగు నాశబరిం జూచి యిట్లని చెప్పెను. ౭

తపస్సే ధనముగాఁగల శబరీ! నీవు తపోవిఘ్నంబు లన్నిఁటిని జయించితివా? నీతపస్సు వృద్ధిఁబొందుచున్నదా? కోపంబును ఆహారంబును నిగ్రహించి కొంటివా? ౮

సుందరముగా మాటలాడునట్టి శబరీ! నీవు చాంద్రాయణాదివ్రతంబులం బొందితివా యేమి? నీమనస్సు సుఖముగానున్నదాయేమి? నీవుచేసిన శుశ్రూష సఫలమయినదా యేమి? అని రాముఁడు శబరి నడిగెను. ౯

తపస్వినియు సిద్ధురాలును సిద్ధులచే గౌరవింపఁబడినదియు వృద్ధురాలునగు నాశబరి రాముని చే నట్లడుగఁబడినదై రాముని కెదుట నిలిచి యిట్లని చెప్పెను. ౧౦

నీదర్శనము చేయుటవలన ఇప్పుడు నాకుఁ దపస్సిద్ధిగలిగినది. ఇప్పుడు నాతపస్సంతయు సఫలమయినది. ఇప్పుడు నాగురుశుశ్రూషయు సఫల మయినది. ౧౧

అద్య మే సఫలం జన్మ స్వర్గశ్చైవ భవిష్యతి,
త్వయి దేవవరే రామ! పూజితే పురుషర్షభ!. ౧౨

చక్షుషా తవ సౌమ్యేన పూతాఽస్మి రఘునన్దన!,
గమిష్యామ్యక్షయాఁల్లోకాం స్త్వత్ప్రసాదా దరిన్దమ!. ౧౩

చిత్రకూటం త్వయి ప్రాప్తే విమానై రతులప్రభైః,
ఇత స్తే దివ మారూఢా యా నహం పర్యచారిషమ్. ౧౪

తై శ్చాహ ముక్తా ధర్మజ్ఞై ర్మహాభాగై ర్మహర్షిభిః,

ఆగమిష్యతి తే రామ సుపుణ్య మిమ మాశ్రమమ్. ౧౫

స తే ప్రతిగృహీతవ్య స్సౌమిత్రిసహితోఽతిథిః,

తంచ దృష్ట్వా వరా ఁల్లోకా నక్షయాఁ స్త్వం గమిష్యసి. ౧౬

మయా తు వివిధం వన్యం సఞ్చితం పురుషర్షభ!,
తవార్థేపురుషవ్యాఘ్ర! పమ్పాయా స్తీరసమ్భవమ్. ౧౭

ఏవ ముక్తస్య ధర్మాత్మా శబర్యా శబరీ మిదమ్,
రాఘవః ప్రాహ విజ్ఞానే తాం నిత్య మబహిష్కృతామ్. ౧౮
దనో సకాశా త్తత్త్వేన ప్రభావం తే మహాత్మనః,
శ్రుతం ప్రత్యక్ష మిచ్ఛామి సంద్రష్టుం యది మన్యసే. ౧౯

పురుషశ్రేష్ఠుఁడవగు రామునఁడా! దేవతలయందఱిలోను ఉత్తముఁడవగు నిన్నుఁ బూజించుటవలన ఇప్పుడు నాజన్మము సఫలమయినది. నా కింక స్వర్గాదిదివ్యలోకంబులును సిద్ధింపఁగలవు. ౧౨

శత్రువుల నడఁగఁద్రొక్కునట్టి రామునఁడా! నీసౌమ్యదృష్టిచేత పాపంబులన్నియు హరింపఁబడి నేను బరిశుద్ధురాలనైతిని. నీయనుగ్రహంబువలన ఇంక నక్షయంబులగు పుణ్యలోకంబులకుఁ బోయెదను. ౧౩

నే నెవ్వరిని సేవించుచుంటినో యామతంగశిష్యులగు మహర్షులు నీవు చిత్రకూటంబునకు వచ్చినప్పుడే మహాతేజంబున వెలుఁగుచుండు విమానంబుల నారోహించి స్వర్గంబు నొందిరి. ౧౪

ధర్మజ్ఞులును మహాభాగులునగు నమ్మహర్షులు అప్పుడు నన్ను జూచి యిట్లని చెప్పిరి.

రామునఁడు నిన్నుఁజూచుట్టనై పవిత్రమగు నీయాశ్రమంబునకు రాఁగలఁడు. అప్పుడు నీవు రామునకు లక్ష్మణునకును జక్కఁగా నతిథిసత్కారంబు గావింపవలయును. ౧౫

నీ వారామునిసందర్శించి పునరావృత్తిలేనట్టి యుత్తమంబులగు పుణ్యలోకంబులం బొందఁగలవు. అని యమ్మహామునులు నాకుఁ జెప్పిరి. ౧౬

పురుషోత్తమునఁడవగు రామునఁడా! నేను నీనిమిత్తమయి పంపాసరస్సు తీరంబులం బుట్టిన నానావిధమయిన ఫలాదివన్యపదార్థములను అప్పటినుండి సేకరించియున్నాను. అని శబరి రామునితోఁ జెప్పెను. ౧౭

ధర్మాత్ముఁడగు నారామునఁడు శబరి చెప్పిన మాటను విని ఎల్లప్పుడును బ్రహ్మజ్ఞానసంధానపరాయణయయిన యాశబరిం జూచి యిట్లని చెప్పెను.

మహాత్ముఁడగు కబంధుఁడు నీయొక్కయు నీగురువులయొక్కయుఁ బ్రభావమును నాకుఁ జెప్పినాఁడు. నీకు ఇష్టమయినయెడల వానినన్నిఁటిని బ్రత్యక్షముగాఁ జూడవలెనియున్నాను. అని రామునఁడు శబరితోఁ జెప్పెను. ౧౮

ఏతత్తు వచనం శ్రుత్వా రామవక్త్రా ద్వినిస్సృతమ్,
శబరీ దర్శయామాస తా వుభౌ తద్వనం మహత్. ౨౦
పశ్య మేఘఘనప్రఖ్యం మృగపక్షిసమాకులమ్,
మతఙ్గవన మిత్యేవ విశ్రుతం రఘునన్దన!. ౨౧

ఇహ తే భావితాత్మానో గురవో మే మహావనే,
జుహావాంచక్రిరే తీర్థం మన్త్రవన్మన్త్రపూజితమ్. ౨౨

ఇయం ప్రత్యక్స్థలీ వేది ర్యత్ర తే మే సుసత్కృతాః,
పుష్పోపహారం కుర్వన్తి శ్రమా దుద్వేపిభిః కరైః. ౨౩

తేషాం తపఃప్రభావేన పశ్యాద్యాపి రఘూద్వహ!,
ద్యోతయన్తి దిశ స్సర్వా శ్శ్రియా వేద్యోఽతుల ప్రభాః.౨౪

అశక్నువద్భి స్తై ర్దస్తై ముపవాసశ్రమాలసైః,
చిన్తితేఽభ్యాగతా నపశ్య సహితాం తాన్తపసాగరాన్. ౨౫

కృతాభిషేకై స్తై ర్నక్తస్తై వల్కలాః పాదపే ష్వితా,
అద్యాపి నావశుష్యన్తి ప్రదేశే రఘునన్దన!. ౨౬

దేవకార్యాణి కుర్వద్భి ర్యానీమాని కృతాని వై,
పుష్పైఃకువలయై స్సాగ్రం మ్లానత్వం నోపయాన్తి వై. ౨౭

కృత్స్నం వన మిదం దృష్టం శ్రోతవ్యం చ శ్రుతం త్వయా,
తదిచ్ఛా మ్యభ్యనుజ్ఞాతా త్యక్తుమేతత్కళేబరమ్. ౨౮

రాముసినోటనుండి చెప్పిన యామాటను విన్నంతనే శబరి యారామ లక్ష్మణుల కిర్వురకును అమ్మహావనంబంతయుఁ జూపెను. ౨౦

రాముఁడా! మేఘసమూహమువలెఁ జూపట్టుచున్నదియు మృగపక్షుల నిండియున్నదియు మతంగవనం బని పేరువడసినదియు నగు నిమ్మహావనంబుం జూడుము. ౨౧

కాంతిమంతుఁడవగు రాముఁడా! ఇచ్చటఁ బరమాత్మవేత్తలగు నా యాచార్యులు మంత్రవేత్తల ఋత్విజులం బురస్కరించికొని మంత్ర యుక్తంబుగా యాగఁబులు గావించిరి. ౨౨

ఇదిగో యాగవేదిక. నాచేఁ జక్కఁగాఁ సేవింపఁబడుచుండిన నా గురువులు ముసలితనముచే వడంకుహస్తంబుచే దీనిం బుష్పములం బూజించు చుందురు. ౨౩

రాముఁడా! ఈవేదులు మాయాచార్యుల అమ్మహర్షుల తపఃప్రభావమువలన నిప్పటికిఁగూడ అసదృశమగుకాంతిచే సమస్తదిక్కులను వెలుంగఁ జేయుచున్నవి. చూడుము. ౨౪

ఉపవాసములచేతను ముసలితనముచేతను పోవుటకు శక్తిలేక యమ్మునులు మనస్సున స్మరించినంతనే సప్తసముద్రంబులును వారి యాశ్రమంబునకే వచ్చియున్నవి. చూడుము. ౨౫

రాముఁడా! అమ్మునీంద్రులు ఈసప్తసాగరంబుల స్నానముచేసి వృక్షంబుల నాఱవేసినవల్కలంబులు వారి తపఃప్రభావంబునంజేసి యిప్పటికిని ఎండకున్నవి చూడుము. ౨౬

దేవపూజకుఁగా నమ్మునీంద్రులచేత కువలయంబులను ఇతరపుష్పంబులనుం గూర్చి కట్టఁబడిన పుష్పమాలికలు వారి తపఃప్రభావంబున ఇప్పటికిని వాడకున్నవి. చూడుము. ౨౭

నీవు ఈ పనంబునంతయుఁ జూచినావు. వినవలసినయంశంబులను విన్నావు. ఇంక నాకనుజ్ఞ యొసంగుమువేని నే నీశరీరంబు విడిచెదను. ౨౮

తేషా మిచ్ఛా మ్యహం గన్తుం సమీపం భావితాత్మనామ్,
మునీనా మాశ్రమో యేషా మహం చ పరిచారిణీ. 29

ధర్మిష్ఠం తు వచ శ్శ్రుత్వా రాఘవ స్సహలక్ష్మణః,
ప్రహ్వ ఋతులం లేభే ఆశ్చర్య మితి తత్త్వతః. 30
తా మువాచ తతో రామ శ్శ్రుణుణీం సంశితవ్రతామ్,

అర్చితోఒహం త్వయా భద్రే గచ్ఛ కామం యథాసుఖమ్.

ఇత్యుక్తా జటిలా వృద్ధా చీరకృష్ణాజినామ్బరా,
తస్మి న్నుహూర్తే శబరి దేహం జీర్ణం జిహాసతీ. 31
అనుజ్ఞాతాతు రామేణ హుతాగ్నిఒత్తానం హుతాశనే,
జ్వలత్పావకసజ్కాశా స్వర్గ మేవ జగామ సా. 33

దివ్యాభరణసంయుక్తా దివ్యమాల్యానులేపనా,
దివ్యామ్బరధరా తత్ర బభూవ ప్రియదర్శనా. 32
విరాజయ న్తీ తం దేశం విద్యు త్సౌదామినీ యథా,
యత్ర తే సుకృతాత్మానో విహర న్తి మహర్షయః. 34
త త్పుణ్యం శబరి స్థానం జగా మాత్మసమాధినా.

ఇతి శ్రీమదరణ్యకాణ్డే చతుస్సప్తతితమస్సర్గః.

పఞ్చసప్తతితమస్సర్గః

దివం తు తస్యాం యాతాయాం శబర్యాం స్వేన తేజసా,
లక్ష్మణేన సహ భ్రాత్రా చిన్తయామాస రాఘవః. 1

ఇది యెవ్వరి యాశ్రమమో నే నేమహాత్ముల పరిచారికనో అట్టి యాత్మవేత్త లగుమహామునుల పాదమూలము నొందఁగోరుచున్నాను. అని శబరి రామునితోఁ జెప్పెను. ౨౮

రాముఁడును లక్ష్మణుఁడును ధర్మిష్ఠంబగు నాశబరియొక్క మాటనంతయు విని ఈ తపోవనవైభవము ఆశ్చర్యకరమని పరమసంతోషంబు నొందిరి.

అంత రాముఁడు మిక్కిలియుఁ దీక్ష్ణమగు వ్రతముగల యాశబరిం జూచి యిట్లని చెప్పెను.

నీవు భక్తితో నన్నుఁ జక్కఁగాఁ బూజించినావు. ఇంక సుఖముగా యథేచ్ఛం బొమ్ము. అని రాముఁడు శబరితోఁ జెప్పెను. ౩౦

జడలుదాల్చియున్నదియు వృద్ధురాలును వల్కలంబులను కృష్ణాజినంబులను వస్త్రములుగా ధరించియుండునదియు నగు నాశబరి రాముఁడు చెప్పిన మాటను విని రామునియనుజ్ఞ నొందినంతనే యప్పుడే జీర్ణంబగు తనదేహము విడువఁగోరి దేహమును అగ్నిహోత్రంబున హోమముచేసి జాజ్వల్యమానంబగు నగ్నివంటి దివ్యదేహంబునొంది స్వర్గంబునొందెను. ౩౧, ౩౩

ఆ శబరి దివ్యాభరణంబులు దివ్యమాల్యంబులును దివ్యగంధమును దివ్యవస్త్రములును దాల్చి జూపరు లెంతో సంతోషంబునొంద మహాప్రకాశంబగు మెఱుపువలె నాప్రదేశంబు వెలుంగంజేయుచు నుండెను. ౩౨

పరమాత్మవేత్తలగు నమ్మతంగశిష్యులయిన మహర్షులు ఎచ్చట విహరించుచున్నారో అట్టి పుణ్యస్థానంబునకు శబరి సమాధియోగబలంబునఁ బోయెను. ౩౩

ఇది డెబ్బదినాలవ సర్గము.

డెబ్బదియైదవసర్గము

ఆ శబరి నిజకాంతితో వెలుఁగుచు స్వర్గము నొందినంతనే రాముఁడు తమ్ముఁడగు లక్ష్మణునితోఁగూడ నాలోచించెను. ౧

స చిన్తయిత్వా ధర్మాత్మా ప్రభావం తం మహాత్మనామ్,
హితకారిణ మేకాగ్రం లక్ష్మణం రాఘవోఽబ్రవీత్. ౨

దృష్టోఽయ మాశ్రమ స్సౌమ్య బహ్వాశ్చర్యో మహాత్మనామ్,
విశ్వస్తమృగశార్దూలో నానావిహగసేవితః. 3

సప్తానాం చ సముద్రాణా మేషు తీర్థేషు లక్ష్మణ!,
ఉపస్పృష్టం చ విధివ త్పితరశ్చాపి తర్పితాః. ౪

ప్రణష్ట మశుభం తత్తత్కల్యాణం సముపస్థితమ్,
తేన తత్త్వేన హృష్టం మే మనో లక్ష్మణ! సమ్పతి. ౫

హృదయే హి నరవ్యాఘ్ర! శుభ మావిర్భవిష్యతి,

తదాగచ్ఛ గమిష్యావః పమ్పాం తాం ప్రియదర్శనామ్. ౬
ఋశ్యమూకో గిరి ర్యత్ర నాతిదూరే ప్రకాశతే,
యస్మి న్వసతి ధర్మాత్మా సుగ్రీవోఽంశుమత స్సుతః. ౭
నిత్యం వాలిభయా త్త్రస్త శ్చతుర్భి స్సహ వానరైః,

అభిత్వరే చ తం ద్రష్టుం సుగ్రీవం వానరర్షభమ్. ౮
తదధీనం హి మే సౌమ్య! సీతాయాః పరిమార్గణమ్,

ఏవం బ్రువాణం తం ధీరం రామం సౌమిత్రిరబ్రవీత్. ౯

గచ్ఛావ స్త్వరితం తత్ర మమాపి త్వరతే మనః,

ధర్మాత్ముఁడగు నారాముఁడు మహోత్ములగు నమ్ముల ప్రభావములను దలఁచి తలఁచి తనకు హితమునే గావించువాఁడును ఏకాగ్రచిత్తుఁడునగు లక్ష్మణుం జూచి యిట్లని చెప్పెను. ౩

సౌమ్యుఁడవగు లక్ష్మణుఁడా! అనేకాశ్చర్యములుగలదియు నిర్భయముగా సంచరించుచుండు మృగంబులును పులులునుగలదియు నానాపక్షులతోఁ గూడినదియు నీపరమాత్మవేత్తలగు మహామునుల యాశ్రమముం జూచినాము. ౪

లక్ష్మణుఁడా! ఈ సప్తసముద్రముల తీర్థములయందును స్నానము చేసినాము, పితృతర్పణముగూడఁ గావించినాము. ౫

లక్ష్మణుఁడా! అయ్యోయమంగళములన్నియు నశించినవి ఇంక మంగళము సమీపించియున్నవి. ఆందుచేత యథార్థముగా నామనస్సు సంతోషము నొందినది. ౬

పురుషశ్రేష్ఠుఁడవగు లక్ష్మణుఁడా! మంగళము వచ్చునట్లుండు నేని యది ముందే మనస్సునం దోఁచును. ౭

అందువలన శీఘ్రమున రమ్ము. వాలిభయంబున ధర్మాత్ముఁడును సూర్యపుత్రుఁడునగు సుగ్రీవుఁడు నలువురువానరవీరులంగూడి యెల్లప్పుడును ఏపర్వతంబున వాసముచేయుచుండునో అట్టి ఋశ్యమూకపర్వతంబు దేని సమీపంబునఁ బ్రకాశించుచుండునో ఆరమణీయంబగు పంపాసరసునకుఁ బోవుదము. ౮,౯

సౌమ్యుఁడవగు లక్ష్మణుఁడా! వానరోత్తముఁడగు సుగ్రీవుని శీఘ్రంబునం జూడఁగోరుచున్నాను; సీతను వెదకుటంతయు నా కతనివలననేగదా కావలసి యున్నది. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౯

లక్ష్మణుఁడు ధీరుఁడగు రాముని మాటను విని రాముం జూచి యిట్లని చెప్పెను. ౯

శీఘ్రముగాఁ బంపాసరస్సునకుఁ బోవుదము. నామనస్సునకు శీఘ్రముగాఁ బోవలెననియే యున్నది. అని లక్ష్మణుఁడు రాముని తోఁ జెప్పెను.

ఆశ్రమాత్తు తతస్తస్మా న్నిష్క్రమ్య స విశామ్పతిః. ౧౦
ఆజగామ తతః పమ్పాం లక్ష్మణేన సహాభిభూః,
స దదర్శ తతః పుణ్యా ముదారజనసేవితామ్. ౧౧
నానాద్రుమలతాకీర్ణాం పమ్పాం పానీయవాహినీమ్,
పద్మైశ్చ సౌగన్ధికైశ్చ స్తామ్రాం శుక్లాం కుముదమణ్డలైః. ౧౨
నీలాం కువలయౌఘైశ్చ బర్హిణవర్ణాం కుథా మివ,

స తామాసాద్య వై రామో దూరాదుదకవాహినీమ్. ౧౩
మత్తజ్గసరసు నామ హ్రదం సమవగాహత.

అరవిన్దోత్పలవతీం పద్మసౌగన్ధికాయుతామ్. ౧౪
పుష్పితామ్రవణోపేతాం బర్హిణోద్ఘుష్టనాదితామ్,
తిలకైర్బిజపూరైశ్చ ధవైశ్శుక్లద్రుమైస్తథా. ౧౫
పుష్పితైః కరవీరైశ్చ పున్నాగైశ్చ సుపుష్పితైః,
మాలతీకున్దగుల్మైశ్చ భాణ్డీరైర్బిల్వకైస్తథా. ౧౬
అశోకైస్సప్తపర్ణైశ్చ కేతకైరతిముక్తకైః,

అన్యైశ్చ వివిధైర్వృక్షైః ప్రమదా మివ భూషితామ్. ౧౭
సమన్తాన్మాణవౌ పుష్పాఢ్యం సర్వతో విపులద్రుమమ్,
గోయష్టికై ర్భార్జునకై శ్శతపత్త్రైశ్చ కీరకైః. ౧౮
ఏతైశ్చాన్యైశ్చ విహగై ర్నాదిత న్తు వనం మహత్,
తతో జగ్మతు రవ్యగ్రౌ రాఘవౌ సుసమాహితౌ. ౧౯
తద్వనం చైవ సరసః పశ్యన్తౌ శకునైర్యుతమ్,
స దదర్శ తతః పమ్పాం శీతవారినిధిం శుభామ్. ౨౦

శత్రువులజయించునట్టి నశేంద్రుఁడగు రాముఁడు అంత లక్ష్మణునితోఁ గూడ నాయాశ్రమంబుననుండి వెడలి పంపాసరస్సునకుఁ బోయెను. ౧౦

అంత రాముఁడు పవిత్రంబును మహామునులచే సేవింపఁబడినదియు నానావిధవృక్షలతాలంకృతంబును త్రాగుటకుఁ దగునట్లుగా శీతలంబును సుగంధియు మధురంబునగు జలంబుగలదియు ఎఱ్ఱదామరపూలచేతను ఎఱ్ఱకలువల చేతను నెఱ్ఱనై తెల్లకలువలచేఁ దెల్లనై నల్లకలువలసమూహముచే నల్లనై చిత్రకంబలమువలె నానావర్ణములుగలదియునగు పంపాసరస్సును దూరంబున నుండి చూచెను. ౧౧,౧౨

రాముఁడు అట్లు పంపాసరస్సమీపంబునకుఁ బోయి యచ్చట దానికిఁ గొంతదూరంబుననుండు మతంగసరస్సని ప్రసిద్ధిఁజెందిన సరస్సునందు స్నానము గానించెను. ౧౩

అంత ఎఱ్ఱచామరపూలతోను తెల్లతామరపూలతోను తెల్లకలువలతోను ఎఱ్ఱకలువలతోను ఒప్పుచున్నదియుఁ బుష్పించియుండు మామిడితోఁపుతోఁ గూడినదియు మయూరధ్వనులచే ధ్వనింపఁజేయఁబడుచున్నదియుఁ బొట్టుగు చెట్లు దాడిమచెట్లు చంద్రచెట్లు ఏఱుమద్దిచెట్లు పుష్పించిన గెన్నేరుచెట్లు పొన్నచెట్లు జాజిచెట్లు మొల్లచెట్లు వటవృక్షంబులు వంజులవృక్షంబులు అశోకవృక్షంబులు సప్తపర్ణవృక్షంబులు మొగిలిపొదలు పువ్వులగురివిందచెట్లు మొదలగువృక్షంబులచే నలంకృతమై యాభరణాలంకృతయయిన నారీమణి కైవడిఁ జూపట్టుచున్నదియునగు నా పంపాసరస్సునంతయుఁ జూచుచుఁ బుష్పంబులచే నిండినదియుఁ బెద్దపెద్దవృక్షంబులుగలదియు మధురంబుగాఁ గూయుచుండు చీకుఁగొక్కిరలు నెమిళ్లు బెగ్గురులు చిలుకలు మొదలగు పక్షులతోఁ గూడినదియునగు నాపంపాసరస్సంబంధి వనంబుఁ జూచుచు సారామలక్ష్మణులు ఎంతమాత్ర మేమఱుపాటులేక యెచ్చరికతో నవ్వనంబునకుఁ బోయిరి. ౧౪-౧౮

అంత రాముఁడు చల్లని జలముగలదియు సుందరమును తిలకవృక్షంబులు

తిలకాశోక పున్నాగ వకుళోద్దాలకాశినీమ్,

స రామో వివిధా న్వృక్షాన్ సరాంసి వివిధాని చ. ౨౧
పశ్య న్నాశ్రమాభిస న్తప్తో జగామ పరమం హ్రదమ్,
పుష్పితోపవనోపేతాం సాలచమ్పకశోభితామ్. ౨౨
షట్పదౌఘ సమావిష్టాం శ్రీమతీ మతులప్రభామ్,
స్ఫటికోపమతోయాఢ్యాం శ్లక్ష్ణవాలుక స న్తతామ్. ౨౩
స తాం దృష్ట్వా పునఃపమ్పాం పద్మసౌగన్ధికైర్యుతామ్,
ఇత్యువాచ తదావాక్యం లక్ష్మణం సత్యవిక్రమః. ౨౪

అస్యా స్తీరే తు పూర్వోక్తః పర్వతో ధాతుమణ్డితః,
ఋశ్యమూక ఇతి ఖ్యాతః పుణ్యాః పుష్పితపాదపః. ౨౫

హారే ర్భల్లరజోనామ్నః పుత్ర స్తస్య మహాత్మనః,
అధ్యాస్తే తం మహావీర్య స్సుగ్రీవ ఇతి విశ్రుతః. ౨౬

సుగ్రీవ మభిగచ్ఛ త్వం వానరేన్ద్రం నరర్షభ!.

ఇత్యువాచ పునర్వాక్యం లక్ష్మణం సత్యవిక్రమమ్. ౨౭

రాజ్యభ్రష్టేన దీనేన తస్యా మాసక్తచేతసా.
కథం మయా ఽనా శక్యం సీతాం లక్ష్మణ! జీవితుమ్. ౨౮

అశోకవృక్షంబులు పున్నాగవృక్షంబులు పొగడచెట్లు విరిగిచెట్లు మొదలగు వృక్షంబులచే నొప్పుచున్నదియగు పంపాసరస్సు జూచెను. ౩౦

రాముఁడు నానావిధములయిన వృక్షములను నానావిధములయిన సరస్సులను జూచుచు మన్మథబాణాభిహతుఁడై పంపాసరస్సునకుఁ బోయెను.

సత్యపరాక్రముఁడగు నారాముఁడు పుష్పితంబులగు వసంబులతోఁ గూడినదియు మద్దిచెట్లతోను చంపకవృక్షములతోను ఒప్పుచున్నదియుఁ దుమ్మెదలసమూహాముతోఁ గూడినదియు అసదృశమయిన కాంతిగలదియు స్ఫటికమువలె స్వచ్ఛమయిన జలముగలదియు మెత్తని యిసుకగలదియు కమలంబులు సౌగంధికంబులు మొదలగు పుష్పంబులతోఁ గూడినదియు నగు నాపంపాసరస్సును జూచి లక్ష్మణునితో నిట్లని చెప్పెను. ౩౩,౩౪

ఈ పంపాసరస్సుతీరంబునందే గైరికధాతువులచే నలంకృతంబును బవిత్రంబును పుష్పితంబులగు వృక్షములు గలదియునగు ఋశ్యమూకపర్వత మున్నదని మున్ను కబంధుఁడు చెప్పినాఁడు. ౩౫

మహాపరాక్రమశాలియగు ఋక్షరజుఁడను వానరవీరుని పుత్రుఁడును మహాపరాక్రమశాలియునగు సుగ్రీవుఁడు ఆ ఋశ్యమూకపర్వతంబునం దున్నాఁడు. ౩౬

పురుషశ్రేష్ఠుఁడవగు లక్ష్మణుఁడా ! నీవు, వానరరాజుఁడగు సుగ్రీవు నొద్దకుఁ బొమ్ము. అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను.

రాముఁడు సత్యపరాక్రముఁడగు నాలక్ష్మణుంజూచి మఱల నిట్లని చెప్పెను. ౩౭

లక్ష్మణుఁడా ! రాజ్యభ్రష్టుఁడను దీనుఁడను సీతయందు మిక్కిలియు నాసక్తిగలవాఁడనగు నేను సీతనువిడిచి యెట్లు జీవింపఁగలను ? అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పెను. ౩౮

ఇత్యేవ ముక్త్వా మదనాభిపీడిత
స్స లక్ష్మణం వాక్య మనన్యచేతసమ్,
వివేశ పమ్పాం సలిలం మనోరమాం
రఘూత్తమ శ్శోకవిషాదయన్త్రితః. 29

తతో మహా ద్వ్యర్థ సుదూరసంక్రమం
క్రమేణ గత్వా ప్రవిలోకయ న్వనమ్,
దదర్శ పమ్పాం శుభదర్శకాననా
మనేకనానావిధపక్షిజాలకామ్. 30

ఇత్యార్షే శ్రీమద్రామాయణ ఆదికావ్యే వాల్మీకీయే
చతుర్వింశత్సహస్రికాయాం సంహితాయాం
మరణ్యకాణ్డే పఞ్చసప్తతితమస్సర్గః.
అరణ్యకాణ్డం సమాప్తమ్.

రాముఁడు మన్మథపీడితుఁడై దుఃఖపరవశుఁడై తన మాటయంచె దృష్టి యుంచి సావధానుఁడైయున్న లక్ష్మణుంజూచి యిట్లుచెప్పి మనోహరంబగు నా పంపాసరస్సువద్దకుఁ బోయెను.

అంత నా రాముఁడు అట్లు బహుదూరము క్రమముగా సుందరంబగు నవ్వనంబు జూచుచుంబోయి సుందరములయిన యడవులుగలదియు అధికముగా నానావిధపక్షిసమూహములతో నొప్పుచున్నదియునగు పంపాసరస్సును జూచెను.

ఇది డెబ్బదియైదవసర్గము.

అరణ్యకాండ సమాప్తము.

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D. P. R. I.
Acc. No.

చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—7-5-1955

568

సంస్కృతగ్రంథములు

		ప్రతి l-కి రూ. అ.
బాలరామాయణము,	పెద్దచ్చు	... 0 2
,,	సటీక	... 0 4

శ్రీమద్వాల్మీకిరామాయణము, మూలము, కాండలు ప్రత్యేకము అచ్చు

,,	సుందరకాండము, మూలము	... 2 0
,,	ఉత్తరకాండము, రఫ్ ప్రతి	... 2 0
అధ్యాత్మరామాయణము,	మూలము	... 2 8
,,	ఆంధ్రటీకాతాత్పర్యసహితము	... 12 8

శ్రీమద్రామాయణము, ఆంధ్రతాత్పర్యసహితము

బాలకాండము	4	0	సుందరకాండము	5	0
అయోధ్యాకాండము	6	8	యుద్ధకాండము	8	8
ఆరణ్యకాండము	4	0	ఉత్తరకాండము	4	8
కిష్కింధాకాండము	4	0	పూర్తిసెట్టు 7 సంపుటములు	35	0

వాల్మీకిరామాయణము, తెనుఁగు వచనము

బాలకాండము	2	8	సుందరకాండము	3	0
అయోధ్యాకాండము	5	0	యుద్ధకాండము	7	9
ఆరణ్యకాండము	2	8	ఉత్తరకాండము	3	8
కిష్కింధాకాండము	2	8			

తులసీదాసురామాయణము, వచనము 12 0

ఆంధ్రశ్రీమద్రామాయణము, పద్యకావ్యము శ్రీజనమంచిశేషాద్రిశర్మ

రచితము 3 సంపుటములు ... 15 0

,, 7 సంపుటములు ... 18 0

భాస్కరరామాయణము, పద్యకావ్యము ... 8 0

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
పోస్టుబాక్సు 1372, చెన్నపురి. 1.

BCI

Bibliothèque

మహమ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA104B109
పుస్తకం పేరు	శ్రీమద్రామాయణాంతర్గతఅరణ్యకాండము
తారీఖు	31 December 2025
ముందు అట్ట	
వెనుక అట్ట	
మొత్తం పేజీలు	589
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	
లేని పేజీలు	
తయారు చేసినది	Jayalakshmi
పేజీలు విడదీసినది	Jayalakshmi
ప్యాక్ చేసినది	HOSmat
పరీక్ష చేసినది	BUJJI
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	good
పరిస్థితి	